# సుమతి


అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-10-2023 సంపుటి -1 దసరా (అక్టోబర్) సంచిక -8 రూ.25/-





చీఫ్ ఎడిటర్
శ్రీమతి ఎ. శ్రీవిద్య






ఎడిటర్
శ్రీమతి కె. వీణ

## తెలుగు సాహితీ జగత్తులో
## అనతి కాలంలోనే ధ్రువతారగా నిలిపినందుకు
## సుమతిని
## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)
## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్


# సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన
సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి
కవర్ పేజి కలర్ :రూ.5000/-
కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-
లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-
లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-


# రచనలకు ఆహ్వానం


యువ రచయితలను ప్రోత్సహించాలనే సదుద్దేశంతో కథలు, కవితలు, కార్టూన్లను, సమకాలీన వ్యాసాలను ఆహ్వానిస్తున్నాము. రచనలు తమ సొంతమేనని మరెక్కడా ప్రచురితం కాలేదని హామీ పత్రం తప్పని సరిగా జత చేయాలి. రచనలన్నీ యునికోడ్ లో టైపు చేసి ఈ క్రింది ఇ మెయిల్ కు పంపగలరు

sumathi.kathalu2023@gmail.com

sumathi.kavitalu2023@gmail.com



చీఫ్ ఎడిటర్
**శ్రీమతి ఎ. శ్రీవిద్య**






ఎడిటర్
**శ్రీమతి కె. వీణ**




# సుమతి చందాదారులుకండి

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది. ఇప్పుడు సుమతి పత్రికను ఆన్లైన్లో కూడా చదవ వచ్చు

https://sumathimasapathrika.com

## సుమతి

కుటుంబ మాసపత్రిక

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల. **రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారికి 200 విలువచేసే పుస్తకాలను ఉచితంగా పంపబడును

ఈ క్రింది ఫోన్కు గూగుల్ పే కు లేదా ఫోనేపే కు చేయవచ్చు. 7893111985

# సంపాదకీయం

సుమతి
మాసపత్రిక
సంపుటి :1 సంచిక:8
అక్టోబర్ 2023

సంపాదకురాలు
ఏ . శ్రీవిద్య
సహసంపాదకురాలు
కె .వీణ
ముఖచిత్రం
దుర్గామాత
చందా వివరాలు
సంవత్సర చందా రూ 250
ఐదేళ్ళ చందా రూ 1200
ప్రకటనలు , చందాలకు మరియు
రచనలు ,అభిప్రాయాలు
పంపవలసిన చిరునామా
SUMATHI.POTILU@GMAIL.COM
ప్రచురణ
సుమతి పబ్లికేషన్స్
c/o SHE & HE SOCIETY
(RC NO.:538/2006 )
హౌస్ నం :26 -46 -79
వేణుగోపాల నగర్ ,గుంటూరు

## మనం మనుషుల మధ్యే ఉన్నామా ?

ఈ మధ్య సమాజం లో జరుగుతున్న పరిణామాలు , సంఘటనలు చూస్తుంటే మనం మనుషులతో కూడిన సమాజం లో ఉన్నామా? లేక జంతువులతో కూడిన అడవిలో ఉన్నామా? అనే సందేహం వస్తోంది .

మనుషుల్లో మానవత్వం చచ్చిపోతుంది అనడానికి నిదర్శనంగా రకాల సంఘటనలు రోజు జరుగుతున్నాయి . అత్యాచారానికి గురైన బాలిక తీవ్ర రక్తస్రావంతో ఇంటింటికి వెళ్లి సాయం అడిగితే ఓ ఒక్కరూ ముందుకురాలేదు. అంతేకాదు, సహాయం కోసం ఓ వ్యక్తిని అర్థిస్తే.. కనీసం మానవత్వం లేకుండా బాధితురాలిని తరిమికొట్టాడు.

మరో సంఘటన లో ఆకలితో ఉన్న చంటి బిడ్డకు పాలు కావాలని అడిగితే ఓ మహిళ పట్ల కొందరు వ్యక్తులు అత్యంత క్రూరంగా వ్యవహరించారు. ఆమెను ఈడ్చుకెళ్లి, తన్నుతూ, కొడుతూ చిత్ర హింసలు చూపించారు. అక్కడ ఉన్న స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేసినా వదల కుండా చిత్ర హింసలకు గురి చేశారు.

ఇంకో సంఘటనలో ,ఇంట్లో పనిచేయించుకునేందుకు తీసుకువచ్చిన బాలిక పట్ల అత్యంత అమానుషంగా ప్రవర్తించారు కొందరు . ఆమెపై ఇష్టం వచ్చినట్లు దాడి చేయడంతో బాలిక శరీరం నిండా గాయాలతో నిండిపోయింది. ఇంట్లో గొడ్డు చాకిరీ చేయిస్తూ కనీసం అన్నం కూడా పెట్టకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు.చుట్టుపక్కల వారికి ఈవిషయం తెలిసినా పట్టనట్లు వ్యవహరించారు .

పక్క మనిషి సహాయం చేయాలనే స్పృహ రాను రాను అడుగంటి పోతు , పక్క వారికి ఏమి జరిగితే మనకెందుకు అనే ధోరణి సమాజం లో నానాటికి పెరిగి పోతుంది . ఇవే పరిస్థితులు రేపు మనకు ఎదురు కావచ్చు, ఆ రోజు మనం ఎంత గొంతు చించుకున్నా ఎవరు సాయం రారు. . . ఇకనైనా మేల్కొని , మన చుట్టుపక్కల వారి పట్ల కాస్తైన పెద్దమనసు చేసుకుని ఆలోచిద్దాం,అప్పుడే కదా మనల్ని మనుషులు అంటారు.

సుమతి

లోపలి పేజీలలో....

# ఈ నెల కుసుమాలు...

## అందరి కోసం


6 ముఖచిత్ర కథ
11 అంతర్నేత్రం
32 వార్తల్లో వ్యక్తి
37 నాలుగో కోతి
40 సెటైర్
43 కార్టూన్స్ పేజి
45 చూడాల్సిన ప్రదేశం
69 నమ్మకాలూ –నిజాలు
87 భేతాళ భారతం
81 మన కథానాయకులు
91 కార్టూన్స్ పేజి
13,92 వైరల్
93 జీవన చిత్రాలు
105 వినాల్సిన పాట
107 చదవాల్సిన పుస్తకం
109 చూడాల్సిన సినిమా
111 క్రాస్ రోడ్స్ కబుర్లు
118 కార్టూన్స్ పేజి
122 ఫేక్ న్యూస్
149 సాహితీశిఖరాలు
154 పుస్తక వీక్షణమ్
157 ఈ నెల స్మరణీయులు
161 జ్ఞాపకలు
162 పండుగ
184 ధర్మసందేహాలు
189 రాశి ఫలాలు


## పోటీలు


187 సాహితీ పద సుమతి
188 చిత్రకవిత


## యువత కోసం


73 కరెంట్ అఫైర్స్
78 ఫోటోగ్రఫి పాఠాలు
81 సంగీతం
83 యువతా తెలుసుకో
89 టెక్నాలజీ
147 క్రీడా ప్రపంచం


## మహిళల కోసం


44 వంటా వార్పు
134 మన పురాణాలు


## పిల్లల కోసం


172 పిల్లల కథ
173 పిల్లలు పిడుగులు


## సీరియల్స్


26 రాణా ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్)
34 గర్భ శ్లోకం (క్రైం సీరియల్)
99 డెత్ మెసేజ్ (క్రైం సీరియల్ )
114 పరుగులు తీసే నీ వయసునకు (సీరియల్)
171 విధి విన్యాసం ( సీరియల్ )


## కథలు


14 సుందరం –సిటి బస్సు (హాస్య కథ )
21 కాశి నాధుని కాఫీ పురాణం (హాస్య కథ )
48 గౌతమి తీరం (సరసమయిన కథ )
55 గురువు గారి ఉపదేశం (హాస్య కథ)
62 ప్రేమ పూజారి
66 జానకి విముక్తి (సామాజిక స్ఫూర్తి కథ)
95 జీవన్నాటకం (కథ )
119 గుణ పాఠం ( కథ )
123 కేలకకురా చెదేవు (హాస్య కథ)
127 వలపుల కోయిల (కథ )
131 క్షణ భంగురం ( కథ )
137 కీర్తి శేషుల వారసులు (హాస్య కథ )
176 హృదయాభిగ్రుహం (హాస్య కథ )
180 ఆకాశయానం(వాస్తవ కథ )



## కవితలు


42 అగ్గిపుల్ల

ముఖచిత్ర కథ

# భారత్ - ఇండియా

## మారుతున్నది పేరు మాత్రమే


Visit of
The Prime minister
of
Bharat
Shri Narendra Modi
to
The Republic of Indonesia
(20th Asean-India Summit
and
18th Eas Summit)
September 7, 2023
Function Notes

భారత్, ఇండియా ఈ రెండింట్లో మన దేశం పేరు ఏంటి అనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. అయితే ఇండియా అని అన్ని సర్టిఫికేట్లు, ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు, అన్ని అధికారిక పత్రాల్లోనూ రాసుకుంటూ.. పిలుచుకోవడం మాత్రం భారత్ అని సంబోధిస్తున్నాం. అయితే ఇన్ని రోజులు అడపాదడపా ఇండియా అనే పేరు స్థానంలో భారత్ అని మార్చాలని డిమాండ్లు, కోర్టుల్లో పిటిషన్లు దాఖలైనా వాటికి అంతగా ప్రాధాన్యం రాలేదు. దీంతో ఎక్కడివి అక్కడే ఉండిపోయాయి.

దేశాన్ని మారుస్తాం అన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈసారి మన దేశం పేరును వ్యవహారికంలో ఇండియా నుంచి భారత్ గా మార్చబోతున్నది. జీ 20 శిఖరాగ్ర సదస్సు వేళ ఈ చర్చ రాజకీయ వర్గాలను కలవరానికి గురిచేసింది. కొద్దిరోజుల కిందట ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. భారతదేశాన్ని ఇకపై ఇండియాకి బదులు భారత్ అని సంబోధించాలని పిలుపు నిచ్చారు. ఇంతలోనే జీ-20 శిఖరాగ్ర సదస్సు అతిథులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పంపిన ఆహ్వానలేఖ ఇదే అంశాన్ని మరింత ద్రవపరిచేలా ఉండటం చర్చకు దారితీసింది. రాష్ట్రపతి ముర్ము సెప్టెంబరు 9వ తేదీన జీ 20 అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఇందుకోసం రాష్ట్రపతి భవన్ నుంచి ఇప్పటికే ఆహ్వానం అందింది. అయితే, ఈ ఆహ్వానంపై ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకి బదులుగా ప్రెసిడెంట్ అఫ్ భారత్అని ముద్రించి ఉండటం ప్రాధాన్యత సంతరించు




కుంది. మరోవైపు జీ-20 సదస్సు కోసం రూపొందించిన బుక్లెట్లోనూ దేశం పేరు 'భారత్' అని పేర్కొన్నారు. 'భారత్, మదర్ ఆఫ్ డెమోక్రసీ' అని అందులో రాశారు... ఈ పరిణామాల నేపథ్యంలో దేశం పేరు మార్పుపై ఊహాగానాలు జోరందుకున్నాయి.

రాజ్యాంగంలో పేర్కొన్నట్లుగా ఇండియా దటీజ్ భారత్ అనే మాటను మార్చి కేవలం భారత్ అని మాత్రమే ఉంచాలంటూ గతంలోనే డిమాండ్లు మొదలయ్యాయి. సుప్రీంకోర్టులో కూడా దీనిపై ఓ పిటీషన్ దాఖలైంది. దీనిపై అత్యున్నత న్యాయస్థానంలో విచారణ కూడా జరిగింది. ఇండియా అనేది గ్రీకుపదం ఇండికా నుంచి వచ్చినందున రాజ్యాంగ పీఠికలో ఈ పదం తొలగించాలని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో మార్పులు చేయాలని, దేశం పేరును భారత్ మాత్రమే

## ముఖచిత్ర కథ

ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించాలని ఈ వ్యాజ్యంలో పిటీషనర్ పేర్కొన్నారు. అప్పటి చీఫ్ జస్టిస్ అధ్యక్షతన గల ముగ్గురు న్యాయ మూర్తుల ధర్మాసనం ఈ పిటీషన్ ను కొట్టేసింది. అయితే ఈ పిటీషన్ ను సంబం ధిత మంత్రిత్వశాఖకు పంపించి తనడిమాండు వారిముందుంచుకోవచ్చని సుప్రింకోర్టు. సూచించింది.

అతి ప్రాచీనమని భావించే జంబూ ద్వీపం మొదలుకుని భారత్, హిందూస్తాన్ నుంచి ఇం డియా దాకా ఎన్నో, మరెన్నో పేర్లు. మన దేశానికి ఉన్నన్ని పేర్లు ప్రపంచంలో మరే దేశానికీ లేవేమో!

ఇంగ్లీష్ వాడకంలో మన దేశాన్ని ఇండియా అని, స్థానికులు భారత్ అని అంటారు. పాలక వర్గం ఇం డియా అని, పాలిత (సామాన్య) వర్గం భారత్ అని అంటారు.

పురాణాలు, ప్రాచీన గ్రంథాలలో మన దేశాన్ని జం బూద్వీపం అన్నారు. జంబూ అంటే నేరేడు పండు. అప్పట్లో మన దేశంలో ఆ చెట్లు విస్తారంగా ఉండేవి. గనుక ఆ పేరు వచ్చిందని అంటారు. నాటి మన సువిశాల దేశపు ఆకృతి కూడా నేరేడు ఫలం మాదిరే. ఉండేదని, అందుకే ఆ పేరు వచ్చిందని కూడా అం టారు. చైనా యాత్రికుడు ఫాహియాన్ కూడా మన దేశాన్ని అదే పేరుతో ప్రస్తావించడం విశేషం. 'జం బూ ద్వీపం ఉత్తరాన విశాలంగా, దక్షిణాన సన్నగా ఉంటుంది. అక్కడి ప్రజల ముఖాలు అలాగే ఉం భారత్ టాయి' అని తన యాత్రా చరిత్రలో రాసుకొచ్చాడు. హిందూస్తాన్, ఇండియా బ్రిటిష్ వలస పాలన దాకా మనకు హిందూస్తాన్ అనే పేరు వాడుకలో ఉండేది. తర్వాత బ్రిటిష్ వారు మన దేశం పేరును ఇండియాగా మార్చారు. ఈ రెండు పేర్లూ సింధు నది నుంచి వచ్చినట్టు చెబుతారు. నాటి భారత ఉప ఖండానికి సింధు నది సరిహ ద్దుగా ఉండేది. దానికి ఈవలి వైపున ఉన్న దేశం. అనే అర్థంలో తొలుత తురుష్కులు ముఖ్యంగా పర్షియన్లు మనను హిందూస్తాన్ అని పిలిచారు.. 'సింధులో 'స' అక్షరాన్ని వాళ్లు 'హ'గా పలుకుతారు. గనుక అలా పేరు పెట్టారు. అలా సనాతన ధర్మం పేరు హిందూ మతంగా మారింది.

భరతుడనే పౌరాణిక చక్రవర్తి పేరిట మన దేశానికి భారత్ అని పేరు వచ్చినట్టు ఐతిహ్యం. విశ్వామి త్రుడు, మేనక సంతానంగా పుట్టి ముని కన్యగా పెరిగిన శకుంతలకు, మహారాజు దుష్యంతునికి పుట్టినవాడే భరతుడు. ఇండియా, దటీజ్ భారత్: రాష్ట్రాల సమాఖ్య' అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 1

### పేర్లు మార్చుకున్న పలు దేశాలు

వివిధ కారణాల్లో పలు దేశాలు తమ పేర్లను మార్చుకున్నాయి.ఒకప్పుడు న్యూహాలెండ్ గా పిలవబడ్డ దేశం అనంతరకాలంలో ఆస్ట్రేలియాగా మార్చుకుంది. అలాగే సిలోన్ శ్రీలంక అయింది. ఒకప్పుడు డచ్ ఆఫ్ బ్రేచెల్ట్, బర్గండియన్ నెదర్లాండ్స్ పిలవబడ్డ దేశం బెల్జియంగా మారింది. టెర్రాడిశాంతా క్రుజీ దేశం ఇప్పుడు బ్రెజిల్గా నామకరణం చేసుకుంది. ఒకప్పటి గోహేమియా ఇప్పుడు స్లోవేకియా అయింది. పూర్వకాలం నాటి మెసటోమియా ఇప్పుడు ఇరాక్ అయింది. గతంలోని న్యూస్పెయిన్ ఇప్పుడు మెక్సికోగా మారింది. బర్మా మయన్మార్గా పేరు మార్చుకుంది. ఒకప్పటి టెమాసెక్ ఇప్పుడు సింగపూర్ అయితే సియాంగ్ థాయ్లాండ్ అయింది. స్పానిష్ ఈస్ట్ ఇండీస్ అనే దేశం పేరుమార్చుకుని పిలిప్పిన్స్ అయింది. ఐరిష్ ఫ్రీస్టేట్ అనంతర కాలంలో ఐర్లాండ్గా మారింది. మర్ రిపబ్లిక్ కంబోడియాగా మారితే బ్రిటీష్ హోండరస్ బెలిజ్, డచ్ ఈస్ట్ ఇండీస్ ఇండోనేషియాగా పేరు మార్చుకుంది .

**ముఖచిత్ర కథ**

51– స్పష్టంగా చెబుతోంది. దీని ప్రకారం.. మన దేశం పేరు 'ఇండియా' లేదా 'భారత్'. ఈ రెండూ అధికారిక పేర్లే. అనధికారికంగా ఏ పేరుతోనైనా పిలుచుకోవచ్చు. అయితే, తాజాగా రాష్ట్రపతి ఇచ్చిన ఆహ్వాన లేఖలో "ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని మాత్రమే పేర్కొనడంతో... ఇండియా పేరును 'భారత్'గా మార్చను న్నారా..? అనే ప్రశ్నలు తలెత్తాయి. ఇలా ఇండియా పేరు మార్పు ప్రస్తావన గతంలో లోక్సభ లోనూ వచ్చింది. ఈ పేరును మార్చాలంటూ సుప్రీం కోర్టులో గతంలో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి.

భారత దేశం వైవిధ్య భరితమైన సంస్కృతి, సంప్రదా యాల నిలయం. ఈ దేశంపైకి పలువురు విదేశీ పాలకులు దండెత్తి వచ్చారు. ఒక్కొక్కరు ఒక్కోలా దీనికి పేరెట్టారు. కొన్నిసార్లు భౌగోళికంగా, మరికొన్ని సార్లు జాతీయ స్ఫూర్తితో, ఇంకొన్నిసార్లు ఆచారాలు, వ్యవహారాల కారణం గా ఈ దేశానికి ఇన్ని పేర్లొచ్చాయి. పురాణాల్లో దీన్ని జంబూద్వీపంగా పేర్కొన్నారు. అనంతరం భరత ఖండంగా, హిమవర్షంగా, అజనాభవర్ష భారత వర్ష, ఆర్యవర్ష, హిందూగా, హిందుస్థాన్ , ఇండియాగా పిలిచేవారు. అయితే ఎక్కువగా వాడుకలో ఉన్నది మాత్రం భారత్. హిందూ, హిందుస్థాన్ వంటి పేర్లు భౌగోళిక కారణంగా ఏర్పడ్డవి. వీటన్నింటి వెనుక సింధు నది ప్రాముఖ్యత ఉంది. అలాగే గతంలో ఈ ప్రాంతాన్నేలిన రాజుల పేరు కూడా దీనికి భారత్ గా వచ్చేందుకు కారణం. పురాణకాలంలో దుష్యంతు డు కొడుకు భరతుడు దీర్ఘకాలం పాలించాడు. ఆయన పేరుమీదే ఈ ప్రాంతం భారతదేశంగా నామకరణం చేయబడి నట్లు అయితరేయ బ్రాహ్మణం అనే గ్రంథంలో ఉంది. ఈ గ్రంథం మేరకు భరతుడు నలువైపులా గల భూభాగాన్ని సొంతం చేసుకున్నాడు. అశ్వమేధయాగం నిర్వహించాడు. ఆయన కాలంలో దీన్ని భారతదేశంగా, భారత వర్ష పిలిచేవారు. రాముడు సోదరుడు భరతుడు కూడా రాముని పాదుకల్లో ఈ దేశాన్ని పాలించారు. నాట్యశాస్త్ర ప్రముఖుడు భరతముని కూడా ఈ దేశానికి ఈ పేరు రావడంలో ఓ కారణమన్న ప్రస్తావనలున్నాయి..

మత్స్యపురాణంలో కూడా భరత్ అనే రాజు ప్రస్తావనుం ది. ఆయన పాలించిన భూభాగాన్ని భారతవర్ష ఈ పురాణంలో పేర్కొన్నారు. అలాగే జైన మతానికి చెందిన భగవాన్ వృషభదేవ్ పెద్దకొడుకు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో ఇండియా, దటీజ్ భారత్ అని ఉందని, భారత్ అనే పదం వివరణగానే ఉందని, భారత్, ఇండియా పదాలను అధికారికంగా మార్చి మార్చి వాడటం కుదరదని రాజ్యాంగ నిపుణులు, స్పష్టం చేశారు. రిపబ్లిక్ ఆఫ్ ఇండియా స్థానంలో రిపబ్లిక్ ఆఫ్ భారత్ అని వాడాలనుకుంటే పలు రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుందని తేల్చి చెప్పారు. రాష్ట్రపతి ఆహ్వాన పత్రంలో ప్రెసిడెంట్ అఫ్ భారత్ అని వాడటంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో వాళ్ళు స్పందించారు. 'భారత్ వాడాలంటే రాజ్యాంగాన్ని సవరించాలి.. ఆర్టికల్ 1ని మార్చాలి. ఆ తరువాత మరికొన్ని ఆర్టికల్స్కు సవరణలు చేయాలి. ఇండియా అని పిలిస్తే ఇబ్బంది లేదు. కానీ రెండు పేర్లను మార్చి మార్చి వాడలేరు. రెండు పేర్లు వాడితే దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా గందరగోళం నెలకొంటుంది. ఐక్యరాజ్య సమితిలో రిపబ్లిక్ ఆప్ ఇండియా అని ఉంది. అక్కడ మార్చాలంటే రాజ్యాంగ సవరణ చేయా ల్సిందే. ఆ తరువాత దేశం పేరును మార్చామని అన్ని దేశాలకు సమాచారం పంపాలి. రాజ్యాంగ సవరణ జరిగితే తప్ప ఇండియా అనే ఉంటుంది' అని పేర్కొన్నారు.

## ముఖచిత్ర కథ

మహాయోగి భరత్ పేరిట ఈ ప్రాంతానికి భారత్ వర్ష్ గా పేరొచ్చిందని మరో కథనముంది. ఇందులో భరత్ అంటే ఆ మహాయోగి. అలాగే వర్ష్ అంటే సంస్కృతంలో ప్రాంతం అని అర్థం.

రాజ్యాంగ రచన సమయంలోనే చర్చ

రాజ్యాంగంలోని ఒకటో ఆర్టికల్లో 'ఇండియా. దటీజ్ భారత్' అని పేర్కొన్నారు. రాజ్యాంగ సభ ఏర్పడకముందు దేశాన్ని భారత్, ఇండియా, హిందూ అని పిలిచేవారు. దరిమిలా స్వతంత్ర భారతాన్ని ఏమని పిలవాలన్నదానిపై రాజ్యాంగ సభలో విస్తృత చర్చలు సాగాయి. భారత ఉపఖండం దాన్ని ఇండియా అని పిలుద్దామా.. భారత్ అని పిలుద్దామా అని రాజ్యాంగ ముసాయిదా రచనా సంఘం చర్చించింది. పలువురు 'భారత్వైపు మొగ్గు చూపగా.. ఎక్కువ మంది 'ఇండియా'కు సుముఖత చూపారు. దాంతో ఇండియా. దటీజ్, భారత్, రాష్ట్రాల సంఘం' అని ఒకటో అధికరణను రాజ్యాంగ సభ 1949 సెప్టెంబరు 1న ఆమోదించింది. ఈ అధి కరణ భారత సమైక్యతను నొక్కి చెప్పింది. అలాగే భారత్ ఏకీకృత రాజ్యం కాదని.. 'రాష్ట్రాల సంఘం'గా



పేర్కొంది. దేశం నుంచి విడిపోయే హక్కు రాష్ట్రా లకు లేదని స్పష్టత ఇచ్చేందుకే 'రాష్ట్రాల సంఘం'గా పేర్కొన్నామని అంబేద్కర్ ఈ ఆర్టికల్పై వివరణ ఇచ్చారు. కాగా, 'రిపబ్లిక్ అఫ్ ఇండియా' పేరును భారత్ మార్చాలంటే రాజ్యాంగానికి ఎన్నో సవర ణలు చేయాల్సి ఉంటుందని రాజ్యాంగ నిపుణుడు పీడీటీ ఆచారి తెలిపారు. "ఐరాసలో మన దేశం పేరు 'రిపబ్లిక్ ఆఫ్ ఇండియా' అని ఉంది. రేపు రిప బ్లిక్ ఆఫ్ భారత్ మార్చాల్సి ఉంటుంది. అన్ని దేశా లకు సంబంధిత సమాచారం పంపాల్సి ఉంటుంది. అని వివరించారు.

'భారత్'సవరణ ఎలా..?

ఇండియా పేరును అధికారికంగా 'భారత్' అని మాత్రమే ఉంచాలని కేంద్రం నిర్ణయించు కుంటే రాజ్యాంగంలోని ఒకటో అధికరణను సవరిస్తూ పార్లమెంటులో బిల్లు పెట్టాల్సి ఉంటుంది. సాధారణ మెజారిటీతో గానీ... ప్రత్యేక మెజారిటీతో గానీ సవరణ చేపట్టేం దుకు 368 అధికరణ అనుమతిస్తోంది. కొత్త రాష్ట్రం ఏర్పాటు, లేదంటే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు రాజ్యసభలో సీట్ల కేటా యింపు వంటి కొన్ని అధికరణలను సాధారణ మెజారిటీతో అంటే. సభకు హాజరైన ఎంపీల్లో 50 శాతం కంటే ఎక్కువ మంది మద్దతుతో ఆమోదించవచ్చు. ఒకటో అధికరణతో పాటు రాజ్యాంగంలో ఇంకేవైనా మార్పులు చేయాలను కుంటే.. ప్రత్యేక మెజారిటీతో.. అంటే సభకు: హాజరైన సభ్యుల్లో మూడింట రెండొంతులకు తక్కువ కాకుండా ఓటేయాల్సి ఉంటుంది.

## ముఖచిత్ర కథ

ఇండియా పేరుని భారత్ మారిస్తే డాట్ ఇన్ (ఇన్) పేరిట ఉన్న వెబ్సైట్ల పరిస్థితి ఏమిటనే అంశం కూడా తెరపైకి వచ్చింది. వెబ్సైట్ అడ్రస్ల విషయానికొస్తే కంట్రీ కోడ్ టాప్ లేయర్ డొమైన్ (సీసీటీఏ ల్డీ) ప్రకారం ఇండియాలోని వెబ్సైట్లను డాట్ ఇన్ రిజిస్ట్రీతో గుర్తిస్తారు. వీటిని ఎన్ఎక్స్ అనే సంస్థ ||రూపొందిస్తుంది. దీనికితోడు డాట ఇన్ను నిర్దిష్ట ప్రయోజనం కోసం కొన్ని వెబ్సైట్లకు ప్రత్యేకంగా కేటాయి స్తారు. ఉదాహరణకు జీవోవీ.ఇన్ అనేది భారత ప్రభుత్వం ఉపయోగిస్తుండగా. ఎంఐఎల్ ఇన్ను మిలిటరీ వినియోగిస్తుంది. టీఎల్డీలు అన్ని దేశాల వెబ్సైట్లకు ఒక గుర్తింపునిస్తాయి. డాట్ ఇన్ ఉంటే అది ఇండి: యన్ వెబ్సైట్ అని సులువుగా గుర్తించవచ్చన్నమాట. భవిష్యత్లో ఇండియాను ప్రపంచమంతా భారత్ అని పిలవాల్సి వస్తే.. మన దేశ వెబ్సైట్లకు కూడా కొత్త టీఎల్డీ ఉండడం మంచిదనే అభిప్రాయం వ్యక్త మవుతోంది. అదే జరిగితే.. డాట్ బీహెచ్ లేదంటే డాట్ బీఆర్, డాట్ బీటీలను పరిశీలించవచ్చు. అయితే ఇప్పటికే బ్రెజిల్ డాట్ బీఆర్, బహ్రెయిన్ డాట్ బీహెచ్, భూటాన్ డాట్ బీటీలను వాడుతున్నాయి. అయితే.. ఇండియా పేరు భారత్గా మారినంత మాత్రాన ప్రస్తుతం వాడుతున్న డాట్ ఇన్ డొమైన్ ఉన్న వెబ్సైట్లకు ఎటువంటి ఆపరేషన్ సమస్యా ఉండదన్న విషయాన్ని గమనించాలి.

వివిధ కారణాల వల్ల ఇటువంటి మార్పులు ప్రపంచ వ్యాప్తంగా కనిపించాయి. 2018లో, స్వాజిలాండ్ చక్రవర్తి వలసవాద భావనలను వదిలించుకునే ప్రయత్నంలో దేశం పేరును ఈశ్వతినిగా మార్చారు. ఆ సమ యంలో, దక్షిణాఫ్రికాకు చెందిన డారెన్ ఒలివర్ దేశం పేరు మార్చడానికి అయ్యే ఖర్చును లెక్కించడానికి ఒక పద్ధతిని కనుగొన్నారు. దేశం పేరు మార్చడాన్ని ఒక పెద్ద కార్పొరేట్ సంస్థ రీబ్రాండింగ్ ప్రక్రియతో పోల్చారు. ఆలివర్ ప్రకారం, ఒక పెద్ద సంస్థ సగటు మార్కెటింగ్ ఖర్చు దాని మొత్తం ఆదాయంలో 6 శాతం. రీబ్రాండింగ్ వ్యయాలు, కంపెనీ మొత్తం మార్కెటింగ్ బడ్జెట్లో 10 శాతం వరకు ఖర్చవుతాయి. అతని అంచనాల ప్రకారం స్వాజిలాండ్ పేరును ఎస్వతినిగా మార్చడానికి 60 మిలియన్ డాలర్లు ఖర్చు అయింది. ఇదే మోడలు భారతదేశం విషయంలో వర్తింపజేస్తే, రూ.14,300 కోట్లు అవుతుంది.

★★★

## వైరల్

ఇండియా పేరును భారత్గా మార్చుతున్నారన్న వార్తలు వెలువడగానే.. సోషల్ మీడియాలో వివిధ రకాల వ్యాఖ్యానాలు మొదలయ్యాయి. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు పేర్లను సూచిస్తూ ఉన్నారు. ఇప్పటి వరకు ఇండియా అనే పేరు మీద ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పేర్లలోని ఇండియా అనే స్థానంలో భారత్ అని మార్చుతూ కొత్త పేర్లను సోషల్ మీడియాలో ట్వీట్లు, పోస్టులతో వైరల్ చేస్తున్నారు. ఇటీవల మన దేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లోనూ వినిపిస్తున్న పేరు ఇస్రో. దీని ఫుల్ఫాం ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్. అయితే ప్రస్తుతం ఇండియా పేరును భారత్గా మార్చుతారన్న ఊహాగానాలతో భారత్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ బిస్రోగా నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా పేరును ఎయిర్ భారత్గా పిలుస్తున్నారు. ఇక దేశంలోని ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లను.. భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్లుగా రాస్తున్నారు. ఇక ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎయిమ్స్లను.. ఆల్ భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఎయిమ్స్లుగా పేర్కొంటున్నారు.



అంతర్నేత్రం

# నీకు నీవుగా మిగులు

ప్రతి ఒక్కరం జీవితంలో మన పాత్రను గుర్తెరగలిగితే, ఎంతవరకు మన పాత్ర పోషించాలో అంతవరకు పోషించినట్లయితే హుందాతనం, గొప్పదనంగా ఉంటుంది. మనలో అహాన్ని పెరగనిస్తే పాత్రధారుడిగా కాక పోటీదారుడుగా తయారయి, మన ఉనికిలోనే గందరగోళం చోటుచేసుకుంటుంది.

అహాన్ని విడిచినవాడు, తనను మిగిలిన వారిలో ఒకడిగా భావిస్తాడు. తోటి వారికి చేతనయినంత తోడ్పాటునందిస్తూ, అందరిక్షేమం తన క్షేమంగా భావిస్తాడు. కాని దురదృష్టవశాత్తు వ్యక్తులు తమ అహాన్ని తృప్తిపరుచుకోవడానికి ఆశావహ ధోరణితో కాని నిరాశావాద దృక్పథంతో గాని తనను అందరూ కీర్తించాలని కోరుకుంటాడు. అహం మరింత పెరుగుతుంది. ఆ ఊబిలోంచి బయటపడలేడు. దురదృష్టవశాత్తు తనకు అందుబాటులో తన ఆధీనంలో ఉన్న వాటిని తానే సర్వాధికారినని భ్రమిస్తాడు. అహంకారం, మొండితనం, మూర్ఖత్వం తీవ్రమైన మనోరుగ్మతలు. వీటినుంచి మనం బయటపడాలి. పాత్ర శుద్ధి లేకుండా పాకం శుచిగా ఉండగలదా? మనసులో సైతం మనం మాలిన్యాలు తొలగించుకోవాలి. వ్యక్తి తన స్వార్థసాధనకు చేసే ప్రయత్నాలు సమాజానికి ఎంతో కొంత లాభమో నష్టమో కలిగిస్తాయి. ధర్మమార్గంలో స్వార్థం సాధించుకోవటం ఉత్తమ మార్గం.

ఒక చిన్న పిల్లవాడు తన తండ్రితో కలిసి వెళుతుంటే, నలుగురు సైనికులు ఒకతన్ని సంకెళ్ళతో బంధించి కొట్టుకుంటూ వెళ్తుండటం కనిపించింది. పిల్లవాడికి అర్థంకాక, తన తండ్రిని ప్రశ్నించాడు. దానికి తండ్రి "అతడొక దొంగ అందుకనే సైనికులు అతన్ని బంధించి తీసు కెళ్తున్నారని" వివరించాడు. కొద్ది దూరం ప్రయాణించాక మరల ఒక వ్యక్తి బంగారు ఆభరణాలతో చుట్టూ సైనికులతో ఎదురొచ్చారు. మరలపిల్లవాడు తండ్రిని ప్రశ్నించాడు. "అతడు రాజు. అందుకనే అతనికి "కాపలాకాస్తున్నారు" అన్నాడు. చిన్నపిల్లవాడికి ఈ రెండు సంఘటనల మధ్య తేడా అర్థం కాలేదు. ఈ చిన్నకథ అర్థంకాని వాళ్ళు చిన్న పిల్లలే.

మనిషి గర్వం, అహం, కోసం, దురాశ, అసూయ వంటి దుర్గుణాలకు లొంగినట్లైతే దొంగలాగా వాటి చేతిలో చిక్కి మనశ్శాంతి లేక బాధింపబడతాడు. అదే వాటిని జయించినట్లయితే రాజులా వాటి చేతనే సేవలు చేయించుకోగలుగుతాడు. అరిషడ్వర్గాలను ఎవరైతే జయిస్తాడో వాడు రాజుకింద లెక్క సింధువులో బిందువు వలే సమాజంలో తాను ఒకడిగా ఒదిగి ఉన్నవానికి, ఆదరాభిమానాలు, కీర్తిప్రతిష్ఠలు, గౌరవపురస్కారాలు లభిస్తాయి. ప్రవాహానికి ఎదురీదేవాడిలా, ఎంతవారైనా తన పాదాల చెంత ఉండాలని గర్వపడే వారికి శృంగభంగం తప్పదు. నిగర్విగా జీవితాన్ని గడిపేవానికి హితులు, సన్నిహితులు, ఆత్మీయులు, ఆప్తులు లభిస్తారు.

మనిషి తనతో తాను ఉండటం చాలా గొప్ప ఆలోచన. కాని



# అవి - ఇవి

## మెదడుపై ఆకలి ప్రభావం

మన మెదడుపై ఆకలి ప్రభావం చూపుతుంది. ఆకలిగా ఉన్నప్పుడు చాలా సార్లు కోపం కూడా వస్తుంది. తగినంత పోషకాలు, కేలరీలు అందకుంటే మన మెదడు సరిగ్గా పనిచేయడానికి కష్టపడుతుంది.రోజువారీ జీవితంలో కొంత సమయం పాటు ఆకలితో ఉండటం వల్ల మన ఆలోచన విధానం, మానసిక స్థితి ప్రభావితం అవుతుందా?

బాగా ఆకలి వేసినప్పుడు చాలా కోపం, చిరాకు వస్తాయి. ఆకలి వేసినప్పుడు మూడ్ పాడవుతుంది. రోజులో ఒక పూట తినకపోయినా చుట్టుపక్కల ఉన్న వారందరిపై కోప్పడటం మొదలు పెడతారు.

భావోద్వేగాలపై ఆహారం ప్రభావం

మన ఆలోచనలపై భావోద్వేగాలు ఆధిపత్యం చెలాయిస్తాయి. అవి రావడానికి కారణాలు తెలుసుకుంటే వాటిని అదుపులో ఉంచుకోవచ్చు. భావోద్వేగాలపై ఆహారం ప్రభావం గురించి మానసిక నిపుణులు, “మానవులకు మూడు ప్రాథమిక అవసరాలు ఉంటాయి. అవి తిండి, నిద్ర, శారీరక అవసరాలు. ఈ మూడింటిలో ఏదైనా నెరవేరకపోతే అది మన మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది.మనం ఎన్ని గంటలు ఆకలితో ఉంటామో దాని ప్రభావం నేరుగా మెదడుపై పడుతుంది. అల్పాహారం చాలా ముఖ్యమైనదని పరిశోధనలు చెబుతున్నాయి. ఉదయం పూట అవసరమైన శక్తిని అల్పాహారం అందిస్తుంది. మన నిర్ణయాధికారం, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత సామర్థ్యాన్ని ఆహారం ప్రభావితం చేస్తుంది'' అని చెప్పారు.

మానసిక స్థితిపై ఆహారం ప్రభావం ఏంటి?

చెడు మానసిక స్థితి మనల్ని నిరాశవాదులను చేస్తుందని 2022నాటి ఒక అధ్యయనం సూచిస్తుంది. నిరాశావాదం కారణంగా మన ఆలోచనలు మరింత ప్రతికూలంగా మారతాయి. మానసిక స్థితి చెడ్డగా ఉన్నప్పుడు మీరు తప్పుడు నిర్ణయాలు తీసుకునే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి.ఎక్కువసేపు ఆహారం తీసుకోనప్పుడు రక్తంలో చక్కెర స్థాయి తగ్గిపోతుంది. అప్పుడు సృజనాత్మకంగా ఆలోచించలేరు. కోపం, టెన్షన్ పెరిగిపోతుంది. సహనం కూడా అంతం అవుతుంది. శరీరంలో సోడియం సమతుల్యత కూడా అవసరం. శరీరంలో ఎక్కువ సోడియం ఉన్న వ్యక్తులకు అధిక బీపీ ఉండటంతో పాటు త్వరగా కోపం వస్తుంది. లో షుగర్ ఉన్నవారు కూడా తొందరగా కోపం తెచ్చుకుంటారు.

దురదృష్టవశాత్తు తనతో తాను కాకుండా ఇతరులతో అంటే ఇతరుల ఆలోచనలోనే గడుపుతూ వారికంటే ఉన్నతంగా ఉండాలనే తాపత్రయంతో అనారోగ్యపోటీలో కూరుకుపోతున్నాడు.

మనిషి భోజనం చేస్తున్నా, నిద్రిస్తున్నా కళ్ళు, చెవులు, మనసు ఇతరుల గురించే ఆలోచిస్తున్నాయి. ఆ ఆలోచనలతో ఇమడలేక తమను ప్రత్యేకంగా ఊహించుకుంటూ ఉంటారు. రాగద్వేషాలకు, అశాంతికి అదే మూలకారణం. తన పరిధి, తన పాత్ర తెలిసినవాడు ఎవరితోనైనా ఇమడగలడు. బయట ప్రపంచంతోనూ ఘర్షణ ఉండదు.

మనల్ని మనం వాస్తవ దృక్పథంతో చూసుకోవాలని ప్రభాత విజ్ఞాన శాస్త్రజ్ఞుడు ఎడిసన్ చెప్పారు. మన నిజస్వరూపంపై మనకున్న ఎరుకే మనలో మానసిక బలం కలిగిస్తుంది. వాస్తవ జీవితం ఎలా ఉంటే అలా దాన్ని అంగీకరించి ఉన్నంతలో ఆనందాన్ని అనుభవించేవారు కొందరైతే, జీవితాన్ని యధాతథంగా స్వీకరించి ప్రతికూల పరిస్థితులకు ఎదురొడ్డి నచ్చిన రీతిలో మలుచుకునే వారు కొందరు. అంతేగాని లేనిపోని ఆశలతో ఈ పోటీ ప్రపంచంలో జీవితాన్ని దుఃఖమయం చేసుకోకూడదు.

# వైరల్

రోజు రోజుకూ మారిపోతున్న కాలానికి అనుగుణంగా కొత్త కొత్త పోకడలు వెలుగు చూస్తున్నాయి. పెళ్లిళ్లు చేసుకునేవారు ప్రీ వెడ్డింగ్ షూట్, పోస్ట్ వెడ్డింగ్ షూట్, డెస్టినేషన్ వెడ్డింగ్ ఇలా రకరకాల కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు. ఇక పెళ్లి వేడుకలో వధూ వరులు అందంగా, స్పెషల్‌గా కనిపించాలని రకరకాల ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అలాగే ఇక్కడ కూడా అదే జరిగింది. తాను పెళ్లి చేసుకోబోయే అమ్మాయి.. మెహందీ వేడుకలో అందరికంటే డిఫరెంట్‌గా కనిపించాలని ఓ వ్యక్తి వినూత్న ఆలోచన చేశాడు. అందులో భాగంగానే ఆమెకు పెళ్లికి స్పెషల్ లెహంగాను కుట్టించాడు. ఇంతకీ ఆ లెహంగా ప్రత్యేకత ఏంటో తెలుసా. వెలుగులను విరజిమ్మే లెహంగా. దీంతో పెళ్లికి సంబంధించి వధూవరులకు చెందిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. మెహందీ వేడుకల్లో తన భార్య కోసం ప్రత్యేకంగా వరుడు స్పెషల్‌గా ఒక డ్రెస్‌ను తయారు చేయించాడు. పాకిస్థాన్‌కు చెందిన ఒక వరుడు తనకు వధువుపై అమితమైన ప్రేమను మెహందీ ఫంక్షన్‌లో చూపించాడు. ఈ క్రమంలో ఓ వినూత్న ఆలోచనతో ఆమె ధరించే దుస్తులను ప్రత్యేకంగా డిజైన్ చేయించాడు. అయితే ఎల్ఈడీ లైట్లతో తయారు చేసిన లెహంగాను ఆమెకు అందించాడు. దీంతో ఆ ఎల్ఈడీ లైట్లు కలిగి ఉన్న లెహంగాను ధరించిన వధువు ఆ మెహందీ వేడుకలో పాల్గొంది. దీనికి సంబంధించిన వీడియోను ఆ వధువు ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ.. తనపై తన భర్త చూపిన ప్రేమను వివరిస్తూ మురిసిపోయింది. ఏ వరుడు కూడా తనకు కాబోయే భార్యకు ఇలాంటి గిఫ్ట్ ఇవ్వరని పేర్కొంటూ సంతోషం వ్యక్తం చేసింది.



టీవీ యాంకర్లను ఉద్యోగంలోకి తీసుకునేటపుడు ఎన్నో రకాల టెస్ట్‌లు నిర్వహిస్తారు. కేవలం సబ్జెక్ట్ పరంగానే కాకుండా వారి ముఖ కవలికలు, వారు వార్తలు చదివే విధానం, ఎలాంటి రకమైన వార్తలను ఏ రకంగా చదువుతున్నారు అనే చిన్న చిన్న విషయాలను కూడా పరిగణలోకి తీసుకుని వారికి ఉద్యోగాలను ఇస్తారు. ఎందుకంటే టీవీలపై వారు ఉండే విధానమే ఆ ఛానల్‌కు పేరు తెస్తుంది. అయితే తాజాగా ఓ యాంకర్ చేసిన పనికి ఆమెతో పాటు సదరు టీవీ ఛానల్‌పై కూడా తీవ్ర విమర్శలు వచ్చాయి. ఎందుకంటే ఓ విషాదకరమైన వార్త గురించి చెప్తూ లైవ్‌లో ఉండగానే ఓ మహిళ తక్కున నవ్వింది. బిహార్‌కు చెందిన ఓ స్థానిక న్యూస్ ఛానల్‌లో వార్తలు వస్తున్నాయి. అయితే అందులో భాగంగానే భాగమతి నదికి వరదలు రావడం, వాటి కారణంగా అక్కడి ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందుల గురించి ఆ యాంకర్ వివరిస్తూ ఉంది. అంతలోనే ఏమైందో తెలియదు ఆ యాంకర్ ఒక్కసారిగా నవ్వింది. స్టూడియోలో ఉన్న యాంకర్.. బాధాకరమైన సంఘటన గురించి వివరిస్తూ నవ్వడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. అయితే ఆమె పలికే పదాల్లో భాగంగా ఓ పదాన్ని తప్పుగా పలకడంతోనే ఆమె నవ్వి వెంటనే సరి చేసుకుని వార్త చదివింది. జరిగిన ఘటనపై ఆమె వెంటనే లైవ్‌లోనే క్షమాపణలు కూడా చెప్పింది. అయితే అప్పటికే జరగాల్సిన నష్టం అంతా జరిగిపోయింది.



బహుమతి పొందిన కథ

# సుందరం.. సిటీ బస్

హాస్య కథ



తటవర్తి నాగేశ్వరి

షర్ట్ విప్పిన భర్త సుందరం చొక్కా జేబులు తడిమింది సౌందర్య..

“ఏంటే వెతుకుతున్నావ్..” అడిగాడు సుందరం.

“ఈరోజు జేబుల్లో ఏమీ లేకుండా వచ్చారేం..” అడిగింది సౌందర్య

“ఈ మధ్య చెకింగ్” వస్తుంది... డబ్బుల్ని ఇన్నర్ ప్యాకెట్‌లో వేశా చూడు” చెప్పాడు సుందరం.

భర్త ఇన్నర్ ప్యాకెట్‌లోని డబ్బులు తీసి లెక్కపెట్టడం మొదలుపెట్టింది సౌందర్య.

పదిహేనువందలదాకా వున్నాయ్ అవి అందులో కొత్త ఐదువందల రూపాయల నోటు కూడా వుంది.

ఆ నోటు అటు ఇటు తిప్పి.. “ఇది దొంగనోటులా వుంది కదండీ..” అంది సౌందర్య.

“అవునా?..” అన్నాడు ఒక్క ఉదుటున దగ్గరకొచ్చి..నోటు అటూ ఇటూ తిప్పి “గాంధీతాత వున్నాడు కదే..” అన్నాడు. “జెరాక్స్ తీసినా గాంధీ తాత వస్తాడు. మీ మతి మండినట్టే వుంది” అంది సౌందర్య కోపంగా.

“ఆనోటు ఇచ్చినవాడి "ఫేస్ నా మెమరీ చిప్‌లో రిజిస్టర్ అయ్యి వుంది.నా పర్సులో పెట్టు దాన్ని” చెప్పాడు.

అతడి పర్సు తీసి దాంట్లో పెట్టింది.“అయినా దాన్ని దొంగనోటని ఎలా గుర్తించావ్ డార్లింగ్..” అడిగాడు

'ప్రేమగా. “నేనేమైనా మీలా బుర్ర తక్కువ దాన్ని అనుకున్నారా? నోటుపై సహజంగా వుండే వెండిపట్టీలేదు కదా.” అంది. “అవునా... నేనే గుర్తు పట్టలేకపోయాను..” అన్నాడు.

“వాడి ముఖం బాగా గుర్తు తెచ్చుకొని ఈ సారి ఎక్కితే జాడించి మరో నోటు తీసుకోండి...” చెప్పింది.

ఉదయం బస్ ఎక్కినప్పట్నించి ఎక్కిన పాసింజర్లు తాను డబ్బు ఎగ్గొట్టిన వాళ్ళ ముఖాలు గుర్తుచేసుకున్నాడు. ఐదు వందల రూపాయలు ఇచ్చిన వాడి ముఖం గుర్తుకు వస్తుంది కానీ.. అది లీలా మాత్రంగా గుర్తుకు వస్తుంది.ఆ రోజు దృశ్యాలు రీల్ లా తిరిగాయి.

మెహిదీపట్నం నుండి ఉప్పల్‌కి వెళ్ళే బస్సుకి డ్యూటీ ఎక్కాడు సుందరం. ఆరోజు ఆ శాల్తి 'ఆరాంఘర్'దగ్గర ఎక్కాడు. అప్పటికే బస్సు కిక్కిరిసి వుంది.. ఐదువందల నోటు తీసాడు.

“ఎక్కడికి? ”అడిగాడు తను.” ఎల్. బి నగర్ నర్..” చెప్పాడు అతను.

“చేంజ్ పదహారు రూపాయలు ఇవ్వండి...” చెప్పాడు. “చేంజ్ లేదు సార్..” అన్నాడు అతడు దీనంగా.

“పదహారు రూపాయలకు, ఐదువందల రూపాయలా..” అన్నాడు సుందరం.

బహుమతి పొందిన కథ

# సుందరం.. సిటీ బస్

"టిక్కెట్ వెనుక రాసివ్వండి సార్.." చెప్పాడు అతను.

"అప్పటికైనా మొత్తం చిల్లర ఇవ్వగలనన్న నమ్మకం ఏముంది..?" అన్నాడు సుందరం.

"ఎంతుంటే అంత ఇవ్వండి సర్..ఆ రూటులోనే కదా మీరు తిరుగుతుంటారు... మిగతాది తర్వాత తీసుకుంటా..." చెప్పాడతను.

"వీడెవడో వెర్రి వెంగళప్పలా వున్నాడే." అనుకుంటూ టికెట్ వెనుక రాసిచ్చాడు. తమ టికెట్ల వెనుక రానున్న చిల్లర ఎప్పుడు ఇస్తాడా? అని బస్సులో సగం మంది చకోర పక్షుల్లా ఎదురు చూస్తున్నారు



సుందరం వచ్చినప్పుడల్లా అతడ్ని వరదబాదితుల్లా చూస్తూనే వున్నారు.

ఆహార పొట్లాలు పుష్కలంగా వున్నా, ఒక్క పొట్లం కూడా ఇవ్వడం ఇష్టంలేని రెవెన్యూ ఉద్యోగిలా సుందరం వాళ్ళని తిరస్కారంగా చూసి తిరుగుతూనే వున్నాడు.

ఎవరన్నా తన వైపు గుర్రుగా చూస్తే "చిల్లర లేకుండా సిటీబస్ ఎందుకు ఎక్కాన్ బే." అన్నట్టు చూస్తున్నాడు

టిక్కెట్ వెనుక రాసున్న రూపాయి.. రెండు రూపాయలు అడగడానికి సిగ్గు పడేవాళ్ళు.

"ఈ నికృష్టుడు ఇవ్వడులే అని నర్దుకొనే వాళ్ళు బస్సులో నుండి దిగిపోతున్నారు.

ఆరు ఏడు రూపాయలు రావాలిసిన వాళ్ళు "ఆరేయ్ బాబూ ఒకటో రెండో రూపాయలు కట్ చేసుకొని, మిగతాది అయినా ఇవ్వరా బాబూ.." అని యాచకుల్లా చూస్తున్నారు. ఏడెనిమిది రూపాయలు ఇవ్వాల్సిన వాళ్ళకు ఐదు రూపాయలు ఇచ్చి..."అందరూ వందలూ.. ఐదువందలూ తెస్తే చిల్లర ఎక్కడ్నించి తేను..?" అని మరో మాట లేకుండా కసురుకుంటున్నాడు. విధిలేని స్థితిలో..విధివంచితులైన బాధిత జీవుల్లా..

బహుమతి పొందిన కథ

# సుందరం.. సిటీ బస్

అతడిచ్చిన చిల్లర తీసుకొని దిగుతున్నారు. కొందరైతే తమ స్టాప్ దగ్గరవుతున్నా కండక్టర్ తమ దగ్గరకు రావడం లేదే అని మానసికంగా క్రుంగిపొయ్యి చూస్తున్నారు.

సరిగ్గా తమ స్టాప్ దగ్గరకొచ్చేసరికి డ్రైవర్ దగ్గరకి వెళుతున్నాడు ఇటువైపు డోర్ దగ్గరనుండి ఆరవాలంటే ప్రక్కన ట్రాఫిక్ చప్పుడు వుండడంతో సుందరంకి వినబడుతుందో లేదో అని డౌట్.

కొందరైతే కాస్త పెద్దగానే "కండక్టర్‌గారూ.. అయ్యా బాబూ చేంజ్ ఇస్తారా?.." సిగ్గు విడిచి అరుస్తూనే వున్నారు."నన్ను కాదులే" అన్నట్టు సుందరం... దులపరించుకుంటూనే వున్నాడు.

ఇక తాము దిగాల్సిన స్టాప్ వచ్చేసరికి... కసిగా టికెట్ చింపి గాల్లోకి వేసి దిగేస్తున్నారు.

చిల్లరకోసం కండక్టర్ సుందరంతో గొడవ పడితేస్టాప్ మారిపోయే పరిస్థితి వస్తుంది.

మళ్లీ అక్కడ్నించి తిరిగి రావాలంటే మరో టికెట్ తీసుకోవాలి లేదా నడిచి రావాలి.

బస్సు వెంటనే దొరుకుతుందన్న నమ్మకం వుండదు. ఈ విధంగా చిల్లర ఎగవేత విజయవంతంగా సుందరం సాగిస్తున్న నేపథ్యం లోనే నకిలీ ఐదువందల" తాలూకూ వ్యక్తి ప్రహసనం జరిగింది. అతడు దిగాల్సిన ఎల్‌బి నగర్ స్టేజీ వచ్చింది. నిజానికి అతడికి ఇవ్వాల్సిన ఐదు వందల రూపాయలకు చిల్లర వుంది మొత్తం కుద్దుగా ఇస్తే తనకు లాభం ఏంటి? డబ్బులన్నీ ఒక వైపు కుక్కి నూటాయాభై రూపాయలు తక్కువగా ఇచ్చాడు. అతడు లెక్కకూడా పెట్టుకోకుండా "ఆబగా" జేబులో కుక్కుకున్నాడు. మహాదానంద పడిపోయి సదరు ఐదువందలను మొత్తం డబ్బులో కలపకుండా తన ఇన్నర్ జేబులోకి నెట్టేశాడుసుందరం.

సిటీబస్ కండక్టర్‌గా పనిచేసే సుందరంకి పిల్లను ఇవ్వడానికి చాలా మంది ముందుకు రాలేదు కానీ సౌందర్య తండ్రి మహేష్ బాబు మాత్రం... "మీకేం తెలుసు సిటీబస్ కండక్టర్ సంపాదన" అని గ్రాడ్యుయేట్ చేసిన తన కూతురు సౌందర్యని ఇచ్చి చేశాడు.

"అబ్బాయి తెచ్చే రోజు వారి సంపాదన మొత్తం ఒక దగ్గర పోగేసి "చిట్స్ వెయ్యమ్మాయ్ అవే కొండలా పెరిగిపోతాయ్ " చెప్పాడు ఆమె తండ్రి ఏకాంబరం.

తండ్రి చెప్పినట్టుగానే సౌందర్య... రెండు చిట్లు మార్గదర్శిలో మరో రెండు (శ్రీరామ్‌లో వెయ్యడం ప్రారంభించింది. రీసెంట్‌గా 'కపిల్ ' లో కూడా మొదలు పెట్టింది.

జీతం మొత్తం బ్యాంక్‌లో వేసి..వచ్చే ఆదాయంతో చిట్స్ వేయడం.. ఆడబ్బుల్ని వడ్డీలకు ఇవ్వడం మొదలు పెట్టింది. డబ్బు.. డబ్బునే కంటుంది అనడానికి నిదర్శనంగా డబ్బు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపొయ్యి.. వెండి చంచాలతో పాటు రెండో మూడు అపార్టుమెంట్లు కూడా కొన్నది.

ఎదురు లేకుండా 'చిల్లరితోనే కోటి రూపాయలకు పైగా ఆస్తి పోగేసింది సౌందర్య.

సుందరానికి మొదటిసారి ఎదురు దెబ్బలు తగిలినట్టయ్యింది.

నకిలీ నోటు ఇచ్చి అటు ఆర్.టి.సి కి ఇటు తనకి "నష్టం" చేసిన శాల్తీ ఎవరా అని తీవ్రంగా ఆలోచించాడు.అతడి బాధలో సౌందర్య కూడా కూడా పాలు పంచుకుంది.

"ఇంకోసారి నకిలీ నోట్లు తేకండి.." అంది."మనకి ఎలా తెలుస్తుంది బుజ్జీ..ఆ రష్‌లో చూసుకోవడం"అన్నాడు సుందరం. పదిరోజుల తర్వాత కౌంటర్లో అమౌంట్ జమ చేస్తుంటే... కలెక్షన్ ఆఫీసర్..పిఠాపురం...

"సుందరం రేపట్నించి నువ్వు డ్యూటీ ఎక్కకు.." చెప్పాడు."ఏం సార్.." అని అడిగాడు అమాయకంగా.

"నిన్ను స్టాప్ చెయ్యమని

బహుమతి పొందిన కథ

# సుందరం.. సిటీ బస్

చెప్పారు యం.డి గారు..నీ విషయం లో ఏదో విచారణ నడుస్తుంది" చెప్పాడు పిఠాపురం. అవాక్కయ్యాడు... సుందరం. ఏం జరిగిందో అర్థం కాక సతమతమయ్యాడు.

రెండ్రోజులుగా డ్యూటీ ఎక్కని భర్తని "ఏమైయ్యింది డ్యూటీ ఎక్కలేదు... ఆరోగ్యం బావోలేదా.." అడిగింది

సౌందర్య, సమాధానం చెప్పకుండా దేభ్యం ముఖం వేసుకొని నిల్చున్నాడు. మరో రెండ్రోజులు తర్వాత...

"డ్యూటీ ఎక్కేది వుందా లేదా?" అడిగింది సౌందర్య... మళ్ళీ నీళ్లు నమిలాడు.

"అలా నీళ్లు నమిలింది చాలు..ఈ మరమరాలు నమలండి" అని అతడి చేతికి ఇచ్చింది. నమిలాడు కానీ రుచి రాలేదు.భార్య సణుగుడు మధ్యే నిద్రలోకి జారుకున్నాడు.

మరో వారం తర్వాత "సస్పెన్షన్ ఆర్డర్.." చేతికి వచ్చింది. కుయ్యో మొర్రోమన్నాడు.

అదే సమయంలో అవినీతి నిరోధకశాఖ అధికారులు సుందరం ఇంటిపై రైడ్ చేశారు..సౌందర్య ముచ్చట పడి కొనుక్కున్న వెండి వస్తువులు..స్థలాల దస్తా వేజులు బయటపడ్డాయి.

అధికారులు బిత్తరపోయారు. చిల్లర ఎగ్గొట్టడం ద్వారా ఒక కండక్టర్ ఇంత డబ్బు సంపాదించవచ్చా అని నోళ్లు వెళ్లబెట్టారు..అంతలోకి మీడియా వచ్చింది. ఏ.సి.బీ ఉద్యోగి ఒకరు ముందుకు వచ్చి..తాగూరు సినిమా లెవల్లో దేశంలో ఎన్ని ప్రభుత్వ బస్సులున్నాయో.. అందులో ఎంతమంది ప్రజలు ప్రయాణం చేస్తున్నారో..వారికి ఇవ్వాల్సిన చిల్లర ఎంత స్థాయిలో వెగవేయబడుతుందో ఏకరువు పెట్టాడు.

"ఇలా ప్రజలకు ఇవ్వకుండా ఎగవేయబడ్డ చిల్లర ఖరీదు.. నాలుగు రాష్ట్రాల బడ్జెట్ తో సమానం.."చెప్పాడు అలిసిపొయ్యే వివరణ ఇస్తూ..

"ఇంత సమాచారం ఎలా సేకరించగలిగారు.." అడిగాడొక జర్నలిస్ట్.

"నేను కూడా సుందరం బాధితుడ్నే.."చెప్పాతను...ఏ.సి. బీ అధికారి బస్సులో ప్రయాణమా?ఎక్కడ రైడింగ్ కి వెళ్ళినా సగం తట్టేస్తారు కదా?సందేహం తో సతమత మయ్యాడు సుందరం.

వెంటనే అతడి ముఖం స్ట్రయిక్ కాలేదు సుందరానికి.

"ఒకసారి కాదు రెండుసార్లు కాదు పదుల సార్లు చిల్లర ఎగవేత వల్ల నష్టపోయిన బాధితుడ్ని. నాలాగా ఎందరో.." అన్నాడు ఆ అధికారి అతడి పేరు నటేషన్ ఏ.సి.బిలో పనిచేసే క్లర్క్ అతను.తాను చిల్లర ఎగ్గొట్టడం వల్ల జనం ఇంత హర్ట్ అవుతున్నారా?

ఆశ్చర్యంతో తలమునకలయ్యాడు సుందరం. కిందపడి దొర్లాలి అనిపించింది.

"ఇంతకు సుందరం గారు చిల్లర ఎగవేయడం గురించి మీకెవరు ఫిర్యాదు చేశారు?" అడిగాడో జర్నలిస్ట్ రైడింగ్ లో పాల్గొన్న ఏ.సి. బీ చీఫ్ జమదగ్నిని...

"మాకొక అజ్ఞాత వ్యక్తి సుదీర్ఘ మైన లేఖ రాశాడు. గత నాలుగేళ్లుగా సుందరం డ్యూటీ చేసే రూట్లో జర్నీ చేస్తున్నాడట. ఒక్కసారి కాకపోయినా మరొకసారి తనకు రావాల్సిన చిల్లర ఇవ్వకపోతాడా? అని నీటి చుక్కకోసం ఆకాశం వైపు ఆశగా ఎదురు చూసే రైతన్నలా చూశాడట.

ఇక సహించలేక మా అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేసాడు.." చెప్పాడు జమదగ్ని

"అతడి పేరు వివరాలు చెప్పగలరా?.." మీడియా మరోసారి అభ్యర్థించింది.

"మా వృత్తిపరమైన రహస్యాలు బయటపెట్టం.గత నాలుగు

బహుమతి పొందిన కథ

# సుందరం.. సిటీ బస్

రోజులుగా మా అవినీతి నిరోధక శాఖ అధికారులు బృందాలు బృందాలుగా మారి సుందరం డ్యూటీ చేసే రూట్లో ప్రయాణం చేశారు. ఏ ఒక్కరు కూడా తమకు సుందరం మిగిలిపొయ్యిన చిల్లర ఇచ్చాడని చెప్పలేదు..” చెప్పాడు జమదగ్ని,

“టికెట్‌కు సరిపడా చిల్ల తీసుకోమని ఆర్.టి.సి తెగ హెచ్చరికలు జారీ చేస్తుంది కదా..పాపం నిజంగానే బ్యాలెన్స్ ఇవ్వడానికి సుందరం గారి దగ్గర లేదేమో..” ఓ జర్నలిస్ట్ సందేహం వెళ్ళబుచ్చాడు.

“సరిపడా చిల్లర తీసుకొని బస్సు ఎక్కే వాళ్ళని సుందరం ఎంత అవమానంగా చూస్తాడో.. ఒక ఎగ్జాంపుల్ చూడండి..వినండి..” జమదగ్ని చెప్పి ఒక మఫ్టీలో వున్న ఒక కానిస్టేబుల్‌ని ముందుకు నెట్టాడు.

అతడు స్వరం సరిచేసుకొని చెప్పడం మొదలు పెట్టాడు...

“నా పేరు ముఖేష్. ఎప్పుడు మోటర్ బైక్‌పై వెళ్ళే నేను ఆరోజు మా అధికారులు ఆదేశం మేరకు బస్టాప్ దాకా డిపార్టుమెంటు జీపులో వచ్చి మెహిదీపట్నం బస్టాప్‌లో తగినంత చిల్లర తో బస్ ఎక్కాను.

అలా ఎక్కేముందు బస్టాండ్‌లో వున్న ఇద్దరు ముగ్గురు ముష్టివాళ్ళ దగ్గర నేను కరెన్సీ ఇచ్చి చిల్లర తీసుకొని ఎక్కాను. చిల్లర్ల కనపడేలా ముందు జేబులో వేసుకున్నాను. “టిక్కెట్... టికెట్... అంటూ సుందరం నా ముందుకు వచ్చాడు. నా జేబులో కుప్పలు తెప్పలుగా వున్న చిల్లర చూసి నన్నొక ముష్టివాడిగా భావించి ముఖం తిప్పుకున్నాడు. “సార్ నాకు టికెట్..?” అడిగాను.

“ఇస్తాలే..ఆ పక్కన ుచోవయ్యా..” అని ఈసడించుకున్నాడు.

రెండు మూడు సార్లు ముఖం మీద ముఖం పెట్టి “సార్ నాకు టిక్కెట్.?.” మళ్ళీ అడిగాను.

“మిగతా వాళ్ళకు టిక్కెట్ ఇవ్వనీ. చిల్లర వున్నవాళ్ళకు తొందర ఏముంది?.” అన్నాడు. అని ప్రతి ఒక్కరికి టిక్కెట్ వెనుక అవసరం వున్నా లేకున్నా రాసివ్వడం గమనించాను.

కొంతమందినైనా సదరు సుందరం బారినుండి కాపాడాలని వాళ్ళ కాగితాలు తీసుకొని నా దగ్గరున్న చిల్లర ఇచ్చాను.“నీ పని నువ్వు చూసుకో ఇతరులను కెలక్కు.” అని నా దగ్గర చిల్లర కూడా తీసుకోకుండా టిక్కెట్ ఒకటి నా ముఖాన కొట్టాడు.

“ఈరోజు బస్సులో అందరికి నువ్వలా చిల్లర ఇవ్వడం వల్ల నాకొచ్చే ఆదాయం రెండొందలు బొక్క అని సుందరం గొణగడం నాకు విన్పించకపోలేదు. సుందరం పనితీరు మొత్తాన్ని రికార్డు చేసి మా డిపార్ట్ మెంట్‌కి సబ్‌మిట్ చేశాను..” చెప్పడం ఆపాడు ముకేష్. ప్రెస్ వాళ్లు నిట్టూర్చి...“ఇన్ని ఆస్తులు సుందరం కూడ బెట్టాడని మీకెలా తెలిసింది” అడిగాడు సి.ఎన్.ఎన్ రిపోర్టర్.

“సుందరం గురించిన సమగ్ర సమాచారం సేకరించాక.. ఆదాయపు పన్ను శాఖను సంప్రదించాం. వారు రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని సందర్శించి కూపీ లాగారు.

అతడి బంధువుల పేరుతో జరిగిన రిజిస్ట్రేషన్లు. వివరాలతో సహా కూపీ లాగాం.

ప్రతి ఆఫీస్‌లో సుందరం బాధితులు వుండడం వల్ల పని సులువైంది” చెప్పడం ఆపాడు జమదగ్ని.

సుందరం ఆశ్చర్యపోయాడు. తను తిరిగి ఇవ్వకుండా ఆగిపోయిన చిల్లర వల్ల ఇంత మంది శత్రువులయ్యారా? బాప్‌రే... అనుకున్నాడు. సౌందర్యకి మతి పోయింది.

“ఇంతకీ సుందరం గారిని ఇప్పుడు అరెస్ట్ చేస్తున్నారా?..” అడిగాడొక జర్నలిస్ట్.

“అరెస్ట్‌లు... ఎప్పుడూ జరిగేవి..

బహుమతి పొందిన కథ

# సుందరం.. సిటీ బస్

కానీ మొదటిసారిగా ఒక ప్రయోగం చేస్తున్నాం..” అన్నాడు జమదగ్ని.

“ఏంటది..” అడిగింది మీడియా..“వెయిట్ అండ్ సీ..” అని జమదగ్ని మౌనం వహించాడు.

“టిక్కెట్... టిక్కెట్..”అంటున్నాడు సిటీబస్ కండక్టర్.. సుందరం వందరూపాయల కాగితం ఇచ్చాడు.

సదరు కండక్టర్ తీసి పర్సులో వేసుకొని కనీసం సుందరం ముఖం వైపు కూడా చూడలేదు.

“ఎక్కడ మర్చిపోతాడో మహానుభావుడు” సుందరం లో టెన్షన్ మొదలైంది.

“సరే.. కనీసం టిక్కెట్ వెనకైనా రాసివ్వండి సర్..” బ్రతిమాలాడు.

“అందరికిలా రాస్తూ పోతే మాకున్న కాస్త సమయం దొబ్బిందయ్యా..స్టేజీ వచ్చేముందు గుర్తు చెయ్యి చిల్లర ఇస్తా..,” చెప్పాడు కండక్టర్. చేసేది ఏమీ లేక సుందరం మౌనం వహించాడు. అతడు దిగాల్సిన స్టేజీ వచ్చింది. “సార్ చిల్లర.?.” అడిగాడు.

“ఏం చిల్లరయ్యా బాబూ... ముందు దిగు..బస్సు ట్రాఫిక్‌లో వుంది..” అని మెడపట్టి భయటకు గెంటేసినంత పని చేసాడు.

సుందరం అరిచే లోపు బస్సు వెళ్ళిపోయింది.

“దొంగనా డ్యాష్..” కసిగా తిట్టాడు. కాళ్ళీడ్చుకుంటూ ఇంటి దారి పట్టాడు.

ప్రక్కరోజు సౌందర్య....“ఏమండోయ్ బాహుబలి ది కంక్లూజన్ వచ్చిందట టిక్కెట్స్ బుక్ చేయండి..”చెప్పింది. ఆన్ లైన్లో వందరూపాయలు ఎక్కువ పెట్టి టికెట్ బుక్ చేస్తూ “దోపిడీ రాజ్యం” అరిచాడు.

“మీ ఆర్.టి.సి కంటే దోపిడీ కాదులే కానివ్వండి..” అంది.

“ఇంత ఆస్తి సంపాదించి పెట్టిన మా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను అంటే వూరుకోను..” అన్నాడు.

“ఆ... అనుభవంతోనేగా చెబుతున్నా... మా చెల్లెలు సువర్ణ భర్త రాంబాబు లెక్చరర్... మొన్నామధ్య ఏదో పెళ్లికి పెళ్లాల్ని వస్తే నా దగ్గర ఆ మధ్య నా నగలు తీసుకెళ్ళింది తెల్సా...

కండక్టర్‌కి నన్ను ఇచ్చి చేశారని ఎగతాళి చేశారు. ఇప్పుడు కండక్టర్ భార్య దగ్గరే దానికంటే ఎక్కువ నగలున్నాయ్.. ఇదంతా మీ కండక్టర్ ఉద్యోగం మహిమ...” అంది.

“అందుకే మా డిపార్టుమెంటును తూలనాడకు..” చెప్పాడు.

“సర్లే. సాయంత్రం కాస్త ముందుగా వెళ్దాం..” అంది.

“సినిమా హాల్ రూట్లో బస్సులు తక్కువగా వుంటాయ్..కాస్త ముందుగా వెళ్దాం” అంది.

సుందరం అదిరిపడి" బస్సెందుకే , వోలా క్యాబ్‌కి వెళ్దాం.” అన్నాడు.

“ఈ మధ్య మీరు మీ రాష్ట్ర రోడ్డు సంస్థ బస్సులను వాడ్డం లేదు ఏం..” అడిగింది.

బస్సులో కండక్టర్‌లు చిల్లర ఎగ్గొట్టడం గుర్తొచ్చి... “ఆ ఒక్కటీ అడక్కు.” అని వీధిలోకి వెళ్ళి ఆటో ఆపాడు.

ఎంతకీ క్యాబ్ బుక్ చేయడానికి నెట్ సెట్ కాకపోవడంతో.నెల తర్వాత డిపో మేనేజర్ పార్వతీశం పిలువుతో డిపోకి వెళ్ళాడు.

ఈసారి డిపో మేనేజర్ 'ఊస్టింగ్” లెటర్ ఇచ్చాడు. “సార్..” పెద్దగా అరిచాడు సుందరం

“మేం పెట్టిన పరీక్షలో నువ్వు ఫెయిల్ అయ్యావు.. మన డిర్టుమెంటు మరియు అవినీతి నిరోధక శాఖ నీలో పరివర్తన రావాలని నెలరోజుల పాటు సామాన్య ప్రయాణికుడిగా బస్సులో వెళ్లమన్నాం.. నువ్వేం చేశావ్ 'క్యాబ్ లను బుక్ చేసుకొని

బహుమతి పొందిన కథ

వెళ్ళావ్..నీ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడమే కాక..నిన్ను ఉద్యోగం నుండి డిస్మిస్ చేస్తున్నాం... త్వరలో నీకు జైల్లో చిప్పకూడు తప్పదు." అన్నాడు మేనేజర్ పార్వతీశం.

"సార్ పెళ్ళాం గలవాడ్ని" బ్రతిమాలాడడం మొదలు పెట్టాడు.

"పెళ్ళాంకే ఇన్ని తప్పులు చేసావ్.. పిల్లలు వుంటే , ఇక ఎన్ని తప్పులు చేసే వాడివి.." హూంకరించాడు

మేనేజర్. "సార్..సార్.." బ్రతిమాలుతున్నాడు సుందరం...

"ఏమండోయ్... ఏమండోయ్.". సౌందర్య పిలుపుతో లోకంలోకి వచ్చాడు.

"ఇదంతా కలా.." అన్నాడు భార్య చెయ్యి పట్టుకొని...

"ఏదంతా.." అడిగింది. "ఇప్పుడు కన్నది.." అన్నాడు.

"ఆ విషయం నాకు తెలీదు కానీ.. మీకేదో కొరియర్ వచ్చింది చూడండి.." అంది.

వణికే చేతుల్లో కవర్ విప్పాడు..అది అతడి 'ఊస్టింగ్' ఆర్డర్.. అందులో సారాంశం...

"ఇక నీసేవలు మా సంస్థకు అవసరం లేదు." ఆ ఆర్డరు తో పాటూ మరో లెటర్ వుంది.

"సుందరంకి.. మీ మీద వచ్చిన అనేకానేక కంప్లైంట్స్ తర్వాత... డిపో మేనేజర్‌గా నేనే రక రకాల వేషాలు మార్చి ప్రయాణం చేశాను.. ఒక్కసారి కూడా నువ్వు చిల్లర వెనక్కి ఇవ్వలేదు.. పైగా నేను పథకం ప్రకారం ఐదువందల రూపాయలు జెరాక్స్ నోటు ఇస్తే. దాంట్లో నూటా ఏభయి రూపాయలు తిరిగి ఇవ్వకుండా కుక్కుర్తి పడ్డావు... నీలాంటి వ్యక్తి డిపార్టుమెంటుకి , సమాజానికి చాలా ప్రమాదకరం..మీపై క్రిమినల్ చర్యలు క్కూడా డిర్టుమెంటు ఆదేశాలు జారీ చేస్తుంది."

"ఓర్నాయనో నాకొంప మునిగింది.". ఏడవడం మొదలు పెట్టాడు.

"ఏమైందండీ.. అడిగింది సౌందర్య. లెటరూ.. సస్పెన్షన్ ఆర్డరూ భార్య చేతికి ఇచ్చాడు సుందరం.

★★★

## అద్దెకు పోలీసులు

మీకు ఎస్కార్టుతో భద్రత కావాలా.. శిక్షణ పొందిన పోలీస్ జాగిలం.. వైర్‌లెస్ సెట్‌తో పోలీసులు మీ వెంటే ఉండాలా? అంతేకాదు, ఏకంగా పోలీసు స్టేషన్‌ను అద్దెకు తీసుకుంటారా? అయితే రోజుకు కేవలం రూ.34,000 ఖర్చుచేస్తే ఇవన్నీ మీకు అందుబాటులో ఉంటాయి. అవునే ఇదేదో విదేశాల్లో కాదు. మనదేశంలోని అదీ దక్షిణాది రాష్ట్రం కేరళలోనే ఈ పథకం అమలు చేస్తున్నారు. వాస్తవానికి ఇది పాత పథకమే.. తీవ్ర విమర్శలను ఎదుర్కొన్న ఈ పథకాన్ని కొత్త రేట్లతో మళ్లీ కేరళ ప్రభుత్వం ప్రారంభించడం గమనార్హం.

ఇటీవల కేరళ ప్రభుత్వ విడుదల చేసిన ధరల పట్టిక ప్రకారం.. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ర్యాంక్ అధికారిని నియమించుకుంటే రోజుకు రూ. 3,035 నుంచి రూ. 3,340 వరకు ఖర్చవుతుంది. దీని కంటే తక్కువ మొత్తంలో కావాలంటే సివిల్ పోలీస్ (స్నేహపూర్వక పౌరుగు కానిస్టేబుల్) సేవలకు రూ. 610, పోలీసు జాగిలం అయితే రూ. 7,280, వైర్‌లెస్ పరికరాలను రోజువారీ అద్దెకు రూ. 12,130 తీసుకుంటారు. పోలీస్ స్టేషన్ అద్దెకు కావాలంటే రూ.12,000 చెల్లిస్తే సరి. రళ ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం.. ప్రైవేట్ పార్టీలు, వినోదాలు, సినిమా షూటింగ్‌లకు పోలీసులను అద్దెకు తీసుకోవచ్చు.

బహుమతి పొందిన కథ

# కాశీనాథుని కాఫీపురాణం

కామెడీ కథ



టి .వెంకటప్పయ్య

తిరుపతి, పార్వతి దంపతులకు సంతానం లేకపోవడంతో, ఎక్కని కొండ గానీ, దర్శించని దేవుడు గానీ లేడు.

తిరుపతి తల్లి వరలక్ష్మమ్మ కూడా ఎన్నో మొక్కులు మొక్కుకుంది. తిరుపతికి 35 సం.ల వయస్సులో వారి పుణ్యం

ఫలించి పార్వతి పండంటి మొగ బిడ్డను ప్రసవించింది.

బామ్మ వరమ్మ కాశీనాథ్ అనే ఆ వంశాంకురాన్ని అల్లారు ముద్దుగా పెంచుతూ, వాడికి కాఫీ అలవాటును

ఉగ్గుగిన్నెతో ఆరంభం జేసి పోతులోటా దాకా తెచ్చింది. ఓ పెద్ద ఫ్లాస్కుతో స్కూల్ కెళ్ళి గంట గంటకూ ఓ గ్లాసుడు కాఫీ

తాగేవాడు. కాలేజీ లోనూ అదే తంతు. అన్నం అయినా మానేయగలడు కానీ, కాఫీ లేకుండా వుండలేడు. ఫ్రెండ్సుకు

కూడా ఇవ్వకుండా గుట్టుగుట్టుగా తాగేవాడు. ఇదంతా చూసి ఫ్రెండ్స్ హైస్కూల్ లోనే "కాఫీనాథ్" అని పేరు పెట్టేసారు.

ఆవూర్లో ఉన్న పన్నెండు కాఫీ హోటల్స్ కూ ద్వాదశ కాఫీ క్షేత్రాలు గా పేరెట్టి ఏడిపించే వారు.

ఇన్నేసి కప్పులు కాఫీలు తాగినా చదువులో మాత్రం ఫస్ట్ వచ్చేవాడు. "చదువులో అంతా వాళ్ళ తాత పోలికే నా మనుమడు" అని బామ్మ మురిసిపోతూ ఉంటే తిరుపతి "అమ్మా! తాత చదివింది ఏడో క్లాసేనట గదా!" అంటే

ఎవరా చెప్పిన కుక్క... ఒరే తిక్క సన్నాసీ.. ఈ రోజుల్లో ఎం.ఏ చదువు ఆయనగారి రోజుల్లో పదో తరగతికి సమానం

"రా!" అనేది. ఎందుకొచ్చిన గొడవ! ఆవిడ ఆనందం ఆవిడది అని వూరుకునే వారు.

కాశీనాథ్ డిగ్రీ పాసయి బ్యాంక్ పరీక్ష రాసి పెద్ద ఆఫీసరు అయ్యాడు. కామేశ్వరితో వివాహం అయ్యాక బామ్మ కూడా కాశీనాథ్ తో వచ్చి ఉంటోంది. జీతం బాగానే ఉన్నా కామేశ్వరికి రోజురోజుకూ వాళ్ళిద్దరి కాఫీ గోలతో చిరాకు ఎక్కువవుతోంది. కాఫీ ఖర్చుకే పదివేలు అవుతోంది. పాలవాళ్ళూ, కాఫీపొడి షాపులవాళ్ళు అమ్మా మీకు గానీ కాఫీ హోటల్ గానీ ఉందా? ఇన్నేసి కిలోలు ఏమి చేస్తున్నారని అడగడం, నవ్వడం చాలా అవమానకరంగా అనిపించేది.

వాళ్ళ నాన్నా వాళ్ళతో, చుట్టాలతో, డాక్టర్లతో చెప్పించి చూసింది. ఫలితం సున్న. వాళ్ళ లెక్క వాళ్ళదే. మూడు కిలోల కాఫీ పొడి, ఆరు కిలోల పంచదారగా సాగుతోంది ఆ సంసారం "నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు" అన్న రీతిలో ఎవర్నీ లెక్కజేసేవారు కాదు.

ఓ శనివారం సాయంత్రం బామ్మ కూరలకని వెళ్ళి బజార్లో ఎవరో ఇచ్చారని ఒక కరపత్రం

బహుమతి పొందిన కథ

# కాశీనాథుని కాఫీపురాణం

తెచ్చింది. అది చదివుతూనే "అమ్మా..కామూ.. ఓ సారి మా సన్నాసికి ఫోన్ కలుపు అర్జెంటుగా మాట్లాడాలి" అంది. బామ్మ ఆరోగ్య సమస్యో ఏమో మనకెందుకని రింగ్ చేసి ఇచ్చింది. బామ్మ ఫోన్ అందుకుంటూనే... ఒరే.. అడ్డగాడిదా! నువ్వు

"అర్జెంటుగా రావాల్రా "అంది. " నేను ఆఫీసులో ఉన్నా జాగర్తగా మాట్లాడు. ఇక్కడ బ్యాంకు మీటింగు లో ఉన్నానే బామ్మా!6 గంటలకు వస్తాను" అని చెప్పి, ఆరు కొడుతుండగా రానే వచ్చాడు కాశి.

"ఒరేయ్! కాశీ! నాకా వయసయి పోయింది. ఈ పోటీల్లో నేను పాల్గొనే వయసులేదు. నువ్వే పాల్గొని ఎలాగయినా మన పరువు నిలబెట్టాల్రా నాయనా!"అంది.

"పోటీ ఏమిటి? పాల్గొనడం ఏమిటి? సరిగ్గా అర్థమయేట్టు చెప్పు బామ్మా! సస్పెన్సు లో పెట్టకు దయచేసి, చిరాగ్గా ఉంది అసలే" అనగానే.. ఓ



పాంప్లెట్ చేతికిచ్చింది.

దాని సారాంశం ఏమిటంటే, కాఫీడే కంపెనీ వాళ్ళు ప్రచార నిమిత్తం ఆదివారం ఉదయం టవున్ హాల్లో ఉచితంగా తాగినవాళ్ళకు తాగినంత కాఫీ, మరియూ వరుసగా ఆపకుండా ఎవరు ఎక్కువ కాఫీ కప్పులు తాగితే వారికి "కాఫీడే కింగ్" బిరుదు ప్రదానం, మరియూ 10 వేల నగదు బహుమతీ పెద్ద షీల్డూ ఇస్తారట. చదివి బామ్మ వైపు చూడగానే

"ఒరే తిక్క సన్నాసీ... ఇంకా ఆలోచన ఏంటి రా! రేపు మనం వెళ్తున్నాం అంతే!" అంది.

కామేశ్వరి గుర్రుగా చూచింది.

"ఒరే 10వేల డబ్బా.. పేరుకు పేరూను.."అని గొణిగింది బామ్మ.

"సర్లేవే! నీ సరదా ఎందుకు కాదనాలి! వెళ్దాం లే!" అనగానే

బహుమతి పొందిన కథ

# కాశీనాథుని కాఫీపురాణం

హమ్మయ్యా అని వూపిరి పీల్చుకుంది బామ్మ.

ఆదివారం ఉదయాన్నే కాఫీ టైముకు ఇవ్వలేదని ఇద్దరూ గోల చేస్తుంటే. "అక్కడకు వెళ్ళి ఎలాగూ తాగుతారు కదా గ్యాలన్లు..గ్యాలన్లూ.. ఇక్కడకూడా ఎందుకు?" అంది చిరాగ్గా కామేశ్వరి.

"దేని రుచి దానిదేనే పిచ్చ పక్షీ! నువ్వేళ్ళి రొండు పోతులోటాల కాఫీ పట్రా! సరదాగా తాగేసి వెళ్తాము" అనగానే..

"ఖర్మరా బాబూ!" అనుకుంటూ

వంట గదిలోకి వెళ్ళింది కామేశ్వరి.

కాఫీ సేవనం అయ్యాక.. "వెళ్ళొస్తాం! జాగ్రత్త! వీలుంటే నువ్వూ రా!" అని చెప్పి ఆటో ఎక్కి టవున్ హాలుకు తరలి వెళ్ళారు. అక్కడ జనం గుంపులు గుంపులు గా ఉన్నారు.

"బామ్మా మనం నెగ్గుతామటే ఇంత మందిలో"అంటుంటే..

"ఒరే పిచ్చి తండ్రీ! ఈ వరమ్మ పెంపకం! చదువైనా సరే... ఏ పోటీ అయినా సరే.. ఈ వరమ్మ మనుమడు

నెగ్గాల్సిందే! తాత గారిని మనసులో తలుచుకుని బరిలోకి దిగరా వెర్రినాగన్నా! అని దీవించింది.

11 గంటలవరకూ ఉన్న రికార్డు ప్రకారం.. 10 కప్పులు వరుసగా తాగిన వాడు మాత్రమే మొదట్లో ఉన్నాడు బరిలో. కొంత మంది రొండు మూడు కప్పులకే వాంతులు చేసుకున్నారు. ఇవన్నీ విన్న బామ్మ "ఒరే! చిట్టి తండ్రీ అధైర్య పడకు! అనుభవం మీద చెప్తున్నా, నువ్వు వీజీగా 20 కప్పులు తాగగలవు." అని పునరాశీర్వచనం చేసి బరిలోకి దింపింది. కాశీనాథ్ అలవోకగా 20 కప్పులు తాగేసాడు. అందరూ చప్పట్లు కొట్టారు. మరికొంత మంది 4-5 కప్పులకే వాంతులు చేసుకుంటూ ఉండడంతో జయం మనదే అన్న ధీమా ఏర్పడింది. ఇంకో గంట అక్కడే ఉండి ఇంటికి వచ్చేసారు. ఇకనైనా మొహం మొత్తి కాఫీ మానేస్తారేమో అన్న ఆశతో ఎదురుచూస్తూ ఉన్న కామేశ్వరికి బామ్మ గొప్పగా ఆటో దిగుతూనే బొటనవేలు పైకెత్తి విజయం మనదే అని చూపిస్తూ "మా యిద్దరికీ రెండు పెద్ద కప్పుల కాఫీ ఇయ్యవే! చాలా అలసిపోయామివాళ!" అనగానే మూతి తిప్పుకుం టూ వంటింట్లోకి వెళ్ళింది కామేశ్వరి.

కాఫీ డే వారిచే ఘన సన్మానం. 10 వేలు నగదుతో విజయగర్వంతో ఇల్లు చేరాడు. ఆ పక్కరోజు సాయంత్రం ఆఫీసు నుండి ఇంటికి రాగానే కళ్ళు తిరిగినట్లై సోఫాలో కూర్చొండి పోయాడు కాశీనాథ్. వెంటనే కామేశ్వరి "ఫ్యామిలీ డాక్టర్ వద్ద అర్జెంట్ అప్పాయింటుమెంటు తీసుకుంటాను. మీరిద్దరూ ఆటో ఎక్కి రండి" అని హడావిడిగా ఆందోళనగా వెళ్ళిపోయింది కామేశ్వరి.

డాక్టర్ పరీక్షలు చేస్తూ "అమ్మా! ఉండండి. చివరిగా ఈ రక్త పరీక్ష అని చెప్పి ఓ ఇంజెక్షన్ నీడిల్ తో రక్తం తీస్తుండగా భయం వేసి కళ్ళు మూసుకున్నాడు కాశి.

"డాక్టర్ ఓ మై గాడ్! అన్నాడు. కాశీనాథ్ "ఏమైంది డాక్టర్!చెప్పండి! అన్నాడు కళ్ళు తెరిచి" అన్నాడు.

"ఇది రక్తమా లేక కాఫీనా? ఇదేమిటి రక్తం కాఫీ కలర్లో ఉంది?" అన్నాడు.

ఆశ్చర్యకరంగా ఇంజెక్షన్ సిరింజి లో కాఫీ ఉంది. మీరు ఎక్కువ కాఫీ తాగుతారా? అన్న డాక్టర్ ప్రశ్నకు తలూపాడు కాశి. కామేశ్వరి ఏమైంది డాక్టర్ అన్న ప్రశ్నకు

"అమ్మా.. ఇలా అంటున్నందుకు మరోలా అనుకోకండి. బ్రాందీ, విస్కీకి దీనికి తేడా లేదు. అవి తాగితే రక్తం ఎలా చెడిపోతుందో ఇదీ అంతే! ఇంకా కంటిన్యూ చేస్తే ప్రాణానికి ప్రమాదం" అనగానే భయంతో చెమటలు పట్టాయి

**బహుమతి పొందిన కథ**

కాశీకి.

"హయ్యో అంత మాట అనకండి డాక్టర్" అని మంగళ సూత్రాలు కళ్ళకద్దుకొంది

"ఈ రోజునుండి కాఫీ పూర్తిగా మానేసి నేను ఇచ్చిన ట్యాబ్లెట్స్ వాడితే తప్ప ఈ వ్యాధికి మరో మార్గం లేదు" అనగానే,

అలాగే డాక్టర్! అన్నాడు కాశీ గద్గదస్వరంతో ఏడుపు ముఖం పెట్టుకుని.

ఓ రోజు సూపర్ బజార్లో కామేశ్వరికి కనబడ్డ డాక్టర్ "ఎలా ఉన్నారు మీ వారు?" అన్నాడు నవ్వుతూ.

కామేశ్వరి "చాలా ధన్యవాదాలు డాక్టర్! ఆయన కాఫీ పిచ్చి మాన్పించినందుకు" అంది. "అదేముందమ్మా ఒక చెడు అలవాటు మాన్పించడానికి అబద్ధాలు ఆడడం తప్పేమీ కాదు కదా!" అన్నాడు. వయసుడిగిన బామ్మ కాలధర్మంచెందడం కూడా ఆ కాఫీ కారణంగానే అని గట్టిగా నమ్మబలికింది కామేశ్వరి. కాశీనాథ్ ప్రస్తుత శేషజీవితం

ఫ్లాస్కులనూ, కాఫీకప్పులనూ, తనకొచ్చిన షీల్డును ప్రతిరోజూ చూసుకుంటూ, గత స్మృతులు నెమరేసుకుంటూ కాలం గడుపుతున్నాడు. (సమాప్తం )

# అవి - ఇవి

## పిల్లల పై స్టాంపులు అంటించి పోస్టులో పార్శిల్.

యూరప్ దేశాలకు యూఎస్ మెయిల్ ద్వారానే పార్శిళ్లు పంపే అవకాశం ఉండేది. 1913లో స్థానికంగా పార్శిల్ సదుపాయం అందుబాటులోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలు కూడా ఆ సౌకర్యం పొందాయి. కొందరు తల్లిదండ్రులకు రైలు ప్రయాణాలు ఖరీదైనవిగా ఉండేవి. అందువల్ల అతి తక్కువ ధరలకు అందిస్తున్న ఈ సేవలను ఎందుకు ఉపయోగించుకోకూడదని వాళ్లు భావించారు.

జోయ్ సిల్వియా అనే రీసెర్చర్ వెల్లడించినదాని ప్రకారం, అమెరికాలోని ఒహియోకి చెందిన ఒక జంట వారి పసికందును ఒకటిన్నర కిలోమీటరు దూరంలోని అమ్మమ్మ ఇంటికి పంపాలనుకున్నారు. పోస్ట్‌మ్యాన్ వెర్నాన్ ఆ పసికందును సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చారు. అందుకు ఆ కుటుంబం డిస్కౌంట్ పోగా 15 సెంట్లు మాత్రమే చెల్లించాల్సి వచ్చింది. 50 డాలర్ల బీమా సదుపాయం కూడా ఉంది.

ఈ సంఘటనను న్యూయార్క్ టైమ్స్ రిపోర్ట్ చేసింది. బిడ్డను తీసుకెళ్లేందుకు పోస్ట్‌మ్యాన్ వచ్చేప్పటికి అంతా సిద్ధం చేశారు. పోస్ట్‌మ్యాన్ వెర్నాన్ బాలుడిని పోస్టు కార్డుపై ఉన్న చిరునామా ప్రకారం, బాలుడి అమ్మమ్మ లూయిస్ బీగల్ వద్దకు సురక్షితంగా చేర్చినట్లు న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. ఈ కథనం ప్రచురితమైన తర్వాత, తాను ఒక బిడ్డను దత్తత తీసుకోవాలని అనుకుంటున్న ఒక వ్యక్తి నుంచి యూఎస్ పోస్ట్‌మాస్టర్ జనరల్ ఫ్రాంక్ హిచ్‌కాక్‌కు ఒక అభ్యర్థన వచ్చింది.

''పార్శిల్ చేయడానికి నిబంధనలు ఏంటో చెబితే ఆ మేరకు మేం పాపాయిని సిద్ధం చేసుకుంటాం. ఎందుకంటే ఎక్స్‌ప్రెస్ పోస్టు సర్వీసులు అప్పుడప్పుడు దారుణమైన సర్వీసులను అందిస్తున్నాయి'' అని అందులో రాసి ఉంది. దీనిపై స్పందించిన యూఎస్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం ఒక ప్రకటన చేసింది. తేనెటీగలు, కీటకాల వంటివి కాకుండా పోస్టు ద్వారా పంపగలిగిన జీవులను మాత్రమే పోస్టల్ సర్వీసు ద్వారా అందజేస్తామని అందులో పేర్కొంది.



# అవి - ఇవి

## ఒక బిస్కెట్ ఖరీదు లక్ష

చిన్న బిస్కెట్ ప్యాకెట్ కొంటే అందులో ఒక బిస్కెట్ మిస్సయింది. ప్యాకెట్లో లేని ఆ ఒక్క బిస్కెట్ విలువ ఎంత ఉంటుంది?. నిజానికి అదేం బంగారు బిస్కెట్ కాదు కాబట్టి దాని విలువ చాలా తక్కువే ఉంటుంది. కానీ ఆ ఒక్క బిస్కెట్ కోసం ఐటీసీ ఫుడ్స్ వారు రూ.1 లక్ష జరిమానాను ఎదుర్కోవాల్సి వచ్చింది, తమిళనాడు రాజధాని చెన్నైలో పి.దిల్లిబాబు అనే వ్యక్తి ఇటీవల సన్ ఫీస్ట్ మ్యారీ లైట్ అనే బిస్కెట్ ప్యాకెట్ కొన్నాడు. 'ఈ ప్యాకె ట్లో 16 బిస్కెట్లు ఉంటాయి ఆ ప్యాకెట్ రేపర్పై ఉంది. అది చూసిన దిల్లిబాబు సరదాకి ప్యాకెట్ ని బిస్కెట్లు లెక్కించాడు. ఒక బిస్కెట్ లెక్క తగ్గింది. తప్పుడు ప్రచారం చేస్తూ కంపెనీ మోసం చేస్తోందంటూ నేరుగా ఆయన తిరువల్లూర్ జిల్లా వినియోగదారుల ఫోరమ్ వద్ద కెళ్లి కేసు వేశారు. ప్యాకెట్ను తయారుచేసిన ఐటీసీ ఫుడ్స్ సంస్థపై రూ.100 కోట్ల పెనాల్టీ వేయాలని కోరారు. సరైన వ్యాపార విధానాలు అవలంభించని కారణంగా రూ.10 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో సేవా లోపాన్ని ఎత్తిచూపారు. ప్యాకెటన్ను బరువు ఆధారంగా విక్రయిస్తామేగానీ అందులో ఉన్న బిస్కెట్ల సంఖ్యను బట్టి కాదు అంటూ తయారీసంస్థ చేసిన వాదనలను వినియోగదారుల ఫోరమ్ పట్టించుకో లేదు. 'రేపర్పై ఉండే సమాచారంతో సంతృప్తి చెందిన వినియోగదారులే ఆయా వస్తువులను కొంటారు.. బరువును చూసి కాదు ఇందులోని బిస్కెట్ల సంఖ్యను చూసే కొనండి అని రేపర్ పై ప్రత్యేకంగా ముద్రించి ఉంది! అంటూ కోర్టు గుర్తుచేసింది. వినియోగదారునికి రూ.1 లక్ష నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించింది. కోర్టు ఖర్చుల కింద మరో రూ.10 వేలు అందించాలని సూచించింది.

## ఈ స్కూల్‌లో ఫీజు లేదు

సాధారణంగా ప్రైవేటు స్కూల్ అనగానే ఏం గుర్తుకు వస్తుంది. ఏముంది స్కూల్ ఫీజు అంటారా. అయితే ఈ పాఠశాలలో మాత్రం అసలు ఒక్క రూపాయి కూడా ఫీజుగా తీసుకోరు. అసలు డబ్బుల మాటే అక్కడ వినిపించదు. మరి డబ్బులు తీసుకోకుండా ఓ ప్రైవేటు పాఠశాలను ఎలా నడిపిస్తున్నారు అని అనుకుంటున్నారా. అయితే ఇదేదో విరాళాలు, ఛారిటీల ద్వారా వచ్చే సొమ్ముతో నడిపిస్తున్నారా అంటే పొరపాటే. ఎందుకంటే దాన్ని నడిపిస్తుంది ఇద్దరు వ్యక్తులే. అసలు ఇలాంటి స్కూల్‌ను ఎందుకు ప్రారంభించారు అని అనుకుంటున్నారా. దాని వెనక పెద్ద లక్ష్యమే ఉందని చెబుతున్నారు దాని వ్యవస్థాపకులు.ఈ వినూత్నమైన ప్రైవేటు స్కూల్ అసోం రాష్ట్రంలో ఉంది. ఇక్కడ వారానికి 25 ప్లాస్టిక్ బాటిల్స్ తీసుకువచ్చిన విద్యార్థుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పాఠాలు చెప్తారు. పర్మితా శర్మ, మాజిన్ ముక్తర్ కలిసి అస్సాం రాజధాని దిస్పూర్‌లో ఈ పాఠశాలను ఏర్పాటు చేశారు. 2016 జూన్‌లో ది అక్షర్ స్కూల్‌ను ప్రారంభించారు. అయితే వీరు పాఠశాల ప్రారంభించడానికి పెద్ద కారణమే ఉందని పేర్కొన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న రెండు ప్రధాన సమస్యలను గుర్తించారు. ఒకటి ప్లాస్టిక్ వేస్టేజ్ కాగా.. మరొకటి నిరక్షరాస్యత. ఈ రెండు సమస్యలను తీర్చాలంటే ఒక స్కూల్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ఇక ఈ పాఠశాలలో చదివిన, చదువుతున్న పెద్ద తరగతి విద్యార్థులు.. వారి కన్నా చిన్న తరగతుల విద్యార్థులకు చదువు చెబుతున్నారు. ఈ నిర్ణయంతో వారు చదువుకోవడమే కాకుండా ఆదాయన్ని కూడా ఆర్జించవచ్చని ది అక్షర్ స్కూల్ యాజమాన్యం పేర్కొంటోంది. ఇక్కడి విద్యార్థులకు సమాజంలో ఎలా మెదులుకోవాలి, వారికి విలువలు, ప్లాస్టిక్ రీసైక్లింగ్, కార్పెంటరీ పనులు, గార్డెనింగ్ వంటి పనులను నేర్పిస్తున్నారు. దీంతో ఇక్కడి స్కూల్‌లో విద్యార్థుల్లో స్కూల్ డ్రాపౌట్స్ తగ్గినట్లు స్థానికులు చెబుతున్నారు

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్ సీరియల్





డా. పులిచెర్ల సాంబశివరావు

ముళ్ళకిరీటం
మహారాణాప్రతాప్ మేవాడ్ ప్రభువు! పేరుకు ప్రభువు! కానీ రాజధాని లేదు!!. ఉత్తమవంశసంజాతుడైన ప్రతాప్ తన పూర్వుల ప్రాభవాన్ని తిరిగి నిలబెట్టడానికి కంకణం కట్టుకున్నాడు. కానీ, రాజ్యంతో పాటు మహాసంపన్నుడైన అక్బర్ చక్రవర్తితో శత్రుత్వం గూడా సంక్రమించింది...
పూర్వుల వైభవాన్ని తెలిపే బిరుదులన్నీ ప్రతానికి ప్రాప్తించాయి. మహారాణా అని అంతా గొప్పగా పిలుస్తున్నారు. కానీ కోశాగారం ఖాళీగా వుంది. సైన్యం నామమాత్రం! ఎప్పటికైనా అదృష్టచక్రం తిరిగి, తన ప్రయత్నాలు ఫలిస్తాయని ప్రతాప్ విశ్వాసం.
అవతల, అక్బర్ ముస్లింలనందర్నీ ఐక్యపరచి మహాసామ్రాజ్యాన్ని ఏకచ్ఛత్రాధి పత్యంగా పాలించడానికి రంగం సిద్ధంచేశాడు. గొప్ప రాజనీతితో ఉదారతను ప్రదర్శించి హిందువులను నమ్మించి రసపుత్రవీరులను తన కొలువులో చేర్చుకొని వెలిగి పోతున్నాడు. 1.
మార్చి 1572 కుంభల్గడ్ మేవాడ్ సర్దారులంతా రాజప్రాసాదంలో సమావేశమయ్యారు. పురోహితులు వేదమంత్రాలు పఠిస్తున్నారు.
మహారాణా ప్రతాపసింహుడు మంగళస్నానం ఆచరించి సలుంబ్రాకృష్ణసింహుడు మొదలైన పెద్దలు వెంటరాగా, ఠీవిగా వచ్చి సింహాసనాన్ని అధిష్ఠించాడు. మంగళవాద్య ఘోష మిన్నుముట్టింది. కన్నులపండువుగా జరుగుతున్న ప్రతాపుని పట్టాభిషేకమహోత్సవాన్ని చూడటానికి వచ్చినవారంతా అమితోత్సాహంతో "రాణాప్రతాప్కి జై" అని నినాదాలు గావించారు. మహారాణా ప్రతాపుడు వినమ్రుడై నమస్కరించి నిలిచాడు.
ధీరగంభీరుడైన ఆ వీరసింహుణ్ణి అంతా కన్నులారా చూశారు. ఆరడుగుల పొడగరి. విశాలమైన నుదురు. కొట్టవచ్చినట్లుండే కోర మీసాలు, అన్నిటికంటే మించి మిలమిల మెరిసే కన్నులు. అవి కన్నులు కాదు. భగభగమండే అగ్నిగోళాలు! తీవ్రమైన ఆకాంక్షను సూచించే చూపులు! ఆ మహాపురుషుని బాహ్యరూపాన్ని ఎందరో చిత్రకారులు చిత్రించి తమ జీవితాలను సార్థకం గావించు కున్నారు. తలకు గట్టిగా చుట్టబడిన తలగుడ్డా, పసుపుపచ్చని పొడుగైన చొక్కా నడుము చుట్టూ వున వస్త్రమూ... అన్నీ ఆ దేశభక్తుని స్పర్శచే పునీతమయ్యాయి.
జీవితంలో పడిన కష్టాలూ, ఎదుర్కొన్న వ్యతిరేక పరిస్థితులూ ప్రతాపునికి ఓర్పునూ, స్థైర్యాన్నీ, ధైర్యాన్నీ పెంపొందించాయి.
తన దేశం అంటే అంతులేని ప్రేమ! ఎంత గొప్ప త్యాగమైనా దేశరక్షణ కోసం చేయడానికి వెనకాడని మనస్సు! బాల్యంలో అతడు తిరిగిన వాతావరణం ప్రతాపుని జీవితలక్ష్యాన్ని, జీవితతత్వాన్ని నిర్దేశించింది! సాటి రాజపుత్రుల కంటే భిన్నమైన వ్యక్తిగా మహారాణాప్రతాపుడు కీర్తింపబడటానికి అదే కారణం! భిల్లులను ఆటవికులుగా, అంటరానివారిగా ప్రతాప్ ఎన్నడూ భావించలేదు. పైగా వారిని మిత్రులుగా, గురువులుగా గౌరవించాడు. విలువిద్యానైపుణ్యం వారి వద్ద నుండి నేర్చుకున్నాడు.

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్

**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్దుర్గ కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఇవతల సోదర భారతీయులు – అంతఃకలహాలతో కుమ్ముదుమ్మవుతున్నారు!ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు.అక్కడ ‘ఓం నమశ్శివాయ!’ అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . ‘ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకూరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగంల్లుడు కోపంతో అక్బర్ తో చేతులు కలుపుతాడు . .**ఇక చదవండి**

కష్టాలనెదుర్కొనే మనస్థితీ, నిరాడంబర జీవనం భిల్లుల సాహచర్యంలో ప్రతాపునికి అలవడినాయి. పేదరికమంటే ఏమిటో ప్రత్యక్షంగా భిల్లుల సమక్షంలో వీక్షించాడు. నిన్నటిదాకా తమలో ఒకడిగా మసలిన ‘కీకా’ ఈనాడు మేవాడు ప్రభువుగా పట్టాభిషిక్తుడు కావడం గాంచిన భిల్లుల ఆనందానికి అవధులు లేవు!

ఈ పట్టాభిషేక శుభమహోత్సవానికి రాజాచంద్రసేనుడు విచ్చేయడం విశేషం. జోధ్ పూర్ రాజు చంద్రసేనుడు మొఘలులను ఎదిరించిన వీరాధివీరుడు. రాథోడ్ వంశస్థులలో ప్రముఖుడు. ఈయన కుమార్తెను ఉదయసింహుడు వివాహమాడాడు. ఈవిధంగా దగ్గర బంధువు.

“మహారాణాప్రతాపుడు నేడు హిందూదేశ ఆశాజ్యోతి! అజ్ఞానంతో, స్వార్థబుద్ధితో దారితప్పిన రాజపుత్ర వీరులెందరో అక్బరు అండన చేరి, తమ కూతుళ్ళను, చెల్లెళ్ళను తురుష్కుల అంతఃపురాలకు పంపి, తమ రాజ్యాలను ఢిల్లీ చక్రవర్తికి అరణంగా అర్పిస్తున్నారు. ఈ పరిస్థితిలో కూలిపోయిన రాజ్యాన్ని నిలబెట్టుకోవడానికే గాక, సర్వ రాజపుత్రవీరులకూ నాయకత్వం వహించి హిందూసామ్రాజ్య స్థాపనకు పునాదివేసే బృహత్కార్యానికి కంకణం కట్టుకున్న మహారాణా ప్రతాపసింహునికి మా అండదండలెప్పుడూ వుంటాయి. మేమూ, మా పరివారమూ రాణాప్రతాపుని స్వాతంత్ర్య సమరంలో భాగస్వాములమవుతాము! ఈ మహోద్యమానికి విజయము సిద్ధించుగాక!”.

చంద్రసేనుడు రత్నఖచితఖడ్గాన్ని ప్రతాపునికి బహూకరించాడు. ప్రతాపుడు దానిని కన్నులకద్దుకొని, సభాసదుల నవలోకించి ధీరగంభీర స్వరంతో ప్రసంగించాడు.

“దేశభక్తిపరాయణులైన వీరులారా! మనమంతా మేవాడ వీరపుత్రులమే నన్న సంగతి మరువరాదు! మన పూర్వులు ఈ దేశమాత రక్షణకై తమ ప్రాణాలను బలిపెట్టారు! కానీ మన సోదరులేం చేస్తున్నారు? తమ స్వార్థం కోసం శిరీష కుసుమకోమలులైన సోదరీ మణులను మొఘల్ దర్బారుకి నజరానాగా పంపుతున్నారు! దీనికి మనం ప్రతీకారం తీర్చుకోవాలి! దేశరక్షణకూ, హిందూధర్మ పరిరక్షణకూ మనం అవిశ్రాంత పోరాటం జరుపవలసిన తరుణం ఆసన్నమైంది! ఇందుకు రసపుత్ర యోధులే గాక భిల్లవీరుల తోడ్పాటు కూడా మనకు అవసరం! ఇకపై మన రాజచిహ్నంలో ఏకలింగేశ్వరునికి ఒకవైపు నా బొమ్మ, మరియొకవైపు భిల్లుని

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్

బొమ్మ ఉంటాయి!".
ప్రతాపుని పలుకులతో అక్కడున్న ప్రతి ఒక్కరూ ఉత్తేజితులయ్యారు. "మహారాణా ప్రతాప్ జయహో" అని నినాదాలు చేశారు.
మేవాడ మన మాతృమూర్తి! మేవాడ మన రాణి! మేవాడ మన సర్వస్వం! మన దౌర్భాగ్యవశాన మన మాతృభూమి ఛిన్నాభిన్నమైంది. తిరుగులేదని విశ్వసించిన చిత్తోడ్ నేడు పాడుబడిపోయింది. మన కోటలన్నీ కళావిహీనమైపోయాయి! విజయస్తంభం వెలవెలపోయింది! పూర్వవైభవం కోసం కలలుకంటూ మనవైపే దీనంగా చూస్తూ వున్నది. ఈ దేశ సంరక్షణ కోసం రక్తతర్పణం గావించిన లక్షలాది వీరవరుల త్యాగం అత్తపోరాదు! వేలాది వీరమాతలు మాన ధన సంరక్షణ కోసం అగ్నికి ఆహుతి అయిన పవిత్రచరిత్రను మనం విస్మరించరాదు! నేడు ముస్లిం ప్రభువుల అంతఃపురాలకు అమ్మబడుతున్న రసపుత్ర కాంతల దీనగాథలు మీ చెవులలో మారుమ్రోగడం లేదా! మేవాడ వీరవరులారా! మీరు మాతృభూమి సంరక్షణకు జన్మించిన పుణ్యమూర్తులు! శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవ దానికి మనం ఏ త్యాగానికైనా సిద్ధపడాలి! మీరు నన్ను ఒక శ్మశానానికి రాజును చేశారు! ఇదే నాకు స్వర్గం! ఇక్కడినుండి ఇప్పుడే, ఈ క్షణానే స్వాతంత్ర్య శంఖారావం పూరిస్తాను! ఈ శ్మశానాన్ని నా వేడిరక్తంతో తడిపి సుందరోద్యానవనంగా తీర్చిదిద్దుతాను!
ఏకలింగేశ్వరునిపై ప్రమాణంచేసి చెబుతున్నాను! నా మాతృదేశానికి పూర్తి స్వేచ్ఛ లభించేదాకా నేను ఇకపై వెండి బంగారు పాత్రలలో భుజించను! నా సోదర వనవాసులైన భిల్లుల వలె ఆకులలో ఆహారపదార్థాలను పెట్టుకుని భుజిస్తాను. పట్టుపరుపులపై ఇకపై శయనించను! నేలపైనే పరుంటాను! కడుపునిండా ఆహారం తీసుకోను; కంటినిండా నిద్రపోను! సర్వ సుఖాలనూ త్యజించి, భవనాల్లో నివసించడం మాని, పూరింట్లో వుంటాను!".
ప్రతాపుని ప్రతిజ్ఞ విని అంతా ఆశ్చర్యంతో మ్రాన్పడిపోయారు! ప్రపంచ చరిత్రలో ఎక్కడా ఏ రాజూ ఏ రోజూ చేయని ప్రతిజ్ఞ! అమోఘ త్యాగం!!
మహారాణా ప్రతాపుడు తమకు తండ్రి, తమకు పుత్రుడు, తమకు సోదరుడు! తమకు సర్వస్వం! సర్వసుఖాలూ పొందడానికి అవకాశం వున్న రాజపదవిలో వుండి, సర్వసంగ పరిత్యాగి వలె జీవిస్తానని శపథం చేసిన ఆ మహాపురుషుని త్యాగబుద్ధి గాంచి అందరికీ ఒడలు గగుర్పొడిచింది. వీరులందరూ ప్రతాపన్ను అనుసరించి ప్రతిజ్ఞలు గావించారు.
"చిత్తోడ్ పూర్వవైభవాన్ని సాధించేదాకా మేము వెండి బంగారుపాత్రలలో భుజించం! భవనాల్లో నివసించం! పరుపులపై శయనించం!"
మహారాణాప్రతాప్కు జయ్! మేవాడ్మతాకీ జయ్ !! భారతమాతాకీ జయ్!!! నినాదాలు ఢిల్లీ కోటను వణికించాయి!
"రాజచంద్రసేన్ రాణాప్రతాప్ పట్టాభిషేకోత్సవంలో పాల్గొన్నాడా? ఎంత ధైర్యం!" అక్బర్ హుంకరించాడు!.
మొఘలులకు చంద్రసేనుడంటే గిట్టదు. చంద్రసేనుడు అక్బర్ చక్రవర్తిని లక్ష్య పెట్టడు.. ఇప్పుడు అగ్నికి వాయువు తోడైనట్లుగా చంద్రసేన్ రాణాప్రతాప్ చెంతచేరాడు. ఆ యిద్దరూ కలిస్తే ఇంకేముంది? ఎలాగైనా వారి బంధాన్ని తెగగొట్టాలికి అప్పుడే మొఘల్ పరిపాలన నాలుక్కాలాలపాటు నిలుస్తుంది!. పట్టుపరుపులపై నిద్రపట్టక అక్బర్ ఆ రాత్రంతా దొర్లుతూనే ఉన్నాడు!

★★★★★★

"మహారాణా ప్రతాప్!"
"జయహో!"
"మహారాణా ప్రతాప్!" "జయహో! జయజయహో!"
కోటగోడలు ప్రతిధ్వనించాయి. తమకు ప్రియాతిప్రియుడు ప్రతాపుడు ప్రభు వయ్యాడని తెలిసి ప్రజలు గుంపులుగూడి ఆయనకు జయకొడుతున్నారు. అందరి వదనాల్లో ఆనందం వెల్లివిరుస్తుంది.

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్

సకల సద్గుణసంపన్నుడైన మహావీరుడు ప్రతాపుడు రాజు అయినాడంటే ఎవరానందించరు? ఈర్ష్యాళువైన వాడెవడైనా వుంటే – అతడు మాత్రం ఆనందించకపోవచ్చు! సోదరుని ప్రాభవాన్ని గాంచి ఈర్ష్యతో దహించుకుపోయే శక్తిసింహునికి ఈ జయజయధ్వానాలు చెవుల్లో శూలాల్లా గ్రుచ్చుకున్నాయి. అతనిలో ఏ మూలో దాగివున్న అసూయాపిశాచం ఒక్కసారిగా విశ్వరూపంతో వికటాట్టహాసం గావించింది.

నిండుసభలో అందరూ అన్నను అభినందిస్తూ వుంటే శక్తిసింహుడు మాత్రం ఈర్ష్యాదృక్కులతో సింహాసనాన్ని చూస్తూ కూర్చున్నాడు.

తనకు రాజ్యార్హత లేదా? ఎలాగూ జగమల్లుడు లేడు! ఈ ప్రతాపుడే తనకు అడ్డం! ఈ అడ్డు తొలగితే తానే రాజు! ఇక్కడుంటే రాజుగా ఉండాలి! లేకుంటే ఎక్కడ ఉంటేనేమి?

గతమంతా మరిచిపోయిన శక్తిసింహుని ఆలోచనలు వక్రమార్గంలో పయనిస్తున్నాయి.

హోలీపండుగ వచ్చింది. రాజస్థానమంతటా గౌరీ పూజలు చేస్తున్నారు. పురోహితుడు హరభట్టు ప్రతాపుని సన్నిధికి వచ్చాడు..

"మహారాజా! మేవాడు ప్రభువులకు హోలీపండుగ అతిముఖ్యమైనది. సపరివారంగా మీరు వేటకు తరలవలసిన సమయం ఇది. రాజకుమారులు అడవిపందిని వేటాడి గౌరీదేవికి సమర్పిస్తే శుభాలు చేకూరుతాయి!" అన్నాడు.

హరభట్టు సూచనను ఆజ్ఞగా ప్రతాపుడు శిరసావహించాడు. రాజకుమారులందరూ అశ్వారూఢులై ఆయుధాలను ధరించి సమాపారణ్యంలోకి మహోత్సాహంతో వెడలారు, వెంట బంధుజనులూ, సరదారులూ, పురోహితులూ వున్నారు. రాణాప్రతాప్ చేతకు అధిష్ఠించి ఉన్నాడు. తలమీద మగతురాయి వెలుగొందు. తూంది. నడుముకు ఉన్న పటకాకు రెండు ఖడ్గాలు వ్రేలాడుతున్నాయి. చేతిలో పెద్ద ఈటె ఉన్నది. భుజానికి విల్లమ్ములు ఉన్నాయి.

శక్తిసింహుడూ సర్వాలంకారభూషితుడై తన అశ్వానికి సకల ఆయుధాలనూ కట్టి, మృగయావినోదార్థం అన్న వెంట బయలుదేరాడు.

విచ్చుకత్తులు తళతళలాడుతుండగా సర్దారులు రాణా వెంట వచ్చారు. వారి ముందు వున్న వాద్యగాళ్ళు అడవిలోకి రాగానే తమ తమ వాద్యాలను మ్రోగించారు. భేరీఖాంకారాలతో అడవి దద్దరిల్లింది. బూర కొమ్ములు ఊదారు. హఠాత్తుగా వినబడిన ఈ విపరీత ధ్వనులకు పొదల్లో దాగిన వన్యమృగాలు భయంతో చెల్లాచెదరై పరుగెత్తాయి. ఈటెలు ముందుకుపెట్టి, ఒకరినొకరు పిలుచుకుంటూ దుష్టమృగాలను రసపుత్రవీరులు వధించడం మొదలుపెట్టారు..

ఇంతలో ఒక పెద్దపొదరింటి నుండి అడవిపంది ఒకటి భీకరంగా ఘుర్ఘురధ్వని చేస్తూ బయటకి దూకి ఆ ప్రక్కనే వున్న అశ్వాన్ని తన ముట్టెతో ఒక్క కుమ్ము కుమ్మింది. ఆ వరాహమూ చిన్నపాటి ఏనుగులా వుంది. దాని దెబ్బకు గుర్రము, గుర్రంపైన ఈటె పట్టుకుని ఉన్న యోధుడూ నేలపై తూలిపడ్డాడు.

ఈ దృశ్యం చూసిన రాణాప్రతాప్ ఒక్క ఉదుటున ముందుకు దూకి తన చేతిలోని ఈటెను బలంగా ఆ వరాహంపై విసిరాడు. అది సూటిగా పోయి ఆ సూకరం గుండెను తాకింది. పంది ఉన్నపళంగా కూలిపోయింది. పొదరింటి అవతల ఉన్న శక్తిసింహుడు పరుగెత్తే పందిని మాత్రమే చూశాడు. జరిగిన సంగతి గ్రహించకుండా అక్కడ నుండే చేతిలోని ఈటెను విసిరివేశాడు. అది నేరుగా, పడిపోతున్న అడవిపంది డొక్కలో గుచ్చుకొన్నది. శక్తిసింహుడు ఉత్సాహంగా ముందుకు వచ్చాడు.

"హహ్హహ్హ! ఈ శక్తిసింహుడి దెబ్బకు తిరుగులేదు" తన గొప్పకు తానే పొంగిపోతూ ఈ శక్తి వికటాట్టహాసం గావించాడు.

"శక్తీ! పొరపాటుపడుతున్నావ్! నీకంటే ముందు నీ అన్నయ్య

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్

ప్రతాపసింహుడు దాన్ని వధించాడు!" సలుంబ్రాధిపతి కృష్ణసింహుడు అతని అహంకారానికి అడ్డుకట్ట వేస్తూ అన్నాడు.
శక్తిసింహుడు పడిపోయి వున్న వరాహానికి ఉన్న రెండవ ఈటెను చూశాడు. సత్యాన్ని అంగీకరించడానికి మనసొప్పలేదు. లోన దాగివున్న అసూయ పడగలు విప్పి బుసలుకొట్టింది.
"లేదు! ముందు నేను విసిరిన ఈటె వల్లనే అది పడిపోయింది. పడిపోయిన పందిని ప్రతాపుడు ఈటెతో గ్రుచ్చివుంటాడు!"
శక్తి మాటలకు కృష్ణసింహుడు కోపించాడు.
"శక్తీ! పెద్దాచిన్నా తెలిసే మాట్లాడుతున్నావా? ఇక్కడ మేమందరమూ చూస్తూ వుండగానే ప్రతాపుడు ముందుగా ఆ సూకరంపై ఆయుధం విసిరాడు. అది పడిపోయిన తరువాత పొదరింటి అవతల నుండి నీ ఈటె వచ్చి దానికి తగిలింది!"
ప్రతాపుడికి ఈ గొడవ నచ్చలేదు. ఇంత చిన్న విషయంలో తమ్ముడు ఇలా తగాదా పెట్టుకుంటాడని అతడు కలలో కూడా అనుకోలేదు.
"పోనివ్వండి! కృష్ణసింహ్జీ! ఎవరు కొడితే ఏమిటి? పోనీ తమ్ముడే ఆ సూకరాన్ని నేలకూల్చాడనుకుందాం! ఒక పనికిమాలిన పంది కోసం పోట్లాడుకోవడం మనకు మర్యాద కాదు!" అని శక్తిసింహుణ్ణి శాంతింపజేసే వుద్దేశ్యంతో ప్రతాప్ అన్నాడు.
దీంతో శక్తిసింహుడు ఆగ్రహోదగ్రుడై పెద్దగొంతుతో కేకలు వేయటం మొదలు పెట్టాడు. ఆస్థాన పురోహితుడు హరభట్టు అతణ్ణి శాంతింపజేయ చూశాడు గాని ఆయన ప్రయత్నం వ్యర్థమైంది.
తమ్ముడి అహంకారం చూసి ప్రతాప్ బాధపడ్డాడు.
"తమ్ముడూ! పెద్దవారిని అగౌరవపరచవచ్చా?" అన్నాడు అనునయంగా.
"పెద్దా? దేంట్లో పెద్ద? వీరత్వంలోనా? గుణంలోనా? వీరులైతే నాతో పోరాడమను తెలుస్తుంది? ఇక గుణమంటావా? నిన్ను సంతోషపెట్టడమే వీరి ఏకైక గుణం!"
"శక్తీ! హద్దులుమారి మాట్లాడుతున్నావు! నేను కేవలం నీ అన్నను మాత్రమే కాదు! ఈ రాజ్యానికి ప్రభువును! ఇది మన కుటుంబ విషయం కాదు! దేశసౌభాగ్యం కోసం సంప్రదాయాన్ని అనుసరించి వేటాడుతున్నాం! మహారాణాగా ఆజ్ఞాపిస్తున్నాను! జరిగిన దానికి క్షమాణచెప్పి తప్పుకో!" ప్రతాపుడు స్థిరస్వరంతో అన్నాడు.
శక్తిసింహుడు ఏమాత్రం తగ్గలేదు. పైపెచ్చు పెచ్చుమీరాడు.
"హహ్హహ్హా! నువ్వు మహారాణావా? జగమల్లునికి దక్కవలసిన సింహాసనాన్ని ఈ దుండగుల అండతో నువ్వు ఆక్రమించుకున్నావ్! ఇప్పుడు మహారాణానని చెప్పుకుని బెదిరిస్తున్నావ్! ఏమిటి నీ గొప్ప? శౌర్యప్రతాపాలలో నాతో సరితూగలేని నువ్వు ఏ విధంగా మహారాణానని చెప్పుకొని, నాకు జ్ఞలు జారీచేయగలుగుతున్నావ్!"
ప్రతాపునికి ఓర్పు నశించింది.
"శక్తీ! నా సహనానికి పరీక్ష పెట్టవద్దు! మర్యాదగా ఇక్కడనుండి తొలగిపో" "పోకపోతే?"
"రాజాజ్ఞను ధిక్కరించిన నేరానికి ఇంకొకళ్ళనైతే ఇప్పటికే నరికి పోగులు పెట్టే వాడిని!" ప్రతాప్ కోపంతో ఖడ్గంపై చేయి ఆనించి అన్నాడు.
"ఊ! ఆగావేం! కత్తిని పైకెత్తు! నేను గూడా ఈ క్షణం నుండి నీకు పరాయివాడినే! ఇదిగో నా ఖడ్గం!" అంటూ శక్తి ఒక్కసారిగా విరుచుకుపడ్డాడు..
ప్రతాప్ చేసేదిలేక తన కత్తిని ఆత్మరక్షణార్థం శక్తిసింహుని కత్తికి అడ్డం పెట్టాడు.
"ఖడ్ ఖడ్ ఖడ్"
కత్తుల శబ్దాలతో ఆ ప్రదేశం నిండిపోయింది. ఆ ఖడ్గాల రాపిడికి రాలుతున్న నిప్పురవ్వలు చూచి పురోహితుడు చలించిపోయాడు.
"ఖణ్ ఖణ్!! ఖణ్ ఖణ్ ఖడ్!!!"
శక్తిసింహుడు ప్రతాపు వధించాలనే పట్టుదలతో కరవాలాన్ని తిప్పుతున్నాడు. ప్రతాపను చంపితే తానే రాజు!
ప్రతాపసింహుడు ఆత్మరక్షణార్థం

చరిత్రాత్మక సీరియల్

# రాణాప్రతాప్

కత్తిని అడ్డుపెడుతున్నాడు. తాను నిజంగా విజృంభిస్తే శక్తిసింహుడు ముక్కలుముక్కలై ఉండేవాడు! ఇది అసమర్ధతగా భావించి శక్తి మరీ విజృంభించాడు..చుట్టూ మూగినవారంతా నోటివెంట మాటరాక ప్రమాన్పడి నిలుచుండి పోయారు.

"ఆపండి ఈ అనవసర సమరం! అన్నదమ్ములిట్లా కత్తులు దూస్తే ఇక ఈ దేశాన్ని శత్రువుల బారినుండి సంరక్షించేదెవరు? సూర్యవంశ సంజాతులయిన మీరు ప్రతాపాన్ని ప్రదర్శించవలసినది దేశద్రోహులపైనే గాని, సాటివారిపైన గాదు! మేము తరతరాలుగా మా వంశంవారి మేలుగోరే పురోహితులం. మీ క్షేమం చూడడం మా బాధ్యత! నన్ను గురువుగా భావించి మీరు పూజించారు! నామీద ఏమాత్రం గౌరవం ఉన్నా ఆపండి ఈ యుద్ధం!" హరభట్టు దీనంగా వేడుకున్నాడు.

"ఖణ్ ఖణ్ ఖణ్..." కత్తులు కలుస్తూనే వున్నాయి.

"మీ హితం చూడవలసిన బాధ్యత నాకు వున్నది. మీపైన ఈగ వాలినా సంహించ లేని నేను ఈ ఘోరయుద్ధాన్ని ఎలా చూడగలను! ఆపండి!!

"మీకు హితాహితాలు. చెప్పడానికి ఇప్పుడెవరున్నారు! మీ నాన్నగారు దివంగతు లయ్యారు! శత్రువులు చూద్దామా, మన రాజ్యాన్ని కబళించడానికి పొంచివున్నారు! దేశం చూద్దామా జాతిద్రోహులతో నిండివున్నది! ఈ స్థితిలో అన్నదమ్ములు పోట్లాడు కోవడం తగదు! నా మాట వినండి! కత్తులు దించండి!".

"ఖణ్ ఖణ్ ఖణ్ ఖణ్....IT తన ప్రార్ధనలన్నీ విఫలమయ్యేసరికి హరభట్టు కన్నీళ్ళ పర్యంతమయ్యాడు! చేసేదిలేక రెండు చేతులూ జోడించాడు.

"మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నాను! దేశక్షేమాన్ని ఆశించి మీరు యుద్ధాన్ని ఆపండి!" శక్తిసింహుడు రొప్పుతూ, పౌరుషంతో కత్తిని తిప్పుతూ అన్నాడు. "భట్టూ! నువ్వు కోరుకుంటున్నది దేశ క్షేమం కాదు! ప్రతాపుని క్షేమాన్ని! మీరంతా స్వార్ధపరులు! మీ తిండి కోసం మమ్మల్ని ఆశ్రయించుకొని వున్నారు! ఇదిగో! ఇప్పుడే ప్రతాపుణ్ణి చంపబోతున్నాను! అతడి కర్మ చేయడానికీ, నన్ను సింహాసనాధిష్ఠితుణ్ణి చేయడానికీ సమయమిదే! మీ పౌరోహిత్యానికి ముహూర్తం ఇదే!" అంటూ శక్తిసింహుడు ఖడ్గచాలనం గావించాడు!

శక్తి మాటలతో హరభట్టు కుంగిపోయాడు. ఆయనకు ఇక మిగిలింది ఒకే ఒక మార్గం. ఆత్మత్యాగం! సోదరుల మధ్య సమరాన్ని నిలపడానికి ఆత్మార్పణ ఒక్కటే మార్గం!.

హరభట్టు తన సమీపంలోని రసపుత్రవీరుని ఒరలో నుండి ఖడ్గాన్ని సర్రునలాగి బలంగా పొడుచుకున్నాడు! పొట్టలోనుండి దూసుకుపోయిన కత్తి వెన్నులో నుంచి బయటకు వచ్చింది. రక్తం జిల్లున చిమ్మింది. అంతా హాహాకారాలు చేశారు. కులగురువు రక్తాన్ని కళ్ళారా చూచిన సోదరులిద్దరూ కత్తులు జారవిడచి నిర్విణ్ణులై నిలిచారు. ఆయన ప్రాణాలు విడుస్తూ ప్రతాపుణ్ణి దగ్గరకు పిలిచి అతడి చేతిని తన చేతిలోకి తీసుకొని హీనస్వరంతో ఇలా అన్నాడు!

"...ప్రతాప్! మన దేశం ఏ స్థితికి వచ్చిందో... గమనించావు గదా! దేశద్రోహు లెక్కడో లేరు! నీ ప్రక్కనే.... నీ వెన్నంటే...." వున్నారు జాగ్రత్త! అనుక్షణమూ వారిని కనిపెట్టి వుండు! నీ దేహంకంటే దేశం ముఖ్యం..... దేశం ముఖ్యం!... దేశం.... ము... ఖ్యం...!"

హరభట్టు కన్నులు శాశ్వతంగా మూతపడ్డాయి!

(ఇంకా ఉంది )

**వార్తల్లో వ్యక్తి**

## ప్రకృతి కవి

# జయరాజ్

2023 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాళోజీ అవార్డును ప్రజాగాయకుడు, పాటల రచయిత, ప్రకృతి కవి. జయరాజు కు అందించింది . జయరాజు తెలంగాణకు చెందిన కవి, పాటల రచయిత, గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు. తెలంగాణ ప్రభుత్వం నుండి రాష్ట్రస్థాయి సాహిత్య పురస్కారాన్ని అందుకున్న జయరాజ్ ప్రకృతి మీద 122 కథలు, గేయాలతో రాసిన 'అవని' పుస్తకం హిందీ, ఇంగ్లిష్, కన్నడ సహా అనేక భాషల్లోకి అనువాదమై విస్తృత ప్రాచుర్యం పొందింది.

ప్రకృతి గొప్ప కమ్యూనిస్టు, గాలి, నీరు, వెలుగు, వెన్నెల... వీటిని ప్రకృతి సమస్త జీవరాశికి హెచ్చుతగ్గులేకుండా సమానంగా పంచింది. కానీ, ప్రకృతిలో ఉన్న ఈ సమానత్వ సారం మానవ జీవితం దగ్గరకి వచ్చేసరికి మాయమైపోయింది. మనుష్య ప్రపంచంలో ఒకడు అంటరానివాడుగా ఉన్నాడు. ఒకడు వెలివేయబడినవాడిగా ఉన్నాడ భూమి కొంతమందికే వెళ్ళిపోయింది.కష్టపడేవారంతా వేరే వర్గంగా ఏర్పడ్డారు. "అన్న రాశులు ఒకవైపు, ఆకలి మంటలు ఒకవైపు"అంటాడు కాళోజీ.

వరంగల్ జిల్లాలో దొరల వేల వేల ఎకరాలు ఉండేవి. ఊర్లకు ఊర్లు మొత్త వెట్టి చాకిరీ చేసేవారు. దీనికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఉద్యమించారు. ఆ ఉద్యమాల ప్రభావం ఊర్లమీద బలంగా ఉంది. దేశాని స్వాతంత్ర్యం వచ్చి, నైజాం దిగిపోయినా ఈ దొ ప్రాబల్యం అలాగే ఉండిపోయింది. అప్పుడు విప్లవోద్యమం మళ్లీ ఊపందుకుంది. ఆ ఉద్యమా మధ్య పెరిగిన జయరాజ్ వాటిలో భాగమయ్యాడు . జీవితం తొలి భాగం అంతా విప్లవోద్యమాలతోనే కొనసాగింది. ఒక దశలో ప్రకృతి మీదకు దృష్టి మళ్ళింది. ప్రకృతి ఎందుకు ఇలా చేస్తున్నది అన్న ప్రశ్నతో అధ్యయనం మొదలుపెట్టాడు. ఈ సంధియుగంలో సాహిత్యంలో ఒక స్తబ్దత నెలకొన్నది. దాన్ని బద్దలు కొడుతూ శిలల్లోకి.. శిల్పాల్లోకి అక్షరాలను జీవితాలను నేర్పుతో ఒంపి ముందు తరాలకు అమృతం లా అందించారు జయరాజ్.

బుద్ధుడు తథాగతుడై మానవ జీవిత గమ నానికి మార్గనిర్దేశనం చేశాడు. ప్రజాకవి అయిన జయరాజు కూడా కమ్యూనిస్టు విప్లవమార్గం నుంచి ప్రాణికోటి ప్రాణాధారమైన ప్రకృతి. ఒడిలోకి వెళ్లిపోయాడు, కాలంతో పాటు ప్రజల సమస్యలు మారాయి. వారి ఆలోచనలు మారాయి. ప్రజా కోణాన్ని ఆచరిస్తూ నాడు విప్లవం బోధించిన అతడే నేడు ప్రకృతిలో మనిషిగా మమేకం కావాలని చాలా ముం దుకు




ప్రయాణించాడు.

"కొండల్లో కోయిలపాట" అయి న కవి... నాడు అక్షరాలు దిద్దాలని చెప్పాడు. 'పచ్చని చెట్టు నేనురా.. పాలు కారే మనస్సు నాదిరా' అంటూ తేనెలూరే జీవితరసాన్ని సరి కొత్తగా ఆవిష్కరించాడు. వాస్తవానికి జయ రాజ్ సాహిత్యంలో ప్రకృతి ఎప్పటి నుంచో అంతర్భాగంగా ప్రవహిస్తూ ఉన్నది. బహుశా. అడవి జీవితానికి దగ్గరగా ఉండటం వల్లనో... భూమి పొరల్లో పనిచేసే బొగ్గుగని కార్మికుల జీవితాలతో మమేకం కావడం వల్లనో కానీ అక్షరాలు నిప్పులనే కాదు పండు వెన్నెల్లాంటి చల్లదనాలను పంచడాన్ని అలవర్చుకొని ఏరు లా పారు తున్న కవి జయరాజ్. ఇప్పుడు బుద్ధుని వెంట బోధివృక్షమై నడుస్తున్నాడు.

అతి కొద్ది మంది మాత్రమే జీవితంలో అనుకున్నది సాధిస్తున్నారు. రాబోయే తరా లకు మార్గ దర్శకులవుతారు. ఎందువల్ల అనే సందేహం వచ్చే వారికి ఈ తత్వజ్ఞానం తప్ప

వార్తల్లో వ్యక్తి

# ప్రకృతి కవి జయరాజ్



కుండా సమాధానం చెప్తుంది. ప్రపంచ ప్ర ఖ్యాతిగాంచిన ప్రకృతిని ఆరాధించే విలియ మ్ వర్డ్స వర్త్, భారతీయుడైన బిబూతి భూష ణ్ బందోపాధ్యాయ, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ల కంటే ఓ అడుగు ముందుకేసి ప్రకృతి అని చూపిస్తున్నాడు జయరాజు.

ఆకాశంలో చందమామ నెలవంకగా ఉన్న రోజున సముద్రంలోని తాబేళ్ళు ఒడ్డుకు వచ్చి ఒక దూరంలో గుడ్లు పెడతాయి. పెరుగుతున్న నెలవంకతోపాటే గుడ్లలోపిల్లలు పెరుగుతాయి, సముద్రంలో అలలూ పెరుగుతాయి. నిండుపున్నమి నాటికి బాగా పెరిగిన అలలు ఒడ్డు మీదకి పాకి ఆ గుడ్లను కొడతాయి. బిలబిలమని బైట పడే పిల్లల్ని అలల సముద్రంలోకి మోసుకుపోతాయి. ఆకాశంలో చందమామ, సముద్రంలో అలలు, భూమ్మీద జీవరాసి... ఇలా వీటిమధ్యే కాదు, గ్రహానికి గ్రహానికీ మధ్య, తారలకు తారలకు మధ్య అనుబంధమై అనంత విశ్వాన్నీ నడిపించే ప్రేమతత్త్వం..ఈ తాత్విక సారాన్ని అర్థం చేసుకున్న జైరాజు విస్వనరుడిగా ఆవిర్భవించాడు .

జీవావరణాన్ని బతికిస్తున్న వాతావరణంలోని మేఘాలు, గాలి, ధూళి మిశ్రమాల సంకేత మూలకాలను విడ మర్చి చెప్తూ గోధూళిని ఆస్వాదించాలంటున్నాడు. పసిడి పంటలు, పాల ధారలు, అన్నీ మనచు ట్టే ఉన్నాయి. ఏవీ లేవని బాధపడతావెందు కంటూ అనంతమైన దృక్కులతో తన సువిశా ల ఆలోచనతో జీవించడంలో ఉన్న మధురి మను చూపెడుతాడు. ఈ కావ్యగానామృతం విన్న తర్వాత తమ చుట్టూ ఇంతటి అద్భుత మైన ప్రపంచం అల్లుకుని ఉన్నదా అనిపిస్తుం ది. ఈ లోకంలో ఎవ్వరూ అనాథలు కారని... అన్నీ ఉన్నా కూడా ఏమీ లేదని భావించే వా రి గురించి ఈ కవి వేదన చెందుతాడు. చంద మామ, ఇంద్ర ధనస్సు, వెండి వెలుగు, విశ్వ మున విర బూసే తారలు అంటూ మానవుల పుట్టుక ఎంత అదృష్టమో కదా అంటూ వేద నా భరిత జీవులను, అచే తన హృదయాలకు ప్రకృతి లేపనాన్ని అద్ది వారి కండ్లను తన తాత్వికతతో స్పర్శిం చేందుకు యత్నిస్తాడీకవి.

ప్రకృతిని చూసే కండ్లు వాటిని ఆరాధించాలి. వాటిని అంతం చేయ కూడదు. ప్రకృతి ధ్వంస మైతే మానవ జీవితం అంతరించి నట్టే, ఇల్లు, పిల్లలు సుఖంగా, సంతోషంగా ఉండాలంటే.. చెట్టు పచ్చగా ఉండాలని మోదుగు పూలంత అందంగా వలపో స్తాడు కవి. పిచ్చుకలు, చిలు కలు, తీరొక్క పూలంత అందంగా విహరించే సీతాకోక చిలుకలు, సెలయేళ్ల ధారలు, మక రందాలను మోసుకొచ్చే తేనేటీగల అడుగులను, పండ్ల రుచి, శుచిలను సజీవంగా ఉంచుకోవాలంటున్నాడీ కవి.

పేదలకై బుట్టి పాటలు రాశాడు. కదిలే పాటల ప్రవాహంలా పల్లెపాటలను కూడా రాశాడు. తన స్నేహితుడు చేరాల కనుమూసినపుడు " నిన్నెట్లా మరిచిపోదును చేరాల..' అన్న పాట, కాచినపల్లి ఎన్‌కౌంటర్ పై రాసిన "ఎక్కడ ఉన్నారో అన్నలు... యాడా ఉన్నారో... నింగిలోన తొంగి చూసే చుక్కలైనారో..' ఈ పాట జయరాజును ప్రపంచానికి పరిచయం చేసింది. చెలకల్లో లేని నీళ్లు రైతు కళ్లల్లో చూసి జయరాజు రాసిన 'వానమ్మ వానమ్మా.. వానమ్మ.. ఒకసారైన వచ్చిపోవే.. వానమ్మ..' కరువుతో అల్లాడే ప్రతి పల్లెలోన, పనిపాటల్లోనా కష్టజీవికి తోడైనిలిచింది. నీల్లోసుకున్న కంకి నీళ్లాడలేక పాయే అన్న పదం, గుండె గల్ల ఎవరినైనా కదిలిస్తది. అంత సక్కని పాట వానమ్మ పాట. జయరాజు రాసిన పాటలు సినిమారంగానికి కూడా వెళ్ళాయి. అడవిలో అన్న సినిమాకు హైలెట్‌గా నిలిచిన వందనాలమ్మ పాటను, దండోరా సినిమాలో ఆణిముత్య గీతమైన కొండల్లో కోయిల పాటలు పాడాలి అనే పాటను జయరాజే రాశాడు.

క్రైం సీరియల్

# గర్భ శ్లోకం

––ఈదర శ్రీనివాస రెడ్డి

వేణు తో పెళ్ళైన రెండునెలల తరువాతి ముసలి హీరో నవీన్ తో పెళ్ళికి అంగీకరించింది సుస్మిత. గుట్టు చప్పుడు కాకుండా గుళ్ళో పెళ్ళి జరిగి పోయింది. తమకు అత్యంత దగ్గర వాళ్ళను మాత్రమే పెళ్ళికి పిలిచారు. సుస్మిత వైపునుంచి వేణు, ఉష మాత్రమే హాజరు కాగా నవీన్ వైపు నుంచి సి ఐ అంబుజం, డైరెక్టర్ అనిల్, ఒకరిద్దరు నవీన్ సన్నిహితులు మాత్రమే హాజరయ్యారు. సినిమా హీరోల పెళ్ళిళ్ళు ఘనంగా అంగరంగ వైభవంగా ఆకాశమంత పందిళ్ళు వేసి వేలాది మంది బంధువులు, అభిమానుల మధ్య జరుగుతాయి. కాని అదేమి ఖర్మో హీరోయిన్ల పెళ్ళిళ్ళు మాత్రం గుట్టు చప్పుడు కాకుండా గుళ్ళోనో, చర్చిలోనో జరిగి పోతుంటాయి. దీనికి కారణం హీరోయినికి పెళ్ళైయ్యిందని తెలిస్తే ఆవిడ స్టార్డమ్ అమాంతంగా పడిపోయి, ఆఫర్లు పోతుండటమే.




అభిమానులు హీరోయిన్ని ఆరాధించినంతగా, హీరోలను ఆరాధించరు. సినీ ప్రేమికులు హీరోయిన్లను ఎంత పిచ్చిగా ఆరాధిస్తారంటే, వాళ్ళకు గుళ్ళు కట్టి పూజించేంతగా. కుష్బూ, సమంత, నిధి అగార్వాల్ వంటి హీరోయిన్లకు గుళ్ళు కట్టి పూజించే అభీమానులున్నారు. నేడు. అటువంటి " వీరాభిమానులు. తమ ఆరాధ్య దేవత అయిన హీరోయిన్ పెళ్ళి చేసుకుందని తెలిస్తే, గుండెలు పగిలి అవిడ మొఖం చూడటానికి కూడా ఇష్టపడరు. అందుకనే ఎక్కడ తమ మార్కెట్ పడిపోతుందో అని, తమ పెళ్ళి వివరాలు, విషయాలు దాచి పెడుతుంటారు ఎక్కువ మంది.

సుస్మిత విషయంలో కూడా అదే పరిస్థితి. అసలు నవీన్ ఆమెను, పెళ్ళి చేసుకు నేదీ, అవిడకు మార్కెతలో డిమాండ్ వుండగానే తను హీరోగా నాలుగు సినిమాల్లో నటించి నాలుగు రాళ్ళు వెనకేసుకుందామని. అందుకనే తమ పెళ్ళి విషయాన్ని ఎవ్వరికీ తెలియకుండా జాగ్రత్త పదారు ఇద్దరు . నవీన్ ఒకందుకు జాగ్రత్త పడితే, సుస్మిత వేరొకందుకు జాగ్రత్త పడింది.

పెళ్ళైతే జరిగింది కాని, ముందుగానే అప్పందం చేసుకున్నట్టు శోభనానికి మాత్రం సుస్మిత అంగీకరించలేరు. నవీన్ కూడా వయసు, ఓపిక రెండు లేక పోవటం తో , అట్టే గొడవ చేయకుండా కాలుగాలిన పిల్లిలా మిన్నకుండి పోయాడు. పెళ్ళి నవీన్ తో అయినా శోభనం మాత్రం వేణుతో జరిగిపోయింది సుస్మితకు. ఈ విషయం తెలియని అంబుజం, డైరెక్టర్ అనిల్ కుమార్ గోతికాడ నక్కల్లా కాచుక్కూర్చున్నారు. సుస్థిత మీద దాడి చెయ్యటానికి.



క్రైం సీరియల్

# గర్భ శ్లోకం

## జరిగిన కథ

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రీలోపెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాడని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. సి సి టి వి ఫుటేజిలు పరిశీలించిన డి . సి .పి ఎదో అర్ధమయిన వాడిలా తన బృందంతో ముందుకు కదులుతాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీర వాహిని స్టూడియో కి వివేక్ వెళ్లేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు .

## ఇక చదవండి

★★★

డి.సి.పి వాహినీ స్టూడియో చేరుకునే సరికే, డైరక్టర్ అనిల్ మృతదేహాన్ని పోస్టుమార్టుమ్ చెయ్యటం కోసం అంబులెన్స్ లోకి ఎక్కిస్తున్నారు.

డి.సి.పిని చూసి ఒక్క నిమిషం శవాన్ని అమ్బులేన్సులోకి ఎక్కించటం ఆపతంతోశవం మొఖంపైన కప్పిన గుడ్డను తొలగించి తెరిపార చూసాడు డి.సి. పి.

"వివేక్ అన్నట్టు అచ్చం సుస్మిత మెడ దగ్గర కోసినట్టే ,అనిల్ గొంతు కోసి చంపారు."అనుకుంటుండంగా, వివేక్ ఎదురొచ్చాడు.

'ఏం, వివేక్ ఏమన్నా ప్రోగ్రెస్ వుందా?'

"నథింగ్ సార్. . "కాకపోతే హత్య జరగటానికి ఒక గంట ముందు కారవాన్ని క్లీన్ చేసారట.

"ఒకసారి క్లీన్ చేసిన వాళ్ళను పిలిపించు" అంటూ కారవాన్ లోకి నడిచాడు.

వివేక్ చెప్పినట్లు కారవాన్ లో రక్తం మరకలు తప్ప ఆధారాలు ఏమిలేవు. కారవాన్ లోనుండి కిందకి దిగుతూ, ఫోరెన్సిక్సి సిబ్బందితో

'వేలిముద్రలేమన్నా తీశారా?"

అంటూ ప్రశ్నించాడు.

"ఎస్ సార్, కాకపోతే ఓ ఐదుగురి వేలి ముద్రలు లభించాయి. వాటిలో మూడు మగవాళ్ళవి కావచ్చు. – రెండు ఆవాళ్ళవి " చెప్పుకొచ్చాడు ఫోరెన్సిక్ హెడ్

ఇంతలో వివేక్ ఓ ఇద్దరు మగాళ్ళని ఓ మహిళను వెంటబెట్టుకొచ్చాడు.

'సార్, వీళ్ళే సార్, కారవాన్ శుభ్రం చేసింది ' అంటు డి.సి.పి ముందు నిలబెట్టాడు

"మీరు ఎంత మంది వచ్చారు. శుభ్రం చెయ్యటానికి "

"మేం ముగ్గురుమే సారు..

"వాళ్ళలో పెద్దతను బదులిచ్చాడు..

" ముగ్గురా?... మరి వేలు ముద్రలు ఐదు ఉన్నాయి ". అనుకుంటూ ఫోరెన్సిక్ హెడ్ వైపు చూశాడు.

'సార్' ఒకటి హతుడుది , మూడు వీళ్ళవే అయ్యుంటాయి "

"ఎస్ యూ ఆర్ కరెక్ట్.. ఆ ఐదో హంత కుడిదే "

'సార్, ఇది ఓమహిళది" హంతకుడిది కాదేమో. అన్నట్టు చెప్పాడు హెడ్

" ఎస్, హంతకుడు మగాడు కాదు, ఆడది .

"అంటే? "ప్రస్నార్ధకంగా మొహం

క్రైం
సీరియల్

# గర్భ శ్లోకం

పెట్టడం వివేక్ వంతు అయ్యింది

వివేక్ అనుమానాన్ని నిర్ధారణ చేస్తూ ఎస్ వివేక్, ఆ రోజు సుస్మితను చంపింది , ఈ రోజు అనిల్ను చంపింది అదే మహిళ" జవాబిచ్చాడు డి.సి.పి

"అవును సారు, మేం బండి లోకి ఎక్కేటప్పటికే ఓ ఆడమనిషి బండిలో వుంది. బహుశా ఆవిడ సినిమా మనిషేమో అనుకున్నాం.." డిసిపి ఆలోచన ను సమర్థిస్తూ చెప్పాడు పెద్దతను.

'మీరు మళ్ళీ, ఆవిడను చూస్తే గుర్తు పట్టు గలరా?" అడిగాడు వివేక్

'గుర్తు పట్టడం అంటే పెద్దతను నసుగుతుంటే

" ఏం దట్టా నసుగుతున్నావ్, మొఖానికి గుడ్డ కప్పుకుంటే ఎట్లా కనపడుద్ది . నీకు కనపడిందా? అందులో ఒక మహిళ

"అవును సారు. మొఖానికి గుడ్డ కప్పుకుంది " నిర్ధారణగా చెప్పాడు పెద్దతను

"లాభం లేదు వివేక, మనం కాస్త స్పీడ్ పెంచాలి. ఇంకెవరన్నా వున్నారా, సుస్మిత వివరాలు తెలిసిన వాళ్ళు" నిస్పృహతో అన్నాడు డి.సి.పి.

"ఉష అని మేకప్ వుమెన్ వుంది సార్, కాని సుస్మిత మర్డర్ అయిన దగ్గర నుండి ఆవిడ కూడా కనపడట్లేదట" వివేక్ పూర్తి చేసే లోపే

"" డోంట్ లూస్ హర్ , ఎట్ ఎనీ కాస్ట్ వి మస్ట్ కాచ్ హర్ "ఉష ఆచుకు కనిపెట్టమని తొందరపెట్టాడు.

★★★

ఉష అడ్రెస్స్ కనుక్కోవటం పెద్ద కష్టం కాలేదు వివేక్ కి .కాని తీరా ఆ అరెస్స్ కి వెళ్ళే సరికి , ఇంటి బయట తాళం వెక్కిరిస్తూ కనపడింది .

ఇరుగు పొరుగు వాళ్ళను అడిగితే పెద్దగా ఎవరు ఉపయోగ పడే సమాచారం ఇవ్వలేదు .

అతికష్టం మీద ఉష ఫోటో మాత్రం సంపాదించగలిగాడు వివేక్ .

"సుస్మిత మర్డర్ అయిన దగ్గరనుండి ఈవిడ కనపడట్లేదు అంటే ఈమెనా హంతకురాలు? లేక ఈమెని కుడా అనిల్ కుమార్ని చంపినట్లు చంపారా ? ఏమిటి ఈ కేసు ఉన్నకొంద్దికి క్లిష్టంగా మారుతుంది "ఆలోచనలో పడ్డాడు వివేక్

ఇంతలో సెల్ మోగటంతో , ఈ లోకం లోకి వచ్చాడు . చూస్తే అది డి .సి .పి కాల్ .

ఫోన్ చేసి విషయం చెప్పాడు వివేక్ .

" ఉష మర్డర్ అయితే ఇంత కాలం వెలుగులోకి రాకుండా ఉండదు . కాబట్టి ఉషకి ఈ కేసు గురించి చాల వివరాలు తెలిసుండాలి లేదా సంబంధం అన్నా ఉండి ఉండాలి .ఆమె ఫోటో ను వెంటనే అన్నీ స్టేషన్ లకి పంపి ట్రేస్ చెయ్యండి . అలాగే సి .ఐఅంబుజం ఇంటి దగ్గర మనవాళ్ళని ఒకళ్ళని కాపలా పెట్టండి ." అంటూ చక చక అదేసాలిచ్చాడు .

" ఒకే సర్ , బట్ అంబుజం ఇంటి దగ్గర .." తనన అనుమానం బయట పెట్టాడు .

"నేను కనుక కోరేక్టుగా గెస్ చేస్తే నెక్స్ట్ మర్డర్ అయ్యేది సి .ఐ అమ్బుజమే "

"అయ్యో అలా అయితే అమ్బుజానికి చెబుదాం సర్.."


" మనమేమి చెప్పనవసరం లేదు , వాడికి ఈ పాటికి తెలిసే ఉంటుంది. అందుకునే వాడి మీద నిఘా పెట్టండి ."

"ఒక సర్ .." అంటూ ముందుకు కదిలాడు వివేక్

(ఇంకా ఉంది )

నాలుగో కోతి

# ఐడెంటిటీ క్రిసిస్



**ఎపిసోడ్ -2**

మానస ఇంజనీరింగ్ చదువుతోంది. చదువులోనూ, ఆటపాటల్లోనూ అన్నిట్లో ముందుంటుంది. కాకపోతే అందంలో మాత్రం కాస్త వెనుకబడి వుంటుంది. ఈ మధ్య చాలా నిరుత్సాహంగా, నీరసంగా, నిస్సత్తువగా వుంటే, మానస తల్లిదండ్రులు భయపడి డాక్టరు దగ్గరకి తీసుకెళితే ఏ జబ్బులేదని తేల్చేరు. మరి అంతకు ముందులా ఎందుకు ఉత్సాహంగా వుండటం లేదని  అడిగితే, డాక్టర్లు చెప్పిన సమాధానం విని తల్లిదండ్రులు ఇద్దరూ నోళ్ళు వెళ్ళ బెట్టారు. ఇంతకీ మానస సమస్యేమిటంటే 'ఇడెంటిటీ క్రిసిస్ ',దానినే తెలుగులో 'సరూప 'సంక్షోభం''' అని కూడా పిలుస్తారు.

అందంలో ఒక అంగుళం తక్కువ కాబట్టి తనని ఎవ్వరూ పట్టించుకోవటం లేదని మానసకు ఓ పెద్ద  అనుమానం. ముఖ్యంగా కాలేజీలో మగపిల్లలెవరూ తనవైపు చూడటం కాని, తనతో స్నేహం చెయ్యటానికి కాని ఇష్టపడటం లేదని ఓ గట్టి నమ్మకం. అందుకోనే రోజు తన ఫోటోలను ఫేస్బుక్ లో  ఇన్స్టాగ్రాముల్లో పెట్టి, ఎవరన్నా లైకులు  కొడతారేమోనని ఎదురు చూసేది . లైకుల కన్నా నెగెటివ్ కామెంట్సే ఎక్కువగా రావటంతో తీవ్ర నిరుత్సాహానికి గురై మానసికంగా దిగజారటం మొదలు పెట్టింది. నేటి అంతర్జాల యుగం లో ఇది' మానస 'ఒక్కదాని సమస్యే కాదు. నేడు నూటికి  90 మంది యువత ఈ సమస్యతో బాధ పడుతున్నారు.  'చరవాణి' చేతిలో వున్న ప్రతి నాలుగో కోతి ఈ సమస్యతో బాధపడుతోంది.

ప్రతి ఒక్కరూ తానో మేధావినని అందగాడినని, తానో  ప్రత్యేక వ్యక్తినని భావిస్తుంటారు. అలా భావించటం వల్ల ఏ నష్టమూ లేదు . కాని, అనుక్ష ణం అందరూ తనను గుర్తించాలని, తనని పొగుడుతూ వుండాలని, తననే ఆరాధిస్తూ వుండాలని కోరుకోవటమే తప్పు .

సామాన్యంగా ఎవరికైనా సమాజంలో తమకు గుర్తింపు ఉండాలని కోరుకోవటం సహజం. అందులో తప్పులేదు కూడా? ఉన్నత చదువుల్లో వున్న వారికి, పెద్ద పెద్ద పదవుల్లో వున్నవారికి, కళాకారులకు సహజంగానే వారి ప్రతిభకు తగ్గ గుర్తింపు వస్తుంది అనటంలో ఏ సందేహం లేదు. కాని తమ అర్హతకు మించి గుర్తింపు కోరుకోవటంతోనే సమస్య మొదలౌతుంది. ఇటువంటి వారిలో ఏ పదవులు లేని రాజకీయ నాయకులు, ప్రేక్షకుల ఆదరణ కోల్పోయిన సినీ నటీనటు, డబ్బు బాగా సంపాదించిన వ్యాపారస్తులు ముందు వరుసలో వుంటారు. ఇప్పుడు వీళ్ళకు తోడుగా మన నాలుగో కోతి కూడా వచ్చి చేరింది.

ఫేస్బుక్, యూట్యూబ్, సోషల్ మీడియా గురించి అంతగా తెలియని రోజుల్లో ఈ నాలుగో కోతి చిత్ర విచిత్ర మైన పనులు చేస్తూ గుర్తింపు కోసం ఆరాట పడేది.   ఏ పిన్నీస్ బుక్కు లోనో , గిన్నీస్ బుక్ లోనో ఎక్కితే ప్రపంచం మొత్తం తమవైపు చూస్తుందని వాటికోసం ప్రయత్నించే వాళ్ళు . ఇటువంటి వాళ్ళ ఆరాటం చూసి ఇప్పుడు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, లిమ్కా  బుక్ ఆఫ్ రికార్డ్స్, మేజిక్ బుక్ ఆఫ్ రికార్డు అంటూ  ఓ డజను సంస్థలు పుట్టకొచ్చాయి.

ఇటీవల మా ఆఫీసులో ఓ పెద్దాయన అందరికీ స్వీట్లు

# నాలుగో కోతి



పంచుతుంటే, ఏమిటా అని ఆరా తీస్తే, ఆయన నివసించే కాలనీలో వాళ్ళందరూ చెప్పులు లేకుండా కాలినడకన నాలుగు కిలో మీటర్లు నడిచారుట. అందుకుగాను ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్" బుక్ అఫ్ రికార్డు వాళ్ళు దానిని రికార్డుగా భావించి, వాళ్ళందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ తతంగం మొత్తానికి ఓ లక్షపైనే ఖర్చయ్యింది అనుకోండి అది వేరే సంగతి.

ఈ ఖర్చులు, గోల ఎందుకని మన నాలుగో కోతి ఓ కొత్త మార్గాన్ని ఎంచుకుంది, నలుగురిలో గుర్తింపు తెచ్చుకోటానికి, రోజూ ఉదయాన్నే వాట్సప్ లో ఫేస్బుక్లలో బ్రేకింగ్ న్యూస్, బ్రేకింగ్ న్యూస్" అంటు పోస్టులు పెట్టటం మొదలు పెట్టింది.పాపం పిచ్చి జనం పొద్దున్నే ఏమైందొ, ఏమిటో అని చారవాణి లోకి తొంగి చూస్తే, ఏమీ వుండుదు . ఒక రకంగా ఏప్రిల్ ఫూల్ చెయ్యటం లాంటిదే ఇది కుడా . ఇటీవల సోషల్ మీడియాలో ఇటువంటి వీడియోలే ఎక్కువ దర్శనమిస్తున్నాయి. వీటిలో 90 శాతం ఫేక్ వార్తలే.

మరికొంత మంది ఉదయాన్నే అందరికి శుభోదయం అంటూ సామెతలు, పద్యాలు వంటివి పెడుతున్నారు . ఇంకొంతమంది నీతివాక్యాలు, కథలు కవితలు పోస్టు చేస్తూ వుంటారు తమ ఉనికిని చాటుకోవటానికి . వీళ్లు ఇదే కోవలోకి వస్తారు. ఇంకొంతమంది దేవుడి పేరుతో పోస్టులు పెట్టి, వాటిని పది మందికి ఫార్వార్ చెయ్యక పోతే




తలపగిలిపోతుందని శాపాలు కూడా పెడుతూ బ్లాక్ మెయిల్ చేస్తుంటారు.

చరవాణి లో సెల్ఫీలు దిగి వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టే వాళ్ళు కూడా ఇటీవలి కాలంలో ఎక్కువయిపోయారు సెల్ఫీల మత్తులో పడి ప్రాణాలు పోగొట్టుకున్న వాళ్ళు కూడా అనేక మంది వున్నారు. వేగంగా వస్తును రైలు తో సెల్ఫి దిగాలని, ఉధృతంగా ప్రవహించే నది పక్కన నిలబడిశ సెల్ఫి దిగాలని , క్రూర జంతువుల పక్కన నిలబడి సెల్ఫి దిగాలని, ఇలా ఒకటి కాదు అన్నీ ప్రమాదకరమైన పరిణామాలే . దీన్ని అమాయకత్వం అనుకోవాలో లేక ఆ వయసులో కనపడే అజ్ఞానం అనుకోవాలో తెలియుదు. ఏది ఏమైనా ఇటువంటి పెడధోరణులకు కారణం నాలుగో కోతే అనటంలో ఏ సందేహం లేదు.

ఒకప్పుడు కెమెరా కొనాలన్నా, వీడియోలు తీయాలన్నా చాలా ఖర్చుతో కూడుకుని వుండేది. కాని అవన్నీ చరవాణిలోనే ఇమిడి వుండటంతోనేడు , అవకాయ తయారు చెయ్యటం దగ్గర నుండి అంతరిక్ష యాత్రల వరకూ సెల్ఫోన్లో రికార్డు చేసి యూట్యూబ్లో పెట్టేస్తున్నారు. ఓ పల్లెటూరి ముసలావిడ వండే మాంసం వంటలకు అత్యధిక వ్యూస్, లైకులు రావటంతో ఆవిడ రాత్రికి రాత్రే సెలబ్రటీ అయిపోయింది. పచ్చళ్ళు పట్టటం, దగ్గర నుండి, ప్రవచనాలు చెప్పటం దగ్గరనుండి, పిల్లలకు సంగీతం పాఠాలు చెప్పటం, ఇలా ఒకటేమిటి, మన దగ్గర ప్రతిభ వుండాలేకాని ఈ రోజు గుర్తింపు తెచ్చుకోవటం చాలా తేలిక.

కాని గుర్తింపు కోసం మన జీవితాలను బజారున పడేసుకోకూడదు .కొంతమంది

# నాలుగో కోతి



ఈ మోజులో పడి , తమ వ్యక్తిగత విషయాలను కుడా సామాజిక మధ్యమాలో పెట్టి అభాసు పాలవుతున్నారు .ప్రీ వెడ్డింగ్ , పోస్ట్ వెడ్డింగ్ వంటి గుట్టుగా ఉండాల్సిన తీపిగుర్తుల్ని కుడా బహిరంగంగా ప్రదర్శిస్తున్నారు .సెలెబ్రిటీలు డబ్బు సంపాదనకోసం ఇటువంటి పనులు చేస్తుంటే , వాళ్ళను చూసి సామాన్యులు చేతులు కాల్చుకుంటున్నారు .ఈ మధ్య ఓ పోలీసు జంట (ఇద్దరూ ఎస్. ఐ . లే) ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. అంత వరకూ బాగానే వుంది. కాకపోతే ప్రీ వెడ్డింగ్ వీడియొ లు ఏడీయోలు యు ట్యూబ్ లో పెట్టటం. వల్లే అసలు గొడవ మొదలైంది. ప్రీ వెడ్డింగ్ వీడియొ లు అందరు యు ట్యూబ్ లో పంచుకుంటున్నారు ఇందులో తప్పే ముంది అని మీరు అనచ్చు , కాక పోతే వీళ్ళు ప్రీ వెడ్డింగ్ షూట్ లో పోలీసు వాహనాలు, పోలీ స్టేషన్లను కూడా వాడుకోవటం వల్లే సమస్య మొదయ్యింది. దీనిమీద పెద్ద ఎత్తున నిరసనలు కూడా నెటి జన్ల నుండి వెల్లువెత్తాయి .

ఈ గుర్తింపు తెచ్చుకోవటం అనేది కూడా ఒక వ్యసనం లాంటిది. దానికి అలవాటు పడి చెయ్యకూడని పనులు కూడా చేస్తున్నారు కొంత మంది. కొంత మంది తల్లి దండ్రులు కూడా ఏదో ఒక రకంగా గుర్తింపు సాధించాలని, తమ పిల్లలతో ప్రాంక్ వీడియోలు తీసి పోస్టు చేస్తున్నారు. ఇవి చూడటానికి, నవ్వుకోటానికి బాగానే వుంటాయి కాని, తరువాత పిల్లల మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి అని తెలుసుకోలేక పోతున్నారు. పిల్లలకు మనం ఏది నేర్పిస్తే అదే చేస్తారు. ప్రాంక్ వీడియోల పేరుతో వాళ్ళకు చిలిపి పనులు నేర్పిస్తే పెద్దయ్యాక కూడా అవే చేసి ప్రమాదాలు కొని తెచ్చు కుంటారు. కాకి పిల్ల కాకికి ముద్దు కావచ్చు. కాని ఆ కాకి పిల్లలు కాకి గోల చేస్తే ఎవ్వరూ హర్షించరు. ఒకానొక ఉదంతంలో కిడ్నాప్ డ్రామాను ప్రాంక్ వీడియోగా చిత్రి కరించారు తమ పిల్లలతో ఓ జంట .తరువాత కిడ్నాప్ చెయ్యటం తప్పు కాదేమో అనుకుని, నిజంగానే పక్కింటి పిల్లవాడిని కిడ్నాప్ చేసి జైలుపాలయ్యారు ఆ పిల్లలు.




ప్రాంక్ వీడియోలు ఎంత ఆదరణ పొందుతున్నయి అంటే ,ఏడాదికి 70 బిIIల మంది వీటిని యూట్యూబ్లో వీక్షిస్తున్నారు .ఈ ప్రాంక్ వీడియోలు తియ్యాటంలో యువతే ముందున్నారు. అత్యంత జుగుప్సాకరంగా, అసభ్యకరంగా వీటిని చిత్రకరించి యువతుల మానాభిమానాలు, ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. ఏదైనా హద్దులు దాటనంత వరకే ముద్దు. హద్దులు దాటిన తరువాత ఎంతటి వారైనా జైలు పాలు కాక తప్పదు.

ఏది ఏమైనా మన నావదికతో , సంస్కారంతో, హుందాతనంతో , మంచితనంతో సమాజంలో ఒక గొప్ప వ్యక్తిగా గుర్తింపు తెచ్చు కోవటానికి ప్రయత్నించాలి కాని, వెకిలిచేష్టలతో, వేరొకడిని. తూలనాడుతూ, కించపరుస్తూ, అవమానిస్తూ, తెచ్చుకునే గుర్తింపు వల్ల ఎటువంటి ప్రయోజనం లేక పోగా భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది అనటంలో, ఏ సందేహం లేదు.


★★★

సెటైర్

# నెట్టింటి రామాయణం

## శుభలేఖలు

-ఈ. సాయి అలేఖ్య




మళ్ళీ పెళ్ళిళ్ళ సీజను మొదలయింది. ఈ ఏడాది వరుసగా నాలుగు ఐదు నెలలు ముహూర్తాలు వున్నాయట అని మా ఆవిడ చెపుతుంది. పెట్టుబడులు ఎన్ని ఉంటాయో అని నాలో నేను లెక్క వేసుకుంటూ కూర్చున్నాను. ఇది వరకు పెళ్ళిళ్ళు అయిదురోజులు జరిగినా, సాదాసీదగా జరిగేవి. కాని ఈ నాడు ఒక్క రోజు పెళ్లికే ఆడపిల్ల తల్లితండ్రులు ఆస్తులు అమ్ముకోవలసి వస్తోంది. తమ స్థాయికి మించి ఆర్భాటాల కోసం ఖర్చు చేస్తున్నారు.

పెళ్లికి శుభలేకలు ఎంచుకోవటం దగ్గరనుండి మొదలవుతాయి హదావిడులు , ఆర్భాటాలు . పల్లెటూళ్ళలో పది పదిహేను లోగిళ్లే కాబట్టి శుభలేఖలు గట్రా ఏమి వుండవు. గడపగడప కు వెళ్ళి బొట్టు పెట్టి పిలిచి వచ్చే వాళ్ళు . ఇంట్లో ఆడవాళ్ళు లేకపోతే. గడపకే బొట్టు పెట్టే వాళ్ళు. ఒక వేళ శుభలేఖలు వేసినా ఓ కార్డు ముక్క మీద వధూవరుల వివరాలు ముద్రించేవాళ్ళు.

పల్లెటూళ్ళలో చాలా మంది పూట గడవడని వాళ్ళే ఎక్కువ . మరి పెళ్ళిలో వందల మందికి భోజనాలు పెట్టాలంటే మాటలా? అందుకనే ప్రతి ఒక్కరిని, రేషన్ బియ్యాన్ని ముందుగా పంపమని కోరుతూ కార్డులపై ముద్రించివాళ్ళు . కొంతమంది ఈ గొలంతా ఎందుకు మందిని తగ్గిస్తే సరిపోతుందని, శుభలేకకు "స్త్రీలకు ప్రయాణం" అని చిన్న కాగితం ముక్క తగిలించే వాళ్ళు, అంటే కేవలం ఆడవాళ్ళు మాత్రమే పెళ్లికి రావాలని అర్థం.

కాలంతో పాటు పెళ్లి కార్డుల్లో కూడా అనేక మార్పులొచ్చాయి ఎవరికి తాహతుకు తగ్గట్టు పెళ్ళి కార్డు తో బాటు జాకెట్టు ముక్క లోలేక స్వీటు పాకెట్లో ఇంటింటికీ పంచుతున్నారు. ఇప్పటి వరకూ అత్యంత ఖరీదైన పెళ్ళి శుభలేక రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తన కూతురు ఈశా అంబాని పెళ్లి కి పంచాడు. కార్డుతో పాటు తాళం వేసిన నగల పెట్టెను అందరికీ పంచాడు. అందులో బంగారపు నగలు, అత్తరుసీసాలు . అమ్మవారి బంగారపు విగ్రహం వంటివి వున్నాయి. ఒక్కక్క కార్డు మూడు లక్షల పై పైమాట. మూడు లక్షలు పెడితే ఊ మద్య తరగతి ఆడ పిల్ల పెళ్ళి జరిగిపోతుంది.

**సెటైర్**

# నెట్టింటి రామాయణం




ఇక టెక్నాలజీ పెరిగిపోతుండటంతో కొంత మంది, పెళ్ళి కార్డులకు దీన్ని అనుసంధానిస్తున్నారు. దానికి తోడు ఈమధ్య ప్రీ వెడ్డింగ్, షూట్ లంటూ పెళ్ళికుతురు, పెళ్ళి కొడుకులు, పెళ్ళికి ముందు వేసే తైతక్కలన్నీ వీడియో తీసి, రికార్డు చేసిన మెమరీ కార్డులను శుభలేఖలకు అనుసంధానిస్తున్నారు. ఇటీవల ఒక జంట మరో అడుగు ముందు కేసి పెళ్ళి శుభలేఖల్లో క్యూ ఆర్ ముద్రించి పంచింది. సెలిఫోన్ తో ఆ కోడ్ స్కాన్ చేస్తే, పెళ్ళి కొడుకు, పెళ్ళి కూతరి వివరాలు, మంటపాన్ని చేరుకునే రూటు మ్యాపు ప్రేవేడ్డింగ్ వీడియో క్లిప్పింగులు ఇలా చాలా సమాచారం అందులో పొందు పరచటంతో అది కాస్తా వైరల్గా మారింది.

టెక్నాలటీ అంతగా అభివృద్ధి చెందని రోజుల్లో కూడా. పెళ్ళికూతురు, పెళ్ళి కొడుకు ఫోటోలు, నిశ్చితార్ధం ఫోటోలు అన్నీ కలిపి వ్యూ– మాస్టర్ లో పొందు పరచి పంచే వాళ్ళు డబ్బున్న మారాజులు . వ్యూ – మాస్టర్ అంటే చిన్నపిల్లలు బొమ్మలు చూసే ప్రల్సిక్ కెమేరా లాంటిది. మరికొంత మంది విజ్ఞాన ప్రియులు పజిల్ తో కూడిన చిన్న చిన్న పెట్టెలు పంచే వాళ్ళు. ఆ పజిల్ ముక్క లన్నీ కలిపితే శుభలేఖ ఏర్పడుతుంది కొంత మంది వధూవరులు ఫోటోలతో కూడిన కీచైన్లు, సంచులు హ్యాండ్ బ్యాగులు పంచితే, కొంత మంది సురాపానప్రియులు మందు బాటిళ్లు పంచిన సందర్భాలు లేకపోలేదు. జుట్టున్న అమ్మ ఏ కొప్పు పెట్టినా అందమే అన్నట్టు. డబ్బున్న మారాజులు ఏంచేసినా చెల్లుబాటు అవుతాయి.

ఓ రాజకీయ పార్టీకి చెందిన ఓ రాజకీయనాయకుడు ఈ మధ్య తన కొడుకు పెళ్ళి శుభలేఖలో ఒక పక్క తన పార్టీ మేనిఫెస్టోను ముద్రించి పంచాడు. ఇది ఒక రకం ప్రచారం అని బందువులు సరిపెట్టుకున్నారు . ఈ సంస్కృతి తమిళనాడులో ఎక్కువగా వుంటుంది. శుభలేఖ నిండా పార్టీ నాయకుల ఫోటోలతో నింపేసి, వాదు వరురుల చిన్న ఫోటోలు ఏదో ఒక మూల ముద్రిస్తారు. ఇప్పుడు ఈ సంస్కృతి రాష్ట్రానికి కూడా పాకింది. ఎవరైనా బంధు మిత్రులు అభినందలతో, లేదా కుటుంబంలోని పెద్ద వాళ్ళ అభినందనలతో అని శుభలేఖల్లో రాస్తారు. కాని నేడు తమ అభిమాన సినీ హరోలు లేదా. రాజకీయ నాయకుల అభినందలతో అని రాస్తు తను స్వామిభక్తిని చాటుకుంటున్నారు.

ఇంత సేపు రకరకాల పెళ్ళి కార్డుల గురించి మాట్లాడుకున్నాం. ఇప్పుడు మొట్ట మొదటి పెళ్ళి కార్డు ఎవరికి శఇవ్వాలి అనేది మరో సమస్య . ఎక్కువ మంది మొదటి శుభలేఖవు ఏదన్నా గుడిలో దేవుడికిచ్చి పూజ చేయిస్తారు. కొంతమంది,దేవుడి మీద మరీ భక్తి ఎక్కువ వున్న వాళ్ళు తిరుముల వేంకటేశ్వరుడికి సమర్పిస్తుంటారు. ఒక రకంగా తిరుమలలో ని వేంకటేశ్వరుడు రెండు పెళ్ళిళ్ళు అయితే చేసుకున్నాడు కాని కాపురం చేసిందీ లేదు, పిల్లలు, కన్నదీలేదు. ఆ విషయంలో శివుడిదే పైచేయి. చక్కగా కాపురం చేసి, ఇద్దరు పిల్లల్నికుడా కన్నాడు . తన శరీరంలో సగభాగం భార్యకు ఇచ్చి తన గొప్ప మనసు చాటుకున్నాడు . అందుకునే ఆది దంపతులు అంట ఎవరైనా శివపార్వతుల పేర్లే చెపుతారు. కాని ఎందుకో మొదటి శుభలేక శివయ్యకి ఇవ్వరు.

# సెటైర్

దేవుడి మీద అంత నమ్మకం లేని వాళ్ళు, మొదటి శుభలేఖను తమ నేతలకీ, స్వామీజీలకే ఇవ్వటం జరుగుతోంది. తెలివి గల వాళ్ళు కొంతమంది ఎవరికీ కార్డు ఇచ్చినా, 'మొట్టమొదట మీకే కార్డు ఇస్తున్నా' అంటూ చెపుతూ ఎదుటి వాళ్ళను బుట్టలో ఏస్తుంటారు.

నేటి అంతర్జాల సమాచార సాంకేతిక యుగంలో పెళ్ళి పిలుపులు కూడా కొత్త పుంతలు తొక్కుతున్నాయి. గతంలో బంధువులందరికీ శుభలేఖలు ఇంటింటికీ వెళ్ళి పలకరించి పంచి వచ్చేవారు . ఈ తతంగం మొత్తానికి నెలా నెలన్నర కాలం పట్టేది. అటు తర్వాత శుభలేఖలు పోస్టులో పడేయటం అలవాటు చేసుకున్నారు. పోస్టు చేసి చేతులు దులుపోకోవటం వాళ్ళ వచ్చే బంధువులు కూడా రాకుండా పోతున్నారు .టెలి గరం లో శుభాకాంక్షలు తెలియ చేసే వాళ్ళు .

ఇప్పుడు వాట్సప్లో , ఫేస్ బుక్ ల్లో శుభలేఖలు పోస్టు చేసి చేతులు దులుపుకుంటున్నారు. తామేం తక్కువ తినలేదని బంధువులు, కూడా శుభాకాంక్షలు అదే వాట్సవులోనో , ఫేస్బుక్కుల్లో నో పోస్టు చేసి చప్పట్లు కొడుతున్నారు (ఎమోజీలు) ఎంత ఖరీదైన కార్డులు పంచారు అనేది ముఖ్యంకాదు. ప్రతి ఒక్కరి ఇంటికెళ్ళి ఆప్యాయంగా పెళ్ళికి పిలిస్తే, అందరూ తరలివస్తారు. అప్పుడే బంధాలైనా బంధుత్వాలైనా నిలబడేది.

★★★

## సుమతి సాహితీ స్రవంతి

కవులకు ,సాహిత్య ప్రియులకు ఇక నెలల పండగే . ప్రతి నెల 2 వ, 4 వ ఆదివారం జూమ్ లో సాహిత్య గోష్టులు జరప తలపెట్టింది సుమతి. కవులు తమ కవితలను , కథలను , సాహితీ విమర్శలను , ఇతర సాహిత్య ప్రక్రియలను సుమతి సాహితీ స్రవంతిలో ఆన్లైన్ లో శ్రోతలకు వినిపించవచ్చు .ఒక రకంగా సుమతిరేడియో అన్నమాట .తదనంతరం . సాహితీ స్రవంతిని రికార్డు చేసి సమతి ఛానల్ లో(యు ట్యూబ్ ) ప్రసారం చెయ్యబడును .సుమతిచందా దారులకు ముందుగా అవకాశం ఇవ్వబడును .

## అగ్గి పుల్ల

ఎవరో ఎక్కడో ఓ అగ్గి పుల్లను గీసి
ఆర్పకుండా అవతల పడేస్తారు
చీకట్లో ఉన్న తనను అందరు
ఆ వెలుగులో గుర్తించాలని
మతాన్నో కులాన్నో ధర్మాన్నో ఆ
నిప్పు పుల్లపై లేబుళ్ళు అతికిస్తుంది
నేటి అవకాశవాద రాజకీయం

నారదుల వారసులు కొందరు
ఊకదంపుడు ఉపన్యాసాలు ఉదుతూ
విద్వేషాల వింజామరలు విసురుతూ
ఆరిపోయే అగ్గిపుల్లకు ఉపిరిపోస్తూ
మంటలు రాజేసి మందహాసం
చేస్తుంటారు


వర్గాలుగా వర్గాలుగా విడిపోయిన
పిచ్చిజనం
ఒకరి మీద ఒకళ్ళు దాడులు
చేసుకుంటూ
మాడిమసవుతుంటారు ఆ మంటల్లో

ఊరంతా తగలబడుతుంటే
చలికాచుకుంటూ
ఉసరవెల్లుల్లా వయలిన్లు వాయిస్తూ
దీపావళి జరుపుకుంటున్నారు
ఆనాటి నీరో వారసులు
నేటి రాజకీయ నరకాసురులు

––ఈదర శ్రీనివాస రెడ్డి

## కార్టూన్స్


# నవ్వండి ప్లీజ్ !



**నవ్వటం ఒక యోగం ,**

నవ్వలేక పోవటం ఒక రోగం ,ఆ తరువాత మీ ఇష్టం





గోపాలకృష్ణ









వంటా వార్పు

# ‘దసరా’ స్పెషల్ వంటకాలు

## సగ్గు బియ్యం వడలు

కావలసిన పదార్థాలు: సాబుదానా (సగ్గుబియ్యం): 1cup, ఆలూ: 1(ఉడికించి పొట్టుతీసినది), పచ్చిమిర్చి: 8, ఉప్పు: రుచికి సరిపడ, నూనె: వేయించడానికి సరిపడ.

తయారు చేయు విధానం: ముందుగా సగ్గుబియ్యంలో నీళ్లు పోసి కడగాలి. తరువాత అందులో నీళ్లు పోసి 2–3 గంటలు నాననివ్వాలి. నానిన తరువాత సగ్గుబియ్యం, ఆలూ, పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు అన్నీ ఒక బౌల్ లో వేసి బాగా కలుపుకోవాలి. నూనె వేడి చేయాలి. సగ్గుబియ్యం మిశ్రమాన్ని చిన్న చిన్న వడలుగా చేతితో వత్తు కోవాలి. సన్నని మంట మీద నూనెను వుంచి వీటిని అందులో వేసి నెమ్మదిగా బంగారు రంగు వచ్చేవరకు వేయించుకోవాలి. ప్లేటులో పేపర్ నాప్కిన్ వేసి దానిపై వేయించిన వడలు వేసుకోవాలి. ఎక్కువగా వున్న ఆయిల్ అది పీల్చుకుంటుంది.

SUMATHI TV Channel
సుమతి

## రవ్వ బొబ్బట్లు

కావలసిన పదార్థాలు: రవ్వ: 1cup, మైదా: 2cups, గోధుమ పిండి: 1/2cup, పంచదార: 2cups, సోడా: చిటికెడు, నెయ్యి: 2tsp, నూనె: 1/2cup.

తయారు చేయు విధానం: ముందుగా మైదా, గోధుమపిండి రెండింటినీ సమపాళ్ళలో తీసుకొని కలపాలి. దానిలో తగినన్ని నీళ్లు, వంట సోడా వేసి పూరీ పిండిలా కలిపి మూతపెట్టి ఉంచాలి. తర్వాత పాన్ లో నెయ్యి వేసి రవ్వను దోరగా వేయించి ఉంచాలి. అడుగు మందంగా ఉన్న గిన్నెలో 3 కప్పుల నీళ్లు పోసి స్టౌ మీద పెట్టాలి. నీళ్లు బాగా మరుగుతుండగా వేయించిన రవ్వ వేసి ఉండలు కట్టకుండా కలుపుతూ ఉడికించాలి. రవ్వ ఉడికిందనుకున్న తరవాత పంచదార, యాలకులపొడి వేసి కలపాలి. ఇది పూర్ణం చేయడానికి సరిపడా చిక్కబడిన తరువాత పక్కకు దింపుకొని నిమ్మకాయ సైజులో ఉండలు చేసుకోవాలి. ఇప్పుడు మైదా పిండిని చిన్న సైజు పూరీలా ఒత్తి మధ్యలో రవ్వ పూర్ణాన్ని పెట్టి చుట్టూతా పూరీతో మూసేసి మళ్లీ దాన్ని కర్రతో లేదా చేత్తో బొబ్బట్లులా ఒత్తి పెనం మీద నూనె లేదా నెయ్యి వేస్తూ రెండువైపులా కాల్చి తీయాలి.

## పూర్ణం భక్షాలు

కావలసిన పదార్థాలు: శెనగపప్పు: 1/2cup, మైదా: 1/2kg, ఏలకులు: 6, నెయ్యి: 1cup, వంటసోడా: చిటికెడు, పాలిథీన్ కవర్: 1, బెల్లం: 1/2kg, నూనె: సరిపడా, ఉప్పు: చిటికెడు.

తయారు చేయు విధానం: ముందుగా వెడల్పుగా ఉన్న ప్లేట్ లో మైదా జల్లించి దానికి వంటసోడా, ఉప్పు కలపాలి. అందులో నెయ్యి వేసి నీళ్లు పోసి జారుగా కలపాలి. ఈ మైదాకు మధ్యలో గుంట చేసి కప్పు నూనె పోసి ఆకు మూత పెట్టాలి. నీరు మరిగించి శనగపప్పుకి బెల్లం, ఏలకుల పొడి కలిపి మెత్తగా రుబ్బాలి. ఈ ముద్దని మనకి నచ్చినంత సైజు ఉండలు చేయాలి. నానిన మైదా ముద్దని నూనె పూసిన పాలిథీన్ కవరు మీద పరిచి, శెనగపప్పు బెల్లం ముద్దని మధ్య పెట్టి చుట్టూ మూసి భక్ష్యాన్ని పల్చగా వత్తి దళసరి పెనం మీద నెయ్యితో మాడకుండా కాల్చాలి. అతిధులకు ఇవి వడ్డిస్తే తినేందుకు ఎంతో రుచికరంగానూ వుంటాయి. అయితే వీటిని మాడనివ్వకుండా శ్రద్ధ వహించాలి.

చూడాల్సిన ప్రదేశం

# పురుహూతిక శక్తి పీఠం

# పిఠాపురం



ఆంధ్రప్రదేశ్ లోని ప్రాచీనమైన .. మహిమాన్వితమైన .. అనేక విశేషాల సమాహారంగా కనిపించే క్షేత్రాలలో "పిఠాపురం" (Pithapuram) ఒకటిగా అనిపిస్తుంది. ఈ క్షేత్రాన్ని ఒక ఆలయంగా చూసేసి బయటికి రాలేము. అడుగడుగునా ఇక్కడ అనేక విశేషాలు .. ప్రత్యేకతలు కనిపిస్తాయి. ఇంత గొప్ప క్షేత్రాన్ని ఇప్పటివరకూ చూడలేకపోయామే అనిపిస్తుంది. ఇది కాకినాడ జిల్లా పరిధిలో.. "సర్పవరం" అనే భావనారాయణ స్వామి క్షేత్రానికి చాలా సమీపంలో దర్శనమిస్తుంది. కాకినాడ నుంచి ఆటోల్లో కూడా ఈ క్షేత్రానికి చేరుకోవచ్చు.

సతీదేవి "పీఠభాగం" ఇక్కడ పడటం వలన ఈ క్షేత్రానికి "పీఠికాపురం" అనే పేరు వచ్చింది. కాలక్రమంలో అది "పిఠాపురం"గా(pithapur-am) మారింది. శక్తి పీఠాల లో ఒకటిగా వెలుగొందే ఈ క్షేత్రంలో అమ్మవారు "పురుహూతికాదేవి" పేరుతో పూజలు అందుకుంటూ ఉంటుంది. ఇక పరమేశ్వరుడు "కుక్కుటేశ్వరుడు"గా కొలువైన క్షేత్రంగాను .. "పాదగయ" క్షేత్రంగాను .. దేవేంద్రుడు ప్రతిష్ఠించిన "కుంతీమాధవ క్షేత్రంగాను .. శ్రీపాద శ్రీవల్లభులు జన్మించిన దత్త క్షేత్రంగాను పిఠాపురం విలసిల్లుతోంది. పురాణాల ప్రకారం పార్వతి దేవి మరణించిన తర్వాత విష్ణుమూర్తి తన సుదర్శన చక్రంతో పార్వతి దేవి శరీరాన్ని ఖండించినపుడు ఆమె శరీర భాగాలు పడిన 101 ప్రదేశాలలో ఆలయాలు వెలిశాయని వాటిని శక్తిపీఠాలుగా భావిస్తాము.ఈ విధంగా వెలిసిన ఆలయాలలో 18 శక్తి పీఠాలు ఎంతో పవిత్రమైనవి. అందుకే వాటిని అష్టాదశ శక్తి పీఠాలుగా పిలుస్తారు.16 శక్తి పీఠాలు మన దేశంలో ఉండగా రెండు శక్తిపీఠాలు ఒకటి శ్రీలంక ఒకటి పాకిస్తాన్ లో ఉన్నాయి.ఈ 16 శక్తి పీఠాలలో 1 తెలుగు రాష్ట్రంలో వెలిసింది.

సతీదేవి శవాన్ని మోస్తున్న శివుడు కుక్కుటేశ్వర ఆలయంలోని పురుహూతికా దేవి ఆలయం (పురుహూతిక పీఠం) సతీ (దేవత) ఎడమ చేయి పడిన శక్తి పీఠం .పిఠాపురంలోని పురుహూతికా దేవి ఆలయం అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటి. ఈ ఆలయం కుక్కుటేశ్వర స్వామి (శివుడు) మరియు అతని భార్య శ్రీ పురుహూతికా దేవి (దేవత శ్రీ రాజరాజేశ్వరి దేవి) లకు అంకితం చేయబడింది. దేవత

చూడాల్సిన ప్రదేశం

# పురుహూతిక శక్తి పీఠం



ప్రత్యేక, స్వతంత్ర మందిరంలో స్థాపించబడింది. ఉత్తరం వైపు ఉన్న విగ్రహం నిలబడి ఉన్న భంగిమలో ఉంది దాని ఎత్తు నాలుగు అడుగుల ఎత్తులో ఉంటుంది. పురుహూతిక దేవి విగ్రహానికి నాలుగు చేతులు ఉంటాయి. వాటిలో విత్తనాల బ్యాగ్ (బీజా), గొడ్డలి (పరశు), కమలం (కమల) మరియు ఒక వంటకం (మధు పత్ర) దిగువ కుడి నుండి దిగువ–ఎడమ వరకు క్రమంలో ఉంటాయి.

పూర్వం పిఠాపురంలో రెండు ఉపాసకులు పురుహూతికాదేవిని ఆరాధించేవారు. మొదటిది ఆమెను పురుహూత లక్ష్మి (కమల మరియు మధు పాత్రలపై ధ్యానం చేయడం) అని పిలిచి, సమయాచారాన్ని ఆరాధిస్తుంది మరియు రెండవది ఆమెను పురుహూతంబ అని (పరశు మరియు బీజాన్ని ధ్యానించడం) మరియు వామాచారాన్ని పూజిస్తుంది. పురుహూతికా దేవి యొక్క అసలు విగ్రహం వారు పూజించిన ఆలయం కింద ఖననం చేయబడిందని కూడా ఒక కథ ఉంది.

పురాణాల ప్రకారం ఈ ఆలయంలో వెలసిన అమ్మవారికి ఇంద్రుని చేత పూజింపబడినది. ఒకసారి ఇంద్రుడు అహల్యను (గౌతమ మహర్షి భార్య) గౌతమ రూపంలో మోసం చేసి మహర్షి చేత శపించబడ్డాడు. ఇంద్రుడు తన వృషణాలను కోల్పోయాడు మరియు అతని శరీరమంతా యోని యొక్క చిహ్నాలను పొందాడు. అతను చాలా బాధపడ్డాడు మరియు గౌతముడిని చాలా ప్రార్థించాడు. చివరగా ఋషి అంగీకరించి, యోని చిహ్నాలు కళ్లలా కనిపిస్తాయని, ఆ తర్వాత ఇంద్రుడు సహస్రాక్షుడు అని పిలుస్తాడని చెప్పాడు. కానీ ఇంద్రుడు తన వృషణాలను కోల్పోయాడు. వాటిని తిరిగి పొందాలనుకున్నాడు. తన రాజ్యాన్ని వదిలి పీఠిక పురికి వచ్చి జగన్మాత కోసం తపస్సు చేసాడు. చాలా కాలం తర్వాత జగన్మాత అతని ముందు ప్రత్యక్షమై సంపదలను, వృషణాలను అనుగ్రహించింది. ఇంద్రుడు చాలా సంతోషించి, ఆమెను పురుహూతికా దేవి (ఇంద్రుడు పూజించినది)గా అభివర్ణించాడు.



గయాసురుడు చేసిన యజ్ఞయాగాల వలన ఇంద్ర పదవి అతని సొంతమవుతుంది. దాంతో ఆయన అండ చూసుకుని మిగతా అసురులు చెలరేగిపోతారు. ఆ కారణంగా సాధు సజ్జనులు నానా అవస్థలుపడుతుంటారు. ఈ విషయాన్ని త్రిమూర్తులకు విన్నవించిన దేవేంద్రుడు, తన పదవిని కూడా తనకిఇప్పించమని కోరతాడు. బ్రాహ్మణుల రూపాల్లో గయాసురుడి దగ్గరికి వెళ్లిన త్రిమూర్తులు. లోక కల్యాణంకోసం ఒక యజ్ఞం చేయాలనీ, అందుకు అతని శరీరమే యజ్ఞవేదిక కావాలని కోరతారు. అందుకు గయాసురుడు ఆనందంగా అంగీకరిస్తాడు. అయితే యజ్ఞం వారం రోజుల పాటు జరుగుతుందనీ కోడి కూతలు లెక్కించుకోమని అంటారు. వారం

చూడాల్సిన ప్రదేశం

# పురుహూతిక శక్తి పీఠం

రోజులు పూర్తయ్యే వరకూ కదలరాదనీ .. అలా జరిగితే అవే అతనికి చివరి క్షణాలు అవుతాయని అంటారు. అలా గయాసురుడి దేహంపై యజ్ఞం మొదలవుతుంది. వారం రోజులు కావొస్తున్నా గయాసురుడు కదలడు. దాంతో శివుడు కోడిగా మారిపోయి తెల్లవారినట్టుగా కూస్తాడు.

ఏడు రోజులు పూర్తయినట్టుగా భావించి గయాసురుడు కదులుతాడు.ఆ తరువాత వచ్చింది త్రిమూర్తులని తెలుసుకుని నమస్కరిస్తాడు. వారి చేతుల్లో మరణించడం కన్నా తనకి కావాల్సింది ఏముంటుందని అంటాడు. కాకపోతే తన పేరుతో .. "పాదగయ"గా ఈ క్షేత్రం విలాసిల్లేలా చేయమని కోరతాడు. అందుకు త్రిమూర్తులు అనుగ్రహిస్తారు. పరమశివుడు కోడిగా మారిన కారణంగానే ఇక్కడి శివయ్యని కుక్కుటేశ్వరుడిగా కొలుస్తుంటారు. ఎంతోమంది రాజుల ఏలుబడిలో వైభవాన్ని చూసిన ఈ క్షేత్రాన్ని దర్శించుకునే అవకాశం పూర్వజన్మ పుణ్య విశేషం వల్లనే కలుగుతుందనేది మహర్షుల మాట.

1998 సంవత్సరంలో ఆలయ పునర్నిర్మాణానికి శంఖుస్థాపన జరిగింది. కొత్తగా నిర్మించిన ఈ ఆలయంలో అమ్మవారికి నిత్యపూజలు కుంకుమార్చన కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతాయి.  ముఖ్యంగా ఆశ్వీజమాసంలో నిర్వహించే దేవీనవరాత్రుల ఉత్సవాలను ఈ ఆలయంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తారు.మనదేశంలోనే పితాపురం ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచింది.ఈ ఆలయంలో కుక్కుటేశ్వరస్వామి స్వయంభూగా వెలిశారు.దక్షిణ కాశీ గా పేరుపొందిన ఈ ఆలయంలో హోమాలు, అధ్యయనం, శ్రాద్ధం, దేవతార్చనలు, వ్రతాలు మొదలగునవి చేయటం వల్ల అమ్మవారు అనుగ్రహం చెంది మనకు కోటి రెట్లు పుణ్య ఫలితాన్ని అది ఇస్తుందని భక్తులు విశ్వసిస్తారు.

.



## పాఠకులకు విజ్ఞప్తి

సుమతి సకుటుంబ వార పత్రికకు పాఠకులే మూల స్థంభాలు . మీరిచ్చే ప్రోత్సాహమే సుమతికి ఆయువు . మీరు కట్టే చందాలే సుమతికి ఆధరవు. అందుకనే పాఠకుల అభిప్రాయాలకు సుమతి ఎప్పుడు అత్యంత విలువనిస్తుంది. కావున సుమతి పాఠకులు తమ తమ అభిప్రాయాలను ఈ కింది మెయిల్ కు పంపండి . పాఠకుల కోసం ఇకనుండి ఒక పేజిని కేటాయించటం జరుగుతుంది. పాఠకుల అభిప్రాయాలతో పాటుగాphoto కుడా ప్రచురించ బడును. ఉత్తమ అభిప్రాయానికి రు 11 6 / – బహుమతిగా ఇవ్వ బడును .

sumathi.salahaalu@gmail.com

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# గౌతమి తీరం

సరసమైన కథ



కె .రవికుమార్

చాలాకాలం తర్వాత, గోదావరి లోంచి పుట్టుకొచ్చే సూరీడుని చూస్తున్నాను. లేత ఎరుపు, ముదురు నారింజ రంగులు కలగలిపిన అందమైన మేనితో ఆకాశంలో కనువిందుచేయడానికి బయల్దేరాడు. అసలే శీతాకాలమేమో, చిక్కని మంచు పరదాలను తొలగిస్తూ తన కిరణాలను ప్రసరింపజేస్తున్నాడు. మంచు తెరల మాటున ఆ భానుడు, మగడి వంక నేరుగా చూడలేక సిగ్గుతో తెల్లటి చీర ముసుగేసుకున్న అందాల రాశి నుదుటి బొట్టులా కనిపిస్తున్నాడు. గిలిగింతలు పెడుతున్న చలిలో నులివెచ్చని లేత కిరణాల కౌగిలింత అదో గమ్మత్తుగా అనిపించింది. సూరీడు మెలమెల్లగా గగన తలానికి ఎగురుతున్నాడు. మంచు కూడా తన తెరలను మెల్లగా మడత పెడుతోంది. గోదావరి ఇసుక తిన్నెలపై కూర్చుని ఆ అందాన్ని వీక్షిస్తున్నాను. ఛాన్నాళ్ల తర్వాత మరల ఆ అనుభూతిని ఆస్వాదిస్తున్నాను.

అప్పుడే గోదావరిలో నీళ్లు పట్టుకోవడానికి పల్లె పడుచులు బారులుదీరారు. నీళ్ల బిందెలు పట్టుకుని నడుస్తూ ఉంటే ఆ పడుచుల చేతి మట్టిగాజులు, ఆ బిందెలతో చక్కటి సంగీతాన్ని ఏర్పరుస్తున్నాయి. ఆ సంగీతం చెవులకు శ్రావ్యంగా వినిపిస్తోంది. గోదావరిలో చేపల వేటకు బయలుదేరిన జాలరోళ్ళ కూనిరాగాలు ఆ సంగీతానికి లయబద్ధంగా పాడుతున్నట్టనిపించింది. ఆ పల్లెటూరు, ఆ వాతావరణం ఏమీ మారలేదు. దాదాపు పదిహేనేళ్ల క్రితం ఎలా ఉందో ఇప్పుడూ అలాగే ఉంది. ఆ పడుచులు నా ముందునుండి కదులుతుంటే అన్యమనస్కంగానే వాళ్ల ముఖాలకేసి చూసాను. పసుపుతో సహజ అందాన్ని తెచ్చిపెట్టుకున్న వాళ్ల ముఖాలు తళతళా మెరుస్తున్నాయి. కల్మషం లేని చిరునవ్వు వాళ్ల అందాన్ని మరింత ద్విగుణీకృతం చేస్తోంది. వాళ్ల ముందు మిస్ ఇండియాలు, మిస్ వరల్డ్ లు, మిస్ యూనివర్స్ లు దిగదుడుపే అనిపించింది.

అలా అందరినీ చూస్తుండగా నా చూపు ఆ పడుచుల మధ్యలో ఉన్న ఒక ఏడెనిమిదేళ్ల అమ్మాయి దగ్గర ఆగింది. చంద్రబింబం లాంటి ముఖం, చిరుమందహాసం తొణికిసలాడుతూ చాలా చక్కగా ఉంది. ఆ అమ్మాయిని ఎక్కడో చూసినట్టనిపించి తదేకంగా తననే చూస్తున్నాను. ఆ అమ్మాయి కూడా నేనెందుకు అలా చూస్తున్నానా అని ఆగి మరీ నా వైపు వింతగా చూస్తోంది. ఆ అమ్మాయి ఆగిపోవడంతో ఆ పడుచులందరూ కూడా ఆగి నన్నే చూస్తున్నారు. ఎవరైనా చూస్తే ఏమైనా అనుకుంటారని నేను చూపు మరల్చి గోదావరి వైపు తిరిగాను. ఒక ఐదు నిమిషాల తర్వాత వెనక్కి తిరిగి చూసాను. వాళ్లందరూ దూరంగా నడిచి వెళ్లిపోతున్నారు. కాసేపటికి కనుచూపమేరలో వాళ్ల జాడ కనబడలేదు.

పదిహేనేళ్ల తర్వాత ఈ ఊరు వచ్చాను. ఎన్నో

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# గౌతమి తీరం

మధురానుభూతులను మిగిల్చిన ఈ గోదావరి అంటే చాలా ఇష్టం. అందుకే కారు దిగి నేరుగా గోదావరి ఒడ్డుకే వచ్చాను. ఆ అమ్మాయిని చూసిన దగ్గర నుండీ మనసులో ఏదో అలజడి మొదలయ్యింది. అదే ముఖ వర్చస్సు, అదే చిరునవ్వు. ఆనాడు నా గుండెలో గుడి కట్టుకున్న దేవతను గుర్తు చేస్తోంది. గోదావరి వైపు చూస్తున్నానే గానీ ఆ నీటిలో ఆ దేవత రూపం కదులుతోంది. ఆపాత మధురాలను జ్ఞప్తికి తెస్తోంది. మరల నన్ను పదిహేనేళ్లు వెనక్కి తీసుకెళ్ళుతున్నాయి.

★ ★ ★

"అటెండెన్స్ చెప్పండిరా పిల్లకాయలూ!" అని అటెండెన్స్ బుక్ తో లోపలికి వచ్చారు మా సంస్కృతం మాస్టారు జగన్నాథం గారు. అది మా పదవ తరగతి గది. తొమ్మిదవ తరగతి ఎగ్జామ్స్ బాగా రాసి పదవ తరగతి లోకి వచ్చాం. వేసవికాలం సెలవలయ్యి కొత్త పుస్తకాలతో కొత్త తరగతిలో అడుగుపెట్టాం. వేసవి సెలవుల తర్వాత కలిసిన మిత్రులంతా చాలా ఉత్సాహంగా ఉన్నాం. జగన్నాథం మాస్టారు రాకతో మా ఉత్సాహానికి బ్రేక్ పడ్డట్టయ్యింది. ఆయన అటెండెన్స్ తీసుకుంటున్నారు.

"నెంబర్ 6, నెంబర్ 6" అని గట్టిగా అరుస్తున్నారు.

"ఏమ్మా! కరణం గారమ్మాయి ఇంకా రాలేదా?" అని అడిగారు జగన్నాథం మాస్టారు.

"ఇంకా రాలేదండి" అని అమ్మాయిల గ్రూప్ నుండి సమాధానం వచ్చింది.

ఇంకా తను రాలేదని తరగతి గది గుమ్మం వంకే చూస్తున్నాను. "నెంబర్ 24" అని గట్టిగా నాలుగైదుసార్లు పిలిచారు. అయినా ఎవరూ పలకలేదు. "ఏరా, తెలుగు మాస్టార్ గారి అబ్బాయ్! అటెండెన్స్ పలకకుండా అలా దిక్కులు చూస్తున్నావేరా గాడిదా!" అన్న పిలుపుకు మాస్టారుకేసి తిరిగి అటెండెన్స్ పలికాను. చెప్పనే లేదు కదూ! ఆ స్కూల్ లోనే మా నాన్నగారు తెలుగు టీచర్ గా పనిచేసేవారు.

"ఏరా! ఆ గుమ్మం కేసే చూస్తున్నావు, ఎవరికోసమేమిటి?" అని అడిగారు జగన్నాథం మాస్టారు.

"కరణం గారి అమ్మాయి కోసం సార్!" అని వెనకాల బెంచి అబ్బాయిల అరుపుతో నాకు సిగ్గు వేసింది.

అదేమీ వినిపించుకోనట్టు అటెండెన్స్ వేసుకుంటూ వెళ్లిపోతున్నారు జగన్నాథం మాస్టారు. అటెండెన్స్ తీసుకుని కొత్త పాఠం మొదలు పెట్టారు.

అయినా ఆ పాఠమేదీ నా మెదడుకు చేరట్లేదు. నా దృష్టంతా ఆ గుమ్మం వైపే ఉంది. అలాగే చూస్తున్నాను. ఒక్కసారిగా ఒక మెరుపు వచ్చినట్టయ్యింది. పసుపు, ఎరుపు రంగుల కలయికల పట్టుపరికిణీతో దేవతలా ప్రత్యక్షమయ్యింది శ్రావణి, అదే కరణం గారి అమ్మాయి. తన సీటులో కూర్చుంటూ ఓరగా నాకేసి చూసి నవ్వింది. ఎప్పుడూ తను నన్ను చూసి అలా నవ్వింది లేదు. ఇన్నాళ్ళూ నేను తనని ఆరాధనా పూర్వకంగా చూసినా ఎప్పుడూ నన్ను పట్టించుకోనట్టు ఉండేది. అలాంటిది మొట్టమొదటి సారి నన్ను చూసి నవ్వింది. ఇక నా మనసు మనసులో లేదు. గాల్లో ఎగిరిపోతున్నట్లనిపించింది. ఇదంతా గమనించిన మా తొట్టిగ్యాంగ్ అదేనండీ నా స్నేహితులందరూ శ్రావణి పేరు చెప్పి ఉదయం బ్రేక్ లో నా దగ్గర పార్టీ కూడా తీసేసుకున్నారు.

సాయంత్రం స్కూల్ అవ్వగానే ఇంటికి బయల్దేరాం. ఊరికి నాలుగైదు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది మా స్కూల్. ఈ మధ్యలో అరటి తోటలు, మామిడి తోటలు, కాలువ, కాలువ దాటడానికి ఒక చిన్న వంతెన. చాలా అందంగా ఉంటుంది ఆ దారి. మా ఫ్రెండ్సందరం కలిసి వంతెన దాటుతున్నాం. వంతెన చివర శ్రావణి ఎవరికోసమో ఎదురుచూస్తోంది. తన ప్రక్కనే

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# గౌతమీ తీరం

నాకు వరుసకు బాబాయ్ కూతురు అయిన కస్తూరి. తనూ మా క్లాసే! నేను నా ఫ్రెండ్సందరితోనూ వంతెన దిగుతూ ఉంటే నన్ను చూసి మరల అదే నవ్వు నవ్వింది. ఇక నా ఆనందానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. ఇక ఇంటికి వెళ్లినా, భోజనం చేస్తున్నా, నిద్రపోతున్నా, మెలుకువగా ఉన్నా తన ధ్యాసే.

ఏదో కొద్దో గొప్పో చదువుతానన్న పేరు నాకుండేది. అలాంటిది ఆ రోజు నుంచీ చదువు సెకండరీ అయిపోయింది. పుస్తకం తీస్తే చాలు, తన నవ్వే మరీ మరీ గుర్తుకొచ్చి ప్రతీ అక్షరంలోనూ తన రూపే దర్శనమిచ్చేది. సుమారు రెండేళ్ల నుంచి మౌనంగా అభిమానించే నా దేవత ఆ రోజు నన్ను చూసి నవ్వేటప్పటికి నేను నేనుగా ఉండలేకపోతున్నాను. ఇదే విషయం కస్తూరిని అడిగాను.

"ఎప్పుడూ లేనిది శ్రావణి నన్ను చూసి ఎందుకు నవ్వింది?" అని అడిగాను.

"ఏమో నాకేం తెలుసు? నవ్విన ఆ శ్రావణినే అడుగు" అని ఒక ఉచిత సలహా పడేసింది కస్తూరి.

తనని ఎలాగ అడగడం అని ఆలోచిస్తుండగా శ్రావణియే కస్తూరి ఇంటికి వచ్చింది. మమ్మల్నిద్దరినీ తన రూమ్ లో వదిలేసి ప్రైవసీ కోసం కస్తూరి బయటికి వెళ్లిపోయింది. శ్రావణి, నేను ఒకరిముఖాలు ఒకరు నేరుగా చూసుకునే ధైర్యం లేక కొంచెం ఓరగా చూసుకుంటున్నాము. ఇన్నాళ్ళకి నేను ఒక అమ్మాయితో ఒంటరిగా ఒక గదిలో ఉండడం, అందునా నా మనసులో కొలువై ఉన్న శ్రావణితో ఉండడం. నా హార్ట్ బీట్ పెరిగి చాలా భయంకరంగా వినబడుతున్నట్టుంది. ఏం మాట్లాడాలో అర్థం కావట్లేదు. అంతా మొద్దుబారినట్లయి పోయింది. శ్రావణి కొంచెం క్రైపుగా చూస్తోంది. నాకేం చేయాలో పాలుపోవట్లేదు.

"సెలవుల్లో నాకు కస్తూరి అంతా చెప్పింది" అని మాటలు కలిపింది శ్రావణి.

"ఏం చెప్పిందది? " అని అనుమానంగా అడిగాను.

"నువ్వు నన్ను ఎన్నాళ్లనుంచో ఇష్టపడుతున్నావని" అని అంది శ్రావణి.

నాకేం మాట్లాడాలో తెలియలేదు. మరల తనే "వాళ్ల ద్వారా, వీళ్ల ద్వారా తెలియజేయడం కాకపోతే నువ్వే డైరెక్ట్ గా చెప్పొచ్చుగా!" అని అడిగింది.

"చెప్పొచ్చు. కానీ నువ్వు నన్ను ఇష్టపడుతున్నావో లేదో తెలియదు. నేనే డైరెక్ట్ గా చెప్తే నా ప్రేమను ఒప్పుకుంటావో, లేదో అని" అని నాన్చుతూ అన్నాను.

"అంటే వేరే వాళ్ల ద్వారా తెలిస్తే ఒప్పుకుంటాననుకున్నావా?" అని మళ్లీ ప్రశ్నించింది.

అంటే నా ప్రేమను తను ఒప్పుకోలేదా అని మనసులో భయం మొదలయ్యింది.

"ఓరి మొద్దూ! నువ్వే నాకు డైరెక్ట్ గా చెప్తే మనం ప్రేమించుకుని ఇప్పటికి ఏడాది పైనే అయ్యేదిగా!" అంది.

ఆ మాట వినపడగానే ఎక్కడ లేని ధైర్యం వచ్చేసింది. ఇక శ్రావణి మారుమాట్లాడకుండా తన పెదాలకు, నా పెదాలతో తాళం వేసేసాను. బిగబెట్టుకున్న ఒకరి ఊపిరిని మరొకరం లాక్కొన్నాం. మొట్టమొదటి చుంబనాన్ని తనివితీరా ఆస్వాదిస్తున్నాం. ఇద్దరి లాలాజలాలు కలిసిపోయి, చిలికి, కొత్త అమృతం పుట్టి, మధురమైన అనుభూతిని కలిగిస్తోంది. అన్యమనస్కంగానే నా చేతులు తన బట్టల లోపలికి చేరి ఒంటి మీద నాట్యం చేస్తున్నాయి. నా చేతులు మెత్తని ఎత్తుపల్లాలను తడుముతున్నాయి. అసలు ఉందా లేదా అన్న తన నడుమును చిన్నగా నా గుప్పిట్లో అదిమి పట్టాను. ఒక్కసారిగా తనలోని

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# గౌతమి తీరం

ఆడతనం గుర్తొచ్చినట్టు మెలికలు తిరిగిపోయింది. తనలో తెలియని అలజడి మొదలై అమాంతం నా మీద పడిపోయింది. ఇక నేను ఆగలేకపోయాను. ఇందాక చేతులు చేసిన పనిని నా నోటితో చేయడం ఆరంభించాను. శ్రావణి నా చర్యలకు సరిగ్గా స్పందిస్తూ తన అంగీకారాన్ని తెలుపుతోంది. అలా చాలాసేపు మధుర లాలాజల అమృతాలను ఒకళ్ళకొకళ్ళం పంచుకున్నాక అలసి అలాగే మంచంపై పడుకున్నాం. నా నుదుటి మీద ముద్దుపెట్టి తను వెళ్ళొస్తానని చెప్పి వెళ్లిపోయింది.

ఇక ఆరోజు నుంచీ మా ప్రేమ ప్రయాణం రోజుకొక మధురానుభూతితో సాగుతోంది. పొలం గట్లపై ఒకరి వెనకాల ఒకరు ఏడడుగులు నడవడాలు, బోరు పంపు నీళ్ళతో పన్నీరు జల్లుకున్నట్టు ఆడుకోవడాలు, తాడిచెట్ల వెనకాల ఎంగిళ్లు పంచుకోవడాలు, ఇంట్లో ఎవరూ లేనప్పుడు రతీ మన్మథుల రతి క్రీడకు భాష్యం చెప్పుకోవడాలు ఇలా మా ప్రేమ అధ్యాయం రోజుకొక సరికొత్త పుటను నింపుకుంటోంది.

ఇలా సుమారు మూడేళ్లు ఎలా గడిచిపోయాయో తెలియలేదు. ఇన్నాళ్ల మా ప్రేమ ప్రయాణంలో మేము తిరిగిన తిరుగుళ్లు, క్లాస్ రూమ్ లో కళ్లతో మాట్లాడుకోవడాలు ఇవన్నీ మా స్నేహితులకు కూలంకుషంగా తెలిసిపోయాయి. అందరూ మా ప్రేమను స్వాగతించి ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడుతున్నారు.

ఇప్పుడు మేము ఇంటర్ రెండవ సంవత్సరం ఆఖరి మజిలీకి వచ్చాము అంటే ఎగ్జామ్స్ కి దగ్గరకు వచ్చేసాం. ఒకరోజు ఆదివారం ఎక్స్ట్రా క్లాస్ అని చెప్పి ఎప్పటిలాగే మా ఫ్రెండ్ పొలంలో మేము రహస్యంగా కలుసుకున్నాము. ఒకరినొకరు కౌగిలించుకుని ఉండగా అటువైపు వెళ్తున్న శ్రావణి వాళ్లింటి పాలేరు సత్తిపండు మమ్మల్ని చూడడం మేము గమనించాము. ఒక్కసారిగా ఒకరికొకరం విదిలించుకుని పారిపోయాం. సాయంత్రానికి ఇంటికి చేరాం. ఇద్దరు ఇళ్లల్లోనూ పంచాయితీలు పెట్టారు. కానీ అవి మమ్మల్ని తిట్టినట్టు కాకుండా మోటివేట్ చేసినట్టు జరిగాయి. ముందు ఎగ్జామ్స్ కి బాగా ప్రిపేర్ అయ్యి, బాగా రాయండి, ఆ తర్వాత ఆలోచిద్దాం అన్నట్టుగా ఇద్దరి ఇళ్లల్లోనూ మాట్లాడారు.

ఆ సమయంలో వారు మనస్ఫూర్తిగా మా ప్రేమను అంగీకరించారని అనుకున్నాం. వాళ్లు చెప్పినట్టుగానే ప్రేమ విషయం పక్కన పెట్టి స్టడీస్ మీద కాన్సన్ట్రేషన్ చేసి ఇద్దరం మంచి మార్కులతో పాసయ్యాం. ఇలా రిజల్ట్స్ వచ్చాయో లేదో నాన్నకు ఆ ఊరికి దూరంగా ట్రాన్స్ఫర్ అయ్యింది. శ్రావణిని వదల్లేక వదల్లేక ఆనకట్ట లేని కన్నీటితో ఆ ఊరు దాటాల్సి వచ్చింది. శ్రావణి కూడా వెక్కి వెక్కి ఏడ్చింది. కానీ వెళ్లక తప్పలేదు.

మేము కొత్త ఊరు వెళ్లిన ఐదారు నెలలకి ఒక వెడ్డింగ్ కార్డు వచ్చింది. టీపాయ్ పైనున్న ఆ వెడ్డింగ్ కార్డు తెరచి చూసాను. శ్రావణి వెడ్స్ సతీష్ అన్న పేర్లు చదువుతుండగానే కళ్లల్లో నీరు దారలు కట్టాయి. సతీష్ అంటే శ్రావణి అత్త కొడుకు. తనను సతీష్ కి ఇచ్చి పెళ్లి చేద్దామనుకుంటున్నారని చాలా సందర్భాల్లో శ్రావణి చెప్పగా తను విన్నాడు. అయితే అదే జరుగుతోందన్నమాట! ఇక ఒక్క ఉదుటున లేచి ఆ ఊరు బయల్దేరాను.

ఆ ఊరికి చేరుకోగానే కస్తూరిని గోదావరి ఒడ్డుకు రమ్మనిమని కలిసాను. అసలు ఏంటిదంతా అని అడిగాను.

కస్తూరి చెప్పడం ఆరంభించింది. "అన్నయ్యా! ఆ రోజు సత్తిపండు మిమ్మల్ని ఇద్దరినీ అలా చూసి కరణం గారికి అంతా చెప్పేసాడు. కరణం గారికి ఎక్కడలేని కోపం వచ్చి పెద్దనాన్నని పొలానికి పిలిపించారు. మా అమ్మాయి వంక మీ అబ్బాయి

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# గౌతమీ తీరం

పడుతున్నాడని, ఇంకొక సారి ఇలా చూసానంటే మీ అబ్బాయిని లేపేసి శవం కూడా పత్తా లేకుండా చేస్తానని నానా దుర్భాషలాడి బెదిరించారు. పెద్దనాన్న తలెత్తుకోలేకపోయారు. మాకు ఒక్క అవకాశం ఇవ్వండి, ఈ ఊరు వదిలి వెళ్లిపోతామని కరణం గారికి చెప్పి వచ్చేసారు. ఈ సమయంలో గట్టిగా తిడితే మీరెక్కడ తెగిస్తారో అని ఒక ప్లాన్ ప్రకారమే ఆ రోజు మీ ఎగ్జామ్స్ అయ్యాక మాట్లాడదామని దాటేసారు. ఎగ్జామ్స్ అయ్యేటప్పటికి కావలని డబ్బులు ఖర్చు పెట్టి మరీ పెద్దనాన్నను ట్రాన్స్ఫర్ చేయించారు. మీ ప్రేమ విషయం ఇక ఊళ్లో జనాలకెవ్వరికీ తెలియకుండా జాగ్రత్తపడ్డారు" అని అంతా వివరంగా చెప్పింది.

అంతా విన్న తర్వాత నేను "ఒక్కసారి శ్రావణిని కలవాలనుంది. ఇక్కడకు తీసుకొస్తావా?" అని అడిగాను.

"ఇప్పుడు అస్సలు కుదరదు అన్నయ్యా! నువ్వు కనబడితే నీ కాళ్లు విరగొట్టేస్తారు. మీరెళ్లిన తర్వాత నన్ను పిలిచి వాళ్లిద్దరి మధ్యా రాయబారం నడిపావా అని నానా మాటలు అన్నారు. అప్పటినుండి నేను శ్రావణి ని కలవట్లేదు. ఇప్పుడు తనను తీసుకురావడం అవ్వదు " అని చెప్పింది కస్తూరి.

ఇక చేసేదేమీలేక బాధతో వెనుదిరిగాను. కొన్నాళ్లు మనిషి మనిషిగా లేను. నిద్ర పట్టేది కాదు. ఎప్పుడూ తన ఊసులే. ఎప్పుడూ మా ప్రేమ సంగతులే కళ్లెదుట దర్శనమిచ్చేవి. చదవాలనిపించేది కాదు. కానీ కాలం ఎవరికోసం ఆగదు కదా! ఆ కాల గమనంలో ఎన్నో జరిగాయి. శ్రావణి పెళ్లి వాళ్ల బావతో జరగడం, వాళ్లు స్టేట్స్ వెళ్లిపోవడం, కరణం గారు ఆస్తులన్నీ అమ్ముకుని ఆయన కూడా కూతురి దగ్గరకు వెళ్లిపోవడం నాకు కస్తూరి ద్వారా తెలిసాయి. ఆ తర్వాత కస్తూరి వాళ్లు కూడా ఆ ఊరు వదిలి వేరే ఊరు వెళ్లి పోయారు. ఇక శ్రావణి విషయాలు కూడా తెలియట్లేదు.

ఇంకా పిచ్చోడిని అయిపోయాను. తన ధ్యాస నుండి నా మనసు బయటపడట్లేదు. కానీ ఎన్నాళ్లు ఇలా! నేనిలా ఉండడం అమ్మా, నాన్న గ్రహించక పోలేదు. వారు కూడా నన్ను చూసి బాధపడుతూనే ఉన్నారు. వాళ్లని చూసి నేనిలా ఉండడం కరెక్ట్ కాదనిపించింది. నాకు నేను ధైర్యం తెచ్చుకున్నాను. మామూలు మనిషి కావటానికి చాలా ప్రయత్నం చేసాను. మొదట్లో శ్రావణిని మర్చిపోవడం కష్టమనిపించినా తర్వాతర్వాత మెల్లిగా తన ఆలోచనలను నా స్టడీస్ పేరు చెప్పి దూరం పెట్టాను. ఇక తన ఊసు లేకుండా రోజులు గడపడం మొదలు పెట్టాను. నా హైయ్యర్ స్టడీస్ పూర్తి చేసి మంచి జీతంతో స్టేట్స్ లో ఉద్యోగం తెచ్చుకున్నాను. మంచి హోదాలో ఉన్నాను. ఇప్పుడు అమ్మా నాన్నా నాకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. అందులో నాలుగైదుబాగున్నాయని పక్కన పెట్టారు. నేను ఒప్పుకోవడమే ఆలస్యం. నా అంగీకారం కోసమే వాళ్లు ఎదురు చూస్తున్నారు. ఈ సారి సెలవులకి ఇండియా ట్రిప్ అయ్యిన తర్వాత ఓకే చేస్తానని అమ్మానాన్నకి హామీ ఇచ్చి ఇండియా బయల్దేరాను.

★ ★ ★

"హలో అంకుల్! అంకుల్" అని అరుపు విని వర్తమానం లోకి వచ్చాను. ఎదురుగా ఆ అమ్మాయి నిల్చుని ఉంది.

"ఇందాకట్నుండి పిలుస్తున్నాను. మీరు పలకట్లేదు. ఏమయ్యింది అంకుల్?" అని అడిగింది ఆ అమ్మాయి.

"ఏమీ లేదమ్మా! ఈ గోదావరిని చూస్తే నా చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తొచ్చాయి. ఆ ఆలోచనలలో నేను పట్టించుకోలేదు" అని చెప్పాను.

"ఓహో! అంటే ఇది మీ ఊరేనా! ఎవరింటికి వచ్చారు?

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# గౌతమి తీరం

నన్నెందుకు ఇందాక అదోలా చూసారు?" అని అడిగింది ఆ అమ్మాయి.

"నా చిన్నప్పుడు ఇక్కడ ఉండేవాళ్లమమ్మా! ఎప్పుడో పదిహేనేళ్ల క్రితం ఈ ఊరు వదిలి వెళ్లిపోయాం. మరల ఒకసారి ఈ ఊరు చూద్దామని వచ్చాను. చిన్నప్పుడెప్పుడో నీలాంటి అమ్మాయిని చూసిన జ్ఞాపకం వచ్చి చూసానమ్మా! ఒకసారి నువ్వు నాకు ఊరు చూపిస్తావా?" అని అడిగాను.

"ఓ, అలాగే! తప్పకుండా చూపిస్తాను. పదండి అంకుల్!" అని నా చేయి పట్టుకుని ఊళ్లోకి తీసుకెళ్తోంది ఆ అమ్మాయి.

ఊరంతా తిరిగి ఒక గుడి దగ్గరకు వచ్చి ఆగాం. అది రామాలయం. ఆ సీతారాములకి నమస్కరించి అక్కడే ఒక సిమెంట్ బల్ల మీద కూర్చున్నాం. గుడికి దగ్గరలోనే శ్రావణి వాళ్ల ఇల్లు. గుర్తుకొచ్చి నేను మరల ఆలోచనలలోకి వెళ్లాను. మరల ఆ అమ్మాయి నన్ను ఇహంలోకి తెచ్చింది.

"అవును, ఇంతసేపు అడగడం మర్చిపోయాను. నీ పేరేంటి పాపా!" అని అడిగాను.

"నా పేరు గౌతమి అంకుల్! మరి మీ పేరు?" అని అడిగింది.

"నా పేరు గౌతమ్ హర్ష" అని చెప్పాను.

"హాయ్! సేమ్ పించ్! మనిద్దరి పేర్లు ఒక్కటే. భలే భలే! ఇక్కడికి మా ఇల్లు దగ్గరే. రండి అంకుల్ వెళ్దాం" అని నన్ను వాళ్ల ఇంటికి తీసుకెళ్లింది.

అదే ఇల్లు. కరణం గారిది. కానీ ఇప్పుడు కరణం గారు లేరుగా! ఆయన దగ్గర కొన్నవాళ్లయ్యుంటారు. అని ఆలోచిస్తూ ఆ ఇంటి లోపలికి వెళ్లాను. నన్ను హాల్ లో కూర్చోబెట్టి వాళ్లమ్మని తీసుకురావడానికి లోపలికి వెళ్లింది గౌతమి. కాసేపటకి గౌతమితో వచ్చిన మనిషిని చూసి లేచి నిలబడ్డాను.

శ్రావణి రావడం చూసి షాకయ్యాను. తను కూడా అదే స్థితిలో ఉంది. రూపు రేఖలు బాగా మారిపోయాయి. ఎప్పుడూ ఆనంద వదనంతో వెలిగిపోయే శ్రావణి నుదుటున బొట్టు కూడా లేకుండా కళా విహీనంగా ఉంది. తనని అన్నాళ్ల తర్వాత చూసిన నాకు ఎక్కడ లేని బాధ గుండెల్లోంచి తన్నుకొచ్చి కన్నీళ్ల దారలై కారిపోయింది. తనకి మరల శ్రావణి దర్శన భాగ్యం చేయించిన గౌతమిని దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాను.

"ఎలా ఉన్నావు హర్షా?" అని జీర గొంతుతో అడిగింది శ్రావణి.

"ఇలా ఉన్నాను. నీకు దూరమయ్యి వెళ్లిన తరువాత నిన్ను అస్సలు మర్చి పోలేకపోయాను. ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా అమ్మా నాన్న కోసం మనసు దిటవు చేసుకుని నీ ఆలోచనలు రాకుండా నా గుండెలోనే సమాధి చేసేసాను. బాగా చదివాను. స్టేట్స్ లో మంచి జాబ్. ఇక పెళ్లి ఒకటే మిగిలింది. అమ్మా నాన్న సంబంధాలు చూస్తున్నారు. మరి నీ సంగతి. ఆయన ఎలా ఉన్నారు? ఎప్పుడు ఇక్కడకు వచ్చావు?" అని అడిగాను.

"చూసావుగా, నుదుటున బొట్టు కూడా లేకుండా! ఆయన పోయి ఐదేళ్లు కావస్తోంది. ఆ తర్వాత నన్ను అలా చూడలేక నాన్నగారు కూడా కాలం చేసారు. పోతూ పోతూ మనిద్దరి విషయంలో నాకు అన్యాయం చేసారని బాధ పడ్డారు. నువ్వు నన్ను మర్చిపోయావేమో గానీ నువ్వు మాత్రం ప్రతీ క్షణం నా కళ్లెదుటే ఉన్నావు. అందుకే దీనికి నీ పేరే పెట్టుకున్నాను. నేను చేసే ప్రతీ పనిలో నువ్వే తోడున్నావని అనిపిస్తుంది. అందుకే ఆయన పోయిన తర్వాత అక్కడ అన్నీ సెటిల్ చేసుకుని ఈ ఊరు వచ్చేసాం, కనీసం నీ జ్ఞాపకాలైనా ఉంటాయని" అని చెప్పలేక చెప్పలేక తన గతాన్ని చెప్పింది.

తన మనసులో వేసుకున్న తన ముద్ర ఇంకా అలాగే పదిలంగా ఉంచుకుందని ఆశ్చర్యమేసింది అంతకుమించి ఆనందమేసింది. ఇక నా మనసు ఆగలేదు. తనతో నా మనసులో మాట చెప్పాను. తను ససేమిరా అన్నా కాళ్లావేళ్లా పడి ఒప్పించాను. పెళ్ళిళ్ళు స్వర్గంలో నిర్ణయించబడతాయంటారు. అలాగే ఏ కెరటం ఏ తీరానికి చేరాలో కూడా ఆ దేవుడే నిర్ణయిస్తాడనిపించింది ఆ క్షణంలో.

అక్కడినుండే అమ్మా నాన్నకి ఫోన్ చేసాను.

"నాకిక పెళ్లి సంబంధాలు చూడకండి. నేను మీ కోడలితోనే వస్తున్నాను" అని చెప్పాను. వాళ్లు నా నిర్ణయం కాదనరని నా గట్టి నమ్మకం. అందుకే ఉరకలేసే ఆనందంతో స్టేట్స్ బయలుదేరాను నా భార్య, కూతురితో.

★ సమాప్తం ★

## వైరల్

# కరివేపాకు తెచ్చిన తంటా

సాధారణంగా ఇండియా నుంచి విదేశాలకు వెళ్లేవారు ఇక్కడి ఆహార పదార్థాలను తీసుకువెళ్తూ ఉంటారు. ఎక్కువగా పచ్చళ్లు, పిండి వంటలను తమతో పాటు విమానాల్లో వెంటబెట్టుకు వెళ్తారు. అయితే ఎలాంటి పదార్థాలు, వస్తువులు తీసుకువెళ్తున్నారు అనే విషయాలను ఎయిర్‌పోర్టులో మనం ఖచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే కొన్ని దేశాల్లోకి కొన్ని వస్తువులను అనుమతించరు. ఒక వేళ చెప్పకుండా ఇతర వస్తువులు తీసుకెళ్లినా.. అనుమతి లేని వస్తువులు తనిఖీల్లో దొరికినా ఎయిర్‌పోర్టులో దిగిన తర్వాత దొరికితే భారీ జరిమానాలు విధిస్తూ ఉంటారు. అయితే తాజాగా ఓ మహిళ కరివేపాకు కారణంగా అవమానంతో పాటు ఫైన్ చెల్లించాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌లోని ఓ ఎయిర్‌పోర్టులో ఒక భారత మహిళకు ఎదురైన ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది.
ఓ మహిళ భారత్ నుంచి బయల్దేరి న్యూజిలాండ్ ఎయిర్‌పోర్టులో దిగింది. అక్కడ కస్టమ్స్ అధికారులు ఆమె వద్ద ఉన్న బ్యాగులను చెక్ చేశారు. అందులో కరివేపాకు, తరిగిన అల్లం ముక్కలు చూసి ఆమెను ఆపేశారు. వాటి గురించి ఆ మహిళను ఆరా తీశారు. అయితే పర్యావరణానికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే న్యూజిలాండ్‌లో చెట్లు, చెట్లకు సంబంధించిన ఆకులను తీసుకెళ్లాలంటే తప్పనిసరిగా డిక్లరేషన్‌లో వెల్లడించాల్సి ఉంటుంది. అయితే అలాంటి వస్తువులు ఏవైనా తీసుకువెళ్తున్నారా అని ఉన్న కాలమ్ వద్ద ఆ మహిళ నో అని టిక్ మార్క్ పెట్టింది. అయితే తనిఖీల్లో కరివేపాకు బయటపడటంతో ఆమె ఉద్దేశ పూర్వకంగా అబద్ధం చెప్పిందని అక్కడి సెక్యూరిటీ అధికారులు భావించి.. భారీగా ఫైన్ విధించారు. ఆమె బ్యాగులో అల్లం, కరివేపాకు లభించడంతో ఇంకా ఏవైనా ఇలాంటి వస్తువులు ఉన్నాయా అని ఆమె వద్ద ఉన్న బ్యాగులన్నీ తీసి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.
కరివేపాకు, అల్లం లాంటి పదార్థాలు తీసుకువెళ్లడం వల్ల బయో సెక్యూరిటీ రిస్క్ ఎక్కువగా ఉంటుందని.. వాటి వల్ల విషపూరిత కీటకాలు, బ్యాక్టీరియా తమ దేశంలోకి ప్రవేశిస్తాయని న్యూజిలాండ్ ఎయిర్‌పోర్టు అధికారులు వెల్లడించారు. దీంతో ఆమె న్యూజిలాండ్ చట్టాలను ఉల్లంఘించారని బయో సెక్యూరిటీ యాక్ట్ కింద 200 డాలర్ల ఫైన్ వేశారు. అంటే భారత కరెన్సీలో రూ.10 వేల జరిమానా విధించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రూ. 5 కరివేపాకు, అల్లం తీసుకెళ్లడంతో పాటు ఆమె చేసిన చిన్న పొరపాటు వల్ల భారీ జరిమానాతో పాటు అవమానాల పాలైందని నెటిజన్లు మహిళ పట్ల సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

బహుమతి పొందిన కథ

# గురువు గారి ఉపదేశం

హాస్య కథ



ఏం .రమేష్ కుమార్

మేడ మీద మందు సెటప్ పెట్టుకుని ఒక్కడేమందు కొడుతున్నాడు వామన్రావ్. కంపెనీ లేనప్పుడు సాధారణంగా అతడు తాగడు గానీ మిత్రులంతా రకరకాల పనుల్లో బిజీగా వుండటం వల్ల ఇంటి దగ్గరేమందు కొడుతున్నాడు. కారణం లేకుండా తాగుతున్నానని అతడికి అనిపించింది. మిత్రులు పక్కనుంటే ఆ సంగతి వేరు గానీ ఒక్కడేతాగుతున్నప్పుడు బాధో, సంతోషమో ఏదోఒకటివుండాలి గదా అనుకున్నాడు. వెంటనే అతడికిభార్య గుర్తొచ్చింది. మందు కొట్టడానికిఇంతకన్నా గొప్ప కారణం ఏముంటుంది? విరక్తిగా అనుకున్నాడు.

సరిగ్గా అప్పుడే అతనికిగురువుగారి దగ్గర్నుంచి కాల్ వచ్చింది. ఆన్సర్ చెయ్యగానే అట్నుంచిగురువుగారు మాట్లాడారు.. "ఒక్కడివేకూర్చుని ఏదో మధనపడుతూ మద్యం సేవిస్తున్నావా నాయనా..? తప్పు కదా"అన్నారు.

వామన్రావ్ వెంటనే "నిజమేస్వామీ.. కంపెనీ లేకుండా మందు కొట్టడం మహా బోర్ గా వుంటుంది. మీకు ఖాళీ వుంటే ఇలా వచ్చేయండిస్వామీ.. మంచి సరుకుంది.. ఇద్దరం కలిసికొడదాం" అన్నాడు ఉత్సాహంగా.

"ఓరీమూర్ఖుడా.. మద్యం మత్తులో ఏం మాట్లాడుతున్నావో నీకే అర్థం కావడం లేదు. నేను మందుకొట్టడం ఏమిటి? నీకేదో ఉపదేశం చేద్దామని ఫోన్ చేస్తేపిచ్చివాగుడు వాగుతావేమిటి?" అట్నుంచి గురువు గారిస్వరం కోపంగా వినిపించింది.

అప్పటికివామన్రావ్ కి తను చేసిన తప్పేమిటో అర్థమైంది. ఆ వెంటనేఇంకో సందేహం కూడా వచ్చింది.

అసలు తను ఒంటరిగా కూర్చుని మందు కొడుతున్నట్టు గురువుగారికెలా తెలిసింది?

అపసవ్యంగా మాట్లాడినందుకు గురువుగారికిముందుగా క్షమాపణలు అడిగి తర్వాత తను మందు కొడుతున్న సంగతి ఎలా తెలిసిందని ఆశ్చర్యపడుతూ అడిగాడు వామన్రావ్.

"ఇందులో పెద్ద విషయమేముంది? నా ప్రియ భక్తులు కష్టాల్లో వున్నా, కలతలో వున్నా వెంటనే నాకు అర్థమౌతుంది. వాళ్ళేం చేస్తున్నారో నా మనోనేత్రానికితెలిసిపోతుంది.." అన్నారు గురువుగారు.

వెంటనే దబ్ మన్న శబ్దం వినిపించి గురువు గారు ఉలిక్కిపడి "ఏం చేస్తున్నావ్ నాయనా.." ఆందోళనగా అడిగారు

కొన్ని క్షణాల తర్వాత వామన్రావ్ మళ్ళీ ఫోన్ లోమాట్లాడాడు.. "మీరు మహానుభావులు గురువుగారూ.. అందుకేమీకు సాష్టాంగపడి మొక్కాను" మత్తుగా అన్నాడు.

"నీ మొహం.. ఆ మొక్కడం ఏదో నా దగ్గరికి వచ్చినప్పుడు చెయ్యాలి గానీ అక్కడ చెయ్యడమేమిటి?

సరే.. నేను చెప్పిందివిను. నువ్వు వెంటనేక్రిందికివెళ్ళు.. హాల్లో నీ భార్యాపిల్లలతో కూర్చో. తాగాలంటే

బహుమతి పొందిన కథ

# గురువు గారి ఉపదేశం



అక్కడేతాగు.

అంతేగానీ ఇలా ఒక్కడివేకూర్చుని మందు కొట్టకు. క్రిందికివెళ్లి నీ కుటుంబ సభ్యులతో మాట్లాడితే మనసు తేలిక పడి మందు కొట్టాలన్న కోరిక అదుపులోకి వస్తుం ది.. నేను చెప్పిందివెంటనేచెయ్" అనేసిఫోన్ కట్ చేశారు గురువుగారు.

'ఏమిటో గురువు గారు.. అసలు మా ఆవిడ టార్చర్ భరించలేకే ఇలా చాటుగా తాగుతుంటే మళ్ళీ ఆవిడ దగ్గరికేవెళ్లి కూర్చోమంటారు. ఆవిడ ఎదురుగా తాగితేయుద్ధం జరగదూ..?' అనుకుని తూలుకుంటూ క్రిందికివెళ్ళాడు వామన్రావ్.

★★★

రెండురోజులు గడిచాక ఒకానొక సాయంత్రం బార్ లో స్నేహితుల మధ్య కూర్చుని ఆనందంగా వున్నాడు వామన్రావ్. అంతా కలిసిహాయిగా మందు కొడుతున్నారు. ఆ టైములో మళ్ళీ గురువుగారినుంచి ఫోన్ వచ్చింది.

వామన్రావ్ మాట్లాడాడు."మద్యం శరీరానికిహాని చేస్తుం ది. ఆ చెత్త మద్యాన్ని తాగిఎందుకు నాయనా అనవసరంగా ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటావ్?" మృదువుగా మందలిస్తూ అడిగారు గురువుగారు.

"అబ్బే.. చెత్త మద్యం కాదు గురువుగారూ.. కాస్ట్లీ సరుకే.." ఉత్సాహంగా చెప్పాడు వామన్రావ్.

"నీకు బుద్ధిరాదు. నేనన్నది అది ఖరీదైనదా.. చీప్ లిక్కరా అని కాదు. ఏదైనా అసలు మద్యమేచెత్తఅంటున్నాను" గురువుగారికంఠంలో అసహనం ధ్వనించింది.

వామన్రావ్ నాలుక్కరుచుకుని "క్షమించండిగురువుగారూ.. ఏదోమందు మత్తులో మాట్లాడాను. ఇంతకీ నేనిక్కడ బార్ లో మందు కొడుతున్నట్టు మీకెలా తెలిసిందిస్వామీ" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఎన్నిసార్లు చెప్పాలి? నా

బహుమతి పొందిన కథ

# గురువు గారి ఉపదేశం

ప్రియభక్తులు కష్టాల్లో వున్నా, చెడు మార్గం లో పడుతున్నా నాకు వెంటనే తెలుస్తుం ది" ఓపిగ్గా చెప్పారు గురువుగారు.

"ఓహ్.. చెప్పారు గురువుగారు.. నేనే మర్చిపోయాను. మీరు అద్భుతం స్వామీ.. మీకు సాష్టాం గ.." అంటుండగా గురువుగారు అందుకుని "ఆగాగు.. అక్కడ కూడా సాష్టాం గపడతావా ఏమిటి? నీకెన్నిసార్లు చెప్పాను..

అలా నన్ను తలచుకుంటూ బైట ఎక్కడబడితే అక్కడ సాష్టాం గపడకూడదని.." కంగారుగా అన్నారు.

వామన్రావ్ లెంపలేసుకుని "సరేస్వామీ.. ఈ పాడు అలవాటు మానడానికిప్రయప్ర త్నిస్తాను. అంటే ఇలా సాష్టాం గపడ్డం తో బాటు మందు కూడా మానడానికిప్రయప్ర త్నిస్తాను. ఇప్పటికి వదిలేయండిస్వామీ" అని ఫోన్ కట్చేశాడు.

"ఒరేయ్.. మా గురువు గారికినేను మందు కొడుతుంటేతెలిసిపోతోంది. మందు మానేయమని ఒకటే చెప్తున్నారు. మొన్న కూడా ఒక్కడినేకూర్చుని మందు కొడుతుంటే ఇలాగేఫోన్ చేసిచెప్పారు. ఇక లాభం లేదురా. మందు మానేయాల్సిందే" స్నేహితులతో చెప్పాడు వామన్రావ్.

అక్కడున్న మిగతా నలుగురిగుండెల్లో రాయి పడింది. వామన్రావ్ కోటీశ్వరుడు. ఓ పెద్ద కంపెనీకి అధిపతి. అయినా కంపెనీ వ్యవహారాలు పెద్దగా పట్టిం చుకోడు. ఫ్రెండ్స్ కు మందు పార్టీలు ఇవ్వడంలోనే అతనికి మజా దొరుకుతుంది. వామన్రావ్ పేరు చెప్పుకుని వాళ్ళంతా వారానికి కనీసం రెండుసార్లు ఫ్రీగా మందు కొడుతుంటారు.

అలాంటివాడు మందు మానేస్తానంటేవాళ్లకిషాకింగ్ గా వుండక ఏమౌతుంది?

"అసలు నువ్వు మందు కొడుతుంటేమీ గురువుగారికి ఎలా తెలుస్తుం ది?" అడిగాడు కాంతారావు.

"అదేమరి.. గురువుగారికిదివ్యదృష్టివుంది. అందువల్ల ఆయన భక్తులు ఏం చేస్తున్నా ఆయనకివెంటనే తెలిసిపోతుంది" చెప్పాడు వామన్రావ్.

"నీ మొహం.. ఆయనకివేల సంఖ్యలో భక్తులున్నారు. అందరూ ఏం చేస్తున్నారో తెలుసుకుంటూ వాళ్లకి వార్నింగ్ లు ఇవ్వడమే ఆయన పనా? అయినా ఆయనకిదివ్యదృష్టివుందంటేనేను నమ్మను" అన్నాడు సుధాకర్. మిగతా మిత్రులు కూడా అతన్నే సపోర్ట్ చేశారు.

వామన్రావ్ కిమిత్రులెవరూ తన మాట నమ్మకపోవడంతో కోపం వచ్చింది. అదీగాక గురువుగారినిఅనుమానించడం అస్సలు నచ్చలేదు. దెబ్బకి అతని మత్తం తా దిగిపోయింది.

"గురువుగారికివందల్లో భక్తులున్న మాట నిజమేగానీ ఆయన అందరికీ అలా చెప్పరు. అందరి విషయంలో దివ్యదృష్టి ఉపయోగించరు. నేను ఆయన ప్రియాతి ప్రియమైన శిష్యుల్లో ఒకణ్ణిగాబట్టేనాకు చెప్తున్నారు.

చూడండి.. ఒక పని చేద్దాం . వచ్చే ఆదివారం నేను భ్రమర భ్ర బార్ లో మీకు పార్టీ ఇస్తాను. అప్పుడు కూడా మనం తాగుతున్న టైములో గురువుగారు నాకు ఫోన్ చేసిచెప్తేమాత్రం తప్పకుండా నేను సీరియస్ గా తీసుకోవాల్సి వుంటుంది. అప్పుడు మీరు కూడా నమ్మక తప్పదు.." ఒక నిశ్చయానికి వచ్చినట్టు అన్నాడు.

మిగతావారికి మరేం మాట్లాడ్డానికీవీలుకాక ఒప్పుకున్నారు.

★★★

ఆరోజు ఆదివారం. భ్రమర భ్ర బార్లో వామన్రావ్ మిత్రులకు పార్టీ ఇస్తున్నాడు. అంతా హేపీగా మందు కొడుతున్నారు.

"చూశారా.. నేను చెప్పాను కదా..

బహుమతి పొందిన కథ

# గురువు గారి ఉపదేశం

దివ్యదృష్టిలేదు ఏం లేదు అని. ఈరోజు గురువు గారి దగ్గర్నుంచి ఫోన్రాలేదు. అంచేత ఎలాంటిపిచ్చి ఆలోచనలు పెట్టుకోకుండా మనం జీవితాన్ని ఎంజాయ్ చెయ్యాలి" అన్నాడు సుధాకర్.

మిగతా స్నేహితులంతా అవును అవునంటూ సమర్ధించారు. వామన్రావ్ మాత్రం ఏం మాట్లాడకుండా కామ్ గా వున్నాడు. అంతలో అతని సెల్ మోగింది. తీసిచూస్తేగురువుగారు కాల్ చేస్తున్నారు!

"చూశారా.. నేను చెప్పానా..?" అంటూ ఫోన్ లిఫ్ట్ చేశాడు. అట్నుంచి గురువు గారు "నీకు ఎన్నిసార్లు హెచ్చరించినా ఉపయోగం లేకుండా పోతోంది. మళ్ళీ ఫ్రెండ్స్ తో కలిసిమందు కొడుతున్నావు కదా.. నాకు తెలీదనుకున్నావా..?" కోపంగా అడిగారు.

"స్వామీ మీరు మహానుభావులు.. మహాత్ములు.." అంటూ ఫోన్ వదిలేసి దబ్ మని క్రింద పడ్డాడు వామన్రావ్. సరిగ్గా అప్పుడే అక్కడికి వచ్చిన బేరర్ తన కాళ్ళ దగ్గర వామన్రావ్ సాష్టాం గపడ్డం తో భయంతో వెనక్కు గెంతి పారిపోయాడు. బార్ లో మిగిలిన టేబుల్స్ వాళ్ళు ఏమిటీ గలాటా అన్నట్టు చూస్తున్నారు. ఈలోపు వామన్రావ్మిత్రులు అతణ్ణినెమ్మదిగా పైకిలేవదీశారు. ఫోన్ చేతిలోకితీసుకున్నాడు వామన్రావ్.

"మళ్ళీ సాష్టాం గపడ్డావా..?" లైన్లో వున్న గురువుగారు కోపంతో మండిపడుతూ అడిగారు.

"హి..హి..హి.. ఏంటో గురువుగారు.. ఆ సమయానికి నన్ను నేను కంట్రో ల్ చేసుకోలేక పోతున్నాను.."అన్నాడు పిచ్చి నవ్వు నవ్వుతూ.

"సరేగానీ నీకిదేలాస్ట్ వార్నింగ్.. మళ్ళీ ఫ్రెండ్స్ తో పార్టీలు పెట్టుకోకూడదు.. తాగుడు కూడా మానేయాలి" చెప్పారు గురువుగారు.

"అలాగేగురువుగారు.. తప్పకుండా ప్రయప్ర త్నిస్తాను" అని చెప్పి ఫోన్ కట్ చేశాడు వామన్రావ్.

"చెప్పాను కదా.. గురువుగారు నామీద ఓ కన్నేసివుంచారనీ, దివ్యదృష్టిద్వారా గమనిస్తున్నారనీ చెప్తూనే వున్నాను. మీరే నమ్మలేదు. ఇప్పుడు ప్రత్య ప్ర క్షంగా చూశారు కదా.. ఇక నుంచి మందు మానేయడానికిసిన్సియర్ గా ప్రయప్ర త్నిస్తాను" అంటూ బిల్లు చెల్లిం చి అక్కణ్ణుం చి లేచాడు వామన్రావ్. మిగిలిన స్నేహితులకిఏం మాట్లాడ్డానికితోచక మిన్నకుండిపోయారు.

★★★

గురువుగారి ఎదురుగా కూర్చుని వున్నాడు వామన్రావ్.

"నా తప్పులన్నిటినీ క్షమించండిగురువుగారూ.. ఇక నుంచి మందు మానేస్తాను. మీమాట జవదాటను.

నాలాంటి భక్తుడిమీద మీ దయ చూపిస్తూ నిరంతరం నన్ను హెచ్చరిస్తూనేవున్నారు. నేనేసీరియస్ గా తీసుకోలేదు.

అందుకేక్షమాపణలు చెప్పుకుంటున్నాను గురువు గారూ.." అన్నాడు.

"అది సరే.. మహా చండీయాగం చేసే సమయం దగ్గర పడుతోంది. లోక క్షేమం కోరిఇంత పెద్ద యాగాన్ని తలపెట్టాను. భక్తులు విరివిగా విరాళాలివ్వకపోతేకార్యం ఎలా గట్టెక్కుతుంది? నీ విరాళం ఇంకా చేరలేదు వామనా.." అన్నారు గురువుగారు.

"అరెరె.. ఆ సంగతి మర్చేపోయాను. ఇంటికివెళ్ళగానే పదిలక్షలకు చెక్ పంపిస్తాను గురువుగారూ.."అన్నాడు వామన్రావ్.

కాసేపు ఇంకా ఏవో విషయాలు మాట్లాడుకున్నాక 'నేను వస్తాను స్వామీ' అంటూ లేచాడు

బహుమతి పొందిన కథ

# గురువు గారి ఉపదేశం

వామనరావ్.

"ఏదో మర్చిపోయినట్టున్నావు నాయనా.." గురువుగారు చిరునవ్వుతో ప్రశ్నిం ప చారు.

"అబ్బే.. మర్చిపోలేదు గురువుగారూ.. ఇంటికెళ్లగానే పదిలక్షల చెక్.."

"అబ్బెబ్బే.. అదికాదు నాయనా.. అది ఎలాగూ పంపిస్తావు. ఇంకా ఏదో.."

"గుర్తు రావట్లేదు గురువుగారూ.. పోనీ అదేంటో మీరేచెప్పండి.." వినయంగా అన్నాడు వామనరావ్.

గురువుగారు వామనరావ్ వైపు గుర్రుగా చూశారు. "నాకు తెలీక అడుగుతాను.. నాతో ఫోన్ లో మాట్లాడుతున్నప్పుడు అక్కడ సాష్టాం గం పడతావు.. మరి ఇప్పుడు నేను ఎదురుగా వున్నప్పుడు నీకు.." కోపంతో గురువుగారిమాట తడబడింది.

ఆయన మాట పూర్తికాకుండానే దభేల్ మని ఆయన కాళ్ళ దగ్గర సాష్టాం గపడ్డాడు వామనరావ్.

"క్షమించండిగురువుగారూ.. అదేమిటో వెధవది.. మీరు ఎదురుగా వున్నప్పుడు ఇలాంటివి గుర్తు రావు" సిగ్గుగా అన్నాడు.

"సర్లే.. లే.. నాయనా.. లే" అంటూ వామనరావ్ ను లేవదీశారు.

"వెళ్ళగానేముందు మా డ్రైవర్ చేత మీకు చెక్కంపిస్తాను గురువు గారూ.." అంటూ వెళ్ళాడు వామనరావ్.

★★★

ఓ వారం గడించింది. ఆరోజు వామనరావ్ బైటికెళ్ళడానికి తయారవుతుండగా భార్య శ్యామల "మీ గురువుగారికి మహా చండీయాగానికిచెక్ పంపించారా?" అంటూ అడిగింది.

వామనరావ్ ఆమెవైపు చూసి "ఆహా.. ఎంతకాలానికి ఒక మంచి పని గురించి అడిగావు శ్యామలా! ఎందుకు పంపనూ..? అప్పుడేపంపేశాను. అయినా నీకు గురువు గారంటే అస్సలు పడిచావదు కదా.. అయినా ఇలా గుర్తుగా ఆ విషయం గురించి అడుగుతున్నావంటేనాకు చాలా ఆనందంగా వుంది. గురువు గారికి పది అని చెప్పాను గానీ మనలాంటిప్రియమైన భక్తులు కూడా తక్కువ ఇస్తేఏం బాగుంటుంది అనుకుని పదిహేను లక్షలు పంపేశాను.." సంబరంగా అన్నాడు.

"మీ మొహం మండా.. గొప్పపని చేశారు! ఆ గురువుగారు మీ అందరి దగ్గర కలెక్ట్ చేసిన సొమ్ము మొత్తం తీసుకుని దేశం వదిలి పారిపోయారు. మహా చండీయాగం పేరు చెప్పి కొన్ని కోట్లలో డబ్బులు దండుకున్నారట. టివి న్యూస్ లో చెప్తున్నారు" మండిపడుతూ అందిశ్యామల.

వామనరావ్ అవాక్కయ్యాడు. "నిజమా..?" నమ్మలేనట్టు అన్నాడు.

గురువుగారు విదేశాలకు పారిపోయారనీ, ఆశ్రమం శ్ర లో వున్న మిగిలిన సేవకులు కూడా ఎవరూ లేరనీ..అంతా కుమ్మక్కై డబ్బులు పంచుకొని పారిపోయి వుంటారనీ టివి న్యూస్ లో చెప్తున్నారు.

వామనరావ్ అయోమయంగా చూస్తూ అలాగేసోఫాలో కూర్చుండిపోయాడు. అతనికి ఇదంతా నమ్మశక్యం కాకుండా వుంది. ఎంతో గొప్పవాడిగా తను భావించి పూజించిన గురువుగారు ఇలా చేయడమేమిటి? ఆయన దివ్యదృష్టితో తనవంటి భక్తులను మంచి మార్గం లోకి మళ్ళించాలని ప్రయప్ర త్నించడం అద్భుతం కాదూ..? వామనరావ్ఠ క్కున లేచి నిలుచున్నాడు. "శ్యామలా.. ఇదంతా ఏదోకుట్రలా ట్ర వుంది. గురువుగారు పారిపోయారంటే నమ్మలేకపోతున్నాను. ఆయన మళ్ళీ వస్తారేమో? అసలు ఆయనలాంటి మహిమాన్వితులు పారిపోవడం ఏమిటి?

ఆయనకదివ్యదృష్టివుందితెలుసా?

బహుమతి పొందిన కథ

# గురువు గారి ఉపదేశం

నేను ఎక్కడ మందు కొడుతున్నా వెంటనే ఆయన ఫోన్ చేసి నన్ను హెచ్చరించేవారు. అలాంటిగొప్ప..” అని వామన్రావ్ చెప్తుం డగా “చాలు.. ఆపండి” గట్టిగా అరిచిందిశ్యామల. వామన్రావ్కి బిక్కచచ్చిపోయి ఆపేశాడు.

“చెప్పిందిచాలు.. ఇంకా ఆ మోసకారిగురువును నమ్ముతున్నారా? దివ్యదృష్టిలేదు సింగినాదం లేదు.. మరీ ఎక్కువగా తాగేసి ఆరోగ్యం పాడుచేసుకుంటున్నారని మీరు తాగుతున్నప్పుడల్లా నేనే ఆ విషయం ఆయనకిఫోన్ చేసి చెప్పి మిమ్మల్ని మందలించమనీ, అదుపులో పెట్టమనీ అడిగాను. ఆయన వెంటనేమీకు ఫోన్ చేసేవారు. ఆయన చెప్తే వింటారని అలా చేశాను.. మీరు అదేదోదివ్యదృష్టి అనుకున్నారు. అంతకంటేఇంకేం లేదు” వామన్రావ్ వైపు నిరసనగా చూస్తూ చెప్పిందిశ్యామల.

వామన్రావ్ కిఏం మాట్లాడాలో తోచక వెర్రిమొహం వేసుకుని నిలబడ్డాడు. ఇంత మూర్ఖం గా మోసపోయినందుకు అతనికి తన మీద తనకేజాలిగా వుంది. అంతలో వాచ్ మెన్ రామయ్య వచ్చి ‘బైట ఎవరో ఇది మీకు అందజేయమన్నారు బాబూ’ అంటూ వామన్రావ్ కి ఏదో కవర్ ఇచ్చి వెళ్ళాడు. కవర్లో ఒక వుత్తరం వుంది.

వామన్రావ్ దాన్ని బైటికితీసి చదువుకున్నాడు. అందులో ఇలా వుంది..

“నాయనా వామనా.. నేను మీ గురువుగారిని వ్రాస్తున్నాను. నువ్వు నాకు అత్యంత ప్రియమైన శిష్యుల్లో ఒకడివి. నీకు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పాలనేప్రయప్ర త్నంలో ఈ వుత్తరం రాస్తున్నాను. ఇదినువ్వు చదువుతుండేసరికినేను ఈ దేశంలోనేవుండను. ఒకప్పుడు నేను నీలాంటివాడినే! మా వూళ్ళో టౌన్ సెంటర్లో నాకు

బ్రహ్మాం బ్ర డంగా నడిచే బట్టల షాపు వుండేది. దాన్ని పనివాళ్ళ మీద వదిలేసినిరంతరం జల్సాలు చేసుకుంటూ తాగుతూ,తిరుగుతూ వుండేవాడిని. కుటుంబాన్ని పట్టిం చుకోవడం లేదనీ, తాగిచెడిపోతున్నాననీ నా భార్య నిరంతరం నాతోగొడవ పడేది. అదిటార్చర్ గా భావించిన నేను ఒకరోజు చెప్పాపెట్టకుండా ఇంటిని వదిలి పారిపోయాను. ఒక గురువు దగ్గర ఆశ్రయం శ్ర పొందాను. ఆయనకి అత్యంత నమ్మకమైన శిష్యుడిగా వున్నాను. ఆయన సత్పురుషులు. డబ్బు కోసం వెంపర్లాడకుండా తన వద్దకు వచ్చిన వారికి తనకున్న జ్ఞానంతో మంచి మాటలు చెప్పేవారు. అభిమానంతో సహాయం చేసేదాతల వల్ల ఆశ్రమం శ్ర నడిచేది. ఆయన తదనంతరం ఆ ఆశ్రమం శ్ర నా పరమైంది. నా వెనుక చేరిన శిష్యుల ప్రభావంతో నేను డబ్బు సంపాదించడమేధ్యేయంగా పెట్టుకున్నాను. మా గురువుగారిసాహచర్యం వల్ల అబ్బిన జ్ఞానంతో భక్తులకు నీతి ప్రవచప్ర నాలు ఉపదేశించేవాడిని. భక్తుల దగ్గర వీలైనంత ఎక్కువ విరాళాలు సేకరించేవాడిని. నా చుట్టూ సేవకుల రూపంలో వున్న మిగతావారు ‘ఇలా అయితే మనం ఎప్పటికిపెద్ద మొత్తం లో డబ్బు సంపాదించగలం?’ అని

అనడంతో మహా చండీయాగం ప్లాన్ చేశాం. అలా వేల సంఖ్యలో నాకున్న భక్తుల నుంచి కోట్లాదిరూపాయల విరాళాలు సేకరించాం. ఎవరివాటాలు వాళ్ళు పంచుకుని అక్కణ్ణుం చి ఎగిరిపోయాం. తప్పుడుమార్గం లో వెళ్తున్నానని తెలుసు.

కానీ ఏమీ చేయలేని పరిస్థితి నాది. నన్ను ఎవరూ క్షమించలేరని నాకు తెలుసు. చివరగా నీలాంటి అమాయకపు భక్తుడికి ఒక మాట చెప్దామని ఈ వుత్తరం రాస్తున్నాను. ఆలోచిస్తేప్రస్తు ప్రస్తుతం నువ్వు కూడా సరిగ్గా ఒకప్పుడు నేనున్న స్థితిలోనేవున్నావు. కంపెనీని గాలికి వదిలేసి, కుటుంబాన్ని పట్టిం చుకోకుండా జల్సాగా గడుపుతున్నావు. ఇలా అయితేనీ కంపెనీ మునిగిపోయి, నీ ఆస్తులు

బహుమతి పొందిన కథ

కరిగిపోవడం ఖాయం. అందుకేనీ భార్య నిన్ను మంచి దారిలో పెట్టాలని ప్రయప్ర త్నిస్తోంది. కానీ అదినీకు గయ్యాళితనంలా అనిపిస్తోంది. సరిగ్గా ఒకప్పుడు నేను కూడా ఇలా ఆలోచించే ఇల్లు విడిచి వచ్చేశాను. కానీ ఈరోజు నా దగ్గర డబ్బు తప్ప మనశ్శాంతి, కుటుంబం.. ఏదీలేదు. అందుకేచెప్తున్నాను.

భార్యలు మన మంచి కోసమేచెప్తారు. అదిటార్చర్ అని భావించి బ్రతు బ్ర కును నాశనం చేసుకోకు. నీ భార్య చెప్పిందివిని,

నీ చెడు అలవాట్లను మానుకుని కంపెనీ మీదా, కుటుంబం మీదా దృష్టిపెట్టు. ఇదేనేను నీకిచ్చే చివరి సలహా. వీలైతే నన్ను క్షమించు..!

ఇట్లు

మీ గురువుగారు

అది చదివాక బుర్రగిర్రున తిరిగినట్టనిపించి అలాగేసోఫాలో కూలబడిపోయాడు వామన్రావ్.

# వైరల్

## మంచి దొంగ

సాధారణంగా కొందరు కేటుగాళ్లు దొంగతనాలు చేస్తుంటారు. తమకు నచ్చిన వాటితో పాటు డబ్బు, నగలు, విలువైన వస్తువులు చోరీ చేస్తుంటారు. అలాగే ఓ వ్యక్తి కూడా బ్యాంకును దోచేసేందుకు ప్లాన్ వేశాడు. పథకం ప్రకారమే బ్యాంకు తాళాలు పగులగొట్టి మరీ లోపలికి వెళ్లాడు. అక్కడ అంతా వెతికాడు. కోట్ల రూపాయలు భావించి చోరీకి వెళ్లిన ఓ బ్యాంకులో దొంగకు ఒక్క రూపాయి కూడా దొరకలేదు. దీంతో చేసేదేమీ లేక ఆ దొంగ వెనుదిరిగాడు. అయితే వెళ్తూ వెళ్తూ బ్యాంకు అధికారులకు ఓ లేఖ రాశాడు. "నా ఫింగర్ ప్రింట్లు కూడా ఇక్కడ దొరకవు. గుడ్ బ్యాంకు, ఒక్క రూపాయి కూడా దొరకలేదు. నన్ను పట్టుకోవద్దు" అంటూ అందులో వివరించాడు. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఓ వ్యక్తి దొంగతనానికి వెళ్లాడు. అయితే అక్కడ అంతా వెతికినా అతడికి ఒక్క రూపాయి కూడా దొరకలేదు. దీంతో ఏం చేయాలో పాలుపోని ఆ దొంగ వెళ్లిపోవాలనుకున్నాడు. అయితే వెళ్తూ వెళ్తూ బ్యాంకు అధికారులకు ఓ చిన్న లేఖ రాశాడు. అక్కడే ఉన్న న్యూస్ పేపర్ పై తన మనసులోని మాటలను వివరించాడు. "నా ఒక్క ఫింగర్ ప్రింట్ కూడా ఉండదు. Good Bank. ఒక్క రూపాయి దొరకలేదు. న్ను పట్టుకోవద్దు" అంటూ రాసుకొచ్చాడు. అయితే మరుసటి రోజు బ్యాంకు తెరిచిన అధికారులు దీన్ని చూసి షాకయ్యారు. ముందుగా నవ్వుకున్నారు. ఆపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దొంగ రాసిన లెటర్ కు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ గా మారింది.



సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# "ప్రేమ పూజారి "

కథ



పింగళి భాగ్యలక్ష్మి

భవ్య అప్పుడే ఆఫీస్ నుండి ఇంటికి వచ్చింది. వాళ్ళ అన్నయ్య బాబు చంటి "అత్తా నీకు ఉత్తరం వచ్చింది" అంటూ కవర్ చేతులు పెట్టాడు. "ఎవరు రాశారబ్బా!" అనుకుంటూ కవర్ మీద ఫ్రమ్ అడ్రెస్ ఏదైనా ఉంటుందేమోనని వెనక్కి తిప్పి చూసింది. ఎక్కడ ఫ్రమ్ అడ్రస్ లేదు. కవర్ టాప్ లో మాత్రం పర్సనల్' అని ఉంది. ఇంత ముఖ్యమైన వ్యక్తి ఎవరు రాశారాని ఆత్రంగా కవరు చింపి లెటర్ తీసి చదవసాగింది. తనని సంబోధించిన విధానం, క్రింద సంతకంలో రాజేంద్ర అని పురుషుని పేరు ఉండేటప్పటికీ ఒక్కసారిగా భవ్య ఒళ్ళు పులకరించింది. తనకి ఇంత గొప్పగా ఉత్తరాలు రాసే బాయ్ ఫ్రెండ్స్ ఎవరున్నారని ఎంత ఆలోచించినా గుర్తుకు రావట్లేదు. తనకు తెలిసినంతలో ఇంత చనువుగా ఉత్తరాలు రాసే ఫ్రెండ్స్ ఎవ్వరూ లేరు. ఎందుకంటే ఆఫీసులో కూడా తనని అందరూ సోదర భావంతో చూస్తారు తప్పించి అంతకుమించి వేరే ఆలోచనకి తావివ్వదు తను.

అయినా ఆశ్చర్యంగా ఉత్తరం చదవనారంభించింది.

"హలో భవ్య ఎలా ఉన్నావు? నేను మీ ఫ్రెండుని, నా పేరు రాజేంద్ర. ఐ లవ్ యూ వెరీ మచ్ ఐ లైక్ యువర్ ఫ్రెండ్షిప్. నేను మీతో మాట్లాడాలి, మా ఆఫీస్ కి ఒకసారి వస్తారా? మీ.... రాజేంద్ర" అంటూ చిరునామా ఇచ్చాడు. ఉత్తరం చదివేసి ఎవరన్నా చూస్తారేమోనని గబగబా మడిచి తన ర్యాక్ లో దాచుకుంది. ఎంత బుర్ర బద్దలు కొట్టుకున్నా ఈ రాజేంద్ర ఎవరో తనకి గుర్తుకు రావట్లేదు. ఇంత గొప్పగా పూర్తి చిరునామాతో ఉత్తరం రాసాడు అంటే నన్ను ఏదో విధంగా ఎరిగి ఉన్న వ్యక్తి అయి ఉంటాడు. ఇంకా ఎవరు ఉత్తరం విప్పి చూడలేదు కాబట్టి సరిపోయింది. నాన్నగాని, అన్నయ్యగాని చూస్తే నన్ను ఏ కీలుకాకీలు విరిచేసి ఉండేవారు" అని అనుకొని అలాగే ఆలోచనతో ఎప్పటికో నిద్రలోకి జారుకుంది.

భవ్య కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో అకౌంటెంటుగా ఉద్యోగం చేస్తుంది. మంచి ముఖవర్చస్సు, చక్కటి పొడవాటి జడ, భానుప్రియ లాంటి అందమైన కళ్ళు, ముచ్చటైన నుదురుతో చూపరులను ఇట్టే ఆకర్షించే పర్సనాలిటీతో ఉంటుంది. ఆఫీసులో అందరితో ఎంతో అణుకువగా ఉంటుంది వీటన్నింటికి తోడు సమాజంలో ఇప్పుడిప్పుడే మంచి పేరు తెచ్చుకుంటుంది. చిన్న చిన్న రచనలు, జోక్స్ తో మొదలుపెట్టి భవ్య ఒక్కసారిగా కథా రచయిత్రిగా ఎదిగిపోయి ఉత్తమ యువ కథా రచయిత్రిగా టైటిల్ ని కైవసం చేసుకుంది. రచయిత్రిగా తనకి చాలా మంచి పేరు ఉంది సమాజంలో.

మర్నాడు నిద్ర లేవగానే మళ్ళీ తనకి రాజేంద్ర రాసిన లెటర్ గుర్తుకు రాసాగింది. "నన్ను ఇంతగా కలవరపెడుతున్న ఈ రాజేంద్ర ఎవరు? అన్నట్లు ఈరోజు రాజేంద్ర వాళ్ళ ఆఫీసుకు రమ్మన్నాడు కదా, జస్ట్ పరిచయం చేసుకోవడానికి. రాజేంద్ర ఎవరో, ఎలా ఉంటాడో, ఎటువంటి

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# "ప్రేమ పూజారి "

వ్యక్తో తెలియని అతనితో పరిచయం చేసుకోవడానికి వెళ్లడమా? మానడమా?" అని ఒకటే తర్జనభజన పడుతుంది మనసు. ఇక ఆఫీసుకు టైం అవ్వడంతో గబగబా తయారయ్యి ఆఫీసుకు వెడుతున్నాను అని చెప్పి బయటపడింది. కానీ మనసు మనసులో లేదు. ఒకవేళ వెళితే ఎవరికంటన్నా పడితే ఏమన్నా ఉందా, అసలే తనకి సంబంధాలు చూస్తున్నారు. తన మనసుని తానే సమాధానపరుచుకుని నేరుగా తన ఆఫీసుకే వెళ్ళింది. అయినా తన మనసు ఎందుకు రాజేంద్ర దగ్గరికి వెళ్లడానికే పరుగులు తీస్తుంది. ఎలాగో తమాయించుకుని ఐదు అవ్వగానే ఆఫీస్ నుంచి బయటపడింది. మళ్లీ రెండు రోజులకి రాజేంద్ర నుంచి లెటర్ వచ్చింది. రాత్రి అందరూ పడుకున్నారని నిర్ధారించుకుని లెటర్ ఇప్పి చదవసాగింది.

"హలో డియర్ భవ్య! ఈసారి మీరు నన్ను గుర్తు పట్టలేరు కదు. మీరు మొన్న మా ఆఫీస్ కి వస్తారని కళ్ళు కాయలు కచేలా ఎదురు చూశాను. గంట, రెండు గంటలు, మూడు గంటలు ఆఫీసు ముందు నిల్చుని మీరాక కోసం ఎదురు చూశాను. అన్నట్లు మీరు నాకు ఎలా తెలుసో చెప్పలేదు కదూ. మీరు కొద్దిలో కొద్ది ఊహించే ఉంటారు అనుకున్నాను. మీ రచనలు మ్యాగజైన్స్ లో చూసి మీ రచనలకు మెచ్చి మిమల్ని జీవిత భాగస్వామిని చేసుకోవాలని, మీ పరిచయ భాగ్యం కోసం ఇలా రమ్మన్నాను. కానీ సంప్రదాయానికి కట్టుబడో, సమాజానికి భయపడో రాలేకపోయారు అనుకుంటా. అలా మీ కోసం ఎదురుచూసి చూసి కాళ్ళు లాగేస్తూ కళ్ళు తిరుగుతుంటే ఆఫీస్ కి లీవ్ పెట్టేసి ఇంటికి వెళ్లిపోయాను. నేను మిమ్మల్ని చీటింగ్ చెయ్యడానికి మాత్రం ఇలా రాయట్లేదు. ప్లీజ్ నన్ను నమ్మండి. "ఐ లైక్ యూ వెరీ మచ్, ఐ లవ్ యు వెరీ మచ్, ఐ లవ్ యు, ఐ లవ్ యు, లవ్ ఈజ్ లైఫ్ ఈజ్ లవ్. జన్మ జన్మలకి మీరే నా జీవిత భాగస్వామి కావాలని కోరుకుంటూ మీ రాజేంద్ర. "

లెటర్ పూర్తిగా చదివిన భవ్యకి రాజేంద్ర తన మీద చూపించే ప్రేమకి ఒక్కసారిగా కళ్ళవెంట నీళ్ళు వచ్చి అతన్ని కలవనందుకు ఏడ్చేసింది. తనకి ఏమి చేయాలో పాలు పోవట్లేదు. ఆ మధ్యనే ఎప్పుడో అమ్మమ్మ చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి భవ్యకి. " అమ్మ భవ్య ఎప్పుడు మనం కోరుకునే వ్యక్తి కంటే మనల్ని కోరుకునే వ్యక్తి సాన్నిహిత్యంలోనే మన ఆడవాళ్ళ జీవితం మూడు పువ్వులు – ఆరు కాయలుగా వర్ధిల్లుతుంది తల్లి!" అంటూ చెప్తుండేది. అందుకే గట్టిగా ఒక నిర్ణయానికి వచ్చేసి ఎలాగైనా రాజేంద్రని తన జీవిత భాగస్వామిని చేసుకోవాలనుకుంది. కానీ ధైర్యం చాలట్లేదు. ఇలా ఆలోచిస్తూ, ఆలోచిస్తూ ఎప్పటికో నిద్రలోకి జారుకుంది భవ్య.

రాజేంద్ర నుంచి ఇలా ఉత్తరాలు వస్తూనే ఉన్నాయి. కానీ సాంప్రదాయానికి కట్టుబడి ఏమీ చెయ్యలేని నిస్సహాయురాలై తనలో తనే కుమిలిపోసాగింది. ఒకరోజు భవ్య తండ్రి "అమ్మ భవ్య నీకు ఒక సంబంధం చూశాను, అబ్బాయి చాలా అందంగా ఉంటాడు. నిన్ను చూడడానికి రేపు బాగుందట, వస్తామన్నారు. కానీ వాళ్ళు పెళ్లిచూపులు బందర్ లో ఏర్పాటు చెయ్యమన్నారు. వాళ్ళ నాన్నమ్మ ఒకావిడ ఉందట, ఆవిడ కూడా చూస్తుందిట. ఆవిడ రైలు, బస్సు ప్రయాణాలు చేయకూడదట అందుకని బందర్లో ఎవరైనా చుట్టాలు ఉంటే అక్కడే ఏర్పాటు చేయమన్నారు. సరేలే మీ శశికళ అత్తయ్య ఉంది కదా అక్కడే చూపించడానికి ఒప్పుకున్నాను. నువ్వు రేపు సెలవు పెట్టు ఈరోజు రాత్రి బయలుదేరి వెడదాం" అంటూ చెప్పారు. "నాన్నగారు నాకు ఈ పెళ్లి చూపులు అవి ఇష్టం లేదు ఇకనుంచి నేను ఎవరి ముందు అలంకరించుకుని కూర్చోలేను. నా పెళ్లి సంగతి కొన్నాళ్ళు మర్చిపోండి". అంటూ తన అయిష్టతను వెలిబుచ్చింది భవ్య. "అన్ని మాట్లాడుకుని ఇప్పుడు కాదంటే ఎలా తల్లి, పెళ్ళి

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# "ప్రేమ పూజారి "

చూపులకి ఒప్పుకుంటావనే నమ్మకంతో వాళ్లకి మాటిచ్చాను." "నాకు ఏమాత్రం ఇష్టం లేదు, నేను ఈ పెళ్లి చూపులకు రాను నాన్న" అంటూ తన అయిష్టతని వెలిబుచ్చింది భవ్య. "అలా అంటే ఎలాగమ్మా భవ్య, నేనేమో పెద్ద వాణ్ణయ్యాను. మీ అన్నయ్యలకి వాళ్ళ పన్లతో వాళ్లకి సరిపోతుంది. ఈ ఒక్కసారికి ఒప్పుకో తల్లి" అంటూ బతిమాలుతున్నారు తండ్రి రాంప్రసాద్. ఇష్టం లేకపోయినా అంతగా అయితే చూసిన తర్వాత కాదని వచ్చు అని ఒప్పుకుంది.

అక్కడ రాజేంద్ర తండ్రి కూడా రాజేంద్ర పెళ్లి చూపులకి సన్నద్ధమవుతున్నారు. రాజేంద్ర తండ్రి రమణమూర్తి గారు విజయవాడ వచ్చారు, పెళ్లిచూపుల విషయం కొడుక్కి చెప్పడానికి. "ఏరా రాజేంద్ర నీకు ఓ పిల్లని చూశాను. అమ్మాయి ఈ ఊర్లోనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం చేస్తుంది. రేపు మంచిదట చూడ్డానికి రమ్మన్నారు. చూపులు కూడా బందరులోనే ఏర్పాటు చేశారు. నువ్వు రేపు సెలవు పెట్టి రా" అంటూ చెప్పుకుపోతున్నారు రమణమూర్తి గారు. "నాన్నగారు నేను ఈ పెళ్లి చూపులవి చూడనని ఎన్నిసార్లు చెప్పాను. ఇప్పటివరకు చూసినవాళ్లలో ఒకళ్ళయినా బాగున్నారా చెప్పండి. నేనిక పెళ్లి చూపులు చూడదల్చుకోలేదు" "నువ్వు ముందు పిల్లని చూసి మాట్లాడు. ఈ అమ్మాయి బాగుంటదని అందరూ అంటున్నారు. ఎన్నాళ్ళని ఇలా వండుకు తింటావు. మాకా ఓపికలు చచ్చిపోతున్నాయి, నన్ను వాగించక బుద్ధిగా పెళ్లి చూపులకి రా." "ప్రతిసారి ఇలా చూసిన పిల్లనల్ల కాదనలేను నాన్న." "నీ మనసుని అప్పుడే ఏం చంపుకోకు, నీకు ముందు ముందు చాలా జీవితం ఉంది. బుద్ధిగా పెళ్లి చూపులకి రా" అని చెప్పి వెళ్ళిపోయారు రమణమూర్తి గారు.

పెళ్లిచూపులు ఘట్టం మొదలైంది. చాలా సింపుల్ గా తయారైంది భవ్య. తన మనసు ఈ పెళ్లి చూపులకి ససేమిరా ఒప్పుకోవట్లేదు. అయినా బాధని దిగమింగుకొని మౌనంగా ఉంది. మగపెళ్ళివారు ఆటోలో తరలివచ్చారు. "అమ్మా భవ్యా నువ్వు లోపలికి వెళ్ళు" అని భవ్యని ప్రక్కగదిలోకి పంపి వాళ్ళ అత్తయ్య పెళ్లి వారిని లోపలికి ఆహ్వానించింది. కాసేపు ఆ మాటలు ఈ మాటలు అయ్యాక అందరూ ఫలహారాలు పూర్తి చేశారు. కానీ రాజేంద్ర మాత్రం కొంచెం కూడా ముట్టలేదు. "బావగారు ఇక అమ్మాయిని తీసుకురండి" అంటూ రమణమూర్తి గారు తొందరపెట్టారు. భవ్య తలదించుకునే వచ్చి అందరికీ నమస్కరించి కుర్చీలో కూర్చుంది. రాజేంద్ర నానమ్మ "ఒరేయ్ రాజేంద్ర అమ్మాయి కుందనపు బొమ్మలా ఉంది చూసి ఒక్కసారి పలకరించరా" అంటూ చేతి మీద గిచ్చింది. అయినా కూడా రాజేంద్ర ముభావంగానే ఉన్నాడు. ఇటు భవ్య కూడా ఇష్టం లేనట్లుగా మొహం పెట్టింది తప్ప మొహంలో చిరునవ్వు అనేది లేదు. ఒక్క రాజేంద్ర తప్ప మిగతా వాళ్ళంతా ఎవరికి వారే మనసులో పిల్ల చూడముచ్చటగా ఉందనుకున్నారు. ఎంతసేపటికి రాజేంద్ర మాట్లాడకపోయేటప్పటికీ ఇక భవ్య తండ్రే "ఏవండీ రమణమూర్తి గారు మీవాడు అమ్మాయిని పలకరించడానికి ఇబ్బంది పడుతున్నట్లున్నాడు. మనమంతా అలా డాబా మీదకి వెళ్దాం" అంటూ అందరినీ డాబా మీదకి తీసుకువెళ్లారు భవ్య తండ్రి.

ఇక రాజేంద్ర ఎలాగైనా అమ్మాయికే డైరెక్టుగా చెప్పేద్దామనుకున్నాడు ఇష్టం లేదని. ఎందుకో ఒక్కసారి తల ఎత్తి ఆమె ముఖం వంక చూశాడు. అప్పుడే భవ్య కూడా అతని వైపు చూడడానికి తల ఎత్తింది. ఒక్కసారిగా రాజేంద్ర ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది. అంతే ఒక్కసారిగా కుర్చీలో నుంచి లేచి దగ్గరగా వస్తూ "ఫోటోకి ఈవిడకి ఏమాత్రం తేడా లేదు. ఫోటోలో కన్నా ఇంకా అందంగా ఉంది" అని మనసులో అనుకుని "మీరు రచయిత్రి భవ్య

**సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ**

# "ప్రేమ పూజారి "

కదు" అంటూ ప్రేమగా చేతులు పట్టుకొని "నేను మీ రాజేంద్రుని, ఎన్నాళ్ళ నుంచో ఎదురుచూస్తున్న నా కలల సుందరాంగి నా ఎదురుగానే ఉందంటే నేను నమ్మలేకపోతున్నాను. మీరు నన్ను ఇంకా గుర్తుపట్టలేదా!" అంటుంటే భవ్య కూడా ఒక్కసారిగా కుర్చీలోంచి లేచి "రాజేంద్ర గారు! అంటూ ప్రేమని ఆపుకోలేక అతని చేతులు గట్టిగా పట్టుకుని దగ్గరకు తీసుకొని ఆనందభాష్పాలు రాల్చింది. మనం పర్సనల్ గా కలుసుకోలేక పోయినా ఇలా పెళ్లిచేపుల ద్వారా ఇరువురి జీవితాలు ఒకటవుతున్నందుకు నాకు ఈ ప్రపంచాన్నే జయించినంత ఆనందంగా ఉంది రాజేంద్ర గారు" అంటూ తన ఇష్టాన్ని తెలియజేసింది. " నాకు అలానే ఉంది. నాతో కొద్దిరోజులు పరిచయానికే ఇంత ఆనందంగా ఉంటే మీతో నాకు మీ రచనల ద్వారా ఏళ్ళ పరిచయం ఉంది. నేను పెళ్ళంటూ చేసుకుంటే మిమ్మల్నే చేసుకోవాలనుకున్నాను. లేదా జీవితాంతం పెళ్లి చేసుకోకుండా ఇలానే ఉందామనుకున్నాను. అటువంటిది ఈ దేవత ఇప్పుడు నా సొంతం కాబోతుంటే నాకు ఎంత ఆనందంగా ఉంటుందో ఆలోచించండి" అంటు ముద్దు పెట్టుకున్నాడు. "అబ్బా ఉండండి ఎవరైనా చూస్తారు" అంటూ తను వచ్చి కుర్చీలో కూర్చుంది. భవ్య డియర్ అప్పుడే సిగ్గుల మొగ్గ అయ్యింది" అంటూ "ఒకే చెబుదాం మీరేమంటారు." "నాకు ఓకే రాజేంద్ర గారు" అంటూ చిరునవ్వుల దరహాసాలు చిందించింది భవ్య. రాజేంద్ర తను భవ్యతో శృతి కలిపాడు. పెద్దలంతా డాబా మీద నుండి దిగివస్తూ వాళ్ళ నవ్వులు విని " ఏమండీ రాంప్రసాద్ గారు ఇద్దరు ఓకే అయినట్లున్నారు ముహూర్తాలకి సోమయాజులు గారిని కలుద్దామా" అని అనంగానే "అలాగే రమణమూర్తి బావగారు" అని రాంప్రసాద్ అనంగానే అందరి మొహాల్లో ఒక్కసారిగా చిరునవ్వులు చిందాయి.

★★★

# వైరల్

పెంపుడు జంతువుల ప్రవర్తన కొన్నిసార్లు చిత్రవిచిత్రంగా ఉంటుంది. ప్రధానంగా కుక్కలు, పిల్లులు, ఆవులు, మేకలు, కోళ్ళు చేసే పనులు చూస్తే కొన్నిసార్లు ఆశ్చర్యం కలుగుతుంటుంది. కొన్ని జంతువులు మనుషులను అనుకరిస్తే.. మరికొన్ని జంతువులు వివిధ రకాల విన్యాసాలు చేస్తుంటాయి. వీటి ప్రవర్తన చూసి యజమానులు తెగ సంబరపడిపోతుంటారు.



అయితే కొన్నిసార్లు ఇదే పెంపుడు జంతువుల ప్రవర్తన.. అంతా అవాక్కయ్యేలా ఉంటుంది.

సాధారణంగా కోడిపుంజుల కొట్లాట ఎప్పుడూ చూస్తునే ఉంటా.. ఇక ఇతర జంతువుల విన్యాసాలు.. నెమలి నాట్యం అందరికీ తెలిసిందే. కానీ ఓ కోడి మాత్రం చాలా డిఫరెంట్. ఎందుకంటే అది.. కోడుల్లో క్రిస్టియానో రోనాల్డో, లియోన్ మెస్సీ, మార్కో రీస్.. అదేంటి అనుకుంటున్నారా. ఎందుకంటే ఆ కోడి ఫుట్ బాల్ ఆటలో అదరకొడుతోంది. అవును మీరు విన్నది నిజమే.. ఆ కోడి సాకర్ అంటే సై అంటుంది.. సిద్దిపేట జిల్లా సూరంపల్లికి చెందిన ఓ కోడిపుంజు ఫుట్ బాల్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

సామాజిక
స్ఫూర్తి
నింపే
కథ

# జానకి విముక్తి

కథ

తెలికిచెర్ల విజయలక్ష్మి

"నేను, రావుడి పెళ్ళాన్ని. మొగుడి కళ్ళుకప్పి తప్పుడు పని చేసేను. ఇంత అన్నం పెట్టండమ్మా!" అంటూ

అరుపు వినిపించి...

"బామ్మా అదేంటీ, ఎవరో అలా అడుక్కుంటున్నారు?"అంటూ అడిగింది విమల.

"ఉద్యోగ బాధ్యతల్లో విసిగుపుట్టి, నాలుగురోజులు ప్రశాంతంగా ఉందామని వచ్చేవు. నీకెందుకివన్నీ"అంటూ

బామ్మ సున్నితంగా మందలించింది. తన ప్రశ్నకు బామ్మ సమాధానం చెప్పదని అర్థమైంది విమలకు.

హృదయవిదారకంగా అరుస్తూ... అడుక్కుంటున్న స్వరం చెవుల్లో మోగుతున్నట్టే అనిపిస్తుంటే... తాతయ్యను,

కాలవ గట్టుకి తీసుకు వెళ్ళే నెపంతో తాతయ్య చెయ్యి పట్టుకుని బయటకు అడుగులు వేసింది విమల.

"తాతయ్యా, నేను బామ్మను అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేదు. మీరైనా చెప్పండి" అంటూ ప్రశ్నిస్తున్న

మనవరాలిని బండరాయి మీద కూర్చోమ్మని, తను కూడా కూర్చుంటూ...

"విను, చెప్తాను" అంటూ చెప్పసాగేడు రఘురామయ్య.

★★★

జానకి చిన్నపిల్లగా ఉన్నప్పుడు, వాళ్ళమ్మతోపాటూ మాయింటికి వచ్చేది. గాజులు, రిబ్బన్లు అంటే అమితమైన మక్కువ. వినయ విధేయతలుగల పిల్ల. మీ అత్తయ్య బట్టలు జానకికి ఇచ్చేది మీ బామ్మ. చిన్న వయసులోనే రావుడితో పెళ్ళైంది దానికి. ఒక పిల్లడు పుట్టాడు. అంతా బాగానే వుండేవారు. కొడుకు ఏడవతరగతి

చదువుకుంటున్నాడు. ఏమైందో మరి, ఒకరోజు పొద్దున్నే జానకి రెండుచేతులు తాళ్ళతో కట్టి ఈడ్చుకుంటూవీధివీధి తిప్పుతూ తిడుతూ "దుబాయ్ రాజుతో పడుక్కుంది. దీన్ని, నేను ఏలుకోను"అంటూ పంచాయితీకి

అప్పచెప్పేడు దాని మొగుడు. పంచాయితీ, జానకి తల్లితండ్రులను పిలిస్తే, "అది తప్పుడు పని చేసిననాడే

చచ్చింది"అన్నారు ఆమె తల్లితండ్రులు"

"తాతయ్యా, మీలో ఎవ్వరూ ఆపలేదా?"అంది కోపంగా విమల.

"పంచాయితీకి అడ్డుపడే ధైర్యం ఎవరికీ లేదు. ఉండు, నన్ను పూర్తిగా చెప్పనియ్యి. ఆరోజు పంచాయితీ జానకిని ఊరునించి వెలేసి, ఊరవతల పాడుబడిన ఇంట్లో వుండమని చెప్పింది. ప్రతిరోజూ వీధివీధీ తిరుగుతూ తప్పుడు పనిచేశాను అని అడుక్కుని తినమని తీర్పు ఇచ్చింది. ఈ విషయం జరిగి ఇప్పటికి చాలా ఏళ్ళే అయింది.

ప్రతీరోజూ క్రమం తప్పకుండా ముఖం నిండా గుడ్డకప్పుకుని అడుక్కోవటానికి వస్తుంది" అంటూ నిట్టూర్చాడు పెద్దాయన. తాతయ్య, చెప్పింది అంతా విన్న విమల ఉద్రేకంగా...

"తాతయ్యా, నేను పోలీస్ స్టేషన్ కి ఫోన్ చేస్తాను"అంది.

"పోలీసులు ఈ ఊరికి రారమ్మా! నువ్వు నాలుగు రోజులుండి వెళ్లిపోతావు. మా ఇంటికి వచ్చిన నువ్వు రిపోర్ట్ఇ చ్చేవని తెలిసి ఆ తరువాత పర్యవసానం ఎలా వుంటుందో మరీ?" అన్నాడాయన బాధగా.

"నేను, వెళ్ళి మహిళా సంఘంతో మాట్లాడి, వాళ్ళ ద్వారా ఆమెను

సాధారణ ప్రచురణకు ఎంపికయిన కథ

# జానకి విముక్తి

ఇక్కడినించి తీసుకు వెళతాను. రేపు బయలుదేరి వెళ్ళిపోతాను. నెలరోజుల్లో తిరిగివస్తాను!"

"అలా చెయ్యి. ఈ విషయం మీ బామ్మకు చెప్పకు. సరే, మనం వెళదాం పద చీకటి పడింది" అంటూ మనవరాలి చెయ్యి పట్టుకుని ఇంటివైపు అడుగులు వేశాడు రఘురామయ్య.

విమల, అన్నట్టుగానే పనులు చుట్టబెట్టుకుని జానకిని తీసుకువెళ్ళే ఏర్పాటుతో వచ్చింది. గంభీరంగా ఉన్న తాతయ్య, వదనం చూస్తూ...

జానకికి మంచి జీవితం ఇచ్చే ఏర్పాట్లన్నీ చేసి వచ్చేను"అంటున్న మనవరాలి మాటలకు...

"అన్ని ఏర్పాట్లూ ఆ భగవంతుడే చేశాడు. ఎవరి అవసరమూ లేకుండా జానకి ఈ లోకాన్ని విడిచి పోయింది"అంటున్న తాతయ్య మాటలకు ఉలిక్కిపడి...

ఎలా చనిపోయింది?" అంది నిస్పృహగా.

"నువ్వు, వెళ్ళిన నాలుగురోజుల తరువాత జానకి అడుక్కోవటానికి రావటం మానేసింది. ఎందుకు రాలేదో అనుకున్నారందరూ. కానీ ఎవ్వరూ వెళ్ళి చూడలేదు. మిట్ట మధ్యాహ్నం వేళ ఒక యువకుడు వచ్చి చేతులు జోడించి నిలబడితే..."ఎవరబ్బాయ్ నువ్వు?"అని అడిగేను. ఒక్క ఉదుటున వచ్చి నా కాళ్ళమీద పడి ఏడుస్తూ...

"నేను, జానకి కొడుకు రవిని" అంటూ చాలా సేపు ఏడుస్తూ వుండిపోయిన రవిని ఓదారుస్తూ...

"ఇన్నాళ్లూ, ఎక్కడికి వెళ్లిపోయావురా? మీ అమ్మ నీకు గుర్తు రాలేదా?"అని అడిగితే...

"అమ్మ, అపనిందకు కారణం నేనే బాబూ" అన్నాడు.

"నువ్వు, కారణమా?" అంటూ ఆశ్చర్యపోయాను.

"అవును, ఈ పాపిష్టి కొడుకు వలన అమ్మ నింద మొయ్యవలసి వచ్చింది" అంటూ ఏడుస్తున్న వాడిని కూర్చోపెట్టి, చెప్పమని సైగ చేసేను.

★★★

"దుబాయ్ రాజు, ఊర్లోకి వచ్చేడంటే ఊరంతా సెంటు వాసన వస్తుంది. ఊళ్ళో చాలామంది మనసుపడి ఆ బ్రాండ్సెం టుని రాజుచేత తెప్పించుకుంటారు. సెంటు మీద మనసుపడిన అమ్మ...

"అట్టాంటి సెంటు, దుబాయి రాజునడిగి కొనిపెట్టు మావా!"అని నాన్నని అడిగింది. ఆ మాటతో నాన్న అమ్మను తిడుతూ... అరుస్తుంటే నాకు ఏడుపు వచ్చింది. మెల్లిగా అమ్మ దగ్గరకు వెళ్ళి..." అమ్మా! నేను పెద్దయ్యేక నీకోసం దుబాయ్ వెళ్లి బోలెడన్ని సెంటు సీసాలు తెస్తాను' అనగానే నన్ను దగ్గరకు తీసుకుని అమ్మ ముద్దు పెట్టుకుంది.

"పక్కూర్లో పనుంది. రాత్రికి రాను" అంటూ నాన్న చెప్పులు వేసుకుని వెళ్ళటం చూసిన నాకు, ఆ రాత్రి నిద్రరావటం లేదు. అమ్మ, మంచి నిద్రలో ఉంది. మెల్లిగా లేచి దుబాయ్ రాజు ఇంటికి చేరుకున్నాను.

గట్టిగా పాటలు పాడుకునే అలవాటున్న రాజు, గుమ్మంలో కూర్చుని పాటలు పాడుకుంటున్నాడు. వెనకగోడదూకి ఇంట్లోకి దూరేను. తొందరలో కాలు పీటకు తగిలి, బోర్లా పడ్డాను. ఆ శబ్దానికి లోపలకు వచ్చిన రాజు నన్ను లేపి కూర్చోపెట్టి...

"ఎందుకొచ్చేవురా?"అంటూ ప్రశ్నించగానే...

"ఒక్క, సెంటు బాటిల్ ఇయ్యి దుబాయ్ రాజూ" అంటూ జాలిగా అడిగేను.

"దానికోసం దొంగలా రావాలా? అంటూ నవ్వుతూ పెద్ద సెంట్ బాటిల్ ఇచ్చి పంపిస్తూ...

"నేను ఈ రాత్రికి

బహుమతి పొందిన కథ

# జానకి విముక్తి

వెళ్ళిపోతున్నాను. మళ్ళీ నీ పెళ్ళికి ఇంతకన్నా పెద్ద సెంటుసీసా తీసుకుని వస్తాను" అంటూ నన్ను నవ్వుతూ జాగ్రత్తగా వెళ్ళమని పంపించేడు.

సెంట్ బాటల్ తెచ్చి నిద్రలో ఉన్న అమ్మ చీరా జాకెట్టుకి పూసి, అమ్మ కోరిక తీర్చినందుకు తృప్తిగా

పడుక్కున్నాను. పొద్దున్న లేచేసరికి... నాన్న అరుపులు అమ్మ ఏడుపు వినిపిస్తోంది. అమ్మ వొంటిమీద సెంటు వాసన వలన నాన్న అమ్మను కొడుతున్న సంగతి అర్థమైంది. రాజుతో ఆ రాత్రి అమ్మ పడుక్కుందంటూ తిడుతూ... కర్రతో కొడుతూ రెండుచేతులూ తాడుతో కట్టి, ఊరంతా తిప్పుతూ కొడుతూ ఆ దృశ్యం ఇప్పటికీ నా కళ్లముందు కదలాడుతోంది" అంటూ ఏడుస్తున్న రవిని ఓదారుస్తూ...

"ఘోరం జరిగిందిరా! అప్పుడే ఎందుకు చెప్పలేదు? చెయ్యని తప్పుకి జానకి భయంకరమైన శిక్షఅనుభవించింది. పద, మీ అమ్మ దగ్గరకు వెళదాము" అంటూ వాడితోపాటూ నేనుకూడా ఊరవతల ఇంటికి వెళుతూ...

"ఇన్నాళ్లూ, నువ్వెక్కడ ఉన్నావురా?"అని అడిగాను.

"అమ్మని, అలా కొడుతుంటే భయం వేసి పారిపోయాను. ఆకలి తట్టుకోలేక ఎవర్ని తిండి అడిగినా పెట్టలేదు. ఒక పాప చేతిలో ఐస్ క్రీం లాక్కోబోతుంటే...ఆ పాప గట్టిగా అరిచేసరికి ఆ పాపను ఎత్తుకుని పరిగెడుతుంటే...పిల్లల దొంగకుని నన్ను పట్టుకుని జైల్ లో పెట్టేరు. బాల ఖైదీగా వుంచి చదువు చెప్పించేరు. నేను శ్రద్ధగా చదువుకుంటూ సత్ప్రవర్తనతో ఉన్న నాకు జైలర్ గారు కానిస్టేబుల్ ఉద్యోగం వేయించేరు. అమ్మని, చూడాలనే కోరికను ఇన్ని సంవత్సరాలు చంపుకున్నాను. ఇక వుండలేక, అమ్మకోసం వచ్చేను బాబూ"అంటున్న రవితో...

"పోనీలేరా! ఇప్పటికైనా వచ్చేవు, పద" అంటూ పాడుబడిన ఇంటివైపు అడుగులు వేసేను.

ఆ కొంప దగ్గరపడుతుంటే దుర్గంధం భరించలేని వాసన. ఏమిటో, ఈ వాసన అనుకుంటూ ముక్కులుమూసుకుని లోపలకు అడుగుపెట్టాము. ఒక మూలగా పడి ఉన్న జానకిని అనుమానంగా చూస్తూ...

"జానకీ, లేమ్మా! నీ కొడుకు నీకోసం వచ్చేడు" అంటూ జానకి దగ్గరగా చేరుకున్నాము.

ఏ పాపం ఎరుగని జానకి, భర్త చేసిన ఫిర్యాదుతో... పంచాయితీ ఇచ్చిన తీర్పుకు తలవంచి, చేయని తప్పును ప్రతీరోజూ చేసేనని చెప్తూ... ఊరంతా తిరుగిన మహాసాధ్వి, భయంకరమైన ఒంటరితనాన్ని అనుభవిస్తూ...

అనారోగ్యంపాలై చనిపోయింది.

ఆమె కళేబరం చీమలకు ఆహారంగా మారుతూ ఎముకలు మాత్రం కొడుకు కోసం ఎదురు చూస్తున్నట్టు ఉన్నాయి.

"అమ్మా, అమ్మా..."అంటూ తల్లిమీద పడి కరువు తీరా ఏడ్చిన రవి...

"బాబుగారూ, అమ్మ నిజాయితీని నేను అందరికీ తెలిసేలా చెప్తాను" అంటున్న రవి చెయ్యి పట్టుకుని...

"నువ్వు ఇప్పుడు ఏం చేసినా పోయిన జానకి తిరిగిరాదురా!" అంటున్న నా మాట వినకుండా... జానకి శవాన్నిభుజం మీద వేసుకుని, ఊళ్ళోకి చేరుకుని, గట్టిగా అందరికీ వినిపించినట్లు అరుస్తున్నాడు...

"రావుడు పెళ్ళాం జానకి, తప్పుడు పని చెయ్యలేదు. అందుకు సాక్ష్యం పారిపోయిన కొడుకుని నేను, తిరిగి వచ్చిచెప్తున్నాను" అంటూ వీధివీధీ తిప్పుతూ అంత్యక్రియలు చేసేడమ్మా! ఆ తల్లిపై పడిన నిందను బాపి, తల్లికి న్యాయం చేశాడు. జానకికి అలా విముక్తి కలిగింది" అంటూ తాతయ్య చెప్పినదంతా విని, "జానకికి న్యాయం జరిగిందా? నింద చెరిగిపోవడమే న్యాయమా? తాళికట్టిన భార్యను నిజానిజాలు అడగకుండా బజారుపాలు చేసినభర్తకు, మంచీ చెడులు ఆలోచించకుండా ఇంత కఠినమైన శిక్ష విధించిన పంచాయితీ పెద్దలకు, శిక్ష వేయించడమే అసలైన న్యాయం. అలాంటి న్యాయం జరిగిన నాడు నిజంగానే జానకికి విముక్తి జరిగినట్టే&"అనుకుంది బరువైన మనసుతో విమల.★★★

# నమ్మకాలు- నిజాలు

## చేతబడులు ఉన్నాయా ?

చేతబడి అనేది కొన్ని ప్రయోజనాలను నెరవేర్చుకోడానికి మనిషి తన ఆంతరంగిక శక్తుల్నో లేదా బాహ్యాశక్తుల్నో ఉపయోగించుకునే ఒక సాంకేతిక పరిజ్ఞానం . సాంకేతిక పరిజ్ఞానం సాధించిన అద్భుతాల్ని మీరు మహిమ అంటారా లేక చేతబడి అంటారా? మీకెలా అనిపిస్తే అలా అనుకోవచ్చు. బహుశా విజ్ఞానశాస్త్రం మొదలైనప్పుడు మంచి ఉద్దేశ్యాలతోటే మొదలై ఉండవచ్చు. అలాగే మీరు చేతబడి అని పిలిచేది కూడా మొదట్లో మంచి ఉద్దేశ్యాలతోటే మొదలయ్యింది, కాని మనుషులు దాన్ని రకరకాలుగా వాడటం మొదలుపెట్టారు. అయితే ఇప్పుడు దాన్ని నిజంగా ప్రయోగించగలిగే మనుషులు దాదాపుగా మృగ్యమైపోయారు, కాబట్టి మీరా విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదు.



ఎల్లయ్యకు పుల్లయ్య అంటే కోపముందనుకోండి. పుల్లయ్యను చంపుదామనే కోరిక వుంది. కాని చంపే ధైర్యంగాని, అవకాశం గాని, తర్వాత వచ్చే మర్డర్ కేసును తట్టుకునే శక్తిగానీ లేవనుకోండి. అదే సమయంలో ఎల్లయ్యకు చేతబడిమీద నమ్మకం, చేతబడి చేసే వానికి ముడుపు చెల్లించుకోగల స్థోమత ఉన్నాయనుకోండి అప్పుడు చేతబడి చేయించే పరిస్థితి వస్తుంది.

రైఫిల్ పెట్టి కాల్చి చంపటానికి వీలుండే సైనికుడు యుదరంగంలో చేతబడులమీద ఆధారపడడు. కత్తి తిప్పి ఖూనీ చేయ సమకట్టిన కిరాయి ఖూనీకోరు కత్తినే వాడతాడుగాని చేతబడి చేయించడు. కట్నం సరిపడా తేలేదని కిరసనాయిలు వంటిమీద పోసి నిప్పంటించటం చేతనయిన అత్తామామలు చేతబడిచేయించరు. కాబట్టి జరిగే హత్యల్లో ఎక్కువ సందర్భాలలో చేతబడులుకాక యితర పద్ధతులే వాడుకుంటున్నారు.

ముందుగా చేతబడి చేయించి చంపదల్చుకున్న వాని తలెంట్రుకలో, గోళ్ళో, కట్టుకున్నా గుడ్డనో (మామూలుగాగాని, రక్తంతో తడిసినవిగాని) కనీసం ఆ వ్యక్తి తొక్కిన మట్టినైనా తీసుకొని చేతబడి మంత్రగాడి దగ్గరకు చేరాలి. తగినంత డబ్బు, బహుశా వేల రూపాయల సంఖ్యలో ముట్టిన తర్వాత చేతబడి కార్యక్రమం మొదలు పెడ్తాడు. మట్టితో బొమ్మను చేసి దానికి చేతబడితో చంపదల్చుకున్న వాని పేరు పెట్టి ఆ బొమ్మకు ఆ వెంట్రుకను చేతబడి బొమ్మకు ఒకరోజు మాంత్రికుడు చేయి మెలిబెట్టాడనుకోండి. చేత గురయినవ్యక్తికి చేయి నొప్పి మొదలవుతుంది. కళ్ళు పొడిచాడనుకోండి గురయిన వ్యక్తి, కళ్ళు కనపడడం మానేస్తాయి. ఇలాంటి అమాంబాపతు లక్షణాలు. అందులో ఒక లక్షణం చేతబడికి గురయిన ఒకరోజు కాలేయం వాపు వచ్చింది.

# చేతబడులు ఉన్నాయా ?

మరుసటిరోజుకు తగ్గిపోతుంది. ఆఘమేఘాలమీ కాలేయం ఉబ్బటం, తెల్లారే సరికంతా యధాస్థితికి పోవటమనేది ప్రకృతి విరుద్ధం. రచయిత బుర్రలో వచ్చిన వాపుతప్ప యిదెంత మాత్రం యదార్థం కాదు.

వెన్నెముకలోని పూసల మధ్య దెబ్బతగిలితే కుషన్ లాగా పనిచేయటానికి ' లని బిళ్ళలుంటాయి. వంగొని బరువెత్తేటప్పుడుగాని, తలమీద బరువుతో పోయేటప్పుడుగాని సడన్గా ఆ 'డిస్క్' ప్రక్కకు జరిగి కాలికో చేతికో పోయే నాడుల మీద వత్తిడి తీసుకురావచ్చు. అప్పుడు ఆ అవయవాలలో నొప్పికల్గుతుంది. ఇది అకస్మాత్తుగా వచ్చే లక్షణం కాబట్టి 'చేతబడి' క్రింద జమచేస్తున్నారు.

క్షయవ్యాధిలోగాని, క్యాన్సర్ రోగంలోగాని, చేతబడి చేశారేమోననే భయంలోగాని "ఆర్సెనిక్" లాంటి విష ప్రయోగంలో గాని, తాగుడు వలన వచ్చే, "సిరోసిస్ ఆఫ్ లివర్ అనే జబ్బులో గాని, కొద్ది నెలల నుండి ఒకటి రెండు సంవత్సరాలలో క్రమేణా కృంగి, కృశించి క్షీణించి పోవటం జరుగుతుంది. చివరి కేమీ చెప్పకుండా చచ్చిపోతారు. ఈ బాపతు జనాన్ని చేతబడులని మాంత్రికుల వాత పడెయ్యకుండా డాక్టర్ని సంప్రదిస్తే కొన్ని జబ్బుల్ని -బాగు చేసే అవకాశముంది.

ఊపిరితిత్తుల క్షయరోగంతో విపరీతంగా దగ్గు. దగ్గినప్పుడంతా రక్తం పడటం జరుగుతుంది. ఆపాటికే కృశించిపోయిన వాడు రక్తం కూడా కారిపోయేటప్పటికీ చనిపోతాడు. క్షయకు సరైన వైద్యం చేసి, అలాగే రక్తం ఎక్కిస్తే కొంతమందైనా బ్రతుకుతారు. అలాగే ఊపిరితిత్తుల క్యాన్సరులో కూడా రక్తం దగ్గుతో పడినందున మరణిస్తారు.

చేతులూ, కాళ్ళూ కొట్టుకుంటూ తెలివితప్పి పడిపోవటం, కొంతమందిలో నోట నురగ రావటం జరుగుతుంది. వీటిలో ఎక్కువభాగం మూర్ఛరోగమే కారణమై వుంటుంది.

ఎక్కువగా స్త్రీలు 15-35 సం॥లోపు వారు దీనికి గురవుతారు. ఈ హిస్టీరియా, వైద్యానికి లొంగుతుంది మరి. పేరుచేతబడి లక్షణాలని చెప్పబడేవన్నీ మామూలు జబ్బు లక్షణాలే. ఆ లక్షణాలు ఎందుకొస్తున్నాయో అర్థంకాని కాలంలో అర్థంకాని అమాయకులు వాటిని చేతబడి లక్షణాలంటూ వుంటారు. కాని అవే లక్షణాలను డాక్టరుకు చెప్పినట్లయితే జబ్బేమిటో చెప్పనూగలడు. వైద్యం చేయనూగలడు. వీలయితే చావకుండా ఆపనూగలడు.

రాళ్ళు, పురుగులు, ఇసుక, మట్టి, పేడ, మలము, చెత్తాచెదారాలు ఇంటి పెరటిలోనే కాదు నట్టింట్లోనూ, వంటింట్లోనూ, ఇంకా మాట్లాడితే పూజగదిలోనూ పడ్డాయి. ఇదంతా - చేతబడి వలన అనుకొని, హడలి చస్తుంటారు జనం. పోనీ నాలుగు మెతుకులు తిన్నీ కళ్ళుమూసుకుందామని అన్నంగిన్నె తెరిస్తే అందులో ఇసుకా మట్టి ఉంటాయి.

ఇవన్నీ శూన్యంలోంచి సృష్టించినవికావు. ఆ ఇంట్లోనేవుండే ఒక మానసిక (?) రోగం శాల్తీ చేస్తుంటారీ పనులన్నీ. ఇలాంటి కేసులు డాక్టర్ ఎ.టి. కోవూర్ పరిశోధించి ఆ మానసిక రోగిని వలవేసి పట్టుకొని ఆ తర్వాత అతని రోగం కుదిర్చాడు. అతడి రోగం తగ్గడంతోనే చేతబడి కూడా మాయమైంది.

ఇవిగాక అకస్మాత్తుగా బట్టలు కాలిపోవడం (భాస్వరం వేసినందువలన) బట్టలు బ్లేడుతో కోసినట్టు చినిగిపోవటం (బ్లేడుతో కోసినందువలననే జరుగుతుందది). బియ్యం నల్లగా మాడిపోవడం (సల్ఫూరిక్ యాసిడ్ పోసినందువలన), ముఖాన నల్లని మచ్చలు నిద్రలేచినప్పటికి కన్పించటం (నిద్రపోయేటప్పుడు సిల్వర్నైట్రేట్ ముఖానికీ అక్కడక్కడా పట్టిస్తారన్నమాట). ఈ కార్యక్రమాలు కూడా ఇందాకటి మానసిక రోగి పనులే.

చేతబడి భయంతో ఇంట్లో వుంటే

# చేతబడులు ఉన్నాయా ?

మానసిక రోగికి రోగం బయటపడి భ్రమలు పెట్టవచ్చు. పంటిమీద బట్టలు మాయమైనాయనీ, అన్నంలో తేళ్ళు కన్పడ్డాయని, రాత్రిళ్ళు మంచాలు ఎగిరెగిరి పడ్డాయనీ, తెల్లారిన తర్వాత ఏకరువు పెట్టవచ్చు. వీటిన్నింటిని కూడా చేతబడి లీలలుగానే భావిస్తుంటారు జనం.

అప్పటికి చేతబడితో చనిపోయిన తర్వాత శవం కుళ్ళిపోదని ఒక నమ్మకం. మామూలు చనిపోయిన తర్వాత బిగుసుకుపోవటం, ఉబ్బిపోవటం, కుళ్ళికంపు కొట్టటం నమ్మకాలు చర్మము, వెంట్రుకలు, గోళ్ళూడిపోవడం, ముక్కు నోటివెంట రక్తం రంగుతో రావడం జరుగుతాయి. ఇది చనిపోయిన తర్వాత అందరికి పట్టెగతె. అయితే...కొన ఊపిరితోవున్న రోగిని "ఎటూ చనిపోతాడు ఇంటికి తీసికెళ్ళండని డాక్టరు చెప్పాడనుకోండి. ఆ తర్వాత కూడా చావకుండా ఒకటిరెండు రోజులు గోటార్చూవుంటే ఆ సమయంలో కాళ్ళూ, చేతులూ నీలుక్కుపోవు. కుళ్ళటమూ జరగదు. చావు దాకా వెళ్ళి వెనక్కు తిరిగి బ్రతికిన ఘటనలు కొన్ని అప్పుడప్పుడూ వింటూంటాము. అంటే మనిషి "అసలు చావనేలేదన్నమాట".

ఆర్సెనిక్ వంటి కొన్ని విషప్రయోగాల్లో శరీరం చాలా కాలం పాటు కుళ్ళదు. వాసనరాదు. మంచులో చనిపోతే చెక్కుచెదరకుండా కొన్ని సంవత్సరాలు అలాగే వుంటుంది. గాలీ, తేమా చొరబడనిచోట మరణిస్తే అలాగే ఎండిపోవటం జరుగుతుంది. వీటినే "మమ్మీ" లంటారు. ఈజిప్టు పిరమిడ్లలో ఇలాంటి శవాలు అనేకం దొరుకుతాయి. విరేచనాలు లాంటి జబ్బుల్లో శరీరంలోని నీరంతా పోయినందున మరణించినా కుళ్ళటం కొంచెం నిదానంగా జరుగుతుంది.

చనిపోయిన తర్వాత తంతు చేతబడి చేయబడిన వ్యక్తిని శ్మశానంలో పూడ్చి పెడితే, నిర్దిష్ట కాలంలో చేతబడిచేసిన మాంత్రికుడు ఈ చనిపోయిన వాళ్ళను వెతుక్కుంటూ వచ్చి, గుంటలో మట్టితోడేసి శవాన్ని వడ్డున కూర్చోబెట్టి మంత్రాలు చదువుతాడు. ఇదంతా అర్ధరాత్రి జరుగుతుంది. బొడ్డులోంచి కత్తితీసి ఆ శవాన్ని మణికట్టు దగ్గర నరాలు తెగ్గోసుకుని పోతాడు. అప్పటిదాకా బ్రతికుండే వాడు ఆ నరాలు తెగ్గేయగానే టక్కున చనిపోతాడు, అలా తెగ్గోసుకొనకపోతే ఆ మాంత్రికుని , మంత్రశక్తులన్నీ పోతాయని ఒక్కో సందర్భంలో ఆ క్షుద్రశక్తులు ఆ మంత్రగాడినే బలి తీసుకుంటాయనీ నమ్మకం. ఆ మాంత్రికుడు శవాన్ని లేపి కూర్చోబెట్టి బ్రతికించిన తరువాత గనుక జాగ్రత్తగా కాపలావుండి ఆ మాంత్రికుణ్ణి చంపేసి గుంటలో పడేస్తే మనవాడు. నడచివస్తాడట. ఇంతవరకూ పరిశోధనల్లో ఎక్కడా అలా బ్రతికినవారు లేరు. "దున్నపోతు ఈనిందంటే గాట కట్టెయ్య" మనే బాపతు తప్ప వాస్తవంగా చూసిన వారెవరూ లేరు.

చేతబడి జరిగిందని వినగానే మాంత్రికులు తయారు. చనిపోయిన వారిని బ్రతికిస్తాం పదివేలో, ఇరవైవేలో రూపాయలివ్వండని బేరం. ప్రజలు బాగా నమ నాడింతనమ్మకం కలిగేన్తవరకు బ్రతికించిన వారి లిస్టు , ఊరు, పేర్లతో యిస్తాడు. బ్రతికించిన తర్వాతనే –డబ్బివ్వండి ఇప్పుడేమీ పనిలేదు అంటాడు.

నిమ్మకాయలు, కోళ్ళు, పోట్టేళ్ళు, సారా వరదల్లా పారుతుంది. బ్రతికితే బాగుండుననే బంధుజనానికి గుండుగొరుగుడు, మాంత్రికుడి జేబులు నిండుతాయి. చనిపోయిన వాడు చనిపోయినట్లే కుళ్ళిపోతూ ఉంటాడు. చుట్టూ చూసే జనం "ఇంతకంటే పెద్ద మాంత్రి కులయితే" బ్రతికించి ఉండేవారని గీత బోధ చేస్తారు. చిత్తశుద్ధితో దీని అంతు చూద్దామని పరిశోధించిన అన్ని సందర్భాలలోనూ జరిగేదిదే.

అసలు అన్నిటికన్నా హీనమైన చేతబడి మీ మనసులో జరిగేదే. దాంతో పోలిస్తే ఎదుటివాళ్ళు చెయ్యగలిగేది చాలా అత్యల్పం.

# చేతబడులు ఉన్నాయా ?

ఏ రకంగా చూసినా కూడా మీకు మీరు చేసుకోగలిగే అన్యాయమే చాలా ఎక్కువ. మీ మనసుని మీరు పరిశుభ్రపరుచుకోగలిగితే, వేరేవాళ్ళు చెయ్యగలిగే చేతబడిని మీరు పట్టించుకోనవసరం లేదు. కాని మీ మనసే చేతబడికి నిలయంగా మారిపోతే మటుకు, ఎదుటివాళ్ళు దాన్ని కొద్దిగా రగిలించినా అది మిమ్మల్ని ధ్వంసం చేసెయ్యగలుగుతుంది. మన చుట్టూ ఉండేవాళ్ళ ఉద్దేశ్యాల్ని మనం అదుపుచెయ్యలేం గానీ, మన లోపల జరిగేదాన్ని మాత్రం మనం అదుపుచేసుకోగలం. దాన్ని నూటికి నూరు శాతం మనం కోరుకునేవిధంగా మార్చుకోగలం. బయట మనుషుల సంకల్పాలేమిటో మనకి తెలియదు. వాళ్ళొచ్చి మీతో పాటు ఒక సత్సంగంలో కూర్చోవచ్చు, కానీ తమ అంతరంగంలో మిమ్మల్ని చంపాలని ఆలోచిస్తూండవచ్చు. ఇది సాధ్యమే మన చుట్టూ ఉండేవాళ్ళ ఉద్దేశ్యాల్ని మనం అదుపుచెయ్యలేం గానీ, మన లోపల జరిగేదాన్ని మాత్రం మనం అదుపుచేసుకోగలం. దాన్ని నూటికి నూరు శాతం మనం కోరుకునేవిధంగా మార్చుకోగలం

తక్కినవాళ్ళు మీ గురించి పెట్టుకునే ఉద్దేశ్యాల్ని మీరు పూర్తిగా అదుపుచెయ్యలేక పోయినా, వాటినేదో ఒక మేరకు తీర్చిదిద్దుకోవచ్చు. లక్షలాది మంది మిమ్మల్ని ప్రేమించే విధంగా మీరు పరిస్థితిని తీర్చిదిద్దుకోవచ్చు. ఆ విధంగా చూస్తే, మీరు వాళ్ళ సంకల్పాల్ని నియంత్రిస్తున్నట్టే. కాని ఎప్పటికీ నూటికి నూరు శాతం మాత్రం కాదు. ఒక్కొక్కప్పుడు మొత్తం మీ కుటుంబమే మీకు ఎదురు తిరగవచ్చు. మనచుట్టూ ఉన్న మనుషుల జీవితాల్లో ఇది రోజూ జరుగుతూ ఉన్నదే. కాబట్టి మీ చుట్టూ ఉన్న మనుషులు మీ గురించి ఏమి ఆలోచిస్తున్నారన్నదాన్ని పట్టించుకోవడం వదిలిపెట్టి, ముందు మీ మనసే మీమీద ఎటువంటి దారుణ కృత్యాలు తలపెట్టగలిగే శక్తిని కలిగివుందో తెలుసుకోవడం మంచిది. దాన్ని మీరు సరిచేసుకోగలిగితే, ఇక వేరేవాళ్ళు చేసే మాయ, చెడుదైనా, మంచిదైనా, మీ మీద అంతగా పని చేయదు. ఒకవేళ అది మీ మీద ప్రభావం చూపించినా, అది చాలా బలహీనంగా ఉంటుందే తప్ప మీ జీవిత దిశానిర్దేశాన్ని మార్చలేదు.

చేతబడి శాస్త్రం నేటి ప్రపంచంలో దాదాపుగా అంతరించిపోయింది. ఇది నిజానికి మంచి విషయం కాదు. ఆ శాస్త్రాన్ని మనం మంచి ఉద్దేశ్యాల కోసం వాడుకోగలిగి ఉండేవాళ్ళం. చేతబడి అనేది కొన్ని ప్రయోజనాలను నెరవేర్చుకోడానికి మనిషి తన ఆంతరంగిక శక్తుల్నో లేదా బాహ్యశక్తుల్నో ఉపయోగించుకునే ఒక సాంకేతిక పరిజ్ఞానం. కాని దురదృష్టవశాత్తూ మనుషులు దాన్ని దుర్వినియోగపరిచారు. అందులోనూ మంచిపనులకు వాడుకునే చేతబడికన్నా చెడుపనులకు వాడుకునే చేతబడే వ్యాపారపరంగా మనగలుగుతుంది. కనుక ప్రజాదరణ ఆధారంగా ఎక్కువ మంది చేతబడిని సన్మార్గంలో కంటే దుర్మార్గంలోనే వాడటం మొదలుపెట్టారు. ఏ సామర్థ్యమైనా దానికదే చెడ్డది కాదు. దాన్ని వాడే చేతుల వల్లనే దాని మంచీ, చెడూ నిర్ణయమవుతాయి. ప్రతి సామర్థ్యాన్నీ మనం మనుషుల శ్రేయస్సుకి గానీ లేదా నాశనానికి గానీ వాడవచ్చు. ఆధునిక విజ్ఞానశాస్త్రమూ, సాంకేతికపరిజ్ఞానాలే ఇందుకు చక్కట నిరూపణ. కొన్నిసార్లు పనులు దురుద్దేశ్యాలతో చెయ్యబడుతాయి. కొన్ని సార్లు అత్యంత చెడ్డపనులు కూడా చాలామంచి ఉద్దేశ్యాలతో చేయబడుతాయి. ఈ రోజు మనం ప్రపంచంలో చూస్తున్నదిదే. మానవాళి పొందగలిగిన అత్యంత మహనీయ వరాల్లో ఆధునిక సాంకేతిక విజ్ఞానశాస్త్రం ఒకటి. కాని దురదృష్టవశాత్తూ దాన్ని ఉపయోగించుకోవడం మొదలుపెట్టి నూరేళ్ళు తిరక్కుండానే మనం దాన్ని మనకు ఎంత వ్యతిరేకంగా మలచుకున్నామంటే, అది ప్రస్తుతం కేవలం మనిషి మనుగడనే కాదు, ఈ భూగోళం మనుగడనే ప్రశ్నిస్తోంది.★★★

# 'ఆకాశంలో సగానికి '
# అధికారంలో మూడోవంతు వాటా





కొండేటి వీణ

దశాబ్దాలుగా భారత రాజకీయాల్లో మహిళలకు సముచిత స్థానం దక్కలేదనేది వాస్తవం. దేశ రాజకీయాల్లో మహిళల పాత్ర పెంచడానికి రూపొందించినదే 'మహిళా రిజర్వేషన్ బిల్లు'. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతం లోక్‌సభలో 542 సీట్లకు గాను.. 78 మంది మహిళా ఎంపీలుంటే.. రాజ్యసభలో 224 సీట్లలో 24 మంది మహిళలున్నారు. ఉభయసభల్లో మొత్తం 102 మంది మహిళా ఎంపీలున్నారు. ఈ లెక్కన చూస్తే.. పార్లమెంట్‌లో 13.3 శాతం మాత్రమే మహిళలున్నారు. ఈ సంఖ్యను 33 శాతానికి పెంచాలనే ఉద్దేశంతో మహిళా రిజర్వేషన్ బిల్లు (Women Reservation Bill)ను రూపొందించారు.

మూడు దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోక్షం లభించనుంది. గత ప్రభుత్వాలు ఈ దిశగా చేసిన ప్రయత్నాలు మధ్యలోనే ఆగిపోయాయి. కాగా, ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం కొత్తగా ఈ బిల్లును తీసుకొచ్చింది. ఈ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ దిగువ సభలో ప్రవేశపెట్టారు. నారీ శక్తి వందన్ అధినియం పేరుతో ఈ బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈ సందర్భంగా న్యాయ మంత్రి మాట్లాడుతూ, ఈ బిల్లు మహిళా సాధికారతకు ఉద్దేశించినదని చెప్పారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 239 ఎ ను సవరించడం ద్వారా ఢిల్లీ నేషనల్ టెరిటరీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ లభిస్తుందన్నారు. ఈ బిల్లు రాష్ట్ర, జాతీయ స్థాయిలో మహిళలకు విస్తృత ప్రాధాన్యత కల్పిస్తుందని చెప్పారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని సాధించడంలో మహిళల పాత్ర కీలకమన్నారు. డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టగానే రిజర్వేషన్ అమల్లోకి వస్తుందని, ఇది 15 ఏళ్ల పాటు కొనసాగుతుందని అన్నారు. ప్రతి డీలిమి టేషన్ ఎక్సర్సైజ్ తర్వాత మహిళలకు రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందని చెప్పారు.

ఈ ఆలోచనకు దాదాపు 27 ఏళ్ల క్రితమే అంకురార్పణ జరిగింది. 1996లో హెచ్‌డీ దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం తొలుత లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టింది. తర్వాత వాజ్‌పేయీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల హయాంలోనూ

కరెంట అఫైర్స్

జోక్స్ &జోక్స్

# అధికారంలో



ప్రవేశపెట్టినా ఈ బిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు 2010లో రాజ్యసభ ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఆపై 2014లో లోక్‌సభ రద్దు కావడంతో మరోసారి బిల్లు అడుగున పడిపోయింది.

## స్వాతంత్ర్యానికి ముందే!

స్వాతంత్ర్యానికి ముందే మహిళలకు రాజకీయాల్లో స్థానం కల్పించాలి. ఓటు హక్కు కల్పించాలి" అనే – లక్ష్యాలతో కొన్ని సంస్థలు పుట్టుకొచ్చాయి. 1917లో ఉమెన్స్ ఇండియా అసోసియేషన్ (WIA). 1925లో నేషనల్ కౌన్సిల్ అఫ్ ఉమెన్ ఇన్ ఇండియా (NC WI). 1927లో ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ APWC) ఏర్పాటయ్యాయి. మహిళల కోసం ఉద్యమాలు చేశాయి. ఈ ఉద్యమాలకు ముఖ్య కారణం.. భారత ప్రభుత్వచట్టం –1919లో మహిళలకు ఓటు హక్కును నిరాకరించడమే. ఈ విషయాన్ని సరోజినీ నాయుడు. నేతృత్వంలోని భారతదేశ మహిళా డిప్యుటేషన్ అప్పటి భారత విదేశాంగ కార్యదర్శి ఎడ్విన్ శామ్యూల్ మాంటేగ్కు నివేదించింది. కొందరు మహిళా నాయ కులు 1928లో సైమన్ కమిషను రిప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. భారత జాతీయ కాంగ్రెస్ కూడా "మహిళలు రాజకీయ వ్యవహారాల్లో పాల్గొనేలా ప్రో త్సహించడానికి చట్టసభల్లో నాలుగు సీట్ల రిజర్వేషన్లు.. కల్పించాల ని డిమాండ్ చేసింది. ఆ తర్వాత ఉమెన్స్ –ఇండియా అసోసియేషన్, నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఇన్–ఇండియా, ఆల్ ఇండియా ఉమెన్స్ కాన్ఫరెన్స్ కలిసి మహిళలతో సహా వయోజన ఓటు హక్కుకు మద్దతు ఇచ్చే మెమోరాండంను రూపొందించాయి. . దాన్ని 1931లో బ్రిటిష్ పార్లమెంటుకు సమర్పించా యి. కానీ.. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిం చాలనే ఆలోచనను వాళ్లు వ్యతిరేకించారు.

## 1935 చట్టం

భారత ప్రభుత్వ చట్టం–1935 ప్రకారం 29 కోట్ల మంది పురుషులు 60 లక్షల –మండి మహిళలు ఓటు చేయడానికి అర్హులుగా గుర్తిం చారు. మతపరమైన ప్రాతిపదికన మహిళలకు సీట్లు కూడా రిజర్వ్ చేయబడ్డాయి. ఈ చట్టం ప్రకారమే .. మొదటిసారి చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారు. రాష్ట్రాల చట్ట సభల్లో 41 సీట్లు, సెంట్రల్: లెజిస్లేచర్ లో కొన్ని పరిమిత సీట్లను మతాల వారీగా మహిళలకు కేటాయించారు. కానీ.. ఇక్కడ కండిషన్ ఎంటంటే పెళ్ళైన ఆడవాళ్లు మాత్రమే అర్హులు. –మహిళలు ఏదైనా జనరల్ స్థానం నుండి కూడా పోటీ చేయవచ్చు. అయితే.. ఇది మహిళలపై గౌరవంతో ఇచ్చిన అవకాశం కాదు విభజించు పాలించు సూత్రంలో భాగంగా స్వాతంత్ర్యోద్యమం నుంచి మహిళలను దూరం చేసేందుకు ఆంగ్లేయులు వేసిన ఎత్తుగడ

స్వాతంత్ర్యం వచ్చాక మొదటి లోక్సభ ఎన్నికలు. 1952లో జరిగాయి. ఈ ఎన్నికల్లో 43 మంది మహిళలు మాత్రమే పోటీ చేశారు. వాళ్లలో 14 మంది : మాత్రమే ఎన్నికయ్యారు. 489 స్థానాలకు 14 మంది మాత్రమే మహిళలు ఉన్నారు. 1952 మే 8న ముఖ్య మంత్రులకు రాసిన లేఖలో జవహర్లాల్ నెహ్రు కూడా తక్కువమంది మహిళలు ఎన్నికవడం గురించి. ఆవేదన వ్యక్తం చేశారు.

# అధికారంలో మూడోవంతు వాటా




రాజ్యాంగం అమల్లోకి వచ్చాక మొదటిసారి 1973 లో మహిళా రిజర్వేషన్ అంశం చర్చకు వచ్చింది. 1973లో జరిగిన అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ సదస్సుతో ఈ విషయం తెరపైకి వచ్చింది. పరిషత్ కనీసం మూడింట ఒక వంతు సీట్లలో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని సిఫార్సు చేసింది. ఈ తీర్మానాన్ని అనుసరించి 1974లో దేశంలో కమిటీ ఆన్ ది స్టేటస్ఆఫ్ విమెన్ ఆన్ ఇండియా (సీఎస్ డబ్ల్యూల) నివేదిక వచ్చింది. ఆ నివేదికలో రాష్ట్రాలు, కేంద్ర శాసన సభల్లో మహిళా –రిజర్వేషన్ల డిమాండ్లను కమిటీ తిరస్కరించింది. కానీ.. చట్టబద్ధమైన మహిళా పంచాయతీలను సిఫార్సు. చేసింది. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల్లో మహిళలను –నిర్లక్ష్యం చేయకూడదని నివేదికలో చెప్పింది. కమిటీలోని ఇద్దరు సభ్యులు మాత్రం చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లను సిఫారసు చేయకూడదనే నిర్ణయాన్ని విభేదించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి చట్టసభల్లో మహి ళలకు ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించడం వల్ల మహిళల –హక్కులు కాపాడినట్లు అవుతుందని వాళ్లకు అవకాశా –లు కల్పించినవాళ్లం అవుతామని వాదించారు.

మహిళలకు చట్ట సభల్లో మూడో వంతు రిజర్వేషన్లు కల్పించే ప్రయత్నం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీతో మొదలైంది. గ్రామీణ.. పట్టణ స్థానిక సంస్థల్లో వారికి 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆయన హయాంలో, అంటే 1989లో పార్లమెంటులో బిల్లు పెట్టారు. అయితే అది లోక్ సభలో ఆమోదం. పొందింది గానీ రాజ్యసభలో గట్టెక్క లేదు. అనంతరం తెలుగు తేజం పీవీ నరసింహారావు ప్రధానిగా ఉండగా 1992, 1993లో ఈ మేరకు 72 73వ రాజ్యాంగ సవరణ బిల్లులు ప్రవేశపెట్టారు. వాటిని ఉభయ సభలూ ఆమోదించాలి. అలా గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల్లోని స్థానాలు, చైర్ పర్సన్ పదవుల్లో మహిళలకు 33 శాతం రిజర్వ్ అయ్యాయి... దేశవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు స్థానిక సంస్థలకు ఎన్నికయ్యేందుకు ఇది దోహదం చేసింది.

లోక్ సభ, అసెంబ్లీల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తూ తొలిసారిగా 1996లో దేవేగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ సర్కారు పార్లమెంటులో 81వ రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టింది. కానీ లోక్ సభా ఆమోదం పొందలేక అది కాలగర్భంలో కలిసిపోయింది. అనంతరం అటల్ బిహారీ వాజ్పేయి సార్వ థ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం 1998, 1999లోనూ, ఆ తర్వాత 2002, 2003ల్లోనూ నాలుగుసార్లు బిల్లు పెట్టినా మోక్షానికి నోచుకోలేదు. 2004లో యూపీయే ఈ అంశాన్ని తమ కనీస ఉమ్మడి ప్రణాళికలో చేర్చింది. అధికారంలోకి వచ్చాక 2008లో మన్మోహన్ సింగ్ సర్కారు ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టింది. అక్కడినుంచి స్టాండింగ్ కమి టీకి వెళ్ళడం, దాని నివేదికను కేంద్రం ఆమోదించడం, చివరికి రాజ్యసభ మహిళా బిల్లును ఆమోదించడం జరిగిపో యాయి. అయితే అదంతా సులువుగా ఏమీ జరగలేదు. బిల్లును వ్యతిరేకించిన పలువురు ఎంపీలను మార్షల్స్ సాయంతో బయటికి పంపి మరీ ఓటింగ్ నిర్వహించాల్సి వచ్చింది. ఇంతా చేస్తే, ఆ బిల్లు దిగువ సభ అయిన లోక్ సభ ముందుకు రానే

# అధికారంలో మూడోవంతు వాటా

లేదు. చివరికి 2009లో 15వ లోక్ సభ రద్దుతో అలా పెండింగులోనే ఉండిపోయింది. కాకపోతే. శాశ్వత సభ అయిన రాజ్యసభ ఆమోదం పొందింది గనక నేటికీ కాలదోషం పట్టకుండా అలాగే ఉంది.

మరలా తొమ్మిదేళ్ల అనంతరం తాజాగా మరోసారి ఈ బిల్లు తెరమీదకొచ్చింది. అయితే ఈసారి కేబినెట్ ఆమోదం తెలపడంతో తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఉభయసభల ఆమోదం పొందాక.. లోక్‌సభ, రాష్ట్రాల శాసన సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలవుతాయి. ఈ బిల్లును 'నారీ శక్తి వందన అధినియమ్'గా పేర్కొన్న ప్రధాని మోదీ.. 2027లో జనగణన పూర్తయ్యాకే ఇది చట్టరూపం దాల్చుతుందని స్పష్టం చేశారు. ఇది చట్టరూపం దాల్చితే.. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు దక్కితే.. ప్రస్తుతం ఉన్న మహిళా ఎంపీల సంఖ్య 181కి పెరుగుతుంది. ప్రస్తుతం లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో ఎస్సీలు, ఎస్టీల కోసం 131 సీట్లను రిజర్వ్ చేశారు. వీటిల్లో నుంచి సుమారు 43 సీట్లు మహిళలకు కేటాయించనున్నారు. బిల్లులో షెడ్యూల్డ్ కులాలు,షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు ఉన్నాయి కానీ ఇతర వెనుకబడిన తరగతులకు కల్పించలేదు. ఈ కోటా రాజ్యసభ లేదా రాష్ట్ర శాసనమండలికి వర్తించదు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మూడో వంతు సీట్లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా మహిళలతో భర్తీ చేయాలి.

లడఖ్, పుదుచ్చేరి, చండీగఢ్ వంటి కేవలం ఒక ఎంపీ సీటు ఉన్న కేంద్ర పాలిత ప్రాంతాల్లో రిజర్వేషన్ ఎలా ఉంటుందో ఇంకా నిర్ణయించలేదు.ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, త్రిపురల్లో రెండు చొప్పున, నాగాలాండ్‌లో ఒకే ఎంపీ స్థానం ఉంటుంది. అయితే, మునుపటి మహిళా రిజర్వేషన్ బిల్లులో ఈ అంశానికి ఒక పరిష్కారం చూపారు. ఒకే సీటు ఉన్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో... ఒక లోక్‌సభ ఎన్నికల్లో ఆ సీటును మహిళలకు కేటాయించి, తర్వాతి రెండు ఎన్నికలకు దాన్ని రిజర్వ్ చేయకూడదని 2010లో రాజ్యసభలో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లులో పేర్కొన్నారు.రెండు సీట్లు ఉన్న రాష్ట్రాల్లో ఒక సీటును రెండు లోక్‌సభ ఎన్నికల వరకు రిజర్వ్ చేసి, మూడో ఎన్నికలో మహిళలకు ఎలాంటి రిజర్వేషన్ కేటాయించకూడదని నిర్ణయించారు.

మహిళా రిజర్వేషన్ బిల్లులోని నిబంధనలు రాజ్యాంగం (128 వ సవరణ) చట్టం 2023 ఆమోదం పొందిన అనంతరం మొదటి జనగణన, నియోజకవర్గాల డీలిమిటేషన్ తర్వాత అమలులోకి వస్తుంది. ఇది 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటుంది. 'ఆర్టికల్ 239A.A, 330A, 332A నిబంధనలకు లోబడి లోక్‌సభ, రాష్ట్ర శాసనసభ, దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీలో మహిళలకు రిజర్వు చేసిన సీట్లు పార్లమెంట్ చట్టం ఆమోదం ఉన్నంత వరకూ కొనసాగుతాయి' అని బిల్లులో పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఈ రిజర్వ్‌డ్ స్థానాల్లో మార్పులు చేయాలని పొందుపరిచారు. అయితే, ఈ మహిళా కోటా బిల్లు మాత్రం కేవలం 15 ఏళ్లే అమల్లో ఉంటుందని స్పష్టంగా అందులో పేర్కొనడం గమనార్హం.

ఇతర పని రంగాల మాదిరిగానే రాజకీయాల్లోనూ పురుషాధిక్యత ఉంది. రిజర్వేషన్ ద్వారా మహిళలు రాజకీయాల్లోకి రావడాన్ని గట్టిగా సమర్థించలేకపోయారు పురుష నాయకులు.1992లోనే పంచాయతీ స్థాయిలో 33 శాతం రిజర్వేషన్ల చట్టం ఉంది. అయినా కూడా పార్లమెంటు, శాసనసభల్లో అదే రిజర్వేషన్‌పై ఏకాభిప్రాయం ఏర్పడేందుకు మూడు దశాబ్దాలకు పైగా సమయం పట్టింది. మహిళలకు రాజకీయ అవగాహన లేదని, ఇన్నిరోజులు రిజర్వేషన్లు ఇవ్వడానికి నిరాకరించారు. పంచాయతీల్లో సర్పంచ్‌లుగా ఎన్నికైన మహిళల పేర్లు

# అధికారంలో మూడోవంతు వాటా

కాగితాలపైనే నిలిచిపోయాయి. ఆ పదవిలో భర్తలు పెత్తనం చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఆయనకు 'సర్పంచ్-భర్త' అనే ముద్దుపేరు కూడా పెట్టారు జనం.

మహిళలు అసమర్థులు' అనే సాకుతో పురుషులు వారిని ఆపడానికి ప్రయత్నిస్తున్నారని జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్, బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి లలిత కుమార మంగళం అభిప్రాయపడ్డారు.అటువంటి పరిస్థితిలో, కఠినమైన ఆదేశాలు తప్ప మరో మార్గం లేదన్నారామె. మోదీలాంటి బలమైన, పార్టీ దిశానిర్దేశకుడు ఆమోదించినపుడు మిగతావారూ అంగీకరించక తప్పదని ఆమె తెలిపారు.మరోవైపు పంచాయతీల్లో రిజర్వేషన్ల అనుభవం నుంచి నేర్చుకోవాల్సిన అవసరం చాలా ఉందని తృణమూల్ కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సుస్మితా దేవ్ తెలిపారు.మహిళలకు మొదట్లో పంచాయతీల్లో రిజర్వేషన్ అంగీకరించలేదు, తర్వాత స్త్రీలకు పదవులు వచ్చినా అధికారం మాత్రం పురుషుల వద్దే ఉందనేది వాస్తవం.మహిళా నాయకత్వాన్ని పెంపొందించుకోవడమనేది పెద్ద సవాలుగా మారిందని పుణేలోని కార్వే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సర్వీస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నాగమణి రావు గుర్తించారు. నాగమణి ఎన్నికైన మహిళా ప్రజాప్రతినిధులపై అధ్యయనం చేశారు.మహిళలు రాజకీయ సంబంధిత ఉద్యమాలలో పాల్గొంటారు, కానీ పురుషుల మాదిరిగా రాజకీయ పార్టీల్లో ఉండరని ప్రొఫెసర్ అభిప్రాయం. ఎంపీగా పోటీ చేయాలంటే మహిళలు పార్టీలు మారాల్సిన పరిస్థితి కూడా ఉంది.

ఎంతమంది మహిళలను నిర్ణయాధికారం ఉండే ఉన్నత స్థానాల్లో నియమించారో రాజకీయ పార్టీలు తమను తాము ప్రశ్నించుకోవాలని ఈ సందర్భంగా సుస్మిత సూచిస్తున్నారు.పంచాయతీల తరహాలో మహిళలు మళ్లీ రబ్బరు స్టాంపులుగా మారకుండా ఉండేందుకు పార్టీలు వారికి పెద్ద బాధ్యతలు అప్పగించాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు.

రిజర్వేషన్లకు అనేక సవాళ్లు

మహిళా రిజర్వేషన్ బిల్లును చట్టంగా మార్చేందుకు గతంలోనూ ప్రయత్నాలు జరిగాయి.2010లో కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని రాజ్యసభలో ప్రవేశపెట్టగా, లోక్‌సభలో సభ్యుల మద్దతు లేకపోవడంతో చట్టంగా మారలేదు.ఈసారి చాలా పార్టీలు మహిళలకు రిజర్వేషన్ అంశాన్ని సమర్థిస్తున్నాయి. బిల్లును ఆమోదించడానికి అవసరమైన మెజారిటీ బీజేపీకి ఉన్నప్పటికీ, జనాభా లెక్కలు, డీలిమిటేషన్ ప్రక్రియ ఒక అడ్డంకి.ప్రతిపాదిత చట్టం ప్రకారం రిజర్వేషన్ అనేది తదుపరి డీలిమిటేషన్ ప్రక్రియ తర్వాత మాత్రమే అమలవుతుంది.


ఇతర దేశాల

1990ల ప్రారంభంలో నేపాల్, అర్జెంటీనా రాజకీయ పార్టీలు విడుదల చేసిన అభ్యర్థుల జాబితాలో మహిళలకు కనీస కోటా నిర్ణయించాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అభ్యర్థుల జాబితాలో 50 శాతం వరకు మహిళల కోటాను ఫ్రాన్స్, దక్షిణ కొరియా, నేపాల్ ఆమోదించాయి. అర్జెంటీనా, మెక్సికో, కోస్టారికా వంటి దేశాలు పార్టీ కోటాలను చట్టబద్ధం చేశాయి. అక్కడ జాతీయ చట్ట : సభల్లో 36 శాతానికి పైగా మహిళా ప్రాతినిధ్యం ఉంది.

దక్షిణాఫ్రికా, స్వీడన్, జర్మనీ రాజకీయ పార్టీలు ఆమోదించిన స్వచ్ఛంద కోటాల ద్వారా మహిళా ప్రాతినిధ్యం అధికంగా పెరిగింది. ఎరిట్రియా టాంజానియా వంటి ఇతర ఆఫ్రికన్ దేశాలు కూడా: రాజకీయాల్లో మహిళల కోటాకు ప్రత్యేకంగా కొన్ని నిబంధనలు పెట్టుకున్నాయి.

★★★

# అగరు పొగల విన్యాసాల ఛాయాచిత్రీకరణ



మూడో కన్ను

తమ్మ శ్రీనివాస రెడ్డి

ఫోటోగ్రఫీ అనేది ఒక కళ, కెమెరాచేతిలో ఉన్న ప్రతి ఒక్కరు ఫోటోగ్రాఫర్ కాలేరు. అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ తమ్మ శ్రీనివాస రెడ్డి గారు సుమతి పాఠకులకు ప్రతి నెల ఫోటోగ్రఫి లో మెలకువలు నేర్పనున్నారు.

అగరొత్తుల పొగల విన్యాస నైరూప్యచిత్రాలు చిత్రీకరణ కోసం నీవు పోగొట్టుకునేదేమీలేదు. నాలుగు అగరుబత్తీలు, కొద్దినిమిషాల సమయం వాటికోసం నిరీక్షణా. పైగా గదంతా నీకు సుగంధమే.

ఇందుకోసం, నీకొక ప్రణాళికాబద్ధమైన కొద్దిగంటలు ముందుగా సిద్ధం జేసుకోవాలి. ఇది గొప్ప తమాషా మాత్రమేగాక, వీటి నైరూప్యచిత్రాలు, గదుల్లోపల అలంకరణకు ఉపయోగపడతాయి కూడా.
అవసరమైన వస్తువులు :

నెమ్మదిగా వెలిగే అగరుబత్తీలు, అవి నిలబెట్టే పాత్ర.

నేపథ్యతెరగా ఒక నల్లటి అట్ట లేదా నల్లటి వస్త్రము. ఈ నేపథ్యంలో దగ్గరగా వుండి కృషిని కొనసాగించాలి, ఎందుకంటే, దీనికి ఆడంబరమేమీ అవసరంలేదు.

వెలుగును నీకవసరమైన విధంగా ప్రసారమయేరీతిలో రెండు కార్డుముక్కలను గఫర్టేపుతో అతికించి సిద్ధంచేసుకోవాలి.

ఫ్లాష్ను నొక్కేందుకవసరమైన నీకిష్టమైనవిధానం.

ముక్కాలిపీట, తక్కువబరువుగల మాన్ఫ్రెట్టో 190 సిరీస్లోని యే ముక్కాలి పీటైనా సరే లేదా మాఫ్రెట్టో కాంపాక్ట్ ట్రావెల్ ముక్కాలిపీటైనా సరే. (ఇక్కడ ముక్కాలిపేట అనగా కెమెరాస్టాండ్)

చిత్రీకరణ విధానం :

ఎక్కడ నెలకొల్పాలి : ధూమపొగల విన్యాసాన్ని స్పష్టంగా చిత్రీకరించగలిగేందుకు గాలిచొరబడని విశాలమైన గది ఎంతో అనువుగా వుంటుంది. అతితక్కువగా చొరబడే గాలి తరంగాలు

ఫోటోగ్రఫి

## మూడో కన్ను

పొగను చెదిరిపోనీయకుండా వుంటుంది, పైగా గది విశాలంగా వుండటం వలన నీవు ఆ పొగలో ఉక్కిరిబిక్కిరిగాకుండా వుండటానికి వీలవుతుంది. ముక్కాలిపీటపై కెమేరాను సరైన ఎత్తులో, సరైన స్థితిలో నేపథ్యానికనుగుణంగా సిద్ధంజేసుకోవాలి. అగరుబత్తీలు వెలిగేకొద్దీ తరిగిపోతుంటాయి గనుక, అందుకనువుగా ఎతు



సరిజేసుకునే వీలు కల్పించుకోవాలి. ధూమాన్ని చిత్రీకరించేందుకు నల్లటినేపథ్యంలో, ఫ్లాషన్లకి వెలుతురు చొరబడని విధంగాను, లేక కెమేరాకటకం యొక్క ముందుభాగంలోను వెలుతురురాకుండా సన్నద్ధంజేసుకోవాలి. తద్వారా, అగరొత్తికి ఎడంవైపుకు గాని, కుడివైపుకుగాని ఫ్లాషన్ మార్చుకునేలా వుండాలి. టేబుల్

పైనుంచే ముక్కాలిపీట వున్నట్లయితే, దానిపై ఫ్లాష్గన్ యేర్పాటుకు ఉపయోగంగా వుంటుంది, లేదా నీవే ఫ్లాష్నను మార్చుకుంటూ వుండాలి.

గఫర్టేప్తో అతికించిన నల్లకార్డును నీక్కావలసినస్థాయిలో తలుపులన్నీ బంధించి, వెలుతురు చొరబడకుండా చూసుకోవాలి.

ప్రత్యేకమైన TTL కంట్రోల్ ఫ్లాషన్ పయోగించినట్లయితే, కావలసిన వెలుతురు ఆధారంగా నియంత్రించుకోవటం తేలికగా వుంటుంది; కాని, మ్యాన్యుయల్ లేదా ఆటో అపర్చర్మోడ్లో తక్కువ రకపు ఫ్లాషన్

కూడా ఉపయోగించుకోవచ్చు. రెండవ విధానంలో కెమేరా ఎపర్చరు అనుసంధానంగా ఫ్లాషన్ సిద్ధంజేసినట్లయితేనే ఫలితం లభిస్తుంది.

ఇప్పుడు నీవు కెమేరాకనుగుణంగా వున్న ఫ్లాష్ నన్ను వెలిగించు. ఇదెలా చేయాలనేది నీకున్న ఫ్లాష్, కెమేరాలనుబట్టి ఉంటుంది. TTL సాయంతో కెమేరాను / ఫ్లాషన్ను సరిజూసుకోవాలి. మరొకరకంగా తీసే విధానం చాలా ఖర్చుతోకూడినపని – అంటే, వైర్లులేని ట్రిగ్గర్ లాంటివి వాడటం; కొందరు



TTL మీటరింగ్, మరికొందరు ఆటోఅపర్చర్ మాత్రమే వున్నవారు ఫ్లాష్ మ్యాన్యుయల్గా ఆపరేట్ చేస్తారు. మరొక విధానంలో పూర్తిగా చీకటిగదిలో, లాంగ్ షట్టర్ స్పీడ్ తో షట్టర్ ఓపెన్ చేసేందుకు మ్యాన్యుయల్గానే ఫ్లాష్ను వెలిగిస్తారు. కొన్ని కెమేరాలు వైర్లులేని ఫ్లాషెస్తో ఇన్ఫ్రారెడ్ ద్వారా ఉపయోగిస్తారు. ఇది కెమేరా మెనూవిధానాన్ననుసరించి నిర్ణయించుకోవలసివుంటుంది.



ఫోటో గ్రఫి

# మూడో కన్ను



పొగను సృష్టించండి :

అగరుబత్తీని వెలిగించేందుకు మీరు సిద్ధమవగానే, మీకు కావలసినంత సమయముంటుంది గనుక, ఒత్తిడిలేకుండా, వెలుగు ప్రసారం మీకవసరమైన ప్రాంతంలో ప్రసరించుతూ వెలుగుతుందో, లేదో సరీఓఇంచుకోవాలి. వెలుతురు సక్రమమార్గంలోపడుతూ, నల్లటినేపథ్యంలో, పొగప్రయాణిస్తుండేలా, వెలుగుశక్తిని ఆదారిలో మళ్ళించుకోవాలి.

కెమేరా సన్నద్ధం : కెమేరా తీసుకుని మ్యాన్యుయల్ఫోకస్లో, తక్కువస్థాయి ISO (100 లేక 200 మంచిది) లో, మిడ్ ఆపర్చర్ (f/8) ను ఆరంభిస్తూ లేదా ఒకేస్థాయి లెన్స్, ఫ్లాష్గన్ వుండేలా ఆటో అపర్చర్ విధానాన్ననుసరించాలి. తక్కువస్థాయి గన్ (f/8) లేదా ఎక్కువస్థాయిగన్ అయినా దూరాన్ననుసరించి వుంటుంది. కెమేరాస్పీడును బట్టి షట్టర్ స్పీడ్ – సాధారణంగా – 1/125 సెకండ్లు నుండి 1/200 సెకండ్లు వరకు వుంటుంది.

పొగల విన్యాసాల చిత్రీకరణ : పొగను చిత్రీకరించేందుకు, మంచీ, చెడు మార్గాలంటూలేవు. సహనంగా పొగల విన్యాసాలను పరీక్షిస్తూ, నీక్కావలసిన విన్యాసాన్ని చిత్రీకరిస్తూ, బోర్ కొట్టేవరకు వేచివుండటమే!

పొగల విన్యాసాల్లో దాదాపు తెలుపుగా వుండేలా చూడటం అవసరం; కాని, ఎక్కువ తెలుపు ఎక్స్పోజ్ అవకూడదు. అలాగే అది నల్లగా వుండి, నల్లటి నేపథ్యంలో మిళితమయేలా తక్కువగా ఎక్స్పోజ్ గూడా చేయకూడదు. జాగ్రత్తగా, నెమ్మదిగా పొగప్రసారాన్ని విన్యాసాత్మకంగా, వీలైతే ఒక చెంచాకో, దాని ప్రసార విన్యాసమార్గాన్ని నీకిష్టమైనరీతిలో చిత్రీకరణకు వీలుగా మార్చుకుంటూ రూపవిన్యాసం చేయించాలి.

పొగల ప్రయాణం నిరంతరం మారుతుంటుంది గనుక, ఒక్కోసారి నిలువు గీతల్లాగా, కొన్నిసార్లు అందమైన విన్యాసమార్గాలనుసరిస్తుంది గనుక నీక్కావసలసిన చర్యను తక్షణమే బంధించగలగాలి చిత్రంలో. కదిలే పొగ యే విధానంలోనైనా ఒక సవాల్ గనుక, మ్యాన్యువల్ ఫోకస్ ను కెమేరాతో వెదకటాన్ని నివారించవచ్చు. ఏదో ఒక కోణంలోని అంచుకు ఫోకస్చేస్తూ పొగదారిని అనుసరించవచ్చు. అయినా సరైన ప్రదేశంలో వుంచినపుడు ఆ ప్రయత్నం సాధ్యపడుతుంది కూడా.

★★★



# మన వెండి తెరపై వసంత గీతాలు.

డా.బెల్లంకొండ నాగేశ్వరరావు.



వెయ్యేళ్ళు వచ్చినా వసంతినికి వన్నెతగ్గదు. ప్రకృతి తన శోభిత వయ్యారాన్ని అంతా వసంతలోనే మనకు చూపిస్తుంది.

ఈవసంతాన్నే 'మాధవం 'అనికూడా అంటారని ప్రతీతి. వసంతాన్ని వర్ణించని జీవితం వృర్ధం అన్నాడు ఓ ప్రాచీనకవి.

ఉగాదికి వసంతానికి విడతీయరాని అనుబంధం ఉంది. నిజానికి ఇవిరెండూ ఒకటే, గతంలో ప్రతిరాజుగారి ఉద్యాన వనంలో వసతమంటపం తప్పని సరిగా ఉండేది.సాహిత్యంలో మన కవులు అందరూ వసంతానికి పెద్ద పీటవేసారు.ఎందరో కవివరేణ్యులు మనలను వసంతవనాలలో విహరింపజేసి ఆవసంతాలను మనపై చిలకరించారు.

నన్నయ్య మహభారత ఆదిపర్వంలో రెండు పద్యాలతో వసంతాన్ని అపూర్వంగా వర్ణించాడు. శ్రీనాధుడు తన భీమేశ్వర పురాణంలో వసంతకాలాన్ని మన కళ్ళకు కట్టాడు.

వసంత ఋతువు కలకూజితాలను వర్ణించిన కవులలో నన్నెచోడుడు,గోనా బుద్ధారెడ్డి,అనంతామాత్యుడు,అలసాని పెద్దన,భట్టుమూర్తి,రామరాజు భూషణుడు ఉన్నారు.వసు చెరిత్రలో వర్ణన అద్వితీయం. వసంత ఋతువులో కొత్తగా జతకోసం కోయిల దాని పెంటి కొరకు ఎదురుచూస్తూ కూస్తుంది. పూలలోని తేనేకోసం వచ్చే తుమ్మెదల ఝుంకారాలు,మామిడి లేత చిగుళ్ళు తినే కోయిలల సమూహాలయొక్క కుహు కుహు రావాలు,ఫలించిన వనాలు,సుగంధ భరితమైన విరుల పరిమళాలను మోసుకువచ్చే ల్లిగాలులు,అశోక,చంపగ,మోదుగ పుష్పాలతో వనం అంతా వసంత శోభితంగా కనువిందు చేస్తుంది. నేటికి వివాహ వేడుకలలో వసంతం చల్లుకోవడం ఆనవాయితీగా వస్తుంది.దేశం అంతటా పలు దేవాలయాలలో వసంతోత్సవం జరుపుకోవడం మనందరికి తెలిసిందే!

దశరధుడు సంతానంకోరి పుత్రకామేష్టి యాగం వసంత కాలంలోనే ప్రారంభించాడట,విశ్వామిత్రుడు సీతా,శ్రీరాముని కల్యాణాన్ని వసంతకాలంలోనే జరిపించాడని, రావణుని వధించిన శ్రీరాముడు సీతా సమేతంగా అయోధ్యకు చైత్రశుక్ల పాడ్యమినాడు ప్రయాణమయ్యాడని ఇలా ఎన్నో విషయాలు అనుచానంగా ప్రచారంలో ఉన్నాయి.

ఇంత గొప్ప వసంతాన్ని మన సినీ కవులు అజరామరంగా గీతాలు రాసారు. సంగీత దర్శకులు చేసిన బాణీలకు గాయని, గాయకులు అమృత రాగభూషణాలు అమర్చి ఊపిరి పోసారు. వాటిలో కొన్ని గీతాల గురించి తెలుసుకుందాం!

15/3/1951 విడుదలైన పాతాళభైరవి చిత్రంలో 'తీయని ఊహల హాయిని గొలిపే వసంత గానమే హాయి ' .9/1/1960 న విడుదలైన శ్రీవేంకటేశ్వర హత్యంలో 'ఘుమ ఘుమ ఘుం ఘుం వసంత శోభే మధురం. 6/5/1966 న విడుదలన




శ్రీకాకుళాంధ్ర మహావిష్ణువు కథ చిత్రంలో ' వసంతగాలికి '. బంగారు పాప చిత్రంలో ' యవ్వన మధువనిలో '. 29/8/1963 న విడుదలైన పునర్జన్మ చిత్రంలో 'ఎవరివో నీవెవరివో '.4/12/1969 విడుదలైన ఏకవీర చిత్రంలో 'ప్రతి రాత్రి వసంత రాత్రి ' . 15/8/63 లో విడుదలైన బందిపోటు చిత్రంలో 'ఎంత చక్కనిది వసంత వేళ '. 1971లో వచ్చిన ఆనంద నిలయం చిత్రంలో ' పదిమందిలో పాట పాడినా '. 1969 న వచ్చిన భలే అబ్బాయిలు చిత్రంలో ' వసంతాలు పూచేవేళ ' .1969 లో వచ్చిన జరిగిన కథ చిత్రంలో 'భలేమంచిరోజు ' . 9/1/1963 న వచ్చిన శ్రీ కృష్ణార్జున యుద్ధం చిత్రంలో ' మనసు పరిమళించెనే ' . 1976 వచ్చిన జరిగినకథ చిత్రంలో ' తోడుగనీవుంటే ' .1976 లోవచ్చిన ముత్యాల పల్లకి చిత్రంలో ' సన్నాజాజికి గున్నామావికి '. కొండవీటి సింహం లో ' ఈమధుమాసంలో ' .చాణిక్య చంద్రగుప్త లో 'చిరునవ్వుల తొలకరిలో ' . అందమే ఆనందం లో 'మధుమాస వేళలో ' . కనకదుర్గ పూజామహిమ 'వసంతుడే రాడాఏ . అడవిరాముడు లో ' కోకిలమ్మ పెళ్ళికి ' . వసంత సేనలో ' వసంతాలు విరిసేవేళ '. పదహారేళ్ళవయసు లో ' వయసంతా ముడుపుకట్టి '. ఇలా ఎన్నో సుమధుర వసంత గీతాలు మనలను అలరించాయి.

విషాదంలోనూ మన కవులు వసంతాన్నీ చొప్పించారు. 1970 లో వచ్చిన మాయని మమత చిత్రంలో 'రానిక నీకోసం' .' వస్తాడమ్మ నీదైవము ' పాత మల్లేశ్వరి చిత్రం ఆసాంతము ఒక వసంత ఋతువే! ఇలా ఎన్నో వసంత గానాల వానలలో మనమంతా తడిసి మురిసినవారమే!

వసంత ఋతువులో చెట్లు చిగురిస్తాయి. ఉగాది పండగతో ఈ ఋతువు ఆరంభం అవుతుంది. చైత్ర, వైశాఖ మాసంలు. చెట్లు చిగురించి పూవులు పూయు కాలం. ఋతువుల రాణీ వసంతకాలం. వసంత ఋతువు అధికారికంగా మార్చి 1 న ప్రారంభమై మే 31 తో ముగుస్తుంది.

చెట్లపై పసుపు, నారింజ ఎరుపు ఆకులతో వసంత ఋతువు దృశ్యం నేలమీద పడిపోతుంది. రోమన్ శకం తరువాత, ఈ పదాన్ని పాత ఫ్రెంచ్ పదం తరువాత దీనిని అసలు లాటిన్‌కు సాధారణీకరించారు. మధ్యయుగ కాలంలో, 12 వ శతాబ్దం నాటికి దాని వాడకానికి అరుదైన ఉదాహరణలు ఉన్నాయి, కానీ 16 వ శతాబ్దం నాటికి ఇది సాధారణ వాడుకలో ఉంది.



17 వ శతాబ్దంలో, ఉత్తర అమెరికాలోని బ్రిటిష్ కాలనీలకు ఆంగ్ల వలసలు తారాస్థాయికి చేరుకున్నాయి, కొత్త స్థిరనివాసులు ఆంగ్ల భాషను వారితో తీసుకువెళ్లారు. పతనం అనే పదం క్రమంగా బ్రిటన్లో వాడుకలో లేదు, ఇది ఉత్తర అమెరికాలో సర్వసాధారణమైన పదంగా మారింది. ఉత్తర ఇంగ్లాండ్‌లో ఈ సీజన్‌కు ఒకప్పుడు సాధారణ పేరు అయిన బ్యాకెండ్ అనే పేరు నేడు ఎక్కువగా వసంత ఋతువు అనే పేరుతో మార్చబడింది. భారతీయ పురాణాలలో, వసంత ఋతువు సరస్వతి నేర్చుకునే దేవతకి ఇష్టపడే కాలంగా పరిగణించబడుతుంది, దీనిని "వసంత ఋతువు దేవత" (శారద) అని కూడా పిలుస్తారు. ఆసియా ఆధ్యాత్మికతలో, వసంత ఋతువు లోహపు మూలకంతో సంబంధం కలిగి ఉంటుంది, తదనంతరం తెలుపు రంగు, వెస్ట్ తెల్ల పులి మరణం సంతాపంతో సంబంధం కలిగి ఉంటుంది. ఆకురాల్చే చెట్లు దొరికిన చోట ఆకులలో రంగు మార్పు సంభవిస్తున్నప్పటికీ, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో రంగు వసంత ఋతువు ఆకులు గుర్తించబడతాయి

# యువత తెలుసుకో




## మీదైన ముద్ర వేయండి

చాలామంది తల్లిదండ్రులు వారి పిల్లలను పెంచేటప్పుడు వాడిలా చదువు, వీడిలా వుండు, వాళ్ళ పిల్లవాడు ఇలా అయ్యాడు అంటూ ఎంతోమంది ఉదాహరణలు చూపిస్తుంటారు. మరొకళ్ళు గొప్ప అని, వాళ్ళను అనుకరించమని, వాళ్ళని లక్ష్యంగా ఎన్నుకొనమని ఎప్పుడూ చెప్పొద్దు. వాళ్ళని వాళ్ళలా ఎదగనివ్వండి.

మీకు మీరుగా ఎదగటానికి ప్రయత్నించండి. లేని రెక్కలు కట్టుకుని ఎగరాలనుకోకండి. ఎవరో ఏదో సాధించారని, దానికై పాకులాడొద్దు. చాలామంది కుర్రవాళ్ళు వాళ్ళు ఆరాధించే సినిమా హీరోల్లా కావాలని ప్రయత్నిస్తుంటారు. మీరున్న పరిస్థితులు, అవకాశాలు, మీ నేపథ్యం వీటన్నిటిని పరిగణలోకి తీసుకోకుండా చేసే ఏ ప్రయత్నమైనా ఫలించదు.

ఎవరో కొండెక్కారని మీరు ప్రయత్నిస్తే రాళ్ళ దెబ్బలు తప్పవు. కొండెక్కాలనే కోరిక మీలో బలంగా వుంటే ఎక్కే నేర్పును సంపాదించాలి. తగినంత శక్తి సంపాదించాలి. అంతేకాని ఒకరిని చూసి గాభరాపడితే దొర్లిపడటం ఖాయం.

ఎప్పుడూ ఏదన్నా పని చేసేటప్పుడు ఒకరితో పోల్చుకోకండి. మీరు గొప్పగా ఎలా చేయగలుగుతారో వివేకంతో వ్యూహరచన చేయండి. వివేకంతో, నిదానంగా ఆలోచించి వ్యవహరించడంవల్ల మీలో కొత్త శక్తి ఉద్భవిస్తుంది. ఐన్స్టీన్, ఎడిసన్, న్యూటన్ వీరెవ్వరు ఎవరినీ అనుకరించ లేదు. వారిలా ఆలోచించి వారిలానే తమదైన ముద్రను ఈ సమాజం మీద మిగిల్చి వెళ్ళారు కాబట్టే వారు మనకింకా గుర్తున్నారు. లేకపోతే వారిని ఏనాడో మర్చిపోయేవాళ్ళం. మీరు అంతే, ఒకరిని అనుకరిస్తే చరిత్ర మిమ్మల్ని గుర్తు పెట్టుకోదు.

మరొకరు చేరుకున్న స్థానానికి మీరు చేరుకోలేక పోవచ్చు. ఆస్థానం మీకు అవసరం కూడా లేకపోవచ్చు. కాని మీకు మీరుగా ప్రయత్నిస్తే మీ శక్తికి తగ్గ ఎత్తుకు తప్పక చేరుతారు.

ఒకర్ని అనుకరిస్తూ వెళ్తుంటే దానికి అంతెక్కడో కనపడదు. మనకు చాలామంది చాలా రంగాల్లో రోల్మోడల్స్ కనపడతారు. వీరందరిని మీరు అనుకరించలేక నిరాశ చెందుతారు. మీకు మీరే రోల్మోడల్గా గ్రహించినట్లయితే నిరాశకు తావుండదు.

ఈ సృష్టిలో దేనికి ఏది పోటీకాదు, అనుకరణ కాదు. ఒక పువ్వు ఇంకొక పువ్వులా వికసించాలనుకోదు. సృష్టిలోని ప్రతి జీవి తనదైన ముద్ర వేస్తుంది, ప్రతి జీవి ఒక ప్రత్యేకమైన అవసరం కోసమే భగవంతుడు ఈ భూమి మీద సృష్టించాడు. ఏ రెండు జీవులు ఒకే అవసరం కోసం జన్మించవు. కాబట్టి నీ అవసరం కూడా ఈ భూమికి అవసరం, అదేమిటో గుర్తించు, నీ ప్రత్యేకత నిలబెట్టుకో. అనుకరణలు, అడ్డదారులు మీకు గుర్తింపునివ్వవు. ఎప్పుడూ ఇంకొకరి ఆలోచనలు, కోరికలు ప్రకారం నడుచుకుంటే మనకు బదులుగా వారే మిగిలిపోతారు. నిన్ను నువ్వు కోల్పోతున్నప్పుడు, నిన్ను నువ్వు తిరిగి కనుగొనే ప్రయత్నం చెయ్యాలి.

## జోక్స్ & జోక్స్

భార్య ఫోన్ కు అర్ధరాత్రి ఓ మెసేజ్ వచ్చింది.

అది చూసిన భర్త తన భార్యను లేపి నాలుగు తగిలించాడు.

దాంతో భార్య "ఏవండీ ఏమైంది ఎందుకు కొడుతున్నారు" అంది

భర్త : నీకు ఎవరో బ్యూటిఫుల్ అని మెసేజ్ పెట్టారు

భార్య: కోపంతో.. అది బ్యూటిఫుల్ కాదు. బ్యాటరీ ఫుల్

భేతాళ భారతం

# ఊడలమర్రి ఉపన్యాసాలు -1



## బుల్లిపెట్టలో భూతాలు

అలుపెరగని విక్రమార్కుడు, భేతాళుడి కోసం మళ్ళీ మర్రి చెట్టు దగ్గర కొచ్చాడు. విక్రమార్కుడి రాకను గమనించిన భేతాళుడు మర్రి చెట్టు ఊడలు పట్టుకుని ఊగుతూ

“ఏమయ్యా విక్రమార్క నా కోసం ప్రతి సారి ఇంత దూరం రాకపోతే, మీ నగరంలో వున్న ఏదో ఒక భూతాన్ని పట్టుకు పోవచ్చు కదా" నవ్వుతూ అన్నాడు.

" నగరంలో దెయ్యాలా ? " అర్థంకానట్లు మొఖం పెట్టాడు విక్ర మార్కుడు.

"అదే నీతో వచ్చిన తంటా. అన్నీ తెలిసినా ఏమి తెలియనట్టే వుంటావు”

“అదేదో వివరంగా చెప్పరాదు “అంటు బుర్ర గోక్కున్నాడు విక్రమార్కుడు

“అదేనయ్యా మీ దెయ్యాల పెట్టెలో నిత్యం సంచరించే మరుగుజ్జు దెయ్యాల గురించి నేను చెపుతుంది.

“దెయ్యాల పెట్టా? మరుగుజ్జు దెయ్యాలా ?” ఈసారి ఇంకా గట్టిగా జుట్టు పీక్కున్నాడు విక్రమార్కుడు.

"ఆగాగు అంత గట్టిగా పీక్కుంటే, పెట్టుకున్న ఆ విగ్గు కాస్త ఊడి పోగలదు" వారించాడు భేతాళుడు.

“నాది విగని నీకెలా తెలుసు?" మళ్ళీ గోక్కోబోయి.,ఆ ప్రయత్నన్ని విరమించుకున్నాడు. విక్రమార్కుడు.

"ఎన్ని సినిమాలు చూడలేదు.." అదో పెద్ద విషయం కానట్టు నిర్లక్ష్యంగా సమాధాన మిచ్చాడు. భేతాళుడు.

" సరేకాని, ఇంతకీ దెయ్యాల పెట్టె గురించి చెప్పలేదు” విసుక్కున్నాడు విక్రమార్కుడు.

విక్రమార్కుడి పరిస్థితి చూసి జాలివేసి,

‘సరే,సరే అలా నడుచుకుంటూ పోతూ చెప్తు కుందాం “ అంటూ భేతాళుడు విక్రమార్కుడి భుజం మీరు వాలాడు.

మౌనంగా భేతాళుడిని మోస్తూ ముందుకు కదిలాడు విక్రమార్కుడు.

“దెయ్యాల పెట్టె అంటే, మీ మనషుల చేతుల్లో వుంటుంది బుల్లిపెట్టె “భేతాళుడే మాటలకు నవ్వు వచ్చింది విక్రమార్కుడికి,

“ఓ అదా, అది దెయ్యాల పెట్టె , భూతాల పెట్టె కాదు , దాన్ని సెల్ ఫోన్ అంటారు.”

‘ దాని పేరేదైతేనే నేను భూతలపెట్టే అని పిలుస్తాను” ఖరాకండిగా చెప్పాడు భేతాళుడు

‘ఎందుకనీ.. “అయోమయంతో అడిగాడు విక్రమార్కుడు

“ఎందుకా అందులో నిత్యం మహిళలను, ఆడపిల్లలను దుర్భాషలాడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తూ బూతులు మాట్లాడుతూ పేర్లు, పరిచయం లేని, ముఖాలు చూపటం ఇష్టంలేని మృగాళ్లను

# ఊడలమర్రి ఉపన్యాసాలు -1

భూతాలు అనక మరేమంటారు” కాస్త అసహనం ప్రదర్శించాడు. భేతాళుడు

‘ ఓ, సోషల్ మీడియా లో ట్రోల్లింగ్ గురించా నువ్వు అనేది “ అర్థమయిన వాడిలా అన్నాడు విక్రమార్కుడు

‘అ, ట్రోలర్స్ గురించే, అసలు ట్రోల్‘ అంటే’. అర్థం తెలుసా. “అడిగాడు విక్ర మార్కుకి వంక చూస్తూ




తెలియదన్నట్టు మొఖంపెట్టాడు. విక్రమార్కుడు.

“ట్రోల్ అంటే స్నేహ పాత్ర) భూతం లేదాకొంటె చేష్టలు చేసే మరుగుజ్జు దెయ్యాలు అని అర్థం. అదే మా జిని గాడిలాగ మనేదాకా. అయినా మా జిని గాడితో వాళ్లకు పోలికేమిటి. మా జినిగాడికి కోపమొస్తే, తాడో పేడో తెల్చుకునే దాకా వదలడు. వీళ్ళు మాత్రం తమ పేర్లు, ముఖాలు దాచుకుని అమాయకులైన ఆడవాళ్ళను మానసిక క్షోభకు గురి చేస్తుంటారు. వీళ్ళ కన్నా ఆ కొరివిదెయ్యాలే నయం” అంటూ తన కోపాన్ని వెళ్ళగక్కాడు.

‘ఇంతకీ ఏం జరిగింది భేతాళ అంతగా మండిపడు తున్నావు నువ్వే చెప్పావుగా అవన్నీ స్నేహ పాత్ర భూతాలని, మరి దెయ్యాలతో, భూతాలతో స్నేహం చేస్తే, ఆ మాత్రం ఏడిపించవా ఏమిటి”

“పెద్దపెద్ద చదువులు చదివిన వాళ్ళు కూడా, పేర్లు, ముఖాలు లేకుండా సామాజిక మాధ్యమాల్లో స్వైర విహారం చేస్తుంటే , మీ మనుషుల్లో ఇంత మంది కుసంస్కారులు వున్నారా అనిపిస్తుంది”

భేతాళుడు అన్న మాటకు కాస్త సిగ్గేసి, ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా మిగిలిపోయాడు విక్రమార్కుడు

“మెప్పటికీ మొన్న ఒక చదువుకున్న వెధవ , భలేమంచి చౌక బేరము అంటూ, మహిళల ఫోటోలు సుల్లీ డీల్స్ అనే అనువర్తనంలో పెట్టి మహిళలను మానసిక వ్యధకు గురి చేశాడు”

“ఆవెధవని అరెస్టు చేసి నట్టున్నారే?”

“వాడు పోతే ఇంకొకడు వస్తాడు. నిన్న బుల్లీ బాయ్ అనే అనువర్తనంలో ఇంకో సైకో గాడు ఒక వర్గానికి చెందిన మహిళల్ని అమ్మకానికి పెట్టాడు”

“నిజమా...”

“నిజమా ఏమిటి? వీళ్ళసలు మనుషులేనా?”.

“మనుషులే కాక పోతే వీళ్ళకు కులం, మతం అనే జబ్బులు వళ్ళంతా వ్యాపించివున్నాయి”

“అంటే..”

“మీ దెయ్యాలలో దెయ్యాలు, భూతాలు, పిశాచాలు వున్నట్లే, మాలో కూడా అనేక రకాల వర్గాలు, వర్ణాలు, జాతులు వున్నాయి

“అయితే పక్క వాడిని , అమాయకులను ఏడిపించమన్నారా? మాలో ఎన్ని జాతులున్నా ఏనాడు మేం ఇంకొకరి మీద కక్ష సాధించ లేదు “

“ ఏం చేస్తాం మీరు అడవిలో వున్న నాగరికులు, మేం నగరాల్లో

భేతాళ భారతం

# ఊడలమర్రి ఉపన్యాసాలు -1

వున్న ఆటవికులం. ఆటివిక భావజాలం వున్న వాళ్ళ చేతుల్లో అత్యాధునిక సాంకేతికతను పెడితే పర్యవసానాలు ఇలాగే వుంతాయి "

"మరలాంటప్పుడు వీళ్ళను కట్టడి చేయవచ్చు కాదా! "

"చేయొచ్చు, కాని, ఈ నాటి రాజకీయ నాయకుల బలం, బలగం వీళ్ళే .వీళ్ళకు జీతాలిచ్చి మరీ పోషిస్తున్నారు. రాజకీయ ప్రత్యర్థులపై అసత్య ప్రచారాలు, అవమానకరమైన పోస్టులు, కల్పిత కథలు , ఒకటేమిటి వీళ్ళ ఇష్టం. నిన్నటికి నిన్న ఒక పెద్దాయనకు న్యాయస్థానం శిక్ష విధించిందని, మహిళా న్యాయ మూర్తి మీద విరుచుకుపడి అసభ్యకరంగా సామాజిక మాధ్య మాల్లో పోస్టులు పెట్టారు"

"అవునవును నేను విన్నాను. అసలు వీళ్ళకు తల్లి, చెల్లి అనే తేడాలు కూడా లేవు . వాళ్ళకి వాళ్ళకి గోగొడవలుంటే రోడ్డు మీద కొచ్చి కొట్టు కోవాలి కాని, ఇంట్లోని ఆడ వాళ్ళపై అసభ్యకరంగా పోస్టులు పెడుతూ, వాళ్ళని మానసికంగా హింస పెట్టటం ఎంతవరకు న్యాయం"

" న్యాయం మాట దేవుడు ఎరుగు, వీళ్ళు పెట్టేపోస్టులు చూస్తే ఏ మహిళ అయినా ఆత్మహత్య చేసుకోవాల్సిందే. అంత అసభ్యంగా, జుగుప్సాకరంగా మహిళల చిత్రలు మార్ఫింగ్ చేసి అంతర్జాలంలో పెడుతుంటారు.

" మరి మీ ప్రభుత్వాలు ఏమి చేస్తున్నాయి?"

'ఏం చేస్తాయి. ఇటువంటివి పెట్టకూడదని వాటిని నిషేధిస్తే, కోర్టులకెళ్ళి వాక్ స్వాతంత్రానికి విఘాతం కలిగిస్తున్నారని,



చిలకపలుకుల బుల్లి పిట్ట, చెత్త వార్తల మురికి పుస్తకం సంస్థలు నిషేధాన్ని ఎత్తి వేయించాయి. కోర్టులు కూడా తమదాకా వస్తే కాని వీళ్ల గురించి పట్టించుకోవట్లా?"

"మరి దీనికి పరిష్కార మార్గం లేదా "

"ఉంది , ఎందుకు లేదు, ఆదెయ్యల పెట్టెను జనానికి అందుబాటులో లేకుండా చెయ్యటమే"

"అది మీకు సాధ్యం కాదులే రాజా?'

"ఏం ఎందుకని.. "ఉక్రోషం పట్టలేక అన్నాడు విక్ర మార్కుడు.

మద్యపానం, ధూమ పానం ఆరోగ్యానికి హానికరం అని చిన్న చిన్న అక్షరాలతో సిగిరెట్టు పెట్టాలా మీద, మందు సీసాల పైన రాసి అవే సిగిరెట్లు , మద్యాన్ని అమ్ముతారు . ఇది కూడా అలాగే సెల్ఫోన్ అట్టపెట్టల మీద ఎక్కడో ఓ మూల సెల్ఫోన్ వాడకం ప్రమాదకరం అని కనపడి కనపడ నట్టు రాసి యధేచ్చగా అమ్మేస్తుంటారు. మీరు మారరు "అంటూ రివ్వున ఎగిరిపోయాడు భేతళుడు

మనుషు ల నైజాన్ని ఎంత బాగా అర్థంచేసు కున్నాడు" అనుకుంటూ భేతాళుడు వెళ్ళిన వైపే చూస్తూ నిలబడ్డాడు విక్రమార్కుడు.

# మహా కవుల మానస పుత్రులు

## బారిస్టరు పార్వతీశం




మార్సెల్సు నుండి రైలులో పారిస్ చేరుకుంటాడు పార్వతీశం అక్కడి నుండి బోలెనే చేరటానికి వేరే రైలులో ఎక్కి కూర్చుంటాడు. కాని ఎక్కి కూర్చున్నది ఆడవాళ్ళ కంపార్టుమెంటు కాబట్టి అక్కడి వాళ్ళు దిగమన్నా మనవాడు దిగుడు, ఎందుకంటే పార్వతీశానికి ఫ్రెంచి భాష రాదాయె. చివరికి స్టేషనే మాస్టరు వచ్చి పార్వతీశాన్ని దింపి వేరే పెట్టెలోకి ఎక్కించేటప్పటికి తల ప్రాణం తోకకోస్తుంది.

బోలెన్ చేరేటప్పటికి మధ్యాహ్నం అవుతుంది అక్కడ నుండి స్టీమరులో షోక్స్టన్ చేరు కుంటాడు. ఇంగ్లాండు లోఅడుగు పెట్టాడన్న మాట కాని, అతనిలో ఆందోళన మొదలవుతుంది.

ఇంగ్లాండు లో అడుగు పెట్టాడు అన్న మాటే కాని ఎక్కడికి వెళ్ళాలో, ఎటువెళ్లాలో తెలియదు. ఒక్క సారిగా దుఖం ముంచుకొచ్చింది. ఇంతలో కుక్ కంపనీ మనిషి ఎదురు పడటంతో ప్రాణం లేచివచ్చినంత పనైంది. అతని సహాయంతో మరో రైలు ఎక్కి ఇంగ్లాండు చేరుకుంటాడు. అక్కడ ప్లాటఫారం మీద ఎస్కలేటర్ చూసి ఆశ్చర్యపోతాడు. మనుషులు కదలకుండా ముందుకు పోవటం చాలా ఆశ్చర్యం అనిపిస్తుంది.

స్టేషను బయట అందరి సామాన్లు తనిఖీ చేసి పంపుతూన్నారు .పార్వతీశం సామాన్లు వాళ్ళకి చాలా విచిత్రంగా అనిపించటంతో , ఒక్కక్కటి తీసి మెత్త దూరంగా పదేస్తుండటం తో పార్వతీసానికి కోపం వచ్చినా , మిత్రుడి సలహా మేర మిన్నకుండి పోయాడు. కచ్చికలు , తాటాకులు చూసి అనుమానం రావటం తో వాటిని అక్కడే పద వేసి పొమ్మనటంతో తప్పులేదు పార్వతీశానకి .




బయటకొచ్చిన తరువాత కుక్ మనిషి పార్వతీసాన్ని గుర్రపు బండిలో 'ఇండియా హౌస్ ' కి తీసుకెళ్ళి దిగబెడతాడు. అక్కడి వాళ్ళందరూ పార్య తీశాన్ని ఏదో జంతువు చూసినట్ల చూస్తారు. అక్కడి సమూహంలోని ఓ పెద్దమనిషి పార్వతీశాన్ని పలకరించి, వివరాలు తెలుసుకూని అక్కడి వారికి పరిచయం చేస్తాడు .

పార్వతీశం అతని సహాయంలో రెండు రోజుల పాటు నగరంలోని ఎంతలు విశేషాలన్నీ చూస్తాడు. తనతో వచ్చిన మనిషి మీద నమ్మకం రావటంతో తానెందుకు వచ్చింది వివరిస్తాడు. ఇక్కడ పై చదువులు చదవాలంటే ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణులవ్వాలి. ఆ పరీక్ష పాసు అవ్వటానికి ఎవరి దగ్గరన్నా ట్యూషన్ చెప్పించుకోమని సలహా ఇస్తాడు. అతని సలహా మేరకు మరొక రైలు ఎక్కి తను చదవాలి అనుకున్న యూని వర్శిటికి చేరుకుంటాడు. అక్కడ గది అద్దెకు తీసు కోవాలని చూస్తాడు. ఒక వారం రోజుల్లో ఒక గది ఖాళీ అవుతుందని తెలియటంతో, ఆ వారం రోజులు ఎక్కడ వుండాలి అని ఆలోచిస్తుండగా, అక్కడ ఓ భీమవరం రాజుగారు పరిచయమై తన గదిలో వుండమని ఆశ్రయం ఇస్తాడు. తన గురించి చెప్తుతూ తమరది మొగల్తురు అని చెప్పగా, అతను మరింత చేరువవుతాడు.

తనకు ఉండేందుకు ఒక గది చూసి పెట్టమని , తను చదువుకోటానికి కాలేజిలో చేర్చమని ప్రాధేయపడతాడు, రెండురోజులు. కాస్త పడగా ఒకరి ఇంట్లోచిన్న గది దొరుకుతుంది. ఆ ఇంటావిడ భోజనంకుడా సంకురుస్తాను అంటుంది .

మన
కథా
నాయకులు

# మహా కవుల మానస పుత్రులు

ఆ ఇంటావిడ పార్వతీశాని భోజనం ఏర్పాటు చేస్తుంది. అంటే ఈ రోజుల్లోపేయింగ్ గెస్టులాగా అన్నామాట. కాని ఇంటావిడ వంటకాలు నచ్చక పోవటంతో పార్వతీశమే అవిడకు అన్నీ నేర్పిస్తాడు.

ఆ మర్నాడు యూనివర్శిటిని సందర్శించి ఆశ్చర్యానికి లోనవుతాడు. అటువంటి గొప్ప యూనివర్శిటీలో చదవ బోతున్నందుకు లోలోపలే ఆనంద పడతాడు. అక్కడు దగ్గర్లోనే ప్రైవేటు మాస్టారు దగ్గర చేరతాడు. ఆ మాష్టారు ముందు ఆంగ్ల భాష నేర్చుకుంటే వెంటనే పరీక్ష తేలికగా ఉత్తీర్ణులవుతారంటే,ఆ రోజు నుండిఇంగ్లీషు చెప్పించు కోవటం మొదలు పెడతాడు .

రాజుగారి ఇంటి నుండి వచ్చిన ఆవకాయ పచ్చడి సీసాఒకటి పార్వతీ శానికి ఇస్తాడు. ఇన్నాళ్ళు ఉప్పు,కారం లేని చప్పిడి కూడు తిని నాలుక చవి చచ్చి పోయిందని, ఉత్సాహంగా ఆవకాయ పచ్చడితో అప్పూట అన్నం లాగించాలి అని ఇంటా విడకు చెపుతాడు. ఇంటావిడకు కూడా బ్రెడ్డు ముక్కలో ఆవకాయ ముక్క పెట్టి ఇస్తే, అది నోట్ల పెట్టుకున్న ఆవిడకు నాలుక మంటేత్తి , కారం నషాళానికి ఎక్కి మూర్ఛపోయినంత పని చేస్తుంది.

అక్కడి విషయాలన్నీ మరిచిపోయి మళ్ళి చదువు ప్రారంభిద్దాము అనుకునేసరికి యెందుకో మళ్ళి ఇల్లు జ్ఞాపకము వచ్చింది పార్వాతీసానికి. అమ్మ ఎలా వున్నదో, యెంత బెంగపెట్టుకుందో యేమిటో. నాన్న కఠినంగా వున్నా, లోపల ఆయనకీ ఎంతో అభిమానం లేకపోలేదు. కానీ, ఆయన ఎప్పుడూ దానిని పైకి పొక్కనివ్వడు. యిప్పుడు కూడా అమ్మకు ఏవో ఆ మాట, యీ మాట చెప్పి, మరిపించటము బదులు, ఆవిడను కోపపడుతూ, మరింతె బెంగటిల్లేట్లు చేస్తున్నాడేమో? ఏం చేస్తే మటుకు ఏమీ చేయగలను ఇప్పుడు? రాసిన ఉత్తరాలు అందాయో లేదో? అయినా అందకుండా ఏలాగ వుంటాయి? ఇదేమీ మనదేశము గనుకనా? ఉత్తరాలూ, టెలిగ్రాములూ, మనియార్డరులూ, హరించుకుపోవడానికి? నాన్న యెందుకు జవాబు వ్రాయలేదు? నేనిక్కడ వున్ననాళ్ళూ ఆయన దగ్గిరనుండి జవాబు రాదాయేమిటి చెప్మా? రాకపోతే బ్రతకడము ఎలాగ? ఈ చదువుకు సున్నాచుట్టి ఇంటికి పోవలసిన గతి పడుతుందా ఏమిటి భగవంతుడా? అప్పుడెంత హాస్యాస్పదముగా వుంటుంది బ్రతుకు? పోనీ ఒక టెలిగ్రాము యిస్తేనో? దానికి బో లుడంత అవుతుంది గదా? యిక నేమి చెయ్యడం అని పుస్తకము చేతితో పట్టుకొని ఆలోచిస్తూ కూర్చున్నాడు పార్వాతీసం . ఎంత సేపు అలా కూర్చున్నాడో తెలియదుగాని తలుపు కొట్టిన చప్పుడై ఉలికిపడి, నెమ్మదిగా తలుపు తీసుకుని దొరసాని లోపలకు వచ్చింది. మళ్ళీ ఏమీ వచ్చిందా ఈవిడకు? అనుకుంటూంటే "మీకు ఉత్తరము వచ్చిందండీ సేమ్ గారూ!" అని "అందించి చక్కాపోయింది.

పార్వాతీశం పేరు నూరు తిరగక అక్కడి వాళ్ళందరూ మనవిని సేం అని పిలవటం అలవాటు చేసుకుంటారు.

(ఇంకా ఉంది )

టెక్నాలజీ

# కృత్రిమ మేధా ఉపకరణాలు -2

## సింథీషియా

పి. దేవకాంత్

synthesia

## నిమిషాల్లో తెలుగులో ఆకర్షణీయమైన వీడియోలను సృష్టించండి


'సింథీషియా' అనేది కృత్రిమ మేధ ఆధారిత మీడియా ఉత్పత్తి వేదిక. దీని ద్వారా కొత్త కొత్త వీడియోలను మనం అందించవచ్చు. ముఖ్యంగా కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులకు అవగాహన, శిక్షణ వంటి కార్యక్రమాలకు, తమ ఉత్పత్తుల ప్రచారానికి, ప్రదర్శనకు సంబంధిత చాట్ బోటల అభివృద్ధికి దీనిని ఉపయోగిస్తారు. మనకు సాధారణంగా వనరులు లేని సందర్భాల్లో వీడియోను ఉపయోగించడానికి సింథీషియా అనుమతిస్తుంది. సింథీషియా ఉపయోగించడానికి సూటిగా ఉంటుంది. కెమెరాలు మరియు మైక్రోఫోన్ల వంటి అదనపు పెరిఫెరల్స్ అవసరం లేదు. ప్రతిదీ ఆప్టిమైజ్ చేయబడింది, కాబట్టి మీరు పదుల సంఖ్యలో గందరగోళ సెట్టింగ్‌లను నిర్ణయించాల్సిన అవసరం లేదు.

ఎందుకు సింథీషియా?

ప్రేక్షకులకు సరిపోయే తెలుగు వాయిస్ స్టైల్‌లను ఎంచుకుని ,కేవలం నిమిషాల్లో తెలుగు వాయిస్‌ఓవర్‌లతో వచనాన్ని వీడియోగా మార్చటం ,మగ మరియు ఆడ AI వాయిస్‌లు అందుబాటులో ఉన్న వాటి సహాయంతో సహజంగా ధ్వనించే స్వరాలు తెలుగు వచనం నుండి సృష్టించబడతాయి .స్క్రిప్ట్‌లో తెలుగు భాష ఉచ్చారణను సర్దుబాటు చేసుకోవచ్చు .

'సింథీషియా' అల్గోరిథమ్లు, ఒక వ్యక్తి ఉచ్చారణను, కదలికలను, ముఖకవళికలను, హావభావాలను అర్థం చేసుకుని అనుకరిస్తాయి. దీని ద్వారా వాఖ్యాల నుండి ఉచ్చారణను రూపోందించవచ్చు.ముందుగా రికార్డు చేసుకున్న వీడియోల ధ్యారా మనకు కావలసిన అంశాలకు సంబంధించిన కొత్త వాటిని రూపోందించవచ్చు. కొత్త కొత్త రూపాలను రూపొందించి వ్యాఖ్యానాలను, వీటిద్వారా ఉచ్చారణ కింద మార్చవచ్చు. 60 భాషలలోని వ్యాఖ్యానాలను ఇది అర్థం చేసుకోగలదు.

'సింథీషియా' మత్తయాస్ నిస్నెర్, వార్డ్స్ ఆగాపె లు రుపొందించిన డీప్ లెర్నింగ్ నిర్మాణాలను ఉపయోగించు



టెక్నాలజీ

# సింథీషియా

కుంటుంది. 2018 లో మొట్టమొదట ఈ సాఫ్ట్ వేరు, " క్లిక్ " అనే బి.బి.సి ప్రోగ్రామ కోసం వినియోగించారు.

2021 లో అంతర్జాతీయ ఫుట్ బాల్ ఆటగాడు మెస్సీ సందేశాలను ప్రచారం చెయ్యటానికి సిన్తేషియాను వినియోగించారు. వినియోగదారుల వ్యక్తిగత సందేశాంకు అనుగుణంగా మెస్సీ సందేశాలను కృత్తిమంగా రూపొందించి ప్రచారం చేశారు. దీనికి కేన్స్ లయన్ అవార్డు కూడా దక్కింది

కేవలం సాధారణ టెక్స్ట్ నుండి 15 నిమిషాలలో వీడియోలను రూపొందించవచ్చు. నిజమైన రూపాలనుకు టెక్స్ట్ నుండి ఉద్భవించిన ఉచ్చారణను అనుసంధానించి, నిజంగా ఆ వ్యక్తే మాట్లాడుతున్నాడా అన్నట్టు వుండే వీడియోలను రూపొందించవచ్చు.

దీని ద్వారా విద్యా సంబంధిత వీడియోలను రూపొందించవచ్చు. అతి తక్కువ ఖర్చుతో వీడియో పాఠాలను రూపొందించవచ్చు. ఎన్నికల ప్రచారాలకు నాయకుల సందేశాలను, పుట్టిన రోజు, పెళ్ళిరోజు శుభాకాంక్షలు, వ్యక్తిగత వీడియోలను రూపొందించటానికి వీలౌతుంది.

ముందుగా మన విడియోలను లేదా చిత్రాలను సింతేషియా లో సేవ్ చెయ్యాలి. అతరువాత ఏ సందేశాలు లేదా సమాచారాన్నయితే ఉచ్చరించాలో దాన్ని టైపు చేసినట్లైయితే, ఆ ఉచ్చారణకు అనుగుణంగా ముఖకవళికలను, హావ భావాలను మర్చి మన వీడియోలను వానికి అనుసంధా నిస్తుంది.

విద్యా సంస్థాలకు 2 లేదా 3 భాషలలో విద్యా సామగ్రిని ఉత్పత్తి చేయాలి. నాణ్యతపై రాజీ పడకుండా – సమయాన్ని మరియు డబ్బును ఆదా చేయడం ద్వారా రెండు భాషల్లోనూ అధిక నాణ్యత గల కంటెంట్‌ను రూపొందించడంలో సింథీసియా సహాయపడుతుంది

## జోక్స్ & జోక్స్

లెక్కలతో పిచ్చెక్కి.. ఫ్రస్ట్రేషన్ లో ఒక విద్యార్థి.. క్లాస్ లో టీచర్ ని అడిగాడు..

"సర్.. సున్నా (0) ని కనుక్కున్నది ఆర్యభట్టు .ఆర్యభట్టు పుట్టినది . లియుగంలో.. అయితే అంతకన్నా చాలా ముందే.. రావణుడి 10. తలలు. 100 మంది కౌరవులు కౌంట్ ఎలా చేశారు..


టీచర్ వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని.. సమాధానం వెదికే పనిలో పడ్డాడు..

★★



**కార్టూన్స్**

# నవ్వండి ప్లీజ్ !


















# వైరల్





దేశ ఐటీ రాజధాని బెంగళూరులో ట్రాఫిక్ ఏ రేంజ్‌లో ఉంటాయి అనేది వర్ణించడం చాలా కష్టమే. ఎందుకంటే ఇంటి నుంచి బయటికి కాలు పెట్టిన వ్యక్తి గమ్యస్థానానికి చేరాలంటే గంటల తరబడి ఆ ట్రాఫిక్‌లోనే ప్రయాణించాల్సి ఉంటుంది. ఇక సోషల్ మీడియాలో అయితే బెంగళూరు ట్రాఫిక్ గురించి ట్రోల్స్, మీమ్స్ ఎన్నో వచ్చాయి. తాజాగా ఓ మహిళ చేసిన పనికి మరోసారి బెంగళురు ట్రాఫిక్ వార్తల్లోకి ఎక్కింది. ఆఫీస్ నుంచి ఇంటికి వెళ్తున్న ఓ మహిళ.. బెంగళూరు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. ఏం చేయాలో తెలియక గంటల తరబడి ఆ క్యాబ్‌లో కూర్చోలేక తన వద్ద ఉన్న కూరగాయలను ఆ కారులోనే కట్ చేసింది.ప్రియ అనే మహిళ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయినా తన సమయాన్ని ఏ మాత్రం వేస్ట్ చేయకుండా కూరగాయలు తరిగింది. ఈ విషయాన్ని తన ట్విటర్ ఖాతాలో ఉంచింది. దాంతో పాటు ఆమె కట్ చేసిన కూరగాయలకు సంబంధించిన ఫోటోను కూడా ఆ ట్వీట్‌లో ఉంచింది. సమయాన్ని వృథా చేసుకోకుండా.. ఏదైనా పనిని చేసుకోవచ్చు అంటూ క్యాప్షన్ కూడా పెట్టింది. ఈ ట్వీట్‌తో ట్విటర్‌లో నెటిజన్లు రకరకాలుగా కామెంట్లు చేస్తున్నారు. ఒకవేళ హైడ్రోపోనిక్స్ ఫామ్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో మొక్కలను తీసుకుని బెంగళూరు నగరంలో వెళ్తే.. ట్రాఫిక్‌ను దాటి గమ్యస్థానానికి చేరుకునే లోపే అవి పెరిగిపోతాయేమో అంటూ ఒకరు సరదాగా రిప్లై ఇచ్చారు. ఈ ట్వీట్‌ను తన మేనేజర్‌కు పంపుతానని మరో నెటిజన్ కామెంట్ చేశారు. ఈ ఆలోచన ఏదో బాగుందే.. ఇకపై ట్రాఫిక్‌లో చిక్కుకుపోయినపుడు చేయాల్సిన పనులు ఏవైనా ఉంటే వాటిని వాయిదా వేసుకునే అవసరం ఉండదు అని పోస్టు చేశారు.

అయితే గతంలో కూడా బెంగళూరు ట్రాఫిక్‌కు సంబంధించి ఎంతో మంది ట్వీట్లు, పోస్టులు పెట్టారు. మరికొంతమంది ఆ పరిస్థితిని తెలియజేసే సంఘటనలు చాలా వెలుగులోకి వచ్చాయి. బైక్‌పైనే ఓ వ్యక్తి ల్యాప్‌టాప్‌లో వర్క్ చేసుకోవడం.. ఓ బస్సు డ్రైవర్ ఏకంగా టిఫిన్ బాక్స్ ఓపెన్ చేసి అన్నం తినడం.. ఇలా రకరకాల ఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. దీంతో బెంగళూరు ట్రాఫిక్ ఏ విధంగా ఉంటుందన్నది ప్రపంచం మొత్తం తెలిసింది. మరోవైపు.. బెంగళూరు ట్రాఫిక్‌కు సంబంధించి ఓ సంస్థ సర్వే చేసి రిపోర్ట్‌ను విడుదల చేసింది. ట్రాఫిక్‌లో చిక్కుకుపోవడం, సిగ్నల్ వద్ద ఆగడం కారణంగా సమయం, పెట్రోల్, డీజిల్ వేస్ట్ కావడంతో బెంగళూరు నగరానికి ప్రతీ సంవత్సరానికి దాదాపు రూ.20 వేల కోట్ల నష్టం వస్తోందని ఆ సంస్థ తన సర్వేలో ఆశ్చర్యకరమైన విషయాలను వెల్లడించింది.

# జీవన చిత్రాలు

## గుడికి వెళ్లలేని మహిళలు గర్భగుడిలోకి..

తొలిసారి ముగ్గురు బ్రాహ్మణేతర మహిళలు అర్చకత్వం కోర్సును పూర్తి చేసి మహిళా పూజారులు అయ్యేందుకు అర్హత సాధించారు.తమిళనాడు చరిత్రలో మహిళలు అర్చకత్వం కోర్సును పూర్తి చేయడం ఇదే మొదటిసారి.2021లో ఏర్పాటైన డీఎంకే ప్రభుత్వం, అన్ని కులాలకు చెందిన వారు పూజారులు అయ్యేలా కొత్త పథకాన్ని వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పింది.అందులో భాగంగా, విద్యార్థులు నిరుడు తమిళనాడులోని "అర్చకార్ అండ్ ఒధువర్"( అర్చకత్వం ) శిక్షణ కేంద్రాల్లో నమోదు చేసుకుని, అభ్యాసం పూర్తి చేశారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన 98 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. వారిలో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. త్రిచి (తిరుచ్చి) లోని శ్రీరంగంలో ఉన్న అర్చక పాఠశాలలో వైష్ణవ సంప్రదాయంలో ఆ ముగ్గురూ కోర్సు పూర్తి చేశారు.

తమిళనాడులో శిక్షణ పొందిన తొలి మహిళా పూజారులు వీరు. అర్చకత్వ కోర్సును పూర్తి చేసి జూనియర్ వైష్ణవ పూజారులుగా



అర్హత సాధించి, క్షేత్రస్థాయిలో శిక్షణకు సిద్ధమైయ్యారు ఈ ముగ్గురు మహిళా పూజారులు .వాళ్ళే రమ్య , కృష్ణవేణి , రంజిత .

కడలూర్ జిల్లా ఫెతక్కుడికి చెందిన 23 ఏళ్ల రమ్య మ్యాథ్స్ సబ్జెక్ట్‌తో బీఎస్సీ పూర్తి చేశారు . ''ఏదైనా పనిని పనిని మొదటిసారి ప్రారంభించినప్పుడు సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఆ కారణంతో మేం దేన్నీ వదులుకోలేం'' అంటూ తమ అనుభవాలను పంచుకున్నారు..''దేవుడిపై భక్తి ఎప్పుడూ ఉంటుంది. అయితే, కాలేజీలో చదువుతున్నప్పుడు నా స్నేహితురాలు కృష్ణవేణి ద్వారా ఈ కోర్సు విషయం తెలిసింది. నేను వెంటనే ఇంట్లో చెప్పాను. ఇంట్లో వాళ్లు కూడా ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు'' అని రమ్య తెలిపారు.

రమ్య కాలేజీ స్నేహితురాలు కృష్ణవేణి కూడా అర్చక పాఠశాలలో జూనియర్ వైష్ణవ పూజారిగా శిక్షణ పొందారు.

''మా కుటుంబంలో మా నాన్న, మా తాతయ్య స్థానికంగా ఉన్న ఆలయాల్లో పూజలు చేసేవారు. వాళ్లు పెద్దగా చదువుకోలేదు. అందుకే బాగా చదువుకుని పూజారిగా గర్భగుడిలో అడుగుపెట్టాలని అనుకున్నా'' అని కృష్ణవేణి వివరించారు.

మొదట్లో కాస్త ఇబ్బంది పడ్డానని, తర్వాత అలవాటైపోయిందని ఆమె చెప్పారు.''ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకూ తరగతులు జరిగేవి. కాలేజీ చదువు పూర్తయ్యి ఈ కోర్సులో చేరిన మొదట్లో కాస్త ఇబ్బంది పడ్డాను. కానీ, అక్కడి ఉపాధ్యాయులు,

తోటి విద్యార్థుల ప్రోత్సాహంతో నెమ్మదిగా అలవాటుపడ్డాను. ఇప్పుడు పూర్తిస్థాయిలో పూజారి అయినందుకు గర్వపడుతున్నా'' అని కృష్ణవేణి చెప్పారు. కడలూర్‌లోని ఫెతుక్కుడికి చెందిన ఆమె క్షేత్రస్థాయి శిక్షణకు సిద్ధమవుతున్నారు.ఆమెకు తల్లిదండ్రులు, బంధువుల నుంచి మద్దతు లభించినప్పటికీ, ఆమె ప్రయత్నాలను కొందరు వ్యతిరేకించారు.

''ఏదో ఒకటి మాట్లాడేవారిని మనం ఆపలేం. మొదట్లో నేరుగానే తమ అసహనం ప్రదర్శించేవారు. కానీ, ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని నాకు తొలిసారి తెలిసింది. అయితే, వీటన్నింటినీ సులువుగా అధిగమించేందుకు అర్చక పాఠశాల ఉపాధ్యాయులు సహకరించారు'' అని రమ్య చెప్పారు.

మహిళలు పూజారులు కావాలని అర్చక పాఠశాల ఉపాధ్యాయులు ప్రోత్సహించారని రమ్య చెప్పారు. ''మాతో కలిసి చదువుకున్న విద్యార్థులు ఎవరూ కూడా భయపడింది లేదు. మమ్మల్ని తోటివిద్యార్థుల్లా చూసేవారు. అదే ధైర్యాన్నిచ్చింది'' అని రమ్య అన్నారు.బాగా వెనకబడిన తరగతి (ఎంబీసీ)కి చెందిన రమ్య తల్లిదండ్రులు రోజువారీ కూలీలు. శిక్షణ పూర్తయ్యాక వారికి ప్రభుత్వ ధర్మాదాయ శాఖలో ఉద్యోగాలు వస్తే బయటి సమాజం నుంచి వచ్చే విమర్శలకు సమాధానం ఇచ్చినట్టవుతుందని ఆమె అన్నారు.

''మేం గర్భగుడిలోకి వెళ్తున్నందుకు గర్వంగా ఉంది. కేవలం ఉద్యోగం, ఆర్థిక ప్రయోజనం కోసమే ఈ శిక్షణ పూర్తి చేయలేదు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్తే మంచిది. ఆలయాల్లో అందరికీ అవకాశం కల్పించడం సమాజంపై మంచి ప్రభావం చూపుతుంది'' అని ఆమె అన్నారు.

రంజిత పన్నెండో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. ప్రభుత్వ కళాశాలలో డబ్ల్యూఐఎస్‌సీఓఎం (బ్యాచిలర్ ఆఫ్ విజువల్ కమ్యూనికేషన్) పూర్తి చేసి ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేశారు.

''అక్కడ పనిచేస్తున్నప్పుడు ఏ కులానికి చెందినవారైనా పూజారి కావొచ్చని విన్నా. ముఖ్యంగా మహిళలు. వెంటనే అర్చక పాఠశాలలో చేరా. ఒక సంవత్సరం శిక్షణలో చాలా నేర్చుకున్నా. ఇప్పుడు నేను సర్టిఫికెట్ కూడా తీసుకున్నా'' అని రంజిత తన పూజారి ప్రయాణం గురించి చెప్పారు.

క్షేత్రస్థాయి శిక్షణ పూర్తయ్యాక, తంజావూర్ పెరియాకోయిల్ (ఆలయం)లో ఉద్యోగం ఇవ్వాలని అభ్యర్థించినట్లు రంజిత చెప్పారు. ''నేను ఏడాదిగా చదువుకున్నవి అక్కడ ఉపయోగపడతాయి'' అని ఆమె అన్నారు.

''అందరికీ ఆలయ ప్రవేశం లేని పరిస్థితి నుంచి, ఇప్పుడు అందరూ ఆలయంలోకి ప్రవేశించడమే కాదు.. మహిళలతో సహా జ్ఞానం కలిగిన అందరికీ పూజారులు అయ్యే అవకాశం వచ్చింది. దీనిని సద్వినియోగం చేసుకోవాలి'' అని రంజిత అన్నారు.రంజిత ఎస్సీ కులానికి చెందిన వారు. తమ కుటుంబంలో మొదటి పట్టభద్రురాలు తన కూతురేనని ఆమె తల్లి ఉమ చెప్పారు. తన కూతురు అర్చకత్వం కోర్సులో ఉత్తీర్ణత సాధించడం చాలా సంతోషంగా ఉందని ఆమె తండ్రి నటరాజ్ అన్నారు. ''గుడిలో అడుగుపెట్టలేని పరిస్థితుల నుంచి 'నిమ్న జాతి'కి చెందిన ఓ వ్యక్తి పూజారి కావడం సంతోషం. పెద్ద ఆలయంలో ఉద్యోగం దొరికితే ఆమె కోరిక నెరవేరుతుంది'' అని నటరాజ్ అన్నారు.

నిజమైన ప్రజాస్వామ్యం అంటే ఇదే కదా ?

SUMATHI TV Channel
సుమతి

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# జీవన్నాటకం

కథ

**ములుగు లక్ష్మీ మైథిలి**

నగరంలోనే ఎంతో పేరు పొందింది "మమతా వృద్ధుల ఆశ్రమం" పేరుకు తగ్గట్టే అక్కడ చేరిన ముదిమి వయసులో ఉన్న స్త్రీలను, పురుషులను ఎంతో ప్రేమగా చూసుకుంటూ, ఆప్యాయత తో వేళకు భోజనం పెడుతూ... ఏదైనా అనారోగ్యం కలిగినప్పుడు సొంతవారిలా సేవలు చేయటం, దగ్గరుండి హాస్పిటల్ కి తీసికొని వెళ్ళి చూపించటం, డాక్టర్ ఇచ్చే మందులు సమయానికి ఇవ్వటం, బలవర్ధకమైన ఆహారం అందించటం లాంటి ఎన్నో మంచి పనులు చేస్తూ ఉంటారు.

ఆ ఆశ్రమానికి కొత్త గా వచ్చిన పార్వతమ్మ కు ఆ ఆశ్రమంలో ఉండే వారంతా కొద్ది రోజుల లోనే మంచి స్నేహితులు అయ్యారు.

తాను ఆశ్రమంలోకి ఏ పరిస్థితుల్లో వచ్చిందో వివరంగా చెపుతున్న పార్వతమ్మ మాటలు విని అందరూ బాధ పడ్డారు. వారు కూడా తమ జీవితం లో ఎదుర్కొన్న సంఘటనలను చెపుతున్నపుడు , పార్వతమ్మ కూడా ఎంతో వ్యధ చెందింది.

ఒక రోజు అందరూ భోజనాలు చేస్తుండగా... ఒక పది హేడేళ్ల అబ్బాయి వచ్చాడు. అతను నేరుగా అన్నం తింటున్న... పార్వతమ్మ దగ్గరకు వచ్చి, "నానమ్మా...! నాకు హాలిడేస్ ఇచ్చారు. హాలిడేస్ అయిపోయేదాక

నీ దగ్గరే గడుపుదామని వచ్చాను " చెప్పాడు.

"అదేంట్రా! శలవులిస్తే అమ్మా నాన్నల దగ్గరకు వెళ్ళకుండా నా దగ్గర కి వచ్చావు...వస్తే వచ్చావు

కానీ అన్నం తిని ఇంటికి వెళ్ళు" అంటూ అక్కడ వడ్డిస్తున్న వ్యక్తి తో "బాబు..! వీడు నా మనవడు, వీడికి కూడా అన్నం పెట్టు " అని చెపుతూ, తన పక్కనే కూర్చోమని మనవడికి చెప్పింది.

"నానమ్మా..! నేను భోజనం చేసే వచ్చాను. నువు తినేసేయ్" అంటూ తన కాలేజీ లో జరిగే విషయాలు చెపుతుండగానే, పార్వతమ్మ భోజనం చేసి చేతులు కడుక్కొని వచ్చింది.

ఇద్దరూ హాల్లో కి వచ్చి కూర్చోగానే, మిగతా పెద్దవారు కూడా, ఆ అబ్బాయి పక్కనే చేరారు.

"చూడండి... వీడు నా మనవడు... పేరు ప్రదీప్, నన్ను చూసి వెళ్ళటానికి వచ్చాడు" అని చెప్పగానే ప్రదీప్ అక్కడున్న వారికి నమస్కారం చేసాడు. తర్వాత పార్వతమ్మ వైపు తిరిగి..."నానమ్మా..! నిన్ను ఈ ఆశ్రమం లో చేర్పించటం నాకు నచ్చలేదు. ఇంటికి పోదాం పద. నేను నాన్న తో మాట్లాడుతాను" అని చెపుతున్న ప్రదీప్ కి ...పార్వతమ్మ ఏదోచెప్పేలోగా, "ఒక్క క్షణం నానమ్మ..! నేను ఇప్పుడే వస్తాను చిన్న పని ఉంది" అంటూ, తన మొబైల్ లో ఒక నెంబర్ కి ఫోన్ చేసి మాట్లాడాడు ప్రదీప్.


★★★★

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# జీవన్నాటకం

ఆశ్రమం లోని హాల్లో సుమారు గా వందమంది కూర్చొనేలా కుర్చీలు ఏర్పాటు చేశారు. వేదికపై "మమతా వృద్ధుల ఆశ్రమం వార్షికోత్సవం" అని రాసి ఉన్న పెద్ద బ్యానర్ కట్టి ఉంది. వేదిక కింద ముందు ఉన్న రెండు వరుసలలో ఆశ్రమంలోని పెద్దవారిని కూర్చోబెట్టారు. తర్వాత వరుసల్లో అక్కడ ఉన్న వృద్ధుల కొడుకులు, కోడళ్ళు, కూతుళ్ళు, అల్లుళ్ళు, వారి పిల్లలు అందరూ వచ్చారు.

పార్వతమ్మ కొడుకు గిరి... ఆమె దగ్గర కి వచ్చి "అమ్మా..! ఎలా ఉన్నావు. ప్రదీప్ ఈరోజు ఇక్కడ ఏదో ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేస్తే వచ్చాము. నిన్ను చూసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇవిగో ఈ పండ్లు తీసుకో" అంటూ తాను తెచ్చిన పండ్ల సంచిని తల్లి చేతిలో పెట్టాడు.



"బాగున్నా నాయనా, నువ్వు, కోడలు ఎలా ఉన్నారు కోడలికి నా మీద కోపం పోలేదా? నాతో మాట్లాడకుండా దూరంగా ఉంది" అని కొడుకు తలపై చేయి వేసి నిమురుతూ ఉండగానే.. ప్రదీప్ వేదిక మీద ఉన్న మైక్ అందుకుని..

"ఈ రోజు ఇక్కడికి వచ్చిన పెద్దలందరికీ నమస్కారాలు. మీరందరూ మీ సీట్లో నిశ్శబ్దంగా కూర్చుంటే కార్యక్రమంలో భాగంగా ఒక 'ప్రాణదానం' నాటకం ప్రారంభం అవుతుంది." అని చెప్పగానే పార్వతమ్మ కొడుకు "మళ్లీ మాట్లాడతా అమ్మా , నాటకం

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# జీవన్నాటకం

అయ్యాక" అంటూ వెనక్కి వెళ్ళి తన భార్య పక్కన కూచున్నాడు.

నాటకం మొదలైంది. వేదిక మీద ఒక పెద్దావిడ మంచం మీద కూర్చుని ఉంటుంది.

"అమ్మా...! ఆఫీస్ కి వెళ్లి వస్తాను" అంటూ తల్లి పాదాలకు నమస్కరిస్తున్న భర్త పాత్ర పోషించే అబ్బాయి తో "ఏమండీ..ఆవిడ కాళ్ళకు మొక్కక పోతే మీరు ఆఫీస్ కి కదలరా ఏంటి..!" కోడలు పాత్ర లో ఉన్న అమ్మాయి భర్తను కసురుకుంటుంది.

"అమ్మే అందరికీ మొదటి దేవత ,అమ్మ పాదాలకు నమస్కరిస్తే,సకల దేవతలకు నమస్కరించినట్లే తెలుసా!" అంటూ కొడుకు పాత్రలో నటించే అబ్బాయి చెపుతాడు.

"చాలా రోజుల నుంచి చూస్తున్నాను. ఎంతసేపు అమ్మ అమ్మ, ఈ ముసలి దానికి సేవలు చేయలేక ఛస్తున్నా. ఓల్డేజ్ హోం లో చేర్చమంటే చేర్చరు. ఈ ఇంట్లో ఉంటే మీ అమ్మ అయినా ఉండాలి, లేదా నేనైనా ఉండాలి. ఆమెను ఎలాగూ మీరు పంపరు. అందుకే నేనే మాపుట్టింటికి పోతాను." అంటూ లోపలికి వెళ్ళి సూట్ కేస్ తో వస్తుంది కోడలు పాత్ర వేసిన అమ్మాయి.

"నాకు అమ్మ కావాలి, నువ్వూ కావాలి. అమ్మ మీద ప్రేమ చూపించటం తప్పు ఎలా అవుతుంది. ఇంత చిన్న విషయానికి గొడవ పడి వెళ్లి పోవద్దు ప్లీజ్ నా మాట విను" అని చెపుతున్నా కూడా వెళుతున్న కోడలిని చూస్తూ..."నాయనా...! నా మూలంగా మీకు తగువులొద్దు. భవిష్య త్తులో కలిసి బతకాల్సిన వారు మీరు. ఈరోజో, రేపో పోయే నా కోసం మీరు విడిపోవటం నాకు ఇష్టం లేదు. నీకు ఏమాత్రం నా మీద ప్రేమ, గౌరవం ఉంటే నన్ను ఆశ్రమం లో చేర్చు" అని కొడుకును ప్రాధేయపడుతుంది తల్లి పాత్రలో ఉన్న అమ్మాయి.

"అమ్మా..! ఒక్క క్షణం ఆగు." అంటూ... భార్య తో "ఇదిగో ఒక ముఖ్యమైన విషయం చెపుతాను. అది వినిన తరువాత కూడా అమ్మను ఆశ్రమం లో చేర్చమంటే చేరుస్తాను" అని చెప్పబోతుండగా, "వద్దు నాయనా" అని తల్లి వారిస్తున్నా వినకుండా భార్య తో "నాన్న చిన్నప్పుడే చనిపోతే ఎంతో కష్టపడి నన్ను పెంచి ఇంత వాణ్ణి చేసింది.అలాంటి దేవత అమ్మ. నీకు అనారోగ్యం కలిగినప్పుడు హాస్పిటల్ లో పగలు రాత్రి నీకు సేవలు చేసింది మా అమ్మ, నీకు కిడ్నీలు ఫెయిల్ అయితే, తన కిడ్నీ నీకు ఇచ్చి ప్రాణ దానం చేసిన దేవతను ఇంట్లోంచి పొమ్మంటున్నావు. ఇపుడు అమ్మ కి ఆరోగ్యం బాగోలేదు. ఎలా వదిలి పెట్టమంటావు" అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకుంటాడు కొడుకు పాత్ర లో ఉన్న అబ్బాయి.

భర్త చెప్పేది విని నిర్ఘాంత పోయిన కోడలు అత్తమ్మ కాళ్ళ మీద పడి" నన్ను క్షమించండి అత్తయ్య, మిమ్మల్ని ఎన్నో మాటలు అన్నాను. అయినా నాకు ప్రాణం పోసిన దేవత మీరు ఎక్కడికి వెళ్ళొద్దు ఇక్కడే మాతో పాటు ఉండండి" అంటూ ఏడ్వడంతో నాటకం ముగుస్తుంది.

నాటకం చూస్తున్న అందరూ కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్వతమ్మ కొడుకు ముఖానికి చేతులు అడ్డం పెట్టుకొని బాధ పడుతున్నాడు.

నాటకం ముగియటంతో ప్రదీప్ మళ్లీ పోడియం వద్దకు చేరుకుని మైక్ అందుకుని "మీరు ఇప్పటిదాకా చూసిన నాటకంలో పాత్రలు వేసిన వారు నా స్నేహితులు. వారికి ధన్యవాదాలు తెలుపుతు న్నాను. ఇది యదార్ధ గాధ. కోడలికి కిడ్నీఇచ్చింది ఎవరో కాదు...మా నానమ్మ పార్వతమ్మ" అని చెప్పాడు ప్రదీప్.

హాల్లో అంతా ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది. అందరూ ఆశ్చర్యంగానూ, బాధగానూ పార్వతమ్మ ను చూసారు.

ప్రదీప్ మాటలు వింటున్న పార్వతమ్మ కు తన పాదాల మీద

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

చల్లగా తగలటంతో ఏమైందోనని చూడగా తన పాదాలు పట్టుకుని ఏడుస్తున్న కోడలిని గమనించింది.

"అత్తయ్యా..! నన్ను క్షమించండి. మీరు నాకు ప్రాణమిచ్చిన దేవత. మిమ్మల్ని ఎన్ని మాటలు అన్నా, నన్ను ఒక్క మాట అనేవారు కాదు. మీ మంచితనం అర్థం చేసుకోలేక పోయాను. మీ కొడుకు... మీరు ఇక్కడికి వచ్చినప్పటినుంచి అన్నం, నిద్ర మానేసి మీ కోసం దిగులుపడుతున్నారు. ఇంటికి వెళ్దాం రండి అత్తయ్య" అని చెపుతున్న కోడలి చూసి సంతోషపడింది పార్వతమ్మ.

అక్కడ ఉన్న వారంతా

"ఇంటికి వెళ్ళు పార్వతమ్మా. ఇలాగే మా పిల్లలకు మార్పు వస్తే... ఇక వృద్ధాశ్రమాలే ఉండవు. ఈ జీవితమే ఒక నాటకరంగం. ఇందులో మనమంతా పాత్రధారులమే. మేము అప్పుడప్పుడు ఫోన్ చేస్తుంటాము. మొత్తానికి మిమ్మల్ని కలిపిన నీ మనవడు ప్రదీప్ కి మా ఆశీస్సులు" అంటూ ఆనందంగా చెపుతున్న వారికి వీడ్కోలు చెప్పి, కొడుకు, కోడలు, మనవడితో సంతోషంగా బయలుదేరింది పార్వతమ్మ.

★★★

## కొంతయిన సమాజం పట్ల బాధ్యత ఉండాలి

సినీ తారలు కూల్ డ్రింకులు ,ఫెయిర్నెస్ క్రీంలు, సబ్బుల ప్రకటనల్లో నటించడం మనం చూస్తూనే ఉన్నాం. సినీతరాల చేత ప్రకటనలు ఇప్పిస్తే ఆ వస్తువులు బాగా అమ్ముడవుతాయి అని వ్యాపార వర్గాలు భావిస్తూ ఉంటాయి . వారి ఆలోచనలను నిజం చేస్తూ సిని అభిమానులు గుడ్డిగా ఆ ప్రకటనలు నమ్మి ఆ వస్తువులను కొనుగూలు చేస్తూ ఉంటారు . ఇది ఇఇనాడు వచ్చింది కాదు. దాదాపు సినిమా లు ప్రారంభం అయినప్పటి నుండి ఈ తతంగం జరుగుతూనే ఉంది .

అటువంటి ప్రకటనల్లో నటించి కొంత మంది నటి నటులు ఇబ్బంది పడిన సందర్భాలు లేకపోలేదు .మలయాళీ నటుడు మమ్ముట్టి కుడా అటువంటి ఇబ్బందులే పడుతున్నారు ఇప్పుడు . ఒక ఫెయిర్నెస్ సబ్బుకు ప్రచారకర్తగా మమ్ముట్టి వ్యవహరించారు. ఆ ప్రకటన చూసిన వ్యక్తి దానిని ఏడాదిగా వాడుతున్నాడు. ఇంతకాలమైనా ప్రకటనలో చూపించినట్లు చర్మం రంగు మారకపోవడంతో వినియోగదారులు కోర్టును ఆశ్రయించి సబ్బు కంపెనీ, దానికి ప్రచారం చేసిన మమ్ముట్టిపై కేసు పెట్టాడు. ఇందుకు సంబంధించి మంగళవారం కోర్టులో వాదోపవాదాలు జరిగాయి. వృత్తిలో భాగంగా మాత్రమే ఇటువంటి ప్రకటనల్లో నటించారని మమ్ముట్టి తరుపు న్యాయవాది తెలిపారు. నిజానికి ప్రజల్లో కుడా కాస్తంత చైతన్యం వచ్చి ఇటువంటి కేసులుపెడితే కొంత వరకైనా సినీతారలు తమ బాధ్యత తెలుసుకుని, డబ్బు అడ్డమయిన ప్రకటనల్లో నటించకుండా ఉంటారు.

ఏ సబ్బులో , కూల్ డ్రింకులో అయితే పరవాలేదు , కాని రాను ఆన్లైన్ గేమ్ లకు కుడా సినీ హీరోలు ప్రచారం చేస్తుండటంతో చాల మంది యువత తమ జేబులు గుల్ల చేసుకుంటున్నారు . ఇటువంటి యువతను పేద త్రోవ పట్టించే ప్రకటనలు ఇచ్చే ముందు కస్తంతయిన సినీ తారలు బాధ్యతతో వ్యవహరించాలి . సమాజానికి కీడు చేసే ప్రకటనల్లో నటించటం మానుకోవాలి. అటువంటి బాధ్యత కలిగిన నటుల్లో అమితాబచ్చన్ ముందుంటారు.

క్రైం
సీరియల్

# డెత్ మెసేజ్



క్రైం
సీరియల్



కొండగుంట వెంకటేష్.

పగలు వాతావరణం మామూలుగానే ఉంది. సాయంత్రం మాత్రం మారిపోయింది. ఆకాశంలో కారుమబ్బులు కమ్ముకున్నాయి. వెలుతురు తగ్గిపోయింది. గాలి చల్లగా వీచసాగింది. చూస్తుంటే ఏ క్షణంలో అయిన వర్షం వచ్చేలా ఉంది. అప్పుడే ప్రభ ఆఫీసునుంచి వచ్చింది. స్కూటర్ పార్క్ చేసి ఇంట్లోకి వెళ్ళింది. ఇంతలో సన్నగా వర్షం మొదలైంది. తలుపులు గడియపెట్టి లోపలికి వెళ్ళింది. రిఫ్రెష్ అయి కాఫీ చేసుకుంది. తాగుతూ టీవి అన్ చేసింది. వార్తలు వస్తున్నాయి.

బయట వర్షం పెద్దదయింది. మెరుపులతో ఆకాశం ప్రకాశవంతమవుతోంది. అప్పుడప్పుడు పిడుగులు పడుతున్నాయి. ఆమె లేవబోతుంటే అప్పుడు తలుపుమీద చప్పుడయింది.

కాఫీ కప్పు టీపాయ్ మీద పెట్టి వెళ్ళి తలుపు తెరిచింది. బయట ఒక యువకుడు కనిపించాడు. అతని బట్టలు పూర్తిగా తడిసిపోయాయి. జుట్టు మీద నుంచి నీటిబొట్లు నేలమీద పడుతున్నాయి.

"సారీ మేడం. వర్షం పెద్దదయింది. పూర్తిగా తడిసిపోయాను. ఈ పరిస్థితిలో బైక్ డ్రైవ్ చెయ్యలేను. ఇంకా నేను చాల దూరం వెళ్ళాలి. మీకు అభ్యంతరం లేకపోతే మీ ఇంట్లో కొంచంసేపు కూర్చుంటాను. వర్షం తగ్గినవెంటనే వెళ్ళిపోతాను"అన్నాడు.

ప్రభ ఏం మాట్లాడలేదు. సందిగ్ధంగా చూసింది.

ఆమె ఏం ఆలోచిస్తుందో అతనికి అర్ధమైంది.

"దయచేసి అపార్ధం చేసుకోకండి. నా వల్ల మీకు ఏ హాని జరగదు. వర్షం తగ్గేంతవరకు ఉంటాను. ప్లీజ్ "అన్నాడు బ్రతిమాలుతున్న ధోరణిలో.

ప్రభ తేరుకుని "లోపలికి రండి"అని పక్కకు జరిగింది.

అతను మెల్లగా లోపలికి వచ్చాడు.

"ఉండండి. తుడుచుకోవటానికి తువ్వాలు తీసుకువస్తాను"అని లోపలికి వెళ్ళింది.

ఆమె ఇచ్చిన తువ్వాలు తీసుకున్నాడు అతను. తల శుభ్రంగా తుడుచుకున్నాడు. కాని వేసుకున్న బట్టలు మాత్రం తడిసిముద్దగా ఉన్నాయి.

"నా దగ్గర మగవాళ్ళ దుస్తులు లేవు. ఒక లుంగి మాత్రం ఉంది. అది మా నాన్నగారిది. మరిచిపోయి వెళ్ళారు"అని లుంగీ తెచ్చి ఇచ్చింది.

తరువాత ప్రభ కిచెన్ లోకి వెళ్ళింది.

వేడి కాఫీ తీసుకువచ్చి టీపాయ్ మీద పెట్టింది.

"కాఫీ తాగండి"అంది.

అతను ప్యాంటు షర్ట్ విప్పేశాడు. లుంగి కట్టుకున్నాడు. పైన బనియన్ ఉంది.

"కూర్చుని తాగండి"అని

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

## జరిగిన కథ

పోలీసు డిపార్ట్మెంటు లో పనిచేసిన సుయోధనరావు ను ఎవరో అనుసరిస్తూ ఉంటారు .అవినాష్, కుసమలు ఒకరిని ఒకరు ఇష్టపడతారు. సుయోధనరావును వెంటాడుతున్న వ్యక్తే అవినాష్ ని కుడా అనుసరిస్తూ ఉంటాడు. సుయోధన రావ్, ఒక కుటుంబాని అన్యాయం చెయ్యటంతో అ కుటుంబంలోనివాళ్లుఆత్మహత్యచేసుకుంటారు.అకుటుంబంలోనివారసుడు అతని మీద పగబడతాడు.కుసుమకు అతడు ఫోన్ చేసి బెదిరిస్తుంటాడు .

## ఇక చదవండి

ఎదురుగా కూర్చుంది.

అతను కూర్చున్నాడు. కాని ఆమె వైపు చూడటం లేదు. పైకి చూస్తూ కాఫీ తాగుతున్నాడు. దాని వల్ల అతన్ని పరీక్షగా చూసే అవకాశం ప్రభకు కలిగింది.

“ఒడ్డు పొడుగుతో మంచి జుట్టుతో హీ మ్యాన్ లా ఉన్నాడు. పైగా మంచి తెలుసు. అచ్చంగాబాలివుడ్ హీరోలాఉన్నాడు. చూడగానే అతని మీద ప్రభకు సదభిప్రాయం కలిగింది. దాంతో భయం పోయింది.

“మీ పేరు”ఏదో మాట్లాడాలి కనుక అడిగింది.

“నా పేరు రవి. ఒక పెద్ద ప్రైవేట్ కంపెనిలో అసిస్టెంట్ ఫైనాన్షియల్ మేనేజర్ గా పనిచేస్తున్నాను. ఆఫీసునుంచి వస్తుంటే మద్యలో వర్షం పట్టుకుంది. అందుకే మీకు ఇబ్బంది కలిగించవలసివచ్చింది”అన్నాడు.

“ఇందులో ఇబ్బంది ఏం లేదు. ఈ ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాను. నాకు పెద్దగా స్నేహితులు అంటు ఎవరు లేరు. అందుకే కొంచం భయపడ్డాను”అంది.

“మీ గురించి చెప్పలేదు”అన్నాడు రవి.

“నా పేరు ప్రభ. మీలాగే ఒక కంపెనిలో కాస్ట్ అకౌటెంట్ గా పనిచేస్తున్నాను”అంది.

“మన ఇద్దరి ఉద్యోగాలు దాదాపు ఒకటే అన్నమాట”అన్నాడు.

ప్రభ నవ్వింది.

ఇద్దరు తమ ఉద్యోగాల గురించి మాట్లాడుకున్నారు. క్రమంగా వర్షం తగ్గింది.

రవి లేచి కిటికి లోంచి చూశాడు. ఆకాశం అప్పుడే వెలసినట్టుగా ఉంది. వర్షం పూర్తిగా తగ్గలేదు. చిన్నచిన్న చినుకులు మాత్రం పడుతున్నాయి.

“వర్షం తగ్గింది. నేను బయలుదేరుతాను”అని లేచాడు. అటుతిరిగి బట్టలు మార్చుకున్నాడు. ప్యాంటు షర్ట్ పెద్దగా అరలేదు. పచ్చిగానే ఉన్నాయి. వాటినే వేసుకున్నాడు. లుంగిని నీట్ గా మడతపెట్టి టీపాయ్ మీద పెట్టాడు.

“వస్తాను ప్రభగారు. మీ కాఫీ చాల ద్యాంక్స్. కాఫీ చాల బాగుంది. కనీసం కాఫీ తాగటానికి అయిన మీ ఇంటికి రావాలనిపిస్తుంది”అన్నాడు చలోక్తిగా.

ఆ మాటలను ప్రభ కూడా సరదాగా తీసుకుంది.

“వస్తాను. మీకు అభ్యంతరం లేకపోతే వీలు చూసుకుని నా ఇంటికి రండి. ఇదిగో నా విజిటింగ్ కార్డ్. వచ్చేముందు కాల్ చెయ్యండి. సమయానికి నేను ఉండాలికదా”అన్నాడు.

“తప్పకుండ”అంది ప్రభ.

మరోసారి బై చెప్పి బయటకు నడిచాడు రవి. బైక్ స్టార్ట్ చేసి కూర్చున్నాడు. హెల్మట్ పెట్టుకుంటు తిరిగి చూశాడు. తలుపు దగ్గర ప్రభ కనిపించింది.

అతను చెయ్యి ఊపి స్టార్ట్ చేశాడు. అప్రయత్నంగా ప్రభ కూడా ఊపింది. తరువాత అతను వేగంగా వెళ్ళిపోయాడు. కనసం ఒక్కసారి కూడా వెనక్కి తిరిగి చూడలేదు. నిరుత్సాహంతో లోపలికి నడిచింది

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

ప్రభ.

XXXX

"ఈ రోజు ఒక పార్టీకి వెళుతున్నాను"అన్నాడు సుయోధనరావు.

"పార్టీనా. ఎవరు ఇస్తున్నారు"అడిగింది భారతి.

"నా కొలిగ్. నాకంటే అతను జూనియర్. మొన్ని రిటైర్ అయ్యాడు. నేను అతనికి మంచి స్నేహితుడిని. అద్దరు చాల చోట్ల కలిసిపనిచేశాం. ఈ రోజు కాల్ చేశాడు. సాయంత్రం పార్టీ ఉందని తప్పకుండ రావాలని చెప్పాడు. కాదనలేకపోయాను. అందుకే వస్తానని చెప్పాను. సాయంత్రం వెళుతున్నాను. భోజనం చెయ్యను. నువ్వు పెందళాడే చెయ్యి. నేను పదకొండులోగా వస్తాను"

"ఇంతకి పార్టీ ఎక్కడ?

"అతని ఫార్మ్ హౌజ్ లో. సిటికి ఇరవైకిలోమీటర్ల దూరంలో ఉంది."

"సొంత ఫార్మ్ హౌజ్ కూడా కట్టుకున్నాడన్నమాట. మనకు మాత్రం ఈ ఇల్లు తప్ప ఇంకేం లేదు"అంది నవ్వుతూ.

ఆ మాటలు అతన్ని దెప్పిపొడుస్తున్నట్టుగా ఉన్నాయి. కాని నిజానికి ఆమెకు ఆ ఉద్దేశం లేదు. భర్త నీతి ఇజాయితి గురించి ఆమెకు బాగా తెలుసు.

"వాడికి నా లాగా కొడుకు లేరు. ఒక్క కూతురు మాత్రం ఉంది. ఆమె కూడా పెళ్ళీడుకు వచ్చింది. సంబంధాలు చూస్తున్నాడు. కూతురు పెళ్ళి అంటే మాటలు కాదు కదా. బోలెడంత ఖర్చు. అందుకే జీతంతో పాటు యడపెడ సంపాదించాడు"అన్నాడు రావు.

తరువాత సుయోధనరావు తన గదిలోకి వెళ్ళాడు. బీరువాలోంచి ఒక ఫైలుతీశాడు. అందులో చాల పోలీసు కేసులు ఉన్నాయి. అవన్ని సుయోధనరావు స్వయంగా పరిశోధించిన కేసులు. ఏం తోచనప్పుడు వాటిని చదువుకుంటాడు అయన.ఇప్పుడు వాటిలో ఒక ముఖ్యమైన కేసు చదవుతున్నాడు.

"ఆ కేసు ఇటివలే జరిగింది. అప్పుడు ఆయన బెంగుళూరులో డియస్ పిగా పనిచేస్తున్నాడు. అదే ఆయన చివరి సంవత్సరం. తరువాత రిటైర్ అవుతాడు. ఆ రోజు ఆయన తన చాంబర్స్ లో కూర్చున్నాడు. అప్పుడే ఆయనకు కాల్ వచ్చింది. చేసింది ఒక అమ్మాయి.

"ఆఫీసర్ మీరు తొందరగా మా ఇంటికి రండి అర్జంట్"అంది.

ఆమెగొంతులో భయం ఆందోళన కొట్టోచ్చినట్టు కనిపించింది.

"మీ పేరు వివరాలు చెప్పండి"అన్నాడు సుయోధనరావు

"నా పేరు ప్రమీల. జయనగర్ లో ఉంటున్నాను. ఇంటి నెంబర్ 15 అని అడ్రస్సు చెప్పింది. దాన్ని ఒక కాగితంలో నోట్ చేసుకున్నాడు.

వెంటనే తన సిబ్బందితో ఆ ఇంటికి చేరుకున్నాడు. జయనగర్ ఒక పాష్ లోకాలిటి. చాలఅందంగా శుభ్రంగా ఉంటుంది.

అందరు లోపలికి వెళ్ళారు. హాలులో కనిపించిన దృశ్యం సుయోధనరావును షాక్ కు గురిచేసింది. నేలమీద ఒక వ్యక్తి పడున్నాడు. అతని మొహంకాలిపోయింది. బాధతో గిలగిలకొట్టుకుంటున్నాడు. అతని పక్కన భార్య ఉంది. ఆమె వెక్కివెక్కి ఏడుస్తోంది.

"మీరేనా కాల్ చేసింది"అడిగాడు సుయోధనరావు.

"అవును ఆఫీసర్"అందామే.

"ఏం జరిగింది."

"ఈయన పేరు సాగర్. నా భర్త. బిజినెస్ చేస్తుంటారు. మా ఆయనకు డాక్టర్ ప్రకాష్ కు చిన్నపాటి యుద్ధం జరిగింది. ఇద్దరు దాదాపు కొట్టుకునే స్థితికి వచ్చారు. ఇంతలో ప్రకాష్ నా

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

భర్తమీద పెట్రోల్ పోశాడు. తరువాత అగ్గిపుల్ల గీసి మొహం మీద పడేశాడు. వెంటనే మా ఆయన మొహం అంటుకుంది. గట్టిగా అరుస్తూ నా భర్త నేలమీద పడిపోయారు. ఈ లోగా ప్రకాష్ పారిపోయాడు. ఇది జరిగింది"అంది.

సుయోధనరావు చుట్టు చూశాడు. ఒక కాళీ సీసా నేలమీద పడుంది. దాని పక్కన అగ్గిపెట్టె కూడా ఉంది. సిబ్బంది సీసాతీసి వాసన చూశాడు. పెట్రోల్ వాసన వేసింది.

"ప్రకాష్ ఎవరు? అడిగాడు సుయోధనరావు.

"మా ఫ్యామిలి డాక్టర్."అంది

ఆ తరువాత తతంగం వేగంగా జరిగింది. గాయపడిన సాగర్ ను హాస్పటల్ కు తీసుకువెళ్ళారు. సాగర్ భార్యను తన చాంబర్స్ కు తీసుకువెళ్ళాడు సుయోధనరావు.

"మీ పేరు?

"మాలతి."

"ప్రకాష్ కు మీ భర్తకు ఎందుకు గొడవజరిగింది." అడిగాడు.

"అది చాల పెద్ద కద సార్"అందమే.

"ఫర్వాలేదు చెప్పండి. ఇది ఒక అటెంప్ట్ మర్డర్ కేసు. అందుకే అన్ని విషయాలు మాకు తెలియాలి. ఏది దాచకండి."అన్నాడు.

"డాక్టర్ ప్రకాష్ మాకు నాలుగు నెలలకు ముందు పరిచయం అయ్యాడు. అప్పుడు నాకు విపరీతమైన నడం నొప్పి ఉండేది. ఎంతో మంది డాక్టర్స్ కు చూపించుకున్నాను. వాళ్ళు ఏవో మందులు ఇచ్చారు. కాని కొంచం కూడా తగ్గలేదు. అప్పుడే నా స్నేహితురాలు ప్రకాష్ గురించి చెప్పింది. మా వారిని నాతో రమ్మన్నాను. ఆయన రాలేదు. నన్ను మాత్రం వెళ్ళమన్నాడు. ఒక రోజు అతని డిస్పెన్సరీకి వెళ్ళాను. "

"నన్ను గంట సేపు పరీక్షచేశాడు. నా గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నాడు. నేను వాడిని మందులు చికిత్స గురించి అడిగాడు. అంతా చెప్పాను. అక్కడే నాతో ఆయన కొన్ని వ్యాయామాలు చేయించాడు. మందులు రాసిఇచ్చాడు. వారం రోజులు వాడమని చెప్పాడు. తరువాత మళ్ళి రమ్మని చెప్పాడు. "

"డాక్టర్ చెప్పినట్టు మందులు వాడాను. కొన్ని తేలికపాటి వ్యాయామాలు చేశాను. చాల రిలీఫ్ కనిపించింది. సగం నొప్పి తగ్గిపోయింది. ఈ విషయం నా భర్తతో చెప్పాను. ఆయన కూడా సంతోషపడ్డాడు. వారంరోజులు తరువాత మళ్ళి డాక్టర్ దగ్గరకు వెళ్ళాను. మళ్ళి అదే ట్రీట్ మెంట్ ఇచ్చాడు. అవే మందులు రాసి ఇచ్చాడు. ఇంకో వారంరోజులు క్రమం తప్పకుండ వాడమని చెప్పాడు."

"అయన చెప్పినట్టు చేశాను. దాదాపు నా సమస్య పూర్తిగా తీరిపోయింది. నాకు చాల సంతోషం వేసింది. ఎవరు నయం చెయ్యలేని బాధను ప్రకాష్ నయం చేశాడు. అందుకే ప్రకాష్ ను భోజనానికి పిలిచాను. మా వారిని అతనికి పరిచయం చేశాను. ఇద్దరుమంచి స్నేహితులైపోయారు. తరుచు ప్రకాష్ మా ఇంటికి వచ్చేవాడు. అందరం సరదాగా కబుర్లు చెప్పుకునేవాళ్ళం."

"ఒక్కొక్కోసారి ప్రకాష్ ఆయన లేనప్పుడు కూడా వచ్చేవాడు. ఈ విషయం మా వారికి తెలిసింది.ఆయనకుఎందుకో అనుమానం వేసింది. నాకు ప్రకాష్ కు సంబంధం ఉందని అనుమానించాడు. అదే విషయం నన్ను అడిగాడు. అలాంటిది ఏం లేదని చెప్పాను. ఒక డాక్టర్ గా అతనంటే చాల గౌరవం అని చెప్పాను. ఆయన నమ్మాడో లేదో తెలియదు. కానిఏం మాట్లాడలేదు. "

"రోజులు గడుస్తున్నాయి. అప్పడప్పుడు ప్రకాష్ మా ఇంటికి వస్తున్నాడు. ఈ విషయం చూచాయిగా మా వారికి తెలుసు. దాంతో ఆయన అనుమానం ఇంకా ఎక్కువైంది. కోపంతో

క్రైం సీరియల్

# డెత్ మెసేజ్

రగిలిపోయాడు. తరుచు కొట్టటం మొదలుపెట్టాడు. ఈ విషయం నేను ప్రకాష్ తో చెప్పాను. బాధపడవద్దని తను వచ్చి నా భర్తకు నచ్చచెప్తానని అన్నాడు. ఒకటి రెండు సార్లు వచ్చాడు. సాగర్ ను కన్విన్స్ చెయ్యటానికి ప్రయత్నించాడు. కాని సాగర్ అతని మాటలు నమ్మలేదు. పైగా ఇష్టంవచ్చినట్టు తిటాడు. దాదాపు కొట్టినంత పనిచేశాడు. నేనే బలవంతంగా ఇద్దరిని విడదీయ్యవలసివచ్చింది."

"ఆ రోజు నాకు సాగర్ కు పెద్ద గొడవఅయింది. ఇద్దరి మధ్య మాటమాట పెరిగింది. నిజానికి ఆయన ప్రవర్తనతో నేను బాగా విసిగిపోయాను. దినదినగండంలా ఉంది నా బతుకు. ఏ సమయంలో ఆయన రియాక్ట్ అవుతాడో తెలియదు. ప్రతి క్షణం భయంతో గడపవలసివచ్చింది. ఆ మానసిక వత్తిడి తట్టుకోలేకపోయాను. దీన్ని శాశ్వతంగా పరిష్కరించుకోవాలని తీర్మానించుకున్నాను. అది నా ఒక్కదాని వల్లకాదు. పక్కన ప్రకాష్ కూడా ఉండాలి. అతనే నా భర్తను సముదాయించాలి. ఆయనలో గూడుకట్టుకున్న అనుమానాన్ని తొలగించాలి. అందుకే ప్రకాష్ కు కాల్ చేసి ఈ రోజు రమ్మని చెప్పాను."

"అనుకున్న సమయానికి వచ్చాడు. నా భర్తను సముదాయించటానికి ప్రయత్నించాడు. తనకు నాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పాడు. కాని సాగర్ అతని మాటలు వినిపించుకోలేదు. కోపంతో ఊగిపోయాడు. నానామాటలు అన్నాడు. ఆ మాటలు నేను నా నోటితో చెప్పలేను.

"కొంచంసేపు ప్రకాష్ ఓపికతో ఉన్నాడు. తరువాత అతనికి కోపం వచ్చింది. గబగబ బయటకు వెళ్ళాడు. తన కారులోంచి పెట్రోల్ సీసా తీసుకువచ్చాడు. అందులో ఉన్న పెట్రోల్ ను నా భర్త మొహం మీద పోశాడు. ఆ టైంలో నేను పక్కనే ఉన్నాను. ఈ పరిణామం నేను ఊహించలేదు. అందుకే షాక్ అయ్యాను. నేను తేరుకునేసరికి అంతా జరిగిపోయింది. ప్రకాష్ నా భర్తమీద పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. బాధతో నా భర్త అరుస్తూ గిలగిలలాడిపోయాడు. నాకేం చెయ్యాలో తోచలేదు. కాలుతున్న మొహం మీద నీళ్ళు పొయ్యలేను. అందుకే ఒక గుడ్డ తెచ్చి ఆయన మొహం మీద వేశాను. తరువాత మీకు కాల్ చేశాను"అని ముగించింది ఆమె.

సుయోధనరావు అంతా నోట్ చేసుకున్నాడు.

ప్రకాష్ డిస్పెన్సరీ ఎక్కడ ఉందో తెలుసుకున్నాడు. ఒక యస్ ఐ ని తీసుకుని అతని హాస్పటల్ కు వెళ్ళాడు. ప్రకాష్ హాస్పటలో లేడు. ఎక్కడికి వెళ్ళాడో ఎవరికి తెలియదు. నర్సు కాని మిగత స్టాఫ్ కూడా ఏం చెప్పలేకపోయారు. అతను పారిపోయాడని సుయోధనరావుకు అర్ధమైంది. వెంటనే అతని ఫోటోను అన్ని పోలీస్ స్టేషన్స్ కు పంపించాడు. సాధ్యమైనంత తొందరగా అతన్ని పట్టుకోమని సూచించాడు. పోలీసులు అతని కోసం వెతకటం మొదలుపెట్టారు.

నాలుగు రోజులు గడిచాయి. ప్రకాష్ ఆచూకి దొరకలేదు. అతని స్నేహితులను పరిచయస్థులను వాకబు చేశారు. చివరకు అతని బందువులు చుట్టాలను కూడా అడిగారు. కాని ఎవరికి ప్రకాష్ గురించి తెలియదు. అతను ఎక్కడికి వెళ్ళాడో ఎవరు చెప్పలేకపోయారు.

సరిగ్గాఆరవరోజు పోలీస్ స్టేషన్ కు కాల్ వచ్చింది. అడవిలో ఒక శవం ఉందని బాగా కాలిపోయిందని ఆ వ్యక్తి చెప్పాడు. ఈ సమాచారాన్ని వెంటనే సుయోధనరావుకు చెప్పారు. ఆయన సిబ్బందిని తీసుకుని స్పాట్ కు వెళ్ళాడు. ఒక చెట్టు దగ్గరకాల్ చేసిన వ్యక్తి ఉన్నాడు.

అతను పోలీసులను కొంచం దూరం తీసుకువెళ్ళాడు. అక్కడ బాగా కాలిపోయిన శవం కనిపించింది. ఆ శవం దగ్గర కాలిపోయిన పర్స్ కనిపించింది. అందులో ప్రకాష్ ఫోటో ఐడింటి

## క్రైం సీరియల్

ఉన్నాయి. చనిపోయింది ప్రకాష్ అని పోలీసులకు అర్థమైంది. వెంటనే శవాన్ని అంబులెన్స్ లో మర్చురికి తరలించారు. జరిగిన విషయం మాలతికి చెప్పారు. ఆమె హుటాహుటిన మర్చురీకి చేరుకుంది.

"ప్రకాష్ శవాన్ని గుర్తుపట్టింది. అతని మోచేతికి ఒక సూర్యుడి పచ్చబొట్టు ఉందని చెప్పింది. డాక్టర్స్ పరీక్షించారు. ఆమె చెప్పింది నిజమే. కుడిచెయ్యి మోచేతి దగ్గర ఒక ఉదయిస్తున్న సూర్యుడి పచ్చబొట్టు కనిపించింది. దాంతో అది ప్రకాష్ శవం అని అందరికి అర్థమైంది.

ప్రకాష్ కన్నవాళ్ళకోసం ప్రయత్నించారు. కాని వాళ్ళు లేరు. పరిశోధనలో ప్రకాష్ ఒక అనాధ అని తెలిసింది. పద్నాలుగు సంవత్సరాలవరకు అతను ఒక అనాధ ఆశ్రమంలో పెరిగాడు. చదువులో చాల చురుకుతనం చూపించాడు. కష్టపడి చదివి స్కాలర్ షిప్ సంపాదించాడు. డాక్టర్ చదువుపూర్తిఅయ్యేంతవరకు అతను స్కాలర్ పిప్ తో గడిపాడు.

ప్రకాష్ చావుతో కేసు ముగిసింది.

సాగర్ హాస్పటల్ లో చికిత్స తీసుకుంటున్నాడు. ఒక రోజు సాగర్ స్నేహితుడు ఒకడు సుయోధనరావును కలుసుకోవటానికి వచ్చాడు.

అతను సాగర్ చాల మంచి స్నేహితులు. చిన్నప్పటినుంచి కలిసి చదువుకున్నారు. పెరిగారు. సాగర్ అలవాట్లు అభిరుచులు అతనికి బాగా తెలుసు. సాగర్ కు జరిగిన దారుణం తెలుసుకుని చూడటానకి హాస్పటల్ కు వెళ్ళాడు. అప్పుడే సాగర్ భోజనం చేస్తున్నాడు. మాలతి అతనికి అన్నం తినిపిస్తుంది.

సాగర్ మొహానికి పూర్తిగా కట్టుకట్టిఉంది. అతను ఒక సెట్ లోపల ఉన్నాడు.

మాములు పలకరింపులు అయ్యాయి. సాగర్ ఆరోగ్యం గురించి తెలుసుకున్నాడు అతను. భోజనం గురించి కూడా తెలుసుకున్నాడు.

"సాగర్ కు బాగా ఇష్టమైన చీకెన్ కూర తినిపిస్తున్నాను"అంది మాలతి.

ఆశ్యర్యంగా చూశాడు అతను. కాని ఏం మాట్లాడలేదు. తిన్నగా సుయోధనరావు దగ్గరకు వచ్చాడు.

"సాగర్ నేను బాల్యస్నేహితులం. వాడి అలవాట్లు అభిరుచులు అన్ని నాకు తెలుసు. చిన్నతనం నుంచి సాగర్ నీచు తినడు. పూర్తిగా వెజిటేరియన్. కాని ఇప్పుడు కోడికూర తింటున్నాడు. ఇది చాల ఆశ్చర్యం కలిగించే విషయం. ఈ యాక్సిడెంట్ జరగటానికి ముందు ఒక సారి అతని ఇంటికి వెళ్ళాను. ఆ రోజు ఇద్దరం కలిసి భోజనం చేశాం. ఆ రోజు భారతి పూర్తిగా వెజిటేరియన్ వంటకాలు వడ్డించింది. ఇద్దరం బాగా భోజనం చేశాం. కాని ఈ రోజు అదే భారతి స్వయంగా నాన్ వెజ్ తినిపిస్తుంది. నాకేం అర్థంకాలేదు. ఏదో అనుమానం కలుగుతుంది. దానికి ప్రత్యేకమైన కారణం ఏం లేదు. అయిన ఊరికేఉండలేకపోయాను. అందుకే మీ దగ్గరకు వచ్చాను."అని ముగించాడు.

సుయోధనరావు ఏం మాట్లాడలేదు. సాగర్ స్నేహితుడు వెళ్ళిపోయిన తరువాత ఆలోచనలో పడ్డాడు.

(ఇంకా ఉంది )

## జోక్స్ &జోక్స్

టీచర్: అరెయ్ చంటి.. శాడిస్ట్ అంటే ఎవరు..

చంటి: మీరే సార్..

టీచర్: ఎందుకలా..?

చంటి: క్లాసులో లేచి ఉన్న అందరినీ వదిలిపెట్టి.. నిద్రపోతున్న నన్నే లేపి అడగాలా ఏంటి?

వినాల్సిన
పాట

# ఆ పాత మధురాలు

## జీవితమే సఫలము...






దీకొండ చంద్రకళ

సంగీతం :ఆదినారాయణరావు
సాహిత్యం: సముద్రాల
పాడిన వాళ్ళు: జిక్కి
దర్శకత్వం :వేదాంతం రాఘవయ్య

జీవితాన్ని ఆనందంగా,
అర్థవంతంగా జీవించాలంటే...?!
బాధలన్నీ మరిచి హాయిలో
ఓలలాడాలంటే...?!
రకరకాల ఒత్తిళ్లతో
సతమతమయ్యే మనసు సాంత్వన
పొందాలంటే...?!

ఇదుగో...ఇలాటి
ఆపాతమధురాలు వింటూ జీవిత
సాఫల్యం పొందాలి!

ఆరు దశాబ్దాల పైగా
తేటతెలుగుదనంతో తెలుగువారి
హృదయాలను అలరిస్తున్న ఆ పాట
గురించి తెలుసుకుందామా మరి!

సముద్రాల సీనియర్ సాహిత్యం
కూర్చగా,
పి.ఆదినారాయణరావు గారి
సంగీత దర్శకత్వంలో గాయని
జిక్కి(పి.జి. కృష్ణవేణి) పాడిన
ఈ పాట 28/4/1955 న
విడుదలైన అనార్కలి విషాదాంత
ప్రేమకథా చిత్రంలోనిది.

100 రోజులు పైగా ఆడిన
చిత్రం.తమిళంలోకి కూడా డబ్
చేయబడింది.ఈ పాటకు మాతృక
1953 లో విడుదలైన అనార్కలి
హిందీ చిత్రం.సి.రామచంద్ర
గారు హిందూస్థానీ భీంప్లాస్
రాగంలో స్వరపరిచారు.పాట
ముందుగా ఆ ఆలాప్ విని
ఆస్వాదించండి...
ఎంత హాయిగా ఉంటుందో!

లత,జిక్కి ఇరువురిదీ విభిన్న
గళ మాధుర్యమైనా, ఎవరికి వారే
సాటి!

మాతృకకు పోలిక ఉన్నా,
నొటేషన్స్(స్వరాలు)లోని
సూక్ష్మవ్యత్యాసాలు అవగాహన
ఉన్నవారే కనిపెట్టగలరు.
అయినా...శిశుర్వేత్తి, పశుర్వేత్తి,వేత్తి
గాన రసం ఫణిహి(ఇక్కడ విసర్గ
ఉండాలి) అన్నారు కదా!
ఆస్వాదించే హృదయముంటే అది
చాలు కదా!

జీవితమే సఫలము
ఈ జీవితమే సఫలము
రాగసుధాభరితము
ప్రేమకథా మధురము

ప్రేమ పల్లవి మొదలైతే జీవితం
మధుర రాగసుధాభరితమేగా మరి!

హాయిగా తీయగా ఆలపించు
పాటలా
వరాల సోయగాల ప్రియుల వలపు
గొలుపు మాటలా
అనారు పూలతోటలా
ఆశ గొలుపు ఆటలా

**వినాల్సిన పాట**

# ఆ పాత మధురాలు




అనారు(దానిమ్మ)పూలతోటలో ముందుగా కథానాయకి నృత్యం చేస్తూ కనిపించే సందర్భాన్ని పాటలో ఎంత చక్కగా అలతి పదాలతో,మాట,తోట,ఆట అంటూ అంత్యప్రాసలతో పొదిగారో చూడండి కవిగారు!

అయితే వరాల సోయగాల ప్రియుల అన్న దగ్గర బహువచనం వచ్చిందంటూ అభ్యంతరం వ్యక్తం చేసారట చిత్రదర్శకులు.ఆ కాలంలో చిన్న విషయాన్ని కూడా ఎంతగా పరిశీలించేవారో,నైతిక విలువలు పాటించేవారో గమనించండి.అందుకే అవి ఆపాతమధుర గీతాలు అయ్యాయి. తరువాత వచ్చే వరించు భాగ్యశాలులా అంటే ప్రేమికులు అని అర్థం చేసుకోవాలని సూచించారుట!

ఈ పాట వింటూ ఉక్కపోతలో కూడా వసంతకాలాన్ని,ఎర్రని ఎండలోనూ ప్రశాంత సంధ్య వేళను అనుభూతించవచ్చు. అదే సంగీతానికున్న మాహత్మ్యం మరి!

వసంత మధుర సీమలా
ప్రశాంత సాంధ్యవేళలా
అంతులేని వింతలా
అనంత ప్రేమలీలలా
వరించు భాగ్యశాలులా
తరించు ప్రేమజీవులా

జీవితమే సఫలము
రాగసుధాభరితమూ
ప్రేమకథా మధురమూ

మధురము అన్నదగ్గరల్లా నటి అంజలి గారి హావభావాల అభినయం చూడండి.ఎంత చక్కగా ఉంటుందో!నేటి హీరోయిన్లు చూసి నేర్చుకోవాలి ఆ సున్నిత భావాభినయాన్ని! హృదయం రాగరంజితమయ్యే ఈ పాట హిందీ మాతృక సాహిత్యం ఇదుగో...

आ आ आ आ

ये ज़िंदगी उसी की है
जो किसी का हो गया प्यार ही में खो गया
ये ज़िंदगी उसी की है
जो किसी का हो गया प्यार ही में खो गया
ये ज़िंदगी उसी की है

ये बहार ये समा कह रहा है प्यार कर
किसी की आरज़ू में अपने दिल को बेक़रार कर
ये बहार ये समा कह रहा है प्यार कर
किसी की आरज़ू में अपने दिल को बेक़रार कर
ज़िंदगी है बेवफ़ा
ज़िंदगी है बेवफ़ा लूट प्यार का मज़ा
ये ज़िंदगी उसी की है
जो किसी का हो गया प्यार ही में खो गया
ये ज़िंदगी उसी की है

धड़क रहा है दिल तो क्या दिल की धड़कनें ना गीन
धड़क रहा है दिल तो क्या दिल की धड़कनें ना गीन
फिर कहां ये फ़ुर्सतें फिर कहाँ ये रात-दिन
आ रही है ये सदा
आ रही है ये सदा मस्तियों में गाए जा

చదవాల్సిన పుస్తకం

# ఎ థౌజండ్ స్ప్లెండిడ్ సన్స్





పద్మావతి రాంభక్త

ఖలెద్ హుస్సేనీ ఆఫ్ఘన్ అమెరికన్ నవలాకారుడు. ఇదివరకు ఆయన నవల "కైట్ రన్నర్" గురించి మాట్లాడుకున్నాం. ఈసారి ఆయన మరొక ప్రసిద్ధ నవల "ఎ థౌజండ్ స్ప్లెండిడ్ సన్స్" గురించి తెలుసుకుందాం. హుస్సేనీ ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్ లో జన్మించి అమెరికాలో స్థిరపడ్డారు. నవల ముందుగా మరియం అనే అమ్మాయి కథతో మొదలవుతుంది. మరియం ఆమె తల్లి నానాతో కలిసి ఒక చిన్న గుడిసె లాంటి ఇంట్లో ఉంటుంది. మరియం ఆమె తల్లికి జలీల్ అనే ఒక ధనవంతుడికి పుట్టిన అక్రమసంతానం.


జలీల్ ముగ్గురు భార్యలతో కలిసి ఒక పెద్ద భవనంలో తన పిల్లాపాపలతో దర్జాగా జీవితం సాగిస్తాడు. అప్పుడప్పుడు బొమ్మలు, మిఠాయిలు పట్టుకుని మరియంను కలవడానికి వచ్చి ఆమెతో ఆడుకుంటాడు. మరియంకు తండ్రి అంటే చాలా ఇష్టం. అతడు వచ్చే రోజు కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తూ ఉంటుంది. నానా మాత్రం అతడిని నమ్మవద్దని హెచ్చరిస్తూ ఉంటుంది. ఒక రోజు మరియం తల్లికి తెలియకుండా తండ్రిని కలవడానికి బయలుదేరుతుంది. ఆ తరువాత ఆమె జీవితం భయంకరమైన మలుపు తిరుగుతుంది. తన తల్లిని కోల్పోయిన బాధలోంచి బయటపడక మునుపే ఒక చెప్పులు అమ్ముకునే వ్యాపారస్తునితో బలవంతంగా వివాహం జరుగుతుంది.

ఆమె కథ ఒకవైపు సాగుతూ ఉంటుంది. మరొకవైపు నవలలో మరొక పాత్రయైన లైలా అనే అమ్మాయి కథ మొదలవుతుంది. లైలా తన తల్లిదండ్రులతో ఆనందంగా జీవిస్తూ ఉంటుంది. బడికి వెళ్ళేడప్పుడు తన స్నేహితురాళ్ళతో ఆడుతూ పాడుతూ పరుగులు తీస్తుంది. లైలా ఉపాధ్యాయుడైన తన తండ్రితో సన్నిహితంగా మెలుగుతుంది. ఆమె తల్లి యుద్ధంలో పోగొట్టుకున్న తన కుమారులను తలచుకుంటూ నిత్యం దుఃఖంలో మునిగి ఉంటుంది. పద్నాలుగేళ్ళ ప్రాయంలో ఉన్న లైలాకు



## చదవాల్సిన పుస్తకం






తారిఖ్ అనే స్నేహితుడు ఉంటాడు. లైలా అతడిపై విపరీతంగా ఇష్టం పెంచుకుంటుంది. కానీ ఆఫ్ఘనిస్తాన్ లో జరిగే సివిల్ వార్ కారణంగా తారిఖ్ కుటుంబం ఊరు విడిచిపోదామనే నిర్ణయం తీసుకుంటుంది. అది లైలాను చాలా బాధిస్తుంది. కొన్నాళ్ళకు లైలా కుటుంబం కూడా యుద్ధం వల్ల కలగబోయే నష్టాలకు భయపడి వలస పోదామని నిశ్చయించుకుంటారు. కానీ హఠాత్తుగా జరిగిన రాకెట్ దాడులలో లైలా తన తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిదవుతుంది. అది ఆమె జీవితంలో ఒక దుఃఖభరితమైన మలుపు.

ఒంటరిగా బ్రతకలేని ఆ చిన్నపిల్లను మరియం భర్త చేరదీస్తాడు. ఆ తరువాత మరియంకు లైలా ఏ పరిస్థితులలో సవతిగా మారిందో తెలుపుతూ నవల సాగిపోతుంది. కాబుల్ లో పెరిగిన తాలిబన్ల బలం సామాన్యులను ఊచకోత కోస్తుంది. ఇక ఆడవారి పట్ల మరింత నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తుంది. ఆడపిల్లలను బడికి వెళ్ళనివ్వకుండా, మహిళలను బయట తిరగడంపై నిషేధం విధిస్తూ చాలా కఠినంగా వ్యవహరిస్తారు తాలిబన్లు.

అటువంటి భయంకరమైన పరిస్థితులతో తిండితిప్పలు లేక, తాగడానికి నీరు లేక జనం చాలా ఇబ్బందులు పడతారు. మరొకవైపు మరియం లైలాలు భర్తతో నరకం చూస్తారు. చివరకు వాళ్ళు ఏ తీరానికి చేరారు అనే ఉత్కంఠతో నవల సాగుతుంది. కొన్ని చోట్ల మనసును మెలిపెట్టే సంఘటనలతో గుండె కరిగి నీరై కనుల వెంట ప్రవహిస్తుంది. రచయిత ఆఫ్ఘనిస్తాన్ వీధి వీధిని కళ్ళకు కడతారు. హుస్సేనీ 2003లో ఆఫ్ఘనిస్తాన్ వెళ్ళినపుడు అక్కడ స్త్రీల వ్యధాభరిత గాధలను, మగవారి చేతిలో వారనుభవించే హింసను, తాలిబన్ల కాఠిన్యమైన నియమనిబంధలను గురించి విని కదిలిపోయి ఇద్దరు స్త్రీల చుట్టూ అల్లిన కథ ఈ నవల.

కథలో మరియం తల్లి నానా కూతురితో "Like a compass needle that points north, a man's accusing finger always finds a woman' అంటుంది.

ఎంత నిజముంది ఈ వాక్యంలో అని ఎవరికైనా అనిపించకమానదు. పురుషుల ఆధిపత్యం గురించి నేటి సమాజం వైపు చూస్తూ తెలియని ఆలోచనలో పడతాం. అలాగే మగపిల్లలను కనడం ఎంతో గొప్ప విషయమని ఈనాడు సైతం సమాజం భావించడం చూస్తుంటాం. ఇక ఆఫ్ఘనిస్తాన్ లాంటి దేశాల గురించి వేరేగా చెప్పడానికేముంటుంది. ఈ నవల ముప్పై ఏళ్ళ ఆఫ్ఘనిస్తాన్ చరిత్రను విప్పి చెబుతుంది. ఈ నవల ప్రతులు ఎన్నో లక్షలు అమ్ముడుపోయి ప్రసిద్ధి చెందింది. "కాలిఫోర్నియా బుక్ అవార్డ్", "బ్రిటిష్ బుక్ అవార్డ్" మొదలైన ఎన్నో అవార్డులు పొందింది ఈ నవల. ఇది అందరూ తప్పక చదవాల్సిన నవల. మన పొరుగు దేశాలలో జరుగుతున్న పరిణామాలను అన్యాయాలను తెలుసుకోవడం మన కనీస బాధ్యత కదా!!

★★★

చూడాల్సిన సినిమా

ఆణిముత్యాలు

# ఎరువాకో సాగారో...

## వహీదా కు

## దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు



ఈదర శ్రీవిద్య



బాలీవుడ్ ప్రముఖ నటి వహీదా రెహమాన్ (85) కు దాదా సాహెబ్ ఫాల్కే జీవితకాల సాఫల్య పురస్కారం వరించిం . ఈ ఏడాది ఈ పురస్కారానికి ఆమె ఎంపికైంది. తెలుగువారిని ముందుగా అలరించి బాలీవుడ్ బాట పట్టి భళా అనిపించిన నాటి మేటి నటి వహీదా రెహ్మాన్.

సినిమా రంగంలో విశేష సేవలకుగాను భారత ప్రభుత్వం ప్రకటించే సర్వోన్నత పురస్కారం. 'దాదాసాహెబ్ ఫాల్కే' 2021 సంవత్సరానికి సుప్రసిద్ధ నటి వహీదా రెహమాన్ (85) ను వరిం చింది. కేంద్ర సమాచార, ప్రసార శాఖా మంత్రి అనురాగ్ ఠాకుర్ మంగళవారం ఈ మేరకు సామా 'జిక మాధ్యమం 'ఎక్స్' ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ వార్త విన్న వెంటనే వహిదా రెహమాన్ 'దేవ్ ఆనంద్ శతజయంతి నాడు ఈ ' అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది. నిజానికి ఈ అవార్డు ఆయనకు అందాలి. నాకు అందింది' అని సంతోషం వ్యక్తం చేశారు.

వహిదా రెహమాన్ కు పదీ పదకొండేళ్లు ఉన్నప్పుడు ఆమె తండ్రి రెహమాన్ కు మునిసిపల్ కమిషనర్గా విశాఖ ట్రాన్స్ఫర్ అయ్యింది. మెడ్రాస్ ప్రెసిడెన్సీ ఉద్యోగి అయిన రెహమాన్ తమిళనాడు, ఆంధ్రాల్లో పని చేసిన దక్కన్ ముస్లిం. ఆమె తల్లిది ఉత్తరాంధ్ర. ఆమె మేనమామ డాక్టర్ ఫిరోజ్ అలీ గంజాంలో పేరు మోసిన దాక్టరు, సామాజిక కార్యకర్త. సినిమా నటిగా అవకాశం పొందే వరకు అంటే తన 17వ ఏట వరకూ వహీదా రెహమాన్ తొలిప్రాయపు రోజులు విశాఖలోనే గడిచాయి. అక్కడి సెయింట్ జోసెఫ్ కాన్వెంట్లో చదువుకుంది. ఆమె జీవితాన్ని మార్చిన ఘటన అక్కడే జరిగింది. అదీ నాటి మద్రాసు ముఖ్యమంత్రి సి. రాజ గోపాలాచారి విశాఖ రావడం. ఆ సందర్భంగా.. వహిదా రెహమాన్ నాట్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది. సి.రాజగోపాలాచారి సమక్షంలో వేదిక మీద వహిదా, అద్భుత మైన నాట్య ప్రదర్శన చేసేసరికి శాస్త్రాలు ఎరిగిన అంతటి రాజగోపాలాచారి కూడా తబ్బిబ్బయ్యి మెచ్చుకున్నాడు. ఆ వార్త మరుసటి రోజు అన్ని ముఖ్యమైన పేపర్లలో మొదటి పేజీల్లో వచ్చింది. వహిదా రెహమాన్ అనే పేరు కళా జగత్తుకు తెలి సింది. సినిమా జగత్తుకు కూడా.

నటరత్న యన్టీఆర్ సోదరుడు యన్. త్రివిక్రమరావు తమ

చూడాల్సిన సినిమా

# ఎరువాకో సాగారో...

ఆణిముత్యాలు

'జయసింహ' చిత్రం కోసం నాయికను అన్వేషిస్తున్నారు. అందులో ప్రధాన నాయికగా అంజలీదేవి నటించగా, హీరో ప్రేయసి పాత్రలో రాజకుమారిగా వహిదా రెహ్మాన్ నటించా రు. ఈ సినిమా షూటింగ్ జరుగుతూ ఉండగానే బి. విఠలా చార్యతన 'కన్యాదానం' చిత్రంలో వహిదాతో ఓ నృత్యగీతం చేయించారు. ఆ విషయం తెలిసిన తాపీ చాణక్య తన 'రోజు లు మారాయి'లో "ఏరువాక సాగారో రన్నో చిన్న న్నా.... పాటలో వహీదా రెహ్మాన్ ను నర్తింప చేశారు. ఈ సినిమాతో పాటు, వహిదా నర్తించిన గీతం విశేషాదరణ చూరగొంది. మరో విశేషమేంటంటే, అంతకు ముందు తెలుగు చిత్రాలు హైదరాబాద్లో వందరోజులు ప్రదర్శితమైనా, ఎవరూ ఇక్కడ శతది.నోత్సవం జరుపలేదు. అలా హైదరాబాద్లో వందరోజుల పండగ చేసుకున్న తొలి తెలుగు చిత్రంగా 'రోజులు మారాయి' నిలిచింది. ఈ వేడుకలోనే వహిదా రెహ్మాన్ ను చూసిన హిందీ దర్శకనిర్మాతనటుడు గురుదత్ ఆమెను తాను నిర్మించిన 'సి.ఐ.డి.' చిత్రం ద్వారా హిందీ చిత్రసీమకు పరిచయం చేశారు. వహీదా రెహ్మాన్ అం దులోనూ సైడ్ రోల్ పోషించారు. అయితే ఆమె ముందుగా యన్టీఆర్ సరసన నటించిన 'జయసింహ' చిత్రం విడుద లై విజయఢంకా మోగించింది. యన్.ఏ.టి. సంస్థలో తొలి సూపర్ హిట్గా నిలిచింది. ఆ తరువాత తెలుగు చిత్రాల్లో ఆమెను నటింప చేయాలని పలువు రు ఆశించినా, హిందీ సిని రంగంలో బిజీగా ఉన్నం దున వీలుపడలేదు. గురు ద త్ తాను తెరకెక్కించిన ప్యా సా, కాగజ్ కే ఫూల్ చిత్రాలలో వహిదాకు మరపురాని పాత్ర లు ఇచ్చారు. గురుదత్, వహి దా నడుమ ప్రేమాయణం సాగింది. అప్పటికే గురుదత్ వివాహితుడు కావడంతో వారి ప్రేమ కాగజ్ కే ఫూల్ సినిమాలో లాగే ముగిసింది. ఇక దేవానంద్ సరసన ఏడు చిత్రాల్లో నటించి అలరించారు వహీదా రెహ్మాన్. వారిద్దరూ నటించిన చిత్రా ల్లో 'గైడ్' క్లాసిక్గా ఈ నాటికీ జేజేలు అందు కుంటోంది. సెప్టెంబర్ 26న దేవానంద్ శతజయంతి కు భారతీయ పూర్తవుతుంది. అదే రోజున వహిదా రెహ్మాన్ సినిమా రంగంలో ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే ఎంపిక కావడం విశేషం. సునీల్ దత్ సరసన వహిదా నటించిన రేష్మా ఔర్ షేరాతో ఆమెకు జాతీయ స్థాయిలో ఉత్తమనటిగా అవార్డు లభించింది. 1972లో ఆమెకు పద్మశ్రీ, 2011లో పద్మభూష జ్ లభించాయి. ఇప్పుడు దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికయ్యారు. వహిదా రెహ్మాన్కు అవార్డు ప్రకటించగానే పలువురు సినీ ప్రముఖులు అభినందించారు. 1974లో నటుడు కమల్ జీత్ (శశి రేఖీ) ని ఆమె వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు – పిల్లలు. కమల్ జీత్ సన్నాఫ్ ఇండియా, షగున్ చిత్రాలలో నటించి మంచి పేరు సంపాదించుకున్నారు .

## వహిదా రెహమాన్ హిట్స్

1. భవరా బడా నాదాన్ హై – సాహిబ్ బీబీ ఔర్ గులామ్

2. జానే క్యా తూనే కహి – ప్యాసా .
3. కహీ దీప్ జలే కహి దిల్ – బీస్ సాల్ బాద్

4. సాంఝు ఢలీ దిల్ కి లగీ – కాలా బజార్

5. ఏ నయన్ డరే డరే – కొహ్రా –

6. గాతా రహే మేరా దిల్ – గైడ్

7. మెహబూబ్ మేరె మెహబూబ్ మేరె – పర్దర్ కె సనమ్

8. తుమ్ పుకార్ లో తుమ్హారా ఇంతెజార్ హై – ఖామోషీ

9. రంగీలారే తేరె రంగ్ మే – ప్రేమ్ పూజారి

10. జాదుగర్ తెరె నైనా మన్ మందిర్ నైనా.

కబుర్లు



# క్రాస్ రోడ్స్ కబుర్లు - 1

## లంకా దహన్

కాస్ రోడ్స్ అంటే నాలుగు రహదారుల కూడలి అని తెలుగులో అర్థం చదవటానికే ఏదోలా వుంది కదా? అదే చౌరస్తా, సిగ్నల్ లైట్స్, జలక్షన్ అది వేరే భాషల చెపితే ఇట్టే బుర్రకెమ్ముతుంది. దీని బట్టే అర్థం చేసుకోవచ్చు మన బుర్రల మీద పరభాష ప్రభావం, సరే విషయానికొస్తే, ఈ క్రాస్ రోడ్లన్ను అడగాలే. కాని ఎన్నో కథలు చెప్తుంది. నిత్యం వచ్చిపోయే వాహనాలతో రద్దీగా వుండే క్రాస్ రోడ్స్ ఏం కథలు చెప్తుతుంది. అనుకుంటున్నారేమో? విశాలేకాన్ని బోల్డన్ని కథలు, ఒకప్పుడు అంత ప్రో ఫిక్కు వుండేది. కాదు, మనుషులింత బిజిగా పరిగెట్టే వాళ్ళు కాదు. ప్రశాంతంగా సాయంత్రాలు క్రాస్ రోడ్స్ దగ్గర కొచ్చి కాసేపు కబుర్లు చెప్పుకుని వెళ్ళే వాళ్ళు అప్పుడు, అక్కడ ఒకటి ఆ రోటి కాట్లు వుండేవి. అక్కడ కూర్చుని ఒన్ సైట్లూ టీ ఆగుతూ వచ్చి పోయే వాళ్ళ వివరాలు కూప్ లాగుతూ కాలక్షేపం చేసే వాళ్ళు.



వున్నారు. ఇదారు ఆ చిన్న విన్న ఉళ్ళకి అనుసంధానంగా ఈ క్రాస్ రోడ్స్ వుండేవి. ఊళ్ళలోకి బస్సులు కానే వెళ్ళేవి. కాని అన్ని బస్సులు క్రాస్ రోడ్స్ దగ్గర ఆగటంతో అక్కడ ఆటలతో, ట్ బయలతో, ఆటలు, సైకిళ్ళు. రిపేరు షాపుల తో కరకరలాడుతూ వుండేవి.

కాలంతో పాటు జనం పెరిగారు క్రాస్ రోడ్డు అనకుండా దగ్గర రద్దీ కూడా పెరిగింది, ఎంతగా అంటే కనీసం ఒక్క నిమిషం అక్కడ ఆగి ఒకరినొకరు పలకరించు

అదివరకు క్రాస్ రోడ్స్ దగ్గర కూర్చుని కబుర్లు. చెప్పుకునే వాళ్ళ సంగతులు వింటూ కాలక్షేపం చేసేవి. ఈ నాలుగు రోడ్లు, ఇప్పుడు ఎవరూ అక్కడ ఆగకుండా. వెళ్ళిపోతుంటే, ఆ నాలుగు రోడ్లు తమలోతామ్ గతాన్ని నెమరేసుకుంటూ కబుర్లాడ్ కుంటు న్నాయి ఆ కబుర్లను అక్షర రూపమే ఈ కథలు.

ఇప్పట్లోలా మల్టి పర్సులు, ఓటిటిరూ అందుబాటు తా వుండేవి కావు. కనీసం సినిమాహా కూడా అందుబాటులో వుండేవి కావు పెద్ద పెట్నల్లో ఒకటో అరో సినిమా హాళ్ళు వుండేవి. పండగలకి పద్యాలకు బిళ్ళ మీద పట్నం వెళ్ళి, ఏడాదికి ఒకటో రెండో : సినిమాలు మాసొచ్చే వాళ్ళ పల్లెటూర్లలో జనం. అప్పుడప్పుడు మాత్రం క్రాస్ రోడ్స్ దగ్గర

దేరా టాకీసులు వెలిసేవి. ఒక రకంగా చెప్పాలంటే 1952 ల మాకు ఇవి, అంటే మూక

# లంకా దహన్

సినిమాల కాలం ఉన్నమాట ఈ తరానికి మార్గీ సినిమాలు అంటే ఏమిటో తెలియవు. మాకీ సినిమాల్లో కేవలం చిత్రం మాత్రమే వుంటుంది కాని మారులు వుండవు. సినిమా జరుగుతున్నంత సేపు పక్కన ఒకతను నిలబడి మైకులో సినిమా తన చెపుతూ వుంటాడు. మన దేశంలో మొట్టమొదటి మారి సినిమా ఆ హరిశ్చంద్ర' దీనిని వారాసాహేబ్ ఫాల్కే నిర్మించాడు. ఇప్పుడు ఆదున పేరు మీద రేంద్ర ప్రభుత్వం అవార్డులు కూడా ఇస్తోంది. ఒక తెలుగులో మొట్టుమొదటి మూడో నీకు ప్రదేజ దీన్ని నిర్మించింది తెలుగు చలన చిత్ర పితామహుడు రఘుపతి వెంకయ్య కుమారుడు. రఘుపతి ప్రకాష్ నిర్మించి దర్శకత్వం వహించాడు



అటువంటి మూకీ సినిమా. 'లంకా దహనే ' గురించి ఈ రోజు మన వథకు మూలం. రామాయణంలోని బావులతో ఝుఘట్టాలను నిలివృత్తంగా తీసుకుని నిర్మించిన మొదటి చిత్రం ఇది. దీనికి నేటి ఆదిపురీషకి వరంకి నాగలోకానికి వున్నంత

ఆడావుంది. ఒకటి వెన్నెలలో అంతగా అభివృద్ధి పెంచని కాలంలో రెండోది దీక్షాలతో విపరీతంగా అభివృద్ధి చెందిన కాలానికి రెండింటిలో ఒకటే లంకా ఉహనంలో రాముడి పాత్రను, నీ తపాళ్ళను అన్నా సబంది అనే నడుడు పోషించాడు. అప్పట్ల మగవాక్షి స్త్రీ పాత్రులు కూడా వేసేవాళ్ళు. లంకాదహనం మొదటి డబుల్ రోల్ సినిమా

అన్నమారు. ఇరురథలోకి వెళ్తాం స

అన్ని ఊళ్ళలోలాగానే, ఆ టరి క్రాస్ రోడ్స్ దగ్గర ఓడీల్లా కూసు వెలసింది. ఆ ఊళ్ళో ఓ మోతుబరి రైతుకు క్రాస్ రోడ్స్ దగ్గర వున్న కాలువ సైమన్న ఓ చిన్న సైజు వంతెన పక్కగా ఓ ఇదార్ధికరాళ్ళు. వున్నాయి.

ఆయన్ని బతిమలాడమని, ఓరాటలేసు. వాళ్ళు అక్కడ జెండా పాతారు. ఎటూ వరికోతలు అయిపోయాయి కాబట్టి ఆయన కూడా వెంటనే ఒప్పు. కున్నాడు, కాస్తో కూస్తో తనకు పేరు వస్తుందని. అంతర్ అందులో ఆడే సినిమా ఏమిటంటే, 'లంకా దహన్' మరి జండా పాతి డేరా వేసినంత మాత్రన అందులో ఏ సినిమా ఆడుతుందో జనానికి తెలియదు కదా? అప్పట్లో ఈ రోజుల్లో లా లా లేవు కదా! అందరుకాని ప్రచారం చేసుకోటానికి అయినా కూడా వాళ్ళు వినూత్నంగా ప్రచారం కొన సాగించే వాళ్ళు. అనుమంతుడి వేషం వేసుకుని ఒకలను ఊరంతా తిరుగుతుంది, అతని వెనకెతి డప్ప చ కొడుతూ పెద్దగా, 'డేరా హాల్లో లంకాదహన్, నేడే చూడండి ' అరుస్తూ అనుసరించేవాడు. హనుమంతుడ్ని చూడగానే డ పిల్లలందరూ వాళ్ళ వెనక పడటంతో గొప్ప కాలాహలంగా వుండి అందరి దృష్టి ఆకర్షించేవాళ్లు.

రోజున ఆడించినట్లు

కబుర్లు

# లంకా దహన్

నాలుగోటలు, ఇదాటలు, పనిపాట్లు దీని వాళ్ళ కోసం తెల్లార గడ్డం ఆటలు వుండేవి కావు. కేవలం రెండాకు లే వుండేవీ దీనికి కారణం సినిమా మూడు గంటలపైనే వుండటం ఒకటైతే పల్లెటూళ్ళలో పగలు అంతా పనుల్లోకి వెళ్ళే వాళ్ళే. పట్నల్లోలా అక్కడ పనిపాట లేని వా ఎవరూ వుండరు. అటక్కెవటానికి. కూడా ఎవరు ఇష్టపడరు. కూలో నాలో వేసుకుని ఆత్మగౌరవం లో బతకాలనుకుంటారు. అందుకని మాములు రోజులో. రాత్రి ఏడు గంటలకు ఒక ఆటో, ఆదివారాలు, శలవరోరాతో ఆరింటి కాటి, తొమ్మిదింటి కాటి చేసేవాళ్లు.

కొద్దిగా దూరంగా వున్న ఊళ్ళో వాళ్ళయితే ఎట్లలుళ్ళు ఇపోయిదనీ, అన్నంమూటలు కట్టుకుని వచ్చేవాళ్లు. డేరా హాల్లో అంతా నేల మీద కూర్చుని చూడాల్సింది, ఇప్పట్లోలా బాల్కనీ, మర్చి అంటూ రకరకాల క్లాసులుండేవి కావు. మూడు గంటల సినిమాలో నాలుగు ఇంటర్వేల్బు వుండేవి. మూడు గంటలు సినిమా ఆడాలంటే నాలుగు ఉబ్బాల రాళ్ళు అవసరమయ్యేవి. రీలు మార్చినప్పుడల్లా ఇంటర్వతి ఇచ్చేవాళ్ళు. తమతో తెచ్చుకున్న అన్నం మూటలు విప్పి అక్కడే హాల్లోనే అందరూ కలసి తినే ఇది సినిమా మొదలయేరుప్పుడు, బెన్నీ (సినిమా గుర్తించి, క్రికెట్ కామెంట్ ) ఆ ప్రతి సన్నివేశాన్ని వివరంగా చెప్పేవాడు ). సినిమాలోని నటీనటులు సంగీతం, దర్శక, నిర్మాతల గురించి ప్రార్ధ్భతం ఇచ్చేవాడు. ఈ లంకాదహనే సినిమా వాళ్ళు చెప్పి' ని హనుమంతుడు రూపం



వేయించి చెప్పింది. వాళ్ళు గా మరికాస్త ఉత్సాహంగా వుంటుందని. కోటి. గెంతులు వేస్తూ ఉ: సినిమాలోని సన్నివేశాలు వివరించి చెప్పువాడు. ఇక లంకా దహనరి సిన్హా అయితే అచ్చు . హనుమంతుడు ఏగిరినట్టు ఎగిరేవాడు.

ఓ నాలుగు రోజులు హాల్లో లంకెవహనీ సినిమా బానే ఉడింది. ఐదో రోజు ఓ పెద్దాయన మెట్టు పారెయ్యటం, మన బెన్ని హనుమాన్ తో క కాల్చి అక్కడే దానిగుడుకోవటం ఒకదాని తరువాత ఇంకొకటి రెప్ప పాటలో జరిగిపోయాయి. తోకను నిప్పు అందుకోవటంలో టెన్షన్ ఏం చెయ్యాలో పాలుపోక కంగారులో అంతా వ పరిగెడుతుంది. జనం పగలబడి నవ్వు తున్నారే కాని ఎవ్వరూ ఆర్పే ప్రయత్నం చెయ్యలేను. ఈ లోపు తోకకి అంటుకున్న నిప్పు, డేరాకి అంటుకోవటంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి అశేబ్బతో జనం కూడా భయపడు ఎటు వెళ్ళు అటు పరిగెత్తారు. కొంతమంది భయంతో అంత చీకట్లోనూ పక్కనే వున్న కాలువలోకి దూకేశారు

దూరం నుంచి డేరా పారు తగలబడటం చేశాసిన ఊళ్ళో వాళ్ళు పరిగెత్తుకుంటూ వచ్చారు కాని, అప్పటికి డేరా ఊరు మొత్తం కాలి బూడిదయ్యింది. ఇప్పట్లోలో అప్పట్లో పైరింజన్లు లేవు, వున్నా ఉపయోగం ఏమి లేదనుకోండి, అది కూడా అంతా కాలి బూడిదయిన తరువాతే వస్తాయి. అవి మొత్తానికి ఆ దోళ నిజంగానే లంకాదహనం ఐడి జరిగిన ఓ ఆర్నెల్ల దాకా ఏ జేరాలు. జరిగింది. ఆ ఊరి మొఖం చూడలేదు.★★★

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!



యలమర్తి అనూరాధ

మరునాడు పిల్ల గ్యాంగ్ అంతా సినిమాకి వెళ్ళారు. ఇల్లంతా నిశబ్దంగా ఉంది. అలాంటి వాతావరణాన్ని ఎపుడూ కోరుకోరు ఆ ఇంట్లో వాళ్ళు. కాత్యాయిని , కరుణమ్మ ఒక గదిలో నిద్రపోతున్నారు.పిల్లలు వస్తే అందరు కలసి తినవచ్చని ఎదురు చూస్తున్నారు మధురిమ ,ధర్మతేజ.వచ్చినా వాళ్ళంతా కేకలు వేస్తారు ఇంతసేపు మా కోసం ఉండాలా అని.మీకు మీ ఆరోగ్యం ముఖ్యం తినేయ్యండి అని అందరూ కలసి గొడవ పెడతారు. అయినా వాళ్ళకలా తినబుద్ధి కాదు,అందుకే ఈ ఎదురు చూపులు.

"ఒక్కసారి ప్రవాహ తల్లితండ్రులతో మాట్లాడాలని ఉంది"అంది మధురిమ భర్తతో.

"నీ పిచ్చి గాని నీ మాటలు ఎవరు వింటారు? ఎవరు చేసిన తప్పులు వాళ్ళకు తెలియకుండా ఉంటాయనుకుంటున్నావా?"

"ఏమో !ఆ పిల్లలో ప్రేమ రాహిత్యం చాలా కనిపిస్తోంది, లేకపోతే మన ఇంటికి అతిధిగా వచ్చి మనం ఎంత చెబుతున్నా వినకుండా మనం తిన్నాక కానీ తిననటం ఏమిటి?"

"ఎవరికయినా చెప్పినా ఎవరూ నమ్మరు ఈ విషయం"

"నిజమే కదా!"

"పోనీలే, మన ఇంటి కన్నా ముఖమాటపడకుండా వస్తోంది"

"ఊరికే రాదుగా,గంపెడు మామిడిపళ్ళు తీసుకు వచ్చింది.వద్దన్నా వినదు. చిన్నపిల్లవు,ఇలాంటివి నీ కెందుకని వచ్చినప్పుడల్లా చెబుతూనే ఉంటాను,విననే వినదు"

"అవును"

ఇంతలో బిలబిల మంటూ అందరూ అక్కడ చేరిపోయారు.

"ఆ సినిమా హాలులో తిండి మనకేం సరిపోదు, తొందరగా రండి.నేను వడ్డించేస్తాను" అంటూ వంటింట్లోకి దూరింది ప్రవాహ.

"అమ్మా! నువ్వు ,నాన్నా భోంచెయ్యలేదా ? చెబితే వినరు కదా !"ప్రేమగానే విసుక్కుంది ధృతి.

అందరి భోజనాలు అయ్యేటప్పటికి పదకొండు అయ్యింది.అపుడు వెళ్ళిపోతానని బయలుదేరింది ప్రవాహ."ప్రొద్దున్న వెళుదువు గాని లే ,ఈ రాత్రిపూట మంచిది కాదు"అంది మధురిమ

" నాకలవాటే అమ్మా!"

" పోనీ వరుణో ,కిరణో వస్తారు తోడుగా" అన్నాడు ధర్మతేజ్.

"వద్దు నాన్నా! అంది నిర్మోహమాటంగా"

"అలాగయితే రేపే వెళ్ళు"

"అమ్మా! పట్టుపట్టమాకండి. పడుకుంటే తొందరగా లేవలేను. ఇంటికెళ్ళి పడిపోతే ఇక నన్ను పట్టించుకునే వాళ్ళే ఉండరు" ఆ మాటల్లో ఎంతో నిర్లిప్తత. మనసు చివుక్కుమనిపించింది మధురిమకు.ఏ బిడ్డ అయినా కన్న బిడ్డేగా.

"బాయ్ ! బాయ్ అందరికీ " అంటూ వెళ్ళిపోయింది ప్రవాహ.

"గాలివానలా వచ్చి వెళ్ళిపోతుంది " అంది ధృతి లోపలికి వెళ్తూ.

అప్పటికే ఒక్కొక్కరు వాళ్ళ వాళ్ళ గదుల్లోకి వెళ్ళిపోతున్నారు.

"పదండి మనమూ పడుకుందాం, మళ్ళీ ఏదో పని ఉన్నట్లు ప్రొద్దున్నే లేచిపోతారు మీరు"

"అలవాటయిపోయిందిగా మధూ. ఆలస్యంగా లేద్దమన్నా మెలుకువ వచ్చేస్తుంది ఎవరో లేపినట్లే.

"అదే మంచిది " అంది మధురిమ గదిలోకి దారి తీస్తూ.

★★★

“మధూ ! మధూ”

“ఏమిటి ? అంటూ వచ్చింది మధురిమ

“ఈ రోజు తోరణ్ ,చిన్మయ లకు వాళ్ళ పిల్లలు షష్ఠిపూర్తి మహోత్సవం చేస్తున్నారట పిలిచాడు”

“అవునా! తప్పకుండా వెళ్దాం”

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

**జరిగిన కథ** ధృతి ఇంజనీరింగ్ కాలేజిలో చేరుతుంది. కాలేజిలో రాగ్గింగ్ గురుంచి ఆందోళన చెందుతుంది .కాలేజిలో తన మొదటి రోజు అనుభవాలాను తన తల్లి, అన్నలతో పంచుకుంటుంది ధృతి. కాలేజిలో ధృతి కి ప్రవాహ పరిచయం అవుతుంది.పక్కింటి ప్రభాకర్ కూతురు సరసు కనిపించకుండా పోతుంది. ధృతి వెతకటానికి బయలుదేరుతుంది .సరసు ఒక ఆటో డ్రైవర్ తొ వెళ్లిందని తెలిసి ప్రభాకర్ దంపతులు బాధపడతారు . తిరిగి వచ్చిన సరసును ఆమె బావ బర్గవ్ కిచ్చి పెల్లిచేస్తారు . ధృతి కి సామ్రాట్ , కృపాల్ , బాంధవ్ స్నేహితులవుతారు .ధృతి , సామ్రాట్ సి .ఆర్ లు గా ఎన్నుకోబడతారు . వారి ఆరుగురి స్నేహం మరింత బలపడుతుంది . కాలేజిలో ఫెస్ట్ జరుగుతుంది . హీరో రాకేశ్ ను గెస్ట్ గా పిలుస్తారు .అందారు ఫెస్టులోఆది పాడి ఆనందంగా గడుపుతారు . పని మనిషి గంగ లంకెబిందలు కోసమో స్వమిజిని ఆశ్రయిస్తుంది **ఇక చదవండి**

" ఆ రోజు తల్లి తండ్రుల నెదిరించి చిన్మయ తోరణ్ ని పెళ్ళి చేసుకుంది. కారు డ్రైవర్ అని అందరూ ఎగతాళి చేసారు. అయినా వాళ్ళిద్దరు ఒకే మాట మీద నిలబడి పెళ్ళి చేసుకున్నారు. చక్కగా పిల్లపాపలతో కళకళలాడుతున్నారు".

"అప్పుడు కారు డ్రైవర్.ఇప్పుడు చిన్మయ ట్రావెల్స్ కి అధిపతి, ఎదిగి చూపించాడు"అంది మురిపెంగ మెచ్చుకుంటూ.

"ఇప్పటి వాళ్ళకు ఆ నిబద్ధత ఎక్కడుంది? ఆకర్షణతో పెళ్ళిళ్ళు చేసుకోవటం ,కష్టాలు కళ్ళముందు కనపడగానే తల్లిదండ్రుల దగ్గరకి వెళ్ళి బ్రతిమాలుకోవడం,మళ్ళీ పెళ్ళికి సిద్ధమవ్వటం. విలువలు రోజురోజుకి దిగజారిపోతున్నాయి"

ఎపుడూ తక్కువ మాట్లాడే భర్త ఈ రోజు అలా మాట్లాడటం కొంత వింతగా , కొంత ముచ్చటగా అనిపించింది మధురిమకు. ఇలా మాట్లాడవచ్చు గా రోజూ అనుకుంది మనసులో.ఎపుడూ తను ఎక్కువ మాట్లాడుతుంది,తను తక్కువ మాట్లాడుతారు.ఈ రోజు తిరగబడింది అని నవ్వుకుంది.

"ఏమిటోయ్! నవ్వుకుంటున్నావ్ ,మాకు చెబితే మేము నవ్వుకుంటాం గా"

" ఈ రోజు అయ్యగారు కుర్రహీరో అయిపోతున్నారనిపించి నవ్వు వచ్చింది".

"ఓ!అదా!"అన్నాడు మాములుగా అయిపోతూ.

"సరే ! తయారవ్వు ,వెళదాం. కాస్త ముందుగా రమ్మని మరీ మరీ చెప్పాడు "

★★★

"స్వప్నప్రియ" కళ్యాణమండపం రంగురంగుల విద్యుద్దీపాలతో కళకళలాడుతోంది.

ఇద్దరు కన్నె పిల్లలు ద్వారం దగ్గరే టేబుల్ వేసుకుని ఒకరు రోజాపువ్వుని ఇస్తుంటే,మరొకరు పన్నీరుని చిలకరిస్తున్నారు.బయట అటు ఇటు పెట్టిన ప్లెక్సీల అందాల గురించి ఆలోచిస్తూనే మధురిమ ఆ ఎర్రగులాబీని అందుకుంది.ఇపుడు అన్నీ ఆర్భాటాలే ! ఎంత ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తే అంత గొప్ప అన్నట్లుంది వ్యవహారం.భోజనాలు కూడా ఎన్ని ఎక్కువ రకాలు పెడితే అంత గొప్ప.తినేవాళ్ళు తక్కువ. పారేసే వాళ్ళు ఎక్కువ. తన ఆలోచనలు ఎక్కడెక్కడికో వెళ్ళిపోతాయి ఎందుకో అనుకునే లోపే "రండి ఆంటీ ! రండి అంకుల్ ! " ఆహ్వానించింది చిరునవ్వుతో చిన్మయ కూతురు " దరహాస ".

"లోపలకి వెళ్ళి కూర్చోండి " అంది మర్యాదగా.

అప్పటికే అక్కడ తోరణ్ ,చిన్మయిలు ఫోటోగ్రాఫర్ చెప్పిన భంగిమలలో ఫోటోలు దిగుతున్నారు.

"ఇది అందరూ రాకముందు చేసుకుంటే బాగుంటుంది" మధురిమ అంతరంగం మళ్ళీ గొణిగింది.

"ఇప్పటి వాళ్ళ పద్ధతులే వేరు. నువ్వు కాసేపు మాట్లాడకు " అని దాన్ని మందలించింది.అది చిన్న బుచ్చుకుని ముడుచుకుని కూర్చుంది.అది ఎంతో సేపు ఉండదు.కాసేపటిలో మరేదో కనిపిస్తుంది.వెంటనే నాగస్వరం విన్న నాగుపాములా లేచి మళ్ళీ తనతో మాట్లాడుతుంది.

ఇద్దరూ వెళ్ళి ఒక చోట కూర్చున్నారు.'

యాంకర్ తన జుట్టును

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

సవరించుకుంటూ వయ్యారంగా స్టేజ్ మీదకు వచ్చింది.ఈ నాటి మన వధూవరులను వేదిక మీదకు ఆహ్వానిద్దాం అంది.అపుడే క్రిందకు వెళ్ళి కూర్చున్న తోరణ్, చిన్మయిలను చూస్తూ అటు పుట్టింటివాళ్ళు ఇటు మెట్టింటి వాళ్ళు నిలబడి వాళ్ళను పైకి తీసుకువచ్చారు.ఆ దృశ్యం అపురూపంగా ఉంది.

ముందుగా కుటుంబ సభ్యులందరూ కలసి వాళ్ళిద్దరి చేత దండలు మార్పించారు.ఆ తర్వాత కేక్ కోయించారు.అప్పుడు మొదలయింది అసలు సందడి.

తోరణ్ చిన్మయికి "ఐ లవ్ యు " చెప్పటం,మోకాళ్ళ మీద కూర్చొని చెప్పటం అన్నది ఒక ఆనవాయితి కదా ! ఆ వయసులో ఆయన కాస్త కష్టపడే ఉంటారు. అయినా నవ్వుతూ ఆమెకు ఎర్రగులాబీ కొమ్మను అందించాడు.చిన్మయి సిగ్గుపడింది పెళ్ళికూతురిలా. ముసిముసి నవ్వుని విసిరింది. అందరూ అది చూసి తప్పట్లు చరిచారు.ఆ తర్వాత పాత సినిమా పాటలుకు వారితో డాన్స్ చేయించారు.అన్నిటికంటే విశేషం తోరణ్ అలనాటి హీరో శోభన్ బాబు లా కోటు వేసుకుని ముఖంమీద రింగ్ త్రిప్పుకోవటం.ఆ రోజు ఆ వేడుకకే హైలేట్.అలా సరదాసరదాగా చాలా సేపు గడిచాక ఇద్దరినీ కూర్చోపెట్టారు.

వచ్చిన వాళ్ళంతా వెళ్ళి బహుమతులను అందించాక భోజనాలకు వెళ్ళమన్నారు. భోజనాలు చేసిన తర్వాత వాళ్ళకు చెప్పి ఇంటికి చేరేటప్పటికి చాలా రాత్రి అయ్యింది.

అప్పుడప్పుడు ఇలా స్నేహితులను ,బంధువులను కలవటం జీవితానికి కొత్త ఉత్సాహాన్ని అందిస్తుంది అనిపిస్తుంది మధురిమకు. అదే ఆలోచిస్తూ కట్టుకున్న పట్టుచీరను తీసేసి మాములు నేత చీర కట్టుకుని పక్క ఎక్కింది. కళ్ళు మూసుకుంది అన్నమాటే గాని కళ్ళకు నిద్ర రావటం లేదు. ఏవేవో ఆలోచనలు.అక్కడ అమ్మాయిలు , అబ్బాయిలు వేసుకున్న దుస్తులు ఆమెను కలవర పెడుతున్నాయి.

అబ్బాయిలు బిచ్చగాళ్ళలా చిరుగులున్న పాంట్లు , అమ్మాయిలు మెడ అంతా కనిపించేలా జాకెట్లు , చేతులదగ్గర పెద్దపెద్ద చిల్లులు. అదేం ఫ్యాషన్ ? నిండుగా కప్పుకోవటం ఎపుడో పోయింది.ఇపుడు ఈ తంతు.

దీనిని మనం మార్చలేమా? పాత పద్ధతులను తీసుకురాలేమా ? కలవర పడుతున్న మనసును తనకు తానే జోకొట్టుకుంది మధురిమ.

★★★

ఫోను అదే పనిగా రింగ్ అవుతూ ఉండటంతో కంగారుగా ఎత్తింది ధృతి. అవతల నుంచి ప్రవాహ. అప్పటిదాకా ఉన్న మత్తు అంతా ఎగిరిపోయింది.

" ఏమిటే?" అంది కంగారుగా.

"అంత కంగారు పడవలసింది ఏమీ లేదులే.కానీ నీకు వెంటనే చెప్పకుండా ఉండలేక ఫోన్ చేశాను"

"ఇంతకీ ఏం జరిగింది?"

"ఈరోజు మన అనన్య నాతో పబ్బుకు వస్తానంది.తీసుకు వెళ్లాను.అక్కడ అది మొదటిసారి బీరు త్రాగింది. ఎందుకే ఈ కొత్త అలవాటు?వద్దు అని నేను చెబుతున్నా త్రాగింది.జస్ట్ రుచి ఎలా ఉంటుందో తెలుసుకోవటానికి అంది.ఇక నేను ఏమీ చేయలేక ఊరుకున్నాను. తర్వాత అనన్య మీద కన్నేసిన కార్తీక్ కూడా పబ్బుకు వచ్చాడు. దానికి మత్తుమందు కలిపిన బీరు తాగించాడని తర్వాత తెలిసింది.నాకు మందు అలవాటు ఉన్నా ఎంత తీసుకున్నా మత్తెక్కదు. దాన్ని ప్లాన్ ప్రకారం వేరే గది లోకి తీసుకెళ్లబోతుంటే ఎదురు తిరిగి వాళ్ళను చడామడా తిట్టి ఇంటికి తీసుకువచ్చేసాను.రేపొద్దున్న వాళ్ళింట్లో నువ్వు దిగబెడతావా?

"అంత ప్రమాదం తప్పిందా?"

"అవునే.లేకపోతే చాలా ఘోరం జరిగిపోయేది.అసలే వాళ్లది మధ్యతరగతి కుటుంబం"

"పోనీలే మంచే జరిగిందిగా. నీ తెలివికి,నీ సాహసానికి,నీ ధైర్యానికి నా జోహార్లు"అంది ధృతి ఆనందంగా.

"అప్పటికప్పుడు ఏదో నాకు తోచినది చేశాను" అన్న ప్రవాహతో

సీరియల్

# పరుగులు తీసే నీ వయసునకు ..!

"అందుకే నేను నిన్ను కూడా కుంగ్ ఫూ నేర్చుకోమని చెప్పింది"

"అవునే.తప్పకుండా నేర్చుకుంటాను.ఈరోజే నిశ్చయించుకున్నాను. సరేనా?గుడ్ నైట్"

"మంచిదే."గుడ్ నైట్"అంది ధృతి.

★★★

"ప్రొద్దున్నే బయలుదేరుతున్నావు ఎక్కడికి?" అడిగింది మధురిమ.

" అమ్మా! అసలు ఏం జరిగింది ఏమిటంటే అంటూ రాత్రి ప్రవాహ చెప్పిన దంతా చెప్పింది తల్లికి.

"ధృతీ! నేను ఎన్నోసార్లు చెప్తూనే ఉన్నాను.ఈ పబ్ లకు వెళ్లడం అవసరమా అని. అమ్మాయిలు అబ్బాయిలు కలిసి తిరగటం వాళ్ళ ఇళ్లకు వెళ్ళటం,ఎక్కడ ఏదైనా జరగొచ్చు. ఏ జ్యూస్ లోనో మత్తుమందు కలిపి ఇచ్చి అత్యాచారం చేయడం,దాన్ని మళ్ళీ వీడియోలు తీసి బ్లాక్మెయిల్ చేయడం అబ్బాయిలకు అలవాటైపోయింది.అమ్మాయిలు తమ జాగ్రత్తలో తాము ఉండాలిగా. ఇన్ని జరుగుతున్నా నేర్చుకోకపోతే ఎలా?

"అవునమ్మా!అనన్య నిన్న పెద్ద గండం నుంచే బయటపడింది"

"అసలు పబ్బులు మన సంస్కృతి కాదు కదా.విదేశీయులు లా వాటి వెంట పడుతున్నారు ఎందుకు జనాలు అన్నదే నాకు అర్థం కాదు.మనది కాని సంస్కృతిని కొత్తగా మనం పులుముకోవడం ఎందుకు? అవస్థల్లోకి బలవంతంగా జారబడటం ఎందుకు?ఆలోచించు ధృతీ"

" అందుకే కదమ్మా!నేను అలాంటి వాటికి అన్నిటికీ దూరంగా ఉంటున్నాను. సరే మళ్లీ కాలేజీ టైంలోగా వచ్చేయాలిగా. వెళ్ళొస్తాను"

" సరే జాగ్రత్త!"

" అలాగే అమ్మా!అది రాత్రి మన ఇంట్లోనే ఉందని వాళ్ళ అమ్మగారికి చెప్తాను.ప్రవాహ ఇంట్లో అంటే వాళ్ళు ఏమనుకుంటారో అని భయం.అది మగరాయుడులా ఉంటుందని మంచి అభిప్రాయం లేదు ఎవరికీ.ఈ ఒక్కసారి కి నన్ను క్షమించమ్మా.అసలే దాన్ని బాంధవ్ ప్రేమిస్తున్నాడు అని చెప్పానుగా"

"సరే వాళ్ళ అమ్మ గారితో ఏదైనా మాటల్లో ఈ విషయం వచ్చినా అలాగే చెప్తాలే" అంది భరోసా ఇస్తూ.

"మా మంచి అమ్మ"అని మధురిమను ముద్దు పెట్టుకుని బయటకు పరిగెత్తింది ధృతి. ధర్మతేజ ఎంతో విచారంగా కూర్చుని ఉన్నాడు.

"ఏమిటలా ఉన్నారు?"అని మధురిమ ఎంత అడిగినా చెప్పటం లేదు.

ఏం చేయాలో తోచక అటూ ఇటూ తిరుగుతోంది ఆవిడ. ఇంతలో ధృతి కాలేజీ నుంచి వచ్చింది.

"ఏమైందమ్మా?" అని అడిగింది తల్లి విచారంగా కనబడటంతో.

వరుణ్ కూడా కంగారుగా తల్లిని చూసాడు ఏమిటన్నట్లు.

చివరికి తల్లి ద్వారా తండ్రి సంగతి తెలుసుకొని తల్లికి సర్ది చెప్పారు ఇద్దరూ.

" నాన్నను నువ్వు కాసేపు అలాగే వదిలేయమ్మా.బాధ తగ్గాక ఆయనే మనకు చెప్తారు"అంది ధృతి తల్లిని ఓదారుస్తూ.

"ఏమోనే మీ నాన్నను అంత గంభీరంగా ఎప్పుడూ చూడలేదు" అని దిగులుగా అంది.


ఆవిడను వదిలి దూరంగా కూర్చున్న తండ్రి చెంత చేరింది.

" నాన్నా!ఎందుకలా ఉన్నారు?" అడిగింది పక్కన కూర్చుంటూ.

"ఏమీ లేదు" అంటూ తన బెడ్ రూమ్ లోకి వెళ్లి ఆయన తలుపు మూసేసుకోవటంతో అందరూ విస్తు పోయారు.

(ఇంకా ఉంది )

# నవ్వండి ప్లీజ్ !










నాగిశట్టి








సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# గుణపాఠం

కథ

కె వి సూర్యనారాయణ

రామారావు కి రమణి తో ఈ మధ్యనే పెళ్ళయింది. అన్ని విధాలా ఈడూ జోడే ఆ జంట. రామారావు అన్ని

విషయాలలో బాగానే ఉంటాడు ఎటొచ్చీ విపరీతమైన శకునాల పిచ్చి. ఆ శకునాల పిచ్చితో రమణి పరిస్థితి దారుణంగా తయారయింది.

★★

హడావిడిగా తయారయి ఆఫీస్ కి బయలుదేరి గుమ్మం బయటకు అడుగుపెట్టబోతున్న రామారావు కి భార్య

"హాచ్" మని తుమ్మేసరికి హఠత్తుగా యూ టర్న్ తీసుకుని ఇంట్లోకి అడుగుపెట్టి స్నానాల గదివైపు దారి మళ్ళాడు.

హాశ్చర్యపోతూ "అదేవిటండి, మరల స్నానాలగది కేసి వెళ్ళుతున్నారు" అడిగింది రమణి

"ఇంకేముంది తమరి ఘనకార్యమే, తుమ్మేవు కదా, స్నానం చేసి మరల ఫ్రెష్ గా బయలుదేరాలి" అన్నాడు.

"అదేంటండి, రాత్రి నుంచి జలుబుతో బాధ పడుతున్నాను కదా, దాని వల్ల వచ్చిన తుమ్మండి" అంది భారంగాముక్కుఎగబీల్చుతూ.

"భలేదానివే, అది జలుబు తుమ్మెనా, మామూలు తుమ్మేనా,ముక్కుపొడుం తుమ్మేనా మరల ప్రయాణం ఫ్రెష్గా ప్రారంభించాల్సిందే" అన్నాడు.

అలా తిరిగి స్నానం చేసి తయారయి ఆఫీస్ కెళ్ళేసరికి ఆలస్యమయి ఆఫీసర్ తో చివాట్లు తిన్నాడు.

మరొక రోజు ఆఫీస్ కని గుమ్మం బయటకడుగుపెట్టి బైక్ స్టార్ట్ చేసి బయలుదేరబోయేసరికి నల్లపిల్లి ఎదురొస్తూ కనిపించింది,అంతే డైరక్షన్ వెనుకకి మార్చి " నీ ముక్కేది చూపించు అంటే, తలవెనుకనుంచి కుడిచేతిని ఎడమచేతి వైపుగా తీసుకొచ్చి చూపించినట్లుగా చుట్టుతిరిగి చుట్టుతిరిగి ఆఫీస్ కి ఆరు గంటలు ఆలస్యంగా వెళ్ళి ఆఫీసర్ చేత అరగంట అక్షింతలు వేయించుకున్నాడు.ఇకపై ఇది పని కాదని, తను ఆఫీస్ కి వెళ్ళేటపుడు భార్యని ఎదురు రమ్మన్నాడు. ఒకటి రెండు రోజులు బాగానే గడిచాయి. మూడో రోజు రమణి

ఎదురు వచ్చే లోపే సీరియస్ గా ఇల్లేదో కట్టుకోవడానికి కాకి ఒకటి నోట ఎండుపుల్ల కరుచుకుని ఎదురయ్యింది,అంతే మరల ఇంట్లోకి అడుగుపెట్టి స్నానం గట్రా చేసి వెళ్ళాడు, షరా మామూలే ఆఫీసర్ తో నోటితో చెప్పలేని చివాట్లు తిన్నాడు.

మరొక రోజు అలా తన భార్య ఎదురొచ్చే లోపే రామారావు ఇంటి పక్క సందులో పడుకున్న నల్లపిల్లికి ఏం మూడ్ వచ్చిందో లేచి రమణికంటే ముందు రామారావుకి ఎదురొచ్చింది,దాన్ని చూసి సడన్ గా బైక్ కి బ్రేక్ వేయడంతో బొక్క బోర్లా పడ్డాడు. కాలు బెణికి వారం రోజులు బెడ్ రెస్ట్ తీసుకున్నాడు.

అక్కడితో ఇక రమణికి విసుగెత్తిపోయి, తన భర్త శకునాల పిచ్చిని, అదే తరహాలో వదలగొట్టాలని రమణి బలంగా ఒట్టేసుకుని ఆచరణలో పెట్టేసింది

★★★ ★★★ ★★★

"ఏమేవ్! నాకు కొంచెం కాఫీ

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# గుణపాఠం

ఇవ్వవే", హాలులో సోఫాలో కూర్చుని పేపరు చదవుతూ ఆర్డర్ జారీ చేసాడు రామారావు

"అలాగేనండి అని చెప్పి కాసేపటికి తీసుకోండి కాఫీ గ్లాసు అక్కడ పెట్టాను" అంది రమణి

"ఏదీ, ఎక్కడ పెట్టావే" అడిగాడు రామారావు

"ఎక్కడేంటి, స్నానాల గది లో, మన అద్దె ఇల్లు వాస్తు ప్రకారం మీరు ఏది తాగినా అక్కడేనంటండి,నిన్నే

టి.విలో వాస్తు వ్యాఘ్రేశ్వరరావు గారి మీ ప్రశ్నలు–మా సమాధానాలు లో చెప్పారండి అనేసరికి ముక్కు మూసుకుని

అక్కడే మూడు గుటకలు వేసుకుని బయటపడ్డాడు.అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని టిఫిన్ కి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్నాడు. "మీ టిఫిన్ ఇక్కడ కాదు వీధి గుమ్మానికి వేలాడదీసి ఉన్న గుమ్మడికాయ ఉట్టి లోంచి గుమ్మడికాయ తీసేసి ఆ ఉట్టిలో పెట్టానండి,దానికింద స్టూల్ వేసుకుని దానిపై నిలబడి తూర్పు గాలి తగిలేలా తినాలంట, అదీ ఆయనే చెప్పాడండి" అంది రమణి.

"నీ అమ్మా కడుపుమాడ, వీధెక్కి స్టూల్ పై నిలబడి ఉట్టిలో పెట్టిన టిఫిన్ ప్లేట్ లో టిఫిన్ తినడమేంటే,నాకు టిఫిన్ వద్దు,ఏం వద్దూ" అంటూ డైనింగ్ టేబుల్ మీంచి లేవబోయాడు .

"నాకూ అలాగే అనిపించి ఆ వాస్తు వ్యాఘ్రేశ్వరరావు గారిని అదీ అడిగా, దానికి ఆయన ఏం చెప్పారో తెలుసా, వెర్రిఆశ వీరయ్య ఆయన చెప్పినట్టే చేసి వంద ఎకరాలు సంపాదించాడటండి,తర్వాత మీ ఇష్టం అన్నారండి, అంత కాదుగానీ కనీసం పది ఎకరాలైనా ంపాదించుకుంటామేమోనండి,నా మాట కాదనకండి" అని గోముగా గోటితో గోకింది.

"నీ పిండాకూడు, నేను స్టూల్ పై నిలబడి టిఫిన్ తినడమేంటి, దానితో పది ఎకరాలు కూడబెట్టడమేంటీ" అని విసురుగా టిఫిన్ తినకుండా భోజనం కారేజి తో ఆఫీస్ బాట పట్టాడు. మంచి ఆకలితో ఉన్నాడేమో లంచ్ టైమ్ లో కారేజ్ విప్పి చూసాడు కింద గిన్నెలో అన్నం ,ఏవో రెండు రంగులతో కలిసిన కూరలతో కనిపించింది, మధ్య గిన్నెలో ఏదో రంగుతో ద్రవపదార్థం కనిపించింది.పై గిన్నె ఖాళీగా కనిపించింది.కోపంతో రగిలిపోతూ భార్యకు ఫోన్ చేసి "ఏంటే, కింద గిన్నెలోది"అన్నాడు.

"వాస్తు ప్రకారం ఘనపదార్థాల వంటి బరువైనవన్నీ కింద ఉండాలంటండి,అందుకే అన్నం,అరటికాయ ఇగురు,క్యారెట్ కర్రీ, బీట్ రూట్ బంగాళదుంప కర్రీ అన్నీకలిపేసి కింద గిన్నెలో పెట్టానండి,అలాగే మధ్య గిన్నెలోద్రవపదార్థా లుండాలంటండి,అందుకే చారు,మజ్జిగ కలిపి మధ్యగిన్నెలో పోసానండి, పై గిన్నె ఎప్పుడూ ఖాళీగా ఉండాలంటండి" అని చెప్పుకొచ్చింది.

పొద్దున్న కూడా టిఫిన్ తినకపోవడంతో మింగాలేక, కక్కాలేక బలవంతంగా ఏదో తిన్నాననిపించాడు. భయంభయంగా ఇంటికి చేరుకున్నాడు ఇంకా ఏం జరుగుతుందోనని. అనుకున్నట్టుగానే ,వీధిగుమ్మంలో ఒక ఎనిమిది చిన్న చెంబులు నీళ్ళతో ఉన్నాయి.పక్కనే దండెం మీద గోచీగుడ్డ కనిపించింది. బెల్కొట్టేసరికి తలుపు ఓరగా తీసి "ఆ గోచిగుడ్డ కట్టుకుని ఒక్కొక్క చెంబు తలమీంచి పోసుకుని తర్వాత ఇంట్లోకి రండి, అలా చేస్తే ధనవ్యయం ఉండదంట" అంటూ దఢాలున తలుపేసేసింది. చేసేదేం లేక అలాగే చేసి లోపలికి అడుగుపెట్టాడు.

స్వీట్ పట్టుకెళ్ళి సిట్ అవుట్ దగ్గర పెట్టి తినమని, టీ పట్టుకెళ్ళి టీపాయ్ కింద పెట్టి, తాగి రమ్మని చెప్పింది.ఆకలితో ఉన్నాడేమో ఇక మారుమాట్లాడకుండా సిట్ అవుట్ దగ్గర స్వీట్ కానిచ్చి

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

,టీపాయ్ దగ్గర టీ  కానిచ్చాడు. రాత్రి భోజనం ఎక్కడ పెడుతుందో అని బిక్కుబిక్కు మని చూస్తుంటే డైనింగ్ టేబుల్ కింద భోజనం పెట్టి కానివ్వమంది.

“ఈ వాస్తు గొడవేంటే ?” తన బాధను వెళ్ళగ్రక్కాడు తన భార్య దగ్గర ఇక తట్టుకోలేక “మీకు శకునాలు ఎలాగో, నాకూ వాస్తు అలాగే అంది. అప్పటికి గానీ తన శకునాల పిచ్చితో భార్యను ఎంత ఇబ్బంది పెడుతున్నాడో అర్థంకాలేదు. కానీ అక్కడితో ఆగిపోలేదు, రాత్రి పడుకుందామని మెయిన్ బెడ్ రూమ్ కి వెళ్ళేసరికి డబుల్ కాట్ బెడ్ లో సగం కాట్ బెడ్ వేసి ఉంది,ఇంకోటి చూస్తే మరో రూమ్ లో వేసి ఉంది. ఇదేంటే అని అడిగితే “మీరు చాలా వెయిట్ ఉంటారు కదా, మీరు నైఋతి లో పడుకోవాలంట, నేను మీకన్నా చాలా వెయిట్ తక్కువకదా అందుకే ఈశాన్యంలో పడుకోవాలంట, అందుకే ఇలా కానివ్వండి ఇప్పటినుంచి” అనేసరికి రామారావు కి పూర్తిగా తెలిసొచ్చింది. ఇంకెప్పుడూ నేను శకునాలు అని బాధ పెట్టనే అంటూ,అలాగే నువ్వు వాస్తు అంటూ బాధపెట్టకే అని భార్య కాళ్ళ మీద పడ్డాడు.–సమాప్తం–

SUMATHI TV Channel సుమతి




మనం ఇప్పటిదాకా చైల్డ్ కేర్ సెంటర్లను చూసాము, పెట్స్ కేర్ సెంటర్లను చూసాము . ఇప్పుడు హస్బెండ్ డే కేర్ సెంటర్లను చూస్తున్నాం , అంతా కలికాలం .

ఆడవాళ్ళు శోప్పింగులకు , మీటింగులకు వెళ్ళినప్పుడు వాళ్ళ వాళ్ళ భర్తలు తప్పుదారి పట్టకుండా వీళ్ళు భద్రంగా అట్టిపెట్టుకుని తిరిగి అప్పగిస్తారు. కాకపోతే తృణమో,ఫలమో ఇచ్చుకోవాలి .

అసలు శోప్పింగుకు వెళ్ళినా ,మీటింగులకు వెళ్ళినా ఏ గన్టో రెండు గంటల్లో వచ్చేస్తే ఏ బాధా ఉండదు. కాని ఆడవాళ్ళు షాపింగ్ అంటే ఇంట్లో ఉన్న మొగుడ్ని , పిల్లల్ని కుడా మర్చి పోయి ఏ పొద్దునో వెళితే మళ్ళి తిరిగ సాయంత్రమే వాళ్ళు వచ్చేదే .ఈ  లోపు ముగుడు పిల్లలు ఆకలితో ఆలో లక్ష్మణ అని ఏడవలసిందే . అందుకునే ఇటువంటి వాళ్ళ బాధ అర్థం చేసుకుని ఈ హస్బెండ్ డే కేర్ సెంటర్  ను  తెరిచింది ఈ మహాతల్లి . ఇంతకి ఈవిడ ఈ చ్నేటర్ చుస్కుంటే మరి ఈవిడ మొగుడ్ని పిల్లల్ని ఎవరు చూస్తారో . బహుశా మరో సెంటర్లో చేర్చిందేమో .










దేశంలోని మహిళలకు సాధికారత కల్పించేందుకు.. స్వయం ఉపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తోందని ప్రచారం చేస్తున్నారు. ఈ విషయంపై పీఐబీ ఫ్యాక్ట్ చేసింది. కేంద్ర ప్రభుత్వం "ప్రధానమంత్రి ఉచిత కుట్టు యంత్రం పథకం 2023" కింద మహిళలకు ఉచితంగా కుట్టు యంత్రాలను అందజేయడం లేదని క్లారిటీ ఇచ్చింది. ప్రభుత్వం ఇలాంటి పథకాలను నమ్మొద్దని కోరింది. అసలు అటువంటి పథకం అమలు చేయడం లేదని స్పష్టం చేసింది. ఇది మోసం చేసే ప్రయత్నమని.. దయచేసి జాగ్రత్తగా ఉండాలని సూచించింది.




హజ్ కమిటీకి షిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ రూ.35 కోట్లు విరాళంగా అంద జేసిందంటూ ఓ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హజ్ కోసం ఆలయం డబ్బు విరాళంగా ఇస్తున్నందున షిర్డీని బహిష్కరించాలని ప్రిన్స్ వర్మ అనే ట్విట్టర్ యూజర్ పోస్ట్ చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణానికి షిర్డీ దేవాలయం విరాళం ఇవ్వడానికి నిరాకరించిందని కూడా పోస్ట్ చేశాడు.వర్మతో పాటు పలువురు యూజర్లు కూడా షిర్డీ సాయి ట్రస్ట్ హజ్ కమిటీకి రూ.35 కోట్లు విరాళంగా ఇచ్చిందని పేర్కొన్నారు.ట్రస్ట్ రూ. 35 కోట్లను హజ్‌కు విరాళంగా ఇచ్చిన వార్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కొంతమంది వినియోగదారులు షిర్డీ ఆలయాన్ని సందర్శించడం మానేయాలని ఇతరులను కోరారు.

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, అనుష్క శర్మ (Anushka Sharma) దంపతులు మహారాష్ట్ర అలీబాగ్ (Alibagh)లో ఉన్న వారి ఫామ్‌హౌస్‌లో క్రికెట్ మైదానం నిర్మిస్తున్నారంటూ ప్రముఖ ఆంగ్ల పత్రిక ది టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం రాసింది. అయితే ఇది ఫేక్ న్యూస్ అంటూ కోహ్లీ ఇన్ స్టా వేదికగా స్పందించాడు. చిన్నప్పటి నుంచి నేను చదివే న్యూస్ పేపర్ (TOI) కూడా ఫేక్ న్యూస్ రాయడం స్టార్ట్ చేసిందిగా అంటూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకోచ్చాడు. ప్రస్తుతం ఈ పోస్టు వైరల్‌గా మారింది.కాగా ఈ మధ్యే ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్కో పోస్ట్‌కు రూ.11.45 కోట్లు వసూలు చేస్తున్నట్లు ఓ వార్త చక్కర్లు కొట్టింది. ఇది చూసిన కోహ్లీ దానిపై కూడా క్లారిటీ ఇచ్చాడు





సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కెలకకురా చెడేవు

కథ

దుర్గమహాన్తి మోహన రావు

“మెగా ఆఫర్ అమ్మా ! కేజీ ప్లాస్టిక్ ఐటెమ్స్ కి ఓ చెంబుడు మంచినీళ్లు. లేదా ఏదైనా ఒక తులసి మొక్క మారేడు మొక్క , కానుగ మొక్క ఫ్రీ. ప్లాస్టిక్కుని రద్దుచేయండి చెంబుల్ని ముద్దు చేయండి . మొక్కల్ని పెంచండి , పచ్చదనం కాపాడండి హరితహారానికి హారతులు పట్టండి. నేటి నీటి చుక్కలే రేపటికి మహాసముద్రం ,గొప్ప అవకాశం! రండమ్మా రండీ , ఇది గంగపతి ఆఫర్ ! “చిన్నపాటి గంగాళంతో, కొన్ని మొక్కలతోనున్నఆటోవాడి పిలుపు విని అమ్మలక్కలంతా బయటకొచ్చారు .

"నీ పేరు గంగపతో! మంగపతో!! మాకెందుకు గాని , చెంబులు నీళ్లు మొక్కలు అంటూ ఐటెం సాంగ్ లెవెల్లో వినిపిస్తున్నావ్. మా ఆయన ‘బీరు’దాసు బస్తాడు బాటిలుసున్నాయి ఎన్ని ముంతలు నీళ్లిస్తావు? ఎన్ని మొక్కలిస్తావ్ "? డే అండ్ నైట్ నైటీ వేసుకుని తిరిగిగే ఓ మహిళ వచ్చి అడిగింది . తతిమ్మా వారంతా ఇదేదో మంచి ఆఫరే అంటూ చుట్టూ చేరారు .

” మీ ఆయన బీరుదాసో కబీరుదాసో నాకెందుకు! ‘నూకలిస్తే మేకలిస్తావా’ అన్నట్టుంది నీ వ్యవహారం, బీరు సీసాలకి ఏమివ్వరు ఓన్లీ ప్లాస్టిక్ ఐటెమ్స్ ” ఖచితంగా చెప్పాడు. ”అనసూయమ్మగారు మనం మనింట్లోనున్న ప్లాస్టిక్ చెత్త ఇచ్చేసి మారేడు తులసి తీసుకుందాం, పూజకి పనికొస్తుంది” అంటూ ఎంట్రీ అయ్యింది సావిత్రమ్మ .వాళ్లతో పాటు అందరు “అదే బెస్టూ”అంటూ ఫాలో అయ్యిపోయారు.

“మొహం కడుక్కునేందుకే నీళ్లు లేవు మొక్కలకి ఏడపోస్తాం “కొంతమంది మొహం తిప్పుకొని పోయారు .నీరుకి డబ్బులేక పోయినా బీరుకి మాత్రం ఉంటాయి . ఇంటి ముందుకి మారేడు తెచ్చినా మారని వారికీ ఆ శివుడేంచేస్తాడు మనసులోనే అనుకున్నాడు గంగపతి.

హైటెక్ సిటీ అయినా ప్లాస్టిక్ చెత్త పీడాపోయింది అనుకుంటున్న సావిత్రమ్మకి మరో గొంతు వినిపించింది.

“గాడిద పాలమ్మా ! గాడిద పాలు ! సిన్నపిల్లలకి పడిసం, దగ్గు, జలుబు , జరం, ఆయాసం అన్ని రోగాలకు మంచి మందు మా గాడిదపాలు పట్టండీ ! ఒక్కసారి పట్టారంటే ఇక ఎనక్కితిరిగిసూస్కో అక్కర్లేదు, మా గాడిదను నమ్మండి నమ్మకమే జీవితం " ఆల్మోస్ట్ గాడిద ఓండ్రపెట్టినట్టు సెల్ ఫోన్ స్పీకర్లో "హైకూలు" చెప్పినట్టు వినిపిస్తున్నాడు ఓ యువకుడు అతని పేరు వాసు.

అప్పటివరకు కాస్తా సుస్తీ చేసిన చంటి మనవడితో నానా అగచాట్లు పడుతున్న సావిత్రమ్మగారు

" ఒరేయ్ బాబిగా ఆ గాడిద పాలవాణ్ణి కేకేయూరా ' అంటూ ఓ విచిత్రమైన స్వరంతో ఆర్డర్ జారీచేసింది.

“హలోగాడిదంకుల్ " గట్టిగా కేకేశాడు ఏడేళ్ల బాబిగాడు. ఆ పిలుపు విని వెనక్కి తిరిగి వచ్చాడు. అతను జీన్ ప్యాంటు , టిషర్ట్ తో కళ్ళకి గాగుల్స్, ఒక చేతిలో సెల్లు మరో చేతిలో పెద్దకర్రతో ఉన్నాడు. .

"ఎవరినైనా అంకులని పిలవటమేనా ! అంతా పిదప కాలం పిల్లలు పిదప కాలం బుద్ధులు" అంటూ సావిత్రమ్మ

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కెలకకురా చెడేవు

చంకలో మనవణ్ణేసుకుని ఆ గాడిద దగ్గరకి చేరింది. అంతలో ఆ చుట్టుపక్కల పిల్లలంతా అక్కడ చేరారు . "ఆంటీ.. పాలు కావాలా" అడిగాడు వాసు. ఆంటీ అని సంభోదించగానే గాడిద ఎడం కాలుతో తన్నినట్టు ఫీలైంది అంతలోనే సర్దుకుని ఈ పట్టణం వాసులు ఇంతే అనుకుని ఓ ప్లాస్టిక్ బాటిల్ చూపించి దీన్నిండా పోయి అంది .

"ఆంటీ మా గాడిదకో సెల్ఫ్ డిస్ప్లే నుంది ప్లాస్టిక్ సరుకుల్లో పాలుతీయనివ్వదు ,మా గ్లాసులో తీస్తే ఓన్లీ ఫిఫ్టీ రూపీస్ అంతకు మించి తీస్తే దాని లెక్కల్లో తేడావచ్చి వెనక్కా ళ్ళకి పనిపెడుతోంది"

"మరీ చోద్యం కదూ! ఈ చిన్న గ్లాసు ఏభైయ్యా!నీ గాడిదకు గడ్డి, గుడ్డు, బ్రెడ్డు పెడతావా లేక బెడ్డేసి పడు కోపెడతావా?

"ఆంటీ మెడికల్ షాపులో చిన్న బిళ్ళకి వందిస్తారు ఇదీ అంతే! అయినా నా జంతువూ ఆలా అడ్డ గడ్డి తినేరకం కాదు. వాల్పోస్టర్లు పోయినయ్ ఫ్లెక్సీలు అచ్చినాయి , కరపత్రాల పోయినయ్ వాట్సాప్ మెసీజీలు , ఎసెమ్మెస్లు అచ్చినాయి, గోడలమీద రాస్తే 'దడిగాడు వాన సిరా 'అంటారు . అందుకే దీని అలవాట్లు మానుకుంది , మనమే తిళ్ళు ఒత్తిళ్లు మధ్య బతుకుతున్నాం, పాస్టుపుడ్లు వేస్టుపుడ్లు తినే అలవాటు చేసుకున్నాం . దీనికి అన్ని ఆకుకూరలే పెడతా . ప్యూర్ మిల్క్ పవర్ ఫుల్ మిల్క్! రేటులో తేడాలేదు మీ ఇష్టం " అంటూ ముందుకి పోబోయాడు.

" ఏంట్రా అబ్బీ ఎంగిలి పీసు మాట్లాడుతున్నావ్ , ఏం చదువుకున్నావ్ " అతన్ని కాస్త కూల్ చేద్దామనే ధోరణిలో అంది "మాదేముందమ్మా అంతా కరోనా చదువులు "

" మా కాలంలో వానాకాలం చదువులు చూశాం ఇప్పుడంతా కరోనా చదువులా !అయినా నీ చదువు చట్టుబండా నాకెందుకు పాలుపొయ్యి" అతను పాలుతీస్తూంటే పిల్లలు సెల్ఫీ తీయటానికి దగ్గర చేరారు. " అదేమైనా సెలబ్రేటరీ

ట్రా పొండి " అని పిల్లకాయల్ని తరిమేసింది . అంతలో ఎదురింటి కాంతమ్మ వచ్చింది "ఈ గాడిదపాలు పడితే పోయిన కరోనా తిరిగిరాగలదు బామ్మగారు వార్నింగ్ ఇచ్చింది పక్కింటి పద్మ . "కూసే గాడిదని మేసే గాడిద చెడగొట్టడం అంటే ఇదే " మనసులోనే అనుకున్నాడు వాసు "గ్రేండమా గాడిద గుడ్డు ఎలా పెట్టుద్ది గూగుల్లో చూపించు' అంటూ ఏండ్రాయిడ్ తో అండర్ వేర్ లేకుండా ఓన్లీ టీషర్ట్ తోముందుకొచ్చాడు ఇంగ్లీష్ మీడియంలో చదువుకుంటున్న మరో సన్నీ గాడు,

"గాడిదగుడ్డు లేదు కంకరపాసు లేదు "అంటూ అందర్నీ వెళ్లగొట్టి పాలుపోయించుకుని లోపలికి పోయింది సావిత్రమ్మ "ఇంతపెద్ద సిటీలో గాడిదపాలు దొరకటం నా మనవడు 'లక్కీ ఫెలో' అనుకుంది.

నగరానికి దూరంగా పెద్ద పెద్ద రోడ్లతో చెట్లతో విశాలంగా నిర్మించబడ్డ గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్లోకి ఈ మధ్యనే వచ్చిందిసావిత్రతమ్మ. కొడుకు కోడలు హైటెక్ జాబ్స్.ఆరు పదులు దాటిన అనుభవంతో ఇద్దరు చంటి పిల్లల్ని సంబాళించటం కొట్టినపిండి ! ఏ చిన్న జబ్బు చేసిన చిట్కా వైద్యంతో సరిపెట్టేయగలదు. కొడుకు కోడలు డ్యూటీకి పోగానే ఈమెగారు డ్యూటీ ఎక్కుతారు. వచ్చీ పోయే వాళ్ళని కెలకటం , నలుగురమ్మలక్కలచేత శభాష్ అనిపించుకోవటం ఆమెకో తుత్తి . డిబేట్ , డిస్కస్, డిసైడ్ అనే త్రీడి సిద్ధాంతాన్ని ఫాలో అవుద్ది .ఆమె మనవడికి పాలు పట్టి ఓ కునుకు తీసింది .అంతలో "కావ్ కావ్" కాకిగోల, గేట్ చప్పుడైతే చూసింది. ఎదురుగా ఓ ఆసామి నెత్తిన టోపీ తో చేతులో పంజరం, దాంట్లో రెండు కాకులు . "రామశాస్త్రి గారిలెక్కడండీ' కాకి అరచినట్టుగా అడిగాడు .

"ఆ ఎదురుగా ఉంది అదే, అయినా నీకు వారితో ఏంపని , పంజరంలో

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కెలకకురా చెడేవు

రామ చిలకలుండాలి గాని ఈ కాకుల గొడవేంటి"' తన నిద్ర పాడైందనే ధ్యాసలో విసుగ్గా అంది.

" అమ్మా! రామచిలుకు పెంచిన రామదాసుకి గోల్కొండలో బందిఖానా తప్పలేదు నన్ను చర్లపల్లి జైల్లో పెట్టిద్దామనా నీ ఉద్దేశ్యం ఏందమ్మా !. నాపేరు కాకుల కాంతారావు అంటారు, అపరకర్మలు చేసే రామశాస్త్రి గారికి కాకులు సప్లై చేస్తా ,కాకులు దూరని ఈ జనారణ్యాల్లో నాకు ఈకాకులే శ్రీరామ రక్ష, నేను ఏకాకిని , దానికో పిండం నాకో పిండాకూడు దక్కుతుంది, పిండానికి వంద నా ఛార్జి , అన్ని క్రిడిట్ కార్డులు గీకబడతాయి సర్ ఛార్జి లేదు, జిఎస్టీ లేదు మీకవసరం అయితే , టచ్ లో ఉండండి కేకేయండి కాకిలా వాలుతాను, ఇది నా విజిటింగ్ కార్డు " ఆమె చేతికిచ్చాడు కాంతారావు.

"ఉడతలు, దొంగకోళ్ళు ,పాములు పట్టేవాణ్ణి చూశాం కానీ ఇలా కాకులు పట్టేవాణ్ణి చూడ లేదురా బాబూ!!ఓరి అప్రాచ్యుడా ! నే బతికుండగానే పిండాలు పెట్టేద్దామనే ! నీ కోర్కెల రెక్కలూడిపోను . నీ నోరు లౌక్డౌన్ అయిపోనూ నీ ఆశ తగలెయ్య "శాపనార్థాలు పెట్టి తలుపేసుకుంది సావిత్రమ్మ . రోజులు గడుస్తున్నాయి ఓ రోజు పొద్దునే తలకి స్నానం చేసి బట్టలారేస్తోంది సావిత్రమ్మ.

" ఇస్త్రీ అమ్మా ...మాడం .. సార్... డియర్ జెంటిల్ మ్యాన్.. ఓ మంచి ఆఫర్ మీ ఇంటి వద్దనే ఐరన్ , నాది ఐరన్ లెగ్ కాదమ్మా ఐరన్ హ్యాండ్ మీ బట్టలు టిప్ టాప్ గా చేయబడును చిరిగినవి డార్నింగ్ చేయబడును ఓన్లీ టూ మినిట్స్ . హైటెక్ ఐరన్.. ప్లీజ్ కం ఫస్ట్ ఇన్ ఫస్ట్ .." సెల్ మైక్ నుండి ప్రకటన. అతని పేరు రాజయ్య . తోపుడు బండితో తెల్లని ప్యాంటు ఇన్ షర్ట్ లో టిప్ టాప్ గా తయారై ఉన్నాడు . వాడి లైఫ్ స్టైల్ చూసి అబ్బురపడింది సావిత్రమ్మ .

" ఓ బొగ్గుల బుట్టా లేదు, బట్టల మూట లేదు , ఇస్త్రీ పెట్టె లేదు కుంపటిలేదు ఎలా చేస్తావయ్యా ఇస్త్రీ , పైగా చరవాణిలో చెవులు అదిరేలా అరుపులు " అతన్ని గదమాయించింది .

"ఇది గ్యాస్ ఇస్త్రీ పెట్టె అక్కా ! ఇది బీపీసీఎల్ ఉత్పత్తి ఇటీవలనే వచ్చింది , రెండునిమిషాల్లో వేడెక్కుతాది ఒక్కసారి బాగా వేడెక్కిన తర్వాత గ్యాస్ ఆపేసిన ఒక్క గంటవరకు వేడి చల్లారదమ్మా, ఈ చిన్న సైజు సిలిండర్ వాడుకోవచ్చు, పేలిపోవడం అగ్ని ప్రమాదం సంభవించటం జరగదు.క్లుప్తంగా చెప్పాడు రాజయ్య. జనాలు చాలా తెలివిమీరిపోయార్రో

అనుకుని సరే సారీకి ఎంతవుద్ది ప్రశ్నించింది .వెంటనే సెల్ ఆన్ చేశాడు రాజయ్య. కాటన్ సారీకి ట్వంటీ ,గంజిపెట్టిన సారీకి ముప్పై, బ్లౌజ్ కి టెన్ , పట్టుసారీ విత్ బ్లౌజ్ హండ్రెడ్ ! షరతులు వర్తిస్తాయి. వద్దనుకుంటే థాంక్స్ కావాలనుకుంటే వెల్ కం' జీఎస్టీ టారిఫ్ లా చెప్పేసి వాయిస్ కట్ అయ్యింది "నీ సెల్లు బంగారంగానూ .. నీ అసాధ్యం కూల నోటితో చెప్పలేవా"

"మేడం ప్రెజెంట్ ట్రెండ్ లో నోటికి పనిలేదు ఓన్లీ ఫింగర్స్ ! ఎస్సెమ్మెస్ లు కొట్టి కొట్టి కొంతకాలానికి వేళ్ళు చివర్లు అరిగిపోతాయి, మోకాళ్ళు చిప్పలు మార్చినట్టు వేళ్ళు మార్చాలి, జీవితాలు కాంపాక్ట్ ,కంప్రెస్ అయిపోతున్నాయి అందుకే నోమోషన్స్ ఓన్లీ ఎమోషన్స్ ! తర్వాత హాస్పిటలైజేషన్స్!!" చిన్న లెక్చర్ ఇచ్చాడు రాజయ్య . వాడి తెలివితేటలకి తెల్లబోయింది .

ఇంట్లోబట్టలన్నీ వాడిముందు కుమ్మరించింది . ఇస్త్రీ అయిపోగానే హమ్మయ్య ఈ పూటకి పనైపోయింది అనుకుని రిలాక్స్ గా టీవీ ఆన్ చేసి కామెడీ షోలో మునిగిపోయింది. ఇలా రోజులు వారాలు నెలలు గడుస్తున్నాయి

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కెలకకురా చెడేవు

. సావిత్రమ్మ అనుకోకుండా ఒక రోజు టివిలో చూసిన ప్రకటన ఆమె ఆలోచన్లి ప్రకంపనాలు కలిగించింది. నగరంలో మోసగాళ్లు అనేక రూపాల్లో తిరుగుతున్నారు లేడీస్ చైన్స్ స్నేచింగ్ చేస్తున్నారు అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియ పరిచినవారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సావిత్రమ్మ బుర్ర పాదారసంలా పనిచేసింది, పారితోషకానికై పరుగులుతీసింది

ఆ మధ్య కాకులపెట్టితో వచ్చినాయన మీద ఆమెకు అనుమానం కలిగింది, టచ్ లో ఉండమన్నాడు గా, కాస్తా టచ్ అప్ ఇస్తాను. వీడికి ప్రత్యేక హోదా కల్పిస్తాను వెంటనే తనదగ్గరున్నఅతని సెల్ నెంబరు పోలీసులకు ఫార్వర్డ్ చేసింది. వెంటనే సైబర్ పోలీస్ రంగంలో దిగటం నలుగురు వ్యక్తులని పట్టుకుని టీవీలో చూపిస్తున్నారు . అందులో మునుపు వచ్చిన నలుగురే కాకా ఇంకా ఇద్దరు వ్యక్తులు వారివెనుక చాలామంది వృద్ధు లున్నారు. ఈ లోపున సావిత్రమ్మ కాలనీ వాసులందరికి కాల్ చేసింది టీవీషో చూడమని. ఎలక్ట్రానిక్ మీడియా ముందు ఒక వృద్ధుడు మాట్లాడుతున్నాడు. “మనం దుర్మార్గుల్ని ఏమీ అనం దురదృష్ట వంతుల్ని నిందిస్తాం , అటువంటి దురదృష్టవంతుల్లో వీరు కూడా భాగం . వీరంతా ట్. ఎస్. పీ . ఎస్. సి. ఎగ్జామ్స్ ప్రిపరేషన్ కోసం గత ఆరునెలలుగా సిటీ లో ఉంటున్నారు ఈ మధ్య పేపర్ లీకేజ్ అవటంతో ఆ ఎగ్జామ్స్ క్యాన్సలైంది ,సొంత ఊరికి పోలేక డబ్బులులేక ఉపాధి కోసం మమ్మల్నిఆశ్రమిస్తే మేమే ఈ సలహా ఇచ్చాం ఏదైనా సమాజానికి పనికొచ్చె పనిచేయమని .అందులో భాగంగా వారు వివిధ పనులు చేపట్టి సమాజానికి సేవచేస్తూ, వచ్చిన ఆదాయంలో సగం మాకు ఖర్చు పెడుతు న్నారు . వారు నిస్వార్ధంగా చేస్తున్న సేవకి మా అభినందనలు . వారు స్వయం ఉపాధి కోసం శ్రమిస్తున్నారు అంతే కాని వారు మోసగాళ్లు, చోరులు కాదు . కావున పోలీసులు మా ఆశ్రమ వాసులపై నమ్మకముంచి వారిని స్వేచ్ఛగా వదిలేయండి ‘స్వచ్ఛ భారత్’ సేవలు చేసుకోనివ్వండి అని మనవి.” 'పోలీసులు కేసు కొట్టేసారు చుట్టునున్నఆశ్రమవాసులు చప్పట్లు కొట్టారు. సావిత్రమ్మ చేసిన తెలివితక్కువ పనికి చెంపదెబ్బలేసుకుని ముక్కున వేలేసుకునే అంతలో సెల్ కి మెసేజ్ వచ్చింది "మేడం సావిత్రమ్మ గారు వెంటనే పీఎస్ కి రండి ఎస్సై గారు ‘ట్రీట్’ ఇస్తారట " ఓర్నాయనో ఇది లీకేజి

లింకా పోలీసీలు బంకలా నా వెంటపడతారు. ఇక ఈ సిటీలో నేనుండలేను డ్యూటీ చాలించి మా ఊరికి పోయి రామకృష్ణ అంటూ ఏ గుడి దగ్గరో బతికేస్తాను” . అంటూ పోలీస్ స్టేషన్ కి పరుగుతీసింది సావిత్రమ్మ .

★★★

## జోక్స్ &జోక్స్

శ్రీశ్రీకి సంబంధించి అటువంటిదే మరో జోక్ కూడా ఉంది.

ఆయన ఓసారి హోటల్ కు వెళ్లారట. సర్వర్ వచ్చి "ఏం కావాలి, సార్!" అని అడిగాడట.

టిఫన్స్ ఏమున్నాయని శ్రీశ్రీ అడిగితే... "అట్లు.. "అంటూ ఇంకా ఏవో చెప్పబోయాడట సర్వర్.

వెంటనే శ్రీశ్రీ... "అట్లే కానిమ్ము" అని అన్నాడు. అట్లే అంటే అలాగే అనే అర్థం కూడా వస్తుంది.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# వలపు కోయిలలు

కథ

ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్

సమయం ఉదయం పది గంటలు అయ్యింది.భానుడు, విశ్వ ప్రయత్నం చేసినా , మంచు తెరలను తొలిగించుకుని,పుడమిని స్పర్శించలేకపోతున్నాడు. అందమైన కొండలు,వాటితో గుసగుసలాడే తెల్లని మబ్బులు,మేఘాల్ని తమ స్వంతం చేసుకోవాలని పోటీ పడుతున్న అతి పొడువైన వృక్షాలు,వాటిని గుబురుగా అల్లుకున్న లతలు,నేలంతా పరుచుకున్నట్లు కాఫీ తోటలు,మిరియాల పొదలు,అనేక రంగులతో,సువాసనలతో కను విందు చేసే అడవి పూలు,వాటిని ముద్దిడడానికి వచ్చాయా అని భ్రమింపజేసే , గుంపులు,గుంపులుగా ఎగురుతున్న సీతాకోక చిలుకలు,తుమ్మెదలు.అన్నీ మంచు ముసుగులో ప్రకృతి రమణీయతకి అద్దం పడుతున్నాయి.

అ ఊరు పేరు లంబసింగి. అక్కడి బాషలో లంబసింగి అంటే,ఎవరన్నా ఆరుబయట నిలబడితే కర్రలా అయిపోతారని అర్థం.లంబసింగి సముద్ర మట్టానికి ఎన్నో వేల అడుగుల ఎత్తులో ఉండి,రోజంతా చిమ్మ చీకట్లు చిందించే,సొగసైన,చిక్క టి,దట్టమైన, కారడవులతో నిండి ఉంటుంది.

అక్కడ ప్రకృతి దృశ్యాలను చూస్తూ,ఆరుబయట,అదీ మంచు తెరలో, నించున్నవారు ,కర్ర అయిపోవడం మాట ఎలా ఉన్నా, అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు , ఆశ్చర్యం,ఆనందంతో వాళ్ళని,కదలకుండా చేస్తాయి.మనుషులని,వారి మనసులను తమలో తాదాత్మ్యం చేసుకుంటాయి.అసలు అటువంటి ప్రదేశంలో కొంతసేపు గడిపితే ఆనందానికి నిర్వచనం అర్థం అవుతుంది.ప్రకృతిలో మమేకం అయిపోయిన వాళ్ళు పరవశించి పోతారు.

లంబసింగికి దాదాపు ముప్పయి కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తపల్లి జలపాతంహొయలు,సొగసులు పోతూ,దట్టమైన అడవిని దుప్పటిగా కప్పుకుని,స్వాభావిక మెట్లలా ఉన్న కొండరాళ్ళ మీద,జాలువారుతోంది.

మధ్యాహ్నం మూడు గంటలే అయ్యింది.కానీ మంచు తెరలు, అప్పటికే ఆ ప్రదేశమంతా కప్పివేసి,చీకట్లు ముసురుకున్నాయి. ఆ ప్రదేశానికి ప్రత్యేకమైన పేరు ఏమీ లేకపోయినా “లవర్స్ స్పాట్” అనవచ్చు.

అక్కడ దాదాపు ఇరవయి రెండు,ఇరవయి మూడు సంవత్సరాల యువకుడు,ఇరవయి సంవత్సరాల యువతి కూర్చుని ఉన్నారు.ఇద్దరూ దగ్గరలో ఉన్న ఊళ్ళో నివసిస్తున్నారు. నిజానికి వాళ్ళు ఆ ప్రదేశానికి చెందిన వాళ్ళు కాదు.వాళ్ళ తాత,ముత్తాతల కాలంలో ,ఇద్దరి పూర్వీకులు, అక్కడకి వచ్చి స్థిర పడ్డారు.అందుచేత వాళ్ళిద్దరి వస్త్రధారణ,వేష బాషలు, నాగరికతపై.ఆ ప్రదేశం ప్రభావం బాగా ఉంది.ఇద్దరి బాష,వస్త్రాలు అక్కడి వాళ్ళవే అయి ఉంటాయి.

అబ్బాయి పేరు వేణు,అమ్మాయి పేరు రాధ. ఇద్దరు వరస అయిన వాళ్ళు.వాళ్ళ పెద్దలు కూడా, వాళ్ళ పెళ్లి చేయాలని,నిశ్చయించుకున్నారు.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# వలపు కోయిలలు



"రాధా......సలి సంపేస్తోంది"అన్నాడు వేణు తన చేతులు ఛాతికి అడ్డంగా పెట్టుకుని.

"ఓసోస్....సలేస్తే గొంగళి కప్పుకో" అంది రాధ కిలకిలా నవ్వుతూ.

"గొంగళ్ళు.....ఎందుకే!?" అని అమాయకంగా ముఖం పెట్టి అడిగాడు వేణు.

"మరి సలి ఎలాగ తగ్గించీసుకుంతావేటి?" అంటూ,వేణు ఉద్దేశ్యం అర్థం అయినా. ఏమీ అర్థం కానట్టు అడిగింది రాధ.

"నువ్వు...నేను ...ఉన్నాం... గందే ఒకరిని,ఒకరు కప్పీసుకుంటే సలీ. గిలీ ఎగిరిపోతాయి.'అన్నాడు వేణు రాధ వైపు అడుగులు వేస్తూ.

"ఆగరో అయ్యో..మనువు అయ్యేంత వరకూ దూరం... దూరం"అంటూ కవ్వింపుగా నవ్వింది రాధ.

"అసలు నిన్నూ..."అందు ముందుకు దూకి రాధని,కౌగిలించుకోబోయాడు వేణు.

లేడి పిల్లలా ఒక్క ఉదటన లేచి వేగంగా పరిగెత్తింది రాధ.

వెనకనే వేణు పరుగు లగించుకున్నా,అతనికి అందనంత దూరంగా వెళ్లిపోయింది రాధ. మొదట లేడిలా మొదలెట్టిన ఆమె పరుగు ,క్షణాల్లో చిరుతూ పరుగులా మారిపోయింది.

అలా ఒకరి వెనుక ఒకరు, చాలా దూరం పరిగెత్తారు,వాళ్ళు.

"రేయ్ వేణు.....ఈసారికి అంతే" అంటూ నాలుక బయట పెట్టి,వేణుని వెక్కిరించి,చెట్లలో,పొదల్లో కనుమరుగయిపోయింది రాధ.

"స!! లేడి కూన జారుకుంది"అనుకుంటూ, ఇక పరిగెత్తడం వ్యర్థ ప్రయాస అని ఆగిపోయాడు,వేణు.

★★ ★

ఆ రోజు రాధ పుట్టిన రోజు. వేణు రాధా ఇంటికి వెళ్ళాడు. అతను వెళ్లేసరికి రాధ తల్లి , ఎక్కడకో బయటకి వెళ్ళారు.ఇంట్లో రాధఒక్కత్తే ఉంది.ఆలసించిన ఆశాభంగం అని అనుకున్నాడు వేణు.అతని వాలకం కనిపెట్టిన రాధ, వేణుకి దూర, దూరంగా

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

# వలపు కోయిలలు

జరగసాగింది.

"రాయే రాధా ...ఈడ మనిద్దరమే గందా ఉంది.....ఎవ్వరూ సూదరు...ఎవ్వరికీ సెప్పనులే." అన్నడు వేణు రాధ వైపు అర్థవంతంగా జరుగుతూ.

"అంతేనంటావా !?" అంది రాధ గోముగా ,వేణు కేసి కళ్ళు విప్పార్చి చూస్తూ.

"అవునే "అన్నాడు వేణు తమకంగా రాధ చేతిని అందుకుంటూ.ఆమె భుజాలమీద చేతులు వేసి కిందకి జార్చాలని ప్రయత్నించాడు వేణు.

"రేయ్...దొంగా...నా మీదే సెయ్యేత్తావా!? నీ ఎదవ ఏసం నాకు తెలీదేటి .....నక్కలా వచ్చినప్పుడే అనుకున్నాను."

అంటూ ఒక్కసారి స్ప్రింగులా లేచి పరిగెత్తింది రాధ.అలా వెళ్ళడంలో కావాలనే వేణుని రాసుకుంటూ వెళ్ళింది.

"రాధా...రాధా"అంటూ రాధ వెంటబడ్డాడు వేణు.

రాధ అతనిని ఊరిస్తూ అందీ, అందనట్టుగా, పరిగెత్తింది. కావాలని, వేణుకి, దగ్గరగా వచ్చే అవకాశం ఇచ్చి.కవ్వించి,మళ్ళీ వేగం అందుకుంటోంది.

వేణు మగవాడు.బలశాలి.

కానీ భారీ శరీరం వలన వెనుకపడిపోతున్నాడు.రాధ సన్నగా,తీగలా ఉండడం చేత,మెరుపు వేగంతో పరిగెడుతోంది.

వేణు ఉడుకు మోత్తుతనంగా"పోయే..నాకు పెట్టకూనలు దొరకపోరు.....నిన్ను ఒగ్గేస్తా...ఇంకో కూనను

ుంటా"అంటూ,ఆయాసపడుతూ. అరవసాగాడు,రాధ,వేణుని చూస్తూ,ఒయ్యారంగా అతనికి,తన జఘన సౌందర్యం ఆరబోస్తూ,అడవిలోకి వెళ్లిపోయింది.ఆ చేష్టకి వేణుకి కోపం తారాస్థాయిని చేరుకుంటే,మదన తాపం అతనిని విపరీతంగా వేదించింది.రాధ వెళ్లిన వైపు చాలా సేపు చూస్తూ ఉండిపోయాడు.

★★ ★

అక్కడ ఒక సెలయేరు గలగలా పారుతోంది. కనుచూపుమేరలో జన సంచారం లేదు.రాధ తన దుస్తులను పక్కనే ఉన్న గట్టు మీద పెట్టి ,ఆ వాగులో జలకాలాడుతోంది. ఆమెకి తన అందం తనకే అబ్బురమనిపించింది. శరీరంలో ఎత్తుపల్లాలు ఆ దేవుడు ,కొలిచి మరీ అమర్చాడా అన్నంత పొందికగా ఉన్నాయి.

చల్లని నీళ్ళు ఆమె శరీరాన్ని గిలిగింతలు పెడుతూంటే,వెచ్చని ఊహలు ఆమెని ఉక్కిరిబిక్కిరి చేయసాగాయి.వేణు ఆమె మదిలోకి వచ్చాడు.రాధ బుగ్గలు ఎరుపెక్కాయి.శరీరంలో రక్త ప్రవాహం సాధారణానికి వెయ్యి రెట్లు వేగంగా ప్రవహిస్తోందా అన్న భావం కలిగింది.అంతలో ఎదురుగానే వేణు!!??

'అదేమిటి సినిమాలోలాగా ఊహించగాననే ప్రత్యక్షం అయ్యాడు!?నా ఊహకి అంత శక్తి ఉందా!?'అనుకుని నవ్వుకుంది రాధ.కానీవేణు,ఊహాలోకంలోనే కాదు, నిజంగానే ఎదురుగా నించున్నాడు.రాధని ఇంటినుంచి ,వేణు అనుసరిస్తున్న సంగతి ,రాధకి తెలియదు.రాధ కంగారుగా, తన ఎదలకు చేతులు అడ్డం పెట్టుకుని,నీళ్ళలో మునిగింది.

వేణు,సార్థక నామ ధేయుడుగా,గట్టు మీదున్న ఆమె దుస్తులు దొరకబుచ్చుకున్నాడు. రాధ సిగ్గు,కోపం మిళితమైన భావాలతో సతమవుతోంది.

"ఎంత అందంగా ఉన్నావే?నేను వచ్చేత్తన్నా ...."అంటూ అతను మెల్లిగా సెలయేరు వైపు వెళ్ళాడు.వేణు చొరవగా నీటిలో దిగబోయాడు.నీటిలో కనిపించీ,కనిపించకుండా ఉన్న రాధ అందాలను ఆబగా

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

# వలపు కోయిలలు

చూడసాగాడు.

"రేయ్.వచ్చావంటే సంపేత్తా"గట్టిగా అరిచింది రాధ.

"మనిద్దరమే కదే.కాబోయే పుంజు,పెట్టలం......." అంటూ ఇంకా ఏదో అనబోయాడు వేణు.

"రేయ్.ఏసాలు వేసావంటే అమ్మ మీద ఆన"అంది రాధ.

ఆ మాటలకి ఒక్కసారి ,కాళ్ళకి,సంకెళ్ళు వేసినట్టు ఆగిపోయాడు వేణు.అతనికి "అమ్మ "అనగానే భయం వేసింది.

అతనికే కాదు,అక్కడ ఉండే ప్రజలందరికీ,దేవతగా కొలిచే అమ్మ అంటే.భయం,భక్తి ఉన్నాయి.

"సరే...వచ్చి గుడ్డలు తీసుకో" అన్నాడు వేణు ,దుస్తులు,ఆమెకి దగ్గరగా గట్టు మీద పెట్టి.

"రేయ్...నువ్వు దూరంగా పో... అప్పుడు బయటికి వత్తా "అంటూ హుంకరించింది రాధ.వేణు,ఒక్క క్షణం రాధ కేసి చూసి,ఏటికి దూరంగా నడవసాగాడు.నిజానికి అతను దూరంగా వెళ్ళిపోతున్నట్లు నటించి,పక్కనే ఉన్న చెట్టు చాటున దాక్కున్నాడు.

రాధ మెల్లిగా బయటకి వచ్చి,నెమ్మదిగా కురులు తుడుచుకుని,ఆరబెట్టుకుని,తాపీగా దుస్తులు వేసుకుని ఊరివైపు నడవసాగింది.తనకు కాబోయే భార్యని, నగ్నంగా చూసి,గుటకలు మింగడం తప్ప,ఏమీ చేయలేకపోయాడు వేణు.

చిత్రం ఏమిటంటే వేణు ఆ చుట్టూ పక్కలే ఎక్కడో దాగి ఉంటాడని,తనని గమనిస్తూనే ఉంటాడని,రాధకి తెలుసు!!?? అందుకనే తన శరీరం తుడుచుకోవడం,దుస్తులు మార్చుకోవడం అంత నిదానంగా చేసింది!!??

కొన్నాళ్లుగా,తరచూ,వేణుని కవ్వించి ,రెచ్చగొట్టి,అదే సమయంలో దూరంగా ఉంచుతోంది రాధ.వేణుతో అలా సరదాగా,తమాషాగా ఉండడం ఆమెకి ఇష్టం.

★ ★★

కాల చక్రం వేగంగా పరుగులెత్తింది వేసవి కాలం వచ్చింది.పిల్లల అవస్థ గమనించారో ఏమో గాని,పెద్దలు,పెళ్లి ముహూర్తం పెట్టించేసారు.వేణు,రాధల పెళ్లి అంగ రంగ వైభవంగా జరిగింది.

శోభనం రోజున నవ దంపతులను,ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ,ఒక గుడిసెలోకి, పంపారు.అక్కడ ఒక పాత కాలం నాటి మంచం వేసి , మత్తెక్కించే సువాసనలు వెదజల్లే అనేక రకాల పుష్పాలతో అలంకరించారు. అడవిలో దొరికే వివిధ రకాల పళ్ళు అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా శృంగార వాంఛ పెంచే మధురమైనపళ్ళు,తీపి పదార్థాలు ఉంచారు.వేడి,వేడి పాలు ఒక ముంతలో ఉంచి,ఆ ముంతతో ,ఎదురు చూస్తున్న వేణు దగ్గరకి,రాధను తోసారు ఆడంగులు.

సిగ్గుపడుతూ వయ్యారంగా లోపలకి నడిచింది రాధ. ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న వేణు,రాధని ,తన కౌగిట బంధించాడు .

రాధ తనలో ఎగతన్నుతున్నసిగ్గు దొంతరలను,తన వంటి మీద ఉన్న నగలు,దుస్తులు ఒక్కొక్కటిగా వదిలివేసింది.అప్పటివరకు ,ఆ గుడిసెలోకి దొంగతనంగా తొంగి చూస్తున్న చందమామ,మబ్బులను తనకు ,దంపతులకు మధ్య అడ్డు పెట్టుకున్నాడు.

రాధ ముఖానికి దగ్గరగా వచ్చిన, వేణు ఊపిరి, ఆమె ముఖానికి వెచ్చగా తగిలింది. వలుపు వేడితో రాధ శరీరం ఒక్కసారిగా జివ్వుమంది. వేణు ,రాధని,తన బాహు బంధాలలో బిగించాడు.రాధా గువ్వలా

SUMATHI TV Channel సుమతి

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# క్షణభంగురం

కథ



ఉయ్యూరు అనసూయ

గుమ్మంలో నిలబడి తలుపు తట్టానో లేదో ఓ చిన్న కుర్రాడు బైటకి వచ్చి "ఎవరు కావాలి సర్"?అంటూ ప్రశ్నించాడు.

నేను నా గురించి ఈ పిల్లాడికి ఎలా చెప్పాలా అని తికమక పడుతుంటే..

"ఆయన్ని లోపలికి పంపించు" అంటూ లోనుండి ఓ మధురమైన కంఠం నాజూగ్గా పలికింది. కుర్రాడు వెంటనే ఎలర్లె రండి సార్ అంటూ నన్ను లోపలికి తీసికెళ్ళి కూర్చోబెట్టాడు. లోపలికి రాగానే నాకు ముచ్చెమటలు పట్టసాగాయి. ఈ పరిస్థితికి కారణం లేకపోలేదు.

కొద్ది రోజుల క్రితం నాకు పెళ్ళి నిశ్చయం అయ్యింది. మిత్రులకు ఈ విషయం చెప్పగానే అంతా కల్సి బలవంతంగా పార్టీ ఇప్పించుకుని సృష్టిగా లాగించిందే కాకుండా, నాలో లేనిపోని అనుమానాలు రేకెత్తించే మాటలన్నారు." ఏరా! ఇన్నాళ్ళూ ఆడగాలి తగలకుండా నిజంగా నిష్టగా వున్నావా?" అంటూ నా వ్యక్తిత్వాన్ని మెచ్చుకున్నారో, నా మగతనాన్ని అనుమానించారో అర్థంగాని లాంగ్వేజ్ లో మాట్లాడిందే కాకుండా రకరకలుగా సలహాలు పారేశారు. ఎంత పిచ్చెక్కించారూ అంటే శోభనానికి ముందు ఏ అనుభవమూ లేకుండా గదిలోకెళితే భార్యకు చులకనై పోతానేమో అనేంతగా. వారి పరిహాస సంభాషణల ఫలితంగా నన్నీరోజు "సారంగిణి" ఇంట్లో కూర్చోబెట్టాయి.

"సారంగిణి".నగరంలో పేరున్న రసిక శిఖామణులకంతా తెలిసిన పేరే. బాగా హై క్లాసు. అప్పాయింటెమెంట్ వుంటేగానీ లోనికి వచ్చే పరిస్థితి లేదు. నా పరిస్థితి విన్న మిత్రుడొకడు తన తొలి అనుభవం ఇటువంటి చోటే అని చెప్పి, ప్రోత్సహించి, అప్పాయింటెమెంట్ తనే ఫిక్స్ చేసి ఇక్కడకు తెచ్చి గుడ్ లక్ చెప్పి మరీ వదిలి వెళ్ళాడు.

నాకు ముచ్చెమటలు పోయటానికి కారణం ఇప్పుడు తెలిసిందను కంటా. ఇంత చలికాలంలోనూ గాలి స్తంభించినట్లుగా వుంది. మైండ్ అంతా బ్లాంక్ అయిపోయింది. 5 నిమిషాల తర్వాత గదిలో చిరుమువ్వల శబ్దానికి తలెత్తి చూసిన నాకు "కలా?నిజమా? అన్పించేంతగా అతిలోకసుందరి సారంగిణి నా దగ్గరగా నడిచి వస్తూనే నా భుజంపై చేయి వేస్తూ కళ్ళలోకి చూస్తూ " మనోహర్! అని కమ్మగా పిల్చింది పక్కనే కూర్చుంటూ.

ఆ పిలుపులో వున్న కమ్మదనానికి ముగ్ధుణ్ని అయ్యానేగాని నోరు మాత్రం నా స్వాధీనం లోకి రాలేదు.

నా నుండి ఏ సమాధానం రాలేదనో ఏమో, ఆమె తిరిగి "మీ వాళ్ళు మీకు తగిన పేరే పెట్టారు అంటూ మరోమారు "మనోహర్" అంటూ గోముగా పిల్చి నవ్వింది. ఆ నవ్వు తో కొంచెం ధైర్యం వచ్చింది. ఇహ విషయం సూటిగా చెప్తే మంచిదని,చూడూ నాకు త్వరలో వివాహం వుంది, ఇంత వరకూ ఇటువంటి అనుభవంలేదు. ఫ్రండ్స్ సజెస్ట్ చేస్తే అంటూ నసిగాను మిగిలింది ఎలా చెప్పాలో తెలియక.

"ఓ..ఐ.సీ...మీ ఫ్రంక్ నెస్ కి అభినందించాల్సిందే, అయితే మరి ఫెయిల్ అయితే పెళ్ళి

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# క్షణభంగురం

మానేస్తారా?' అంది కొంటెగా

చూస్తూ.

"అమ్మ జాణా!" నాకింత వరకూ ఇలాంటి సందేహం రాలేదేంటబ్బా అనుకుంటూ " ఇంకా అంత దూరం ఆలోచించలేదు. జస్ట్, ప్రిపరేషన్ అనుకున్నాను" అన్నాను కొంచెం నసుగుతూ.

"ఎందుకాలోచిస్తారు మీరు? మీకు అవ్వాకావాలి, బువ్వాకావాలి" అంది కళ్ళు అదోలా తిప్పుతూ.

"మీరు మాట్లాడుతున్నది అర్థం కాలేదు అన్నాను"; అసలు ఫేయిల్ అంటే ఏమిటి అని ఆలోచిస్తూ..

"అబ్బా! మరీ అంత బుద్దూవా?"అంటూ బుగ్గ మీద చిటికనేసింది.

నాక్కాస్త ధైర్యం వచ్చింది, ఆ చేతిని అలాగే పట్టుకుని "సెక్స్ పాఠాలు నేర్చుకుందామని వస్తే, ఈ బుగ్గ పోట్లేమిటి?"అంటూ ఉండగా పలుచని ఆమె పైట ఎదపై నుండి జారి ఒళ్ళో కొచ్చి పడింది.

మెల్లగా తన పైట తీసి వంటిపై కప్పుతుండగా కిలకిలా నవ్వుతూ "ఫ్రెష్ అంటే మరీ ఇంత డెలికేట్ అనుకోలేదు. కనీసం సినిమాలు చూడ్డం, నవల్స్ చదవడం లాంటివి చేయవా?"అంది ఎంతో ఆశ్చర్యంగా.

ఆ మాటలకి ఎంతో సిగ్గుపడుతూ ఇప్పుడేమైంది అన్నట్లు చూసాను. "జారిన పైట సర్దిన మగాణ్ణి నిన్నే చూసాను"అంటూ మళ్ళీ కిలకిలా నవ్వింది. నవ్వుతూనే చాల అవలీలగా నా చుట్టూ తిరిగి వచ్చి నన్ను నిలబెడుతూ వెనుక నుండి నన్ను గట్టిగా హత్తుకుంది. ఆమె శరీరం తాలూకు పెర్ ఫ్యూం ఒక్కసారిగా నా ముక్కుపుటాలకు తాకిందేమో, ఏదో తెలియని మైకం నన్ను ఆవహించింది. ఆమెకి అభిముఖంగా తిరుగుతుండగా ఆమె చీరనంతా జారవిడ్చుచూఅర్ధనగ్నంగా దర్శనమిచ్చింది. నుంచున్న ఆ భంగిమకి ఓహ్...రెండు చేతులుచాచి ఆమెని పొదివి పట్టుకూన్నానో లేదో,

హఠాత్తుగా ఆమె నన్ను పక్కన వున్న సోఫా పైకితోసి తనూ నాపై వాలుతూ పూర్తిగా నా శరీరంపై ఆక్రమించే ప్రయత్నంలో తమకంగా చూస్తూ బరబరమని శరీరాన్ని రుద్దటం మొదలు పెట్టింది. ఆ ఒరిపిడికి నా మధురభావన ఒక్కసారిగా ఎగిరిపోయి, గిలగిలా గింజుకుని విధిలించుకుని పైకి లేచి కూర్చున్నాను.

"ఏంట్రా వెర్రివాడా"అన్నట్లు నావైపు ఓ చూపు విసరి, "త్వరగా రా మరో అప్పాయింట్మెంట్ వుంది గంటలో"అంది.

ఆమె పరిస్తితి చూసి జాలిపడాలో, నా పరిస్థితికి ఏడ్వాలో అర్ధంకాక, ఎంత నిబ్బరించుకుందామన్నా కంపరమైన చూపు విసరి– క్షణికమైన ఆవేశానికి నీ దగ్గర ఎలా స్వాంతన పొందుతారో తెలియదుగానీ నాలాంటి వారు ఇంకా అప్సెట్ అయ్యే ప్రమాదం వుందని తెలియజెప్పినందుకు థాంక్స్ అంటూ త్వరత్వరగా బైటకూ వచ్చేసాను.

నెల రోజుల తర్వాత తనూజతో నా పెళ్ళైంది. శోభనం రోజు రానే వచ్చిందే. మత్తెక్కించే మల్లెల మధ్య మంచంపై కూర్చున్న నాకు చిరుచెమటలు అల్లూకోసాగాయి. హృదయస్పందన పెరగటం మొదలైంది. ఇది పులకరింతతో కాదు సారంగిణితో నా అనుభవం గుర్తొచ్చి. అనుకున్న ఘడియలు రానే వచ్చాయి. చేతిగాజుల సవ్వడితో తనూజ లోనికి రావటం, వెనుకాలే తలుపులు మూతపడటం, గుసగుసలు మెల్లమెల్లగా దూరమవ్వటం స్పష్టంగా అన్నీ విన్పించేంత నిశ్శబ్దం. శక్తి నంతా కూడదీసుకుని లేచి నిలబడి రెండడుగులు వేసాను తనూజ వైపు. తను చిరునవ్వుతో నాకు పాలగ్లాసు అందించింది. అది అందుకుని పక్కనే వున్న టేబుల్ పై పెడుతూ కూర్చోమన్నట్లు సైగ చేసాను. సిగ్గుని కప్పివుంచే ప్రయత్నంలో తలదించుకునే వచ్చి కూర్చుంది. మౌనాన్ని భగ్నం చేస్తూ "శోభనం

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# క్షణభంగురం

గూర్చి నీ అభిప్రాయం

ఏమిటి?"అని అడిగాను తీరా అడిగాక సంభాషణ ఇలా ప్రారంభించానేమిటా అనుకున్నాను.

తనుకూడ విస్తుపోతూ నావైపు ఓ క్షణం చూసింది. నేను తమాయించుకుని

"నీవు సినిమాలు, కథల ద్వారా ఏమైనా తెలుసుకున్నావేమో మన శోభనం ఎలా వుండాలని కోరుకుంటున్నావు అనేది నా ఉద్దేశం" అన్నాను కొంచెం హుందాగా.

సిగ్గుతో ముఖం కందిపోగా ఇంకా ముఖం కిందకి దించుకొంది. చూడ ముచ్చటైన ఆ ముఖాన్ని చేతుల్లోకి తీసుకోవాలని గట్టిగా అన్పంచినా, ఆ కోరికని బలవంతంగా అదిమిపట్టి గదిలోకి రాగానే పెళ్ళి కూతురు పెండ్లి కుమారుని కాళ్ళకి నమస్కరిస్తుంది కదూ అన్నాను. తను అలాచేయలేదని గ్రహించి.

"అది పాతకాలం"తలొంచుకొన్న నోట్లోంచి బుల్లెట్ లా దూసుకొచ్చింది సమాధానం. కించిత్ ఆశ్చర్యంగా "మరి ఈ కాలంలో "అని అడిగాను.

"డైరక్టుగా హగ్ చేసుకోవడమే" అంది. ఆగొంతులో పరిహాసం గమనించి"ఇంకా నయం పెళ్ళి కూతురికి పెళ్ళి కొడుకే మొక్కాలని చెప్తావనుకున్నాను"అంతే పరిహాసంగా అన్నాను.

తను నవ్వింది. చిన్నగా పారే సెల ఏరులా అన్పించింది. నేను కూడ నవ్వుతూ ";మరి ఈ కలంలో అమ్మాయి లాగా కూడ చేయలేదే?"; అన్నాను కొంటెతనం జోడిస్తూ.

కళ్ళెత్తి నా వైపు చూసి మాట మార్చుతూ "పాలు తాగండి" అంటూ టేబుల్ పై వున్న గ్లాసు నా చేతికిచ్చింది. సగం తాగి మిగిలింది ఇవ్వబోయాను. ఊహూ పర్వాలేదు మొత్తం తాగండి అంది నా చేతిని అడ్డుపడుతూ.

"సగమే తాగాలేమో"అన్నాను.

ఈసారి బిడియపడకుండా "భార్య, భర్త అన్ని పనుల్లో పాలు పంచుకోవాలంటారు. అందకే సగం సగం. కానీ మరేం పర్వాలేదు, మీరు త్రాగండి" అంది.

"అమ్మో ఇంత నిజం తెలిసాక అన్ని పనులు నేను చేయలేను, సగం నీవు భరించాల్సిందే"అన్నాను భయం నటిస్తూ.చిన్నగా నవ్వుతూ "ఏం బాధ్యత లంటే భయమా?";అబ్బా! ఇప్పుడు బరువూ బాధ్యతల గురించెందుకూ ఈ పాలు తాగు"అంటూ నోటికి అందించాను.

పాలు తాగి పైట చెంగుతో మూతి తుడుచుకుని, అదే చేత్తే నాక్కూడా తుడిచింది. ఈ అందమైన అనుభూతికి మనస్సు పులకరించింది. ఆ పులకరింతలో వుండగానే ";ఏమండీ నేనో మాట చెప్పనా? ఏమీ అనుకోరుగా?' అంది.

ఏమై వుంటుందా అనుకుంటూ "ఊహూ..చెప్పు" అన్నాను.

ముహూర్తం అర్ధరాత్రి కావడంచేత, పైగా నాలుగు రోజులుగా విశ్రాంతి లేక పోవడం వల్ల బాగా అలసటగావుంది. నిద్రవస్తోంది..క్రింద పడుకోనా!" అనే సరికి నాకు ఒక్కసారిగా ఏం చెప్పాలో అర్ధంకాలేదు.

శోభనం అంటే కామవాంఛలు తీర్చుకోవటం కాదని, మనసు మనస్సు అర్ధం చేసుకోవడంతో జీవితం ప్రారంభించాలనే నా అభిప్రాయం తనకు చెప్పాలనుకున్నాను. కాని బింకం నటిస్తూ "అలాగే పడుకుందువుగానీ– అయితే ఒక షరతు– నిద్ర పోయేవరకూ ఏవైనా కబుర్లు చెప్పు" అన్నాను.

అందుకు సమాధానంగా "ఉహూ.. మీరే చెప్పండి, మీ ఊరు గురించీ... ఇల్లు.. మనుషులు, అక్కడ నేను ఎవరితోఎలా వుండాలో చెప్పండి" అంది.

నేను చెప్పటం మొదలుపెట్టాను. జననీ జన్మ భూమిశ్చ అన్నారు ఎవరి వూరంటే ఎవరికి ఇష్టం

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# క్షణభంగురం

వుండదూ? ఊరు

గురించి మా కుటుంబ సభ్యుల గురించి వివరంగా చెప్పటం మొదలెట్టాను. ఎందుకో పక్కకి తిరిగి చూస్తునుగదా తను

నిద్రతో ఊగిపోతూ, కనురెప్పలు మూతలు పడుతుంటే బలవంతంగా తెరవడానికి ప్రయత్నిస్తూ అష్టకష్టాలు పడుతుంది.

ఛ..పాపం అన్పించి సరే పడుకో అంటూ నేనే నిదానంగా వెనక్కి జరిపి పడుకోబెట్టి, నేను కూడ మెల్లగా పక్కనే పడుకుంటూ అలసటగా కన్పిస్తున్న ఆమె ముఖాన్ని మెల్లగా చేతితో నిమిరాను. ఎంతో అపరూపంగా చాల సున్నితంగా,శబ్దం లేకుండా ఆ గులాబి పెదవులపై ముద్దుపెట్టుకున్నాను.

"షీ ఈజ్ మైన్ఈ" భావన నాకెంతో తృప్తి నివ్వగా, నేనూ నిద్రకి ఉపక్రమించాను.

ఎంతసేపు అలా నిద్రపోయానో తెలియదుగానీ హఠాత్తుగా నా గుండెలపై ఏదో బరువనిపించి మెళుకువ వచ్చింది. టైం చూద్దామని వాచీకోసం చేయి ముందుకు తీయబోయాను. చేయిరాలేదు. కొద్దిగా తల పైకెత్తి చూద్దునుకదా నా ఎడం చేతిమీదుగా నా ఛాతీపై తల ఆనించి తనూజ పడుకుని వుంది.

అప్రయత్నంగా నా కుడి చేత్తో తనని మరింత మీదకు జరుపుకుని నా ఎడం చేతిని కొంచం ఫ్రీ చేసుకున్నాను. నా ఈ చర్యకి తనకి మెలకువ వచ్చిందేమో, అరే లైటింకా తీయలేదు, మీరు నిద్రపోలేదా అంటూ పైకి లేవబోయింది.

నేను చేతికున్న వాచీలో 3 గంటల సమయాన్ని గమనిస్తూ నా రెండు చేతులతో తనని కదలనివ్వలేదు. అప్పుడు చూసుకుంది తను తన శరీరం మూడొంతులు నాపైవున్నదని. "అరే ఇదేంటి వదలండి"అంది చాల సిగ్గుగా.

"నేనేం చేసాను నీవే నా మీద పడుకున్నావు" అన్నాను అమాయకంగా.

"నేను పడుకున్నానా? నిద్రలో నాకేం తెల్సండీ? మీరే ఏదో చేసుంటారు" అంది.

ఇంకానయం నా పక్కన ఎవరైనా వుంటే నాకస్సలు నిద్రపట్టదు తెలుసా అన్నాను. మరి నాక్కూడా అదే పరిస్థితి

అందుకే మెలకువ వచ్చింది. నేను వెళ్ళి కింద పడుకుంటాను అంది. నేను నా రెండు చేతులూ వదులు చేసి చూసాను.

తను లేవబోతుండగా పైటకొంగు జారి నా ముఖంపై పడింది. "అరే, నా చీర అంటూ తన కొంగుకోసం సాచిన చేతిని మధ్యలోనే అడ్డుకోగా బ్యాలెన్స్ తప్పి మరికొంచెం ముందుకు వచ్చి నా ముఖంపై తాకిన వక్షద్వయ స్పర్శని ఆస్వాదిస్తున్నానని గ్రహించి తళతళ మెరిసే తన కళ్ళతో నావైపు చూస్తూ "నాకు సిగ్గుగా వుంది, వదలండి బాబూ!"అంటూ చేతులు ముఖానికి అడ్డుపెట్టుకుంది.

ఆ చేతులపై గట్టిగా ముద్దు పెట్టుకుంటూ – గోరింటాకు పండిన చేతులు బావున్నాయి"అనగానే చేతులు తొలగించి చూసింది. చమక్ మనే కళ్ళపై మరల చుంబించ బోయాను. అలా పైకి లేచినప్పుడు తన రెండు చేతులూ నా వీపును చుట్టేసి చేతి వేళ్ళు నా తలదాకా పోనిచ్చి మెల్లగా తల నిమరసాగింది. ఆస్పర్శలో ఏంతో అనురాగం, కాంక్ష తొంగి చూసాయి.

"వంటరిగా పడుకుంటానన్నావ్ వదిలేయనా? కావాలనే చెవ్వు దగ్గర గుసగుసగా అడిగాను. ఇంకొంచం గట్టిగా హత్తుకుంటూ "ఈ అనుభూతి బావుంది కొంచెం సేపు ఇలాగే వుందాం"గోముగా పలికింది.తెలియని తమకమేదో మమ్మావహించగా – సున్నితంగా ప్రారంభమైన మా రసకేళి తారాస్థాయి చేరాక అలసి సొలసినతను నా నుండి విడిపోతూ మగత నిద్రలోకి జారిపోయింది. అనుమానాలన్నీ పటాపంచలైపోగా ఆనందంతో మనసు గంతులేసింది.

**సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ**

ప్రపంచాన్ని జయించినంత ఫీలింగ్ వచ్చింది. స్నేహితుల మాటలు నమ్మి నేను ఆ రోజు సారంగిణికి చిక్కివుంటే జీవితాంతం గుర్తుండేలా వున్న ఈ మధురానుభూతి నాకు దక్కేదా. తొలిరాత్రికి కావల్సింది అనుభవంకాదు. రెండు శరీరాల రాపిడి అంతకన్నాకాదు. రెండు మనస్సుల స్పందనతో వచ్చే ప్రేరణ – మనకు మాత్రమే స్వంతం కాగలిగిన మొదటి స్పర్శతో వచ్చే అందమైన అనభవం.

అందుకే చెప్తున్నా మిత్రులారా జీవితాంతం గుర్తుంచుకోవాల్సిన అనుభూతుల్ని అనుమానాలతో క్షణభంగురం కావించకండి.

## జోక్స్ & జోక్స్

శ్రీశ్రీ ఓసారి రైలులో వెళ్తున్నారట. తెలిసిన ఒకతను కనిపించి "ఊరికి వెళ్తున్నారా?" అని అడిగాడట.

"ఊరికే" అని శ్రీశ్రీ జవాబిచ్చారట. ఊరికే ఉరికనే లేదా ఉత్తగానే అనే అర్థం కూడా వస్తుంది.



హోటల్‌కు వచ్చిన కస్టమర్లలో చాలా మంది అవసరానికి మించి వడ్డించుకుని, ఆ తర్వాత తినకుండా వదిలేసేవారు. ఆ ఆహారంతో మిగతావారు కడుపు నిండా భోజనం చేయవచ్చని ఆలోచించారు కేదారి. దీంతో ఐదేళ్ల క్రితం తన హోటల్ నిర్వహణ పంథా మార్చుకున్నారు. ‘‘హోటల్‌లో ఆహారం వృథా చేయవద్దు, అలా చేస్తే జరిమానా కట్టాలి’’ అనే నిబంధన ముద్రించిన ఫ్లెక్సీని తన హోటల్‌లో పెట్టారు కేదారి. అనంతరం కొత్త విధానంలో హోటల్ నిర్వహణలో తనకు ఎదురైన అనుభవాలను ఆయన వివరించారు.

''నా హోటల్ జిల్లా కోర్టుకు ఎదురుగా ఉంటుంది. ఓసారి ఒక వ్యక్తి భోజనంలో పెరుగన్నం పూర్తిగా తినకుండా కొంత వదిలేశారు. అడిగితే.. ‘నేనెవరో నీకు తెలుసా? పక్క జిల్లా కోర్టులో జడ్జిని అని చెప్పారు’ అయినా వదిలిపెట్టకుండా 50 రూపాయల ఫైన్ డబ్బాలో వేయించాను. తర్వాత ఆయన నా భుజం మీద చేయి వేసి, జడ్జిగా అందరికి ఫైన్ వేసే తనతోనే ఫైన్ కట్టించావని మెచ్చుకున్నారు.''

‘‘ఆహారం వృథా అరికట్టేందుకు నేను అనుసరించిన పద్ధతిని చాలా మంది ప్రశ్నించారు. ప్లేట్‌లో ఆహార పదార్థాలు వృథాగా వదిలేసి, నాతో గొడవ పెట్టుకున్నవారు చాలా మంది ఉన్నారు. అయినా నేను వదలకుండా జరిమానా కట్టించాను'' అని అన్నారు కేదారి.

జరిమానాల సంగతి ఇలా ఉంచితే, మెతుకు కూడా వదలకుండా తిన్నవారికి రివార్డ్‌లను కూడా అందించారు కేదారి.

ఆహారం వృథా చేయకుండా పూర్తిగా తిన్న కస్టమర్లకు ప్రోత్సాహకంగా పోయిన ఏడాది వరకు 10 రూపాయల రివార్డ్ ఇచ్చారు. వరంగల్ సందర్శనకు వచ్చి తన హోటల్‌లో భోజనం చేసే స్కూల్ పిల్లలకు ఇప్పటికీ రివార్డులను ఇస్తుంటారాయన.

''నేను వేసేది జరిమానా అసలే కాదు, ఆహారం తయారీ క్రమంలో ఉండే శ్రమపై వారిలో ఆలోచన, గౌరవం పెంచడం మాత్రమే'' అన్నారు కేదారి.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కీర్తిశేషులవారసులు

## కథ



జొన్నలగడ్డ మార్కండేయులు

రమణయ్యకు,సన్నిదానంకు ఒకేఇంటికప్పుతో పెంకుటిల్లుంది. ఆపెంకుటిల్లు. ఎవరినుంచి సంక్రమించిందో రాతకోతలున్న కాగితాలు లేవు. ఎప్పటినుంచో రెండు వాటాలుగా ఎవరినివాసం పోర్షను వారిదిగ హక్కు దారులు. కాని మేధైర్యముచేయలేకపోతున్నారు.

చుట్టరికముగాని, జ్ఞాతిసంబంధము లేని యజమానిత్వము మీద సవాలక్షప్రశ్నలు వేస్తారుమరి. వేరోచోట రమణయ్యకు ఇంకోయిల్లుంది. కానిపెంకుటింట్లో తనపోర్షనులోనే ఉంటున్నాడు.

రమణయ్య పిరికివాడు. ఆధునికంగాకట్టుకున్నయిల్లు పక్కా. పాతిల్లు వివాదంగా చేజారిపోకుండా పెంకుటిల్లు కాపాడుకోవాలిమరి.సన్నిధానాన్ని నమ్మడు. అమ్మేసి కొత్తింటికెళ్ళాలని ఉబలాటముంది రమణయ్య ఉంటున్నాడు కాబట్టి సన్నిధానము మాత్రం తనపోర్షనునుధైర్యంగా హనుమాన్లుకద్దె కిచ్చాడు. ఎందుకంటె రమణయ్యకేకాక సన్నిదానం కు కూడవేరే సొంతిల్లుంది. రమణయ్య అమ్మేయడానికి సిద్ధం అయేదాకా భయంలేదు. కాని పెంకుటిల్లు ఏకయింటిగా ఒకేఇంటికప్పు యిల్లుగానే ఇద్దరూ ఒప్పందానికి వచ్చి తనకు అమ్మెయ్యమని కొంటానని హనుమాన్లు మెలిక. గ్రామంలోని దస్తావేజుల లేఖరి నాంచారయ్యకు ఆరెండిళ్ళువాటాలఏకకప్పు పెంకుటిల్లు మీద ఆశ ఉంది. పెంకుటిల్లు పడగొట్టేసి మొత్తంఖాలీస్థలంలో ప్లాట్లు విభజించి నాలుగంతస్థులుగా ఓ ఏడెనిమిది ఎపార్టు మెంటులు కట్టేఏరియాఅది. హనుమాన్లుకు సొంతిల్లుగకల అతనిలో ఆలోచన రేకెత్తించింది ఒక రియలెస్టేటు వ్యాపారి నాంచారయ్యకు బంధువు. బుర్ర ఉపయోగిస్తే తమఇద్దరికీ ఉపయోగ పడేలాచేసుకో వచ్చని సలహాయిచ్చాడు. రమణయ్య. సన్నిదానం, హనుమాన్లును కాలానుగుణ లౌకిక వ్యవహార ముగ దస్తావేజు రాయడం లేఖరివృత్తిధర్మంలో ఆరితేరిన నాంచారయ్యకు కష్టంకాదు. పాత్రల పరిచయం అవసరం రమణయ్యది .

ఆగ్రామంలోసన్నకారు రైతుకన్న ఉన్నతస్థితి. తిరుమలతిరుపతివారి అధ్వర్యంలో నడుస్తున్న వేంకటేశ్వర ఆలయం ఉంది. ఆ ఆలయంలో టి.టి.,డిదేవస్థానము నియమించిన వేదపండితుడు సన్నిధానం. ఇద్దరిదీ ఒకే యింటికప్పుగ జ్ఞాతి చుట్టరికముగాని తగవులుగాని లేవు. ఇంటి అమ్మకముగ ఇరుగుపొరుగు స్నేహబంధంరాజీ అవసర ఒప్పందం తలాడించకతప్పదని నాంచారయ్య గ్రహించాడు.

సన్నిధానం వాటా పెంకుటింటి పోర్షనులో అద్దెకుంటున్న హనుమాన్లు ఆగ్రామంలో జిల్లాపరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయుడు. లెక్కలు బియిడి. నాలుగేళ్ళలో రిటైరైపోతాడు. రమణయ్య,సన్నిదానం ఇల్లు అమ్మేస్తామంటున్న ఏకకప్పు పెంకుటిల్లు కొనేసుకుని పని చేస్తున్న ఊళ్ళోనే స్థిరపడిపోవాలను కుంటున్నాడు. ఉన్నఊరివాడుకాదు.

రమణయ్యకు సన్నిధానంలకు ఏఒక్కరికీకూడ యజమానిత్వము మీదవారసత్వపు హక్కుగా దానవిక్రయాధికారాధికారాల పత్రాలు సందేహాస్పదము పరిష్కారము లాభించాలని నమ్ము తున్నారు.

సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కీర్తిశేషులవారసులు

కాని నాంచారయ్యదేవాంతకుడు. దస్తావేజుల లేఖరిగ పలుకుబడితో రిజిష్ట్రేషను పాతరికార్డులులో యిల్లు ఎవరిపేరు మీదుందో దస్తావేజునకలు సంపాదించాడు. ఆయింట్లో తనకూ వాటాలభించగల రియలెస్టేటు లౌకిక దస్తావేజులేఖన చాతుర్యమునకు ప్రణాళిక వేసాడు.. గుడిప్రాంగణము సాక్షి.

సన్నిధానం టిటిడి నియమించిన వేదపండితుడు. కాబట్టి గుడిలో అర్చనాది కాలులో పాల్గొనడానికి గుడితెరిచి ఉన్నసమయంలో గుడిలో ఉన్నాడు. ఆరోజున మాత్రం రమణయ్య,హనుమాన్లు, సన్నిదానం ముగ్గురూకూడ గర్భగుడిలో ఉండడం తటస్థించింది. వీరికితోడు ధర్మకర్త కూడా ఆవేళ అప్పుడక్కడ గర్భగుడిలో ఉన్నాడు. ఒకేసారి నలుగురిదీ అర్చన. వారివారి గోత్రనామాలు తెలిసినవేగనక పూజారి అప్రయత్నంగా విగ్రహం ముందు చదివేసాడు.

పూజచేసిన పువ్వుల నిర్మాల్యాలు ఉన్న పళ్ళెం పుచ్చుకుని వచ్చి శఠగోపం పెట్టి పువ్వులు నిర్మాల్యముగ యిచ్చాడు."మీరు దేవుడిప్రతినిధి. దేవుడిదీవనలిప్పించిన గోత్రనామాల మంత్రపుష్పం దక్షిణ మీకేచెందాలి. హుండీలో వేయను. తీసుకోండి'' అంటూ ఖంగుమని మ్రోగేలా రూపాయి బిళ్ళవేసాడు లెక్కల మాష్టారు హనుమాన్లు.

రమణయ్య, సన్నిధానము కూడ నిర్మాల్యంపుచ్చుకుని కళ్ళకద్దుకుని చిల్లరవేసారు. ధర్మకర్త వెయ్యలేదు. పూజారి పళ్ళెంపక్కన పెట్టి 'బోడి చిల్లరకు పెద్దబడాయి' అని మనసులో అనుకున్నాడు. చిల్లరతీసి చేత్తోపట్టుకుని'' హుండీలో వేస్తేనే దేవుడికి చెందుతాయి'' అంటూ ధర్మకర్తకేసి నిజాయితీ గల పూజారిని అన్నట్లుగా చూసాడు. గర్భగుడిలో మూలగా ఉన్న హుండీలో వేసేసాడు. పూజారిది తన అధికారంపట్లగల వెటకారం గమనించిన ధర్మకర్తపూజారికేసి గుర్రుగా చూసాడు.

అందరూ బయటకు వచ్చారు. గుడిబయట కూర్చుందుకు ఎవరోదాతవేయించిన సిమెంటు బల్ల ఉంది. పూజారితప్పఅందరూ కూర్చున్నారు. పూజారి కూడ బయటకు వచ్చినిలబడ్డాడు.

ధర్మకర్తకు పూజారి దెప్పుడుమాటలు తిప్పికొట్టాలని పించింది."హనుమాన్లు గారు! దేవస్థానాద్యోగిగా పూజారిగారు జీతం తీసుకుంటున్నారు. హుండీలో కాక తనకు ప్రత్యేకముగ దక్షిణ ఆశించకూడ దన్నదిసబబు. ఎవరూ గమనించకపోతే బొడ్లో దోపుకునేరకము'' మాటల్లో అధికారము,ఉక్రోషము ధ్వనించింది. రమణయ్య, హనుమాన్లు నవ్వారు. పూజారికి ఆవిసురుఅలవాటే! స్పందించలేదు.

"దేవుడిపాదాల వద్దచేరిన పూవుమీద భక్తుడి పేరుండదు. చెవిలో పెట్టుకున్నఈ నిర్మాల్యము మనము సమర్పించిన పువ్వో పత్రమో కాకపోవచ్చు.కాని దేవుడి పాదాల ఆశీస్సుగ శుభముగ మనకు చేరింది. హుండీలోని భక్తుడి నరూపకానుకకూడనిర్మాల్యము'' ధర్మకర్త ఆవేశపడ్డాడు.

నిర్మాల్యములా ఎవరికి చేర్చి అనుగ్రహించాలో హుండీలో వేయాలన్నది ప్రజాస్వామ్య భగవన్నిర్ణయం. అయినా దైవప్రతినిధిగా పూజారిని భావించి కానుకలివ్వొచ్చు'' ధర్మకర్త కాలానుగుణ భుజాలుతడిమించే మందలింపును జీతం తీసుకుంటూ ట్యూషన్లు ఉపాధ్యాయ సంపాదనకు గుమ్మడికాయలదొంగ హనుమాన్లు సమర్ధించాడు.

"కానితిరుపతి వెంకటేశ్వరస్వామివారికి హుండీలోవేసేకానుకలు పరమార్ధమువేరు! కానుకల సంపద వల్లనే దేవస్థానంస్కూళ్ళు, కల్యాణమంటపాలు, సన్నిధానంవంటి వేదపండితు లుకు సన్నిధి గుర్తింపు. ఆర్ధిక సహాయం చేసే నిశ్శబ్ద

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# కీర్తిశేషులవారసులు

మంత్రపుష్ప హుండీ కానుకలుగ భగవంతుడు భక్తులకు పెన్నిధి. పూజారికికాదు''రమణయ్య ఎందుకో సన్నిధానం కేసి వెటకారముగ చూసాడు.

సన్నిధానంకు కోపమొచ్చింది. "లౌకికమువద్దు. భగవంతుని సేవకు అదృష్టం ఉండాలి. ఆరూపాయి తీసుకునే అర్హతనాకుంది. సన్నిధానం పేరునాది సార్థకం. వేదపఠనాన్ని భగవంతుడుకి వినిపిస్తున్నాను. ఆభగవత్కృపకు ఆదాయము అర్థాలు తో మీకెందుకు బాధ? యిల్లు అమ్మేద్దాము. మనది హక్కు నిర్మాల్యమోకాదో ముందు ఆలోచించు'' అన్నాడు.

"పువ్వు చెవిలో పెట్టుకున్నా, ఆడవాళ్ళు కొప్పులో పెట్టుకున్నా అన్నీ నిర్మాల్యముగ, మనసు పవిత్ర మవాలి. నిర్మాల్యమంతపవిత్రమనిపించే ఏకకప్పు పెంకుటిల్లుగ నీదని, నాదనిచెప్పే ఆధారాలు లేవు. ముందుకువస్తేనే హనుమన్లుకు అమ్మగలము''అన్నాడు రమణయ్య.

దస్తావేజుల లేఖరి నాంచారయ్య సరిగ్గా అప్పుడే వచ్చాడు. గుడిలోకి వెళ్ళబోతు వీళ్ళను చూసి బెంచి దగ్గరకు వచ్చాడు. మాటలు విన్నట్లున్నాడు. మంచి అవకాశమిదనుకున్నాడు.

రమణయ్యకేసిచూస్తూ "మీరుంటున్న యిల్లు ఎవరిదో మీకు తెలియదు. సన్నిదానంగారికీ తెలియదు. లెక్కలుమేస్టారు హనుమాన్లుగారిచేత కొనిపించే ఊహలు చేస్తున్నారు. నిర్మాల్యాలు భావాలుగ మనసు మాలిన్యముగ మీకుపాపభీతిఉంది'' అన్నాడు.

దస్తావేజుల నాంచారయ్యకు ప్రభుత్వజిఓలా మెలికలుపెట్టగల సమర్థుడు. తగవు లేనట్లు కనిపించినా మెలికలు పెట్టే నాంచారయ్యమాటలకు అందరికీ మౌనం శరణ్యమయింది. "నాదగ్గరో పరిష్కారముంది. గుళ్ళోకి వెళ్ళివస్తాను. వచ్చి చెబుతాను. వెళ్ళిపోకండి. దైవదర్శనము చేసుకుని వస్తాను'' నాంచారయ్య గుళ్ళోకి వెళ్ళిపోయాడు. అతని ననుసరించి గర్భగుడిలోకి వెళ్ళిన పూజారి, నాంచారయ్యవి గోత్రనామాలు దేవుడికి వినిపిస్తున్నాడు.

హనుమాన్లుఉంటున్న సన్నిదానం భాగము, రమణయ్య ఉన్నభాగము ఒకేఇంటికప్పు పెంకుటిల్లు భాస్కరంగారిదని వినికిడి.. డబ్భైఏళ్ళక్రితం ఆయన బొంబాయి వెళ్ళిపోయాడు! దీపంపెట్టుకుని ఉండమని ఇచ్చాడుట! రాతకోతలు అక్కరలేని కాలము నిర్మాల్యమది.. తరతరాలుగా రెండువాటాలుగా ఆపెంకుటిల్లులు తమతమ పేర్లమీద సొంతం అనిపించుకుందుకు ఏనాడు ప్రయత్నించని గొప్పకృతజ్ఞతాభావం గలవారు సన్నిదానం, రమణయ్యల పూర్వీకులు.

"నోటిమాటగా లభించిన స్థలాభోగమది. సొమ్ము చేసుకోవాలనే హక్కున్యాయమవుతుందా? నివేశన స్థలాల సర్వేనెంబరుతో పంచాయితీ లెక్కల్లో ఉన్నయిల్లది. యింటిపన్ను రసీదు రమణయ్య, సన్నిదానం పేరుమీద యిస్తున్నారు. ముడుతున్నాయి. కొనుక్కునే వాడికి సాక్ష్యంగా రిజిస్ట్రేషనుకు అదిధ్రువపత్రమే!హక్కుదారులుగ రాతపత్రంలేదుకదాని అమ్మకం ప్రశ్నార్థకమయేలా భాస్కరంగారి ఆత్మ దిగిరాలేదు మరి'' ఇల్లుమీదే! ధర్మకర్త సన్నిదానం, రమణయ్యలతో సాలోచనగా అన్నాడు.

హనుమాన్లతో.''మీరు రిస్కుచేసి కొనుక్కున్నా భయంలేదు. నాంచారయ్య ఏదోచెబుతానంటున్నాడు వినాల్సిందే!'' అన్నాడు. అందరూ అక్కడే బల్లమీదకూర్చుని ఉన్నారు. ఎవరూ మాట్లాడలేదు. గర్భగుడిలోంచి బయటకు వచ్చిన నాంచారయ్య వీరిపక్కనే వచ్చి కూర్చున్నాడు.

కొబ్బరిచిప్ప ప్రసాదాన్ని బల్లమీదకొట్టి చిన్న ముక్కలుగ అందరికీ పంచాడు. మాటలు

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

# కీర్తిశేషులవారసులు

హనుమాన్లు సొంతింటికలమీదకు మల్లాయి.పరస్పరం మౌనంగా కొబ్బరిముక్కలు కళ్ళకద్దుకుని తినడం ప్రారంభించారు. "మీకు ఆయిల్లు ఎక్కోవాలనుందా?"'నాంచారయ్య హనుమాన్లని అడిగాడు.

"నాకు ఒక్కడె కొడుకు. అమెరికాలో ఉద్యోగం. అక్కడికి వెళ్ళి ఉండలేను. ఈఊరు నచ్చింది. నేను నాభార్య ఇక్కడే యిల్లు కొనుక్కుని ఉందామని అనుకుంటున్నాము. మాకుసొంతఊళ్ళో ఇల్లుంది. అదీపల్లెటూరె! రిస్కు లేదంటేరిటైరేపోయే ఈనాలుగేళ్ళలో ఈఊళ్ళో సొంతయిల్లు కొనుక్కోవాల నుంది" హనుమాన్లు ఒకక్షణం ఆగాడు..

ఇక్కడ అందరూ అలవాటైపోయారు.కాని రిస్కున్న యిల్లు కొనుక్కుని ముసలితనం టెంషను పడలేముగదా?సనిదానంగారు ఎలాగూ ఉండటములేదు. రమణయ్యగారు కూడ ఈ ఊళ్ళోనే ఇంకోడాబా కట్టుకున్నారు. రిస్కులేదంటే కొనుక్కుంటాను. ఇద్దరూ అమ్మేస్తారుకాబట్టి .ఏక భాగంగా అయితేనే కొనుక్కోవాలనుంది" అన్నాడు నాంచారయ్యతో.

"అందరూ మీవంటి మంచి వాళ్ళుండరు. అద్దెకొచ్చినవాళ్ళు లొసుగులుఆధారంగా యిల్లు ఖాళీ చేయకపోవచ్చు. రమణయ్య అందుకే సొంతడాబాయింటికి మారలేకపోతున్నాడు. పెంకుటిల్లు అద్దెకివ్వలేడు. అమ్మేస్తాడు. నేను చెప్పినట్లు చేస్తే ఇద్దరూ యిల్లు అమ్మగలరు. హనుమాన్లుగారికి సొంతింటికల నేను తీరుస్తాను" అన్నాడు. "ఎలా?" అందరూ కుతూహలంగా చెప్పమన్నట్లు మొహాలు పెట్టారు.

"నాకు రియలెస్టేటు బిజినెస్ చేస్తున్నబంధువున్నాడు. సర్వేనెంబరు ఇంటిపన్నురసీదులు హక్కు ధ్రువీకరణకు చాలు. చెప్పినరేటుకు నేనుచెప్పిన నారియలెస్టేటు వ్యాపారిబంధువుకి అమ్మేయండి" అన్నాడు. అందువల్ల నాకు ఒరిగేదేమిటి? కుతూహలంగా అడిగాడు హనుమాన్లు.

"ఎటువంటిఇల్లుకట్టడములేని ఖాళీభూమి నివేశనస్థలంగ రిజిస్ట్రేషను సులువు. ఇళ్ళుపడగొట్టే స్తాము. మీపేర్లుహక్కున్న ఖాళీస్థలంఅవుతుంది. ఎటువంటి ఇంటి పన్ను బకాయిలులేని ఖాళీ నివేశన స్థలముగ కొనుక్కుంటాడు. మీరు అడిగిన ధర ఇచ్చేస్తాడు. సర్వేనెంబరు ఉన్ననివేశన ఖాళీ స్థలంగా భూమి బిల్డరు పేర రిజిష్టర వుతుంది. ప్లాట్లుగా విభజించడనికి హక్కుగ స్థలంచేతికి రాగానే హనుమాన్లుకి కూడ ఎపార్టుమెంటు కట్టేలా విభజించిన ప్లాట్లలో కట్టే ప్లాటులలో బిల్డరు ఒక ఎపార్టుమెంటు అమ్ముతాడు. కొనుక్కోవచ్చు" అన్నాడు. సన్నిధానానికి కోపమొచ్చింది.

"మేమే ఎపార్టుమెంటులు కట్టి అమ్ముకుంటే లాభము. బిల్డరుకెందుకు? నువ్వే మాకు అండదండగా ఉండు. నీ ఐడియా బాగుంది. నువ్వోప్లాటు ఫ్రీగా తీసుకో. హనుమాన్లు గారు ఒకప్లాటు కొనుక్కుంటారు. ఏమంటారు?" అని సన్నిధానం రమణయ్యతో చేతులు కలిపేసాడు. హనుమాన్లు విస్తుపోతున్నాడు.

"మీఫ్రీ ఎవరికి కావాలి?నిజమే చెబుతున్నా! నేనూ వారసుడినే"'నాంచారయ్య ఆగకుండా నవ్వాడు.

"రిజిస్ట్రారు ఆఫీసులో రికార్డులు తిరగేయించి అసలు స్థలం యజమానిది దస్తావేజుకు నకలుతీయించాను. నాదగ్గరుంది. వాకబులు చేసి మొత్తానికి ముంబాయిలో వాళ్ళవారసులను కలిసాను" నాంచారయ్య అందరికేసి చూసాడు. రమణయ్య,సన్నిదానం అవాక్కయ్యారు.

"వారసులు దొడ్డబుద్ధి చూపారు. నకలు దస్తావేజు చూసినావాళ్ళు స్పందించలేదు. యిల్లు ఉన్నట్టుతెలుసుట! కాని

సాధరణ
ప్రచురణకు
ఎన్నికైన
కథ

# కీర్తిశేషులవారసులు

ఊరు ఏనాడొ వదిలేశాము. భాస్కరంగారు కూడ యిప్పుడు లేరు. పోరాడిసాధించే కక్కుర్తి లేదు. ఇప్పుడున్నవాళ్ళని హక్కుదారులు కాదని డబ్బుకాశపడ్డమనే నిందవద్దు. పూర్వీకుల ఔదార్యమునకు మచ్చతేలేము" అనిదొడ్డబుద్ధిచూపారు.

"దానవిక్రయాది హక్కులతో ఇప్పుడు అవసరమనుకుంటే రాసిచ్చేస్తాము. ఆఊరు రాలేము. మీరుకూడ ఇంటి ఖాళీస్థలానికి హక్కుదారులని రాసిస్తాము. ఇంతదూరము వచ్చిన మంచి ఆశయముగల మీకుమీద్వారా మా పూర్వీకుడు భాస్కరంగారికి పేరు నిలబడాలన్న స్వార్థం మాత్రం మాకు ఉంది. ఆయన జ్ఞాపకార్థముగ మీరుకూడ దస్తావేజుకు హక్కుదారులవండి అన్నారు. స్టాంపు పేపరుమీద రాసిచ్చి నాకిచ్చారు'' అన్నాడు.

నాంచారయ్య అసాధ్యానికి విస్తుబోయిన సన్నిదానం, రమణయ్య పక్కకు వెళ్ళి మాట్లాడుకున్నారు. ఇద్దరు ఒకటైపోయారు. ముందు మాటగా సన్నిధానం యిలా అన్నాడు.

''గజం నేలుంటే హక్కుకోసం కోర్టులచుట్టూ తిప్పేరోజులివి. భాస్కరంగారి వారసత్వగుణముగొప్పది. ఒకప్పుడు దాతలు వారసులను కాదని గుడికి మాన్యాలిచ్చారు. పాఠశాలలకు స్థలాలిచ్చారు. సత్రవులు, కల్యాణమంటపాలు ఆకీర్తిశేషులుపేరుమీద కట్టబడినవి మరుగు పడుతున్నాయి. వారసుల భూదానాలు కబ్జాలై పోతున్నాయి. హక్కుదారులు నిస్సహాయులు. ఎవరికధికారముంటే వారిపేరుమీద పెత్తనమంటున్న రోజులివి.. ఆకీర్తిశేషులుగుర్తింపబడాలి'' అన్నాడు

''అయాచిత హక్కుదారులము. కోర్టుకెక్కి వారసత్వము నిరూపించడం కష్టంకాదు. పూర్వీకుల కృతజ్ఞతా భావమునకు ద్రోహమవుతుంది. అసలు హక్కుదారుల ఔదార్యమును కాదనడానికి మేము సిగ్గుపడాలి. మేమిద్దరమూ నాంచారయ్య చెప్పినట్లు చేస్తాము. గృహ దాత భాస్కరం గారు పేరు గౌరవించిన మాపెద్దల నిర్మాల్య ఆత్మల కుసుమ పరిమళం శిరోధార్యం. ఆయిల్లు భాస్కరంగారిదే!" అన్నాడు రమణయ్య. నాచారయ్యకు హక్కులభించింది.

త్వరలోనే ఆపెంకుటిల్లు స్థానంలో భాస్కర కోలని పేరుతో ఐదస్తంతుల ఎపార్టుమెంటు వెలిసింది. నాంచారయ్య, హనుమాన్లు, సన్నిదానం,రమణయ్యలతోబాటు మరో ఐదారుగురు హక్కుదారులతో ఏకకప్పుపెంకుటిల్లనిపించే భాస్కరకోలనీకిశిల్పిగ హక్కులేని హక్కుదారు నాంచారయ్య చుట్టం ఆ బిల్డరు జగన్మోహనావతారుడు. ఎవరికివారిదే హక్కుదారు భ్రమను పంచే అమృత నివాస జగతిశ్రీ.

లక్ష్మీదేవి, హాలాహలము సముద్రంలో పుట్టాయి. విష్ణువులక్ష్మీదేవిని స్వీకరించి పీతాంబరుడని పించుకున్నాడు. శివుడు దిగంబరుడు. దిక్కులే అంబరమనుకునే శివుడు దిగంబరుడుగ హాలా హాలము స్వీకరించి నీలకంఠుడయ్యాడు.' సిద్దేకార్యేసమంఫలం' లోకరక్షగ ఇద్దరూ స్తవనీయులే!

'ఇల్లుకట్టిచూడు సమంఫలం' కాలానుగుణ లౌకికము, రియలెస్టేటు సముద్రమథనంలో పీతాంబరులు నీలకంఠులుంటారన్నది దిగంబర సత్యము. కీర్తిశేషులహక్కు కాలానుగుణ లౌకికస్తవము గురివింద గౌరవము దిగంబరమనిపిస్తుంది. కాలానుగుణ సిద్దేస్వగృహంసమం ఫలం లౌకికము. కీర్తిశేషుల హక్కులేని హక్కు రియలెస్టేటు సమంఫలం నేటిలౌకికం. గృహప్రవేశ హక్కుదారులుకు పూజారి మంత్రపుష్ప స్వరము చెవిలోపువ్వు. మౌనసాక్షి హుండీకానుకలుగ వడ్డికాసులవాడి భక్తుల పెన్నిధి సన్నిధి అభయ హస్తము. ★★★

మన పురాణాలు

మహాభారతంలో ఉపాఖ్యానాలు

# అగస్త్యుని చరిత్ర



ఆచార్య ఇరపని మాధవి



మణిమతీపురంలో ఇల్వలుడు, వాతాపి అనే రాక్షసులు ఉండేవారు. ఈ అన్నదమ్ములు ఇద్దరు బలవంతులు, నిర్భయులు,శత్రుసంహారులు. ఒకరోజు ఇల్వలుడు ఒక విప్రుడిని భక్తితో పూజించి నా కోరికలన్నీ తీర్చే మంత్రాన్ని ఉపదేశించమన్నాడు. అలాంటి మంత్రోపదేశం బ్రాహ్మణుడు చేయకపోవడం వలన ఇల్వలుడు తిరిగి వెళ్ళి తన తమ్ముడిని మేకగా మార్చి, ఆ మేక మాంసం వండించి ఆ బ్రాహ్మణుడికి విందు చేశాడు. విందు తర్వాత " ఓ వాతాపీ!రా" అని ఇల్వలుడు పిలవగా ఆ వాతాపి బ్రతికి ఆ బ్రాహ్మణుడి పొట్ట చీలుస్తూ బయటకు వచ్చాడు. ఆ బ్రాహ్మణుడు మరణించాడు. అది మొదలు ఇల్వలుడు తన దగ్గరకు అతిథులుగా వచ్చే బ్రాహ్మణులను అలాగే చంపేవాడు.

అగస్త్య మహాముని అక్కడే బ్రహ్మచర్య దీక్షతో అడవులలో తిరుగుతుండేవాడు. ఒకరోజు అలా తిరుగుతూ అందుగు చెట్టు చిగురుటాకును ఆధారంగా చేసుకుని తలక్రిందులుగా వేలాడుతున్న తన పితృదేవతలను చూచి ఈ విధంగా వారు ఉండటానికి కారణమేమి అని అడిగాడు . దానికి వారు అతడు బ్రహ్మచర్యంతో తపస్సు చేస్తూ సంతానం పొందని కారణంగా తమకు ఉత్తమ గతులు కలగలేదని, ఇకనైనా వివాహం చేసుకొని సంతానం పొందితే తమకు ఉత్తమ గతులు కలుగుతాయని చెప్పారు. అగస్త్యుడు అలాగేనని చెప్పి సంతానాన్ని కోరుతున్న విదర్భరాజుకు తన తపస్సు యొక్క మహిమ చేత ఒక కూతుర్ని పుట్టించాడు .ఆమే లోపాముద్ర. ఆ లోపాముద్ర దినదినాభివృద్ధి చెంది యౌవనవతి అయ్యింది. అనేకమంది రాకుమారులు ఆమెను చూచి మోహించినప్పటికీ అగస్త్యుడి భయం చేత వివాహం చేసుకోవడానికి ముందుకు రాలేదు . విదర్భ రాజు తన పుత్రికకు తగిన వరుడికై అన్వేషిస్తున్నాడు. అగస్త్యుడు విదర్భ రాజు దగ్గరకు వచ్చి లోపాముద్రను తనకిచ్చి పెళ్లి చేయమని అడిగాడు. ఆ రాజు సుకుమారి అయిన తన కూతుర్ని నార బట్టలు కట్టుకొని అడవుల్లో తిరిగే అగస్త్యుడికిచ్చి వివాహం చేయడానికి ఇష్టం లేక బాధపడ్డాడు. తన బిడ్డను కూడా అడవుల వెంట తిప్పిస్తాడు, అలా అని పిల్లని ఇవ్వకపోతే శపిస్తాడు అని విచారిస్తుండగా లోపాముద్ర తల్లిదండ్రుల వద్దకు వచ్చి ఆ ఋషి శ్రేష్ఠుడికి తననిచ్చి వివాహం చేయమంది. విదర్భ రాజు వారిద్దరికీ వివాహం జరిపించాడు. అగస్త్యుడు

# మహాభారతంలో ఉపాఖ్యానాలు

లోపాముద్రను ధర్మపత్నిగా స్వీకరించి, ఆమె ధరించిన ఆభరణాలు, వస్త్రాలు తీయించి ఆమె చేత నారచీరలు,జింక చర్మం ధరింపజేసి తన వెంట తీసుకువెళ్ళి గంగాద్వారంలో తపస్సు చేసుకుంటూ ఉన్నాడు.

ఒకరోజు అందమైన లోపాముద్రను చూసి అగస్త్యుడు శృంగార భావానికి లోనుకాగా ఆమె అతడి అభిప్రాయం గుర్తించి సిగ్గుపడి అతడికి భక్తితో నమస్కరించి భర్త భార్యను సంతానార్థమైపొందటం ప్రకృతి సహజమే. అయినా నన్ను శోభాయమానమైన ఆభరణాలతో వస్త్రాలతో అలంకరించి కరుణతో నా మనసుకి ప్రీతి కలిగించు. నీవు కూడా ఆభరణాలతో అలంకృతుడవై నాకు గర్భాదానం చేయి" అని అడిగింది. అప్పుడు అగస్త్యుడు " తపస్సు మాత్రమే నా దగ్గర ఉన్న ధనం, నీవు కోరిన విధంగా నేను ఎలా చేయగలను? తపస్సు వలన సమస్తాలు సమకూరుతాయి కదా అని నువ్వు అనవచ్చు. అలా తపశ్శక్తిని వ్యయం చేయటం నాకు ఇష్టం లేదు" అని చెప్పి ధన సంపాదనకై బయలుదేరాడు. అగస్త్యుడు శ్రుతర్వుడు అనే రాజు దగ్గరకు వెళ్లి "నీవు పోషించవలసిన వారి పోషణకు భంగం కలగకుండా నాకు ధనం ఇవ్వు" అని అడిగాడు. తన ఆదాయ వ్యయాలు సమానమని శ్రుతర్వుడు తెలుపగా అతడిని తీసుకొని బ్రధ్నశ్వుడు అనే రాజు దగ్గరకు వెళ్ళగా అతడు కూడా తన ఆదాయవ్యయాలు సమానమని మిగులుధనం లేదనగా వారిద్దరిని తీసుకొని త్రసదశ్యుడు అనే రాజు దగ్గరకు



వెళ్ళగా అక్కడా అదే సమాధానం లభించింది. త్రసదశ్యుడు " ఈ మణిమతీ పట్టణంలో ఇల్వలుడు అనేవాడు తన తమ్ముడితో కలిసి ఉంటాడు. ఈ పురంలోనే కాక భూమండలంలో అందరి కంటే ధనవంతుడు అతడే. అతడు మన కోరిక తీర్చగలడు" అని చెప్పాడు.


ఆ ముగ్గురుతో కలిసి అగస్త్యుడు ఇల్వలుడి దగ్గరకు వెళ్ళగా అతడు వీరికి అతిథి సత్కారాలు చేసి విందు ఏర్పాటు చేశాడు .

ఆ ముగ్గురు రాజులు విషయం తెలిసినవారు కనుక అగస్త్యుడికి వాతాపి విషయం చెప్పారు. అక్కడ తినకుండా ధనం ఇస్తే తీసుకొని వెళ్ళిపోవాలని చెప్పారు . అగస్త్యుడు భయపడకుండా గొంతు వరకు భోజనం తిన్నాడు. ఎప్పటి లాగానే ఇల్వలుడు తమ్ముడిని పిల్చాడు . అగస్త్యముని పొట్ట మీద నిమురుకుంటూ త్రేన్చాడు. ఆ క్షణంలోనే అగస్త్యుడి పొట్టలో ఉన్న వాతాపి రాక్షసుడు జీర్ణమైపోయాడు. ఇల్వలుడు అగస్త్యుడి మహిమకు భయపడి తాను చేసిన మోసం బయట పెట్టలేక, విషాదం కలిగినా పైకి సంతోషం నటిస్తూ వారి రాకకు కారణం అడిగి తెలుసుకొని వారు నలుగురికి వారు కోరినన్ని ఆవులను బంగారాన్ని రథాలను ఇచ్చి పంపాడు. ఆ రాజులు వెళ్ళిపోగా అగస్త్యుడు లోపాముద్ర కోరిన విధంగానే ఆమె కోరిక తీర్చాడు. లోపాముద్రను అగస్త్యుడు నీకు పదిమందితో సమానులైన వందమంది కొడుకులు కావాలా, నూరు మందితో సమానులైన పదిమంది కొడుకులు కావాలా? వేయి మంది కొడుకులు కావాలా? వేయి మందికి సాటి అయిన ఉత్తముడైన ఒక కొడుకు కావాలా అని అడిగాడు. దానికి లోపాముద్ర "వేయి మందితో సమానుడు, బలశాలి, బుద్ధిమంతుడు

## మహాభారతంలో ఉపాఖ్యానాలు

అయిన ఒక కొడుకు కావాలి. బుద్ధిహీనులు వేయిమంది ఉన్నా లాభమేమి" అన్నది. నీవు కోరిన విధంగానే నీకు గుణవంతుడైన కొడుకు కలుగుతాడని ఆమెకు గర్భాదానం చేసి తాను తపస్సు కొరకు అరణ్యానికి వెళ్ళాడు. లోపాముద్ర ఏడు సంవత్సరాలు గర్భం మోసి సూర్య తేజంతో వెలిగే దృఢస్యుడు అనే కొడుకును కన్నది. ఆ దృఢస్యుడికి తేజస్వి అనే ఋషి జన్మించాడు. ఈ విధంగా అగస్త్యుడు పుత్ర పౌత్రవంతుడు కాగా పితృదేవతలకు పుణ్యగతులు కలిగాయి.

కృతయుగంలో కాలకేయులు అనే రాక్షసులతో కలిసి వృత్రాసురుడు గర్వంతో దేవతలను బాధించేవాడు. దేవతలు వృత్రుడి బాధలు తాళలేక బ్రహ్మకు మొరపెట్టుకోగా అతడు వారిని దధీచి మహర్షి దగ్గరకు వెళ్ళి అతడిని ప్రార్థించమన్నారు. అలాగే దేవతలు దధీచిని ప్రార్థించగా అతడు తన జన్మ ధన్యమైందని భావించి తన ప్రాణాలను విడిచాడు . ఆ ముని ఎముకలతో త్వష్ట అనే ప్రజాపతి వజ్రాయుధాన్ని తయారుచేసి ఇంద్రుడికి ఇచ్చాడు. ఆ వజ్రాయుధంతో దేవేంద్రుడు వృత్రుడిని సంహరించాడు. కాలకేయులు దేవతలకు లొంగక పగలంతా సముద్రంలో దాగుండి రాత్రులు బలవంతులై బయటకు వచ్చి ఆయుధాలు ధరించి ప్రజలకు కష్టాలు కలిగించేవారు. పుణ్యాత్ములను వెదికి సంహరించేవారు. వశిష్ఠుడి ఆశ్రమంలో నూటతొంభైఏడు మందిని, చ్యవనుడి ఆశ్రమంలో వంద మందిని, భరద్వాజుడి ఆశ్రమంలో ఇరవై మందిని చంపి భక్షించారు. దేవతలు మళ్ళీ వైకుంఠానికి వెళ్ళి విష్ణుమూర్తికి





పరిస్థితి విన్నవించారు. దానికి విష్ణుమూర్తి 'కాలకేయులు భయంకరమైన ప్రతాపం కలవారు, యముడితో సమానులు, వారిని సముద్రమంతా ఇంకిస్తే కాని వధించటం వీలు కాదు. నీరు వరుణ దేవుడికి సంబంధించినది.

మిత్రావరుణుల కుమారుడు అగస్త్యుడి దగ్గరకు వెళ్ళి అతడిని వేడుకొనండి, అతడు ఆ నీరంతా వెంటనే త్రాగగలడు" అని చెప్పాడు. దేవతలు అగస్త్యమహాముని దగ్గరకు వెళ్ళి అతడిని స్తుతించారు. కాలకేయుల గురించి విన్నవించారు. సముద్ర జలం అగస్త్యుడు తాగిన వెంటనే ఆ రాక్షసులందరినీ తాము సంహరిస్తామని చెప్పారు. అగస్త్యుడు అలాగేనని దేవతలందరూ సంతోషించే విధంగా సముద్ర జలం మొత్తాన్ని త్రాగివేశాడు. దేవతలు కాలకేయులతో యుద్ధం చేసి వారిని చంపారు. చావగా మిగిలిన వారు భయపడి పాతాళానికి పారిపోయారు. దేవతలు అగస్త్యుడిని ప్రశంసించి ఇంక సముద్ర జలాన్ని వదలమని, అనేక జీవరాశులకు సముద్రం నిలయం కాబట్టి నీరు లేకుండా అది ఉండరాదని చెప్పారు. దానికి అగస్త్యుడు నా పొట్టలో ఆ సముద్రజలం ముందే అరిగిపోయింది. సముద్రాన్ని నింపేంత నీరు నేను పొందలేను అని చెప్పాడు. దేవతలు మళ్ళీ బ్రహ్మ దగ్గరకు వెళ్ళగా అతడు ఆలోచించి చాలా కాలం గడిచిన తర్వాత భగీరథుడు సముద్రాన్ని నీటితో నింపగలడు. మరి ఇతరులెవరూ ఆ పని చేయలేరు అని చెప్పాడు. ఒకసారి సూర్యుడు మేరు పర్వతానికి ప్రదక్షిణం చేయటం చూసిన వింధ్య పర్వతానికి సూర్యుడిపై

మన
పురాణాలు

# మహాభారతంలో ఉపాఖ్యానాలు

కోపం వచ్చి కొండలకు రాజునైన నాకు ప్రదక్షిణ చేయకుండా నీవు రోజూ బుద్ధిహీనుడివై ఎందుకు మేరువును ఆరాధిస్తున్నావు అని అడిగింది . దానికి సూర్యుడు బ్రహ్మదేవుడి ఆదేశానుసారం నేను ఎల్లప్పుడూ మేరువుకు ప్రదక్షిణంగా తిరుగుతున్నాను. నా ఇష్టానుసారం చేసేందుకు వీలులేదు అన్నాడు . వింధ్య పర్వతం మేరు పర్వతం పట్ల అసూయ చెంది సాటిలేని ఎత్తుకు ఎదిగి సూర్యుడు, చంద్రుడు,నక్షత్రాలు మొదలైనవి వెళ్ళేందుకు వీలులేకుండా ఆకాశమార్గాన్ని కప్పివేసింది. సూర్య చంద్రుల గమనాలు ఆగిపోవటం చేత ఇది పగలు, ఇది రాత్రి అని తెలుసుకోలేక భూమ్మీద ప్రజలు, స్వర్గంలోని మునులు, దేవతలు ఇబ్బంది పడ్డారు. దట్టమైన చీకటి లోకాలన్నిటిని కప్పివేసింది. దేవతలు వింధ్య పర్వతం దగ్గరకు వచ్చారు కానీ ఆ పర్వతం పెరుగుదలను నివారించలేకపోయారు. దేవతలంతా అగస్త్యుడి దగ్గరికి వెళ్ళి ప్రార్థించారు. అగస్త్యమహర్షి లోపాముద్రతో కలిసి వింధ్య పర్వతం దగ్గరకు వచ్చాడు. ఆ పర్వతం అతడిని ఆరాధించింది. అప్పుడు అగస్త్యుడు 'ఓ పర్వతమా! నేను దక్షిణ దిక్కుకు వెళుతున్నాను, నీవు నాకు మార్గాన్ని ఇవ్వు' అన్నాడు. పర్వతం పెరగటం మాని భక్తితో ఒదిగి భూతలానికి సమానంగా దిగువకు కుంచించుకొని నిలిచింది. ఆ పర్వతంతో అగస్త్యుడు ' ఓ పర్వతమా! నేను తిరిగి వచ్చేవరకు నువ్వు ఈ విధంగానే ఉండు, నాతో స్నేహం చేయి' అని దానిని ఒప్పించి లోపాముద్రతో కలిసి దక్షిణ దిక్కుకు వెళ్ళాడు.



లోక కళ్యాణం కోసం ఇంక దక్షిణ దిక్కునే ఉండిపోయాడు . అగస్త్యుడు తిరిగి వస్తాడు అని ఎదురుచూస్తూ వింధ్యపర్వతం అలాగే ఉండిపోయింది.

ఈ అగస్త్యుడి చరిత్ర వలన మహాత్ములు లోక కళ్యాణం కోసం ఏమైనా చేయగలరని తెలుస్తుంది. ఇప్పటికీ తల్లులు బిడ్డలకు ఉగ్గుపాలు పట్టిన తర్వాత "వాతాపి జీర్ణం" అనడం చూస్తాం. ఆ కాలంలో బ్రాహ్మణులైనా మాంసాహారం భుజించే వారని తెలుస్తుంది. దానం చేసేటప్పుడు కూడా ఆదాయవ్యయాలు పోగా మిగులు ధనం ఉంటేనే దానం చేయాలనే విషయం తెలియజేస్తుంది కథ. అహంకారులను సైతం స్నేహంతో లొంగదీయవచ్చు అని తెలుపుతుంది. భర్త భార్యను సంతోషంగా ఉంచాలని, భార్య భర్తకు అనుకూలురాలై ఉండాలని తెలియజేస్తుంది. తపశ్శక్తిని స్వార్థ ప్రయోజనాలకు కాక లోక కళ్యాణం కోసం మాత్రమే వినియోగించాలనే సందేశాన్ని ఇస్తుంది అగస్త్యుడి వృత్తాంతం.

**భగీరథుడి కథ**:
పూర్వకాలం ఇక్ష్వాకు రాజుల వంశంలోనివాడైన సగరుడనే రాజు హైహయులను జయించి సమస్త భూమండలాన్ని పరిపాలిస్తూ ఉండేవాడు. అతడికి కొడుకులు లేరు. అందుచేత సగరుడు తన భార్యలైన వైదర్భి శైబ్యతో కలిసి కైలాసానికి వెళ్ళాడు . తన తపస్సుతో పరమశివుడిని ప్రసన్నుడిని చేసి సాక్షాత్కరింపచేసుకున్నాడు. వరం కోరమన్న శివుడితో సగరుడు సంతానాన్ని అనుగ్రహించమన్నాడు. ఈశ్వరుడు సగరుడికి వైదర్భి యందు అరవైవేల మంది కొడుకులు, శైబ్య యందు ఒక కొడుకు కలిగేటట్లు

మన
పురాణాలు

# మహాభారతంలో ఉపాఖ్యానాలు

వరమిచ్చాడు. అయితే ఆ అరవై వేల మంది అహంకారంతో ఒకే సమయంలో మరణిస్తారని, మిగిలిన ఒక కొడుకు వంశోద్ధారకుడు కాగలడని చెప్పి శివుడు అంతర్ధానమయ్యాడు. ఆ రాణులిద్దరు గర్భవతులై వైదర్భికి ఒక సొరకాయ, శైబ్యకు అసమంజసుడు అనే కుమారుడు కలిగారు. శివుడి వరాన ఇదేమి చిత్రం సొరకాయ పుట్టిందని దానిని పారవేయబోగా ఆకాశవాణి "తొందరపడి ఈ సొరకాయను పారవేయవద్దు, దీని విత్తనాలను నేతి కుండలలో పెట్టి కాపాడు, దీని నుండి అరవై వేల మంది బలవంతులైన కుమారులు కలుగుతారు" అని చెప్పింది. అలా చేసిన రెండు నెలల తర్వాత అరవైవేలమంది కొడుకులు పుట్టి పెరిగారు. ఆ అరవైవేల మంది అధికబలంతో గర్వించి లోకాలకన్నింటికీ అనేక బాధలు కలిగించసాగారు. దేవతలు, మునులు బ్రహ్మదేవుడి దగ్గరకు కెళ్ళి మొరపెట్టుకున్నారు. బ్రహ్మదేవుడు " భయపడవద్దు, వారందరూ త్వరలోనే తగలబడిపోతారు, గర్వించిన వారి ఆధిక్యం ఎక్కువ కాలం సాగదు" అని చెప్పాడు . లోకవాసులందరూ సగరుడి కొడుకుల వినాశనం కోరుకున్నారు.

సగరుడు అశ్వమేధ యాగం చేసేందుకు దీక్ష వహించగా యాగాశ్వాన్ని సంరక్షించే బాధ్యతను సగరుడి కుమారులు స్వీకరించారు. ఆ యాగాశ్వం భూమండల అంతా తిరిగి నీరు లేని సముద్రంలో అంతర్ధానమైంది. సగరుడి కుమారులు ఆ విషయం తండ్రికి తెలిపి, తండ్రి ఆజ్ఞతో భూమినంతా వెదకి,



అందరూ కలిసి ఒకేసారి పాతాళాన్ని త్రవ్వారు. తవ్వి తవ్వి సముద్ర ప్రదేశంలోని ఈశాన్య దిక్కులో కపిలుడనే మహర్షి ఆశ్రమ సమీపంలో తమ గుర్రాన్ని చూచి దానిని కపిలుడే. అపరించాడనుకొని అతడిని అవమానించారు . కపిల మహర్షి ఆగ్రహించి అగ్నిజ్వాలలు చెలరేగేటట్లు చూడగా సగరపుత్రులందరూ మాడి బూడిద అయ్యారు. ఈ సంగతి నారదుడు సగరుడికి తెలియజేశాడు. కొడుకుల మరణ వార్తతో తీవ్ర శోకాన్ని పొంది తర్వాత శివుడి మాట జ్ఞాపకం తెచ్చుకొని దుఃఖభారం ఉపశమింప చేసుకున్నాడు.

అసమంజసుడి కొడుకు అంశుమంతుడు. సగరుడు తన మనమడైన అంశుమంతుడితో నాయనా! నీ తండ్రులు అరవై వేల మంది కపిల మహర్షి కోపానికి ఆహుతి అయ్యారు . నీ తండ్రి అసమంజసుడు పౌరబాలకులను సంహరించి కఠిన హృదయుడై నదిలో విసరివేస్తూ ఉండేవాడు . అందువల్ల పౌరుల ఆక్రోశానికి జాలిపడి నీ తండ్రిని విడిచి వేశాను. నా కొడుకులు మరణించినందుకు నేను అంతగా దుఃఖించను, అశ్వమేధ యాగం పూర్తి కాలేదనే బాధపడుతున్నాను. నా దుఃఖాన్ని నువ్వు తొలగించు" అని చెప్పాడు. తాతగారి మాటలు విని వెంటనే అంశుమంతుడు సగర కుమారులు త్రవ్విన దారిన సముద్రాన్నిచేరి కపిల మహర్షికి నమస్కరించి తన రాకకుగల కారణాన్ని తెలిపాడు. కపిలమహర్షి అతడిపట్ల దయచూపి యాగాశ్వాన్ని అతడికి ఇచ్చాడు. ఇంకా కపిలుడు " అంశుమంతుడా! నీ మూలాన సగరుడి కొడుకులకు సద్గతులు లభిస్తాయి . సగరుడు అశ్వమేధ యాగం పూర్తి చేసి

# మహాభారతంలో ఉపాఖ్యానాలు

ధన్యుడు అవుతాడు. నీ మనుమడు భగీరథుడు తెచ్చే గంగాజలంలో తడిసి సగరుడి కొడుకులు స్వర్గానికి వెళతారు. సముద్రం మళ్ళీ నీటితో నిండుతుంది" అని చెప్పాడు. అంశుమంతుడు గుర్రాన్ని సగరుడికి సమర్పించి కపిలుడు చెప్పిందంతా చెప్పాడు. సగరుడు కొడుకుల మరణం చేత కలిగిన దుఃఖాన్ని మరిచి అశ్వమేధ యాగం చేసి సముద్రుడిని తన పుత్రుడిగా స్వీకరించాడు. అప్పటినుండి సముద్రానికి 'సాగరం' అనే పేరు కలిగింది. సగరుడు చాలా కాలం ప్రజా పరిపాలన చేసి అంశుమంతుడికి రాజ్యాన్ని ఇచ్చి తాను వానప్రస్థ ఆశ్రమాన్ని స్వీకరించి అడవికి వెళ్ళిపోయాడు.

అంశుమంతుడు తన తాతగారి లాగానే ప్రజానురంజకంగా పాలన సాగించి తన కొడుకు అయిన దిలీపుడికి రాజ్య భారం ఇచ్చి తాను వానప్రస్థాశ్రమం స్వీకరించి తపస్సుకై అడవికి వెళ్ళాడు. దిలీపుడు గంగావతరణం కోసం ప్రయత్నించాడు. కానీ అతడి శక్తి చాలలేదు. దిలీపుడికి ఉత్తముడు, సర్వసమర్థుడు, ఎన్ని కష్టాలనైనా భరించగలిగినవాడు, అపజయమెరుగనివాడు, తపో మహిమ కలిగినవాడైన భగీరథుడనే కొడుకు కలిగాడు. ఆ భగీరథుడికి రాజ్యభారాన్ని అప్పగించి తాను తపస్సుకై వెళ్లిపోయాడు దిలీపుడు. సగర పుత్రులకు సద్గతులు కలిగించడం కోసం భగీరథుడు పూనుకున్నాడు. భగీరథుడు దేవమానంలో వెయ్యి సంవత్సరాలు గంగాదేవిని భువికి దింపటం కోసం గొప్ప దీక్షతో, ఉపవాసాలతో తపస్సు చేశాడు. అతడి కఠోరతపస్సుకు ప్రీతి చెంది గంగాదేవి సాక్షాత్కరించి ఇష్టమైన కోరిక కోరుకోమన్నది. దానికి భగీరథుడు "కపిల మహర్షి కోపానికి గురై మరణించిన నా తాతలు పుణ్యగతులు లేక అల్లాడుతున్నారు. నీ పుణ్య జలాల స్పర్శతో వారు స్వర్గాన్ని పొందగలరు.

కనుక నీవు దేవ మార్గం నుండి భూమండలానికి దిగి రావాలని నా ప్రార్థన" అన్నాడు. గంగాదేవి "నేను దివి నుండి భువికి దిగి వచ్చేటప్పుడు నా నీటి వేగాన్ని భరించగలిగినవాడు పరమేశ్వరుడు ఒక్కడే. నీవు ఆ శివుడి దయపొంది నన్ను భరించడానికి ప్రసన్నుడిని చేసుకో " అని చెప్పింది. భగీరథుడు కైలాసానికి వెళ్ళి శివుడి గురించి చాలా కాలం తపస్సు చేశాడు. శివుడు అతడి తపస్సుకు మెచ్చి గంగాదేవిని ధరిస్తానని వరమిచ్చాడు. భగీరథుడు మళ్ళీ గంగను అర్చించాడు. గంగానది భూమి పైకి వేగంగా వచ్చింది. ఆ గంగను శివుడు తన జటాజూటం పైభాగాన ధరించాడు.

దేవతలు, ఋషులు, సిద్ధులు మొదలైన ఆకాశ సంచారులు ఆశ్చర్యంతో గంగావతరణాన్ని దర్శించారు. శివుడి జటాజూటం నుండి ప్రజలందరి చేత ఆరాధించబడే దేవనది గంగ భువికి దిగింది . భగీరథుడి వెంటే అగస్త్య మహర్షి చేత త్రాగబడి శూన్యమై ఉన్న సముద్రుడి వద్దకు సగరపుత్రులకు మేలు చేయటం కోసం వచ్చి సముద్రాన్ని నీటితో నింపింది. సగరుడి కొడుకులకు పుణ్యగతి కలిగింది, సముద్రం నీటితో నిండింది. భగీరథుడి కీర్తి సమస్త లోకాలలో వ్యాపించింది. నాటి నుండి గంగానది భాగీరథిగా పిలవబడింది .

ఈ భగీరథుడి కథ దీక్షతో, పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏమీ లేదని తెలియజేస్తుంది. రాజులకు అహంకారులైన సంతానం కంటే ప్రజల క్షేమం ముఖ్యమని తెలియజేస్తుంది. ఒక వయసు వచ్చిన తర్వాత సంతానానికి బాధ్యతలు అప్పగించి తాము బరువు బాధ్యతల నుండి విముక్తులవ్వాలనే హితవు చెబుతుంది. అహంకారులకు నాశనం తప్పదని, సత్పురుషుల కోరికలు ఋషులైనా, దేవతలైనా నెరవేర్చకమానరని తెలియజేస్తుంది. మహానుభావులు చేసే పనులు వ్యక్తిగతంగా పైకి కనిపించినా అవి విశ్వశ్రేయస్సునే కలిగిస్తాయి.★★★

క్రీడా ప్రపంచం

# ఆసియా క్రీడలు




అతి పెద్ద క్రీడా పండగ వచ్చేసింది.. ప్రతిష్టాత్మక ఆసియా క్రీడలకు సమయం ఆసన్నమైంది. చైనా వేదికగా శనివారం ఓ గ్రాండ్ ఈవెంట్‌తో ఈ పోటీలు ఆరంభం కానున్నాయి. క్రీడాభిమానులంతా ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూసిన 19వ ఆసియా క్రీడలకు, చైనా దేశా ధ్యక్షుడు జిన్ పింగ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై పోటీల ప్రారంభపు ప్రకటన చేశారు. 45 దేశాల నుంచి దాదాపు 12 వేలకు పైగా అథ్లెట్లు ఈ ఆసియా క్రీడల్లో పాల్గొంటున్నారు. 80 వేల సామర్థ్యం గల ఒలింపిక్ స్పోర్ట్స్ సెంటర్ వేదికగా ఆరంభోత్సవం జరగ్గా... అదరగొట్టిన మెరుపు ప్రదర్శనలతో స్టేడియం దద్దరిల్లింది.

ఆసియా క్రీడల ఆరంభోత్సవ వేడుకలకు 'టైడ్స్ సర్జింగ్ ఇన్ ఏషియా' అనే నేపథ్యాన్ని ఎంచు కున్నారు. పోటీల వేదిక అయిన హాంగ్జౌ నగరం : కియాన్ ంగ్ నది ప్రవహిస్తుంది. ప్రపం చంలో అత్యంత ఎత్తయిన అలలు వచ్చే నదిగా కియాల్టాంగ్కు గుర్తింపు ఉంది. అందుకే ఆసియాలో ఉధృత అలలు అనే తరహా థీము క్రీడ లకు కలిపారు. 13 వేర్వేరు అంశాలు ప్రదర్శించగా అన్నింటా ఏదో ఒక చోట నీటి నేపథ్యం కనిపిస్తూ ఉంటుంది.

ఆసియా క్రీడల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల

క్రీడల గురించి ప్రత్యేక బ్యాండును ప్రదర్శించారు... ప్రాచీన చైనా నుంచి మొదలు ఆధునిక



చైనా వరకు ఆ దేశ పురోగతి, ప్రస్థానం... ఇలా అన్ని అం శాలను కలుపుతూ చేసిన ప్రత్యేక ప్రదర్శన హైలై ట్ గా నిలిచింది. సంస్కృతి సాంప్రదాయాల గురిం చి చెబుతూనే కొత్త తరం సాంకేతికలో ఆ దేశం. ముందంజ వేయడాన్ని ప్రముఖంగా ప్రస్తావిం చారు. పోటీల ప్రారంభోత్సవ రోజైన సెప్టెంబర్ 23కు చైనా సౌర వ్యవస్థలో ప్రత్యేక చోటు ఉంది. ఈ . సీజన్ ఆ దేశంలో పంట సేకరణ (మన సంక్రాం తిలాంటిది) అతిథులను ఆహ్వానించే సమయం కూడా. అందుకే ఈ కార్యక్రమానికి 'ఆటమ్ గ్లో అంటూ ప్రత్యేకంగా ప్రస్తావించారు.

1990. 2010లో కూడా ఆసియా క్రీడలు నిర్వహించిన చైనా అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేస్తూ... ఈసారి క్రీడలు జరుగుతున్న హాంగౌ సమీపంలోనే మూడు హెరిటేజ్ నగరాల విశేషాలు చెబుతూ 'మెమరీస్ ఆఫ్ జియాంగ్నాన్' పేరుతో క్రీడల మూడు మస్కట్లు చెనెన్, కాంగ్ కాంగ్, లియాన్ లియాన్ సందడి చేశాయి. ఆర్టిఫీషియల్

## క్రీడా ప్రపంచం



ఇంటలిజెన్స్... డిజిటల్ టార్చ్ రిలే టెక్నాలజీ... స్టేడియంలోనే ఉవ్వెత్తున ఎగసి ప్రేక్షకుల మీదికే దూసుకొచ్చినట్లు కనిపించిన అలలు... టపాకాయలు లేకుండానే అందరి చుట్టూ బాణాసంచా పేలినట్లుగా అనుభూతి... ఒక్కటేమిటి, ఇలా ప్రతీది అత్యుత్తమ స్థాయి సాంకేతిక నైపుణ్యంతో కూడిన ప్రదర్శన... అనూహ్య రీతిలో, గతంలో ఎన్నడూ చూడని స్థాయిలో అంతా అచ్చెరువొందేలా ఆసియా క్రీడల ప్రారంభోత్సవం జరిగింది... సాంకేతికతను గొప్పగా వాడుకోవడంలో తమ ఘనత ఏమిటో ప్రపంచానికి చైనా మళ్లీ చూపించింది... ఆటలో అగ్రస్థానానికి గురి పెట్టిన ఆ దేశం అసలు సమరానికి ముందే అందరితే ఔరా అనిపించే ఉత్సవాన్ని ప్రదర్శించింది.

ఈ క్రీడల్లో భారత్ ప్రధానంగా అథ్లెటిక్స్‌పైనే భారీ ఆశలు పెట్టుకుంది. ఈసారి నిర్వహిస్తున్న 19వ ఆసియా క్రీడల్లో భారత్ భారీ బలగంతో బరిలోకి దిగుతున్నది. మన దేశం నుంచి 655 మంది అథ్లెట్లు .. 39 విభాగాల్లో పతకాల కోసం పోటీ పడనున్నారు. 2018లో జకార్తా (ఇండోనేషియా) వేదికగా జరిగిన ఈ పోటీల్లో ఇండియా 70 పతకాలు (16 స్వర్ణాలు, 23 రజతాలు, 31 కాంస్యాలు) సాధించి ఎనిమిదో స్థానంలో నిలిచింది. 2018లో ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్లు 8 స్వర్ణాలు సహా 20 మెడల్స్ సాధించారు. 2018లో గెలిచిన గోల్డ్‌ను నిలబెట్టుకోవాలని ఉవ్విళ్లూరుతున్నాడు. చదరంగం, కబడ్డీ, హాకీ, క్రికెట్‌లో భారత్‌కు తిరుగులేకపోగా.. షూటింగ్, ఆర్చరీలో రికార్డులు తిరగరాసేందుకు భారత ప్లేయర్లు సిద్ధమయ్యారు. 2010, 2014 తర్వాత మళ్లీ క్రికెట్‌ను ఏషియన్ గేమ్స్‌లో భాగం చేశారు. ఏషియన్ గేమ్స్‌కు చైనా అతిథ్యం ఇవ్వడం ఇది మూడో సారి. 1990లో బీజింగ్‌లో, 2010లో గాంగ్జౌలో ఈ పోటీలు జరిగాయి. భారత్ ఇప్పటివరకు ఏషియన్ గేమ్స్‌లో 672 మెడల్స్ సాధించింది. అందులో 155 స్వర్ణాలు, 201 రజతాలు, 316 కాంస్య పతకాలు ఉన్నాయి. మొత్తంగా సాధించిన పతకాల్లో భారత్ అయితో స్థానంలో ఉంది. చైనా, జపాన్, దక్షిణ కొరియా, ఇరాన్‌లు వరుసగా టాప్-4లో ఉన్నాయి.



★★★

## సదాశివ శతకం-4

విత్తనంబున మహావృక్షంబును ఇమిడ్చేవు

తల్లి కడుపులో విశ్వ రూపాన్ని అమర్చేవు


మనిషి మెదడులో మంచి ఆలోచనలు కూర్చటం

మరిచి పోయావెందుకు రా సదాశివా

సహస్ర వ్యాస కవి

సాహితీ శిఖరాలు

# నల్లబాటి రాఘవేంద్ర రావు



నా విద్యాభ్యాసం, నటన, రచన పట్ల ఇష్టత.. ఇవన్నీ కలగలిపి చెప్పుకోవాలి నా జీవితంలో.నేను కాకినాడలో పుట్టాను. బాల్యమంతా మా సొంత ఊరు చెల్లూరులోనే. చక్కని గ్రామీణ వాతావరణం. నాకు చాలా రోజులు అ ఆ లు రాలేదు. నా తొలి గురువు పెద్దింటి నారాయణచార్యులు గారు గోడకుర్చీ వేయించారు. అయినా అబ్బలేదు. నీ అరచేతిలో గోలీకాయ పెట్టి దాని మీద నా చెక్క కుర్చీకాలు పెట్టి ఆ కుర్చీలో ర్చుంటానురా.. అంటూ భయపెట్టి బెదిరించి టెన్షన్లో పెడితే ఒక సంవత్సరం తర్వాత మొట్ట మొదటి రెండు అక్షరాలు వచ్చాయి. గోపాల రావు మాస్టర్, పాపారావు మాస్టర్ ,ఎర్రమాటి రామా రావు మాస్టర్ నాకు ఐదవ తరగతి వరకు గుర్తుండి పోయే మాస్టార్లు.

10 సంవత్సరాలు వయసు నాది. మా తండ్రి నల్లబాటి సుబ్బారావుగారు.. పెద్దగా ఇంగ్లీష్ చదువు రాక పోయినా అనేక గ్రంథాలు పద్యాలతో సహా పురాణంలా చెప్పగలిగే అంత శక్తి ఉంది. ఆయన అఖండ మేధాశక్తి కలిగిన గొప్ప జ్ఞాని. ఆయన ప్రోత్సాహంతో మా అమ్మ వీరభద్రమ్మ అక్క సీత కలసి రాసి ఇచ్చిన శ్రీ కృష్ణార్జున యుద్ధం అనే 10 నిమిషాల నాటకంలో కృష్ణుడి వేషం నేనే వేసి, దర్శకత్వం నేనే చేసి పెద్ద స్టేజి మీద నా తోటి పిల్లలతో ఐదవ తరగతిలో జరిగిన ఫంక్షన్ లోనూ తర్వాత దసరా నవరాత్రులకు ప్రదర్శించాము. ఆ తర్వాత భక్త ప్రహ్లాద లో ప్రహ్లాదుడుగా.. మరో నాటకం లో శ్రీరాముడు గా రచన దర్శకత్వం నాదే. కర్ర ముక్క లతో బాణాలు అట్టముక్కలతో కిరీటాలు.. బాల్యంలో అలా మొదలైన ఆ కళాపిపాస నా భవిష్య జీవితంలో బాగానే ఉపయోగించింది.

అప్పట్లో ఓ పదిమంది గుంపుగా పండుగలకు మా ఊరు నుండి సాయంత్రం 6 గంటలకు అడ్డదారి పొలాలలోంచి నడక మొదలుపెట్టి రామచంద్రపురం వెళ్లి అర్ధరాత్రి సినిమాతో సహా మూడు సినిమాలు వరుసగా చూసి మళ్ళీ తెల్లవారు 3గంటలకు నడుచు కుంటూ వెనక్కి వచ్చేవాళ్ళం.మా ఊరిలో వివిధ పండుగలకు జరిగే వీధి స్టేజి నాటకాలు అలా రోడ్డు వారన గడ్డి వేసుకుని కూర్చుని తెల్లవారు నాలుగు గంటల వరకు చూసేవాళ్ళం, మా నాన్నగారు తను చేసుకునే వృత్తి ఆపుచేసి 20 మంది కుర్రాళ్లను పోగు పెట్టి వాచక నటన అభినయంతో తిండి నిద్ర మానేసి పురాణాలన్నీ కథలుగా చెప్పే వారు. అది ఆయనకు ఆనందం, సరదా. అలాంటి గ్రామీణ,కుటుంబ వాతా వరణంలో సినిమాల గురించి నాటకాల గురించి పురాణాలు గురించి ఎక్కువగా ఆలోచిస్తూ పెరగడం మొదలుపెట్టాను.

పదవ తరగతి నుండి నా జీవితం చిత్రాత విచిత్రంగా పరుగులు పెట్టింది. ఈ సందర్భంలో నా విద్యాభ్యాసం గురించి కళల పట్ల నాకు ఉండే అభిమానం గురించి ఒకేసారి చెప్పుకోవాలి. పదవ తరగతిలో చేరే సరికి నాకు ఏబిసిడిలు రావు. కానీ నంద్యాల సత్యనారా యణ మూర్తి మాస్టర్ గారని మా హెడ్ మాస్టర్. అలా అనేకన్నా మా పిల్లల జీవితాలను స్వర్ణమయం చేయ డానికి దిగివచ్చిన దేవుడు అనడం సబబు. గురువు అంటే ఏమిటో ఆయనలో చూశాను స్కూలు ముగిశాక రాత్రి 8 వరకు పిల్లలకు పాఠాలు చెబుతుండేవారు. ఎప్పుడు కోపపడడం ఆయన ముఖంలో చూడలేదు. అందరూ ఆ సంవత్సరం ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యేలా చేశారు.

సాహితీ శిఖరాలు

# నల్లబాటి రాఘవేంద్ర రావు

స్కూల్లో చదువుతున్నప్పుడు దేవిని బాబురావు అనే నా ఎదుట బెంచిలో అబ్బాయిని నేను భూతద్దం తో ఎండ సహాయంతో షర్టు అంటించేసాను . నన్ను డిబార్ చేశారు. నన్ను చితక్కొట్టారు మా నాన్నగారు. తర్వాత ఊరి పెద్దలను బ్రతిమలాడి మళ్లీ చేర్పించారు. ఇది ఎందుకు చెప్పానంటే ఆనాడు నాన్న నా గురించి పడిన కష్టం అవమానాలు చూసి మళ్లీ అలాంటి తప్పు ఎప్పుడూ చేయకుండా ఉండే మనస్తత్వం అలవాటు చేసుకున్నాను.

ఆ పదవ తరగతిలోనే మా స్కూల్లో యానివర్సరీ కి కబడ్డీ పోటీలు పెట్టారు. ఇద్దరు కెప్టెన్లు నచ్చిన ప్లేయర్స్ అందరినీ కోరేసుకున్నారు. నన్ను ఎవరు తీసుకో వడంలేదు. ఆ జిడ్డు ముఖంగాడు మాకొద్దు బాబోయ్ అంటున్నారు. అప్పట్లో నేను నల్లగా పీలగా నీరసంగా చిరాకుగా ఉండేవాడిని. చివరికి బొమ్మ బొరుసా వేసి అయిష్టం గానే నన్ను ఒక కెప్టెన్ తీసుకున్నాడు. ఈ విషయం ఎందుకు చెప్పవలసి వచ్చింది అంటే... ఆట ఆడుతున్నప్పుడు నాలో అవమాన భారం దాని నుండి కసి పెరిగాయి చివరికి కాళ్లు రక్తసిక్తం అయి పోయిన ప్పటికి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారిన చివరి కూత లో నేనే వాళ్ళకి విజయం సాధించి పెట్టాను. ఎందుకు పనికిరాడు అనుకున్న నన్ను ఆకాశానికి ఎత్తేశారు అందరూ. అప్పుడు మొదలైంది నాలో భవిష్యత్తులో ఎలా ఉండాలి అన్న ఆలోచన.

నేను పదవ తరగతి చదువుతున్నప్పుడే ఇప్పటి ప్రముఖ చలనచిత్ర దర్శకుడు వంశీ ఎయిత్ క్లాస్ చదువుతుండేవాడు. అప్పుడు మా సోషల్ మాస్టారు శేషారెడ్డి గారు పరిషత్ నాటకం ప్రిపేర్ చేస్తూ అందర్నీ ఎన్నుకున్నారు కానీ నన్ను తీసుకోలేదు. మళ్లీ నాలో పౌరుషం మొదలైంది లైబ్రరీకి వెళ్లి సెన్సు పోగొట్టిన సైన్సు అనే సైన్స్ ఫిక్షన్ నాటకం పుస్తకం తెచ్చాను. 15 మంది నటులు అందర్నీ సెలక్షన్ చేసుకుని రిహార్సల్స్ వేయడం మొదలుపెట్టాను నాదే డైరెక్షన్.. అప్పుడు నా వయసు 15. నేను తలుపులు వేసుకుని డైరెక్షన్ చేస్తుంటే కిటికీ దగ్గరికి వచ్చిన వంశీ... రాఘవేంద్ర రావుగారు నాకు మీ నాటకంలో ఓ పాత్ర ఉంటే ఇవ్వండి అని అడగడం.. ఇప్పుడు తలుచుకోవడం ఓ మధురానుభూతి.

అప్పటికి టెన్త్ క్లాస్ పూర్తయిన నాకు సైకిల్ తొక్కడం రాలేదు. నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్లి షార్ట్ హ్యాండ్ నేర్చు కోవాలి. ఎలా? మా ఊరిలో టెన్త్ క్లాస్ ఫెయిల్ అయిపోయిన మార్ని వెంకటరావు అనే ఓ ఫ్రెండ్ తో బేరం పెట్టాను. నిన్ను వచ్చే మార్చిలో 10 క్లాసు పాస్ చేయిస్తాను నాకు మీ పొలం తీసుకెళ్లి సైకిల్ నేర్పించు అది ఆ బేరం. అతను ఒప్పుకోవడం నేను అతడిని పాస్ చేయించడం ఒప్పందం ప్రకారం అతను నాకు సైకిల్ నేర్పించడం కూడా జరిగాయి. అయితే అందరిలా సైకిల్ ఫెడల్ మీద కాలు వేసి నడుపుతూ నడుపుతూ ఎక్కడం కాకుండా.. ఒకేసారి డైరెక్టుగా సీట్ మీద కూర్చుని సైకిల్ తొక్కడం అలవాటయింది. అదే నా కొంప ముంచింది. ఓసారి సన్న గట్టుమీద నేను వస్తు న్నప్పుడు ఎదురుగుండా పదిమంది పొలం పనులు చేస్తున్న ఆడవాళ్లు నాకు ఎదురయ్యారు. సైకిల్ ఆపుచేసి కాలు మోపి దిగుదామంటే అటు ఇటు పొలాలు.. బొక్క బోర్లా పడడం తథ్యం. పైగా నాకు ఆ విధంగా దిగడం రాదు కూడాను. నేను చేసేది లేక జై దేవుడా అనుకుంటూ ఆడవాళ్ళ మీద సైకిల్ పెట్టే సాను. వాళ్లు ఊరుకుంటారా. నన్ను పొలంలో పడేసి వాళ్ళ చేతిలో ఉన్న గంపలతో నన్ను మడ తొక్కే శారు.. నోటికి వచ్చిన తిట్లతో శాపాలు పెట్టారు. బ్రతుకు జీవుడా అనుకుంటూ సైకిల్ తో పరిగెత్తుకుని వచ్చే సాను. ఆరోజు వాళ్లు వెళ్లిపోయే వరకు ఆగకుండా ఆలోచన లేకుండా గట్టుమీద వచ్చేస్తున్న వాళ్లకు అనాలోచితంగా ఎదురు వెళ్లడం వల్ల ఇలా జరిగిం దని.. అప్పటినుండి ప్రతి పని ఆలోచనతో చేయటం మొదలు పెట్టాను.

సాహితీ శిఖరాలు

# నల్లబాటి రాఘవేంద్ర రావు

ఆ తర్వాత డిగ్రీ రామచంద్రపురంలోనే పూర్తయింది. దానితోపాటు పిటమాన్స్ షార్ట్ హ్యాండ్ హయ్యర్ పాస్. చిత్రం ఏమిటి అంటే ఆ సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా రాసిన 500 మందిలో నేను ఒక్కడినే షార్ట్ హ్యాండ్ పాస్ అయ్యాను. అది ఒక అద్భుత సంఘటన నగా అప్పట్లో అందరూ చెప్పుకోవడం నేను ఇప్పటికీ మర్చిపోలేని సంఘటన. అయినప్పటికీ స్టెనోయిస్టుగా అద్భుత జీవితం పొందాలి అన్న నా కల మాత్రం కలగానే మిగిలిపోయింది.. పూర్తి కాలేదు.

ఎలాగా అంటే నాకు ఉద్యోగం వచ్చింది. కానీ నా మనసుకు తగిన ఉద్యోగం కాదు సాధారణ ఉద్యోగం. కోపం వచ్చి నేను చేయవలసిన ఆఫీసు వర్క్ అంత షార్ట్ హ్యాండ్ లో రాసి పడేసాను. మేనేజర్ కబురు పెట్టి స్టెనో పోస్ట్ లో నన్ను కూర్చొ బెడతాడు అను కున్నాను. కానీ అలా జరగలేదు కడుపు నిండా చివాట్లు పెట్టి మళ్లీ అదంతా మామూలు ఇంగ్లీషులోకి మార్చ మని బ్రతిమలాడాడు. అదే పరిస్థితి వల్ల మరో రెండు మూడు ఉద్యోగాలు వదులుకున్నాను. ఒక్కసారే శిఖరం ఎక్కేయాలి అన్న అప్పటి నా తప్పుడు ఆలోచనకు ఉదాహరణ అన్నమాట ఈ సంఘటన.

నా చిన్ననాటి స్నేహితుడు వంశీతో క్లాస్మేట్గా పరిచయం బాగానే ఉపయోగపడింది. అతను చిన్నతనం లోనే కథలు రాయడం మొదలు పెట్టి నాకు చూపించేవాడు. నన్ను నా సైకిల్ మీద కూర్చోబెట్టుకొని తను తొక్కుతూ దారి పొడవునా తన ఇంట్లో వాళ్ళ కథలు , బయట వాళ్ల కథలు చెబుతూ నన్ను కూడా రాయమని ప్రోత్స హించేవాడు.. ఆ 18 ఏళ్ల వయసులో. మొదట్లో నా కథలు ప్రచురింపబడేవి కాదు దాంతో నాకన్నా ఒక సంవత్సరం చిన్న వాడైన అతను విజయం సాధించడం ఏమిటి అని అతని మీద ప్రేమకు బదులు కసి మొదలైంది.

ఆ వయసులోనే వంశీ సినీ ఫీల్డ్ కి వెళ్ళిపోయాక అతి చిన్న వయసులో మంచుపల్లకి అనే సినిమాకి దర్శ కుడు కాబోతున్నాడు అన్న వార్త చదివి అతని మీద నాకు ఇంకా ఉక్రోశం కసి పగ ద్వేషం పెరిగిపోయాయి ఆ స్నేహంలోనే. అంటే అప్పట్లో అతడు అంటే నాకు ఓ జలసి..చూడలేని కుళ్ళు మోతు తనం అన్నమాట. పైకి తెలియనిచ్చేవాడిని కాదు అయితేఆ చూడలేని చుప్పనాతి స్వభావం నుండే నాలో ఒక రచయిత పుడతాడని అప్పట్లో నేను అనుకోలేకపోయాను. అప్పటి నుండి ఎక్కువగా కథలు రాయడం మొదలు పెట్టాను. (500 రాశాను ఇంకా రాస్తున్నాను) . అప్ప ట్లోనే మా వీధిలోనే ఉండే ప్రఖ్యాత సినీ గేయరచయిత " అదృష్టదీపక్" నా కథలు చదివి మెచ్చుకునేవారు. దాంతో ఇంకా విరివిగా కథలు రాయడం మొదలు పెట్టాను.

మొదట్లో ఎక్కువగా రేడియోకు ఉత్తరాలు తర్వాత చిన్న కథలు తర్వాత నాటికలు నాటకాలు రాసే వాడిని ప్రసారం అవుతుండేవి. అప్పట్లో గొల్లపూడి మారుతిరావుగారు, యండమూరి వీరేంద్రనాథ్ గారి నాటకాలు ఎక్కువగా వస్తుండేది. వారి మధ్యలో నా నాటిక వస్తుండడం నాకు థ్రిల్లింగ్ గా ఉండేది. మొత్తానికి అప్పట్లో నన్ను రేడియో రచయిత అనేవారు నాకు తెలిసిన వాళ్ళందరూ.

నా వయసు 22 కు చేరింది. ఎవరి దగ్గర పని చేయడం ఇష్టం లేని నా మనసు హోల్ సేల్ వ్యాపారం వైపు మళ్ళింది. రామచంద్రపురం లో వ్యాపారం పెట్టి ఏక ధాటిగా మూడు పుష్కరాలు కొనసాగించాను. అంటే ఒక కాలు ఒక పడవ మీద రెండవ కాలు మరొక పడవ మీద ఇలా జోడు పడవల మీద ప్రయాణం మహోన్న తంగా దిగ్విజయంగా కొనసాగింది ఇప్పటి వరకు.. ఇంకా కొనసాగుతూనే ఉంది.

నేను ఎక్కువగా కథలు రాయడానికి కావలసిన బేస్మెంట్ అంతా నా వ్యాపార స్థానంలోనే పడింది.కొనుక్కోడానికి వచ్చే జనం వాళ్ళ మనస్తత్వాలు

# నల్లబాటి రాఘవేంద్ర రావు

వాళ్లతో కేకలు గొడవలు పూర్తిగా ఆకళింపు అయి పోయాయి. అలా అక్కడే చాలా క్యారెక్టర్స్ పుడు తుండేవి రాత్రి ఇంటికి వచ్చిన తర్వాత ఒంటిగంట వరకు రచన వ్యాసాంగం ఆయా వ్యక్తులు పాత్రలు స్వభావాలనే ఆధారం చేసుకుని రాసేవాడిని.అది.. నా జీవితం మీద అలా వాళ్ళందరూ ప్రభావం చూపించారు.అలా నా మొట్టమొదటి గురువుగా నా తండ్రిగారు నల్లబాటి సుబ్బారావు గారిని చెప్పుకోవాలి. నన్ను కథలు రాయడానికి ప్రోత్సహించింది మాత్రం సినీ దర్శకుడు వంశీ.

ఇక నా కథలు, నవలలు, కవితలు,షార్ట్ స్కిట్స్,టెలి ఫిల్ములు, ప్రదర్శననాటకాలు, రచించిన నాటకాలు, సూక్తులు, గేయాలు వాట్ల సమయ సందర్భాలు విజయాలు విశేషాలు కలగలిపి చెప్పుకోవలసిన అవసరం ఉంది.

మరపురాని సంఘటనలు

★ కాకినాడ ఒక బట్టల షాప్ కౌంటర్ లో ఖాళీగా కూర్చున్న ఓనర్ ఒక పత్రికలో నా కథ చదువుతూఇన్స్పైర్ అయి నన్ను అభినందిస్తూ ఒక లెటర్ రాస్తుండగా నేను ఆ షాప్ కే వెళ్లి.. విషయం గ్రహించి..కథలు రాయడం మానేయాలి అనుకున్న నేను మళ్ళీ కథలు రాయడం ప్రారంభించాను.★ 30 ఏళ్ల క్రితం.. విఖ్యాత సినీపత్రిక విజయచిత్ర సినిమాకు కొత్త తరహా కథల పోటీ పెట్టారు.ఎన్ ఆర్ నంది , ఆదివిష్ణు లాంటి మహాగొప్ప సినీ రచయితలు అప్పుడు కథల పోటీకి కథలు పంపిస్తుండేవారు. భయ పడుతూ ధైర్యంతో నేను పంపిన కథకే..''డిసెంబర్ 31 రాత్రి''..అవార్డు రావడం.★. విజయవాడలో ఒక పెళ్ళికి వెళ్ళినప్పుడు.. ఆ వీధిలో ఒక వ్యక్తి నా గురించి తెలుసుకుని వచ్చి నన్ను కలుసుకుని నా కథ చదవడం వల్లే మానసికంగా మార్పు చెంది... గొడవలతో వెళ్లిపోయిన తన భార్య తో రాజీ చేసుకుని తెచ్చుకుని కాపురం చేసుకుంటు న్నాను... అని చెప్పినప్పుడు.★. హైదరాబాద్ లో మండుటెండ లో నడుస్తూ వెళ్తున్నప్పుడు.. ఖరీదైన కారులో వెళ్తున్న ఒక వ్యక్తి ఆగి క్రిందకు దిగి..'' సార్ .. నాది మీ ఊరే మీ వీధిలోనే ఉండేవాడిని.. మీ కథలు అన్నీ చదువుతాను.. పైగా నా చిన్నప్పుడు మీ బిజినెస్ సంస్థలో 150 రూపాయల జీతానికి పనిచేసేవాడిని..ఇక్కడ రియల్ ఎస్టేట్ చేస్తు న్నాను'.. అంటూ నన్ను తన కారులో నా ఇంటి దగ్గర దిగబెట్టడం మరపురాని సంఘటన.★ ప్రఖ్యాత శతాధిక సినీ దర్శకులు కోడి రామకృష్ణ గారు తరచు మా ఊరు షూటింగులకు వస్తుండేవారు. నేను మూడు కథలు వినిపించాను. వారు నా కథలను అద్భుతం అని మెచ్చుకుంటూ..' మీరు పరిశ్రమకు వచ్చేస్తే ఇలాంటి అద్భుతమైన కథలు మీ నుండి ఇక ముందు రావు.. కళామతల్లి ఆనందించాలంటే మీరు కథలు రాస్తూ ఉండాలి'... అంటూ 20 సంవత్సరాల క్రితం ఆయన అన్నమాటలు అర్థం ఇప్పటికి అర్థమైంది నాకు. ఈ 20 సంవత్సరాలలో వందలాది ఉత్తమ కథలు సృష్టించాను.. రచయితగా. ఆయనకు తెలియ కుండా నేను చేసిన ప్రయత్నంలో ఇతరులు నావి రెండు కథలు సినిమాలకు ఉపయోగించుకొని నాపేరు వేయకపోవడం మరుపురాని సంఘటన.★'' స్వర్ణ శిఖరాలు '' అన్ని బహుమతి కథల(.20) కథా సంపుటి.. గత నాలుగు దశాబ్దాలలో పత్రికలలో అవార్డులు రివార్డులు బహుమతులు పొందిన 20 కథలతో వెలువరించిన ఈ కథల సంపుటి అమెజాన్ ఫ్లిప్కార్ట్ లలో 150 దేశాలలో లభ్యమవుతుంది.★ 40 బహుమతి పొందిన కవితలతో '' బంగారు రహదారులు'' కవితా సంపుటి.వివిధ సంస్థలు పత్రికలలో గత కాలంలో అవార్డులు రివార్డులు ప్రశంసా పత్రాలు పొందిన 40 కవితల సమాహారమే ఇది.

★★★


184వ ప్రపంచ
ఫొటోగ్రఫి దినోత్సవ
శుభాకాంక్షలు
PLEASE STEP IN
FOR LIFE-LONG
MEMORABLE PHOTOS
T.S.REDDY
PHOTO INDIA
SINCE- 1984
photoindiabza
+91 (0) 98480 74688
0866-2437338
www.tsreddy.in
www.photoindia.in
Museum Road, 29-36-33, VIJAYAWADA - 520002 A.P,INDIA

# తండ్రి కొడుకుల ప్రేమకు సంకేతం "నాన్న కోసం" కవితా సంపుటి




పింగళి భాగ్యలక్ష్మి

"నాన్న కోసం" కవితా సంపుటి పేరులోనే ఎంతో అభిమాన ధనాన్ని కురిపిస్తూ, నాన్నకు ఆకాశమంత పందిరి వేసి భూదేవంత వాత్సల్యాన్ని చూపిస్తూ నాన్నపై వున్న ప్రేమనంత రంగరించి మరీ అక్షర తూణీరాలుగా మలచి వాటిని సాహితి పూతోటలో అందంగా విరబూయించారు ఈ కవితా సంపుటి రచయిత డాక్టర్ భూసురపల్లి వేంకటేశ్వర్లు గారు. ఈ కవితా సంపుటిలో నాన్నని తలుచుకున్నప్పుడల్లా పొంగి పొర్లి వచ్చే కన్నీటి దొంతరలని, పడిన దుఃఖాన్ని, ఇంకా నాన్న గుర్తుకొచ్చినప్పుడల్లా మౌనమునిలా అయిపోయిన వైనాన్ని, అలాగే బంధాలు అనుబంధాలకి పెద్దపీట వేసి వాటిని కవితా పాదాలుగా మలచి "నాన్న" అనే గొప్ప పదానికి చక్కని కితాబుని ఇచ్చారు రచయిత.

'అరటి చెట్టు ఔషధానికి పనికిరాదు' అంటారు. అందుకు భిన్నంగా భూసురపల్లి వారు ఆ అరటి చెట్టునే ఔషధంగా మలచుకొని వీరి నాన్నగారైన లయబ్రహ్మ ప్రఖ్యాత వాద్య కళాకారులు భూసురపల్లి ఆదిశేషయ్య గారి అడుగులో అడుగు వేస్తూ వారి ప్రియ శిష్యులుగా మారి డోలు, ఘటం, కంజీర మొదలైన వాద్యాల్లో ప్రావీణ్యం సంపాదించి ఉన్నతశ్రేణి కళాకారుడిగా ఎదిగి తండ్రిని మించిన తనయునిగా ప్రముఖుల ప్రశంసలు అందుకుంటున్నారు. సంగీతంలో కూడా అంతే ఘన కీర్తిని సంపాదించుకొని ఎం.ఎ. తెలుగు పండిట్ గా, ప్రముఖ సాహితీవేత్తగా భాశిల్లుతు నాన్న పై తనకున్న ప్రేమని, అలాగే నాన్న తనపై చూపించిన ప్రేమని చెప్తూ నాన్నకి అద్భుతంగా అక్షరాంజలి ఘటించారు రచయిత.

మొదటగా "నాన్న" కవితలో పగలనక రేయనక కష్టించి వాద్యాలతో మమేకమై గానగంధర్వుడై కుటుంబానికి అండగా నిలిచిన గొప్ప మహిమాన్వితమూర్తి నాన్న అంటూ కొనియాడారు రచయిత. రెండవ కవిత "ఆనందం"లో వాద్యాలే సర్వస్వమై పాశుపతాస్త్రం సంధించిన అర్జునుడిలా వేళ్ళని కదిలిస్తూ, స్వర శబ్దాలను పలికిస్తూ, ఢమరుకం మోగించే పరమేశ్వరుడిలా, ఇంకా మేఘనాథుడి మధ్య తళుక్కున మెరిసిన మెరుపులా చిరునవ్వులు చిందిస్తూ ఆ ఢమరుక నాదాలు మ్రోగిస్తుంటే వినేవాళ్ళ మనసంతా ఆనంద డోలికల్లో తే లియాడుతుందని నాన్న వాద్యాలకు చక్కని ప్రశంసల వర్షం కురిపించారు రచయిత. అలాగే "బాటతప్పి చరించలేదు" కవిత ఉన్న ఊరే వెలివేసిన వైనాన్ని చెప్తూ ఎంతో ఆవేదనా భరితంగా ఉంది ఈ కవిత. ఎంతో ప్రశాంత చిత్తంతో తన పని తాను చేసుకుపోతూ తన ఊరిని నమ్ముకున్న నాన్నకి ఆ ఊరే పడగ నీడైందని తెలిసినా కూడా ఇసుమంతైనా కోపాన్ని ప్రదర్శించక తనలో తానే మదనపడేవాడు అంటూ ఎంతో ఆవేదంగా చెప్పారు భూసురపల్లి వారు. నిండు పున్నమిలా వెలిగిపోయే నాన్నని వేలు పట్టి నడిపించాల్సిన వాళ్ళే తన ముని వేళ్ళని నరికేస్తున్నా కూడా ఒకింతైనా ఆవేదన చెందక సౌమ్యత చూపేవారు. ఉన్న ఊరే పాలేరుని చేసి వెలివేసినా కూడా కించిత్తైన కృంగిపోక భవిష్యత్తు కోసం మాట,

పుస్తక
వీక్షణం

# "నాన్న కోసం"




బాట తప్పక నిండుకుండలా ఉన్న నాన్న గురించి ఎంతో ఆవేదన భరితంగా చెప్పారు రచయిత.

"వినడం నాన్నకే తెలుసు" కవితలో వినడంలోని మాధుర్యాన్ని ఎంతో గొప్పగా చెప్పారు. పాడేవాళ్ళంతా వినలేరని, సున్నిత మనస్కులైన వారు వినగలరని చెప్తూ నాద సౌందర్య తపస్వి అయిన నాన్న విని ఆస్వాదించగల గొప్ప మహిమాన్వితమూర్తి అని కొనియాడారు. ఇలా రాజరత్నం గారి "తోడీలు", కరీంగారి "పహాడీలు", బిస్మిల్లా ఖాన్ గారి బనారసి ధూమ్ లు", సుబ్బలక్ష్మి గారి "మీరాభజనలు", బాలమురళి "తత్వాలు", లత పాటలు.... ఇలా ప్రముఖులందరి గొంతులోని మాధుర్యాన్ని విని ఆస్వాదించి నర నరాన జీర్ణించుకుని గాన గంధర్వుడయ్యారు నాన్న అంటారు భూసురపల్లి వారు. "ఈ పందిరి కింద" కవితలో తాము ఉండే ఇంటినే ఓ పందిరితో పోల్చి అభివర్ణించారు. నాలుగు తరాలకు పుట్టినిల్లయి ఆ ఇల్లు వేలు పట్టి నడిపించిన ఆ ఇంట్లో నాన్న నులక మంచం మీదే వందల సంఖ్యలో శిష్యులకి సంగీత ఝరిని వినిపించారు. ఇలా ఆ పందిరి నీడలోనే ఎన్నో మధురానుభూతుల్ని ఆస్వాదిస్తూ 70 ఏళ్ల సహజీవనం చేసిన అమ్మని కూడా ఎంతో ఆర్తిగా గుర్తు చేసుకున్నారు.

" టాప్ గ్రేడ్ వచ్చిన రోజు" కవితలో నాన్నని ఆకాశవాణి టాప్ గ్రేడ్ కళాకారుడుగా గుర్తించిన వైనాన్ని ఒక్కసారి నెమరు వేసుకున్నారు రచయిత. హిమాలయం ఎక్కినంత ఆనందం, చంద్రుడి మీద అడుగు పెట్టిన మధురానుభూతిని పొందుతూ ఆకాశవాణి వారు ఫోన్ చేస్తే ఆకాశాన్ని సొంతం చేసుకున్నంత అనుభూతికి లోనైన నాన్నలోని ఆనందాన్ని అద్భుతంగా కవిత్వీకరించి చెప్పారు రచయిత. అలాగే "దీపోత్సాహం" కవితలో ఈ పండగ రోజున నాన్నలోని ఉత్సాహాన్ని రంగరించి మరీ ఎంతో అందంగా మలిచి చెప్పారు. ఈ దీపావళి రోజున నాన్న కల్పవృక్షమై ఇంట్లోనే తాడిబెండ్లు కాల్చి పొట్లాలు కట్టడం... ఇలా అనేక మందు గుండు సామాగ్రి తనకి తయారు చేయడం నేర్పించిన వైనాన్ని గుర్తు చేసుకున్నారు. ఓసారి శివకాశి వెళ్లి మరీ ఈ దీపావళి టపాసులు తెచ్చి గురువుగారు అడగగానే మొత్తం ఇచ్చేశారు. దీనిని బట్టి గురుభక్తి ఎలాంటిదో మనం అర్థం చేసుకోవచ్చు. అలాంటిది ఈ దీపావళికి నన్ను పసివాడిని చేసి నాన్న వెళ్లిపోయారని ఆవేదనంగా చెప్పారు రచయిత.

"నాకు ఉద్యోగం వచ్చిన రోజు" కవితలో నాన్న తనని ఓ గొప్ప ప్రతిభా మూర్తిగా తీర్చిదిద్దితే ప్రభుత్వం వారు తన ప్రతిభకు పట్టంకట్టి ఉద్యోగస్తుడిని చేస్తే కుటుంబ భారాన్ని మోస్తూ తిరుగుతున్న అవిశ్రాంత యాత్రికుడికి ఒక్కసారిగా సేదతీరిన ప్రశాంత వదనంతో నాన్న ముఖంలోని ఆనందాన్ని చాలా చక్కగా అక్షరీకరించి చెప్పారు రచయిత. కురుక్షేత్రాన్ని జయించినట్టు కొడుకు మీద పెంచుకున్న ఆశలు, గుర్రాలు ఎక్కి ఆకాశంలో విహరించినట్లు, తనను ఎద్దేవా చేసిన వారిని చెళ్ళున చరచినట్లుగా, ఇంకా తాను మరో మెట్టు ఎక్కిన ఆనందాన్ని భావోద్వేగంతో తబ్బిబ్బయిన ఆనంద ఘడియల్ని ఈ కవితలో ఎంతో చక్కగా చెప్పారు భూసురపల్లి వారు.

"సందిగ్ధ సందర్భాలు" కవితలో తండ్రి కష్టపడుతూ ఒక్కో మెట్టు ఎదుగుతూ మరోపక్క పిల్లల్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతూ ఆత్మస్థైర్యంతో కష్టాలకు ఎదురొడ్డి నిలబడిన వైనాన్ని కన్నీటి పర్యంతరమై చెప్పారు రచయిత.

పుస్తక వీక్షణం

# "నాన్న కోసం"

"రేఖలు" కవితలో తండ్రి తన బిడ్డ గొప్పవాడు కావాలని కన్న కలల్ని నిజం చేసుకున్న వైనాన్ని ఎంతో ఆర్ధ్రిగా చెప్పారు. నాన్న తనను ఉన్నతంగా చూడాలని అహోరాత్రులు శ్రమించి చదివించి సంతకం పెడితే చాలు అనుకున్న నాన్న తనని పీజీ చదివించి, సంగీతం నుంచి, వాద్య కళాకారుడిగా తీర్చిదిద్దిన నాన్న ఈరోజు లేదని తలుచుకుంటే కన్నీరు వరద గోదావరిలా పోర్లి ప్రవహిస్తుందని ఒకింత బాధగా చెప్పారు. "మూడు అపురూప దృశ్యాలు" కవిత భూసురపల్లి వారి తండ్రిలోని ప్రతిభా పాటవాలకి, సాధు స్వభావానికి పట్టం కట్టింది.

"కాలికి తొడిగినప్పుడు" కవిత కూడా తండ్రిలోని ప్రతిభకు తార్కాణంగా చెప్పొచ్చు. వారికి వచ్చిన పురస్కారాల పరంపరని అభివర్ణించి చెప్పారు. "రూపం" కవితలో ఎదుటివారిని అర్థం చేసుకునే గొప్ప మనసు, అనుభవాల ఊటలతో కూడిన తలపులు, సాధనమున సమకూరును పనులు అన్న ఆర్యోక్తిని నిజం చేసిన వైనం... వీటన్నింటి సమాహారమే "నాన్న" అంటూ ఎలుగెత్తి చాటారు రచయిత.

"ఆ ఇల్లు చూడకుండానే" కవిత తాను నిర్మించుకున్న జైలు గదులు, ఇరుకు ఆవరణ లాంటి అపార్ట్మెంట్ కల్చర్ ని చూడకుండా వెళ్ళిపోయిన నాన్నని తలుచుకుని ఆవేదన చెందారు రచయిత. "అచేతనం" కవితలో ఎప్పుడూ ముని వేళ్ళతో వాద్యాలని సున్నితంగా నిమిరే నాన్న, కూని రాగాలు పలికే పెదాలు, నవ్వుతూ తుళ్ళుతూ కనిపించే నాన్న ఒక్కసారిగా ఈ భూమి నుండి స్వర్గానికి వెళ్ళిన వైనాన్ని కంటతడి పెట్టే విధంగా చెప్పారు. చివరిగా "మాట తప్పుతాడా" కవితలో తన మనవడిని ఒళ్ళో కూర్చోబెట్టుకుని ఆడిస్తూ కొడుకుకి మనవడిగా పుడతానని మాట ఇచ్చిన నాన్న ఎప్పుడు తన మనవడిగా ఉద్భవిస్తాడా అని ఎదురుచూస్తూ ముగించిన ఈ చిన్ని కవిత కంటతడి పెట్టించిందనే చెప్పాలి. ఇలా నాన్న కోసం కవితా సంపుటలోని కవితలన్ని ఎంతో ఆర్ద్రత, ఆవేదన, కష్టించి ఒక్కో మెట్టు ఎదుగుతూ పైకొచ్చిన వైనం, తండ్రి కొడుకుల ప్రేమ బంధం, ఆప్యాయతను రాగాలు, తండ్రికి తగ్గ తనయునిగా భాసిల్లుతూ తండ్రికి ఉన్న గొప్ప విద్యలన్నీ పుణికి పుచ్చుకున్న వైనం, తన మనవడి రూపంలో మళ్లీ పుట్టాలనే పుత్ర వాత్సల్యం ఇవన్నీ కూడా మల్లెపువ్వు లోని తెలుపు అంత స్వచ్ఛంగా ఎంతో అందంగా పొందుపరిచి సాహితీ ప్రియులకు అందించారు డాక్టర్ భూసురపల్లి వేంకటేశ్వర్లు గారు. ఈ కవితా సంపుటిని బంధాలు అనుబంధాలకి ప్రతీకగా నేను అభివర్ణిస్తున్నాను. పాఠకుల మనసు దోచుకున్న ఇంత గొప్ప "నాన్న కోసం" కవితా సంపుటిని పాఠకులకు కానుకగా ఇచ్చిన 'సరస్వతి పుత్ర' బిరుదాంకితులు డాక్టర్ భూసురపల్లి వేంకటేశ్వర్లు గారికి శుభాకాంక్షలు, జేజేలు, వందనాలు అర్పిస్తున్నాను.

★★★

## జోక్స్ & జోక్స్

రాత్రి భార్యతో కలిసి సుబ్బారావు సతీ సావిత్రి సినిమా చూశాడు..

ఉదయం నిద్రలేచాక తనకు టీ ఇస్తున్న భార్యను ఇలా అడిగాడు..

ఏమోయ్.. రాత్రి సినిమాలో నీకు ఏం అర్థమైంది. ఒక్క మాటలో చెప్పు?

యముడినే అష్టకష్టాలు పెట్టిన మాకు మిమ్మల్ని సాధించడం పెద్ద లెక్కేకాదని' చెప్పింది సుబ్బారావు భార్య...

ఈ నెల స్మరణీయులు

# అబ్దుల్ కలాం

## రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్ వరకు

మీరు మీ భవిష్యత్తును మార్చలేరు.
కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు.
కాబట్టి.. మీ అలవాట్లు..
మీ భవిష్యత్తును మారుస్తాయి.
– అబ్దుల్ కలాం



శాస్త్రవేత్తగా, ప్రజా రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఆవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం. మనందరికీ ఏపీజే అబ్దుల్ కలాంగా సుపరిచితులు. 'మిస్సైల్ మ్యాన్'గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు.. పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం.


ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే ఆయన స్వభావం ఎందరికో మార్గనిర్దేశం. 'కలలు కనండి.. వాటిని సాకారం చేసుకోండి' అని కలాం చెప్పిన మంచి మాట యువతలో ఆత్మవిశ్వాసం నింపుతుంది. ఒక శాస్త్రవేత్తగా జీవితాన్ని ప్రారంభించిన కలాం.. తర్వాత అంతరిక్ష పరిశోధనల్లో భారత్‌కు ఎన్నో విజయాలు అందించారు. అగ్ని, పృథ్వీ వంటి ఎన్నో మిస్సైల్స్ ఆయన ఆధ్వర్యంలోనే నింగిలోకి దూసుకెళ్లాయి. బాలిస్టిక్ క్షిపణుల అభివృద్ధికి ఏర్పాటైన ప్రాజెక్ట్ డెవిల్ అండ్ ప్రాజెక్ట్ వాలియెంట్ (VALIAN)కు కలాం డైరెక్టర్‌గా పనిచేశారు.

అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం లో ఒక ముస్లిం కుటుంబంలో 1931 అక్టోబర్ 15న జన్మించాడు. తండ్రి పేరు జైనలబుద్దీన్ మరాకాయర్, తల్లి పేరు అషియమ్మా జైనబుల్బుద్దీన్. అబ్దుల్ కలాం పూర్తి పేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలాం ఆర్థికంగా వెనుకబడిన, కుటుంబానికి సహాయం చేయడానికి చిన్నవయసులోనే న్యూస్ పేపర్లు వేసేవాడు.

కలాం తండ్రి జైనులబ్దీన్ ఒక ఫెర్రీ యజమాని కావటం వల్ల రామేశ్వరం మరియు ధనుష్కోడి మధ్య హిందూ యాత్రికులను తీసుకువెళ్లి తీసుకురావటం చేసేవారు. 1914 లో పంబన్ బ్రిడ్జి ప్రారంభించిన తర్వాత కలాం తండ్రి వ్యాపారం బాగా నష్టాలలోకి వెళ్ళింది. కలాం చిన్న వయసులో ఉన్నప్పుడే వారి కుటుంబం చాలా పేదరికానికి గురి అయ్యింది. తన కుటుంబ పరిస్థితి చూసి తన వంతు

ఈ నెల స్మరణీయులు

# అబ్దుల్ కలాం




సహాయం చేయటానికి న్యూస్ పేపర్స్ అమ్మి కుటుంబానికి సహాయపడ్డారు.

రామేశ్వరానికి కొద్ది దూరంలో ఉన్న రామనాథపురం లో స్కెచ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో పదో తరగతి వరకు చదువుకున్నాడు. చదువు అంత అంత మాత్రమే అయినప్పటికీ నేర్చుకోవాలనే తపన ఎక్కువగా ఉండేది. స్కూల్లోనే ఉపాధ్యాయుడు ఒకసారి సముద్రపు ఒడ్డుకు తీసుకువెళ్లి పక్షి ఎలా ఎగురుతుంది చూపించాడు. అప్పటి నుండి కలాం కూడా పక్షి లా ఎగరలనుకున్నాడట. ఎలాగైనా పైలెట్ ఇవ్వాలనుకున్నాడు. తరువాత తిరుచ్చిలో st joseph కళాశాలలో డిగ్రీ పట్టా పొందాడు.కలాం తన చిన్ననాటి కోరిక నిజం చేసుకోవడానికి మద్రాసులోని ఎన్ఐటీల్లో చేరుకున్నాడు. ఐతే ఇన్స్టిట్యూట్ లో చేరాలంటే వెయ్యి రూపాయలు ఫీజు కట్టాల్సి వచ్చింది. కానీ ఆయన తండ్రి దగ్గర లేనపుడు కలాం గారి అక్క తన 2 గాజులు అమ్మి ఫీజ్ కట్టింది. ఎలాగైనా బాగా చదివించాలని ఉన్నతమైన స్థానంలో చూడాలని తన కుటుంబ సభ్యులు పడుతున్న కష్టాన్ని తన మీద వాళ్లకు నమ్మకాన్ని చూసి




చలించిపోయాడు చివరకు స్కాలర్షిప్ సహాయంతో MIT లో aeronautical engineering పూర్తి చేశాడు. Aeronautical Engineering ల ప్రవేశ పరీక్షల్లో 8 ఉద్యోగాలు ఉంటే తనకు 9వ స్థానం రావడంతో తృటిలో పైలెట్ అయ్యే అవకాశాన్ని కోల్పోయాడు. కలాం తన చిన్ననాటి కల చేజారిపోయింది.

1960 కలాం DRDO లో ఏరోనాటికల్ డెవలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరారు. అక్కడ భారత సైన్యం కోసం ఒక overcraft డెవలప్ చేయడం ఆయన పని. కొన్ని రోజులకి ఇండియన్ నేషనల్ కమిటీ ఫర్ స్పేస్ రీసెర్చ్ నుండి కలాం కి ఇంటర్వ్యూ కి రమ్మని కాల్ వచ్చింది. ఇప్పుడు దీనినే ISRO పిలుస్తున్నారు.

ప్రొఫెసర్ విక్రం సారాభాయ్ ఇంటర్వ్యూ చేశారు దాంట్లో కలాం రాకెట్ ఇంజినీరుగా సెలక్ట్ అయ్యారు. మరియు విక్రం

ఈ నెల స్మరణీయులు

# అబ్దుల్ కలాం




సారాభాయ్ & కలాం కలిసి ISRO ని ఎంతగానో డెవలప్ చేశారు. ఈ క్రమంలో ఆరు నెలలపాటు రాకెట్ లాంచింగ్ టెక్నిక్ మీద ట్రైనింగ్ కోసం అమెరికాలోని NASA వెళ్లే అవకాశం దక్కింది. India నుండి అంతరిక్షంలోకి శాటిలైట్ పంపాలనేది ప్రొఫెసర్ సారాభాయ్ గారి కోరిక. Traning పూర్తి వచ్చిన తర్వాత కాలం సారాభాయ్ మరియు సతీష్ సహకారంతో రోహిణి అనే శాటిలైట్ ని అంతరిక్షంలోకి పంపడానికి ఎస్ఎల్వి-3 అనే రాకెట్ ని అభివృద్ధి చేశారు దేశంలోని ప్రజలందరికీ ఎస్ఎల్వి-3 మీదే ఉన్నాయి. దాంతో కలాం పాటుగా అక్కడ ఉన్న ఎంతోమంది కష్టపడి నిర్మించిన 22 మీటర్ల పొడవైన ఎస్ఎల్వి-3 launch ఇనది. 315 సెకండ్ తర్వాత సెకండ్ స్టేజ్ పేలిపోయి సముద్రంలో కుప్పకూలిపోయింది. కలాం గారికి ఏదో తెలియని ఆవేదన దేశ ప్రజల అందరి కళ్లు ఆవిరైపోయాయి. మళ్ళి తిరిగి 1980 2 వ ఎస్ఎల్వి-3 రెడీ చేశారు. అందరు మొదటిదాని లాగానే ఇది కూడా ఫెయిల్ అవుతుందని ఇష్టం వచ్చినట్లు రాసేశాయి. 18 july 1980 లో ఎస్ఎల్వి-3 చెయ్యి రోహిణి విజయవంతంగా ప్రవేశపెట్టింది..అంతరిక్షం లోకి శాటిలైట్ ని పంపగలిగే కెపాసిటీ ఉన్న దేశాల లిస్టులో భారతదేశం కూడా చేరింది. భారత అంతరిక్ష ప్రయోగాలు పునాదులు పడ్డాయి.ఆ నాటి ప్రధానమంత్రి గాంధీ గారు ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. ఆ తర్వాతి సంవత్సరం 1981లో కలం గారికి పద్మభూషణ్ అవార్డు దక్కింది.ఆ తరవాత మన ఆర్మీ కోసం అగ్ని,పృధ్వి, నాగ్, ఆకాశ్ త్రిశూల్ వంటి శక్తివంతమైన Missile లు తయారు చేసి మన దేశాన్ని ఎవరి మీద ఆధారపడని ఒక శక్తివంతమైన దేశంగా మార్చారు. అందుకే కలాం ని Missile Man అని అంటారు.ఇతని నాయకత్వంలో ISRO ఎంతో అభివృద్ధి చెందింది.1898లో వాజ్పేయి గారు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అమెరికన్ శాటిలైట్స్ కి దొరకకుండా పోక్రాన్ అనే ప్రదేశంలో ఆపరేషన్ శక్తి అనే పేరుతో విజయవంతంగా న్యూక్లియర్ టెస్ట్ చేయడంలో కలాం గారి పాత్ర ఎంతగానో వుంది.2002 లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికల పోటీలలో వాజ్పేయి గారు భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా అబ్దుల్ కలాం ప్రతిపాదించగా కాంగ్రెస్ కూడా మద్దతు తెలిపింది. అబ్దుల్ కలాం మనదేశానికి పదకొండవ రాష్ట్రపతిగా 2002వ సంవత్సరంలో ఏకగ్రీవంగా ఎన్నికై. ఏ రాజకీయ అనుభవం లేకుండా రాష్ట్రపతి అయిన మొదటి వ్యక్తి కలాం గారు.

జులై 1992 నుంచి డిసెంబర్ 1999 వరకు ప్రధాన మంత్రి శాస్త్రీయ సలహాదారుగా పనిచేశారు. రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ముఖ్యకార్యదర్శిగానూ సేవలందించారు. పోఖ్రాన్ అణు పరీక్షల్లో కీలక పాత్ర పోషించారు. భారత 11వ రాష్ట్రపతిగా పనిచేసిన కలాం.. 'పీపుల్స్ ప్రెసిడెంట్'గా ఖ్యాతి గడించారు. నిరాడంబర జీవితం గడిపి రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చారు.రాజకీయాల నేపథ్యంలో రెండోసారి రాష్ట్రపతి

## ఈ నెల స్మరణీయులు

పదవి చేపట్టడానికి ఆసక్తి చూపని కలాం.. పదవీకాలం ముగిసిన అనంతరం విద్యార్థి లోకానికి అత్యంత చేరువయ్యారు..2005 may 26 తారీఖున కలాం గారు స్విట్జర్లాండ్ పర్యటించారు. దేశ ప్రభుత్వం ఏకంగా మే 26 నుండి సైన్స్ డే గా ప్రకటించింది

రాష్ట్రపతి గా కలాం:


2002 రాష్ట్రపతి ఎన్నికలలో కలాం భారత 11 వ ప్రధానిగా ఎన్నుకోబడ్డారు. కలాం 2002 నుంచి 2007 వరకు భారత ప్రధానిగా తన సేవలను అందించారు.

కలాం ఎప్పుడు ప్రజల వ్యక్తి గా మెలిగారు ప్రజలు కూడా కలాం గారిని ఆధరించారు. కలాం భారత రత్న పురస్కారంతో కూడా సత్కరించబడ్డారు. భారతరత్న పొందిన రాష్ట్రపతులలో కలాం 3 వ రాష్ట్రపతి. 20 జూన్ 2007 కి తన పదవి కాలం పూర్తి అయిన తర్వాత మళ్లీ రెండవసారి రాష్ట్రపతి పదవి కోసం పోటీ చేయాలనుకున్నారు కానీ చివరి క్షణాలలో రద్దు చేసారు. కలాం తన పదవి విరమణ తరువాత పలు కాలేజీలలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పనిచేసారు.

కలాం సమయంలో ఎక్కవ మందిని కలుసుకున్న రాష్ట్రపతిగా, ఏమి పీపుల్స్ ప్రెసిడెంట్ అని అంటారు. అబ్దుల్ కలాం గారు పెళ్లి చేసుకోలేదు అంతేకాదు వైద్య రంగంలో పోలియో బాధితుల కోసం తేలికపాటి పరికరాల రూపకల్పన చేయడానికి ఎంతో కృషి చేశారు.

కలాం తన జీవితంలో బ్రహ్మచారిగానే ఉన్నారు, కలాం ఎల్లప్పుడూ తన బంధువులతో సన్నిహితంగా ఉండేవారు. కలాం తన జీవిత కాలంలో చాలా సాధారణంగా జీవించేవారు, రాత్రి 2 గంటలకు పడుకొని ఉదయం 7 గంటల సమయంలో లేచేవారు. కలాం ఎంత సాధారణంగా ఉండేవారంటే తన వద్ద టీవీ కూడా ఉండేది కాదు. కలాం చనిపోయిన తరవాత తన వద్ద మిగిలిన ఆస్తులు కొన్ని పుస్తకాలు, వీణ, సీడీ ప్లేయర్, లాప్టాప్ మాత్రమే.

దేశ, విదేశాల్లో ఎన్నో యూనివర్సిటీల్లో తన ఉపన్యాసాలతో విద్యార్థులను ఉత్తేజపరిచారు. 2015 జులై 27 మేఘాలయ రాజధాని షిల్లాంగ్‌లో ఐఐఎం విద్యార్థులకు పాఠం చెబుతూ కుప్పకూలిపోయారు. ఎవరికీ అందనంత దూరానికి వెళ్లిపోయారు. సాయంత్రం ఏడు గంటల 45 నిమిషాలకు గుండెపోటు కారణంగా చనిపోయాడనే వార్త దేశమంతా విని బాధ పడని వ్యక్తి అంటూ




ఎవరూ లేరు చివరి క్షణంలో కూడా ఆయనకి ఇష్టమైన యువత కోసం ప్రశ్నిస్తూనే తుది శ్వాస విడిచారు.

ఐక్యరాజ్య సమితి సైతం కలాం జన్మదినోత్సవాన్ని అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించి ఆయన్ని గౌరవించింది. అలాంటి మహోన్నత వ్యక్తి జన్మించిన ఈ గడ్డపై పుట్టడం మనందరికి గర్వకారణం. తిరిగిరాని లోకాలకు వెళ్లినా ఈ మహోన్నత వ్యక్తి సేవల్ని భారత జాతి ఎన్నటికీ మరిచిపోలేదు. నేడు అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చెప్పిన మంచి మాటలను స్మరించుకుందాం.

★★★

జ్ఞాపకాలు

# గుర్తుకొస్తున్నాయి ..

1950–75 లో పుట్టిన వాళ్ళు ఒక ప్రత్యేక తరానికి చెందిన వాళ్ళం. చాలా సాధారణ స్థాయి బళ్ళో చదువుకున్నా, దాదాపు ఆ తరం వాళ్ళు అన్ని విషయాలలో నిష్ణాతులుగా కనిపిస్తారు. ఆంగ్ల మాధ్యమంలో చదువుకోకున్నా, ఆ భాష మీద ఉండే పట్టు అమోఘం. ఒక్క ఆంగ్లమే కాదు చదువుకొన్న ప్రతి విషయంలో ఎంతో ప్రతిభ చూపించేవాళ్ళు లెక్కలు, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం ఇంకా అనేక విషయాలు ఎంతో శ్రద్ధతో నేర్చుకునేవాళ్ళు.పోటీ చాలా ఎక్కువ ఉన్న ఈ రోజుల్లో అదేమంత గొప్ప విషయంగా కనపడకపోవచ్చు, కానీ ఆనాడు ఉన్న సామాజిక –ఆర్థిక పరిస్థితులకు సాధించింది చాలా ఎక్కువ అనే చెప్పుకోవాలి.
దాదాపు ప్రతీ కుటుంబంలో కనీసం నల్గురు నుండి ఆరుగురు పిల్లలు ఉండేవాళ్ళు. ఇంత పెద్ద కుటుంబం కేవలం తండ్రి సంపాదన పైనే ఆధార పడేది... అంటే అందరికీ కడుపునిండా తిండి దొరకటమే కష్టం అయ్యేది.

పొద్దున్నే చద్దన్నం, మధ్యాహ్నం మామూలు భోజనం ఉండేది. రాత్రికి కూడా అంతే.
పండగ రోజుల్లో మాత్రం కాస్త ప్రత్యేకంగా ఉండేది. బొగ్గుల కుంపటిలోనో, కట్టెల పొయ్యిలోనో వంటలు చేసి, ఇంత మంది పిల్లలను పెంచిన ఆ నాటి తల్లుల ఋణం ఎంత ఇచ్చినా తీర్చుకోలేరు .దాదాపు అందరం దుంపల బడిలోనో ప్రభుత్వ ఉచిత పాఠశాలలోనో చదువుకొన్న వాళ్ళే. చాలా మంది డిగ్రీ చదువులకు వెళ్లేవరకూ చెప్పులు లేకుండా నడిచిన వాళ్ళే. ఆ రోజుల్లో చాలా సాధారణంగా ఉండేది. బడి చదువులు అయిన వెంటనే తల్లి–దండ్రులు తమ బిడ్డలకు ఏదో ఒక ప్రభుత్వ ఉద్యోగం వస్తే చాలు అనుకునేవాళ్ళు.
ఆ రోజులల్లో ప్రభుత్వ డిగ్రీ చేసి PG చేసిన వాళ్ళు తక్కువే.ఆ తరం వాళ్లకి సినిమా, రేడియో తప్ప వేరే వినోదం ఉండేది కాదు. మూడు అణాలు ఇచ్చి తెరకు దగ్గరగా కూర్చొని చూసిన సినిమాలు ఎన్నో. అదీ కాకుండా, రేడియోలో పాత కొత్త పాటలు వినటం ఎంతో ఇష్టంగా ఉండేది. ఘంటసాల వెంకటేశ్వరరావు, పిఠాపురం నాగేశ్వరరావు , మాధవపెద్ది సత్యం, సుశీల, లీల, జిక్కీ గార్లు పాడిన తెలుగు పాటలు అంటే పడి చచ్చేవాళ్ళు . ఇక హిందీ పాటల విషయానికొస్తే, పాటల ట్యూన్ ని బట్టి సంగీత దర్శకులెవరో చెప్పేవాళ్ళు . SD బర్మన్, నౌషాద్, మదన్ మోహన్, శంకర్ జైకిషన్, లక్ష్మీ కాంత్ ప్యారేలాల్,కళ్యాణ్ జీ ఆనంద్ జీ ... ఒకరేమిటి, ఎన్ని పేర్లు చెప్పుకోవాలో తెలియదు. ఈ సంగీత సామ్రాట్టులు అందించిన పాటలు ఈనాటికీ శ్రోతల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి ఉన్నాయి.

ఆ తరం వాళ్ళకు ఉన్న మరో వినోదం పగలు గూటిబిళ్ల గోళీలాట ఏడుపెంకులాట బుచ్చలాట రాత్రికి హరికథలు బుర్ర కథలు నాటకాలు చూడటం ఇదే వినోద కాలక్షేపం. ఈ నాటికీ దాదాపు అందరూ 48–70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వాళ్ళే అయ్యుంటారు ..అయినా ఉత్సాహం ఏమాత్రం తగ్గక ఇంకా యువకుల్లా కనిపిస్తున్నవాళ్ళే . ఈ వయసులో కూడా చిన్నప్పటి స్నేహితులను పేరు పేరునా గుర్తుంచుకొని పిలుస్తున్న వాళ్ళే .

**వాళ్ళల్లో మీరు ఒకరైఉండి,ఆ తరానికి మీరు చెందిన వాళ్ళైతే , ఇంకేముంది , కాగితం కలం పట్టండి , మీ జ్ఞాపకాలన్నీ పోగేయ్యండి . మీ చిన్ననాటి తమాషా సంఘటనలు , తీయని మధురానుభూతులు , మీ అందమయిన ఫోటోలు మాకు పంపండి ప్రచురిస్తాం . ఉత్తమ జ్ఞాపకాల దొంతరకు బహుమతి కుడా ఉంది సుమా !**

పండుగ

# దసరా



భారతదేశం అంతటా జరుపుకునే ప్రధాన హిందూ పండుగలలో దసరా ఒకటి, ప్రధానంగా ఇదే పద్ధతిలో. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశంలోని వివిధ ప్రాంతాల్లో రాక్షసులు రావణుడు, కుంభకర్ణుడు మరియు మేఘనాథుల భారీ దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. విజయదశమి అని కూడా పిలువబడే ఈ పండుగ చెడుపై మంచి సాధించిన విజయాన్ని జరుపుకుంటుంది. హిందూ పంచాంగం ప్రకారం ప్రతి సంవత్సరం శరన్నవరాత్రులు ముగిసిన మరుసటి రోజే అంటే విజయదశమి లేదా దసరా పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఈ ఏడాది అశ్వినీ మాసంలో శుక్ల పక్షంలో దశమి తిథి నాడు అంటే అక్టోబర్ 5వ తేదీ బుధవారం నాడు దసరా పండుగ వచ్చింది. ఈ పవిత్రమైన రోజున చెడుపై మంచి విజయం సాధించినందుకు గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు. పురాణాల ప్రకారం, ఈ పర్వదినాన శ్రీరాముడు లంకాధిపతి రావణుడిని వధించాడని, దుర్గా మాత మహిషాసురుడిని సంహరించిందని నమ్ముతారు. అందుకే ఈ పండుగను విజయదశమిగా జరుపుకుంటారు. ఈ పవిత్రమైన పండుగ రోజునే రావణుడితో పాటు మేఘనాథ్, కుంభకర్ణుల దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. ఇదే రోజున దుర్గాపూజ కూడా ముగుస్తుంది.

సాధారణంగా హిందూ మతంలో పండుగలన్నీ ఉదయం వేళలో జరుపుకుంటారు. అయితే దసరా పండుగ రోజున మధ్యాహ్నం వేళలో పూజలు చేయడం శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజున ఈశాన్య మూలలో తామర రేకులను ఉంచి, అష్టదళాల మధ్యలో అపరాజితాయ నమః అనే మంత్రాన్ని పఠించి దుర్గా మాతను, శ్రీరాముడిని పూజించాలి. అనంతరం అమ్మవారికి కుంకుమ లేదా ఎరుపు రంగు, అక్షింతలు, పువ్వులు నైవేద్యంగా పెట్టి భోగాన్ని సమర్పించాలి. చివరగా అమ్మవారికి హారతి ఇవ్వాలి.

పండితుల అభిప్రాయం మేరకు.. దసరా తేదీని అబుజ ముహూర్తంగా పరిగణిస్తారు. ఈ లెక్కన ఈ పవిత్రమైన రోజున ఎలాంటి ముహూర్తం చూడకుండా ఎలాంటి శుభకార్యాలైనా చేసుకోవచ్చు. ఈరోజున ఎలాంటి కొత్త పని ప్రారంభించినా, వ్యాపారం ప్రారంభించినా కచ్చితంగా విజయం లభిస్తుందని చాలా మంది నమ్ముతారు. కాబట్టి ఈ రోజున మంచి పనులు చేయడం ఎల్లప్పుడూ శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇదేరోజున ఎన్నో శుభ యోగాలు ఏర్పడనున్నాయి. రవి, సుకర్మ,



ధ్రుతి అనే యోగాలు కూడా ఏర్పడనున్నాయి.

దసరా పండుగ రోజున మగాళ్లు మన్యానికి వెళ్లి మరీ పాలపిట్టను చూడటం అలవాటుగా చేసుకున్నారట. అప్పటినుంచి ఈ సంప్రదాయం ప్రతి ఏటా కొనసాగుతూ వస్తోందని పెద్దలు చెబుతారు. అదే విధంగా దసరా పండుగ రోజున జమ్మి చెట్టును పూజించాలి. పాలపిట్టను దర్శించుకుంటే మనం చేపట్టే ప్రతి పనిలో విజయం లభిస్తుందని చాలా మంది విశ్వసిస్తారు. ఈ పాలపిట్ట కూడా నీలం, పసుపు రంగుల కలయికతో చాలా అందంగా ఉంటుంది. సాంస్కృతికంగా, పురాణాల పరంగా ఇంతటి ప్రాధాన్యం ఉన్న పాలపిట్టను చూడాలని ప్రతి ఒక్కరూ ఆశిస్తారు.

దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మదేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లిపోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, 'మహిషాసురా.., ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు. 'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషాసురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల.. ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక.,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధానమయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతల్తో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది.

శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషాసురుని తరపున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు,

బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషిరూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము దసరా పర్వదినంగా ప్రజలచే కొనియబడింది

విజయదశమి నాడు శమీ పూజకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది

శమీ పూజ

శమీ పూజ సంప్రదాయబద్ధంగా రాజులు మరియు యోధులు (క్షత్రియులు) చేసేవారు. ఈ రోజున ప్రజలు తమ పట్టణానికి ఈశాన్యంలో ఉన్న శమీ వృక్షాన్ని పూజిస్తారు. శమీ వృక్షం దొరకని పక్షంలో ఈ రోజున అష్మంతక చెట్టును కూడా పూజించవచ్చు.

అపరాజిత పూజ

దసరా నాడు నిర్వహించే అపరాజిత పూజలో భాగంగా దేవి అపరాజితను పూజిస్తారు. జీవితంలోని వివిధ కోణాల్లో విజయం కోసం ప్రార్థించడానికి పూజ జరుగుతుంది. రావణుడు మరియు అతని రాక్షస సైన్యంతో పోరాడటానికి లంకకు బయలుదేరే ముందు శ్రీరాముడు అపరాజిత దేవిని పూజించాడని పురాణాల ప్రకారం.

దసరా ఉత్సవాలను దేశమంతా వివిధ రూపాలలో జరపుకుంటారు. మైసూరు, కలకత్తా, ఒడిషా, తెలంగాణా, విజయవాడ, ఖానాపూర్లలో ఒక్కో చోట ఒక్కో విధంగా జరుపుకుంటారు. ఇవే కాక ఊరి ఊరికీ కొన్ని ప్రత్యేక ఉత్సవాలు జరుపుకుంటారు. ఖానాపూర్, ఒంగోలులో కళారాలు రూపంలో అమ్మవారిని ఆరాధించి చివరి రోజున ఉత్సవంగా అమ్మవారు వెళ్ళి రాక్షససంహారం చేసే ఘట్టాన్ని ప్రదర్శిస్తారు.

మైసూరు

మైసూరు దసరా ఉత్సవాలలో ఏనుగుల ఊరేగింపు.మైసూరు మహారాజు పాలన కాలం నుండి వైభవంగా దసరా ఉత్సవాలను జరపటం ఆనవాయితీ. మహారాజు వారి కులదైవం అయిన చాముండేశ్వరీ దేవిని ఆరాధించి ఏనుగులపై ఊరేగింపుగా రావడం అలవాటు. ఆ సమయంలో వీధులలో కోలాహలంగా చేసే అనేక కళా ప్రదర్శనలు చూడటానికి దేశం నలుమూలల నుండి ప్రజలు వస్తుంటారు. ఆ సమయంలో రాజభవనం ప్రత్యేకంగా అలంకరించ బడుతుంది. ఆ సమయంలో ఫ్లోటింగ్ కారు (floating car) ఉత్సవాలు ప్రాధాన్యత సంతరించుకున్నవే. ఏనుగుల అలంకరణా ప్రత్యేకమే. రాజుగారి ఆయుధ పూజ వైభవంగా జరుగుతుంది.

కలకత్తా

దసరాను దుర్గాపూజ పర్వదినంగా బెంగాలీయులు జరుపుకుంటారు. సప్తమి, అష్టమి, నవమి తిథులలో దుర్గామాతకు పూజ చేసి తొమ్మిదవ రోజున కాళికామాతను దర్శిస్తారు. ఆ రోజు కాళీమాతను లక్షలమందిని దర్శించడం విశేషం. తొమ్మిది రోజులూ రాష్ట్రమంతా హరికథలు, పురాణ శ్రవణం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. చివరి రోజున దురామాతను హుగ్లీ నదిలో నిమజ్జనం చేస్తారు. ఆరోజున నదీతీరంలో కుమారీ పూజలు చేయడం బెంగాలీల ప్రత్యేకత.

ఒడిషా

ఒడిషా పౌరులు దసరా సమయంలో దుర్గామాతను ఆరాధిస్తారు. కటక్ కళాకారులు రూపొందించిన దుర్గామాత విగ్రహాలను వీధివీధిలో ప్రతిష్ఠిస్తారు. స్త్రీలు మానికలో వడ్లు నింపి లక్ష్మీ దేవిగా భావించి పూజలు నిర్వహిస్తారు. మార్గశిర మాసంలో కూడా ఈ చిహ్నంతో వారు



లక్ష్మీదేవి ఆరాధించడం సంప్రదాయం. దీనిని వారు మాన బాన అంటారు. ఒడిషా ప్రజలు విజయదశమి నాడు విజయదుర్గను ఆరాధిస్తే అన్నిటా విజయం సిద్ధిస్తుందని ప్రజల ప్రగాఢ విశ్వాసం. చివరి రోజున 15 అడుగుల రావణ విగ్రహాన్ని బాణసంచాతో తయారు చేసి మైదానంలో కాలుస్తారు. ఈ రావణ కాష్టం చూడటానికి ప్రజల తండోపతండాలుగా వస్తారు.

తెలంగాణా బతుకమ్మ

తెలంగాణా ప్రజలు దసరా సమయంలో బతుకమ్మ ఉత్సవాలు చేస్తారు. బతుకమ్మ పండుగ' తెలంగాణా రాష్ట్రములో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరి) పండగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది. నవరాత్రి మొదట రోజున బతుకమ్మను పూలతో అలంకరించి తొమ్మిది రోజులు ఒక చోట స్త్రీలంతా చేరి ఆటపాటలు పాడి ఆనందిస్తారు. చివరి రోజున బతుకమ్మను నిమజ్జనం చేసిన తరువాత పండుగ చేసుకుంటారు. ఇది తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుంటారు. ఈ వారం రోజులలో వీరు రోజూ చిన్న బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం దాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారు.

అయితే చివరి రోజు అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు మగవారంతా పచ్చిక బయళ్ళలోనికి పోయి తంగేడి, గునుక పూలను భారీగా ఏరుకుని వస్తారు. ఆ తరువాత ఇంటిల్లపాదీ కూర్చుని ఆ గునగ పూలు, తంగేడు, కలువ, ఇతర రకాల పూలతో బతుకమ్మని తయారు చేస్తారు. ఇందులో గునగ పూలు, తంగేడు పూలు ముఖ్య భూమికను పోషిస్తాయి. ఈ పూలని జాగ్రత్తగా ఒక రాగి పళ్ళెం (తాంబలం) లో వలయాకారంగా, రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. ముందుగా తంగేడు ఆకులు, పూలు పళ్లెంలో లేదా తాంబోలంలో పేర్చుతారు, ఆపై తంగేడు పూలతో కట్టలుగా కట్టిన కట్టలను చివరలు కోసి రంగులతో అద్దిన వాటిని పేర్చుతారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. పేర్చడం అయ్యాక పైన పసుపుతో చేసిన గౌరి మాతను పెట్టి చుట్టు దీపాలతో అలంకరిస్తారు. దీనిని గృహంలో దైవ స్థానంలో అమర్చి పూజిస్తారు. ఇలా తయారు చేసిన బతకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరి దేవిని కీర్తిస్తూ ఆడవారు పాడుతారు. ఆడవారు వారికి ఉన్న అన్ని రకాల ఆభరణాలను ధరించి కొత్త బట్టలు కట్టుకుంటారు. ఇలా చాలా సేపు ఆడాక మగవారు వాటిని చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆపై ఆ పళ్లెంలో తెచ్చిన నీటితో ఆడవారు వాయినమమ్మా వాయినం అంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఆపై ఇంటి నుండి తీసుకువచ్చిన పెరుగన్నం, సత్తుపిండి ( మొక్కజొన్నలు, లేదా వేరుశనగ లేదా పెసర విత్తనాలను దోరగ వేయించి వాటిని పిండి చేసి వాటితో చక్కెర పిండి లేదా బెల్లం, నెయ్యి తగినంత కలిపి తయారు

చేస్తారు) లను ఇచ్చి పుచ్చుకొని తింటారు

కరీంనగర్

దసరా సమయంలో కరీంనగర్ వాసులు అకాడా"గా నిర్వహిస్తారు. ఇక్కడ గనిలో పనిచేసే కార్మికులు ఈ పండుగను గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా చేసుకుంటారు. క్షత్రియుల ఆయుధ విన్యాసాలు పోలిన విన్యాసాలను ప్రదర్శించడం ఇక్కడి సంప్రదాయం. ఇక్కడి నెహ్రూ స్టేడియంలో నరకాసుర వధ ఘట్టాన్ని ప్రదర్శించడంతో పండుగ మొదలౌతుంది. హనుమాన్ అకాడా, దుర్గా అకాడా' ల లాంటి దేవతల రూపాలతో ఇనుప బెల్టు, త్రిశూలం మొదలైన ఆయుధాలను పట్టుకొని విన్యాసాలు చేస్తూ ఊరంతా తిరుగుతూ ప్రజలను ఆనందింప చేస్తారు. కర్రసాము ఈ ప్రదర్శనలో భాగమే. జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చి శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కనుల విందుగ దుర్గమాత (వమస్థలిపురము)

గుజరాత్

దసరా సమయంలో గుజరాతీయులు పార్వతిదేవి ఆరాధన చేస్తారు. ఇంటింటా శక్తి పూజ చేయడం గుజరాతీయుల ఆచారం.ఇంటి గోడల మీద శ్రీ చక్రాన్ని, త్రిశూలాన్ని, శక్తి ఆయుధాన్ని పసుపుతో చిత్రించి పూజిస్తారు.ఆ గుర్తుల సమీపంలో పొలం నుండి తీసుకు వచ్చిన మట్టితో వేదిక తయారు చేసి దానిపై బార్లీ, గోధుమ విత్తనాలను చల్లి, దానిపై మట్టి ఉండ పెట్టి, దానిని నీటితో నింపి, పోకచెక్క వెండి లేక రాగి నాణెం వేస్తారు. ఆ మట్టికుండను వారు దేవిగా భావిస్తారు. దానిని వారు కుంభీ ప్రతిష్ట అంటారు. అష్టమి రోజున యజ్ఞం నిర్వహించి దశమి రోజున నిమజ్జనం చేస్తారు. అమ్మవారి వద్ద పెట్టిన ప్రమిదను గుడిలో సమర్పిసారు. తరువాత పౌర్ణమి వరకూ జరిగే గర్బా అనే ఉత్సవాలలో స్త్రీలు ఉత్సాహంగా పాల్గొంటారు.

విజయవాడ భేతాళ నృత్యం

విజయవాడలోని ప్రధాన ఆలయాలలో బెజవాడ కనక దుర్గమ్మ ఒకటి. ఇది ఆంధ్ర రాష్ట్రం అంతటా ప్రాముఖ్యం ఉన్న ఆలయం. నవరాత్రి తొమ్మిది రోజులు వైభవంగా ఉత్సవాలు నిర్వహించి విజయదశమి నాటికి కృష్ణా నదిలో తెప్పోత్సవం చేస్తారు. ఈ ఉత్సవంలో అమ్మవారు తెప్పపై మూడు సార్లు ఊరేగి భక్తులకు దర్శనమిస్తుంది. తర్వాత విజయవాడ నగర పోలీసులు అమ్మవారిని పాతబస్తీలో ఉరేగిస్తారు. 1వ టౌన్ పోలీసు స్టేషను వద్దకు రావడంతో ఊరేగింపు ముగిస్తుంది. దసరా సందర్భంలో చివరి రోజు ప్రభలు ఊరేగింపుగా వస్తాయి. ఈ ప్రభలలో భేతాళ నృత్యం ప్రదర్శిస్తారు. ఈ భేతాళ నృత్య ప్రదర్శన విజయవాడ ప్రత్యేకత.

వీరవాసరం ఏనుగుల సంరంభం

పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరంలో దసరా సమయంలో సుమారు వంద సంవత్సరాల నుండి ఏనుగు సంబరాలు జరపడం ఆచారం. దసరా మొదటి రోజున ఏనుగుగుడి లో భేతాళుడిని నిలబెడతారు. భేతాళుడంటే వయసైన బ్రహ్మచారి. తొమ్మిది రోజులు భేతాళుడు అమ్మవారి పూజలు నిర్వహిస్తాడు. ఈ తొమ్మిది రోజులు భేతాళుడు నియమ నిష్ఠలను ఆచరిస్తాడు. మొదటి రోజునుండి నూరు సంవత్సరాల క్రితం వెదురు కర్రలు గడ్డి కొబ్బరిపీచుతో చేసిన ఏనుగును నూతనంగా అంబారీతో అలంకరిస్తారు. తెల్లని వస్త్రానికి రంగుల లతలు, కాగితంపూలు, తగరంతో అలంకరణలు చేసి అంబారీ చేస్తారు. అలాగే నూతనంగా చిన్న ఏనుగును తయారు చేసి అలంకరించి చివరి రోజున బోయిలచే ఊరేగింపుగా తీసుకు వెళతారు. ఈ ఊరేగింపులో పిల్లలను ఏనుగు కింద నుండి దాటిస్తారు. అలాదాటిస్తే పిల్లలు రోగ విముక్తులై ఆరోగ్యంగా ఉంటారని విశ్వసిస్తారు. రాత్రి ఆరు గంటలకు ప్రారంభించి తెల్లవారి

ఆరుగంటల వరకూ సాగి తూపు చెరువు కట్టకు చేరుకొని ఈ ఉత్సవాన్ని ముగిస్తారు.

విజయనగరం సిరిమాను

విజయనగరంలో దసరా సమయంలో గజపతుల ఆడపడుచైన పైడి తల్లి'కి పూజలు చేస్తారు'. ఈ దేవికి దసరా వెళ్ళిన తరువాత మొదటి మంగళవారం నాడు జాతర జరుపుతారు. ఈ ఉత్సవంలో భాగంగా పూజారిని సిరిమాను ఎక్కించి అమ్మవారి గుడి ఉన్న మూడు లాంతర్ల సెంటర్ నుండి కోట వరకు మూడు సార్లు ఊరేగిస్తారు. ఈ ఉత్సవం చూసేందుకు చుట్టు పక్కల పల్లెలనుండి ప్రజలు ఎడ్లబండిలో మూడురోజుల ముందుగా వచ్చి రోడ్డు ప్రక్కన గుడారాలు వేసుకుని ఉత్సవం చూసి ఆనందిస్తారు. అడవిలో నుండి ఒక నిటారైన చెట్టును నరికి తీసుకు వచ్చి మొదలు భాగాన్ని లాగుడు బండికి కట్టి చివరి భాగంలో ఊయలకట్టి అందులో పూజారిని కూర్చొ పెట్టి ఊరేగింపుగా కోటకు తీసుకు వస్తారు . అక్కడ గజపతులు అమ్మవారికి లాంఛనాలు ఇచ్చి పూజిస్తారు.

వీపన గండ్లలో రాళ్ళయుద్ధం

కర్నూలు జిల్లాలోని వీపనగండ్లలో దసరాసమయంలో రాళ్ళయుద్ధం చేసుకుంటారు. దసరా రోజున సాయం వేళలో ప్రజలు కాలువ ఒడ్డున కాలువకు అటూఇటూ చేర కంకర రాళ్ళను గుట్టగా పోసుకుని ఒకవైపు రామసేన ఒకవైపు రావణ సేనగా ఊహించి రాళ్ళను విసురుతూ యుద్ధం చేసుకుంటారు. ఇది అధర్మంపై ధర్మం యుద్ధంచే విజయం చేసినట్లు భావిస్తారు. దీనిని వాళ్ళు వాళ్ళు రామ రావణ యుద్ధంగా అభివర్ణిస్తారు. ఎంత ఎక్కువగా దెబ్బలు జరిగితే అంత ఎక్కుగా ఉత్సవం జరిగినట్లు విశ్వసిస్తారు. ఇదే సమయంలో ఇదే జిల్లాలోని దేవరగట్టు గ్రామంలో కూడా బన్ని ఉత్సవం జరుగుతుంది. మాలమల్లేశ్వరస్వామి విగ్రహాన్ని తమ గ్రామానికి తీసుకువెళ్లేందుకు దాదాపు 18 గ్రామాల ప్రజలు, దేవరగట్టు నెలవై ఉన్న రెండుగ్రామాల పరిధిలోని ప్రజలతో కొట్లాడతారు. స్వామిని తీసుకువెళ్లేందుకు ఓ వర్గం, తమ గ్రామంలోనే ఉండేలా చూసుకునేందుకు మరో వర్గం ఎదురుపడి ఇనుప తొడుగులు తొడిగిన వెదురుకర్రలతో విపరీతంగా కొట్టుకుంటారు. ఎంత గాయాలైనా పట్టించుకోరు. అనాదిగా జరుగుతున్న ఈ రక్తపాతానికి అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు, ప్రభుత్వం ఎంతగా ప్రయత్నించినా సఫలం కాలేకపోతున్నారు.

సంగారెడ్డిలో రావణ దహనం

మెదక్ జిల్లా సంగారెడ్డిలో దసరా సందర్భంలో తొమ్మిది రోజులు దేవిని ఆరాధించి చివరి రోజున రావణ కుంభకర్ణ బొమ్మలను దగ్ధం చేస్తారు. ఈ బొమ్మలను వారు బాణసంచాతో తయారు చేసి అగ్ని బాణాలతో దగ్ధం చేస్తారు. రామ లక్ష్మణ వేషధారులు బాణాలను సంధిస్తారు. ఈ ఉత్సవం మునిసిపల్ గ్రౌండులో నిర్వహిస్తారు. చుట్టుపక్కల గ్రామాల నుండి వేలకొలది భక్తులు హాజరై ఉత్సవానికి వన్నె తీసుకు వస్తారు.

బందరు శక్తి పటాలు

కృష్ణా జిల్లాలో ఉన్న రేవుపట్టణం బందరులో దసరా సందర్భంలో శక్తి పటాల ఊరేగింపు నిర్వహిస్తారు. దాదాపు నూరు సంవత్సరాల క్రితం కలకత్తా నుండి బొందిలీలకు చెందిన సైనికుడు మచిలీపట్నం ఈడేపల్లిలో కాళీమాత ప్రతిష్ఠ చేసాడు. అప్పటి నుండి దసరా సమయంలో శక్తి ఆలయం నుండి శక్తి పటాన్ని పట్టుకుని పురవీధులలో ఊరేగింపుగా తీకుసుకు రావడం ప్రారంభం అయింది. ఊరేగింపు సమయంలో పట్టాన్ని వీపుకు కట్టుకుని ముఖానికి అమ్మవారి భయంకర ముఖాకృతిని తగిలించుకుని నాట్యమాడుతూ వీధులలో తిరుగుతారు.

తొమ్మిది రోజులు ప్రభలలో ఇలా అన్ని వీధులలోని ఇంటింటికీ తిరుగుతారు. వారి వారి ఇంటికి వచ్చినపుడు వారి మొక్కుబడులు తీర్చుకుంటారు. పటం ధరించిన వారు డప్పు శబ్దానికి అనుగుణంగా వీరనృత్యం చేస్తూ భయంకరాకృతిలో ఉన్న రాక్షసుని సంహరిస్తున్నట్లు అభినయిస్తారు. చివరిరోజున మచిలీపట్నం కోనేరు సెంటరుకు తీసుకు వచ్చి జమ్మి కొట్టడంతో ఉత్సవం ముగుస్తుంది.

ఒంగోలు కళారూపాలు

దసరా సమయంలో ప్రకాశం జిల్లా ఒంగోలులో ఉత్సవాలలో భాగంగా కళారాలను ఊరేగిస్తారు. ఈ కళారాలను దసరా సమయానికి చక్కగా అలంకరించి సిద్ధం చేస్తారు. కళారాలంటే బృహత్తర ముఖాకృతి. ఇక్కడ కాళికాదేవికి, మహిషాసుర మర్ధినికి, నరసింహ స్వామికి కళారాలున్నాయి. వీటికి ఈ తొమ్మిది రోజులు విశేషంగా పూజలు చేసి తొమ్మిది పది రోజులలో ఒక్కోరోజు కొన్ని కళారాలకు ఊరేగింపు చేస్తారు. కళారాన్ని బండి మీద ఎక్కించి ఆటూఇటూ పట్టుకోవడానికి అనివిగా కొయ్యలను అమర్చి వాటి సాయంతో కళారాన్ని అటూ ఇటూ ఊపుతూ డప్పుల మోతలతో



ఊరేగింపు నిర్వహిస్తారు. కళారం వెనుక భాగంలో ఒకరు అమ్మవారి ప్రతి రూపంగా చీరను ధరించి వీరనృత్యం చేస్తూ కళారాన్ని ఉగ్రంగా ఊపుతూ ఉంటాడు. ఉగ్రరూపంలో ఉన్న కళారం భీతిని కలిగిస్తుందని గర్భిణీ స్త్రీలకు ఈ ఉత్సవ దర్శనం మంచిది కాదని పెద్దలు సూచిస్తారు. ఇలా కళారాన్ని ఊరి నడిమధ్యకు తీసుకు వచ్చి అక్కడ రాక్షస సంహారం ఘట్టాన్ని ప్రదర్శిస్తారు.

## మహిషాసురమర్ధిని స్తోత్రం

అయిగిరి నందిని నందిత
మేదిని___. విశ్వ వినోదిని
నందనుతే___

గిరివర వింధ్య శిరోధిని వాసిని___
విష్ణు విలాసిని జిష్ణునుతే___

భగవతి హేశితి కంఠ
కుటుంబిని___ భూరి కుటుంబిని
భూరికృతే___

జయ జయ హే మహిషాసుర
మర్ధిని___ రమ్యకపర్ధిని శైలసుతే___

సురవర వర్షిణి దుర్ధర ధర్షిణి
దుర్ముఖ మర్షిణి హర్షరతే___.

త్రిభువన పోషిణి శంకరతోషిణి___
కిల్బిషమోషిణి ఘోషరతే___

దనుజనిరోషిణి దితిసుతరోషిణి___
దుర్మదశోషిణి సింధుసుతే___

జయ జయ హే మహిషాసుర
మర్ధిని___ రమ్యకపర్ధిని శైలసుతే___

అయి జగదంబ మదంబ కదంబ
వనప్రియవాసిని హాసరతే

శిఖరిశిరోమణి
తుంగహిమాలయ___ శృంగ
నిజాలయ మధ్యగతే___

మధుమధురే మధుకైటభగంజిని___
కైటభభంజిని రాసరతే___

జయ జయ హే మహిషాసుర

మర్దిని... రమ్యకపర్దిని
శైలసుతే...

యిశతఖండ విఖండితరుండ...
వితుండిత శుండ గజాధిపతే...

రిపుగజగండ విదారణ చండ...
పరాక్రమ శుండ మృగాధిపతే...

నిజభుజదండ నిపాతిత ఖండ...
విపాతితముండ భటాధిపతే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని
శైలసుతే...

అయి రణదుర్మద శత్రువధోదిత
దుర్ధర నిర్జర శక్తిభృతే...

చతుర విచారధురీణ మహాశివ...
దూతకృత ప్రమథాధిపతే...

దురిత దురీహ దురాశయ దుర్మతి
దానవదూత కృతాంతమతే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని
శైలసుతే...

అయి శరణాగత వైరివధూవర...
వీరవరా భయ దాయకరే

త్రిభువన మస్తక శూల విరోధి
శిరోధి కృతామల శూలకరే...

దుమి దుమి తామర దుందుభి
నాద... మహో ముఖరీకృత
తిగ్మకరే...

జయ జయ హే మహిషాసుర

మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

అయినిజ హుంకృతిమాత్ర
నిరాకృత... ధూమ్రవిలోచన
ధూమ్రశతే...

సమర విశోషిత శోణితబీజ...
సముద్భవశోణిత బీజలతే...

శివ శివ శుంభ నిశుంభ మహాహవ
తర్పిత భూత పిశాచరతే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

ధనురనుసంగ రణక్షణసంగ...
పరిస్ఫుర దంగ నటత్కటకే...

కనక పిశంగ పృషత్క నిషంగర
సద్భట శృంగ హతావటుకే...

కృతచతురంగ బలక్షితిరంగ
ఘటద్బహురంగ రటద్బటుకే....

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

జయ జయ జప్య జయే జయ...
శబ్దపరస్తుతి తత్పర విశ్వనుతే...

భణ భణ భింజిమి
భింకృతనూపుర...
సింజితమోహిత భూతపతే...

నటిత నటార్ధ నటీనట నాయక...
నాటిత నాట్య సుగానరతే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

అయి సుమనః సుమనః
సుమనః సుమనః సుమనోహర
కాంతియుతే...

శ్రిత రజనీరజ నీరజ నీరజ నీరజ
నీకర వక్త్రవృతే...

సునయనవిభ్రమరభ్రమరభ్రమరభ్
రమరభ్రమరాధిపతే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

సహిత మహాహవ మల్లమ...
తల్లిక మల్లిత రల్లక మల్లరతే...

విరచిత వల్లిక పల్లిక మల్లిక భిల్లిక
భిల్లిక వర్గ వృతే...

సితకృత పుల్లసముల్ల... సితారుణ
తల్లజ పల్లవ సల్లలితే

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

అవిరల గండగలన్మద మేదుర...
మత్తమతంగజ రాజపతే

త్రిభువన భూషణ భూతకళానిధి...
రూపపయోనిధి రాజసుతే...

అయి సుదతీజన లాలస మానస
మోహన మన్మథ రాజసుతే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

కమలదలామల కోమలకాంతి...
కలాకలితామల భాలలతే...

సకల విలాస కళానిలయక్రమ...
కేళిచలత్కల హంసకులే...

అలికుల సంకుల కువలయ
మండల మౌలిమిలద్భకులాలి
కులే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

కరమురళీరవ వీజిత కూజిత...
లజ్జిత కోకిల మంజుమతే...

మిళిత పులింద మనోహర...
గుంజిత రంజితశైల నికుంజగతే...

నిజగుణభూత మహాశబరీగణ...
సద్గుణసంభృత కేళితలే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

కటితటపీత దుకూల విచిత్ర...
మయూఖ తిరస్కృత చంద్రరుచే...

ప్రణత సురాసుర మౌళిమణిస్ఫుర
దంశులసన్నఖ చంద్రరుచే...

జితకనకాచల మౌళిపదోర్జిత...
నిర్భరకుంజర కుంభకుచే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

విజిత సహస్రకరైక సహస్రకరైక
సహస్రకరైకనుతే...

కృత సురతారక సంగరతారక
సంగరతారక సూనునుతే...

సురథసమాధి సమానసమాధి
సమాధిసమాధి సుజాతరతే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని
శైలసుతే...

పదకమలం కరుణానిలయే
వరివస్యతి యోనుదినం సశివే...

అయి కమలే కమలానిలయే...
కమలానిలయః స కథం న
భవేత్...

తవ పదమేవ పరంపద మిత్యను
శీలయతో మమ కిం న శివే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని
శైలసుతే...

కనకలసత్కల సింధుజలైరను
సించినుతే గుణ రంగభువం...

భజతి స కిం న శచీకుచకుంభ
తటీ పరిరంభ సుఖానుభవమ్...

తవ చరణం శరణం కరవాణి
నతామరవాణి నివాసి శివం...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని
శైలసుతే...

తవ విమలేందుకులం
వదనేందుమలం సకలం నను
కూలయతే...

కిము పురుహూత పురీందుముఖీ
సుముఖీ భిరసౌ విముఖీ క్రియతే...

మమ తు మతం శివనామధనే...
భవతీ కృపయా కిముత క్రియతే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

అయి మయి దీనదయాలుతయా
కృపయైవ త్వయా
భవితవ్యముమే...

అయి జగతో జననీ కృపయాసి...
యథాసి తథానుభితాసిరతే...

యదు చితమత్ర భవత్యురరి
కురుతాదురుతా పమపాకురుతే...

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే...

సురలలనా తతథేయి తథేయి
కృతాభినయోదర నృత్యరతే

కృత కుకుథః కుకుథో
గడదాదికతాల కుతూహల గానరతే

ధుధుకుట ధుక్కుట ధింధిమిత ధ్వని
ధీర మృదంగ నినాదరతే

జయ జయ హే మహిషాసుర
మర్దిని... రమ్యకపర్దిని శైలసుతే

సీరియల్

# విధి విన్యాసం

## సీరియల్



రాయప్రోలు సుజాతా ప్రసాద్

మరో మూడు, నాలుగేళ్ళ పాటు మేమిద్దరం నెల్లిమర్ల మండలంలోనే చేసాం. సెమినార్స్, మీటింగ్స్ అన్నింటిలోను గ్రూప్ వేయడం జరిగితే మేము ఎప్పుడూ ఒకే గ్రూప్ లో ఉండేవాళ్ళం. ప్రాజెక్ట్ వర్క్ కలిపే చేసేవాళ్ళం.

బొమ్మలు నేను వేస్తే మేటర్ ఇద్దరం కలిపి తయారు చేస్తే, ఎంతో అందమైన దస్తూరితో తను రాసేది. ప్రెజెంటేషన్ కి ఎప్పుడూ ముందుండేది. మాది మేటర్ తయారయాక నేను బొమ్మలు వేసేలోపల తను మిగతా గ్రూప్స్ కి వెళ్ళి అడిగిన వాళ్ళకి సహాయం చేసేది. ఏమాత్రం మారని తన స్వభావానికి సంతోషించేదాన్ని. మండల స్థాయి లో టీచర్స్ డే కి పోటీల్లో పాల్గొనేవాళ్ళం. స్టూడెంట్స్ కి పోటీలు జరిగితే తన స్కూల్ తరుపున తను, మా స్కూల్ వైపు నుండి నేను పిల్లలని తీసికెళ్ళేవాళ్ళం.

ఈ లోగా రజనికి రెండో పాప పుట్టింది. పాపకి శ్రీనిధి అని పేరు పెట్టారు. వాళ్ళు వాళ్ళ పేరెంట్స్ ఉన్న వైపు ఇల్లు తీసుకుని కలక్టరేట్ వైపు వెళ్ళిపోయారు. పాపని రజని వాళ్ళ అమ్మగారు చూసేవారు. విజయనగరం లో ఏ కల్చరల్ పోటీలు జరిగినా నాకు తెలిసినా తనకి నేను చెప్పేదాన్ని. చంటిపాప తో అన్నింటికీ రాలేక పోయినా, చాలా వరకూ వచ్చేది. మేము వేరే వేరే మండలాలకి వెళ్ళిపోయినా, ఒకరి ఇంటికి ఒకరం రాలేక పోయినా ఫోన్లు, ఈ పోటీలు మమ్మల్ని ఎప్పుడూ పట్టి ఉంచేవి. యమ్.ఆర్. లేడిస్ క్లబ్ కి తనని నేనే పరిచయం చేసాను. క్లబ్ సెక్రటరీ లోపాముద్రగారు దాన్ని నడిపే తీరు అద్భుతంగా ఉండేది. అందరినీ ప్రోత్సహిస్తూ సంవత్సరాంత పోటీలు పెద్ద పండుగ లాగ చేసేవారు. రజని క్లబ్ కి వచ్చాక కవితలలో తనని ఓడించే వారే లేకపోయారు. ఎప్పుడూ కవితలలో ఫస్ట్ తానే వచ్చేది. నాకు చాలా గర్వంగా ఉండేది. విచిత్రం ఏంటంటే మధు మాత్రం పార్టిస్పేట్ చేస్తున్నపుడు గానీ, స్టేజ్ మీద ప్రైజ్ తీసుకుంటున్నపుడు గానీ రాగా నేను చూడలేదు. తనే ఇద్దరి పిల్లలని తీసుకుని తన స్కూటీ మీద వచ్చేది. మధు కూడా వస్తే బావుండును అని నేను ఒకటి రెండు సార్లు అన్నాను. "తనకి ఇంట్రస్ట్ ఉండదు మేడమ్ ఈ విషయం వదిలేయండి" అనేది. ఇన్నేళ్ళ కి నేనింత ఆప్తురాలను అని తెలిసినా, అతడేమాత్రం చనువుగా గానీ ఆత్మీయంగా గానీ లేదు. అది అతని స్వభావం! అని సరిపెట్టుకునేదాన్ని.

ఒకసారి నాకు కల్చరల్ లో ఆల్ రౌండ్ ఛాంపియన్ షిప్ వచ్చింది. మా ఫేమ్లీ తో ఈక్వల్ గా రజని సంతోషం పొంగులు వారింది. ఆరోజు స్టేజ్ మీద నుంచి వక్తృత్వం లో ప్రైజ్ వచ్చిన టాపిక్ స్త్రీ సాధికారత గురించి మాట్లాడి, ఛాంపియన్ షిప్ ట్రాఫీ తీసుకుని కిందకు వస్తుంటే రఘు, పిల్లలు స్టేజ్ దగ్గరకు వచ్చారు. ఆయన ట్రాఫీ అందుకుంటే, శివ నేను మెట్లు దిగుతుంటే చెయ్యి అందించి జాగ్రత్తగా దించాడు. కిందకి దిగగానే నన్ను దగ్గరగా తీసుకుని “మా అమ్మ “ అన్నాడు గర్వంగా. వాడిని చిన్నపుడు నేను గారం చేసినట్టు

చేసాడు. అమ్మా! సూపర్ అంది అంజు చేతులు ఊపేస్తూ! ఆయనకళ్ళతోనే ప్రశంసల జల్లు

సీరియల్

# విధి విన్యాసం

**జరిగిన కథ** విజయ రజని గురించి శుభవార్త విని ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతుంది. రజనితో తన పరిచయం జ్ఞాపకం వస్తుంది. ....... పెళ్ళయి ఇద్దరు పిల్లలున్న విజయకి పుట్టింటికి పండుగకి వచ్చినపుడు టెంత్ చదువుతున్న రజనితో పరిచయం అవుతుంది. ఇద్దరూ ఒకరి వ్యక్తిత్వం పట్ల మరొకరు ఆకర్షింపబడతారు. అంత తెలివైన రజని ఆ వయసులోనే ప్రేమలో పడడం విజయకు నచ్చదు. భర్త రఘు మాటలతో కాస్త తేరుకుంటుంది. ఆ తరువాత రజని తన ప్రేమ విషయం విపులంగా చెప్పి తను ఎట్టి పరిస్థితుల్లోనూ చదువు మాననని చెప్తుంది. తరువాత కొన్ని కారణాల వల్ల వారి మధ్య కనెక్షన్ పోతుంది. కొన్ని సంవత్సరాలు గడిచిపోతాయి. భర్త రఘు వ్యాపారంలో మోసగింపబడడంతో విజయ సునాబెడ వదిలి ఆంధ్రలో టీచర్ గా ఉద్యోగానికి వస్తుంది. ఒక సబ్జెక్టు కాంప్లెక్స్ లో మళ్ళీ రజని కలుస్తుంది. రజని కూడా అదే మండలంలో చేస్తుంటుంది. ఇద్దరూ ఎంతో ఉద్వేగానికి లోనవుతారు. రజని భర్త తోను, కూతురు ధన్య తోను విజయ వాళ్ళింటికి వస్తుంది. అక్కడ విజయ పిల్లలు శివ, అంజని చాలా సంవత్సరాల తరువాత కలిసి థ్రిల్ అవుతుంది. **ఇక చదవండి**

కురిపించారు.

అందరి మన్ననలు అందుకుంటూ నా ప్లేస్ కి వచ్చి కూచున్నాను. రజని వచ్చి నాపక్కన కూచుంది. "ఎంత మంచి మేటర్ కలెక్ట్ చేసారు మేడమ్ ! చాలా బావుంది." అంది.

"నీకెప్పుడైనా నేను రాసింది కానీ, మాట్లాడింది కానీ సామాన్యంగా అనిపించిందా చెప్పు." అడిగాను నవ్వుతూ!

"మీరు మరీను... నాకయితే... అని ఊరుకుంది. తనేదో చెప్పడానికి సంకోచిస్తోందని అర్థం అయింది.

ఏంటి విషయం చెప్పు, దేనికి వెనుకాడుతున్నావు? ఏదన్నా చెప్పగల స్వేచ్ఛ నీకు నా దగ్గరుంది కదా! "అన్నాను.

"మేడమ్! మీకు నా సంగతి తెలుసు కదా! ఆడపిల్లలంటే చాలా ఇష్టం. ధన్య, నిధి వాళ్ళ అమాయకపు చేతలు, నా పట్లవాళ్ళ ప్రేమను చూపే విధానం అన్నింటికీ నేను పరవశం అవుతాను. కానీ మిమ్మల్ని శివని చూస్తుంటే నాకూ శివ లాంటి కొడుకు ఉంటే బావుండును అనిపిస్తోంది. చాలా మంది తల్లీ కొడుకులను చూసాను. ఇంట్లో అమ్మని అన్నయ్య ని చూస్తాను. కానీ ఎప్పుడూ ఇలా అనిపించలేదు. మీ ఇద్దరూ డిఫరెంట్ గా అనిపిస్తారు. తను మీ పట్ల తీసుకునే కేర్, మిమ్మల్ని గారంగా అపురూపంగా చూసే తీరు నాలో ఈ కోరికను కలిగించాయి. ఈ జన్మకి అది అసాధ్యం అని తెలుసు. అయినా...." అని ఆగిపోయింది. నాకేం చెప్పాలో తెలియలేదు. తన చేతులను నా చేతుల్లోకి తీసుకున్నాను. తన కళ్ళల్లో ఆ కోరిక మిలమిల, లాలస రెండూ కనిపిస్తున్నాయి. మూడోబిడ్డను చూసే కాలం కాదు. అయినా మూడో సంతానాన్ని పెంచాలన్న కోరికతో కనాలి కానీ అబ్బాయే పుట్టాలన్న వాంఛతో మూడో ఛాన్స్ తీసుకోలేరు కదా! నా మనసంతా తన పట్ల ఆర్ద్రమయింది. "భగవన్నిర్ణయాలు మనకు తెలుస్తాయా రజనీ! నీలో ఈకోరిక ఎందుకు పుట్టించాడో, దీని పరిణామం ఏమిటో మనం వేచి చూడడమే తప్ప ఏం చేయలేం కదా! "అన్నాను.

"ఇక వేచి చూడడానికి ఏముంది? తమాషా కోరిక పుట్టిందని, విచిత్రమైన ఊహ వచ్చిందని నవ్వుకోవడం తప్ప! తేలికగా అంది. తరువాత తన కవితా పఠనం తను ప్రైజ్ తీసుకోవడం. అయ్యాక పరస్పరం అభినందనలు చెప్పుకుంటూ ఇళ్ళకి దారి తీసాం.

తరువాత సంవత్సరం మా నాన్నగారు పోయారు. పగలంతా ఇంట్లో ఎవరూ ఉండలేని పరిస్థితి.. రెండోది ఈ వాతావరణం! అస్తమాను నాన్నగారిని తలుచుకొని ఏడుస్తోందని అన్నయ్య వచ్చి అమ్మను హైదరాబాద్ తనదగ్గరకు

సీరియల్

# విధి విన్యాసం

తీసికెళ్ళాడు. పాత ఇల్లు జాగా పెద్దది ఉండడంతో డెవలప్మెంట్ కి అడిగారు. అన్నయ్య దాన్ని గ్రూప్ హౌస్ కనస్ట్రక్షన్ కి ఇచ్చాడు. మేము పద్మావతీ నగర్ కి షిఫ్ట్ అయాం. .ఈ మార్పులు అయేసరికి పిల్లల ఇంజనీరింగ్ పూర్తి అయి ఇద్దరూ జాబ్స్ లో సెటిల్ అయ్యారు. అంజుకి ఇన్ఫోసిస్ లోను, శివకి టి.సి.యస్ లోను వచ్చాయి. తరువాత మామయ్యగారు కూడా కాలం చేసారు.. మనుమల ఉద్యోగాల ఆనందం మాత్రం అనుభవించారు. అత్తయ్యగారు యలమంచిలి వదిలి రాడానికి ఇష్టపడకపోవడంతో మా మరిది, తోడికోడలు అత్తయ్యగారి దగ్గరికి వెళ్ళి ఉన్నారు. మా మరిది నక్కపల్లిలో టీచర్! తరువాత అంజుకి మంచి సంబంధం వస్తే చేసేసాం. అతనూ హైదరాబాద్ లోనే సాఫ్టువేరు ఇంజనీర్. అంజు బాగానే సెటిల్ అయింది. ఒకదాని తరువాత ఒకటి జరిగిన సంఘటనలలో జీవితం చాలా బిజీగా అయిపోయింది. రజని అన్ని సందర్భాల్లో వచ్చి కలిసి వెళ్ళింది. కానీ నేనే ఎక్కువ అటెన్షన్ పెట్టలేకపోయాను. తను కూడా గంట్యాడ మండలం వెళ్ళిపోవడంతో పూర్వంలా కలియలేకపోయాం. నేను ఒక్కర్తినీ అయిపోయానని రఘు సిమ్హీగూడ నుంచి విజయనగరం వచ్చేసారు. మేము అద్దెకి ఉన్న పద్మావతి నగర్ వైపు తన స్టోర్ ఓపెన్ చేసారు.

కొన్నాళ్ళ తరువాత మధుకి బైక్ యాక్సిడెంట్ అయిందని, వైజాగ్ లో అమెరికన్ హాస్పిటల్ లో జాయిన్ చేసారని, రజని ప్రస్తుతం మెడికల్ లీవ్ లో ఉందన్న సంగతి నాకు ఇంకో టీచర్ ద్వారా తెలిసింది. రజని నాకు ఫోన్ చేసి చెప్పలేదు. రఘు, నేను మధుని చూడడానికి వైజాగ్ వెళ్ళాం. మమ్మల్ని చూసి రజని "మీరేమిటి? ఇక్కడ? ఎలా ? అంటూ తెల్లబోయింది. "ఆత్మీయత ఉన్న చోట విషయాలు దాచేద్దామన్నా దాగవు తెలుసా?" అన్నాను మేం తెచ్చిన యాపిల్స్ టేబుల్ మీద పెడుతూ! "రండి సార్! మీరు ఇంత శ్రమ తీసుకున్నారు మాకోసం"అంటూ కుర్చీ వేసింది. నేను, రజని తన కోసం ఉన్న సోఫా మీద కూచున్నాం. "మీ మేడమ్ తోచనిచ్చిందనుకున్నావా? ఈ రోజు మంగళవారం కాకపోయినా షాపు కట్టేసి రావలసి వచ్చేది. అంత యాతన పడింది కబురు తెలిసినప్పటినుంచి." అన్నారాయన నన్ను ఆటపట్టిస్తూ! రజని మొహంలో ఎప్పుడూ నన్ను చూస్తే వచ్చే ఆనందం కానరాలేదు.. మధుకి నిద్రకి మందు ఇచ్చారుట. చాలా మత్తుగా పడుకున్నాడు.. రఘు చాలా పొలయిట్ గా జరిగిన యాక్సిడెంట్ గురించి రజనీని అడిగి కిందకెళ్ళి టీ తాగి వస్తానని చెప్పి వెళ్ళిపోయారు.

"ఇప్పుడు చెప్పు! నాకు ఫోన్ ఎందుకు చేయలేదు? ఇంత ఆపదని ఎలా తట్టుకున్నావు? ఎంత డబ్బయింది? ఎలా మీట్ అయ్యావు? చెప్పు" అన్నాను. తన కళ్ళంట మొదటిసారి నీళ్ళు చూసాను. ఏముంది మేడమ్ మామూలే బిజినెస్ నడవటం లేదు . మంచికి చెడ్డకీ అన్నింటికీ నా మీద ఆధారపడి బతకడం! ఒకటే ఫ్రస్టేషన్! ఫుల్ గా తాగి బైక్ నడిపి యాక్సిడెంట్ చేసాడు. ఇంక నాకు టెన్షన్, ఖర్చు! డబ్బంటారా? కొంత అన్నయ్య సర్దాడు. కొంత బాంక్ లో పర్సనల్ లోన్ పెట్టాను. నెమ్మదిగా తీరుస్తాను. కొంతలో కొంత నయం ఏంటంటే కబురు చెప్పగానే అన్నయ్య అమ్మ, డాడీలని తీసికొచ్చాడు. వాళ్ళొచ్చేవరకు పిల్లలు కూడా హాస్పిటల్ లోనే ఉన్నారు" అంటూ చెప్పుకొచ్చింది. "నేను కొంత అమౌంట్ తెచ్చాను. తీసుకో " అన్నాను. "వద్దు మేడమ్! డబ్బు వద్దు మీ మోరల్ సపోర్టు చాలు నాకు. అంత అవసరమైతే అడుగుతాను. భగవంతుడు ఆరోజు చూపించకుండా ఉంటేనే నాకయితే బావుంటుంది" గొంతు కాస్త బొంగురు పోతుండగా జీరతో అంది. "అలాగే ! సరే! నువ్వేమీ బాధ పడకు. మీ అత్తవారెవరూ రాలేదా?" ప్రసంగం మార్చడానికి

కొత్త సీరియల్

# విధి విన్యాసం

అన్నట్లు అడిగాను.

ఎందుకు రాలేదు? వచ్చారు. వాళ్ళ అబ్బాయికి కోడలి బాధ్యతారాహిత్యం వలన ఎంత కష్టం వచ్చిందో విశ్లేషించి, కొడుకు తెలివిలో ఉన్నపుడు ఏడిచి వాళ్ళ పని అయిపోయిందన్నట్లు వెళ్ళిపోయారు. మీరయితే ఆపద నాదన్నారు. వాళ్ళకయితే వాళ్ళ కొడుకుదే కష్టం అంతా! " అంది కన్నీళ్ళతో నవ్వుతూ! డి. ఎడిక్షన్ సెంటర్స్ ఉంటాయి రజనీ! అక్కడ జాయిన్ చేసి చూడు. ఫలితం ఉండచ్చు. ఆ అలవాటు అతను మానితే నీకు చాలా బావుంటుంది. సర్ ని డీటెయిల్స్కనుక్కోమని చెప్పనా? అన్నాను, సర్ కి ఆ శ్రమవద్దు. అలాటిది ఒకటుందన్నారుగా. తప్పకుండా ప్రయత్నిస్తాను మా కజిన్ ఉన్నాడు. అతని సహాయం. తీసుకుంటాను." అంది. ఇంక కాసేపటిలో భారమైన హృదయంతో రఘుతో వెనక్కి వచ్చేసాను.

మా మరిది గారమ్మాయి రేణుకి యమ్.వి.జి.ఆర్. లో ఇంజనీరింగ్ మెకానికల్ లో సీట్ వచ్చింది. మా మరిది, తోటికోడలు రేణుని మాఇంట్లో ఉంచుతామని అడిగారు. యమ్. వి. జి.ఆర్. కి హాస్టల్ లేదు. వాళ్ళకి కూడా ఇంకో దారి లేదు. మాకూ పిల్లలిద్దరూ దూరంగా ఉన్నారు. ఇంట్లో పిల్ల నడయాడుతుంటే బావుంటుందనిపించి సరే అన్నాము. రేణుకి నా దగ్గర చనువే! బాగానే ఉంటుంది. మా మరిది వాళ్ళు పిల్లని తీసుకొచ్చి జాయిన్ చేసి, కావల్సిన పుస్తకాలు. బట్టలు కొని ఇచ్చి, అన్ని జాగ్రత్తలు చెప్పి బయలుదేరారు. నీకేం ఫర్వాలేదు లేదు రాజూ! నాకు అంజు ఒకటి రేణు ఒకటి కాదు. నాకు సాధ్యమయినంత వరకు ఏ ఇబ్బందీ లేకుండానే చూస్తాను". అన్నాను.

"అదే వదినా! అన్నయ్య మీరు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా నిలదొక్కుకుని, పిల్లలని మంచి దారిలో పెట్టారు. మీ పెంపకం మీద పూర్తి నమ్మకం ఉంది. దీనికి కూడా సరియైన దారి చూపిస్తే"....... అన్నాడు.

".అబ్బ! ఫర్వాలేదు లేరా! అన్ని సార్లు అంతలా చెప్పక్కర్లేదు." అన్నారాయన. మాతోటికోడలు రేణుని దగ్గరకు తీసుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకుని వెళ్ళింది.

"అమ్మది మరీ ఛాదస్తం! యుద్ధభూమిలో వదిలి వెళ్తున్నట్లు ఆ బెంగ ఏమిటో" అంది రేణు తేలికగా! నేను ఉలిక్కి పడ్డాను. తప్పు రేణూ! అమ్మ ప్రేమని అలా చులకనగా మాట్లాడకు."అనునయంగా చెప్పాను.

రేణు వచ్చాక సందడి, పని రెండూ పెరిగాయి. ఎక్కువగా ఆహారపు అలవాట్లు చాలా తేడా ఉండడంతో వీలయినప్పుడల్లా తనకి వేరే చేసేదాన్ని. లేనపుడు నేను పైన తింటాననేది. నాకు నచ్చేది కాదు. నచ్చచెప్పేసరికి మళ్ళీ వచ్చి తినేది. సెలవురోజు ఆడపిల్లలు ఇంట్లో పరికిణీ, ఓణీ వేసుకు తిరిగితే ఇష్టం. రేణూని అడిగితే తనేం తెచ్చుకోలేదంది. అంజువి వేసుకోమని అడిగితే ఇష్టం లేదని ముందు చెప్పినా తరువాత ఏమనుకుందో వేసుకుంది.

ఓరోజు రజనితో ఫోన్ లో వీడియోకాల్ లో మాట్లాడుతున్నాను. హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయినట్లు వచ్చినట్లు తను ఫోన్ చేసింది. తరువాత రేణు హడావుడి లో పడి నేనూ తనతో మాట్లాడలేదు. హాస్పిటల్ లో కలిసినపుడు తనకి నేను ఇల్లు మారిన విషయం చెప్పలేదు. "అదేంటి మేడమ్! ఇల్లు మార్చేసారా? అంది ఆశ్చర్యంగా. అవును రజనీ! ధర్మపురిలో ఫస్ట్ లైన్ లోనే ఉంటున్నాం. ". అని సంగతంతా చెప్పాను. తన మొహం ఎందుకో చాలా అప్రసన్నంగా మారిపోయింది.

ఈ లోగా రేణు దూరంగా వీడియోలో కనిపించింది. "అంజు వచ్చిందా మేడమ్ ఎలా ఉంది"? అని అడిగింది.

నేను రేణుని పిలిచి చూపించి విషయం చెప్పాను. భోజనాల

సీరియల్

# విధి విన్యాసం

దగ్గర రేణు గురించి అడిగితే,

చిన్నప్పుడే పెళ్ళి జరిగినా, బాగా చదువుకుని జాబ్ హోల్డర్ అయిందని గర్వంగా చెప్పాను. ఫస్ట్ సెమిస్టర్ లో రేణుకి మార్కులు బాగా రాలేదు. ఈ సిస్టమ్ అలవాటు లేక అలా అయిందని, రెండో సెమిస్టర్ లో బాగా తెచ్చుకుంటానని రేణు చెప్పింది.

ఆరోజు ఆదివారం! వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్ళాను. రేణు రాలేనంది. నేను కోవెల దగ్గర ఆటో దిగి వెళ్ళ బోతుండగా, స్కూటీ ఎకబోతున్న ధన్య,, రజని కనిపించారు. అప్పటికే ధన్య నన్ను చూసి, వాళ్ళ అమ్మకి చెప్పింది. నేనూ పిలుస్తూ దగ్గరికి వెళ్తుండగానే రజనీ స్కూటీ స్టార్ట్ చేసుకుని ధన్యను తీసుకుని వెళ్లి పోయింది. నేను షాక్ అయ్యాను. అసలు నన్ను చూసి అలా వెళ్ళిపోవడమేంటి? నాకు తెలియకుండా నావల్ల ఏమన్నా పొరపాటు జరిగిందా? మనసు కకావికలు అయిపోయింది. ఇంత వరస్ట్ మూడ్ లో కోవెల లోపలికి దర్శనానికి వెళ్ళడం అర్థరహితంగా అనిపించి వెనక్కి వచ్చేసాను.

రేణుని గేట్ తీయడానికి పిలవలేదు. నా దగ్గర ఇంటి తాళాలన్నీ ఉండడంతో నేనే తీసుకుని వెళ్ళాను. ఇంటి తలుపు తీయబోయేంతలో రేణు గొంతు వినిపిస్తోంది. ఫోన్ లో ఎవరితోనో మాట్లాడుతోంది." ఏం ఫర్వాలేదు. మాదొడ్డ ఆలయానికి వెళ్ళింది. క్యూలో దర్శనానికి వెళ్ళి వచ్చే వరకూ మనకి టైమే! హాయిగ మాట్లాడుకోవచ్చు.." అంటోంది. నేను తలుపు తీయడం మాని రేణు మాటలు వినడం ఆరంభించాను. "ఆ....అలాగే! మా పెద్దవాళ్ళని మస్కా కొట్టడం ఎంతసేపని? వాళ్ళు పెట్టింది వద్దనకుండా తిని, చెప్పినట్టు డ్రెస్ వేసుకుని కాస్త వినయంగా ప్రేమగా ఉంటే చాలు. బుట్టలో పడిపోతారు. నేను చేస్తున్నది అదే! అసలెవరికీ మన గురించి అనుమానమే లేదు. రాదు. నేనలా మేనేజ్ చేస్తానుగా! పాకెట్ మనీ గా వాళ్ళ దగ్గరనుంచి లాగిన సొమ్ముతోనే ఫ్రెండ్స్ తో సినిమాలు. షికార్లు, రోడ్ సైడ్ జంక్ ఫుడ్, అన్నీ ఎంజాయ్ చేస్తాను. చాలకపోతే నాన్న నా అకౌంట్ లో ప్రతీ నెలా వేసే అమౌంట్ ఉండనే ఉంటుంది. " నేను మ్రాన్పడి పోయి వింటున్నాను.

అవతల నుంచి ఏం విందో తెలియదు . కానీ సంతోషంగా కేరింతలు కొట్టింది. "అలాగే శశాంక్! ఐ లవ్ యూ !ఐలవ్ యూ! అలాగే వెళ్లాం. నీ దగ్గర నాకేం మొహమాటం ఏమీ లేదులే! వస్తాను." అంటోంది.

వినవలసినది అంతా విన్నాను. ఇక చప్పుడు చేస్తూ తలుపు తీసాను. తను ఠక్కున ఫోన్ పెట్టేసింది. "అదేంటి దొడ్డమ్మా! మీ దగ్గర స్పేర్ తాళాలున్నాయా?. నేనున్నాను. నన్ను పిలుస్తావనుకున్నాను.. అయినా అంత తొందరగా ఎలా వచ్చేసావు? రష్ లేదా? అంది. " అవును. ఏదో ఆలోచిస్తూ స్కూల్ బాగ్ తీసికెళ్ళిపోయాను. అందులో స్పేర్ తాళాలుంటాయి కదా! అందుకే నిన్ను పిలవలేదు. వెళ్ళాను కానీ, ఏంటో సడెన్ గా కడుపులో నొప్పి వచ్చింది. నిలబడ లేక వచ్చేసాను. దాంతో చాలా క్యూ కూడ ఉంది. నేను కాసేపు పడుకుంటాను. నువ్వు ఈ రోజు హాల్ లో కూచుని చదువుకో అమ్మా! ఎవరు వచ్చినా, నేను పిలిచినా అటెండ్ అవ్వచ్చు. ఏం తల్లీ సరేనా?" అన్నాను. అసలు తన మాటలేవీ నేను విననట్లే పూర్వం లాగానే మాట్లాడాను. అలాగే దొడ్డమ్మా! నువ్వు వెళ్లి రెస్ట్ తీసుకో! నేను ఎవరు వచ్చినా చూస్తానులే !" అంది.. "నా హాండ్ బాగ్, ఫోన్ కూడా హాల్ లోనే వదిలేసాను. ఎవరు ఫోన్ చేసినా నువ్వే తీసి నేను పడుకున్నానని చెప్పు" అని మా బెడ్ రూమ్ లోకి వచ్చి తలుపు చేరవేసి మంచం మీద వాలాను.

(ఇంకా ఉంది )

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# హృదయాభిగ్రహము



వాడపల్లి పూర్ణ కామేశ్వరి.

సీనియర్ అడ్వకేట్ పద్మనాభం గారు వాదించ వలసిన కీలకమైన కేసుని అనివార్య కారణాల వల్ల జూనియర్ లాయరు అనన్య వాదించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నలభై ఐదైళ్ళు పైబడిన మధ్య వయస్కురాలు అనన్య. నెరిసిన కురులతో  మొదటి కేసును ఆరంభించింది. కోర్టులో మొదటి కేసు వాదించడం ఒక అనుభూతైతే, అది అత్యంత కీలకమైనది అవ్వడం మరో విశేషం. బెదురూ-బెరుకూ మనసును అలజడికి గురిచేయగా, తనను తాను నిరూపించుకునేందుకు వచ్చిన సదవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని గెలుపొందాలన్న దృఢ సంకల్పంతో వాదనను ప్రారంభించింది. వెను తిరగకుండా సాగి పోయింది. తుది జడ్జిమెంటు రోజు అది.

ప్రభుత్వానికీ, ప్రజలకీ కూడా ఆ కేసు కీలకమైనందు వలన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. శరత్ కూడా అక్కడుండడం విశేషం. తీర్పు చెప్పిన జడ్జిగారు నిష్క్రమించిన పిమ్మట, కోర్టు హాలంతా కరతాళధ్వనులతో మారుమ్రోగి పోయింది. విలేఖరుల కెమెరాలు ఫ్లాషుల వెలుగులతో మెరుపులు చిందించాయి. మొట్ట-మొదటి సారి క్రిమినల్ కేసును వాదించి గెలిచిన అనన్య ఆనందానికి అవధులు లేవు. జీవితంలో సాధించిన యీ తొలి విజయానికి సంతోషంతో ఉబ్బి తబ్బిబ్బైయ్యింది. బార్ కౌన్సిల్ అఫ్ ఆంధ్ర-ప్రదేశ్ చైర్మన్ స్వయంగా అభినందించారు. కీర్తిని అంటిపెట్టుకునే బాధ్యతా వుంటుంది అంటూ సున్నితంగా సూచిస్తూ, మీ ద్వారా మరెన్నో విజయాలు మన బార్-కౌన్సిల్ వశమవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు, సెక్రటరీ. సమాజంలో తనకంటూ ఒక స్థానాన్ని, తద్వారా గౌరవాన్ని సంపాదించుకున్న అనన్య, ఈ వచ్చిన కీర్తి-ప్రతిష్ఠలతోపాటే బరువు-బాధ్యతలూ పెరుగుతాయన్న విషయాన్ని గ్రిహిస్తూ, రానున్న మరింత పెద్ద బాధ్యతలను చేపట్టేందుకు సంసిద్ధురాలవుతోంది.

★★

పెళ్లికోసమే డిగ్రీ అన్నట్టూ B.A. చదువుతున్న ఆ రోజుల్లో అంతా పెళ్ళి-పెళ్ళి అంటూ చెవుల్లో గూడుకట్టుకుని మరీ పోరు పెట్టేవారు. వానాకాలం చదువులా సాగిందే కానీ, దానికో గమ్యం కానీ, జీవితానికో లక్ష్యం కానీ లేకపోయింది. చదువుతుండగానే పెళ్లి సంబంధాలు చూడసాగారు. నల్లకోటు మీద మక్కువ ఉన్నా, ఆ ఇష్టాన్ని కెరీర్ గా చేసుకోవాలన్న ఆలోచన కానీ, లక్ష్యంగా సాధించాలన్న పట్టుదల కానీ లేకపోయాయి. దూర-దృష్టి లేక, ఆటకాయి వేషాలతో అల్లరి మనసు పెళ్ళి మాటలకు విలువనిచ్చిందే కానీ చదువు పై శ్రద్ద పెట్టలేదు. ఇంట్లోనూ సరి, ఎప్పటికప్పుడు పెళ్ళి మాటలే వినబడే సరికి చదువు మీద ధ్యాస తగ్గి, పెళ్ళి మీదకి దృష్టి మళ్ళింది.

చూసిన మొదటి సంబంధం కుదరి పోవడమేంటి మంచి ముహూర్తాన అంగరంగ వైభవంగా పెళ్ళి జరిగిపోయింది. భర్త లాలన, ముద్దూ-ముచ్చట్లతో జీవితం ఆనందమయమైంది. పిల్లలు పుట్టడమూ, అమ్మ అనే కమ్మతనంతో వాళ్ళని పెంచడంలో మునిగిపోయి పదిహేను సంవత్సరాలు ఇట్టే గడిచిపోయాయి.

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# హృదయాభిగ్రహము

అంతా రెప్పపాటున జరిగిపోయినట్టనిపిస్తుంది. పిల్లలు కాలేజీ చదువులతో బిజీ అయిపోయారు. అనన్యకు తీరిక సమయం ఎక్కువవ్వగా ఉండడంతో, వడ్డించిన విస్తరిగా జీవితం గడిచిపోతున్నా ఏదో వెలితిగా అనిపించ సాగింది.

★★

"అమ్మా, కాలేజీకి టైం అవుతోంది. తొందరగా టిఫిన్ డబ్బా ఇవ్వు. ఇక్కడ నా బుక్స్ ముట్టు కోవద్దని ఎన్నిసార్లు చెప్పినా అవి ఎందుకు సర్దుతావమ్మా? నేను ఎసైన్మెంటు రాసుకుంటూ టాపిక్ వారీగా పేజీలు తెరిచి పెట్టుకున్నాను. అవన్నీ మూసేసావు!!" విసుగూ, ఏడుపూ కలబోసి అంది చైత్ర.

తల్లిగా బిడ్డ మీద కోపం రాక పోయినా, చైత్ర మాటలకు మనసు కాస్త చివుక్కుమనింది.

"ఏమోయ్. ఇక్కడ నా ఫైల్ ఉండాలి ఏదీ? నా బ్రీఫు–కేసులో నా ఛార్జర్లు మర్చిపోకుండా పెట్టు. మీటింగు తరువాత లంచు వుంది, డబ్బా పెట్టకు. నిన్న చెప్పిన ఆ పేపర్లు కాస్త సర్ది వుంచు" వరుసగా ఆర్డర్లు జారీ చేసాడు శరత్.

ఏ వంకలూ పెట్టకుండా, ఆర్డర్లు వెయ్యకుండా, అమ్మా ఇది ఇవ్వు అది ఇవ్వు అని హడావిడి పెట్టకుండా నిదానంగా తెవిలేది చరణ్ మాత్రమే. వాడు అమ్మ కొడుకు మరి. వాడొక్కడే నన్ను ఆట్టే ఇబ్బంది పెట్టడు అనుకుంది అనన్య.

కాలేజీలకు ఆఫీసుకు వాళ్ళు ముగ్గురు వెళ్ళాక ఇల్లు తుఫాను వచ్చి వెలిసినట్టు ఉంటుంది. ఉదయం 4.30 నుంచీ మొదలెట్టిన కసరత్తు అప్పటి వరకూ సరిపోతుంది. ఉరుకులూ పరుగులూ అయ్యాక అప్పుడే 9.30 కు తన కోసం తను కూర్చునే అవకాశం దొరుకుతుంది. హమ్మయ్య అని కూర్చుంది.

"ఆహా, హ్మమ్...!!! ఇలా హాయిగా సోఫాలో కూర్చుని ఎలాంటి ఆటంకాలూ లేకుండా నురగలు కక్కుతున్న వేడి – వేడి కాఫీని ఒక్కొక్క గుటకా ఆస్వాదిస్తూ తాగడంలో వున్న మజానే వేరు. సాక్షాత్తు స్వర్గలో వున్నట్టుంటుంది." ఆ ఘడియను ఆసాంతం ఆనందిస్తూ అనుకుంది అనన్య.

ప్రతీ రోజూ భర్తని పిల్లలనీ పంపించి, సావకాశంగా కాఫీ తాగుతూ, తనకంటూ కొంత సమయాన్ని కేటాయించుకుని పేపర్ తిరగేస్తూ గడిపే ఆ సమయం తనకెంతో ఇష్టం. అలా పేపరు చదువుతున్న అనన్యని ఆనాటి ఒక వార్త ఎంతగానో ఆకట్టుకుంది. 'కేరళ లో కార్తాయినీ అమ్మాళ్ అనే 96 ఏళ్ళ మహిళ పరీక్షలలో 98 మార్కులతో మొదటి స్థానం సంపాదించుకుంది.' అక్షరలక్ష్యం పేరిట రాష్ట్ర అక్షరాస్య పరీక్షలో పాల్గొనడమే కాకుండా ప్రధమ స్థానాన్ని సంపాదించిన ఆమె ఫోటోని అలా తదేకంగా చూస్తూ వుండిపోయింది అనన్య. కార్తాయినీ అమ్మాళ్ ముఖంలో ఆత్మ గౌరవం ప్రస్ఫుటంగా కనబడుతోంది. విద్యలేని వాడు వింత పశువు అన్నట్టు, అక్షరాస్యత విలువ ఆ వయసులో ఆమెకు విదితమవ్వడం ఆశ్చర్యంగానే అనిపించింది. మనుమలను మునిమనుమలనూ ఎత్తిన కార్తాయినీ అమ్మకు అసలు ఆ వయసులో చదవాలని ఎందుకు అనిపించిందో. ఆ అభిగ్రహము అంత గొప్పగా వుంటుందా? అక్షరాస్యురాలిని అనిపించుకోవాలన్న ఆమె బలమైన కోరిక అనన్య మనసును కదిలించేసింది.

అనన్య ఆలోచనల్లో అకస్మాత్తుగా ఒక మెరుపు మెరిసినట్టయ్యింది. జీవితంలో అప్పుడప్పుడూ వెలితిగా అనిపించే ఆ కనిపించని శూన్యం ఇదేనన్నమాట. నేనూ అన్న అస్తిత్వం, నాకంటూ ఒక అభిరుచి, నాదేననిపించుకునే ఒక వృత్తో ప్రవృత్తో ప్రతీ వ్యక్తికీ అవసరము. మహిళలకు అది మరీ అవసరం. సంసార సాగరాన్ని ఈదుతూ, కొంతకాలానికి ఆ పనులన్నీ సంపూర్ణమవ్వగా, జీవితం ఒక్కసారిగా వెలితిగా

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

# హృదయాభిగ్రహము

అనిపిస్తుంది. నిస్సారంగా మారుతుంది. తనకంటూ వున్న అభిరుచి ఏమిటా అని ఆలోచించింది అనన్య. చదువుకు స్వస్తి చెప్పి, ఎక్కడో మూలన దాగున్న ఆ నల్లకోటు ఆశను అశ్రద్ధ చెయడమే. ఆ నల్లకోటు మీద తనకున్న మక్కువను, పెళ్లి కబుర్ల మసగలో మరచిపోయిన సంగతి గురుతు తెచ్చుకుంది..

నా శూన్యాన్ని భర్తీ చేయడానికి కార్తాయనీ అమ్మాళ్ కథ ఈనాటి వార్తగా నాకు స్ఫూర్తినివ్వడానికి వచ్చింది. ఒక భార్యగా, తల్లిగా జీవితంలో సఫలీకృతమైయ్యాను. నేను అనే అస్తిత్వం, నాది అనిపించుకునే స్థానం. అనేక సంవత్సరాలుగా పలుమార్లు అగుపించిన వెలితి ఇదే కాబోలు. మది లోతుల్లో మిగిలి పోయిన మూగ కోరికకై పాటు పడాల్సిన సమయమొచ్చింది.

అందంగా కాటన్ జరీచీర కట్టి, సింపుల్ గా అలంకరించుకుని, హుందాగా ఆఫీసుకు వెళుతున్న పక్కింటి అన్వితను చూస్తుంటే చాలా సంతోషం కలిగింది అనన్యకు. సమ వయస్కురాలైన అన్విత ఉద్యోగానికి వెళుతూ, ఇల్లు చక్కబెట్టుకుంటూ, క్షణం తీరిక లేకుండా ఎప్పుడూ హుషారుగా హుందాగా వుంటుంది. ఆమెలో కనబడుతున్న ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసాలు మెచ్చతగ్గవి. ఆదే, స్వావలంబనకున్న బలము అనిపించింది. చదువుకు వున్న ఆత్మ-విశ్వాసం, స్వశక్తికి వున్న బలమూ అవేసుమా, అనుకుంది.

గతాన్ని గుర్తుచేసుకుని గతంగతః అనుకుంది. నా అభిరుచిని నేనిప్పుడు చిగురింప చేసుకుంటాను. మంచి పనికి, లక్ష్యసాధనకు ఎప్పుడూ సమయం మించిపోవడం అంటూ వుండదనుకుంది. నాకు అత్యంత ప్రీతికరమైన లా చదవాలి. శరత్ కు భార్యగా, చైత్ర, చరణ్ లకు తల్లిగా ఆనందంగానే వున్నా, అది మాత్రమే నా గుర్తింపు కాకూడదు. నాకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలి. అది నాకు అమితమైన ఆత్మ-గౌరవాన్నిస్తుంది. నాలో హృదయపులోతుల్లో దాగుండి బాధిస్తున్న వెలితిని తొలగిస్తుంది. తక్షణ కర్తవ్యము ఒక మంచి లాయరుగా పేరు తెచ్చుకోవడమేనని గట్టిగా తీర్మానించుకుంది అనన్య.

★★

వర్షాకాలపు చిరుజల్లు కురుస్తుండగా, సాయంకాలపు చలి గాలులు గిలిగింతలు పెడుతుండగా, శెనగపిండిని ఒళ్ళంతా పులుముకున్న మిరపకాయలు, మరుగుతున్న నూనెలో ఈతలుకొట్టి, ఎర్రని కెంపుల సిగ్గులతో, గలగల నవ్వులతో రా-రమ్మని ఆహ్వానిస్తున్నాయి. అనన్య అందిస్తుండగా ఆస్వాదించడానికి ప్లేటుని అందుకుంటూ, "మిరపకాయ-బజ్జీలు తినాలంటే అనూ చేతివే అయ్యి వుండాలోయ్" ఉఫ్ఫ్యా-ఉఫ్ఫ్యా అని ఊదుకుంటూ కొరికాడు శరత్. లొట్టలేసుకుంటూ లాగించేస్తున్న శరత్, అనన్య ప్రస్తావనకు ఒక్కసారిగా పకపకా నవ్వేసాడు. "చిన్నప్పుడు అనుకున్నది చదవలేదని, పిల్లలు ఎదిగాక ఇప్పుడు ఎందుకు అనూ? లా డిగ్రీ అందుకుని కోర్టుల కెక్కాలా? కేసులు గెలవాలా? అవి ఇప్పుడు అయ్యే పనులేనా? ఇప్పుడు నలభైల్లో నీకెందుకోయ్ ఈ చదువు భారమూ, శ్రమా? హాయిగా లైఫ్ ఎంజాయ్ చెయ్యక!" అన్నాడు శరత్. అది కాదండీ ఎందుకో తెలియదు కానీ ఇప్పుడు నాకిష్టమైనది చెయ్యాలన్న కోరిక బలంగా వుంది. ప్లీజ్, అంటూ బతిమాలింది. శ్రమ తప్ప ఇందువల్ల కలిగే ప్రయోజనం కనబడట్లేదు. సరే నీ ఇష్టం, విముఖతతోనే సరేనన్నాడు శరత్.

ఆ రోజునుంచి మొదలైన తన తపస్సు నిర్విఘ్నంగా సాగిపోయింది. ఫలితం "హృదయాభిగ్రహము". ప్రతీ వ్యక్తికీ తన వ్యక్తిత్వాన్ని నిలుపుకోవడానికి ఎంతో అవసరమైనది. రెండేళ్ళు తిరిగి పట్టా అందుకున్నప్పుడు ధారాపాతమైన ఆనంద భాష్పాల నిర్వచనమదేనని అనుభవ

సాధరణ ప్రచురణకు ఎన్నికైన కథ

పూర్వకంగా అర్థమైయ్యింది అనన్యకు.

★★

కోర్టు హాలులో ఎందరో ప్రముఖుల మన్ననలందుకున్నా, "చదువుకుంటానని ఆనాడు ప్రస్తావించి నపుడు వెంటనే సరేనన్న భర్త వల్లనే ఈనాడు ఇంతటి కీర్తిని పొందాను" దూరం నుంచే కనుసైగతోనే ప్రేమగా అభినందించిన శరత్ ను చూస్తూ పులకించి పోయింది.

ఉహకి అందని వయసులో చదువుని ఆరంభించి తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకోవడానికి వయ్యోపరిమితి ఉండదని స్ఫూర్తిని ఇచ్చిన కార్తాయినీ అమ్మాళ్ను మనసులోనే స్మరించుకుని నమస్కరించుకుంది. ఈ ఘన-విజయానికి ప్రేరణ కలిగించిన ఆమె కథ మరెందరికో స్ఫూర్తినివ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంది. నల్లకోటు-తెల్ల కాలర్ ధరించి రిపోర్టర్ల ఫోటోలకు చిరునవ్వులు చిందిస్తున్న అనన్య ముఖంలో ఆత్మగౌరవం ప్రస్ఫుటంగా కనిపించింది.

అదే కాబోలు ఆరోజు వెలితిగా అను అనుకున్న 'హృదయాభిగ్రహము' కొంటెగా చూస్తూ అనుకున్నాడు శరత్.★★★★

# మరణానంతర జీవితం ఉంటుందా?

మరణం అనేది మానవ జీవితంలో అత్యంత లోతైన, అంతుచిక్కని అంశం అని వేరే చెప్పనవసరం లేదు. మనలో చాలా మంది మరణం తర్వాత ఏమి జరుగుతుందో అని ఆలోచిస్తూ ఉంటారు, కానీ ఈ మనస్సును కదిలించే ప్రశ్నకు సమాధానాలు లేవు. ఏదేమైనా, 5,000 కి పైగా నియర్-డెత్ అనుభవాలను (ఎన్డీఈ) అధ్యయనం చేసినట్లు చెప్పుకునే యూఎస్ లోని ఒక రేడియేషన్ ఆంకాలజిస్ట్ మరణం తర్వాత జీవితం ఉంటుందా? చనిపోయాక ఏం జరుగుతుంది? అనే ఇలాంటి కొన్ని ప్రశ్నలకు సంబంధించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు.

మరణానికి దగ్గరగా ఉన్న అనుభవాన్ని "కోమాలో ఉన్న లేదా వైద్యపరంగా మరణించిన, హృదయ స్పందన లేకుండా, వారు చూసే, విన్న, భావోద్వేగాలను అనుభూతి చెందే, ఇతర జీవులతో సంభాషించే స్పష్టమైన అనుభవాన్ని కలిగి ఉన్న వ్యక్తి" అని లాంగ్ నిర్వచించారు. లాంగ్ ప్రజల మరణానికి దగ్గరగా ఉన్న అనుభవాల కథలను సేకరించడం ప్రారంభించినప్పుడు, దాదాపు 45 శాతం మంది శరీరానికి వెలుపల అనుభవాన్ని నివేదించారు. మరణానికి దగ్గరగా ఉన్న అనుభవంలో, ప్రజల స్పృహ వారి భౌతిక శరీరం నుండి వేరుపడుతుందనీ, సాధారణంగా శరీరం పైన తిరుగుతుందని, వ్యక్తి వారి చుట్టూ ఏమి జరుగుతుందో చూడగలడనీ, వినగలడని, వారిని పునరుద్ధరించడానికి ఉన్మాద ప్రయత్నాలు ఉన్నాయని ఆయన అన్నారు. ఒక వ్యక్తి అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ.. 'ఓ మహిళ గుర్రపు స్వారీ చేస్తూ స్పృహ కోల్పోయింది. ఆమె శరీరం దారిలోనే ఉండిపోయింది, ఆమె స్పృహ ఆమె గుర్రంతో ప్రయాణించింది, అతను తిరిగి గోదాముకు పరుగెత్తాడు. తరువాత, ఆమె తన శరీరం అక్కడ లేనప్పటికీ దానిని చూసింది కాబట్టి దొడ్డిలో ఏమి జరిగిందో ఆమె సరిగ్గా వివరించగలిగింది. ఆమెతో మాట్లాడని ఇతరులు ఆమె వివరాలను ధృవీకరించారు.

ప్రకాశవంతమైన వెలుతురు, ఆత్మీయులు పలకరించడం, సొరంగం క్లిషేగా అనిపించడం వంటి అనుభవాలను లాంగ్ చెప్పాడు. అవి సాంస్కృతిక లక్షణాలను కలిగి ఉన్నాయని అతను నమ్మాడు. కానీ పిల్లలు అవే అనుభవాలను కలిగి ఉన్నారని, ఆ వయస్సులో మరణించిన తర్వాత పరిస్థితుల గురించి వారు వినే అవకాశం లేదని అతను భావించాడు. అయితే, మెదడు పరిశోధనను చదివిన తరువాత, మరణానికి దగ్గరగా ఉన్న అనుభవాలకు సంభావ్య వివరణలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత తాను సాధ్యమైన శారీరక వివరణకు రాలేకపోయానని ఆయన చెప్పారు.

వస్తావ కథ

# ఆకాశయానం

ఈదరశ్రీనివాస రెడ్డి

"నాయినా, అయ్యోరు సాయంత్రం పెద్ద బడికి రమ్మన్నారు” గుడిశలోకి అడుగుపెడుతూ, గుడిశ బయట కుక్కి మంచ మీద పడుకుని వున్న తండ్రి వంక చూస్తూ అన్నాడు కాశి.

మంచ మీద నుండి అతికష్టం మీద లేచి కూర్చుని. "యాడ ఉందిరా మన ఊళ్ళో పెద్ద బడి “ అర్థం కాక అడిగాడు

"మనూళ్ళో యాడుంది? విజీ నగరం లో వుంది.. " గుడిశలో నుండి అరుపు లాంటి గొంతుతో సమాధానం చెప్పింది ఓబయ్య భార్య యాదమ్మ

“అవునమ్మా ..”అంటూ లోపలి కొచ్చి, పుస్తకాల సంచి ఓ మూల గిరాటేసి, తల్లి ఒడిలోకి చేరుకున్నాడు కాశి

"ఇంతకీ ఎందుకంటా..." లోపలికొస్తూ అడిగాడు ఓబయ్య

'చందమామను పెద్ద టి వి తెర మీద చూపిస్తారట “ఉత్సంగా చెప్పాడు ఏడేళ్ళ కాశీ

" చందమామను చూడ టానికి పదిమైళ్ళ నడిచిపోవాలా ? చీకటి పడితే, గుడిశ పైకి వస్తాడు, అప్పుడు ఇక్కడ నుంచి కాలు కదప కుండా చూడొచ్చు. ' చెప్పుకొచ్చాడు ఓబయ్య,

"అవును కదా? నీకు రోజు బువ్వ పెడుతూ చూపిస్తున్నా కదా?" అమాయకంగా చందమామను చూడటం కొత్తేమి , కాదన్నట్టు



అడిగింది యాదమ్మ ఒడిలో వున్న కొడుకు వంక చూస్తూ

ఆ మాటలకు కాస్త నిరుత్సాహానికి గుర్రైన కాశీ, “అదికాదు చంద్రుడి మీద రాకెట్టు దిగుతుందట, దాన్ని పెద్ద బళ్ళో టి వి తెర మీద చుపిస్తారట బాగుంటుంది రమ్మని చెప్పారు అయ్యోరు " తల్లితండ్రులకు ఏమి తెలియదు అన్నట్లు చెప్పుకొచ్చాడు.

"అ బాగానే వుంటది, అయ్యోరికే ఎన్నైనా చెబుతాడు. ఆయన వచ్చేదే వారానికోసారీ , ఆయన్నే తీసుకు పొమ్మను పిల్లలందరినీ ?" వెటకారంగా అన్నాడు ఓబయ్య

“ఎట్టాసీసుకెళతాడయ్యా అంత మంది పిల్లల్ని, మన ఊరికి ఓ రోడ్డా పాడా , ఓ బస్సు కాని ?ఓ అటో కూడా తిరగదాయే. ఆయనే నానా తిప్పలు పడి పది మైళ్ళు సైకిల్ తొక్కుకుంటూ వస్తున్నాడు. " అయ్యోరు తప్పేమి లేదన్నట్టు వెనకేసుకొచ్చింది యాదమ్మ

"ఇక్కడ నుంచి మనకు చందమామ కనపడితే, .దాని మీద దిగే రాకెట్టు కూడా కనపడాలిగా “అని మనసులోనే అనుకుంటూ. “ఇంతకీ ఆ రాకెట్టు చందమామ పైన ఏం చేసిద్దంటా?" తన అమమానాన్ని బయటపెట్టాడు ఓబయ్య

“ అక్కడ మనలాంటి మదుసులున్నారో లేదో కనిపెట్ట టానికి అంట “ తల్లి ఒడిలో

## వస్తావ కథ

నుంచి లేచి తండ్రి దగ్గర కోస్తూ ఉత్సాహంగా చెప్పాడు కాశీ, ఎట్లాగైనా తండ్రిని ఒప్పించాలని

"ఈడ మనబోటి మడుసులకే దిక్కు లేదు.– ఇక ఆకడి మడుసుల్ని ఈళ్ళుస్తారా?"'కాస్తంత ఆవేదనతో కూడుకుని వున్నాయి ఆ మాటలు

" ఇప్పుడు మనకేం ఎవైయ్యందంట" అమాయకంగా అడిగింది యాదమ్మ

"తక్కువేందే తక్కువ అప్పుడే



మర్చిపొయావా?నువ్వు ప్రసవానికి వచ్చినప్పుడు ఎన్ని తిప్పలు పడ్డామో? ఆ దేవుడు మన పక్కన ఉన్నాడు కాబట్టి సరిపోయింది లేక పోతే మీ ఇద్దరూ నాకు దక్కే వాళ్ళా "అంటూ కాశీ ని దగ్గరకు లాక్కుని వాటేసుకుని కళ్ళ నీళ్ళు పెట్టుకున్నాడు.

తండ్రి ఎందుకు కన్నీళ్లు పెట్టుకుంటున్నాడో అర్థం కాలేదు కాశీకి, కాని యాదమ్మకు మాత్రం ఒకసారి గతం గుర్తుకు వచ్చింది.

★★★

సుంకుపల్లి, విజీ నగరం నుండి పదిమైళ్ళ దూరంలో, పచ్చని కొండల మధ్య వున్న ఓ చిన్న గూడెం. యాభై గడప లున్న

అఊరికి సరైన రోడ్డు కాని, కరెంటు సదుపాయం కాని లేదు. పేరుకి ఓ ఎలిమెంటరీ పాఠశాల వుందక్కడ. కాని ఊరికి సరైన రోడ్డు లేక పోవటంలో కొండల్లో గుట్టల్లో ఎక్కుతూ దిగుతూ ప్రయాస పడుతూ రావాలి, విజీ నగరం నుండి మాస్టార్లు. అందుకనే

అక్కడ పని చెయ్యటానికి ఎవ్వరూ ఇష్ట పడరు. ఒకరిద్దరు ఇష్ట పడ్డ వారానికోసారి వచ్చి పోతుంటారు వానాకాలం చదువుల్లా.

నడక వలవాటు పడిన ఆ అమాయకులకు పది మైళ్ళు పెద్ద లెక్క కాదు. ఏ చిన్న జబ్బు చేసినా విజీనగరం పోవాల్సిందే. డోలీలు కట్టుకునో ,భుజాన ఎక్కించుకునే సాగిపోతుంటారు. ఇట్లాంటి పల్లెలు మన దేశంలో వేల సంఖ్యలో వున్నాయి.

"బిడ్డ అడ్డం తిరిగింది, త్వరగా పెద్దాసుపత్రికి, తీసుకెళ్ళండి, లేకపోతే రెండు ప్రాణాలకు ప్రమాదమే" ఇక తన వల్ల కాదన్నట్లు తొందరపెట్టింది అ ఊరి మంత్రసాని.

గడిశ నుండి బయట కొస్తూ ఏం చెయ్యాలో పాలుపోక స్థాణువులా నిలబడి పోయాడు ఓబయ్య.

'ఏందిరా అట్ట నిలబడి పోయావు..

"స్నేహితుడు ఉలుకు, పలుకూ లేకుండా నిలబడిపోవటంతో

చెయ్యి పట్టుకుని విదిలించాడు యల్లమంద."మన ఊళ్ళో ఒక్క ఆటో ఉండదు ,బళ్ళు కూడా పోవు. ఇప్పుడు ,ఈ యమ్మిని పట్నం ఎట్టా తీసుకెళ్ళాలి' కన్నీళ్ళు పెట్టుకుంటూ అన్నాడు ఓబయ్య

"ఆటోలు ,బళ్ళూ లేక పోతే ఏందిరా ,మన కాళ్ళు లేవా? మే మంతా లేము? నేనిప్పుడే మనోళ్ళని పిలుచుకొస్తాను. ఈ లోపు ఆ యమ్మి బట్టలు సర్దు " అంటూ యల్లమంద ఊళ్ళోకి పరిగెత్తాడు.

అనుకున్నదే తడువుగా, యల్లమంద వెంట ఇదారుగురు నడి వయస్సులో వున్నవాళ్ళు పరిగెత్తుకుంటూ వచ్చారు.

అమాయకత్వం నిండిన పల్లెటూళ్ళ లో ఎవరికి ఏ కష్టం వచ్చినా అందరూ పరిగెత్తుకుంటూ వస్తారు. స్వార్థంతో నిండిన పట్నాల్లో మాత్రం మొఖం చాటేస్తారు మనకెందుకులే అని. ఇంకా పల్లెలు కుళ్ళు కుతంత్రాలు, కుల మత విద్వేషాలతో కలుషితం కాలేదు కాబట్టి, పచ్చగా వున్నాయి, అందుకనే నిస్వార్థంగా ఒకరికొకరు సాయం చేసుకుంటూ వుంటారు.

ఓ నులక మంచం మీద యదమ్మను పడుకో బెట్టి, భుజానికెత్తుకున్నారు వాళ్ళలో ఓ నలుగురు.. ఓబయ్య, యల్లమంద మిగిలిన సరంజామా అంత భుజానికేసుకుని వాళ్ళను అనుసరించారు.

అప్పుడే సన్నగా వాన మొదలయ్యింది. ఓబయ్య గుండెల్లో రాయి పడింది. అసలే రాళ్ళు రప్పలతో నిండిపోయిన మట్టి రోడ్డు. రోడ్డు మొత్తం గుంటలే. పైగా ఇప్పుడు వాన కూడా. రోడ్డు మొత్తం బురదతో నిండిపోయి, గుంటలు కూడా కనపడవు.

ఓబయ్య మొఖంలో కంగారు గమనించిన యల్లమంద, "వేగి నడవండి , వాన పెద్ద దయ్యే లోపు కనీసం అడ్డరోడ్డు దాకా అన్న చేరుకుంటే ఆడ నుంచి ఏదో ఒకటి దొరకక పోదు" అంటూ తొందరపెట్టాడు.

సమస్య అర్థమైన వాళ్ళలా నడక వేగం పెంచారు. దారి కొత్తది కాదు కాబట్టి ,ఎక్కడెక్కడ ఎత్తు పల్లాలు ఉన్నాయో తెలిసి నోళ్ళు కావడంతో మరో గంట గడవక ముందే అడ్డరోడ్డు చేరుకోవాలనే నిశ్చయం ముందు కాలం కూడా తలవంచక తప్పలేదు.

ఒకటి రెండు చోట్లు తప్పటడుగులు పడ్డా, చాక చక్యంగా మంచాన్ని ఒడిసి పట్టుకుని యాదమ్మ ఇబ్బంది పడకుండా చూశారు. నొప్పులు పెరుగుతూ వుండటంతో యాదమ్మ మూలుగులు. అరుపులు కింద మారుతున్నాయి.

వాన ఉధృతి , వాళ్ళ నడక వేగం, యదమ్మ అరు[పులు ఒక దానితో ఒకటి పోటీ పడుతున్నాయి. అడ్డరోడ్డు చేరేసరిక యాదమ్మ అరుపు లే గెలిచినట్టు మంచం మీద మెలికలు తిరిగిపోతుంది బాధను తట్టుకోలేక

" ఇప్పుడు ఏమిటి చెయ్యటం, భగవంతుడా ?" అనుకుంటూ ఆకాశం వంక చూసాడు ఓబయ్య

దేవుడు వరమిచ్చి నట్ట, ఎక్కడి నుంచో" కుయ్ కుయ్" అంటు వచ్చి వాళ్ళ ముందు అగింది ఓ అంబులెన్సు .

నిమిషాల్లో అందులో వున్న పారామెడికల్ సిబ్బంది యాదమ్మను స్త్రేచర్ మీదకు ఎక్కించి, అంబులెన్సులోకి తీసుకెళ్ళి తలుపు మూశారు.

పది నిమిషాల తరువాత కెవ్వుమంటూ చిన్న ఏడుపు వినపడింది. అప్పటి దాకా వాళ్ళ మొఖాల్లో తారట్లాడిన నరాలు తెగె ఉత్కంఠత మాయమై ఒక్కసారిగా ఆనందం వెల్లి విరిసింది,ఒక్క ఓబయ్య మొఖంలో తప్ప .

అంబులెన్స్ తలుపులు తెరిచి, 'తల్లీ బిడ్డ బాగున్నారు" అని అరిచాడు అందులో ఒకతను,అప్పటికి గాని ఓబయ్య మొఖంలో దిగులు మాయమవ్వ లేదు.

"సమయానికి తీసుకొచ్చారు

**వస్తావ కథ**

కాబట్టి సరిపోయింది, లేకపోతే ఇద్దరూ దక్కేవాళ్ళు కాదు' అంటూ ఓబయ్యను చెయ్యి పట్టుకుని అంబులెన్సులోకి ఎక్కించాడు అతను.

★★★★

." ఏడేళ్ళయ్యింది, ఆ రోడ్డు ఇప్పటికీ బాగుపడలేదు. ఈ ఏడేళ్ళలో ఎన్ని రాకెట్లు ఏసుంటారు ఆకాశంలోకి ' మొగుడి మాటలతో గతంలో నుండి బయట పడినిడ్ యాదమ్మ. తండ్రి మాటలతో ఆలోచనలో పడ్డాడు కాశీ.అప్పటికి కాని తండ్రి ఎందుకు వెటకారంగా మాట్లాడుతున్నాడో అర్థం కాలేదు .

"అయ్యిందేదో అయ్యింది పిల్లాడు ముచ్చటపడుతున్నాడుగా బేగి తీసుకెళ్ళు" మొగుణ్ణి బతిమిలాడింది.

ఇక తప్పదు అనుకుంటూ , కాశీని భుజాల మీదకెత్తుకు బయల్దేరాడు ఓబయ్య..

"అయ్యా చందమామను చక్కగా మాసిరా " r కొడుకును బుగ్గ మీద ముద్దు పెట్టుకుంది యాదమ్మ .

ఇప్పుడు కాశీ బుర్రలో చాందమామ చెరిగిపోయి పట్నం పోయే రోడ్డు ఎలా వుంటుందో చూడాలనే ఆలోచనలే ఎక్కువయ్యాయి.

రోడ్డు పొడుగూతా , కాశీ తండ్రి భుజాల మీద నుండి రోడ్డు చుస్తునే ఉన్నాడు . ఒక్క చోట కుడా బల్లపరుపుగా లేదు . అన్నీ గుంటలూ, రాళ్ళూ రప్పలు. అవేవి లెక్క చెయ్యకుండా ఓబయ్య గబా నడుస్తున్నాడు .

తండ్రి పడే బాధ ఆ చిన్నారి మనసు అర్థం చేసుకుంది. ఇంకెప్పుడు పట్నం పోవాలని అడగ కూడదని నిర్ణయించుకున్నాడు కాశీ .

" నాన్న ఈ రోడ్డు ఎవరు బాగు చేస్తారు " భయం భయంగా అడిగాడు కాశి

"ఉండాడు లే గురప్ప అని ,"ఏం ఎల్ ఏ" మన ఉరోడే . మన ఓట్లన్నీ వేయించుకుని ఇప్పుడు ఉరి మొఖమే చూడట్లా ఎధవ నా ..."నోట్లో ఉన్న ఉమ్మిని ఉస్తూ పెద్దగ అరితాడు కోపంతో .

★★★★★★

పెద్ద బడి చేరేటప్పటికే "చంద్రయాన్ "టి వి తెర మీద అందరూ గుడ్లప్పగించి చూస్తున్నారు . కాశీ కూడా మెల్లగా పిల్లిలా ఓ మూలకు వెళ్లి కూర్చున్నాడు .

ఓబయ్య కూడా బయట కిటికిలో నుంచి ఆశ్చర్యంగా చూడసాగాడు .అక్కడున్న పిల్లలకి సగం అర్థం అయ్యి ,అర్థం కాకా పోయినా మాస్టార్లు చప్పట్లు కొట్ట మన్నప్పుడల్లా కొడుతున్నారు .

ప్రోగ్రాం అయిన తరువాతా పిల్లలు ఇప్పుడు చెప్పండి మీరు పెద్ద అయిన తరువాత ఏమౌతారు ? అంటూ ప్రశ్నించాడు అక్కడి ఓ మాస్టారు

అందరూ ," సైంటిస్ట్ సైంటిస్ట్ " అంటూ అరిచారు ఒక్క కాశీ తప్ప .

కాశి ని గమనించిన మాస్టారు ,"ఎందుకని మౌనంగా ఉన్నావు , నువ్వే మవుతావు " అడిగారు

"ఏం ఎల్ ఏ నవుతాను" అన్నాడు కాశి

ఆ సమాధానానికి మాష్టారు ఆశ్చర్య పోతూ , "ఎందుకని " అడిగాడు మాష్టారు

"మా ఉరికి రోడ్డు లేదు, ఏం ఎల్ ఏ అయితే రోడ్డు వేయించొచ్చు, అందుకని " జవాబు చెప్పాడు కాశీ

సమస్య అర్థమయిన మాష్టారు మరో ప్రశ్న అడగలేదు

కాశి సమాధానానికి కిటికి లోనుండి చూస్తున్న ఓబయ్య కళ్ళలో మెరుపులు మెరిసాయి.

★★సమాప్తం ★★★

ఆధ్యాత్మికం



# ధర్మ సందేహాలు

సహస్ర వ్యాస కవి

"ఇద్యా అధ్యయన దానాని..
తపహ, సత్యం, ధృతిహి, క్షమ ..
అలోభ ఇతి మార్గోయం
ధర్మస్య అష్టవిధః స్మతహా.."

సనాతన ధర్మ అంటే ఏమిటి ?

సనాతన ధర్మం అనేది రెండు పదాల కలయిక. ఇవి సంస్కృతం నుంచి ఉద్భవించాయి. సనాతనం అంటే " నిత్యమైనది".. " ఏనాటికీ మారనిది" అని అర్థాలు ఉన్నాయి. ధర్మం అంటే.. జీవన విధానం అన్న అర్థం ఉంది. సనాతన ధర్మం అంటే.. ఎప్పటికీ మారని, నిత్యమైన జీవన విధానం. సనాతన ధర్మం వేదాలు ఎంత ప్రాచీనమైనవో.. అంత ప్రాచీనమైనది.. దేశకాల సరిహద్దులు లేని ధర్మం సనాతన ధర్మం.

సనాతన ధర్మంలో మొత్తం ఎనిమిది భాగాలు ఉంటాయి. సనాతన ధర్మాన్ని ఆచరించే వారు. ఈ ఎనిమిది భాగాలను అనుసరించాల్సి ఉంటుంది.

ఇధ్య : ఇధ్య అంటే పూజించటం.. గౌరవంగా ఉండటం అన్న అర్థం ఉంది. ఇధ్యలో భాగంగా ప్రతీ ఒక్కరిని గౌరవించడం, దేవుడ్ని పూజించటం, ప్రకృతిని ఆరాధించటం చేయాలి. అహంకారం లేకుండా.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి. సాటి మనుషుల్ని గౌరవించాలి.

అధ్యయన : అంటే ప్రతీరోజూ అధ్యయనం చేయాలి, పరిశీలించుకోవాలి. మనల్ని మనం అధ్యయనం చేసుకోవాలి. ఎంత వరకు మార్పు చెందామో చూసుకోవాలి. అలాగే ప్రకృతిని కూడా అధ్యయనం చేస్తూ.. దాన్నుంచి నేర్చుకోవాలి.

దానం : నేను అని కాకుండా మనం అని ఆలోచించాలి. ఇతరులకు సహాయపడాలి. దానం చేస్తూ ఉండాలి. లేని వాళ్లకు విద్యాదానం, అన్నదానం చేస్తూ ఉండాలి. నీకు ఎంత అవరసరమో అంతే నీ దగ్గర ఉంచుకుని మిగిలినది దానం చేయాలి. మనిషిగా సహానుభూతిని కలిగి ఉండాలి.

పహ : ఈ శరీరంతో ఎవర్నీ బాధపెట్టవద్దు, ఈ శరీరంతో ఎలాంటి చెడ్డ పనులు చేయవద్దు, నీ మాటలతో ఎవర్నీ ఇబ్బంది పెట్టవద్దు, నీ మనసుతో కూడా ఎవర్నీ ద్వేషించకూడదు. ఎవర్నీ శత్రువుగా భావించవద్దు. మనసును ఎప్పుడూ ప్రశాంతంగా ఉంచుకోవాలి. తపస్సు అంటే మనసును ప్రశాంతగా ఉంచుకోవటం. త్రికరణ శుద్ధిగా మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలి.

సత్య : ఎల్లప్పుడూ సత్యాన్నే పాటించాలి. నిజాలు మాట్లాడాలి. అబద్ధాలు చెప్పరాదు.

ధృతిహి : ధైర్యంగా ఉండటం. ఏదైనా ఆశయాన్ని పెట్టుకుంటే.. ఆ ఆశయం మీదే ఉండాలి. వేరే ఆలోచన పెట్టుకోరాదు. ధైర్యంగా ముందుకు వెళ్లాలి.

క్షమ : జాలి, దయ చూపిస్తుండాలి. సాటి మనుషులపై, జీవులపై జాలి, దయ కలిగి ఉండాలి .

సనాతన ధర్మ అంటే మీరు ఎదో ఒక విషయాన్ని నమ్మాలి, లేకపోతే మరణిస్తారు అని కాదు. అది అలాంటి సంస్కృతి కాదు. నేను ఏదన్న ఒక విషయం మీకు చెప్తే, దాని వల్ల మీలో మీరు ఊహించిన దానికంటే ఎక్కువ ప్రశ్నలు ఉదయించాలి. సనాతన ధర్మ ప్రక్రియ అంతా కూడా మీలో ప్రశ్నలను పెంచడం గురించే గానీ , సంసిద్ధముగా ఉన్న సమాధానాలను ఇవ్వడం గురించి కాదు. ప్రశ్నలు లేవనెత్తబడుతాయి, అలా లోతుగా ప్రశ్నించటం వలన మీరు సహజంగానే మీ మూలాన్ని కనుగొంటారు.

పిల్లల కథ

# విజయ తంత్రం కథలు -2

## గర్వభంగం



ఒక ఊరి లో ప్రతి సంవత్సరం దేవుడిని ఎద్దుల బండి మీద ఊరేగింపు తీసుకెళ్లే సాంప్రదాయం ఉండేది. ప్రతి సంవత్సరం ఊళ్ళో వారంతా పండగ చేసుకుని, పూజలు చేసి, ఊరేగింపు కోసం అన్ని వీధులు శుభ్రం చేసి, ముగ్గులతో, తోరణాలతో, పువ్వులతో, చాలా అందంగా అలంకరించేవారు.

ఊరేగింపుకు ఒక ఎద్దుల బండి కట్టేవారు. ఆ బండిని కడిగి, పసుపు రాసి, బొట్లు పెట్టి, పూలు కట్టి దాన్ని కూడా అందంగా అలంకరించేవారు.

మరి ఆ బండిని లాగే ఎద్దు సంగతి చెప్పాలా? ఊళ్ళో అన్నిటికన్నా ఆరోగ్య వంతంగా, బలంగా ఉన్న ఎద్దును ఎంచుకునేవారు. ఆ ఎద్దు చర్మం నిగనిగలాడేలా దానికి స్నానం చేయించి, బొట్లు పెట్టి, గంటలు కట్టి పట్టు వస్త్రాలు వేసేవారు. ఆహా! చాలా చూడ ముచ్చటగా తయారు చేసేవారు.

ప్రతి సంవత్సరంలా ఈ సంవత్సరం కూడా ఊరేగింపుకు ఊరు తయారయ్యింది. భీముడు అనే ఒక ఎద్దును ఎంచుకున్నారు. బాగా తయారు చేసి, బండి కట్టారు. గుడి ముందర నుంచోపెట్టి, దేవుడి విగ్రహాన్ని బండిలో పెట్టి, హారతి ఇచ్చి ఊరేగింపు మొదలెట్టారు.

ఆ రోజంతా భీముడు ఎక్కడికెళ్తే అక్కడ మనుషులు వంగి, నమస్కారాలు పెట్టారు. వెర్రి భీముడు అంతా తనకే నమస్కారం పెడుతున్నారు ,ఇదంతా తనకి చేస్తున్న సత్కారం అనుకుని భ్రమ పడ్డాడు. రోజంతా చాలా గర్వంగా, పొగరుగా, కొమ్ములు పైకి పెట్టి, ఛాతీ బయిటికి పెట్టి నడిచాడు. తనలో తానె మురిసిపోయి, పొంగిపోయాడనుకోండి!

ఇక సాయంత్రంతో మళ్ళీ ఊరేగింపు గుడికి చేరింది. ఎదురు సన్నాహంతో, బాజా బజంత్రీలతో, గ్రామ ప్రజలు తమ దేవుడి విగ్రహాన్ని బండిలోంచి దింపి లోపలి తీలుకుని వెళ్లారు.

విగ్రహం బండిలోంచి దిగంగానే ఇంకేముంది? అందరు భీముడిని మర్చిపోయారు. ఎవరి పనుల్లో వాళ్ళు పడిపోయారు. భీముడి పైన వేసిన పట్టు వస్త్రాలు తీసేసి మళ్ళీ భీముడిని ఎడ్ల పాక లో తీసుకుని వెళ్లి అక్కడ వదిలేశారు. ఎవ్వరు దండాలు పెట్టలేదు.


అప్పుడు భీముడికి అర్ధమయ్యింది. మనుషులు గౌరవం ఇచ్చేది మనకి కాదు, మనం చేసే పనులకని.

కాబట్టి పిల్లలు మనమ్మంచి పనులు చేస్తే మనకు సమాజం లో గౌరవం లభిస్తుంది .

--మణికంట









**దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి**

**తేడాలు కనిపెట్టండి**



**బొమ్మకు రంగులు వెయ్యండి**



తెలుగు పదబంధం

# సాహితీ పద సుమతి – 8

**నిర్వహణ: దినవహి సత్యవతి**



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | | | | 2 | | 3 | ■ |
| | ■ | ■ | ■ | | ■ | 4 | 5 |
| 6 | | 7 | | | | ■ | |
| | ■ | | ■ | ■ | ■ | 8 | |
| 9 | 10 | | | ■ | 11 | ■ | |
| 12 | | | ■ | 13 | | | |
| 14 | | | ■ | 15 | | ■ | |
| | ■ | ■ | 16 | ■ | 17 | 18 | ■ |
| 19 | | | | | ■ | 20 | |

* ఈ పేజీ ప్రింట్ తీసి జవాబులు వ్రాసి పంపండి.

* కరెక్టుగా వ్రాసి పంపిన వారిలో లాటరీ తీసి ఇద్దరికి రూ.116/–నగదు బహుమతి

* పంపవలసిన చివరి తేది :25 అక్టోబర్

**అడ్డం**

1.బోన్సాయ్ బ్రతుకు కథా రచయిత్రి (7)
4.ఉత్తర అమెరికా తెలుగు సంఘం (2)
6. భారవి రచించిన సంస్కృత పద్యకావ్యం (6)
8. చీలిక (2)
9. ఛిన్నాభిన్నం (4)
12. పుడమా? (3)
13. షాజహాన్ ముంతాజ్ ల పుత్రిక (4)
14. గుర్రం (3)
15. అణువు (2)
17. జన సమూహం (2)
20. రూపాయిలో పదహారవ భాగం తిరగబడింది (2)

**నిలువు**

1.తపతీ సంవరణోపాఖ్యాన రచయిత (9)
2.రాత్రీ! (3)
3.వ్యర్థము (2)
5.అడవి బాపిరాజు సాంఘిక నవల (6)
7. తాటి ఆకుల వ్రాత రేకులు (5)
10. పద్ధతి చెదిరింది (3)
11. యుద్ధము (4)
13. ముసలితనం (2)
16. పుచ్ఛము (2)
18. కావలి స్థలము (2)

చిత్ర
కవిత

# చిత్ర కవిత

ఈ క్రింద చిత్రానికి కవిత రాయండి , ఉత్తమ కవితకు రూ116 బహుమతి ఇవ్వబడును




## సాహితీ పద సుమతి -7 ఫలితాలు

నగదు బహుమతి విజేత

**మోదుగ బాలసుబ్రహ్మణ్యం**

సాధారణ బహుమతి విజేత

----

సమాధానాలు సుమతి పత్రిక లోని పేజిలో మాత్రమే రాసి పంపాలి


| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 ద్వి | 2 భా | ష్యం | | 3 సా | 4 మ | | 5 రా | టు |
| | ర | | 6 మ | ధు | ర | క | వి | |
| 7 గా | వి | 8 లు | హా | | | | 9 పా | ము |
| లి | | 10 క | తి | | 11 ధూ | ర్జ | టి | |
| 12 వా | 13 సా | లు | | 14 పా | ళీ | | | 15 ఆ |
| 16 న | ల | క | | | 17 పా | ల్కు | 18 రి | కి |
| | | | 19 ఊ | ర్మి | ళ | | 20 వా | వి |
| 21 అం | 22 గ | 23 ర | స | | | 24 ద్వి | జా | డు |
| 25 బ | ర | త | ర | పృ | | | లు | |

సుమతి పాఠకుల అభిప్రాయాలకు అత్యంత విలువను ఇస్తుంది. మీ మంచి సలహాలే మా అభివృద్ధికి సోపానం. పాఠకుల సలహాలను, అభిప్రాయాలను ఈ క్రింది మెయిల్ కు పంపడి.

sumathi.salahalu@gmail.com

# ఈ నెల మీ అదృష్టం....

కొలుకుల చంద్ర శేఖర్






బాధ్యతలు పెరిగినా ఆశించిన ఫలితాలు సాధిస్తారు. ఇష్టకార్యసిద్ధికి అనుకూల మాసం. ముఖ్య విషయాల్లో నిర్ణయాలు తీసుకోండి. బంగారు భవిష్యత్తు ఉంటుంది.ఆర్థికంగా ఫర్వాలేదనిపిస్తుంది. సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. మనశ్శాంతికి భంగం కలగకుండా చూసుకోండి. కలహాలకు దూరంగా ఉండండి. మాట విలువను కాపాడుకోండి. ఆరోగ్యం అనుకూలిస్తుంది.




విజయావకాశాలు ఉన్నాయి. ఆత్మవిశ్వాసంతో అనుకున్నది సాధిస్తారు. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. వృత్తిఉద్యోగ వ్యాపారాల్లో మంచి కాలం కొనసాగుతోంది. ఆదాయ మార్గాలు పెరుగుతాయి. కొన్ని విషయాల్లో మంచికి వెళితే చెడు ఎదురుకావచ్చు. జాగ్రత్త కుటుంబసభ్యుల సహకారం కొంతమేరే ఉంటుంది. నెల చివర్లో శుభఫలితాలు, విద్యార్థులు. శ్రమించాల్సి ఉంటుంది. సూర్యారాధన శుభప్రదం.




గ్రహబలం బాగుంది. మంచి విజయాలు సాధిస్తారు. మీ పనితీరుకు తగిన ప్రశంసలు లభిస్తాయి. కీలకమైన వ్యవహారాల్లో పురోగతి ఉంటుంది. ఆదాయం బాగుంటుంది. వృత్తిఉద్యోగాల్లో పదోన్నతులు – వేతన పెంపు వంటివి ఉంటాయి. బంధుమిత్రులు సహకరిస్తారు. నూతన పరిచయాలతో మేలు జరుగుతుంది. స్వగృహ సంబంధ ప్రయత్నాలు ఫలిస్తాయి..




వృత్తి వ్యాపారాల్లో లాభదాయక ఫలితాలు. చేపట్టిన పనులు వెంటనే పూర్తవుతాయి. దైవబలం అనుకూలిస్తుంది. ఆర్థికంగా శుభకాలం. ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఒక శుభవార్త మీ ఇంట సంతోషాన్ని నింపుతుంది. ముఖ్యమైన విషయాల్లో ధైర్యంగా వ్యవహరించి. ప్రశంసలు అందుకుంటారు. బంధుమిత్రులతో ఆనందంగా గడుపుతారు. నూతన పరిచయాలతో లాభాలు.




సామాన్య గ్రహబలం, వృత్తిఉద్యోగ వ్యాపారాల్లో అభివృద్ధికి సంబంధించిన శుభవార్త వింటారు. చేపట్టిన పనుల్లో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కుటుంబంలో చిన్నపాటి అభిప్రాయభేదాలు రావచ్చు. ఆరోగ్యంపై శ్రద్ధను కొనసాగించండి. బంధుమిత్రుల కారణంగా ధనవ్యయ సూచితం. అనవసర ఖర్చులు – ప్రయాణాలు వంటివి వాయిదా వేసుకోండి.




ముఖ్య విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. ఉద్యోగపరమైన సమస్యలు రాకుండా చూసుకోవాలి. ధర్మమార్గంలో పయనించండి. ముఖ్యమైన పని దాదాపుపూర్తికావస్తుంది. తోటివారి సలహాలు ఉపకరిస్తాయి. బంధుమిత్రులతో సఖ్యంగా ఉండటం ఉత్తమం. ఆర్థికంగా ఖర్చులు పెరగకుండా చూసుకోవాలి. వివాదాలకు దూరంగా ఉండండి. సాహసోపేత నిర్ణయాలకు సమయంకాదు

# ఈ నెల మీ అదృష్టం...






పట్టు వదలకుండా శ్రమిస్తే విజయం వరిస్తుంది. మీ మీ రంగాల్లో ఆశించిన ఫలితాలు పొందుతారు. సమాజంలో మంచి పేరు : సంపాదిస్తారు. వ్యాపారంలో లక్ష్మీ కటాక్షం ఉంది. విందువినోదాల్లో పాల్గొంటారు. స్థిరాస్తి కొనుగోలు విషయంలో లాభపడతారు. కుటుంబసభ్యులతో కలిసి తీసుకునే నిర్ణయాలు లాభిస్తాయి. గతంలో కాని పనులు దిగ్విజయంగా పూర్తిచేస్తారు.




శుభయోగం కొనసాగుతోంది. మనోధైర్యంతో చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ధనధాన్యాది లాభాలు. బాధ్యతలు పెరుగుతాయి. శత్రువులపై విజయం సాధిస్తారు. నూతన వస్తుయోగం. చక్కటి ఆలోచన విధానంగా మంచి ఫలితాలు సాధిస్తారు. ఒక వార్త మీకు ఆనందాన్ని కలిగిస్తుంది. అనవసరమైన ఖర్చులు చేయకండి. ప్రయాణాల్లో జాగ్రత్తలు అవసరం. .




ఆశించిన ఫలితాలున్నాయి. ఉద్యోగ వ్యాపారాల్లోతగినంత ప్రయత్నం అవసరం. మీ పనితీరుతో అందరి మన్ననలు పొందుతారు. సొంతింటి నిర్మాణ పనుల్లో ముందడుగు వేస్తారు. ఆస్తి ఒప్పందాలు – అగ్రిమెంట్లు చేసుకుంటారు. విందువినోదాల్లో పాల్గొంటారు. శత్రువులకు దూరంగా ఉండండి. నెల చివర్లో అన్ని విషయాల్లో జాగ్రత్తలు పాటించండి. ఆరోగ్యం సహకరిస్తుంది.




ప్రతికూల గ్రహస్థితి కొనసాగుతోంది. మీ మీ రంగుల్లో ఆచితూచి ముందడుగు వేయాలి. గతానుభవాలతో పనిచేస్తే మేలు జరుగుతుంది. ఆత్మబలంతో పనిచేయండి. వత్తిడి తగ్గుతుంది. కొన్ని వ్యవహారాల్లో నిందలు పడవచ్చు. ఆర్థికంగ అంతంతమాత్రం. ఖర్చులు తగ్గించుకోవాలి. శత్రువులు ఇబ్బంది పెట్టే అవకాశం. మనోధైర్యాన్ని కోల్పోకండి. ప్రయాణాల్లో జాగ్రత్త వహించండి. .




గ్రహబలం స్వల్పమే అయినా శుభాలు జరుగుతాయి. శ్రమకు తగిన ఫలితాలు ఆలస్యంగానైనా అందుకుంటారు. కుటుంబపరంగా మంచి పరిస్థితులు. ఒక శుభవార్త ఆనందాన్నిస్తుంది. ఆర్థికస్థితి అంతంతమాత్రంగా ఉంటుంది. అప్పుల విషయంలో జాగ్రత్తలు అవసరం. శత్రువులతో ఆచితూచి వ్యవహరించాలి. ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి.




అనుకూల కాలం. వృత్తిఉద్యోగాల్లో అభివృద్ధి సాధిస్తారు. వ్యాపారంలో మిశ్రమ ఫలితాలు. గొప్ప భవిష్యత్తుకై ఆలోచనలు. చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. కుటుంబసభ్యులకు అరుదైన శుభకాలం. వారితో ఆనందంగా గడుపుతారు. అనవసర విషయాల కోసంఎక్కువ సమయాన్ని వెచ్చించకండి. ఆర్థికంగా ఫర్వాలేదనిపిస్తుంది.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక


## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మి మొబైల్ నుండి కాని లేదా మె కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాతిగా చదువుకోండి .

www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక రూ.200 విలువచేసే పుస్తకాలను ఉచితంగా పంపబడును

